సమావేశము – VIII
ఐదవ విడత సమాగమం
వాల్యూం – I
నెం. 2

వెల : రూ. 82–50
4 ఆగష్టు , 2023
శుక్రవారము.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1. ప్రశ్నోత్తరాలు ... 01
2. సభా సమక్షంలో పెట్టే పత్రం ... 29
3. సభా సమక్షంలో ఉంచే పత్రాలు ... 29
4. వాయిదా ప్రతిపాదనలు ... 30
5. సంతాప ప్రతిపాదనలు ... 30
6. లఘు చర్చలు ... 37
7. ప్రభుత్వ బిల్లులు ... 155

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎన్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి. కె. వినోద్ కుమార్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశపు ఐదవ విడత సమాగమం - రెండవ రోజు)

శుక్రవారం, ఆగష్టు 04, 2023

సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ప్రశ్నోత్తరాలు

MR. SPEAKER:- Please resume your seats. సభ్యులందరికి ఒక విజ్ఞప్తి, ఇప్పుడు క్వశ్చన్ అవర్ స్టార్ట్ చేయబోతున్నాము, ఒక గంట సమయం మాత్రమే ఇస్తున్నాము. ఈ రోజు చాలా బిల్స్ ఉన్నాయి, చాలా బిజినెస్ కూడా ఉంది కావున క్వశ్చన్ అడిగే గౌరవ శాసనసభ్యులు కానీ, జవాబు ఇచ్చే గౌరవ మంత్రులు కానీ, ఉపన్యాసాలు కాకుండా ప్రశ్న రూపంలో, జవాబు రూపంలో సమాధానం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. I want to close the Question Hour by 11.00 O'clock. Question No.1270 - Minister for Information Technology and Communication.

ఐ.టి. ఎగుమతులు

ప్రశ్న నెం.1270(1) సర్వశ్రీ ఆశన్నగారి జీవన్ రెడ్డి, నోముల భగత్, బిగాల గణేష్, ఎమ్మెల్యేలు :- గౌరవనీయులైన సమాచార, సాంకేతిక విజ్ఞాన మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో గత తొమ్మది (9) సంవత్సరాలలో ఐటి, ఐటి అనుబంధ సర్వీసులలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) రాష్ట్రంలో గత తొమ్మది సంవత్సరాలలో(9) ఐటి సంస్థల ఏర్పాటు వివరాలేమిటి;

(ఈ) రాష్ట్రంలో గత (9) సంవత్సరాలలో ఐటి రంగం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సమకూర్చబడిన ఉపాధి అవకాశాలు ఎన్ని?

సమాచార, సాంకేతిక విజ్ఞాన మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు) :- (అ) అవునండీ.

(ఆ) 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు, తెలంగాణ నుండి ఐటి ఎగుమతులు రూ.57,258 కోట్లు. ఈ రోజు, 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఐటి ఎగుమతులు రూ.2,41,275 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణలో ఐటి ఎగుమతులు 31.44 శాతం పెరిగాయి. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి 2022-23 సంవత్సరానికి వృద్ధిరేటు వార్షిక పెరుగుదలగా వుంది.

(ఇ) భారతదేశంలో మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ అత్యంత ప్రాధాన్యత కలిగిన ఐటి

గవ్యస్థానంగా వరిందిి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటినుండి, ఐటి రంగంలో తెలంగాణ రాష్ట్రానికి అనేక మార్క్యూ సంస్థలు ఏర్పడ్డాయి. మార్క్యూ సంస్థలలో యాపిల్, అమెజాన్, గూగుల్, సేల్స్‌ఫోర్స్, ఊబర్, మైక్రాన్, స్టేట్‌స్ట్రీట్, డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ సింగపూర్, ఫియట్ క్రిస్టర్, మాస్ మ్యూచువల్, ఇంటెల్, ప్రావిడెన్స్, గోల్డ్‌మెన్ సాచ్స్, జెడ్ఎఫ్, యుబిఎస్, ఎంఫసిస్, డిబిఎస్, పెప్సికో, లెగాటో, ఎఫ్ 5 మున్నగునవి చేరి ఉన్నాయి. ఈ కొత్త బ్రాండులతో ఒకదానిని పొందడం కూడా గొప్ప విజయమే.

ఫేస్‌బుక్, క్వాల్‌కాం, అసెంచర్, వెల్స్ ఫార్గో, జిలింగ్స్ మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, ఒరాకిల్, టిసిఎస్, ఐబిఎం, టెక్ మహీంద్ర, కాగ్నిజెంట్, విప్రో వంటి కంపెనీలను, ఇతర కంపెనీలను గణనీయంగా విస్తృతపరచడమయింది. (పెంచడమయింది)

(ఈ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు, ఐటి/ఐటిఇఎస్ రంగంలో ప్రత్యక్షంగా మొత్తం 3,23,396 మందికి ఉపాధిని కల్పించడమయింది. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి, గత 9 సంవత్సరాలలో సుమారు 6 లక్షల కొత్త ఐటి/ఐటిఇఎస్ జాబ్స్‌ను చేర్చడమయింది. ఐటి రంగంలో కల్పించిన ప్రతి ప్రత్యక్ష రంగం మరల సమాజంలోని ఇతర రంగాలలో పరోక్షంగా నాలుగు ఉపాధులను కల్పిస్తుంది.

ఎ.జీవన్ రెడ్డి:- అధ్యక్షా, ఐటి అంటే గౌరవ మంత్రి గారు ఇచ్చిన సమాధానాన్ని బట్టి చూస్తే కేరాఫ్ అడ్రస్‌గా ప్రపంచంలోనే హైదరాబాద్ నగరం నిలుస్తుందని చెప్పవచ్చు. మన హై దరాబాద్ నగరం ఐటి రంగంలో రారాజుగా నిలబడడానికి కారణం మన గౌరవ మంత్రివర్యులు కేటిఆర్ గారు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే 2014వ సంవత్సరానికి ముందు ఐటి రంగం అంటే హైదరాబాద్‌ను లూటీ చేయడమే ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత హైదరాబాద్ నగరం ఐటి రంగంగా అభివృద్ధి చెందింది. మంత్రిగారు చెప్పిన ఎగుమతుల విషయంలో వారు డేటా ఇచ్చారు, ఉద్యోగుల విషయంలో మూడింతలు పెరిగింది, ఎగుమతుల విషయంలో దాదాపు ఐదింతలు పెరిగింది అని చెప్పడానికి కర్త, కర్మ, క్రియ మన మంత్రివర్యులు కేటిఆర్ గారని భావిస్తున్నాము. మన తెలంగాణ రాష్ట్రం తెచ్చిన వ్యక్తి ఫాదర్ ఆఫ్ ది నేషన్ మన కేసిఆర్ గారు అయితే ఐటి రంగంలో జరిగిన అభివృద్ధి చూస్తుంటే మన ఫ్యూచర్ ఆఫ్ ది తెలంగాణ మన కేటిఆర్ గారని తెలియజేస్తున్నాను. ఐటి అంటే హైదరాబాద్, హైటెక్ సిటీ కాకుండా నిజామాబాద్ జిల్లాకు కూడా టి-హబ్ ఇచ్చి మా జిల్లాను ఐటి జిల్లాగా చేసినందుకు మా నిజామాబాద్ జిల్లా ప్రజల తరఫున మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో వైట్ రెవల్యూషన్, బ్లూ రెవల్యూషన్, పింక్ రెవల్యూషన్, రెడ్ రెవల్యూషన్, గ్రీన్ రెవల్యూషన్ ఏవిధంగా వచ్చిందో అదే విధంగా ఈ ఎగుమతుల పెరుగుదల చూస్తుంటే ఐటి రెవల్యూషన్ కూడా వచ్చిందని తెలుస్తుంది.

దేశంలో రెండు లక్షల నలభై ఒక్క వెయ్యి రెండువందల డెబ్భై ఐదు వేల కోట్ల ఎగుమతులు ఉంటే 31శాతం అభివృద్ధి చెందింది. గతంలో 57,706 వేల కోట్ల ఎగుమతి ఉండేది, దేశంలో రెండు ఉద్యోగాలు వస్తే అందులో ఒక ఉద్యోగం తెలంగాణ ప్రాంతం నుంచి వస్తుంది. ఐటి హబ్‌ను హైదరాబాద్ నుంచి నిజామాబాద్ జిల్లాకు తీసుకువచ్చారు. అదే విధంగా నియోజకవర్గ స్థాయిలో కూడా ఆర్మూర్ వంటి తాలుకా హెడ్ క్వార్టర్‌లకు కూడా ఏమైన ఇస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. అంతేకాకుండా సైబర్ క్రైమ్ రోజు రోజుకు పెరుగుతున్నందున దానిపైన కూడా ఏమైనా రీసెర్చ్, విధి విధానాలను ప్రకటిస్తారా, ఒకవేళ ప్రకటిస్తే మన పోలీసు వ్యవస్థకు బాగా ఉపయోగపడుతుందని మన మంత్రి గారిని సైబర్ క్రైమ్ మీద రిసెర్చ్ చేయాలని, అసలు చేసే ఆలోచన ఉందా అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ నోముల భగత్:- ధన్యవాదాలు అధ్యక్షా, మన రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఐటి రంగం ఎంతో దోహదపడుతుందనడానికి మన గౌరవ మంత్రిగారు చెప్పిన ఎగుమతులకు సంబంధించిన వివరాలే సాక్ష్యం. ముఖ్యంగా

జిల్లాలలో విద్యార్థి లోకం లబ్ధి పొందాలని ఐటి టవర్స్‌ను ఏ రకంగా పెడుతున్నామో వాటికి సంబంధించి గతంలో మన మంత్రి కేటిఆర్ గారు వివిధ దేశాలు పర్యటిస్తున్నప్పుడు ఆ జిల్లాలలో ఐటి సేవలు అందుకోవడానికి ఏవైనా కంపెనీలు ముందుకు వస్తున్నాయా అని, స్థానికంగా ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులు ఎవరైతే ఉన్నారో వాళ్లనే అకామొడేట్ చేసుకోవడానికి ఏమైనా వీలుందా అని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ బిగాల గణేష్ :- అధ్యక్షా, ఈ ప్రశ్నలలో కొంత కొనసాగింపుగా భారతదేశంలో ఐటి ఎగుమతులలో తెలంగాణ రాష్ట్రం ఎన్నో స్థానంలో ఉన్నది, ప్రపంచస్థాయి ఐటి కంపెనీలు భారతదేశంలో ఉన్న హైదరాబాద్ వైపు, తెలంగాణ వైపు ఎందుకు చూస్తున్నాయి అంటే ఇక్కడ ఉన్న ప్రత్యేకత, ప్రధాన కారణాలు ఏంటి, అదేవిధంగా ఐటి కంపెనీలు హైదరాబాద్‌లోని ఒకే ప్రాంతంలో కాకుండా చుట్టూ విస్తరింపచేసే ఆలోచన, శాటిలైట్ సిటీస్‌ను డెవలప్ చేయాలనే ఆలోచన, ప్రభుత్వానికి ఉందా, కేటిఆర్ గారి ఆలోచన ప్రకారం టయర్ టు సిటీస్ అభివృద్ధి చెందుతుందో దాంట్లో భాగంగా రూరల్ ప్రాంతంలో విస్తరించే ఆలోచన ఏమైనా ఉందా అని మంత్రివర్యులను అడుగుతున్నాను. నిజామాబాద్‌లో ఐటి హబ్‌ను ఏర్పాటుచేసి దానిని ప్రారంభోత్సవం చేయబోతున్నారు అందుకు నిజామబాద్ యువత తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను. కరీంనగర్, ఖమ్మం, వరంగల్ సిద్ధిపేట్, మహబూబ్‌నగర్ లాంటి నగరాలలో ఇప్పటికే అభివృద్ధి చెందింది, నిజామాబాద్‌కు ఐటి హబ్‌తో బాటు, టీహబ్‌ను కూడా ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

10.10 ఉ.

جناب اکبرالدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): محترم اسپیکر صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے چار سوالات کرنا چاہتا ہوں۔ میرا پہلا سوال یہ ہے کہ کیا آپ نے پرانے شہر میں بھی آئی ٹی ہاب کی منظوری دی ہے؟ اگر دی ہے تو کیا اس کا ٹنڈر بلا لیا گیا ہے؟ اگر بلا لیا گیا ہے تو پھر آپ اس کا سنگ بنیاد کب رکھیں گے؟ میرا دوسرا سوال منسٹر صاحب سے یہ ہے کہ آپ نے اس سے پہلے کے اسمبلی سیشن میں یہ وعدہ کیا تھا کہ ٹی ایس پرائڈ کی طرح اقلیتوں کو بھی ٹی ایس پرائم دیں گے۔ تو اس تعلق سے بھی میں اسپیکر صاحب! آپ کے ذریعہ حکومت سے درخواست کروں گا کہ آپ کا یہ وعدہ تھا جس کو آپ کو پورا کرنا ہے۔ اگر آپ 20 یا 25 کروڑ روپے جاری کر کے اس کا آغاز کر دیں گے تو اس سے اقلیتوں بالخصوص مسلمانوں کا بھی فائدہ ہوگا۔ اس سے پہلے ہم نے آپ سے یہ بھی مطالبہ کیا تھا کہ چھوٹے چھوٹے انکیوبیٹرس اور startups کے لئے آپ جو space دے رہے ہیں اس میں ایک percentage مسلمانوں کو بھی دینے کی ہم نے گزارش کی تھی جس کے لئے آپ نے منظوری بھی دی تھی اور ایوان میں اس کو کرنے کا وعدہ بھی کیا تھا۔ تو میں آپ سے درخواست کروں گا کہ آپ اس میں بھی ایک percentage مسلمانوں کو دیں۔ اگر آپ مجھے ان سوالات کے جوابات دے دیں تو میں آپ کا شکریہ ادا کروں گا۔

శ్రీ కె. తారక రామారావు:- గౌరవ సభ్యులు గణేష్ గుప్తాగారు ఒక మంచి ప్రశ్న అడిగారు. మంత్రిగారు ప్రభుత్వం ఐటీ ఎగుమతులు గణనీయంగా, విశేషంగా పెరుగుతున్నాయని చెబుతున్నారు, ఎందుకు తెలంగాణకు మాత్రమే ఐటీ కంపెనీలు వస్తున్నాయని వారు సముచితమైన ప్రశ్న అడిగారు. ఏదైనా ఒక నగరంగానీ, రాష్ట్రంగానీ ఎదగాలి అంటే ముఖ్యంగా పరిశ్రమలను ఆకర్షించాలి, ఉపాధి అవకాశాలు సృష్టించాలి. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాలు తట్టుకొనే నగరాలు పెరగాలి, నిన్న, ఈరోజు పేపర్లలో మీరందరు చూసి ఉంటారు. కాంగ్రెస్ మిత్రులు ఇక్కడ లేరు గానీ బయట ఈ కుంభకోణం, ఆ లంబ కోణం, అక్కడ ధరణిలో ఏదో జరిగిపోయింది పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారు. కానీ ఇవాళ రికార్డులు బద్దలు కొడుతూ అన్ని అనుమానాలు తుత్తునియలు చేస్తూ, వాళ్లు చేస్తున్న పనికిమాలిన ప్రచారాన్ని అసలు సోదిలో కూడా లేకుండా చేస్తూ కోకాపేటలో భూమి వేలానికి పిలిస్తే ఒక్కొక్క ఎకరం వంద కోట్ల రూపాయలకు పాడే పరిస్థితి ఇవాళ హైదరాబాద్‌లో వచ్చింది. ఊరికనే డైలాగులు కొడితేనో, బయటికి వెళ్లి ధర్నాలు చేస్తేనో ఇట్లాంటివి జరగవు. ఎప్పుడు జరుగుతాయి అంటే, ఇట్లాంటి పరిణామాలు ఎప్పుడు సంభవిస్తాయి అంటే అద్భుతమైన పురోగతి కావాలంటే రెండు కీలక అంశాలు ఉన్నాయి. స్టేబుల్ గవర్నమెంట్ అండ్ ఏబుల్ లీడర్‌షిప్, ఈ రోజు తెలంగాణ అదృష్టం. రాష్ట్రాన్ని సాధించిన నాయకుడే ముఖ్యమంత్రిగా ఉండి, దక్షత కలిగిన దమ్మున్న నాయకుడు కేసీఆర్‌గారు ఇవ్వాళ ముఖ్యమంత్రిగా ఉండడమే తెలంగాణకు శ్రీరామరక్ష. అందువల్లనే ఇవ్వాళ ఇటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి, కంపెనీలు అన్నీ వస్తున్నాయి. ఇవాళ

భారతదేశంలో మిగతా రాష్ట్రాలలో చూస్తున్నాము హర్యాణాలో ఏమవుతోంది? గురుగావ్ గొప్ప ఐటీ సెంటర్, అక్కడ ఉన్న వాళ్లు దానిని నాశనం చేస్తున్నారు. అక్కడ కూడా పనికిమాలిన మతం పేరుతో పంచాయతీలు పెట్టి, గబ్బులేపి ఉన్న వాళ్లను పారిపోయే విధంగా దరిద్రపు కార్యక్రమాలు చేశారు. మణిపూర్‌లో ఏమి జరుగుతోంది? మతాల పేరుమీద మంటలు. తెలంగాణకు ఉన్న అదృష్టం ఏమిటంటే మతాల పంచాయతీలు లేవు, కుల గజ్జి లేదు, కుల పిచ్చి లేదు. దక్షత కలిగిన దమ్మున్న నాయకుడు, అన్ని వర్గాలను సంతృప్తి పరిచే అన్ని వర్గాలు విశ్వసించే నాయకుడు, ఒక ఏబుల్ లీడర్ కేసీఆర్ తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉండడం వల్లనే ఇవన్నీ కూడా సాధ్యమవుతున్నాయి. ఈ విషయంలో ఎవరికీ అనుమానం అక్కర్లేదు, ఇందులో ఒక మంత్రిగారో, ఆయన పాలసీయో.. ఇది కాదు. అల్టిమేట్‌గా మా లీడర్ కల్పిస్తున్న విశ్వాసం వల్లనే అన్ని వర్గాలలో ఇవన్నీ సాకారం అవుతున్నాయి.

రాష్ట్రప్రజలకు కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను, ఇవ్వాళ దేశంలోని ఐ.టీ. పురోగతి కంటే మన రాష్ట్రంలో ఐ.టీ. పురోగతి నాలుగు రెట్లు ఎక్కువ ఉందంటే దానికి ఖచ్చితంగా ఇక్కడ ఉన్న స్టేబుల్ లీడర్‌షిప్, స్టేబుల్ గవర్నెన్స్ కారణమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా మంది మిత్రులు చాలా ప్రశ్నలు అడిగారు. ముఖ్యంగా జీవన్‌రెడ్డిగారు అడిగారు. ఒక చిన్ని ఉదాహరణ చెబితే ప్రతిపక్షసోదరులు కూడా దీనిని ఒప్పుకోక తప్పదు, ఎందుకంటే ఇవి నా లెక్కలు కావు, మీ కేంద్ర ప్రభుత్వం మీ STPI (Software Technology Park of India) ఇది కేంద్రప్రభుత్వ సంస్థ, వాళ్లు ఇచ్చిన లెక్క, నాస్కామ్ ఇచ్చిన లెక్క, 2021-22 సంవత్సరానికి గాను భారతదేశం మొత్తంలో టెక్నాలజీ రంగంలో 4,50,000 కొత్త ఉద్యోగాలు సృష్టించబడితే బెంగుళూరును వెనకకు నెట్టేసి మొట్టమొదటి స్థానంలో 33% ఉద్యోగాలతో హైదరాబాద్ అగ్రభాగాన ఉంది, తెలంగాణ అగ్రభాగాన ఉంది. ఈ సంవత్సరం అది ఇంకా పెరిగింది, పోయిన సంవత్సరం భారతదేశంలో ఉత్పత్తి అయ్యే ప్రతి మూడు ఉద్యోగాలలో ఒకటి తెలంగాణ నుంచి వస్తే ఈ సంవత్సరం మనమందరం సంతోషపడవచ్చు, గర్వపడవచ్చు సంతోషపడాలి. రాష్ట్రం బాగుపడ్డప్పుడు పార్టీలు ఏవైనా సంతోషపడాలి. ఈ సంవత్సరం అంటే పోయిన ఆర్థిక సంవత్సరం భారతదేశంలోని ఐ.టీ. రంగంలో సృష్టించబడిన మొత్తం ఉద్యోగాలలో భారత ప్రభుత్వ లెక్కల ప్రకారం, మా డబ్బా మేము కొట్టుకోవడం లేదు. STPI, నాస్కామ్ చెప్పిన లెక్కల ప్రకారం మొత్తం భారతదేశంలో టెక్నాలజీ ఉద్యోగాలలో 44% ఉద్యోగాలు హైదరాబాద్‌కు వచ్చాయి. గత ఏడాది 33 శాతం, ఈ సంవత్సరం 44 శాతం ఉద్యోగాలు వచ్చాయి. అధ్యక్షా, కొంతమంది అదేందో జరిగిపోతుంది ఇదేందో జరిగిపోతుందని మాట్లాడుతున్నారు. ఇవ్వాళ సూపర్ స్టార్ రజినీకాంత్‌గారు చెప్పారు, నేను 20 ఏళ్ల తరువాత హైదరాబాద్‌కు వచ్చాను, ఇక్కడ చూస్తే నేను హైదరాబాద్‌లో ఉన్నానా న్యూయార్క్‌లో ఉన్నానా, అర్థం కాలేదన్నారు. సూపర్‌స్టార్‌గారికి అర్థమయింది కానీ ఇక్కడ ఉన్న కొంతమంది సభ్యులకు మాత్రం అర్థమవడంలేదు, కళ్లు తెరుచుకోవడంలేదు, వారు కూడా దయచేసి ఒకసారి కంటి వెలుగు కార్యక్రమంలో చూయించుకుంటే చాలా బాగుంటుంది. మంచి కార్యక్రమం దాన్ని కూడా వాడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

హైదరాబాద్‌కు ఐ.టి. మేమే తెచ్చామని కొంతమంది చెప్పుకుంటున్నారు, మేము అట్లా చెప్పుకోము. హైదరాబాద్ మొట్టమొదటి ఐటీ బిల్డింగ్ 1987లో వచ్చింది. ఇంటర్‌గ్రాఫ్ అనే ఒక అద్భుతమైన బిల్డింగ్ బేగంపేట్‌లో ఉంటుంది. ఆ రోడ్డు వెంట వెళ్లే నిజామాబాద్, సిద్ధిపేట, సిరిసిల్ల, కామారెడ్డికి వెళ్లే వాళ్లకు కనిపిస్తుంది, ఆ జిల్లాలకు వెళ్లే వాళ్లకు తెలుస్తుంది. 1987 నుంచి 2014 వరకు 27 సంవత్సరాలలో మొత్తం ఐ.టీ. రంగం యొక్క పురోగతి పరిమాణం ఎంత అంటే రూ.56 వేల కోట్లు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మనం అధికారంలోకి వచ్చిన నాడు రూ.56 వేల కోట్లు, కానీ పోయిన ఒక్క సంవత్సరం ఐ.టీ. ఎగుమతులు 2021-22, 2022-23 సంత్సరాలకు తేడా చూస్తే తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ ప్రభుత్వం ఐ.టీ. రంగం యొక్క సహకారంతో ఒక్క సంవత్సరంలోనే రూ.57,00,00,707 సాధించింది. 27

ఏళ్లలో జరిగింది ఒక్కసంవత్సరంలోనే చేసి చూపెట్టింది కేసీఆర్ నాయకత్వం. ఇది దక్షత, సమర్థత గల ప్రభుత్వం ఉన్నందువల్లే ఇలాంటి ఫలితాలు, కంపెనీలు వస్తాయి.

ద్వితీయ శ్రేణి పట్టణాలకు ఐ.టీ. రంగాన్ని తీసుకువెళతారా అని మిత్రులు అడిగారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గారు మొన్న పట్టాలు పంచే కార్యక్రమం ఉంది, మునిసిపల్ మినిస్టర్ గారూ రండి అంటే అక్కడికి వెళ్లాను. బెల్లింపల్లిలో రెండు ఐ.టీ. కంపెనీలు ఉన్నాయి మీరు ఒకసారి విజిట్ చేయాలని అన్నారు, కానీ నేను నమ్మలేదు. చిన్నయ్యగారు ఊరికే ఏదో నన్ను ఆటపట్టించడానికి అలా అన్నారని అనుకొని సరే వస్తానన్నాను, కానీ ఇది నిజమేనా అని వారిని అడిగాను. మీరు నమ్మరు అధ్యక్షా, బెల్లంపల్లిలో ఒక్క ఇంజనీరింగ్ కాలేజీ లేదు. సింగరేణి బెల్టు, హైదరాబాద్ నుంచి 250 కిలోమీటర్లు ఉంటుంది. అట్లాంటి బెల్లంపల్లిలో రెండు ఐ.టీ. కంపెనీలు ఉన్నాయి, ఒక కంపెనీ పేరు సనాతన అనలెటిక్స్, మరో కంపెనీ పేరు వాల్యూ పిచ్. లోకల్ పిల్లలు వెంకటరమణ, మరో నలుగురు బ్రదర్స్ సాయినాథ రాజు, శ్రీరంగ రాజు ఇంకా ఇద్దరు రాజు బ్రదర్స్ ఉన్నారు, వారు అక్కడ మూడు వందల మంది పిల్లలకు అక్కడ కొలువులు కల్పిస్తున్నారు. మా రాజేందర్ అన్న కూడా ఒప్పుకోవాలి, ఆయన మంత్రిగా ఉన్నప్పుడు హుజూరాబాద్‌కు మేము ఇద్దరమే కలిసి వెళ్లి ఒక ఐ.టీ. కంపెనీ ప్రారంభించాము. కానీ ఇవ్వాళ ఆ కంపెనీ ఉందో బంద్ అయిందో తెలియదు. మీరు బీజేపీలోకి వెళ్లగానే అది కూడా బంద్ అయినట్లుంది. కోరుట్ల, పరకాలలో కూడా బ్రహ్మాండంగా ఐటీ కంపెనీలు వచ్చాయి. ద్వితీయ శ్రేణి పట్టణాలలో కూడా ఐ.టీ. కంపెనీలు రావాలని మిత్రులు కొంతమంది తాపత్రయపడుతున్నారు. ఇవ్వాళ సిద్దిపేట, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, కరీంనగర్‌లలో చాలా పెద్ద ఎత్తున ఐ.టీ. హబ్స్ కట్టాము, రామగుండంలో కూడా ఐ.టీ. హబ్ ఏర్పాటు చేయాలని సభ్యులు కోరుకంటి చందర్‌గారు అడుగుతున్నారు, మొన్న ఆయన కూడా అమెరికా వరకు వెళ్లారు, అక్కడ చాలా ప్రయత్నం చేసి చాలా కంపెనీలను కలిసి మాట్లాడి వచ్చారు. రామగుండంలో ఏర్పాటు చేయడానికి అమెరికాలో పిల్లలు ఒప్పుకున్నారు, తప్పకుండా అక్కడ కూడా ఏర్పాటు చేస్తాము. అదేమాదిరిగా చాలా పట్టణాలకు విస్తరించాలని ప్రణాళికలు ఉన్నాయి, మిత్రులను ఒకటే కోరుతున్నాను. ఇక్కడి నుంచి విదేశాలకు వెళ్లి స్థిరపడిన పిల్లలు చాలామంది ఉన్నారు, వాళ్లను సంప్రదించండి, వాళ్లందరికీ ఐ.టీ. కంపెనీలు ఉన్నాయి. వాళ్లందరినీ ప్రోత్సహించండి, ఉత్సాహపరచండి, వాళ్లకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుంది, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తాము. మంత్రి గంగుల కమలాకర్‌గారు కూడా అమెరికా వరకు వెళ్లి NRIలను కలిసి మాట్లాడి తన వంతుగా కృషి చేసి కరీంనగర్ ఐ.టీ. హబ్‌ను బాగా నడిపే ప్రయత్నం చేస్తున్నారు. ఆ రకంగా ఎమ్మెల్యేల నుంచి కొంత తోడ్పాటు కావాలి, తప్పకుండా వారు కూడా సహకరిస్తారని ఆశిస్తున్నాను.

10.20 ఉ. సైబర్ సెక్యూరిటీ విషయంలో కేంద్ర ప్రభుత్వం మమ్మల్ని సంప్రదిస్తే వారికి మేం చెప్పిందేమంటే సైబర్ క్రైమ్ మీద Telangana is going to be the first State to come out with a Legislation. ఆల్‌రెడీ నల్సార్ వాళ్లు తయారు చేసున్నారు, తప్పకుండా ఆ లెజిస్లేషన్‌ను కూడా తీసుకొస్తాము. సభ్యులు భగత్‌గారు కూడా స్థానిక పిల్లలకు ఉద్యోగావకాశాలు కావాలని అడిగారు. భగత్ గారూ, మా ప్రయత్నమంతా స్థానిక పిల్లల కోసమేనని తెలియజేస్తున్నాను. వారి కోసమే టాస్క్ పెట్టింది, వారి కోసమే నైపుణ్య శిక్షణనిస్తున్నారు. నల్గొండలో ఈ మాసంలోనే ఐ.టి టవర్‌ను ప్రారంభించబోతున్నాము. నల్గొండ ఐ.టి టవర్‌లో సానాటా సాఫ్ట్‌వేర్ అనే ఒక ప్రముఖమైన కంపెనీ వచ్చింది. ఈ ఒక్క కంపెనీనే రెండు వందల మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు సృష్టించబోతున్నది. కాబట్టి స్థానిక పిల్లలనే రిక్రూట్‌మెంటు చేసి వారికే తర్ఫీదునిచ్చి, నైపుణ్య శిక్షణనిచ్చి ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాము.

సభ్యులు గణేష్ గారు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కేవలం పశ్చిమ ప్రాంతమే కాదు ఇతర ప్రాంతాలకు కూడా ఐ.టిని విస్తరింపజేయాలన్నారు. ఇప్పటికే గ్రిడ్ పాలసీని తీసుకొచ్చి ఇతర ప్రాంతాలకు

విస్తరింపచేయడానికి కష్టపడి ట్రై చేస్తున్నాము. అందులో భాగంగా జెన్‌ప్యాక్ట్ అనే ఒక కంపెనీ దాదాపు 15లక్షల స్క్వేర్ ఫీట్లలో ఉప్పల్‌లో కొత్త బిల్డింగు కడుతున్నారు. అక్కడ కూడా దాదాపు 15 వేల మంది పనిచేయబోతున్నారు. ఇంకా కొంత మంది పెట్టుబడిదారులు కొత్తగా ఆదిబట్ల ఏరియాలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు, తప్పకుండా వాటిని కూడా ప్రోత్సహిస్తాము. శ్యాటిలైట్ టౌన్స్ ఉన్నాయా అని అడిగారు. శ్యాటిలైట్ టౌన్‌షిప్ పాలసీని ఆల్‌రెడీ ఇదే శాసనసభలో తీసుకొచ్చాము, తప్పకుండా ఎంకరేజ్ చేస్తాము, live, work, learn, play అనే కాన్‌సెప్ట్‌లో ఎంకరేజ్ చేస్తాము.

మిత్రులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు హైదరాబాదులోని ఓల్డ్ సిటీలో ఏం చేస్తున్నారని అడిగారు.

اکبر صاحب! پچھلی بار میں نے وعدہ کیا تھا۔ سی ایم صاحب نے اس پر ہاں کہہ دیا اور ہمارے R&B Minister نے بھی بارہ ایکڑ زمین دے دی۔ تو اس ہم نے ٹنڈر بلایا اور وہ ٹنڈر بھی finalize ہو گیا۔ ملک پیٹ میں آئی ٹی ہب کا سنگ بنیاد رکھنا ہے۔ میں وہاں جلد سے جلد آتا ہوں۔ اس کا انتظام کیا جا رہا ہے اور کچھ MoUs کا انتظار کیا جا رہا ہے۔ اچھی کمپنیاں سامنے آئی ہیں۔ ان میں سے دو چار کمپنیوں کو final کر دیا گیا ہے۔ میں چاہ رہا ہوں کہ پانچ، چھ اچھی کمپنیاں آ جائیں تا کہ جس دن سنگ بنیاد رکھا جائے گا اسی دن ہم MoUs کا اعلان بھی کریں کہ یہاں پر نوجوانوں کو روزگار ملے گا۔ پرانے شہر حیدرآباد میں بھی آئی ٹی ہب آ جائے گا، یہ ہماری ذمہ داری ہے۔ ساتھ ہی ساتھ وہیں پر میٹرو ریل کا اسٹیشن بھی ہے۔ ہم اس کو align کرنے کی کوشش کر رہے ہیں۔ ہم ایک زبردست عمارت بنائیں گے اور آپ کو مطمئن کریں گے۔ ساتھ ہی ساتھ آپ نے ٹی۔ پرائم کے بارے میں بھی سوال کیا۔ میں آپ سے وعدہ کرتا ہوں کہ میں اس کی تھوڑی جانکاری لے کر اسی اسمبلی سیشن میں اس کی تفصیلات دوں گا۔ محکمہ صنعت والے یہاں پر نہیں ہیں۔ میں تھوڑی جانکاری حاصل کر کے آپ کو تفصیل میں بتاؤں گا۔ ساتھ ہی ساتھ آپ نے پوچھا کہ بچوں کا فیصد اس میں کتنا ہے۔ فی الحال میں یہ کہہ سکتا ہوں کہ حکومت نے جہاں کہیں infrastructure بنایا جیسے plug and play facilities ہیں، ہم کوشش یہ کر رہے ہیں کہ۔۔۔

Every section of the society gets to be a part of it. I don't have immediate answers as to how much percentage is being given. I will be honest with you and will certainly come back to you in writing.

میں آپ کو جواب دوں گا اور in writing آپ کو پہنچا دوں گا۔

I hope that this satisfies you. Thank you

MR.SPEAKER:- Question No.1256 - Minister for Scheduled Castes Development...

రాష్ట్రంలో నైవాసిక పాఠశాలలు మరియు కళాశాలలు

ప్రశ్న నెం.1256(2) శ్రీమతి హరిప్రియ బానోత్, సర్వశ్రీ షకీల్ అమీర్ మహమ్మద్, బాలకిషన్ రసమయి, ఎమ్మెల్యేలు :- గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో గత 8 సంవత్సరాలలో ప్రభుత్వం ఇప్పటివరకు ఏర్పాటుచేసిన నైవాసిక పాఠశాలలు, కళాశాలల సంఖ్య ఎంత;

(ఆ) ఆ కేటగిరి వారి వివరాలు ఏమిటి;

(ఇ) సదరు ఉద్దేశం కోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత?

షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కొప్పుల ఈశ్వర్) :- (అ) తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ శాఖలన్నింటితోపాటు గత 8 సంవత్సరాలలో ఇప్పటివరకు మొత్తం (731) నైవాసిక పాఠశాలలు/కళాశాలలను ఏర్పాటు చేయడమయింది.

(ఆ) వివరాలను అనుబంధం రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఇ) గత 8 సంవత్సరాలలో నైవాసిక సంస్థలన్నింటిపై రూ.13,528.06 కోట్ల నిధుల పరిమాణాన్ని ఖర్చు చేయడమయింది.

శ్రీమతి బానోత్ హరిప్రియ:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి సారధ్యంలో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి మూడు విజయాలతో మన తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడింది. ముఖ్యంగా గురుకులాల విషయానికొస్తే గతంలోకంటే దాదాపుగా 1022 గురుకులాలతో అన్ని

విధాలుగా పిల్లలకు విద్యను అందిస్తూ ముందంజలో ఉన్నాము. గతంలో కంటే కూడా సౌకర్యాల విషయంలో గాని వసతుల విషయంలో గాని మిన్నగా ఉన్నప్పటికీ మరీ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో బిల్డింగులు సరిపోక అక్కడి పిల్లలు బాధ పడుతున్నారు. కాబట్టి అలాంటి ప్రాంతాలకు పక్కా భవనాలను ఎప్పటి నుంచి మంజూరు చేస్తారనేది తెలియజేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అలాగే సీట్ల విషయానికొస్తే మునుపటి కంటే ఎక్కువగా గురుకుల పాఠశాలల్లో వారి పిల్లలను చేర్పించాలనే ఉద్దేశంతో ఎంతో మంది వారి పిల్లలకు సీటు ఇప్పించాలని మా దగ్గరికొచ్చి అడుగుతున్నారు. కాబట్టి ఉన్న గురుకులాలలో ఏమైనా సీట్లు పెంచే అవకాశం ఉన్నదా అనేది తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు చాలా ఎక్కువగా గురుకులాలను ఇవ్వడం జరిగింది. కమ్యూనిటీ పరంగా అడ్మిషన్‌ను టేకప్ చేసినప్పటికీ 8వ తరగతి నుంచి వీళ్లందరినీ షిఫిల్ చేసి ఒకే దగ్గర అన్ని కమ్యూనిటీల పిల్లలను కలిపి విద్యను అందించే అవకాశం ఉన్నదా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్ :- అధ్యక్షా, భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం యొక్క సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు భారతదేశానికే ఆదర్శంగా నిలబెట్టిన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి, గౌరవ మంత్రి ఈశ్వరన్న గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా గతంలో నుంచి ఇప్పటివరకు ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలల గురించి మనం చర్చించుకోవాల్సిన అవసరం లేకపోయినా చాలా రెసిడెన్షియల్ పాఠశాలలు తెలంగాణ రాష్ట్రంలో మనం అందుబాటులోకి తీసుకొచ్చుకున్న దానికి ఒక చిన్న సవరణను నేను అడుగుతున్నాను. ఎందుకుంటే కొన్ని వందల పాఠశాలలు నెలకొల్పినప్పటికీ ఇప్పటికి కూడా గురుకులాలలో సీట్ల కొరత చాలా కనబడుతున్నది. ఎందుకంటే కింది భాగంలో ఉన్న దళిత విద్యార్థులందరూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత నాణ్యమైన విద్యను అభ్యసించాలి, ఆత్మ గౌరవంతో బ్రతకాలనే గౌరవ ముఖ్యమంత్రి గారి సంకల్పానికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తూనే, చాలా చోట్ల ఇందాక సోదరి చెప్పినట్లుగా సీట్ల కొరత కొంచెం ఎక్కువగా ఉన్నది. ఏ క్యాంపు ఆఫీసుకు వెళ్లినా, ఏ మంత్రి గారి క్వార్టర్స్‌కి వెళ్లినా కూడా వందలాది మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఇంకా సీట్ల కోసం అడుగుతున్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్లు దొరికితే వారి ఇండ్లలో పండగలు చేసుకుంటున్న సందర్భాలను నా నియోజకవర్గమైన మానకొండూరులో చాలాచోట్ల చూశాను. నా నియోజకవర్గంలో ఆరు రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. నేను గౌరవ మంత్రి గారు, గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లేది ఏమిటంటే వీలైనంత వరకు ఎంత మంది దళిత విద్యార్థులైతే రెసిడెన్షియల్ పాఠశాలల్లో దరఖాస్తు చేసుకుంటే వాళ్లందరికీ సీట్లు ఇస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. కాబట్టి ఇంకా సీట్లు పెంచే ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అలాగే కొన్ని చోట్ల పక్కా భవనాలు ఉన్నాయి, కొన్ని చోట్ల అద్దె భవనాలలో రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నచోట కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. మన రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకునే పిల్లలు అమెరికా, లండన్ వంటి దేశాలకు వెళ్లి పెద్ద పెద్ద కుటుంబాలలోని పిల్లలు చదువుకునే చోట మా దళిత విద్యార్థులు కూడా ఇతర దేశాలకు వెళ్లి చదువుకోవడమంటే చాలా సంతోషించదగిన విషయం. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఏ మెడికల్ కళాశాలలో చూసినా, ఏ ఐఐటి కళాశాలలో చూసినా నువ్వు ఎక్కడ చదువుకొని వచ్చావంటే నేను రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకొని వచ్చానని చాలా గర్వంగా చెబుతున్నారు. కాబట్టి రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఇంకా కొన్ని సీట్లు పెంచడంతోబాటు పక్కా భవనాల సంఖ్యను కూడా పెంచే ఆలోచన చేయాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

جناب اکبرالدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): محترم صاحب! میں آپ کے ذریعہ تلنگانہ حکومت کو سب سے پہلے تو مبارکباد دیتا ہوں کہ تلنگانہ کے قیام سے پہلے اقامتی اسکولس کتنے تھے اور آج کتنے ہیں، اگر ہم دیکھتے ہیں تو آٹھ برس میں تلنگانہ کے قیام سے پہلے 291 اسکولس تھے لیکن آج 731 نئے اسکولس کا اس میں اضافہ کیا گیا، جس کی وجہ سے جملہ اقامتی اسکولس کی تعداد 1,022 ہے۔ تو اس کے لئے میں آپ کے ذریعہ حکومت کو مبارکباد دیتا ہوں۔ میں محترم صاحب سے چند سوالات کرنا چاہتا ہوں۔

میرا پہلا سوال یہ ہے کہ آپ نے جملہ اقامتی اسکولس اور کالجس کی تعداد تو دے دی کہ پہلے کتنے تھے، بعد میں کتنے آئے اور اب جملہ کتنے ہیں۔ تو میں محترم صاحب سے جاننا چاہوں گا کہ اس میں جملہ کتنے بچے پڑھ رہے ہیں۔ جیسا TREIS میں کتنے بچے پڑھ رہے ہیں، TSWREIS میں کتنے بچے پڑھ رہے ہیں، TTWREIS میں کتنے بچے پڑھ رہے ہیں، MJPTBCWREIS میں کتنے بچے پڑھ رہے ہیں اور TMREIS میں کتنے بچے پڑھ رہے ہیں، اس کی بھی اگر آپ تفصیل دیں گے اور ایوان کو واقف کروائیں گے تو میں آپ کا ممنون و مشکور رہوں گا۔

اس کے ساتھ ہی ساتھ میں آپ کے ذریعہ محترم صاحب سے یہ بھی جاننا چاہتا ہوں کہ یہ 1,022 اسکولس میں کتنے اسکولس اپنی ذاتی عمارت میں ہیں اور کتنے کرایہ کی عمارت میں ہیں۔ میں آپ کے ذریعہ یہ بھی جاننا چاہوں گا کہ حکومت کیا ایسا کوئی منصوبہ بنا رہی ہے جس کے ذریعہ چاہے وہ ایس سی کارپوریشن ہو، چاہے بی سی کارپوریشن ہو یا اقلیتی کارپوریشن ہو، کیا یہ پورے کارپوریشن اپنے خود کے اسکولس کے بلڈنگس بنا رہے ہیں؟ اگر بنا رہے ہیں تو کتنی عمارتیں بن رہی ہیں؟ میں یہ بھی جاننا چاہوں گا کہ جتنے ادارے کرایہ کی عمارتوں میں ہیں، ان کا کرایہ کتنا ہے اور کیا وہ کرایہ وقت پر ادا کیا جا رہا ہے؟

آخر میں محترم اسپیکر صاحب! میں آپ کے ذریعہ محترم صاحب سے یہ بھی سوال کروں گا کہ آپ اس ہاؤز کو اور تلنگانہ کی عوام کو یہ بھی بتائیں کہ ان اقامتی اسکولس سے کتنے بچے مسابقتی امتحانات میں qualify ہوئے اور کتنے بچے IITs, IIMs, Engineering اور Medical اور Law میں گئے ہیں۔

10.30 ఉ.

Hon'ble Speaker Sir, the reason for my asking these questions is that...

ان اداروں کو اتنی کامیابی کے ساتھ چلایا جا رہا ہے، لیکن عوام کو بتایا نہیں جا رہا ہے۔

Always there used to be an impression that if one studies in a Government school, then he will not be able to crack any competitive exam. But I take pride in saying this that the residential schools are doing such a wonderful work in the field of education. Many poorest of the poor students are cracking the big and the most toughest competitive exams. So, I would like the Hon'ble Minister saheba to kindly give these details. Lastly, there is a Scheme of Government of India wherein if a State Government gives its share of construction of a school building/residential school, the Government of India is sanctioning it. Sir, I would like to know from Hon'ble Minister saheba that...

TMREIS کو خود کے بلڈنگس بنانے کے لئے کتنی زمینات دی گئیں اور کہاں پر دی گئیں اور اس کے لئے ریاستی حکومت کا share کتنا ہے اور حکومت ہند کا share کتنا ہے؟ اور آپ نے کیا اس مالیاتی سال میں ریاستی حکومت کا share دیا ہے یا نہیں دیا ہے؟ اگر نہیں دیا ہے تو آپ کب دیں گے؟

శ్రీ దుర్గం చిన్నయ్య :- అధ్యక్షా, బెల్లంపల్లి నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ పాఠశాలలు మూడు ఉన్నాయి. అందులో నుండి భారతదేశంలో ఉన్నటువంటి టాప్ యూనివర్సిటీల్లో 24 మంది ఎస్సీ బాలురు ఐఐటీల్లో, ఎన్ఐటీల్లో సీట్లు పొందారు. అలాగే ఏడెనిమిది మంది ఎంబీబీఎస్ సీట్లు కూడా సాధించారు. కాబట్టి, నీట్ కోచింగ్ పొందడానికి మా దగ్గర అనుమతినిచ్చినట్లయితే ఇంకా మంచి విజయాలు సాధించడానికి అవకాశం ఉంటుందని అక్కడున్నటువంటి ప్రిన్సిపాల్స్ గానీ, ఫ్యాకల్టీ గానీ చెప్పడం జరుగుతుంది. కాబట్టి, అటువంటి అనుమతినివ్వాలని సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ గారిని కోరగా, హైదరాబాద్ నుండి బెల్లంపల్లికి వెళ్లి కోచింగ్ ఇవ్వలేరు కదా, అక్కడ కోచింగ్ ఇచ్చేందుకు అక్కడివారు ఎవరైనా ఫ్యాకల్టీ దొరుకుతుందా అనే అనుమానం వ్యక్తం చేయడం జరిగింది. అక్కడున్నటువంటి ఫ్యాకల్టీకి అనుమతిస్తే చాలని వారు చెబుతున్నారు. కాబట్టి, దయచేసి అక్కడ నీట్ కోచింగ్‌కి అనుమతివ్వాలని మీద్వారా మంత్రి వర్యులను కోరుతున్నాను.

శ్రీ కొప్పుల ఈశ్వర్ :- తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలు సాధిస్తున్నటువంటి విజయాలు దేశానికి

గర్వకారణమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఏ ప్రాంతమైతే, ఏ రాష్ట్రమైతే విద్యా వ్యవస్థలో ఉన్నతంగా ముందుకు వెళుతోందో ఆ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తుందని నమ్మిన వారు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. అందుకే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సోదరులకు గత అనేక సంవత్సరాలుగా విద్య అందుబాటులో లేక చదువుకు దూరంగా ఉన్నటువంటి వారికి ఈయొక్క గురుకుల విద్యా సంస్థల ద్వారా ఒక మంచి కార్పొరేట్ స్థాయి విద్యనందించాలనే ఉద్దేశంతో గురుకుల విద్యాలయాలను స్థాపించి, వాటికి అన్ని రకాల ప్రోత్సాహం అందించడం జరుగుతోంది. అందుకే ఈరోజు గురుకుల పాఠశాలలకు గొప్పగా ప్రాధాన్యత పెరగడం జరిగింది. వాస్తవంగా ఎప్పుడో 1971లో నల్గొండ జిల్లాలోని సర్వేల్ అనే ప్రాంతంలో ఒక గురుకుల పాఠశాలను స్థాపించడం జరిగింది. అందులో చదువుకున్న చాలామంది విద్యార్థులు ఉన్నతమైన స్థానాల్లోకి చేరుకోవడం జరిగింది. దానిని ఉదాహరణగా తీసుకొని గతంలో ఉన్న ప్రభుత్వాలు కూడా దాదాపు 291 గురుకుల విద్యాలయాలను స్థాపించడం జరిగింది. కానీ, వాటిని పూర్తిస్థాయిలో పట్టించుకొని ఇందులో చదివే పిల్లలందరు కూడా ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ పిల్లలనేది గుర్తించినట్లయితే ఇప్పుడు వస్తున్నటువంటి ప్రాధాన్యతనే అప్పుడు కూడా వచ్చి ఉండేది. కానీ, అంతగా పట్టించుకున్నటువంటి పరిస్థితి గతంలో గురుకుల పాఠశాలలకు లేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. అందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఈ గురుకుల పాఠశాలలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఏకమొత్తంగా 731 గురుకుల పాఠశాలలను ప్రారంభించి వాటికి అన్ని విధాలుగా ఆర్థిక ప్రోత్సాహాన్నిచ్చి ఎప్పుడూ లేనటువంటి సకల సౌకర్యాలను కల్పించడం ద్వారా ఈరోజు పాతవి, కొత్తగా ప్రారంభించినటువంటివి అన్నీ కలిపి 1022 గురుకుల పాఠశాలలను మనం అద్భుతంగా మన రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతోంది.

గతంలో ఈ గురుకుల పాఠశాలల్లో 10వ తరగతి వరకు చదువుకొని తదుపరి ఇంటర్మీడియట్ విద్యనభ్యసించడానికి బయట ఉన్నటువంటి ఇంటర్ మీడియట్ కళాశాలలకు వెళ్తుండేడివారు. అలా బయటకు వెళ్లకూడదని ఇంటర్మీడియట్ విద్యను కూడా గురుకుల పాఠశాలల్లో అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకువచ్చిన అన్ని గురుకుల పాఠశాలలను ప్రతి సంవత్సరం అప్‌గ్రేడ్ చేసుకొంటూ ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం చదివే విధంగా చూసుకొంటూ, ఇంటర్మీడియట్ పూర్తయిన తరువాత కూడా పేద విద్యార్థులు ఎక్కడికి వెళ్లి, ఎక్కడ చదువాలో తెలియనటువంటి పరిస్థితుల్లో ఉండి చదువు అంతటితో ఆపేసి వెనక్కి వెళ్లినటువంటి పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి, ఈ విషయాన్ని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా గుర్తించి ఈ రాష్ట్రంలో గతంలో లేనటువంటి డిగ్రీ స్థాయిలో గురుకుల పాఠశాలలను స్థాపించడం జరిగింది. మరీ ముఖ్యంగా ఎస్సీ వర్గాల్లో గతంలో పదవ తరగతి చదివిన తరువాత మళ్లీ ముందుకుపోయే అవకాశమే లేకుండే. కానీ ఏకమొత్తంగా ఒకేసారి 32 డిగ్రీ కళాశాలలను మహిళల కోసం స్థాపించడం జరిగింది. అదేవిధంగా 22 డిగ్రీ కళాశాలలను ఎస్టీ విద్యార్థుల కోసం, 33 డిగ్రీ కళాశాలలను బిసి విద్యార్థుల కోసం ఏర్పాటు చేయడం జరిగింది. రెసిడెన్షియల్ పాఠశాలల్లో కేవలం డిగ్రీ స్థాయి వరకే చదువుకునే అవకాశమే కాకుండా, దీంట్లో ప్రత్యేకమైన కోర్సులను ప్రవేశపెట్టి వారు అన్ని రకాల విద్యనభ్యసించే విధంగా విద్యను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

ఇందులో Law, Pharmacy, Fashion Designing, Agriculture, Film making, Computer Courses లాంటివన్నీ ఈ డిగ్రీ కళాశాలల్లో కల్పిస్తూ ఈరోజు ప్రభుత్వ గురుకుల పాఠశాలలను ముందుకు తీసుకుపోవడం జరుగుతోంది. అంతే కాకుండా, ఉన్నతంగా చదువుకోవాలనుకునే పిల్లలను మరింత ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో 38 Centre of Excellence Colleges స్థాపించి ఒక ప్రత్యేకమైన శ్రద్ధ వారిపై పెట్టడం ద్వారా మంచి ఫలితాలను మనం సాధిస్తున్నాం.

10.40 and 10.50 ఉ.

గతంలో చూసినట్లయితే 1,54,000 ఉన్నటువంటి విద్యార్థుల సంఖ్య ఈరోజు 1,022 గురుకుల పాఠశాలలను నిర్వహించడం వల్ల 6 లక్షల 10 వేల మంది పేద విద్యార్థులు చాలా ఉన్నతమైనటువంటి విద్యను అందించేటువంది ప్రయత్నం దేశంలో మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలో జరిగింది, దాని ఫలితాలు మన కళ్ళ ముందు కనిపిస్తున్నాయి అధ్యక్షా. ఈ గురుకుల పాఠశాలలో చదివినటువంటి విద్యార్థులు ఎవరైతే ఉన్నారో, గతంలో డబ్బులున్నటువంటి వాళ్ళు కార్పొరేటు, ప్రైవేటు విద్యాసంస్థలలో చదివి ఏ రకమైనటువంటి సంతృప్తి పొందేవారో ఇప్పుడు ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి గురుకుల పాఠశాలలలో చదివినటువంటి విద్యార్థులు కూడా ఆ సంతృప్తిని అవే ఫలితాలను కూడా తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలనేటువంటిదే ప్రధానమైన ఉద్దేశ్యం. అందుకోసమే ఇంత పెద్ద సంఖ్యలో గురుకులాలు ప్రారంభించినప్పటికీ గౌరవ సభ్యులు చాలా మంది గత శాసనసభలో కావచ్చు, ఇప్పుడు కావచ్చు పదేపదే అడుగుతున్నటువంటి ప్రశ్న ఏంటంటే అద్దె భవనాలల్లో ఎన్ని స్కూళ్ళను నిర్వహిస్తున్నారని అడుగుతున్నారు. ప్రభుత్వమే ఈ భవనాల అద్దెను చెల్లిస్తున్నది. అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నది. ప్రభుత్వం ప్రయారిటీవారీగా ఈ భవనాల నిర్మాణం కూడా ఖచ్చితంగా చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అద్దె భవనాలలో పాఠశాలలను నిర్వహించినప్పటికీ కూడా ఉన్నతమైనటువంటి విద్యను అందించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు పోవడం జరుగుతుంది. దీనిలో భాగంగానే ఇప్పటివరకు గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు అడిగినట్టుగా దాదాపు 54 భవనాల నిర్మాణం పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి.

అదేవిధంగా ఈ గురుకుల పాఠశాలల్లో చదువుతున్నటువంటి పిల్లలు చూపించినటువంటి ప్రతిభకు అనుగుణంగా ఈరోజ ఎం.బి.బి.ఎస్, నీట్, ఐ.ఐ.టి, ఐ.ఐ.ఎంల ద్వారా సెంట్రల్ యూనివర్సిటీలలో దాదాపు 6000 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారని చెప్పడానికి నేను గర్వ పడుతున్నాను అదేవిధంగా వేలది మంది గురుకుల పాఠశాలల్లో చదివి బయటకు వెళ్ళినటువంటి వాళ్ళు మంచి ఉద్యోగాలు సాధించి ఈరోజు గొప్ప జీవితాన్ని గడపడం చాలా సంతోషమైనటువంటి విషయం. గురుకుల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో క్రీడా రంగంలో కూడా బ్రహ్మాండంగా ముందుకు దూసుకు పోతున్నారు. రాష్ట్రస్థాయిలో మొత్తం ఫలితాలను పోల్చుకుంటే 95 శాతం ఫలితాలతో గురుకులాలు ముందుకు సాగుతున్నాయి. ఈ గురుకుల పాఠశాలలు సాధించిన విజయాలను చూసి దేశంలో ఉన్నటువంటి అనేక రాష్ట్రాలు ఆయా రాష్ట్రాలలో కూడా గురుకులాలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన అధికారులు మన రాష్ట్రంలోని గురుకులాలలో ఒకరోజు ఉండి పాఠశాలల నిర్వహణ ఎట్లా జరుగుతుందనే విషయాలను తెలుసుకుని వారి రాష్ట్రాలలో అమలు చేసేటువంటి ప్రయత్నం కూడా జరుగుతుంది. ఇది తెలంగాణా రాష్ట్రానికి గర్వకారణమని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. ఈ సమాజంలో ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ వర్గాలకు చెందిన వారు ఉన్నతంగా ఎదగాలంటే విద్య ఒక్కటే పరిష్కారమని నమ్మినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కాబట్టే ఈ గురుకుల విద్యాలయాల పట్ల బ్రహ్మాండమైనటువంటి శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, వీటిని ముందుకు నడిపించడం జరుగుతోంది. అందుకే ఈరోజు గురుకులాలకు డిమాండు కూడా పెరిగింది. ఇంతకుముందు గౌరవ సభ్యులు రసమయి బాలకిషన్‌గారు, హరిప్రియ నాయక్ గారు, అక్బరుద్దీన్ ఒవైసీగారు గురుకులాల సంఖ్యను పెంచమని అడిగారు. డిమాండు కూడా ఎక్కువగా ఉన్నది కాబట్టి భవిష్యత్తులో వీటి సంఖ్యను పెంచడంతోపాటూ గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక గొప్ప ప్రయత్నం కూడా చేశారు. ఈ మధ్య కాలంలో ఒక్క గురుకుల పాఠశాలలే కాదు గ్రామాలలో, పట్టణాలలో ఉన్న పాఠశాలలన్నిటినీ కూడా బాగుచేసి ఉన్నతమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా గ్రామాలలో ఉండేటువంటి ప్రైమరీ, ఉన్నత పాఠశాలలను బ్రహ్మాండగా తీర్చిదిద్ది అక్కడ కూడా మంచి విద్యను అందిస్తున్నారు. వీటిని కూడ పెంచేటువంటి ప్రయత్నం ఈ ప్రభుత్వం తప్పకుండా చేస్తుందని తెలియజేస్తున్నాను. బెల్లంపల్లిలో నీట్ కోచింగ్

ఏర్పాటుచేస్తే బాగుంటుందని గౌరవ సభ్యులు చిన్నయ్య గారు కోరడం జరిగింది. మీరు చెప్పిన విషయాన్ని పరిశీలించి వీలైతే తప్పకుండా చేసే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. పెద్దలు అక్బరుద్దీన్ ఓవైసీగారు గురుకులాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని అడిగారు. ఏకమొత్తంగా చెప్పినట్లయితే 6 లక్షల 10 వేల మంది ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ విద్యార్థులు గురుకులాలలో విద్యను అభ్యసిస్తున్నారని తెలియజేస్తున్నాను. ఖచ్చితంగా ఇదొక మంచి పరిణామంతో మనం ముందుకు పోవడం జరుగుతోందని ఈ సందర్భంగామనవి చేస్తూ, కొత్త గురుకుల భవన నిర్మాణాల కోసం ప్రభుత్వం తప్పకుండా కట్టుబడి ఉంది. దశల వారీగా వాటి నిర్మాణాలు పూర్తి చేసి విద్యార్థులకు మంచి సౌకర్యాలు అందించేటువంటి ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ ధన్యవాదాలు.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, in the note which has been tabled in this House details have been given about the colleges and also about the schools. I thank the Minister Saheb for giving all the replies. Only one thing which I want to bring to the notice through you to the Hon'ble Minister is about the Degree Colleges. Sir, if we see the number of Degree Colleges in all the Departments whether BC Corporation, SC Corporation and all, there are many Degree Colleges which have come up. If we have to see the new Degree Colleges for Women in TSWREIS is 30 and in TTWREIS for men there are 7 and for women 15. In BC Corporation for Men there are 16 and for women it is 17. But when we see Minority Residential Colleges in TMREIS, it is zero. Through you I would request the Hon'ble Minister Saheb that

اقلیتوں کے لئے بھی اس سال سے اگر آپ ایک یا دو ڈگری کالجس بھی شروع کریں تو اچھا ہوگا۔ میں آپ کے ذریعہ ایک اور بات یہ کہوں گا

....

Last year, through TMREIS, we were successful to conduct coaching for all competitive exams including NEET and EAMCET in Old City.

گزشتہ سال EAMCET کی coaching میں جو طلبہ crack نہیں کر سکے یا crack کرنے کے بعد ان کو سیٹ نہیں ملی، وہ طلبہ اس سال long term coaching چاہ رہے ہیں۔ آپ TMREIS کے ساتھ مل کر پرانے شہر میں long term coaching شروع کر سکتے ہیں۔ اگر آپ کے پاس جگہ نہیں ہے...

I am ready to give my school building which I had given last year. This year also I will give it.

آپ یہاں پر ہمارے مسابقتی امتحانات کے لئے اگر faculty کو رکھ کر long term coaching کا ایک سنٹر قائم کریں گے تو میں آپ کا ممنون و مشکور رہوں گا۔ اقلیتوں کے لئے ڈگری کالجس کی بھی کمی نہیں ہیں۔ تو میں حکومت سے درخواست کروں گا کہ اگر اس سال کم از کم ایک Women اور ایک Men کا ڈگری کالج شروع کیا جائے تو اس سے ایک اچھا پیغام جائے گا کہ اقلیتوں کے لئے بھی ایک ڈگری کالج ہے۔

శ్రీ కొప్పుల ఈశ్వర్:- గౌరవ సభ్యులు అక్బరుద్దీన్‌గారు చెప్పినట్లు, ఏవైతే 271 గురుకుల పాఠశాలలు ఉన్నాయో వీటిని 10వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నుంచి రెండవ సంవత్సరం వరకు అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఏకమొత్తంలో ఒకేసారి 204 గురుకుల పాఠశాలలు మైనారిటీ విద్యార్థులకు అందించడం జరిగింది. వాటి ఫలితాలు కూడా చాలా బ్రహ్మాండంగా వస్తున్నాయి. అనేక మంది పిల్లలకు చదువుకునే అవకాశం వచ్చింది. తప్పకుండా మీరు అడిగినట్టుగా బాలుర కోసం ఒక డిగ్రీ, బాలికల కోసం ఒక డిగ్రీ కాలేజీలను ఏర్పాటుచేసే విషయాన్ని ఆలోచన చేస్తాం. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకువెళ్ళి తప్పకుండా ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. కాంపిటీటివ్ ఎడ్యుకేషన్ కొరకు వారు ఒక సెంటరు అడిగారు, అకామిడేషన్ కూడా కల్పిస్తామని అక్బరు గారు చెప్పారు, సాధ్యమైతే తప్పకుండా దాన్ని పరిశీలించి పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER :- Question No.1278..

CHARMINAR PEDESTRIANIZATION PROJECT

LAQ.No.1278 (3) Sarvasri Akbaruddin Owaisi, Mumtaz Ahmed Khan, Mohd. Moazam Khan, Sri Jaffar Hussain, Sri Syed Ahmed Pasha Quadri, Ahmed Bin Abdullah Balala, and Kausar Mohiuddin:- Will the Minister for Municipal Administration & Urban Development be pleased to state:

(a). whether it is a fact that in April 2016, the Telangana Government has declared that Charminar Pedestrianization Project (CPP) would be completed within six months; but after years of planning and execution, the said project is yet to be made operational;

(b). whether it is also a fact that Government issued orders in GO No.429 for the Construction of Iconic Pedestrian Bridges opposite to Salarjung Museum for accommodating hawkers of CPP Project and multi-level car parking at QQSUDA Complex;

(c). if so, the reasons for the delay in this regard;

(d). the present status of CPP and the time by which it will be completed with all amenities?

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (SRI K.TARAKA RAMA RAO):- a) Yes Sir, The specified works are completed within time and further proposed works are in various stages of progress.

b) & c) Yes Sir,

Government vide G.O.Rt.No.37, MA&UD (UBS) Dept., dt: 29.01.2022 and vide Memo No.6874/UBS/2021, dt: 06.07.2022 sanctioned an amount of Rs.40.00 Crore for Construction of Iconic Pedestrian Bridge at Afzalgunj on Musi River for accommodating hawkers of CPP project. The tenders for the same were called (4) times but unfortunately no bidder had participated. The tender for 5th call is under process otherwise it will be taken up departmentally. In addition, Sardar Mahal restoration, heritage façade improvement of Laad Bazaar and Re-development of Murghi Chowk are going on.

As regards, the Multi level car parking at QQSUDA, the estimates are under preparation and tenders will be called very soon.

d) The present Status of CPP works are in various stages of progress. Further the CPP project with all the facilities will be completed by end of 2024.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, through you I thank the Hon'ble Minister for Municipal Administration, Mr. KTR Saheb for giving us a reply that he would be completing this project. But, at the same time, I have some few supplementary questions. I may recall that it is the only project launched in the year 2000, which is yet to be completed even as we may celebrate its silver jubilee launch I would say Sir. In the previous Session also KTR Saheb had assured us that the results will be seen in six months. But still we are awaiting, it is not happening. The second question is what is the present status of various components of CPP and the expenditure incurred on the project so far. The third question is that for completion of Charminar Pedestrianization Project, this project has been handed over to Quli Qutub Shah Urban Development Authority. If I am wrong, I may be corrected. Sir, I would like to know from the Hon'ble Minister.

اس کے لئے فنڈس کہاں سے آئیں گے؟ کیا جی ایچ ایم سی دے گی یا آپ ایچ ایم ڈی اے سے دے رہے ہیں یا ریاستی حکومت کی جانب سے فنڈس دیے جائیں گے؟ میں یہ بھی جاننا چاہوں گا کہ۔۔۔

How much of amount is required and allocated for the completion of this project. Sir, I would also like to know as to how many structures are affected under this project till now and how many structures are acquired and demolished for road widening and when would this task be completed? What are the main reasons for the delay in the implementation of this project? What are the steps taken by the Government to rehabilitate the present shop owners and petty vendors affected by the

project in the area so as to ensure their livelihood? The reason for me asking this question in spite of Hon'ble Minister Saheb giving a reply that bridges would be constructed, is it has been more than 20 years that a survey was conducted and all the affected vendors were identified and now because of 25 years the numbers have increased. On behalf of my Party we have proposed that ...

ہماری پارٹی نے موسیٰ ندی پر تین پل بنانے کی تجویز دی تھی۔ تو کیا آپ وہاں پر تین پل بنا رہے ہیں یا پھر ایک پل بنا رہے ہیں؟

Sir, earlier also beautiful drawings were prepared and they were shared with the Old City MLAs. Later on, those drawings were not accepted due to some reasons. What are the new proposals?

آپ جو ٹنڈرس بلا رہے ہیں اور کنسٹرکشن آگے نہیں آ رہے ہیں بول رہے ہیں تو کیا آپ نے پرانے drawings and designs پر ٹنڈر بلایا ہے یا نئے؟ آپ سالار جنگ میوزیم کے سامنے ایک یا دو یا تین پل کب بنائیں گے؟

Because if we construct only one bridge, it will not accommodate all the affected people. So, I request that at least three bridges should be constructed for hawkers and petty vendors/ businessmen.

آپ نے اپنے جواب میں پارکنگ کے تعلق سے بھی کہا ہے کہ چار مینار کے پرانے بس اسٹانڈ اور پرانے پنشن آفیس خلوت کے پاس پارکنگ لاٹ بنایا جا رہا ہے۔ اسی طرح قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کے آفس میں ایک پارکنگ لاٹ بنایا جا رہا ہے اور CPP کے ایک حصہ کے طور پر آپ چار مینار کے پاس بھی ایک پارکنگ لاٹ بنا رہے ہیں تو۔۔۔

Through you I would like to request the Hon'ble Minister Saheb that

اس پارکنگ لاٹ کو کامیاب بنانے کے لئے۔۔۔

we can give one or two floors for commercial purpose and rest for the parking lot.

اگر ہم اس میں commercial space بھی allocate کریں گے تو۔۔۔

I think the Contractors will come forward for tenders. In addition to that, how many slip roads are proposed under the CCP Project and their present status?

کیونکہ اب ایک طرف سے میٹرو ریل آ رہی ہے۔ میں حکومت کا شکریہ ادا کرتا ہوں کہ میٹرو ریل کے کاموں کے آغاز کرنے کا وعدہ کیا گیا ہے اور کاموں کا آغاز ہونے جا رہا ہے لیکن اس کے بعد میں یہ بتانا چاہ رہا ہوں کہ CPP ایک طرف آ جائے گا اور دوسری طرف میٹرو ریل کا کام ہوگا تو اس سے کافی congestion ہوگا۔

There were few roads which were proposed.....

جیسے آؤٹر رنگ روڈ ہے اور دوسری سڑکیں ہیں۔ تو ان ساری سڑکوں کو مکمل کرنے کے لئے کتنا وقت لگے گا، کتنی سڑکیں مکمل ہو چکی ہیں اور کتنا کام باقی ہے؟

Sir, I have the details which I have received from the Quli Qutub Shah Urban Development Authority in which they have given a statement stating that the total number of works are 36 and for that the amount required is Rs.461.15 Crores; completed works are 8 and the amount spent is Rs.29.62 Crores i.e. only 6% and works in progress are 9, the amount is Rs.93.70 Crores i.e. 20% and Works yet to be taken-up are 19 and the amount required for these works is Rs.337.83 Crores.

تو میں منسٹر صاحب سے درخواست کروں گا کہ یہ کام بہت دن سے زیر التواء ہیں۔ میں اس پر آپ کو بار بار توجہ دلاتا رہا ہوں اور یہ 25 برس اس کام کی Silver Jubilee ہو رہی ہے۔

First time when I got elected in Andhra Pradesh Legislative Assembly from that time till now,

CPP کے بارے میں ہم بار بار نمائندگی کر رہے ہیں۔ ہم امید کرتے ہیں کہ آپ اس کام کو جلد سے جلد تیزی کے ساتھ مکمل کریں گے کیونکہ ہم دیکھتے ہیں کہ جو کام ابھی شروع نہیں ہوئے ہیں ان کاموں کو شروع کرنے کے لئے کم از کم سو کروڑ روپئے کی ضرورت ہوگی۔ تو میں اس کے لئے کم از کم سو کروڑ روپئے جاری کرنے کے لئے آپ کے ذریعہ منسٹر صاحب سے درخواست کروں گا۔

SRI K. TARAKA RAMA RAO:- Speaker Sir, it is true that the project was started in

2001, I do regret the delay honestly because even in the last Session and the Session before also I had promised that this would be done expeditiously. Even I had visited a couple of times. Unfortunately, the kind of progress I also wanted has not come about. I also do regret Sir.

لیکن میں اکبر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ جس دن اس کام کی شروعات ہوئی تھی، آپ جوان تھے لیکن آج اتنے جوان نہیں رہے۔ میں بھی شائد اس وقت جوان تھا، لیکن آج میں بھی بوڑھا ہو گیا۔ آپ کی بیٹی تو بیرسٹر بن گئی ہے، لیکن میرا بیٹا ابھی کالج جا رہا ہے۔ ہمارے سارے محکموں کے آفیسرس یہاں پر بیٹھے ہوئے ہیں۔ میں آپ کو Silver Jubilee تو نہیں منانے دوں گا، یہ میں آپ کو پکہ بول رہا ہوں۔ اگر ہم Silver Jubilee منائیں گے تو ایک شاندار طریقہ سے چار مینار کے دامن میں ایک زبردست جلسہ کریں گے، ایسا جلسہ کریں گے کہ پورا حیدرآباد وہاں آئے گا اور ضرور سب کو خوش کرنے کے لئے ایک اچھا ماحول بنائیں گے، میں یہ وعدہ کرتا ہوں۔ آپ نے پوچھا کہ ان کاموں کے لئے فنڈس کون دے رہے ہیں۔

Sir, so far GHMC has been supporting through QQSUDA. We have also given some money from Government. We have also taken money from HMDA for restoration of heritage sites. During our last meeting, then immediately on your request and on the request of Hon'ble MP, Hyderabad, I had released Rs.150 Crore from HMDA specifically for road widening in the 7 Constituencies and especially those abutting Charminar. I would also like to come on record here and tell you, as you have requested now, I am going to announce another Rs.100 Crore from HMDA which will be deposited immediately into the account of QQSUDA so that they can take-up works without any hitch. I assure you of that.

آپ نے باقی جو سوالات پوچھے ہیں، اس کے بارے میں میں آپ کو یہ بتانا چاہتا ہوں کہ۔۔۔

Yes, you are right, the project was conceptualized and initial plans were drawn up in 2001 and without a question it has been delayed and it is actually a matter of great regret. Personally I feel that I have let down the people of older part of Hyderabad. But I would also like to assure you that we are making sincere efforts. In fact, let me just quickly bring you up to speed – outer ring road to a length of almost 5.4 KMs and inner ring road to a length of almost 2.3 KMs has been completed. In addition four slip roads were identified and they have been taken-up for formation. Out of them two roads are completed and two roads are under progress, especially Gulzar House to Royal Function Hall is completed.

11.00 ఉ. 124 properties were acquired there. From Charminar Traffic Police Station to Kali Kaman near BSNL Office, out of 24 properties 17 properties have been acquired and the work is in progress. From Lad Bazar to Mitti ka Sher, award has been passed for 10 properties, but there is a stay from the Court as a result of which there has been a problem, but we are trying to get the stay vacated. From Mecca Masjid to Muhajireen Camp and to Julu Khana Market, unfortunately, there has been a problem with regard to 2 properties belonging to the Department of Minorities Welfare, but as the same pertain to our Government Department, we will discuss the same and try to get the consent. I will instruct Sri Arvind Kumar, Special Chief Secretary, MA&UD Department to discuss the same today itself. In addition to this, you have said that 8 works have been completed. It is true. With regard to the total project cost, there is a slight correction which I would like to make. If there are new elements that are to be added in the project, those can definitely be added. But as of now, the total works in progress and in tender stage are estimated at Rs. 353 crores and 33 lakhs. As you have said, out of the same 8 works have been completed for which Rs.29.63 crores have been spent. Almost 9 works are in progress for which Rs.93.70 crores will be expended. Let me just give you a quick update on all the works that will also be taken up. Construction of the iconic pedestrianization bridge from Salarjung Museum to Afzalgunj Library on Musi River which will cost about Rs.40.00 crores. You have asked as to the number of bridges to be constructed there whether it would be one, two or three in number. We would be constructing 2 Nos. bridges there. One is construction of Iconic Bridge from Salarjung Museum to

Afzalgunj Library and another is from eastern side of Nayapul on Musi River at a cost of Rs.40 crores each. In addition to this we will take up the work of façade development at Lad Bazar at a cost of Rs.36.36 crores for which tender has been called recently. Khursheed Jah Devdi at Hussaini Alam is being uplifted at a cost of Rs.12 crores. You have mentioned about inclusion of commercial element for Multi-level Car Parking at Charminar Old Bus Stand so that the same may be sustainable. It is a good advice. We will certainly consider it. In fact, we are taking up a similar Parking Lot at Nampally. The same model would be applied for the Multi-level Parking at Charminar. Our Engineer-in-Chief, Sri Mohd. Ziauddin is also available here. I would also request him to include commercial element in it so that it becomes viable and easy to execute. In addition to this, one more Multi-level Car Parking at Old Pension Payment Office, Khilwat at a cost of Rs.47.95 crores has also been proposed. Unfortunately, despite our best efforts we did not receive active interests. We will also include commercial element in it so that it may also become viable and bidders would feel that they would get some income through it. We will try this also. You may call for a pre-bid also. If you know anyone whom you feel that they could get the work done in the same manner as at the Parking Lot at Nampally, please invite them so that the same may be a transparent bid. I also assure you that we have been focused on restoration of some of the most beautiful heritage structures of Hyderabad. Moazam Jahi Market is also a beautiful structure, works for which we have fulfilled and we are also focused on other restoration works. It is our dream. Akbar saheb, you have mentioned about celebration of Silver Jubilee in respect of Charminar Pedestrianization Project. All the Legislators here know very well that KCR will again win the elections and become the Chief Minister for a third time. I assure that we would be completing all the works. As I have said with regard to all the heritage structures, and most importantly we are committed to bringing the World Heritage tag to the city of Hyderabad. We have tried and got the tag for the world heritage structures in respect of Qutub Shahi Tombs. We are constantly trying for the World Heritage tag for all the prestigious buildings including Charminar located in the real Hyderabad. You have requested for release of Rs.100 crores. I would like to announce that through HMDA, I will immediately deposit the amount today or tomorrow and the remaining works would also be expedited and completed by the end of 2024. We would never let you celebrate the Silver Jubilee in respect of Charminar Pedestrianization Project and we will satisfy you. Thank you.

جناب اکبر الدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): محترم اسپیکر صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب کا شکریہ ادا کرتا ہوں کہ انہوں نے سو کروڑ روپئے جاری کرنے کا اعلان کیا اور وعدہ کیا کہ چارمینار پیدل راہ رو پراجیکٹ کو جلد از جلد مکمل کیا جائے گا۔ صاحب! میں صرف دو چیزیں آپ کے ذریعہ منسٹر صاحب تک پہنچانا چاہتا ہوں۔ ایک تو Restoration and Renovation of six Kamans ہے رانی گنج، شیخ فیض چھتہ بازار، دیوان دیوڑھی، دبیر پورہ اور حسینی علم کے کمانوں کا جو کام رکا ہوا ہے، بارش کی وجہ سے کافی نقصان ہو رہا ہے اور وہ کمانیں کمزور پڑ رہی ہیں۔ تو ان کمانوں کے کام کو اگر آپ جلدی کروائیں تو ہم ان کمانوں کو بچا سکتے ہیں۔ میں آپ سے یہ بھی کہنا چاہتا ہوں کہ پرانے شہر میں میٹرو ریل آ رہی ہے۔

There was also a discussion and we have had a meeting about bringing in connectivity from Charminar metro station to Charminar through a tram.

تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے درخواست کروں گا کہ ٹرام کے سلسلہ میں ایک فزیبلٹی کمپنی بھی آئی تھی۔ اگر ہم نئے پل کے اسٹیشن کے پاس سے ایک ٹرام لے کر جاتے ہیں تو سیاحوں کے لئے بھی سہولت ہوگی کیونکہ چارمینار پیدل راہ رو پراجیکٹ آنے کے بعد بہت سارے علاقوں میں vehicular movement کو restrict کیا جائے گا۔ تو میں امید کرتا ہوں کہ آپ اس ٹرام کے بارے میں بھی غور کریں گے۔ ہمارے ایم ایل اے، کاروان نے اس سے پہلے بھی کہا تھا کہ شیخ پیٹ سے لے کر قطب شاہی ٹومبس تک بھی اگر ٹرام کا انتظام کیا جاتا ہے تو سیاحوں کو کافی سہولت ہوگی۔ تو میں امید کروں گا کہ آپ ان دو جگہوں پر ٹرام لانے کے بارے میں غور کریں گے اور کمانوں کا جو کام رکا ہوا ہے اس کام میں تیزی پیدا کی جائے گی کیونکہ وہ کمانیں بارش کی وجہ سے کمزور ہو رہی ہیں۔

SRI K. TARAKA RAMA RAO:- I thank Sri Akbaruddin Owaisi. As mentioned by Sri Akbaruddin Owaisi, restoration and renovation of 6 Kamans at Ranigunj, Shaikh Faiz, Chatta Bazaar, Devan Devdi, Dabirpura and Hussaini Alam have already been taken up. You are right that works have been slowed down due to the

rains. I will instruct my Special Chief Secretary to pay a visit today to all the six places and we will take them up briskly. As you have said, a French company from Bodo visited here and they have submitted a preliminary assessment stating that a tram is possible there. But subsequently there was no progress therein. I would like to inform Sri Akbaruddin Owaisi that I will be somewhat busy tomorrow. I request Sri Akbaruddin Owaisi to attend the meeting to be convened on 6th or 7th of August. I will invite you and your Hon'ble MLAs, if they are willing to join. Then, we can actually revive the project and see how we can take this up. We also have considered setting up of cable car but I will also have to look at some internal work before I give you a proper answer. Let us sit together and sort it out. Thank you.

ఆరోగ్య లక్ష్మీ పథకం

ప్రశ్న నెం.1276(04) శ్రీమతి ఎం.పద్మా దేవేందర్ రెడ్డి, బానోత్ హరిప్రియ, శ్రీ ఎస్.రాజేందర్ రెడ్డి:- గౌరవనీయులైన పెడ్యూల్డు తెగలు సంక్షేమ & మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఆరోగ్య లక్ష్మీ పథకం ద్వారా పౌష్టికాహారాన్ని ఎంత మంది గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు మరియు పిల్లలకు సమకూర్చడమయింది;

(ఆ) ఆ వివరాలు ఏమిటి;

(ఇ) నదరు ప్రయోజనం కోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత?

పెడ్యూల్డు తెగలు సంక్షేమ & మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కొప్పుల ఈశ్వర్) :-

(అ) ఆరోగ్య లక్ష్మీ పథకం క్రింద లబ్ధి దారుల మొత్తం సంఖ్య ఈ క్రింది విధంగా ఉంది.

గర్భిణీ స్త్రీలు	20,67,055
పాలిచ్చే తల్లులు	19,26,388
7 నెలల నుండి 3 సంవత్సరాల వరకు పిల్లలు	97,44,438
3-6 సంవత్సరాల పిల్లలు	54,59,211
బరువు తక్కువగా ఉన్న పిల్లలు	1,70,852
మొత్తం	1,93,67,944

ఆ) సంవత్సరం వారీ లబ్ధిదారుల వివరాలు ఈ క్రింది విధంగా అనుబంధం- I రూపంలో ఉన్నాయి.

(ఇ) ఆరోగ్య లక్ష్మీ పథకం కోసం 2015, జనవరి 1వ తేదీ నుండి 2023, జూన్ 30వ తేదీ వరకు రూ.16332.69లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది. సమకూర్చిన వివరాలు అనుబంధం- IIలో జతపరచడమయింది.

అనుబంధం-I

సంవత్సరం	7 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలు	3 నుండి 6 సంవత్సరాల పిల్లలు	తీవ్రంగా బరువు తక్కువగా వున్న పిల్లలు	గర్భిణీ స్త్రీలు	పాలిచ్చే తల్లులు	మొత్తం
2014-15	1055591	631534	28637	265589	263616	2244967
2015-16	1004676	580300	18225	222201	213561	2038963
2016-17	963384	540231	16457	197058	190782	1907912
2017-18	933707	506310	17706	192907	172710	1823340
2018-19	898030	474610	15105	179477	161552	1728774
2019-20	884516	460351	18894	176873	160811	1701445
2020-21	973108	591823	14492	220892	211215	2011530
2021-22	1035015	638251	18195	225673	195858	2112992
2022-23	1000399	514373	12678	196808	179018	1903276
2023-24	1000182	521428	10463	189577	177265	1894745
మొత్తం	9748608	5459211	170852	2067055	1926388	19367944

అనుబంధం-II

(రూ. లక్షలలో)

వరుస సంఖ్య	సంవత్సరం	ఖర్చు
1	2014-15	12095.56
2	2015-16	23992.00
3	2016-17	18007.00
4	2017-18	17631.76
5	2018-19	9791.00
6	2019-20	11673.00
7	2020-21	14068.00
8	2021-22	27528.25
9	2022-23	26446.43
10	2023-24	2093.69 (30-06-2023 తేదీ నాటికి)
	మొత్తం	163326.69

శ్రీమతి ఎమ్.పద్మా దేవేందర్‌రెడ్డి :- అధ్యక్షా, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, తల్లి, బిడ్డ ఆరోగ్యంగా, క్షేమంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు 2015వ సంవత్సరంలో ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి చాలా చక్కగా కొనసాగుతున్నది. ముఖ్యంగా బిడ్డకు జన్మనివ్వడమంటేనే ఒక తల్లికి పునర్‌జన్మవంటిది. తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతున్నది. వీటిని అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అందజేస్తున్నప్పటికీ, తల్లి, బిడ్డకు అవసరమయ్యే పోషక పదార్థాలను ఏజెన్సీల ద్వారా అందిస్తున్న ఆ సప్లయర్స్ కూడా బయోమెట్రిక్ రావడం వల్ల చాలా చక్కగా సప్లై చేస్తున్నారు. ఏ పోషకపదార్థాలను అయితే అందిస్తున్నామో వాటిని మెనూ రూపకంగా బోర్డు ద్వారా డిస్‌ప్లే చేస్తే బాగుంటుందనే సూచన ఇస్తున్నాను. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తున్నందున చాలా చోట్ల అంగన్‌వాడీ భవనాలు అద్దె భవనాల్లో నడవడం లేదా ఆ భవనాలు శిథిలావస్థలో ఉంటున్నాయి. స్వంత భవనాలు లేకపోవడం వల్ల కొన్ని ఇబ్బందికర పరిస్థితులు వస్తున్నాయి కాబట్టి 'మన-ఊరు, మన-బడి' పథకంలో కొత్త పాఠశాలలను ప్రభుత్వం నిర్మించబోతున్నందున అందులో అంగన్‌వాడీ సెంటర్లను కూడా చేర్చినట్లయితే తల్లి, బిడ్డ ఆరోగ్యం గురించి చేసిన పథకం ఇంకా బాగా అమలయ్యే అవకాశం ఉంటుందనే ఉద్దేశాన్ని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

11.10 ఉ. **శ్రీమతి బానోతు హరిప్రియ**:- ధన్యవాదాలు అధ్యక్షా. ఆరోగ్య లక్ష్మి పథకమునేది గర్భిణీ స్త్రీల కోసం, పాలిచ్చే తల్లుల కోసం, అలాగే 7 నెలల నుండి 6 సంవత్సరాలు ఉన్న పిల్లల కోసం రూపొందించబడిన పథకం. ఒక గర్భిణీ స్త్రీగా, ఇప్పుడు పాలిస్తున్న తల్లిగా నా బిడ్డకు కూడా బాలామృతాన్ని ఇవ్వడంతో పాటు ఆరోగ్యలక్ష్మి ద్వారా పూర్తిగా నేను కూడా అన్ని సౌకర్యాలు పొందాను. అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా ఈ సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ అంగన్‌వాడీ కేంద్రాలలో ఆరోగ్యలక్ష్మికి సంబంధించిన పథకాలన్నీ కూడా అందరికీ అందుతున్నాయి. అయితే చాలా చోట్ల అంగన్‌వాడీకేంద్రాలు అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అవి పక్కా భవనాలలో అది కూడా ప్రభుత్వ పరమైన భవనాలలో నిర్వహిస్తే బాగుంటుంది. అలాగే మేము కొన్ని ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడ చాలా మంది అంగన్‌వాడీ కేంద్రాలను శాంక్షన్ చేయాలని అడుతున్నారు.

అలాగే అంగన్‌వడీ కేంద్రాలలో పవర్ సప్లై ఎవరు ఇవ్వాలి, ఎలా ఇవ్వాలనే దానిమీద స్పష్టత లేకపోవడం వల్ల చిన్న పిల్లలు కూర్చోవడానికి ఇబ్బందిగా ఉంటున్నది. కాబట్టి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించినట్లయితే బాగుంటుంది. ఆ విధంగా అన్ని సౌకర్యాలు కల్పించినట్లయితే అక్కడికి వచ్చే గర్భిణీ స్త్రీలకు గాని, పిల్లలకు గాని ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కొప్పుల ఈశ్వర్ :- అధ్యక్షా, ఆరోగ్యలక్ష్మి, దీనికి అనుబంధంగా ఉన్న పోషక ఆహార కార్యక్రమం ఏదైతే ఉన్నదో మన రాష్ట్రంలో చాలా గొప్పగా అమలు చేయడం జరుగుతోంది.

ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం మాతా, శిశు సంరక్షణ మరియు వారి యొక్క మరణాలను తగ్గించడమే ప్రధాన ఉద్దేశ్యంగా చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతోంది, గర్భిణీలు, బాలింతల యొక్క వివరాలను అంగన్‌వాడీ కేంద్రాలలో సేకరించి వారికి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను వారు తీసుకునే విధంగా ప్రోత్సహించి వారిలో రక్తహీనతను నివారించే ప్రయత్నం ఈ కేంద్రాల ద్వారా చేయడంతో పాటు పోషకాహారాన్ని ఇస్తూ, వారిని ఆరోగ్యంగా ఉంచే గొప్ప ప్రయత్నం జరుగుతోంది. అంతేగాకుండా ఈ హెల్త్ చెకప్ విషయంలో ఎప్పటికప్పుడు వారికి కావలసిన టీకాలు, మందులు అందించడంతోపాటు ICDS ప్రాజెక్ట్స్ ద్వారా నిర్వహించబడుతున్న 35,700 అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. 2015, జనవరి 1వ తేదీ నుండి అమలవుతున్న ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ద్వారా 50:50 నిధుల ద్వారా దేశమంతా నిర్వహిస్తున్నప్పటికీ మన రాష్ట్రంలో మాత్రం మన ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారి యొక్క చొరవతో రెగ్యులర్‌గా ఈ కేంద్రాలలో అదనంగా గుడ్లు మరియు పాలు ఇవ్వడం ద్వారా ఇంకొక 20 శాతం అంటే, 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 50 శాతం కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా ఈ కార్యక్రమాన్ని చాలా విజయవంతంగా నిర్వహించడం జరుగుతోంది. అందుకే ఈ పథకానికి మంచి ప్రాచుర్యం మన రాష్ట్రంలో కూడా ఉంది. ఇప్పటి వరకు మొత్తం 1,93,67,944 మంది లబ్ధి పొందడం జరిగింది. ఈ పథకం క్రింద 2014-15 సంవత్సరం నుండి 2023-24 సంవత్సరం వరకు రూ.1633.26 కోట్లను ఖర్చు చేయడం జరిగింది.

ఒకటి, రెండు ప్రశ్నలు శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి గారు, శ్రీమతి బానోతు హరిప్రియ గార్లు అడగడం జరిగింది. ఈ అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు ఉంటే బాగుంటుందన్నారు. మన ఊరు – మన బడి కార్యక్రమంలో ఇప్పటికే ప్రభుత్వం టేకప్ చేస్తున్నది. అదేవిధంగా మెను బోర్డ్స్ కూడా పెడితే బాగుంటుందని చెప్పారు. ఇప్పటికే చాలా చోట్ల ఉన్నాయి. ఎక్కడైన లేనట్లయితే తప్పకుండా వాటిని పెట్టే ప్రయత్నం చేస్తాం. అలాగే పవర్ సప్లై విషయంలో కూడా కొన్ని ఇబ్బందులున్నాయని చెప్పారు. ఎక్కడైతే పవర్ సప్లై ఇబ్బందులున్నాయో వాటి రిపోర్టు తెప్పించి, అటువంటి సమస్యలు రాకుండా చేస్తాం.

హైదరాబాదు మహానగర పాలక సంస్థ పరిధిలో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పనులు

ప్రశ్న నెం.1268(5) సర్వశ్రీ మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీ, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వ్యూహాత్మక రోడ్డు అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్‌డిపి) క్రింద పనుల ప్రస్తుత స్థితి ఏమిటి;

(ఆ) ఇప్పటి వరకు పూర్తయిన పనుల సంఖ్య ఎంత;

(ఇ) ఎప్పటిలోగా మిగిలిన పనులను పూర్తి చేయడమవుతుంది;

(ఈ) సదరు కార్యక్రమం కోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత?

మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- (అ)హైదరాబాద్ నగరంలో వ్యూహాత్మక రోడ్డు అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్‌డిపి) క్రింద 48 పనులను జిహెచ్ఎంసి ద్వారా 42 పనులు, హెచ్ఎండిఏ ద్వారా 1 పని, ఆర్&బి/ఎన్‌హెచ్/ఎన్‌హెచ్ఏఐ ద్వారా 5 పనులు చేపట్టడమయింది. 35 పనులను జిహెచ్ఎంసి ద్వారా 32 పనులు, హెచ్ఎండిఏ ద్వారా 1 పని, ఆర్ & బి ద్వారా 2 పనులు పూర్తి చేయడమయింది. 13 పనులను జిహెచ్ఎంసి ద్వారా 10 పనులు, ఎన్‌హెచ్ఏఐ/ఎన్‌హెచ్ ద్వారా 3 పనులు కొనసాగుతున్నాయి. ఈ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఆ) 35 పనులకు గాను జిహెచ్ఎంసి ద్వారా 32 పనులు, హెచ్ఎండిఏ ద్వారా 1 పని, ఆర్ & బి ద్వారా 2 పనులు పూర్తి చేయడమయింది.

(ఇ) దిగువ పేర్కొన్న సమయ పట్టికలో పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయడమయిందని ఆశించడమయింది.

ఆగస్టు 2023

- ఇందిరాపార్కు నుండి విఎస్‌టి

అక్టోబరు 2023

- బైరామల్‌గూడ ఎల్‌హెచ్‌ఎస్‌లూప్ (క్లోవర్ 2)
- బైరామల్‌గూడ ఆర్‌హెచ్‌ఎస్‌లూప్ (క్లోవర్ 1)

నవంబరు 2023

- బైరామల్‌గూడ 2వ లెవెల్ ఫ్లై ఓవర్

మార్చి 2024

- ఫలక్‌నుమా వద్ద ఆర్ఓబి
- శాస్త్రీపురం వద్ద ఆర్ఓబి

జూన్ 2024

- నల్గొండ X రోడ్ నుండి ఓవైసీ జంక్షన్ ఫ్లై ఓవర్
- శిల్ప లే-అవుట్ గచ్చిబౌలి జంక్షన్

స్టేజ్- II నుండి

డిసెంబరు 2024

- ఆరాంఘర్ నుండి జూపార్క్ ఫ్లై ఓవర్
- ఉప్పల్ ఫ్లై ఓవర్

(ఈ) రూ.8052.92 కోట్ల ఆర్థిక అంచనా వ్యయంతో ఎస్ఆర్‌డిపి 1వ దశ పనులను చేపట్టడమయినది. ఇప్పటి వరకు భూసేకరణతోపాటుగా ఎస్ఆర్‌డిపిపై రూ.7028.17 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

అనుబంధం

ఎస్ఆర్‌డిపి క్రింద పూర్తయిన పనుల వివరాలు :

వరుస సంఖ్య	పని పేరు	అంచనా వ్యయం (రూ.కోట్లలో)
	ఎ.జిహెచ్ఎంసి	
1	అయ్యప్ప సొసైటీ జంక్షన్ వాహన అండర్ ప్రాసెస్	447.01
2	మైండ్ స్పేస్ జంక్షన్ వాహన అండర్ ప్రాసెస్	
3	మైండ్ స్పేస్ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్	
4	రాజీవ్‌గాంధీ స్విచ్యూ ఫ్లైఓవర్	
5	బయో డైవర్‌సిటీ ఫ్లైఓవర్-స్థాయి- II	
6	బయో డైవర్‌సిటీ స్థాయ్యిమొదటి ఫ్లైఓవర్	
7	కేబుల్ స్టేయిడ్ బ్రిడ్జితో అనుసంధానిస్తూ రోడ్ నెం.45 నుండి దుర్గం చెరువు వరకు 4 లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం	164.57
8	దుర్గం చెరువు వద్ద కేబుల్ స్టేయిడ్ బ్రిడ్జి	184.00
9	హైటెక్ సిటీ వద్ద ఆర్‌యుబి యొక్క నిర్మాణం రైల్వే స్టేషన్ దగ్గర బ్రిడ్జ్ నెం.215	59.09
10	7 రహదారుల జంక్షన్, విన్సర్ వ్యాలీ జంక్షన్ మీదుగా 6 లైన్ల 2 వే ఫ్లైఓవర్ నిర్మాణం	333.55
11	చింతలకుంట చెక్ పోస్ట్ జంక్షన్ వద్ద వాహన అండర్ ప్రాసెస్	418.65
12	కామినేని ఎల్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్	
13	ఎల్.బి.నగర్ ఎల్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్	
14	ఎల్.బి.నగర్ ఎల్‌హెచ్ఎస్ వాహన అండర్ ప్రాసెస్	
15	కామినేని ఆర్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్	
16	బైరామల్‌గూడ ఆర్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్	
17	ఎల్.బి.నగర్ ఆర్‌హెచ్ఎస్ అండర్ ప్రాసెస్	
18	బైరామలగూడ ఎల్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్	
19	నాగోల్ 6 లైన్ల ఫ్లైఓవర్	
20	ఎల్.బి.నగర్ ఆర్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్	
21	బ్లాక్‌స్పాట్‌ను సరిదిద్దడం కోసం వంజగుట్ట స్మశానవాటిక (చట్నీస్) వద్ద ఇరుకైన రోడ్డును విస్తరించడం	5.95
22	తార్నాకా వద్ద సికింద్రాబాద్-కాజీపేట రైల్వే లైన్ల మీదుగా లాలాపేట ఆర్‌యుబి పునరుద్ధరణ	5.85
23	ఉత్తమ్‌నగర్ ఆర్‌యుబి	29.39
24	సికింద్రాబాద్-మన్మాడ్ విభాగంపై మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్ స్టేషన్ల మధ్య లాలాగూడ హాల్ట్ స్టేషన్ యార్డ్‌లో కి.మీ.618/0-100 వద్ద ఎల్‌సి.నెం.256/ఇలో వున్న ప్రస్తుత లెవెల్ క్రాసింగ్ గేట్‌కి బదులుగా తుకారాం గేట్ 4 లైన్ల ఆర్‌యుబి నిర్మాణం	71.43
25	చట్నీస్‌కి ఎదురుగా వంజగుట్ట స్మశానవాటికలోకి అందుబాటు రోడ్డు అభివృద్ధి కోసం స్టీల్ బ్రిడ్జి నిర్మాణం, రోడ్ నెం.1 బంజారాహిల్స్ నుండి స్మశానవాటిక నుండి నిర్మ్రమణ రోడ్డు అభివృద్ధి.	17.00
26	ఉప్పుగూడ లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యుబి మురుగు కాలువ వ్యవస్థ నిర్మాణం, ఉప్పుగూడ లెవెల్ లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యుబి కోసం గ్రావిటీ ద్వారా వరదనీటి మళ్ళింపు	22.86

వరుస సంఖ్య	పని పేరు	అంచనా వ్యయం (రూ.కోట్లలో)
27	ఓవైసీ హాస్పిటల్ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ / గ్రేడ్ సెపరేటర్లు	93.69
28	ఐహాదూర్‌పూర జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ / గ్రేడ్ సెపరేటర్లు	107.14
29	చాంద్రాయణ్‌గుట్ట జంక్షన్ వద్ద గ్రేడ్ సెపరేటరు ప్రస్తుతం పొడిగించడం	41.55
30	కొత్తగూడ, కొండాపూర్ జంక్షన్ ఐయో టెక్నికల్ గార్డెన్ వద్ద మల్టీ లెవెల్ ఫ్లైఓవర్ / గ్రేడ్ సెపరేటర్ల యొక్క నిర్మాణం	271.50
31	ఎలివేటెడ్ నిర్మాణంతో నవా గచ్చిబౌలి జంక్షన్ నుండి గచ్చిబౌలి వయా గ్యాస్ కంపెనీ శిల్ప లే-అవుట్ నుండి 120 వెడల్పు ఏర్పాటు	300.00
	1వ-దశ మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణం	
32	4 లైన్ల క్యారేజ్‌వే (ఖైతలాపూర్) కోసం హైటెక్ సిటీ బోరబొండ స్టేషన్ల మధ్య కి.మీ. 170/40-42 వద్ద అప్రోచ్‌లతోపాటుగా ఆర్‌యుబి నిర్మాణం	83.06
	బి. ఇతర శాఖలు	
33	హైదరాబాదు ఓఆర్ఆర్ మెదక్ విభాగంలో రీహేబిలిటేషన్, స్థాయి పెంపు	426.52
34	బాలానగర్ X రోడ్ల ఫ్లైఓవర్	387.00
35	మల్కాజిగిరి, ఆనంద్‌బాగ్ వద్ద ఆర్ఓబి	39.64
	ఉప-మొత్తం	3509.45

బి. పనులు పురోగతిలో ఉన్నాయి :

వరుస సంఖ్య	పని పేరు	అంచనా వ్యయం (రూ.కోట్లలో)
	ఎ.జిహెచ్ఎంసి	
1	బైరామలగూడ ఎల్‌హెచ్ఎస్ లూప్ (క్లోవర్ 2)	348.93
2	బైరామలగూడ ఆర్‌హెచ్ఎస్ లూప్ (క్లోవర్ 1)	
3	బైరామలగూడ 2వ స్థాయి ఫ్లైఓవర్	
4	రాంనగర్ నుండి బాగ్ లింగంపల్లి (2వ దశ) వరకు 2వ స్థాయి ఫ్లైఓవర్ బైడైరక్షనల్ 3-లైన్లు, విఎస్‌టి నుండి ఇందిరాపార్కు వరకు 4 లైన్ల బైడైరెక్షనల్ ఫ్లైఓవర్	516.29
5	ఫలక్‌నుమా వద్ద ఆర్ఓబి	52.57
6	ఎలివేటెడ్ నిర్మాణంతో నవా గచ్చిబౌలి జంక్షన్ నుండి గచ్చిబౌలి వయా గ్యాస్ కంపెనీ శిల్ప లే-అవుట్ నుండి 120 వెడల్పు ఏర్పాటు (స్టేజ్- II)	376.80
7	ఓవైసీ జంక్షన్ ఫ్లైఓవర్ X రోడ్లు	527.37
8	శాస్త్రీపురం వద్ద ఆర్ఓబి	95.52
9	జూ పార్క్ ఫ్లైఓవర్ నుండి ఆరాంఘర్	636.80
10	ఉప్పల్ ఫ్లైఓవర్	311.00
	ఇతర శాఖలు	
11	క్రాన్‌రోడ్ ఫ్లైఓవర్ (ఎన్‌హెచ్) అంబర్‌పేట్ 6 నెం.	369.19
12	ఆరాంఘర్ నుండి శంషాబాద్ జంక్షన్ (ఆర్ఓబి) ఆరు లైనింగ్	488.00
13	ఉప్పల్ నుండి నిపిఆర్ఐ (ఆర్ & బి) వరకు ఆరు లైనింగ్ ఎలివేటెడ్ క్యారిడార్	821.00
	ఉప-మొత్తం	4543.47
	వెరశి-మొత్తం	8052.92

శ్రీ అరికెపూడి గాంధీ :- అధ్యక్షా, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ వ్యూహాత్మక రోడ్లపై మాట్లాడే అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. దశాబ్ద కాలాల్లో ఎప్పుడు చూడనటువంటి అభివృద్ధి హైదరాబాద్ నగరంలో బ్రహ్మాండమైన కొత్త రోడ్లు గాని, ఫ్లై ఓవర్లు గాని, అండర్ బ్రిడ్జీలు గాని నిర్మించడం మనం చూశాం. బ్రహ్మాండంగా అభివృద్ధి జరిగినందుకు మంత్రివర్యులకు, అధికారులకు మరియు మా ముఖ్యమంత్రి గారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు. మరికొన్ని కాంప్లికేటెడ్ ఏరియాలు, ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రాంతాలకు సంబంధించిన కొన్ని రోడ్లను గతంలో ప్రతిపాదించడం జరిగింది. వాటిని మీద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శిల్ప లే-అవుట్ ఓఆర్ఆర్ నుండి కొండాపూర్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు నడుస్తున్నాయి. వాటిని ఎప్పటివరకు పూర్తి చేస్తారని తమరి ద్వారా అడుగుతున్నాను. అలాగే ఖాజాగూడ అండర్ బ్రిడ్జీ ఒకటి అవసరమున్నది. 3.3 కిలోమీటర్లు ఖాజాగూడ టు మెహిదీపట్నం ఫ్లై ఓవర్ ట్రాఫిక్ అంతా కూడా ఖాజాగూడ సెంటర్ మీద పడటంతో అక్కడ అంతా రద్దీ ఏర్పడి ఇబ్బందవుతోంది కాబట్టి అక్కడ అండర్ బ్రిడ్జీ నిర్మాణ పనులు ఎప్పుడు మొదలు పెడతారో తెలియజేయాలని తమరి ద్వారా అడుగుతున్నాను.

అలాగే మొన్న మంత్రి మండలి సమావేశంలో మియాపూర్ నుండి ఇస్నాంపూర్ వరకు మెట్రో ట్రైన్‌ని ప్రతిపాదించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దానితోపాటు గతంలో డబుల్ డెక్కర్ ఏర్పాటు చేయాలని కూడా అడిగాము. ఫ్లై ఓవర్‌తో పాటు మెట్రో ట్రైన్ ఏర్పాటు చేయాలని అడిగాము. ఫ్లై ఓవర్ అనేది దానిలో కలిసుందా, లేదా అనేది తెలియజేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే లింగంపల్లి రైల్వే స్టేషన్‌కి సంబంధించి RUB, ROB రెండూ కూడా 30 సంవత్సరాలుగా ఇబ్బందిగా ఉన్న పరిస్థితులున్నాయి. ఈ సంవత్సరం భారీ వర్షాలు కురవడంతో ఇబ్బందులు పెరిగాయి కాబట్టి మంత్రి గారి ద్వారా వీటి మీద ఒక ప్రపోజల్ ఇచ్చి, శాంక్షన్ చేయవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. అలాగే విప్రో జంక్షన్ నుంచి ఒక ఫ్లై ఓవర్ ప్రతిపాదనలో ఉంది. అది ఎప్పుడు ప్రతిపాదనలు ఇచ్చి మొదలు పెడతారని మీద్వారా మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. మియాపూర్ చౌరస్తా నుంచి గండి మైసమ్మ వరకు 200 ఫీట్ రోడ్డు నిర్మాణానికి టెండర్ కూడా పిలవడం జరిగింది. అది ఎప్పుడు మొదలుపెట్టి, ఎప్పటి వరకు పూర్తి చేస్తారో తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే JNTU నుండి ప్రగతినగర్ వరకు హయస్ట్ ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రాంతం. గతంలో ఆ విషయం గురించి వివేక్ గారు, నేను కూడా అడగడం జరిగింది. ఆ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను కూడా తొందరగా మొదలుపెట్టి, పూర్తి చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

11.20 ఉ. స్వర్ణపురి నుండి పిజేఆర్ ఎన్‌క్లేవ్ ఏడు కిలోమీటర్లు చుట్టూ తిరిగి రావలసిన పరిస్థితి ఉంది. అలాగే గంగారం నుండి అప్పర్ల వరకు ఒక రోడ్డును ప్రపోజ్ చేశారు, ఈ రోడ్డును తొందరగా మొదలు పెట్టి పూర్తి చేయాలని గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి:- అధ్యక్షా, కేసిఆర్ గారి నాయకత్వంలో ఇప్పుడు హైదరాబాద్‌లో ఎస్ఆర్‌డిపి కార్యక్రమాలను చాలా బ్రహ్మాండంగా జరుపుతున్నాము. హైదరాబాద్‌లో ఉన్న సకల సమస్యలను పరిష్కరించుకొని అధిగమించి ముందుకు పోతున్న తరుణంలో మన ప్రభుత్వాలకు ట్రాఫిక్ సమస్య పెద్ద సవాలుగా మారింది. మంచినీటి సమస్య, డ్రైనేజి సమస్యను అధిగమించి ముందుకు పోతున్నాము. ఈ ట్రాఫిక్ సమస్య వల్ల రాబోయే రోజులలో రాబోయే తరాలకు అనేక రకాల ఇబ్బంది ఉంటది కాబట్టి అదేదో ఈ రోజు నిర్ణయం తీసుకుంటే రేపటికి తీరే సమస్య కాదు కబట్టి ముందు చూపుతో భావి తరాల వారికి ప్రణాళికలు ఇప్పుడు రచిస్తే వాటిని ఎగ్జిక్యూట్ చేయడానికి కనీసం ఐదారు సంవత్సరాల సమయం పడుతుంది. హైదరాబాద్‌లో పనిని మొదలు పెడితే ట్రాఫిక్‌ను నియంత్రించుకుంటూ ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా రోడ్ వైడనింగ్ పనులు జరగాలన్నా, కొత్త రోడ్లు వేయాలన్నా పెద్ద సమస్య, పెద్ద సవాలుగా ఉండటమే కాకుండా ఎంతో ధైర్యం

కూడా కావాలి. అటువంటి తరుణంలో మనందరికి తెలిసిన విషయమే హైదరాబాద్‌లో SRDPని పెట్టి కొత్త రోడ్ల రూపకల్పన చేసిన కేటిఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో రోడ్లను ఈ మధ్య కాలంలో పూర్తి చేసింది. ఉదాహరణకు నేను రెండు మూడు విషయాలు మీ దృష్టికి తీసుకువస్తాను. ఒకటి ఇందు అరణ్య నుండి పీర్జాదిగూడ వరకు ఒక రోడ్డును డెవలప్ చేసి బ్రహ్మాండమైన రోడ్డు వేసి, బ్రిడ్జి కట్టి దానికి అనుసంధానం చేయబోతున్నాము. దాదాపు 8 వేల 52 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన SRDP పనులు దాదాపు 7వేలా 26కోట్ల రూపాయల పనులు పూర్తయ్యాయి. ఇంకా అనేక రోడ్లు పూర్తి కావలసినవి ఉన్నవి. ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే మా నియోజకవర్గంలో రెండు, మూడు రోడ్లు ఇబ్బందికరంగా ఉన్నవి, నాగోల్ నుండి బండ్లగూడ పోయే రోడ్డు విపరీతమైన రద్దీ ఏర్పడి చాలా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నందున నాగోల్ రోడ్డును వెడల్పు చేసి నాగోలు నుండి ఇందు అరణ్య వరకు ఒక ఫ్లైఓవర్ వేస్తే ట్రాఫిక్ సమస్యను నియంత్రించవచ్చు. అదే విధంగా చంపాపేట నుండి బైరామల్‌గూడ వరకు ఒక ఫ్లైఓవర్ వేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయి. సాగర్ రింగ్ రోడ్డును కూడా రెండు వైపులా వైడనింగ్ చేసి బి.ఎన్.రెడ్డి నగర్ వరకు ఫ్లైఓవర్ వేస్తే రాబోయే తరాలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా నియంత్రించవచ్చు.

మరొక ముఖ్య విషయం ఏమిటంటే.. తెలంగాణ రాష్ట్రం మీద కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న వివక్షకు నిదర్శనం లైవ్ ద్వారా చూపించవచ్చు .అంబర్‌పేట ఫ్లైఓవర్, ఉప్పల్ ఫ్లైఓవర్ తీసుకుంటే దాదాపు ఐదారు సంవత్సరాల క్రితం మొదలు పెట్టారు కానీ ఇప్పటివరకు ముందుకు సాగడం లేదు. నగర నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేటలో ట్రాఫిక్ ఇబ్బంది చాలా ఉన్నది. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రిగారే ప్రాతినిధ్యం వహించే వారి నియోజకవర్గంలోని ఆ ఫ్లైఓవర్‌నే పూర్తి చేయడం లేదంటే కేంద్ర ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం మీద ఎంత వివక్ష చూపుతుందనే విషయం మీ అందరికి తెలియజేస్తున్నాను. భువనగిరి నుండి నల్గొండ జిల్లాకు విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఉంటుంది. సైడ్ రోడ్డుకు బిటి ప్యాచ్ వర్క్ చేయాలని, ఇలా చేయడం వలన టెంపరరీ చేయడం వలన ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది తద్వారా నేషనల్ హైవే బీబి నగర్ వెళ్లడానికి సులువుగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మేల్కొని హైదరాబాద్‌లో SRDP పనులలో భాగంగా 35 పనులను పూర్తి చేసుకొన్నాము. కేంద్ర ప్రభుత్వం ఎందుకు చేయలేకపోతున్నదని అడుగుతున్నాను. హైదరాబాదు మీద కక్ష కట్టి ఈ నగర ప్రజలకు ఇబ్బంది కలుగచేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతే కాకుండా మూసీ రివర్‌ను కూడా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు పోతుంటే కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇబ్బందికి గురి చేస్తుంది కాబట్టి మీ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రి వర్గానికి విజ్ఞప్తి చేసేదేమంటే మంత్రిగారి నియోజకవర్గంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ దానం నాగేందర్:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఇచ్చినటువంటి సమాధానాలలో ఇప్పటివరకు 35 వర్క్స్ పూర్తి చేయడానికి 3వేలా 500 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని తెలిపారు. రెండవ విషయం వర్క్స్ అండర్ ప్రోగ్రెస్‌లో సుమారు 8వందల కోట్ల రూపాయాలు అని చెప్పారు. తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే గతంలో కూడా కొన్ని పనులకు ప్రపోజల్స్ పెట్టడం జరిగింది. దానిలో ప్రధానంగా పార్క్ హోటల్ నుండి పాటిగడ్డ వరకు , గ్రీన్‌ల్యాండ్స్ నుండి నెక్లెస్ రోడ్డు వరకు, పార్క్ లైన్ నుండి మూడవ రోడ్డు కూడా పెట్టడం జరిగింది ఇవన్నీ కూడా ఏ కారణాల వల్ల ఆగిపోయాయనేది తెలియదు. ఈ పనులన్నీ తక్షణమే చేపట్టాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. SRDP,SNDP ఇవి రెండు కూడా కేటిఆర్ గారికి బ్రెయిన్ చైల్డ్ కాబట్టి మన రాష్ట్రంలోనే ఈ SRDP కార్యక్రమం అమలు

జరుగుతున్నది. దేశంలో గానీ, ఏ రాష్ట్రంలో గానీ ఎక్కడా కూడా ఎస్ఎడీపి, ఎస్ఆర్డీపి లాంటి కార్యక్రమాలకు రూపకల్పన చేసిన దాఖలాలు లేవు. మన రాష్ట్రంలో హైదరాబాదు నగరంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఉన్నటువంటి ట్రాఫిక్‌ను, పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని స్ట్రాటజీ గ్రోత్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టినటువంటి ఘనత మన గౌరవ మంత్రి కేటిఆర్ గారికే దక్కింది. గౌరవ మంత్రిగారిని మీ ద్వారా మేము కోరేదేమంటే ఇంకా ప్రోగ్రెస్‌లో మిగిలి ఉన్న వర్క్స్ మా నియోజకవర్గంలో గతంలో ప్రోగ్రెస్‌లో పెట్టినటువంటి వర్క్స్ కూడా తక్షణమే చేపట్టాలని, దానికి టెండరు కూడా పిలిచినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఆపారని చెప్పారు. కాబట్టి దయచేసి గౌరవ మంత్రిగారు చొరవ తీసుకొని వీలైనంత తొందరగా టెండరు మళ్లీ రీకాల్ చేసి పనులు మొదలు పెట్టాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా,నేను జవాబు చెప్పే ముందు మీకు ఒక విషయం చెప్పాలి. నిన్న శాసనసభ బిఏసి మీటింగు జరిగింది. ఆ మీటింగు జరిగినపుడు బిజేపి ప్రభుత్వ నాయకులు ఒకరు 30 రోజుల సభ జరపాలని ఉత్తరం రాశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరవై రోజుల సభ జరపాలని డిమాండు చేశారు. కానీ ఈ రోజు ప్రశ్నోత్తరాల సమయానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు ఒకరున్నరు, బిజేపిపార్టీకి సంబంధించిన నాయకులు ఒకరు ఉన్నారు, ఈ విధంగా ప్రతిపక్ష సభ్యులకు ప్రజల మీద ఉన్న చిత్తశుద్ధి, ప్రేమ, అభిమానం అర్థమవుతున్నది. ఇంత గొప్పవాళ్లు ప్రతిపక్ష పార్టీ వాళ్లు బయట మాత్రం సభ 30 రోజులు నడపాలి, 20 రోజులు జరుపాలని అంటారు కానీ ఈ బిజేపి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు 30 నిమిషాలు కూడా సభలో కూర్చునే ఓపిక లేదు , వీరిని ప్రజలు కూడా గమనిస్తూనే ఉన్నారు, వాళ్లే ఎన్నికలలో చూసుకుంటారు. గౌరవ సభ్యులు మా శ్రీధర్ బాబు గారు లేటుగా వచ్చినా లేటెస్ట్‌గా వచ్చిన అని అంటున్నారు. ఏది ఏమైనా వారు సభకు వచ్చినందుకు ధన్యవాదాలు .

అధ్యక్షా, ఎస్ఆర్డిపి అనేది బ్రెయిన్ చైల్డ్ ఆఫ్ ఆనరబుల్ సీ.ఎం కేసిఆర్. గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారు పటిష్టమైన పట్టుదలతో, ఆలోచనతో హైదరాబాద్ మహానగరం ఒక విశ్వనగరం కావలని ఆలోచించి ఈ ప్రోగ్రామ్స్ అన్నీ తీసుకోవడం జరిగింది, ఆ పనులలో భాగంగా రాష్ట్రప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలలో ఫ్లైఓవర్‌లు గానీ, అండర్‌పాస్‌లు గానీ, గ్రేడ్ సెపరేట్‌లు గానీ మొత్తం 35 పూర్తి చేయడం జరిగింది. హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా శేరిలింగంపల్లి, ఉప్పల్, మల్కాజిగిరి, రాజేంద్రనగర్, ఎల్‌బినగర్ ఎక్కడ చూసినా పనులు జరుగుతూనే ఉన్నాయి. మనం ఒక్క మాటలో చెప్పాలంటే అన్నం ఉడికిందా లేదా అనేది కుండ మొత్తం చేయి పెట్టాల్సిన అవసరం ఉండదు, ఒక్కమెతుకు పట్టుకొని చెప్పవచ్చు. అదే విధంగా కేసిఆర్ గారి నాయకత్వంలో మా ప్రభుత్వం పూర్తి చేసిన 35 ప్రాజెక్టులే నిదర్శనం.

మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యానికి, అలక్ష్యానికి, అసమర్థతకు, వారి చేతకాని తనానికి నిలువెత్తు నిదర్శనం. ఉప్పల్ ఫ్లైఓవర్, అంబర్‌పేట ఫ్లైఓవర్‌లు, నేను ఊరికే వారి మీద అభాండాలు వేయడంలేదు, నిజం చెబుతున్నాను. ఉప్పల్ ఫ్లైఓవర్ మా ప్రభుత్వం కడుతామని అడిగితే, దానికి వారు కాదు ఇది నేషనల్ హైవే కాబట్టి మేమే కట్టాలి, మేమే గుత్తేదారులం, మేమే టేకేదారులం అని తీసుకున్నారు. మా ప్రభుత్వం మొత్తం భూసేకరణ కింద 253 ప్రాపర్టీస్‌ను 190 కోట్ల రూపాయల ఖర్చుతో రెండు సంవత్సరాల క్రితం పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వం చేతిలో పెట్టింది. 253 ప్రాపర్టీస్ చేయడం చాలా కష్టం, అయినా చేశాం. అదే విధంగా యుటిలీటీ షిఫ్టింగ్ కోసం మంచినీరు, కరెంటు వీటన్నింటి షిఫ్టింగ్ కోసం జిహెచ్ఎంసి 37కోట్ల 86 లక్షలు ఖర్చు పెట్టి వాటిని కూడా పూర్తి చేశాము. నిజంగా వాళ్ల ప్రభుత్వమేందో, వాళ్ల కథ ఏందో అర్థం కూడా కాదు. బిజేపి పార్టీకి సంబంధించిన ఒక కేంద్ర మంత్రి కరోనా సమయంలో కుర్‌కురేలు పంచారు తప్ప వారు హైదరాబాదుకు చేసిందేమి లేదు. వరదలు వస్తే వరద సాయం చేయరు కానీ బురద

రాజకీయం మాత్రం పక్కాగా చేస్తరు. వారి సొంత నియోజకవర్గంలో అంబర్‌పేట ఫ్లైఓవర్ అది కూడా పూర్తి చేసుకోలేక పోయారు. ఈ ఫ్లైఓవర్ కోసం జిహెచ్ఎంసి ద్వారా 262 ప్రాపర్టీస్ 1049 కోట్ల 90 లక్షల రూపాయలతో పూర్తిచేసి అప్పచెబితే పూర్తి చేయడం చేత కాదు గాని ఈ బిజేపి పార్టీ ప్రభుత్వ నాయకులు బయట మాత్రం పెద్ద పెద్ద డైలాగులు మాట్లాడుతున్నారు.

11.30 ఉ. కాబట్టి దయచేసి మిత్రులను కోరేదిమిటంటే 30 రోజులు, 20 రోజులు సమావేశాలని డైలాగులు కొట్టడం కాదు ఇక్కడ ఉండి సమాధానాలు చెప్పి, ప్రభుత్వం చెబుతున్న సమాధానాలు వినే ఓపిక, చర్చల్లో పాల్గొనే ఓపిక కూడా ఉండాలి. హాలు బయట ఉండడం, మీడియా దగ్గరికి వెళ్లి టైంపాస్ చేయడం, స్టేట్‌మెంట్‌లు ఇవ్వడం కాదు, మీరు చెప్పాలి అధ్యక్షా. బీఏసీలో లొల్లి పెడతారు, ఇక్కడికి వస్తే సమావేశాలకు హాజరు కాకుండా బయట తిరుగుతున్నారు, ఇది ప్రజలు కూడా గమనిస్తున్నారు.

సభ్యులు అరెకపూడి గాంధీ నాలుగు విషయాలను అడిగారు. అందులో లింగంపల్లి RUB ని నాలుగు కోట్ల రూపాయలతో రీమాడలింగ్ చేస్తున్నాము, పనులు ప్రారంభమయ్యాయి, వెంటనే ఆ సమస్య కూడా పోతుంది. శిల్పా లే అవుట్ స్టేజ్ II ఫ్లై ఓవర్ జూన్ 2024లో పూర్తవుతుంది, ఖాజాగూడ గ్రేడ్ సపరేటర్ విప్రో జంక్షన్‌లో ఉన్న గ్రేడ్ సపరేటర్ రూ.263 కోట్లు, రూ.106 కోట్లతో రెండవ దశలో తీసుకుంటాము. అదే మాదిరిగా లింక్ రోడ్లు హనుమాన్ టెంపుల్ నుంచి అపర్ణాహిల్ పార్క్ దాకా అడిగారు, గంగారం చెరువుదాకా అడిగారు. సభ్యులు సుధీర్ రెడ్డిగారు, నాగేందర్‌గారు అడిగారు. SRDP Phase - I has been tremendously successful. ఇప్పటికే ఎనిమిది వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులలో ఏడు వేల కోట్ల రూపాయలుపైగా ఖర్చు పెట్టాము. రెండవ దశ కూడా ఇదే ప్రభుత్వం తీసుకుంటుంది. బయట ఎవరు ఎన్ని మాట్లాడినా వాస్తవం వాళ్లకి తెలుసు మనకి తెలుసు, మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే, పూర్తి చేసేది మన ప్రభుత్వమే SRDP ఫేజ్–IIని అద్భుతంగా చేసింది మన ప్రభుత్వమే. ఆ విషయంలో మిత్రులెవ్వరికీ ఆందోళన అవసరం లేదు, హైదరాబాద్ ప్రజలకు కూడా ఆందోళన అవసరం లేదని విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER :- Question Hour is over. Remaining Questions are deemed to have been answered.

Welfare of Building Construction Workers

Question No.1277 (6) Sarvasri Challa Dharma Reddy, K.P. Vivekanand, Kranthi Kiran Chanti, and Narender Nannapuneni:- Will the Minister for Labour & Employment be pleased to state :

(a) whether it is a fact that the Government is implementing many welfare schemes to the Building and other construction workers in the State;

(b) if so, the details of the measures being taken in this regard;

(c) whether there is any proposal with the Government to enhance insurance limit to the said workers;

(d) if so, the details thereof?

Minister for Labour, Employment Training and Factories (SRI CH. MALLA REDDY) :- (a) Yes Sir.

(b) (i) Fatal Accident Relief

(ii) Disability Relief

(iii) Natural Death Relief

(iv) Funeral Expenses

(v) Marriage Gift

(vi) Maternity Benefit

(vii) Hospitalization Relief

(viii) Skill Development

(ix) Relief to the unregistered workers

(x) Health Screening to the BOC Workers

(c) No Sir.

(d) Does not arise.

Financial Assistance to Backward Classes Vocational Communities

Question No.1275 (7) Sarvasri Anjaiah Yelganamoni, Kaleru Venkatesh, Gaddigari Vittal Reddy, and Narender Nannapuneni:-

Will the Minister for Backward Classes Welfare be pleased to state :

(a) whether it is a fact that the Government has launched Rs.1.00 lakh Financial Assistance Scheme for the Backward Classes Vocational Communities for betterment of artisans;

(b) if so, the details thereof?

Minister for Backward Classes Welfare (SRI GANGULA KAMALAKAR):- a) Yes Sir. The Government has launched Rs.1.00 Lakh Financial Assistance Scheme for the BC Vocational Communities for betterment of artisans.

(b) Government has issued guidelines for implementation of the Financial Assistance Scheme for all Backward Classes Artisans/ Vocational Communities in the Telangana State vide G.O.Ms.No.5, Backward Classes Welfare (D) Department, dated 06.06.2023 and Government vide Memo No.1480/D/2023, Backward Classes Welfare (D) Department, dated 17.07.2023 has issued consolidated guidelines for implementation of the Scheme. BC Vocational / Traditional Communities BC as per the Memo No.1480/D/2023, Backward Classes Welfare (D) Department, dated 07.06.2023.

Government has released an amount of Rs.400.00 crore towards sanction of financial assistance to BC Artisan / Vocational Communities during the year 2023-24.

Growth in Sheep Population

Question No.1286 (8) Sarvasri Gurka Jaipal Yadav, Nomula Bhagath, Ravi Shankar Sunke, and Muthireddy Yadagiri Reddy:- Will the Minister for Animal Husbandry, Dairy Development & Fisheries be pleased to state :

(a) whether it is a fact that there is a significant growth in sheep population in the state;

(b) if so, the measures being taken by the Government for promotion of sheep rearing in the state;

(c) the present status of distribution of sheep units;

(d) the time by which the remaining sheep units will be distributed;

(e) the details thereof?

Minister for Animal Husbandry, Dairy Development & Fisheries (SRI TALASANI SRINIVAS YADAV) :- a) Yes Sir.

(b) Government is implementing Sheep Rearing Development Scheme to encourage Sheep rearing thereby the economic development of Shepherd Communities in the State. Under this Scheme, all the eligible members enrolled in the Primary Sheep Breeders Co-operative Societies will be supplied (20 Female (Ewe) + 1 Male (Ram)) with 75% subsidy.

(c) Phase–I (Completed):

- No. of beneficiaries covered - 3,93,552
- No. of sheep distributed – 82.64 lakh (78.71 lakh Ewe + 3.93 lakh Ram)

Phase –II (Under Process):

- No. of beneficiaries covered – 4,786 as on 1.08.2023
- No. of sheep distributed – 1.05 lakh (1.00 lakh Ewe + 0.05 lakh Ram)

(d & e) All the balance 3.38 lakh beneficiaries will be covered in phase II which will be implemented in 2 years (2023-24 & 2024-25). The scheme is being implemented to cover up to the last beneficiary.

Integrated District Office Complexes

Question No.1274 (9) Sri Aroori Ramesh, Smt. Padma Devender Reddy and Sri Bapu Rao Rathod:- Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) the number of Integrated District Offices Complexes completed so far;

(b) the present status of the remaining works;

(c) the quantum of funds being spent for the said purpose;

(d) the facilities being provided in these complexes;

(e) the details thereof?

Minister for Roads and Buildings (SRI PUVVADA AJAY KUMAR) :- (a) So far 23 IDOCs have been completed out of 30 IDOCs.

(b) The present status of the remaining works are placed on the Table of the House as Annexure- A.

(c) The total cost of IDOCs taken up in the State is Rs.1649.62 crore. The cumulative expenditure incurred on IDOCs as on date is Rs.1125.76 crore.

(d & e). The details are placed on the Table of the House as Annexure –B.

ANNEXURE-A

b) The Present Status of remaining works (7 Nos);

Sl. No	Name of the Districts	Status of works
1	**Suryapet**	Building work completed. Landscaping, compound wall works nearing completion. Furniture fixing in progress.
2	**Jayashankar-Bhupalapally**	Building work completed. Painting and other finishing works in progress. Compound wall and approach road work in progress.
3	**Karimnagar**	GF: Brick work and Plastering completed FF: Brick work & Plastering completed except in Block – A SF: Brick work completed plastering work in progress.
4	**Narayanpet**	Footings completed columns are in progress.
5	**Mulugu**	Block A, B, C & D: Footings completed. Column work in progress.
6	**Adilabad**	Work just commenced.
7	**Warangal**	Tenders Approved by COT. Work to be commenced.

ANNEXURE-B

(Answer for (d) & (e) for LAQ No.1274)

The facilities being provided in these buildings and details thereof;

Sl. No	Rooms/Departments	No. of Rooms/Area
1	State Chamber	1
2	Staff Room & Waiting Hall for State Chamber	1
3	Collector Chamber	1
4	Additional Collector Chambers	2
5	Collectorate Staff hall - 20 persons	1
6	Staff Hall	1
7	Waiting Halls	2
8	Admin Officer & Staff	1
9	Mini Conference Hall – 25 persons	1
10	Meeting Hall (GF) – 250 persons	1
11	Conference Hall - 32 persons	1 in each Floor
12	Type A Halls - 8 Workstations	6 Nos.
13	Type B Halls - 12 Workstations	5 Nos.
14	Type C Halls - 24 Workstations	9 Nos.
15	Type D Halls - 36 Workstations	3 Nos.
16	Type E Halls - 52 Workstations	5 Nos.
17	Record Room	1
18	Lunch/Pantry Room	1 in each Floor
19	Strong Room	1
20	Crèche	1
21	Public Toilets (Male & Female)	1 in each Floor
22	VIP Toilets(Male & Female)	2 in each Floor
23	Store/Electrical and Server Room as per standards	1 No. each.
24	Helipad	1 No.
25	Grand Double Height Entry	1 No.
26	Central Courtyard	16,500 sft
27	Fountain	1 No.
28	Barrier Free Design (Access & Toilets)	2 in each Floor
29	Store for Stationary and Print	1 in each Floor
30	Lifts	4 Nos.

31	Staircase (including Emergency)	4 Nos.
32	Lawn Area for Public Events	1.0 Acres
33	Drivers Restroom	1 No.
34	10' Wide Corridors	
35	Adequate Space for Attenders & Visitors	
36	Parking	150 Cars (approx.)

Full Fee Payment to the B.C. Students in Premier Institutions in the Country

Question No.1265 (10)

Sarvasri K.P. Vivekanand, Jajala Surender, and Gurka Jaipal Yadav:- Will the Minister for Backward Classes Welfare be pleased to state :

a) whether there is any proposal with the Government to pay full fee for BC Students who get admissions in premier institutions including IIT, IIM and Central Universities in the Country;

(b) if so, details thereof?

Minister for Backward Classes Welfare (SRI GANGULA KAMALA KAR) (a) Yes Sir.

(b) Guidelines are under examination.

MR.SPEAKER:- All the papers included in the Agenda are placed/ laid on the Table of the House.

PAPER PLACED:

"A copy of the report on the 'Decisions of the Business Advisory Committee' taken at its meeting held on 3rd August, 2023."

PAPERS LAID:

"A copy of the 7th Annual Report of the Telangana State Technology Services Limited, for the year, 2021-22, as required under Section 394 of the Companies Act, 2013."

"A copy of the Annual Reports and Annual Accounts of the Telangana State Horticulture Development Corporation Limited, for the years, 2016-17 to 2021-22, as required under Section 395 (1) (b) of the Companies Act, 2013, along with reasons for delay."

"A copy of the Annual Report of the Transmission Corporation of Telangana Limited, for the year, 2021-22, as required under Section 395 of the Companies Act, 2013."

"A copy of the 8th Annual Report of the Telangana Power Finance Corporation Limited, for the year, 2021-2022, as required under Section 394 of the Companies Act, 2013."

"A copy of the 22nd Annual Report of the Northern Power Distribution Company of Telangana Limited , for the year, 2021-2022, as required under Section 395 of the Companies Act, 2013."

"A copy of the 22nd Annual Report of the Southern Power Distribution Company of Telangana Limited , for the year, 2021-2022, as required under Section 395 of the Companies Act, 2013."

"A copy in each of the Telangana Teachers (Regulation of Transfers) Rules, 2023 issued vide G.O.Ms.No.05, School Education (Ser.II) Department, dated 25.01.2023 and amended vide G.O.Ms.No.09, School Education (Ser.II) Department, dated 07.02.2023, as per Rules (2) and (3) under Section 99 of the Telangana Education Act, 1982 (Act 1 of 1982)."

"A copy of the 5th Annual Report of the Telangana State Film Development Corporation Limited, for the year, 2021-2022, as required under Section 394 (2) of the Companies Act, 2013."

" A copy of the 5th Annual Report of the Telangana State Forest Development Corporation Limited, for the year, 2019-2020, as required under Section 394(2) of the Companies Act, 2013."

వాయిదా ప్రతిపాదనలు

మిస్టర్ స్పీకర్:- రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదలకు గురైన రైతులు, ప్రజల కోసం ప్రభుత్వం చేపడుతున్న సహాయ, పునరావాస చర్యల గురించి చర్చించాలని కోరుతూ శ్రీ మల్లు భట్టి విక్రమార్క, ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

వరదల అనంతరం తీసుకున్న పునరావాస కార్యక్రమాలు, సహాయక చర్యల గురించి చర్చించాలని కోరుతూ ఎమ్.రఘునందన్ రావుగారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

సంతాప ప్రతిపాదనలు

మిస్టర్ స్పీకర్:- హైదరాబాద్ జిల్లాలోని ఖైరతాబాద్ శాసన సభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ కె. విజయ రామారావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ శోకార్థులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ విజయ రామారావు గారు 1999–2003 వరకు ఖైరతాబాద్ శాసన సభనియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు 1999–2003 వరకు రోడ్లు&భవనాల శాఖ మంత్రిగా పని చేశారు. 1959లో ఐపీఎస్‌కు ఎంపికైన ఆయన చిత్తూరు ఏఎస్పీగా విధులు నిర్వర్తించారు. తన సుదీర్ఘ సర్వీసులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన శ్రీ విజయ రామారావు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖకు మ్యానువల్‌ను పున:లిఖించారు. వీరు రెండు సార్లు ఇంటెలిజెన్స్ శాఖ అధిపతిగా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా, ఏపీఎస్ఆర్టీసీ ఎండీగా కూడా పని చేశారు. వీరికి 1971 సంవత్సరంలో భారత పోలీస్ పథకం, 1985లో అత్యుత్తమ సేవలకుగాను రాష్ట్రపతి పోలీస్ పథకం లభించాయి. శ్రీ పి.వి.నరసింహారావు గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు సిబిఐ డైరెక్టర్‌గా ఉన్నారు, ఆ సమయంలో హవాలా కుంభకోణం, బాబ్రీ మసీదు ధ్వంసం, ఇస్రో గూఢచర్యం, ముంబై బాంబు పేలుడు, మొదలైన కీలక కేసులను దర్యాప్తు చేశారు. వీరు తమ నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2023 మార్చి 13వ తేదీన మరణించారు, వీరి వయస్సు 85 సంవత్సరాలు.

జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి శాసన సభ నియోజకవర్గం మాజీ సభ్యులు కొమిరెడ్డి రాములుగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ శోకార్థులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ కొమిరెడ్డి రాములుగారు 1958లో వెంకట్‌రావు పేట గ్రామానికి సర్పంచ్‌గా ఎన్నికై తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2004–2009 వరకు మెట్‌పల్లి శాసన సభ నియోజకవర్గం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ప్రాతినిధ్యం వహించారు. మెట్‌పల్లి ఎమ్మెల్యేగా పని చేసిన శ్రీ రాములు గారు తన రాజకీయ జీవితంలో చురుకైన పాత్ర పోషించారు. వీరు సుప్రీం కోర్టు న్యాయవాదిగా కూడా పని చేశారు. వీరు తమ నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2023 ఏప్రిల్ 5వ తేదీన మరణించారు, వీరి వయస్సు 74 సంవత్సరాలు.

నారాయణపేట జిల్లాలోని మక్తల్ శాసన సభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ కొత్తకోట దయాకర్ రెడ్డిగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ శోకార్థులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ కొత్తకోట దయాకర్ రెడ్డిగారు 1994–1999 వరకు, 1999–2003 వరకు, అమరచింత శాసన సభ నియోజకర్గం నుంచి 2009–2014 వరకు మక్తల్ శాసన సభ నియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు నిత్యం ప్రజలలో ఉంటూ సమర్థవంతమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. శ్రీ కొత్తకోట దయాకర్ రెడ్డిగారు తమ నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2023 జూన్ 13వ తేదీన మరణించారు, వీరి వయస్సు 70 సంవత్సరాలు.

సిద్దిపేట జిల్లాలోని దొమ్మాట శాసన సభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ సోలిపేట రామచంద్రా రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ శోకార్థులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ

సానుభూతిని తెలియజేస్తుంది. శ్రీ సోలిపేట రామచంద్రా రెడ్డిగారు 1972 నుంచి 1978 వరకు దొమ్మాట శాసన సభ నియోజకవర్గం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ప్రాతినిధ్యం వహించారు. శ్రీ సోలిపేట రామచంద్రా రెడ్డిగారు విద్యార్థి దశ నుంచి రాజకీయాలపై ఆసక్తి పెంచుకున్నారు. తొలితరం కమ్యూనిస్టు నాయకుల స్ఫూర్తితో తెలంగాణ రైతాంగపోరాటంలో పాల్గొన్నారు. చిట్టాపూర్ తొలి సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన వీరు దుబ్బాక సమితి అధ్యక్షుడిగా, సిద్దిపేట వ్యవసాయ కమిటీ ఛైర్మన్‌గా, ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడిగా ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పని చేశారు. 1996 నుంచి 2002 వరకు రాజ్యసభ సభ్యుడిగా రాజ్యసభలో టిడిపి ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు. వీరు భారత–చైనా మిత్ర మండలికి అధ్యక్షుడిగా, సీఆర్ ఫౌండేషన్, తెలంగాణ అమరవీరుల స్మారకట్రస్ట్ సంస్థ సభ్యుడిగా కొనసాగారు. వీరు నిత్యం ప్రజలలో ఉంటూ తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2023 జూన్ 23వ తేదీన మరణించారు, వీరి వయస్సు 88 సంవత్సరాలు.

ఆదిలాబాద్ శాసన సభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ చిలుకూరి రామచంద్రా రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది. శ్రీ చిలుకూరి రామచంద్రా రెడ్డి గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో సీఆర్ఆర్‌గా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించి 1978 నుంచి 1983 వరకు, 1985 నుంచి 1989 వరకు, 1989 నుంచి 1994 వరకు, 2004 నుంచి 2009 వరకు ఆదిలాబాద్ శాసన సభ నియోజకవర్గం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు పంచాయతీ సమితి ప్రెసిడెంట్‌గా, ఫారెస్ట్ కార్పొరేషన్ డెవలప్మెంట్ సెనేట్ మెంబర్‌గా పని చేశారు. శ్రీ నేదురుమల్లి జనార్థన్ రెడ్డి మంత్రి వర్గంలో ఆగస్టు 1991 నుంచి ఆగస్టు 1992 వరకు చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా మరియు శ్రీ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి గారి మంత్రి వర్గంలో అక్టోబర్ 1992 నుంచి 1994 మార్కెటింగ్ అండ్ వేర్‌హౌసింగ్ శాఖ మంత్రిగా పని చేశారు. వీరు నిత్యం ప్రజలలో ఉంటూ తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2023 జులై 20వ తేదీన మరణించారు, వీరి వయస్సు 79 సంవత్సరాలు.

శ్రీయుతులు శ్రీ కె.విజయ రామారావు, కొమిరెడ్డి రాములు, కొత్తకోట దయాకర్ రెడ్డి, సోలిపేట రామచంద్రా రెడ్డి, చిలుకూరి రామచంద్రా రెడ్డి వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(ఈ దశలో సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది.)

11.40 ఉ.

జీరో అవర్

శ్రీమతి ఎం.పద్మా దేవేందర్ రెడ్డి:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగింది. దాంట్లో భాగంగా మా మెదక్‌ను కూడా జిల్లాగా ఏర్పాటు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా రాష్ట్రంలో అనేక రెవెన్యూ డివిజన్లను కూడా పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసుకున్నాము. కాబట్టి రామాయంపేటను కూడా రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని అక్కడి ప్రజలందరూ కోరుకుంటున్నారు. అక్కడ కొత్తగా మండలాలు కూడా ఏర్పాటు చేసినందున ఆ కొత్త మండలాలను కలుపుకొని ఒక రెవెన్యూ డివిజన్ చేసే అవకాశమున్నందున రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌ను చేయాల్సిన అవసరమున్న నేపథ్యంలో తప్పనిసరిగా రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు పద్మా దేవేందర్‌రెడ్డిగారు రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయం గురించి ప్రస్తావించారు. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి:- అధ్యక్షా, ఆగస్టు,29 నుంచి ఆగస్టు, 30 వరకు గ్రూప్ -II పరీక్షలు ఉన్నాయి. దీనికంటే ముందు ఆగస్టు,1 నుంచి ఆగస్టు, 23 వరకు గురుకుల పరీక్షలు ఉన్నాయి. ఈ గురుకుల పరీక్షల సిలబస్ వేరు, గ్రూప్ -II పరీక్షల సిలబస్ వేరుగా ఉన్నది. అలాగే సెప్టెంబరు,1 నుంచి సెప్టెంబరు,30 వరకు జూనియర్ లెక్చరర్లు మరియు పాలిటెక్నిక్ లెక్చరర్లకు సంబంధించిన పరీక్షలు ఉన్నాయి. ఈ మూడింటి సిలబస్ వేరు, వేరుగా ఉండటం, అతి తక్కువ వ్యవధిలో ఈ మూడు రకాల పరీక్షలు ఉండటం వలన గ్రూప్ -II పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న దాదాపు ఆరు లక్షల మంది విద్యార్థులకు చాలా ఇబ్బంది అవుదున్నది. కాబట్టి ఆగస్టు మాసం బదులు అక్టోబరు మాసంలో గ్రూప్ -II పరీక్షల కోసం రెండు నెలల సమయం ఇస్తే విద్యార్థులందరూ బాగా ప్రిపేర్ అయి పరీక్ష రాయడానికి అవకాశముండడమే కాకుండా చాలా మంది విద్యార్థులు మంచి ర్యాంకులు కూడా సాధించే అవకాశముంటుంది. కాబట్టి దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు గ్రూప్ -II పరీక్షలను రెండు నెలలు పోస్టుపోన్ చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పనిసరిగా పరిశీలిస్తాము.

శ్రీ ఆత్రం సక్కు:- అధ్యక్షా, ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వల్ల మా నియోజకవర్గంలో ముగ్గురు వ్యక్తులు వాగులో కొట్టుకొని పోయి మరణించడం చాలా బాధాకరం. ముఖ్యంగా మాది కొండ ప్రాంతం, అటవీ ప్రాంతం కాబట్టి వాగులలోకి వరదలు ఉధృతంగా రావడం వలన ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా తుంపల్లి వాగుపైన హై లెవల్ బ్రిడ్జీతోబాటు వాడిలుద్ది, లోకరి, బారిక్‌రావుగూడ, నంబాల, బుగ్గిగూడ, గుమునూరు, కొట్టిగూడ, ఖనర్గం వంటి గ్రామాలలో హై లెవల్ బ్రిడ్జీల నిర్మాణాలు చేపట్టాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా చాలా సంవత్సరాల నుంచి నిర్మాణ దశలో ఉన్నటువంటి గుండి, కరంజివాడ, అమీన్‌గూడ, కిన్నాయక్ తండా బ్రిడ్జీలు త్వరితగతిన పూర్తి చేయాలి. మరీ ముఖ్యంగా గుండి వాగు బ్రిడ్జి ఆసిఫాబాద్‌కు మూడు కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది కానీ ఈ బ్రిడ్జీ పనులు పూర్తి కాకపోవడం వలన సుమారు ముప్పై కిలో మీటర్లు వాంకిడి నుంచి తిరిగొచ్చి చాలా ఇబ్బంది పడుతున్నందున నిర్మాణ దశలో ఉన్న గుండి బ్రిడ్జీని త్వరితగతిన పూర్తి చేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:-అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఆత్రం సక్కుగారు ప్రస్తావించిన వారి నియోజకవర్గంలోని బ్రిడ్జీల విషయం కావచ్చు, పాడైపోయిన రోడ్ల విషయం కావచ్చు నోట్ చేసుకున్నాను. దాని మీద తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ గంప గోవర్ధన్:- అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం ఇరిగేషన్ శాఖకు సంబంధించినది. కామారెడ్డి నియోజకవర్గంలో కాళేశ్వరం 22 ప్యాకేజీ ద్వారా కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందజేయాలని తీసుకోవడం జరిగింది. ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయడంతోబాటు భూ సేకరణకు కావలసిన నిధులను విడుదల చేసి కనీసం ఆరేడు మాసాలలో పూర్తిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మా ప్రాంతం కేవలం బోరు బావుల మీద, చిన్న చెరువుల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు. కాబట్టి దయచేసి మాకు కూడా అందరి మాదిరిగా సాగునీరు అందించి మా కామారెడ్డి మరియు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలను కాపాడాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ గారు కాళేశ్వరం ప్యాకేజీ 22 ద్వారా కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు సాగునీరు అందించే విషయం ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ పాడెం వీరయ్య:-అధ్యక్షా, మా భద్రాచలం ప్రాంతానికి సంబంధించి ఈ మధ్య కురిసిన అతి భారీ వర్షాల వలన నష్టపోయిన పరిస్థితులను పరిశీలించడానికి మొన్న గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చి అక్కడి కరకట్టల మరమ్మత్తులు

మరియు హౌసింగ్ ప్రోగ్రామ్ వంటిని చేస్తామని చెప్పారు కానీ దానిని పట్టించుకోకుండా ఉన్నారు. మళ్లీ వరదలు వచ్చే అవకాశమున్నందున దయచేసి గౌరవ ముఖ్యమంత్రిగారు దానిని పునఃపరిశీలించి తప్పకుండా భద్రాచలాన్ని కాపాడువలసిందిగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పొడెం వీరయ్య గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

جناب اکبرالدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): محترم اسپیکر صاحب! میں ایک اہم مسئلہ اٹھا رہا ہوں اور یہ بتانا چاہتا ہوں کہ کس طریقے سے اس ملک میں آج ہندوؤں اور مسلمانوں کے درمیان نفرتوں کی ایک دیوار کو بنایا جا رہا ہے۔ان کے ذہنوں اور دلوں کو بانٹنے کی کوشش کی جا رہی ہے اور ان کے ذہنوں کو اس طریقے سے corrupt کر دیا جا رہا ہے کہ وہ ایک دوسرے کے دشمن بن جائیں۔ان کو radicalise کر دیا جا رہا ہے، اور اس radicalisation کی ایک جیتی جاگتی مثال ہمارے سامنے حالیہ عرصہ میں پیش آئی۔ ویسے تو ہم ملک میں کئی جگہوں پر دیکھ رہے ہیں کہ کس طریقے سے کبھی Love Jihad کے نام پر اور کبھی گھر واپسی کے نام پر مسلمانوں کو مارا جا رہا ہے۔تو آج میں آپ کے ذریعہ یہ بتانا چاہتا ہوں کہ 31.07.2023 کو ٹرین نمبر 12956 جے پور۔ممبئی ایکسپریس میں جو واقعہ پیش آیا، وہ واقعہ یہ تھا کہ آر پی ایف کا ایک کانسٹیبل جس کا نام چیتن سنگھ تھا، اس نے چار لوگوں کو گولی مار کر ان کی جان لے لی جن میں ان ہی کا ایک اے ایس آئی آفیسر تھا، اس نے اس کو گولی ماری اور اس کے بعد اس نے تین لوگوں کو جن میں مسلمان تھے، جن کی بڑی بڑی داڑھیاں تھیں، وہ ان کو ٹینٹی پر بندوق لگا کر تین بوگیوں تک آگے لے جاتا ہے اور لے جا کر ان کو گولیاں مارتا ہے اور مارنے کے بعد یہ کہتا ہے کہ اگر اس ملک میں رہنا ہے تو مودی اور یوگی کو ووٹ دینا پڑے گا۔اور افسوس مودی اور یوگی کا نام لے کر کہتا ہے کہ خاکرے کو ووٹ دینا پڑے گا۔تو مسلمانوں کے ساتھ اتنی نفرت کیوں؟ اور وہ لوگ جو آج نفرت کی بنیاد پر اقتدار کو حاصل کر رہے ہیں یا پھر آنے والے کل میں اقتدار کو حاصل کرنا چاہتے ہیں، یہ ملک کو تباہی و بربادی کی طرف لے جا رہے ہیں۔اسپیکر صاحب! میں یہ کہنا چاہتا ہوں کہ ان تین مسلمانوں میں ایک مسلمان شہر حیدرآباد سے تعلق رکھتا تھا اور اس مسلمان کا نام تھا سیف الدین۔وہ سیف الدین اجمیر کی درگاہ کو گیا تھا۔وہاں پر اس نے درگاہ میں زیارت کی۔وہ اپنے مالک کی ایک چھوٹی سی دکان میں کام کرتا تھا۔وہ اپنے مالک کے ساتھ اجمیر کو گیا تھا اور اس کا مالک جو غیر مسلم ہے، اس کے ساتھ تھا۔وہ پریشان ہو کر ان کے افراد خاندان سے کہتا ہے کہ ہم ممبئی پہنچ گئے ہیں لیکن یہ بچے نہیں ہے۔اس کے بعد جب آگے جا کر دیکھتے ہیں تو معلوم ہوا کہ اس کو گولی ماری گئی ہے۔اور حد تو یہ ہے کہ ایک گولی ماری، اور جب وہ نہیں مرا تو اس کو ایک اور گولی ماری گئی۔تو یہ نفرت ہے۔آج تلنگانہ ریاست میں ہم نو برس میں ایسی طاقتوں کو روکنے میں کامیاب ہوئے ہیں اور ان شاءاللہ آگے میں ہم ان کو روکیں گے۔ان کو شکست دیں گے اور ان کو بتائیں گے کہ تلنگانہ میں ہندو اور مسلمان آپس میں محبت کے ساتھ رہتا ہے۔آج ملک کو کیا چاہئے؟ ملک کو ترقی و خوشحالی چاہئے اور بے روزگاری کا خاتمہ چاہئے۔آج اس کے اوپر توجہ نہیں ہے، بس صرف نفرت، نفرت، نفرت کی بات کرتے ہیں۔بازارگھاٹ کے سیف الدین کی تین لڑکیاں ہیں۔بڑی لڑکی چھ سال کی، دوسری لڑکی ساڑھے تین سال کی اور تیسری لڑکی صرف چھ مہینے کی ہے۔تو میں آپ کے ذریعہ حکومت سے درخواست اور گزارش کرتا ہوں کہ اس کی بیوہ انجم شاہین جو انٹر میڈیٹ پاس ہے، اگر آپ اس کو سرکاری نوکری دیں گے تو میں آپ کا ممنون و مشکور رہوں گا۔اس کے ساتھ ہی ساتھ اگر اس کو ملک پیٹ یا چندرائن گٹہ میں ڈبل بیڈ روم کا فلاٹ دیں گے اور کچھ نہ کچھ امداد اگر ریاستی حکومت کی جانب سے ان تین معصوم بچیوں اور اس کی بیوہ بیوی کے لئے دی جائے گی تو ایک اچھا پیغام جائے گا کہ اس ریاست میں ہم فرقہ پرستوں کو کبھی آگے بڑھنے نہیں دیں گے۔ہم ان لوگوں کو آگے بڑھنے نہیں دیں گے جو نفرت کی بنیاد پر ہندوؤں اور مسلمانوں کو بانٹنا چاہتے

ہیں۔میں آپ کے ذریعہ حکومت سے درخواست کروں گا کہ اس بیوہ کو سرکاری نوکری اور ڈبل بیڈ روم کا ایک فلاٹ اور ان بچیوں کو کچھ معاوضہ دیں گے تو ہم آپ کے ممنون و مشکور رہیں گے اور مسلمان اس کو خود یاد رکھیں گے اور آپ کے اس اقدام کی مسلمان نہ صرف تلنگانہ میں بلکہ ہمارے ملک میں ستائش بھی کریں گے۔

11.50 ఉ. **శ్రీ కె. తారక రామారావు** :- అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు లేవనెత్తిన సమస్య ఏదైతే ఉందో నిజంగా కూడా అది గంభీరమైన సమస్య. నిజంగా కూడా ఈ దేశంలో కొన్ని పార్టీలు వారు అక్కడక్కడా మాట్లాడుతుంటారు. వాస్తవం ఏమిటంటే ఈ సంఘటన రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జరిగింది. హైదరాబాద్‌కు సంబంధించిన ఒక పిల్లోడు వృత్తిరీత్యా అక్కడకు పోయి పని చేస్తుంటే, దురుదృష్టవశాత్తు అక్కడ జరిగిన మత ఘర్షణల్లో, అక్కడున్న ప్రభుత్వం ఎవరిదో అందరికీ తెలుసు. ఈ మత ఘర్షణలు దేశంలో జరుగుతున్నాయంటే హర్యానాలో మంటలు మండుతున్నాయంటే, మణిపూర్‌లో మంటలు మండుతున్నాయంటే, జైపూర్‌లో అగ్గి పుట్టిందంటే దానికి కారణం ఎవరో అందరికీ తెలుసు, నేను దానిలోకి పోను. నిజంగా కూడా బాధాకరం.

అధ్యక్షా, ఐదేండ్లకు ఒకసారి ఎన్నికలు వస్తాయి. ఎన్నికలు వచ్చినప్పుడు అందరం ప్రజల దగ్గరకు పోతాం, ప్రజల దయ ఎవరికి ఉంటే వారిని గెలిపిస్తారు. అధికారం ఇస్తే ఇక్కడ కూర్చుంటాం, లేదంటే అక్కడ కూర్చుంటాం దానికి ఇబ్బంది లేదు. కానీ, మతం పేరిట మంటలు పెట్టి, మతం పేరిట చిచ్చు పెట్టి ఆ మంటల్లో చలిమంటలు కాచుకునే దౌర్భాగ్యపు రాజకీయం ఏదైతే ఉందో దానిని తప్పకుండా తెలంగాణ సమాజం ముక్తకంఠంతో తిరస్కరించాలి, ముక్తకంఠంతో తిప్పికొట్టాలి అధ్యక్షా. I stand with my friend, Akbaruddin Owaisi in expressing wholehearted condolences to that family. నిజంగా కూడా అది దిగజారిన చెండాలపు రాజకీయం, ఇది మంచిది కాదు.

اکبر صاحب! جب میں نے اخبار میں وہ خبر پڑھی تھی تو مجھے بہت ہی برا لگا۔

You please give me a letter. Definitely I will assure you that the lady who is now a widow unfortunately, will be provided immediate employment.

میں کل ہی احکام جاری کردوں گا۔ 100% حکومت میں یا تو جی ایچ ایم سی میں یا ایچ ایم ڈی اے میں یا قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی میں، کہیں پر بھی میں اس بیوہ کو روزگار دے دیتا ہوں۔ ساتھ ہی ساتھ جو تین چھوٹی بچیاں ہیں، میں حکومت کی طرف سے فی الحال نہیں بول سکتا کیونکہ ایم صاحب سے ایک بار پوچھنا پڑے گا لیکن ہماری بی آر ایس پارٹی کی جانب سے ہر بچی کے نام پر دو دو لاکھ روپئے ہم فکسڈ ڈیپازٹ کریں گے۔ میں امید کرتا ہوں کہ مجلس پارٹی بھی آگے آئے گی اور آپ بھی انہیں کچھ دیں گے۔ ہم دونوں مل کر ان کے خاندان کی حفاظت کے لئے اور ان بچیوں کی حفاظت کے لئے ہر بچی کے نام پر دو دو لاکھ روپئے ڈیپازٹ کریں گے۔ آپ بھی کچھ کیجئے۔ ہم حکومت کی طرف سے بھی کچھ کرنے کی کوشش کریں گے۔ آپ نے ان کے لئے ڈبل بیڈروم کے بارے میں بھی کہا۔ میں فوراً کل ہی احکام جاری کرتا ہوں۔ آپ بھی آیئے۔ ہم دونوں مل کر انہیں ایک گھر بھی دلا دیں گے۔ میں امید کرتا ہوں کہ آج تلنگانہ میں جو امن اور بھائی چارہ برقرار ہے، آج تلنگانہ میں گنگا جمنی تہذیب کا جو ماحول ہے جہاں ہندو ہو یا مسلمان ہو، سکھ ہو یا عیسائی ہو، کوئی بھی ہو، آج مذہب کے نام پر سیاست کرنا ایک بہت ہی گھناؤنی حرکت ہے۔ یہ ہندوستان کے لئے اچھی بات نہیں ہے۔ کسی کے لئے اچھی بات نہیں ہے۔ ہمارے آگے آنے والی پیڑیوں کے لئے بھی اچھی بات نہیں ہے۔ میں امید کرتا ہوں کہ۔۔۔

that wisdom will prevail and this country will come to its senses. This Country and the State will continue to remain in the hands of a gentleman like K.C.R. who has ensured communal harmony thoroughly. Please give me a letter with all the details. I will ensure you that I will deliver the promise tomorrow. I will make sure that together we will keep up the communal harmony in the State and in the City and become a *misaal* (an example) to the entire country.

శ్రీ చెన్నమనేని రమేష్ :- అధ్యక్షా, మొన్న కురిసిన అతివృష్టి వర్షాలకు సంబంధించిన అంశం. గౌరవ ముఖ్యమంత్రి గారు వారియొక్క ఇరిగేషన్ పాలసీలో చాలా గొప్పగా ఎక్కడైతే దుర్భిక్షమైన ప్రాంతాలున్నాయో, ఉదాహరణకు రాజన్న-సిరిసిల్ల జిల్లాలోని నా వేములవాడ నియోజకవర్గంలో పెద్ద, పెద్ద ప్రాజెక్టులు పూర్తయి మొత్తం తెలంగాణలోనే అతి ఎక్కువగా మా జిల్లాలో 27టిఎంసిల నీళ్లు ఈరోజు ఉండడం వల్ల భూగర్భ జలాలు పెరిగాయి. ఇప్పుడు వర్షాలు విపరీతంగా పడుతున్నాయి కాబట్టి, దీనికి సంబంధించి కొన్ని సమస్యలు వస్తున్నాయి. భూతాపం కారణంగా మొన్న అతి తక్కువ వ్యవధిలో 80 నుండి 100మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ముఖ్యమంత్రి గారు కాలువల వెంబడి, వాగుల వెంబడి గత ఐదు సంవత్సరాలుగా గొప్పగా చెక్‌డ్యామ్‌లు కట్టి నీటిని నిలువ చేసుకునే విధంగా వారు ప్రయత్నం చేస్తున్నారు. మొన్న కురిసిన అతివృష్టి వర్షాల కారణంగా అక్కడున్నటువంటి ఇసుక అంతా కూడా పొలాల్లోకి వచ్చి కొన్ని వేల ఎకరాల పంట పొలాలు ఇసుక మయం అయ్యాయి. కాబట్టి, చెక్‌డ్యామ్‌ల యొక్క ఎత్తును తగ్గించి, కాలువలు, వాగుల వెంబడి రీటెయినింగ్ వాల్స్‌ని కూడా పెద్దగా వేయాలనే కోరిక ప్రజలందరు కూడా తెలియజేస్తున్నారు.

S

వాస్తవంగా అనావృష్టినుండి అతివృష్టికి మనం వస్తున్న సందర్భం ఇది. కాబట్టి, ప్రభుత్వం దీనిమీద ఒక పాలసీని ప్రకటించి ఆ రైతులను ఆదుకొని, ఆ చెక్‌డ్యామ్‌లు తీసి వేయకుండా వాటికి ఒక కొత్త రూపం ఇచ్చి రైతులకు లాభం జరిగేవిధంగా ఆలోచించి చర్యలు తీసుకోవాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- గౌరవ సభ్యులు రమేష్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా చర్యలు తీసుకోబడతాయి.

جناب ٹی۔ راجا سنگھ(JANAB T.RAJA SINGH): شکریہ اسپیکر صاحب! اس سال بارش زیادہ ہونے کی وجہ سے بہت سارے مکانات گرنے کے قریب ہیں اور بہت سارے سنگل بیڈ روم مکانات ہیں جو بہت ہی بری حالت میں ہیں۔ 1984ء سے 1992ء کے درمیان میرے حلقہ میں راجیو گرہا کلپا اور امبیڈکر آواس یوجنا کے تحت سنگل بیڈ روم مکانات بنائے گئے تھے۔ اندرا کرن بستی، گولی واڑہ، ہستلا ماتا کمپل اور اس سے متصل امبیڈکر نگر میں تقریباً 330 سنگل بیڈ روم مکانات ہیں جو کبھی بھی گر سکتے ہیں۔ تو میں آپ کے ذریعہ یہ گزارش کرنا چاہوں گا کہ آپ فوراً ایک ٹیم کو ان مکانات کے سروے کے لئے بھیجیں تا کہ معلوم ہو سکے کہ کتنے مکانات ہیں جو کبھی بھی گر سکتے ہیں۔ بہت سارے ایسے غریب خاندان ہیں جن کے اگر مکانات گریں گے تو جان و مال کا نقصان ہو سکتا ہے۔ یہ میں آپ کے ذریعہ ہمارے وزیر بلدیہ سے گزارش کرنا چاہوں گا۔

اس کے ساتھ ہی ساتھ آپ ہر ایک کو موقع دیتے ہیں تو مجھے بھی تین سیکنڈ کا وقت دیا جانا چاہئے۔ راجستھان وغیرہ کا جو واقعہ ہوا، متعلقہ شخص کو گرفتار کر لیا گیا ہے۔۔۔ جب آپ دوسروں کو بولنے کا وقت دے رہے ہیں تو ہمیں بھی بولنے دیا جانا چاہئے۔

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, ఎక్కడెక్కడైతే ఇండ్లు పడిపోతున్నాయో, Sir if you want to give the mike, you can give Sir, it is up to you. It is your decision Sir వారు ఏమైనా చెప్పదలచుకుంటే చెప్పనివ్వండి, మాకేమి అభ్యంతరం లేదు, మీ ఇష్టం అధ్యక్షా.

MR.SPEAKER: He is no way concerned.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, వర్షాకాలం కాబట్టి అక్కడక్కడ ఇండ్లు పడిపోతున్నాయని, నష్టం జరుగుతుందని చెప్పారు. Every year we are proactively doing it. పట్టణ ప్రగతి – పల్లె ప్రగతి మీద రేపు చర్చ కూడా ఉంది.

پلے پر گتی اور پٹنا پر گتی پر بحث بھی ہونے والی ہے۔ آپ اس میں شامل ہو کر جو پوچھنا ہو پوچھئے۔ میں یہ تو ضرور بولوں گا کہ۔۔۔

I have always taken proactive and pre-emptive measures. వర్షాకాలం రాకముందే ఎక్కడెక్కడైతే అలా కూలిపోయే ఇండ్లు ఉన్నాయో వాటిపై ప్రణాళికా బద్ధంగా అటువంటి వాటిని మార్క్ చేసి వాటిలోంచి కుటుంబాలను ఖాళీ చేయించి వారిని తరలిస్తున్నాం. ఎక్కడన్నా వర్షాలు రెగ్యులర్‌గా పడడం వల్ల, ఫ్రీక్వెంట్‌గా పడడం వల్ల, వరుసగా ఐదారు రోజులు పడడం వల్ల ఎక్కడైనా ఆ గోడలు వీక్ అయిపోయి పడిపోయి ఉంటే, అటువంటిది నిన్న ఒక సంఘటన జరిగింది. అట్లాంటివి ఏమైనా ఉంటే, అక్కడక్కడ ఐసొలేటెడ్‌గా ఏమైనా జరుగుతుండవచ్చు. కానీ, చాలా ప్రోయాక్టీవ్‌గా మున్సిపల్ డిపార్ట్‌మెంట్ గానీ, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ గానీ గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు ప్రతి సంవత్సరం వర్షాకాలం కంటే మూడు నెలల ముందునుండే ఆ పని చేస్తాము. ఎక్కడైనా ప్రత్యేకంగా వారు చెప్పినట్లు గోషామహల్‌లో గానీ, ఇంకో కూడా గానీ అట్లాంటి అంశం ఉంటే నాకు చెప్పండి నేను చేస్తాను. రెండవ అంశం I leave it to Speaker Sir's discretion.

శ్రీ తూరుపు జయప్రకాశ్ రెడ్డి :- అధ్యక్షా, హైదరాబాద్‌లో ఉన్నటువంటి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం మాట ఇచ్చింది. వారికి త్వరగా ఇండ్ల స్థలాల కేటాయింపులు చేయాలని మీద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అట్లాగే ఉమ్మడి రాష్ట్రంలో 250 మంది హోంగార్డులు ఆర్డర్ లేకుండా పనిచేశారు. వారంతా తెలంగాణ ప్రాంతం వారే, వారిని తిరిగి విధుల్లోకి తీసుకుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే ఉద్యోగులకు, జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు ఇప్పటికే ఇచ్చారు. కానీ, ఆ కార్డులపై అన్ని ఆసుపత్రుల్లో అన్ని రోగాలకు ట్రీట్‌మెంట్ చేయడం లేదు. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ట్రీట్‌మెంట్ చేసుకోవాలంటే ఇరవై నుండి ముప్పై లక్షలు ఖర్చు అవుతున్నాయి. కాబట్టి, ఈ క్యాన్సర్‌కు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ట్రీట్‌మెంట్ చేసుకునేవిధంగా అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

12.00 మ. **శ్రీ కె.తారక రామారావు** :- అధ్యక్షా, జగ్గారెడ్డిగారు మాట్లాడటానికి లేస్తే, వారు ప్రభుత్వానికి ఏమైనా అభినందనలు చెప్పడానికి లేచారేమో అని నేను అనుకున్నాను. ఎందుకంటే గతంలో ఇదే శాసనసభలో వారు సంగారెడ్డి దాకా మెట్రో రైల్ లైను కావాలని అడిగారు. మొన్న జరిగిన కేబినెట్‌లో మేము ఇస్నాపూర్ వరకు మెట్రోలైను మంజూరు చేశాము. దానికి ధన్యవాదాలు, అభినందనలు చెపుతారేమో అనుకున్నాను. కానీ వారు చెప్పలేదు. రెండవది, గతంలో మెడికల్ కాలేజీ గురించి వారు ఇదే శాసన సభలో అడిగితే ముఖ్యమంత్రిగారు బ్రహ్మాండంగా సంగారెడ్డిలో మెడికల్ కాలేజీ కూడా ఏర్పాటు చేశారు. అందుకు జగ్గారెడ్డి గారు ధన్యవాదాలు చెపుతారేమో అనుకున్నాను. ఆ మెడికల్ కాలేజీలో క్యాన్సరుకు చికిత్సను కూడా ఏర్పాటు చేశాము. ఒక దగ్గర కాదు అధ్యక్షా, రాష్ట్రంలోని 33 జిల్లాలలో 33 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయబోతున్నాము. ప్రతి దానిలో క్యాన్సరు విభాగము కూడా ఉంటుంది. పేద ప్రజల కోసమే అంకాలజీ విభాగాన్ని ఏర్పాటు చేశాము. మీరు జర్నలిస్టుల కొరకు ఇళ్ళ స్థలాల గురించి చెప్పారు. జగ్గారెడ్డన్నా మీరు చెపుతారేమో అనుకున్నాను. అది సుప్రీంకోర్టులో పెండింగు ఉన్నది. అపుడు ఎన్.వి రమణ గారు ఛీఫ్ జస్టిస్ ఆఫ్

ఇండియాగా ఉంటే, ముఖ్యమంత్రిగారే స్వయంగా మా జర్నలిస్టుల సమస్య పరిష్కారం చేయండని పది సార్లు మాట్లాడారు. మన ముఖ్యమంత్రిగారే స్వయంగా మాట్లాడారు. మీకు వేరే ముఖ్యమంత్రి ఎవరూ లేరు ఆయనే (కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి) మీ పార్టీలో పదిమంది ఉండొచ్చు కానీ బయట ఎవరూ లేరు. ఒక్కరే ముఖ్యమంత్రి ఉన్నారు ఈ రాష్ట్రానికి. మీ పార్టీలో పది మంది ఉండొచ్చు, బయట లేరు. మన ముఖ్యమంత్రి అంటే నవ్వుతున్నారు కదా శ్రీధర్ అన్నా, ఏం చెప్పాలి నేను. అయితే అధ్యక్షా, అవన్నీ జగ్గారెడ్డిగారు, కాంగ్రెసు సభ్యులు చెపుతారేమో అనుకున్నాను, వారు ఏమీ చెపడం లేదు. ములుగులో సీతక్కకు మెడికల్ కాలేజీ వచ్చింది. సీతక్క కూడా ఏమీ చెపడం లేదు. మా శ్రీధరన్నకు పెద్దపల్లిలో మెడికల్ కాలేజీ వచ్చింది, శ్రీధరన్న చెప్పరు. వీళ్ళు దాస్తే కూడా దాగని సత్యాలు అధ్యక్షా ఇవన్నీ. నేను మొన్న ములుగు వెళ్ళినపుడు అక్కడ ప్రజలు చెపుతున్నారు. ఇక్కడ ములుగులో చాలా బాగా డెవలప్ అయింది, బ్రహ్మాండమైన మెడికల్ కాలేజీ వచ్చింది, కలెక్టరేటు వచ్చింది, ఈ ప్రభుత్వం వచ్చాక ఇక్కడ వెలుగొచ్చింది అని చెప్పారు. సీతక్క వాళ్ల అమ్మానాన్నలకు కూడా మంచిగా పోడు భూముల పట్టాలు కూడా వచ్చాయి సార్. ఇన్ని పనులు అవుతున్నాయి కానీ వారు థ్యాంక్స్ చెప్పరు. అయినా మేము మంచోళ్ళం కాబట్టి, మాది మంచి సంస్కారవంతమైన ప్రభుత్వం కాబట్టి తప్పకుండా జగ్గారెడ్డిగారు చెప్పిన ప్రతి సమస్య .. కానీ నాకు ఒకటి అర్థం కాలేదు జగ్గన్నా, మీ ప్రభుత్వంలో 500 మంది హోంగార్డులు ఆర్డర్ లేకుండా ఎట్లా పనిచేశారు నాకర్థం కాదు. ఆర్డర్ లేకుండా హోంగార్డు పని చేశారు అని చెప్తున్నావు నువ్వే. అదేం ప్రభుత్వమో, ఎట్లా నడిపారో.. జగ్గారెడ్డి గారిని వివరాలు ఇవ్వమనండి, తప్పకుండా పరిశీలిస్తాము అధ్యక్షా.

డాక్టర్ మెతుకు ఆనంద్: ధన్యవాదాలు అధ్యక్షా. గతంలో ముఖ్యమంత్రిగారు ఎన్నో గ్రామాలను, తండాలను సపరేట్ గ్రామ పంచాయితీలుగా చేశారు. అందులో భాగంగానే మా వికారాబాద్‌లో కూడా చాలా గ్రామ పంచాయితీలు అయ్యాయి. అయితే ఇంకా కొన్ని, మా బంట్వారం మండలంలో రొంపల్లి క్రింద ఉన్నటువంటి ముంద్రాస్‌పల్లి అదేవిధంగా కోటుపల్లి మండలానికి సంబంధించిన మల్‌సెట్టిపల్లి తండా, మద్కుల్ తండా, నాగ్‌సాన్‌పల్లి తండా మోమిన్‌పేట్‌కు సంబంధించినటువంటి రావులపల్లి, మర్పల్లికి సంబంధించినటువంటి రాంపూర్, కుడుగుంట, ధారూర్‌కు సంబంధించినటువంటి లక్ష్మీనగర్ తాండా తిమ్మాపూర్ కొత్తతండా డి.కె తండా కొండాపూర్ కుర్దులు ప్రస్తుతం ఉన్నటువంటి గ్రామ పంచాయితీలకు కొంచెం దూరంగా ఉండటం వల్ల కొంత ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి కాబట్టి వీటిని కూడా గ్రామపంచాయితీలుగా ఏర్పాటు చేయాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

శ్రీ ఎన్. దివాకర్ రావు:- అధ్యక్షా, మొన్న కురిసిన భారీ వర్షాల వల్ల మా నియోజకవర్గం గోదావరీ పరివాహక ప్రాంతంతోపాటూ మంచిర్యాల ప్రాంతంలో ర్యాలీవాగు ఒక పెద్ద ప్రాజెక్టు. ర్యాలీవాగు కూడా 2001వ సంవత్సరంలో వచ్చిన వరదలకు ర్యాలీవాగు బ్రిడ్జి మొత్తం కూడా కొట్టుకుపోయింది. ఈసారి గానీ క్రిందటిసారి గానీ దాదాపు 3000లకు పైచిలుకు ఇళ్ళలో 10 అడుగుల నీళ్ళు రావడంతో ఆ ప్రాంతంలోని ఇళ్ళలో చాలా పెద్ద నష్టం జరిగింది. ఈసారి కూడా ఒక ప్రక్క కడెం ప్రాజెక్టు మరొక వైపు ఎస్.ఆర్.ఎస్.పి అదేవిధంగా ర్యాలీ వాగు ప్రాజెక్టు నుంచి ఒకేసారి 9 లక్షల 35 వేల క్యూసెక్కుల నీటిని వదలడం వల్ల పెద్ద ఎత్తున నీరు రావడం జరిగింది. ఆ ప్రాంతాన్ని రక్షించాలి, ఆ ఇళ్ళను రక్షించాలని గతంలో చెప్పడం జరిగింది. మంచిర్యాల పట్టణం జిల్లా హెడ్‌క్వార్టర్. దానికొక రీటైనింగ్ వాల్ కడితే ఆ ప్రాంతంలోని ఇళ్ళలో వారు సంతోషంగా ఉంటారు. కాబట్టి దయచేసి మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి మంచిర్యాల పట్టణానికి రీటైనింగ్ వాల్ కట్టి ఆ ప్రాంత ఇళ్ళను కాపాడాలని మీద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేయడం జరుగుతుంది.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు దివాకర్ రావుగారు మంచిర్యాల పట్టణంలో వరదనీరు చేరడాన్ని ప్రస్తావించారు. తప్పకుండా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్తాం.

మిస్టర్ స్పీకర్ :- గౌరవ సభ్యులకు విజ్ఞప్తి. రేపు కూడా జీరో అవర్ ఉంది. ఈరోజు ఎవరెవరికైతే అవకాశం ఇవ్వలేదో వారందరికీ రేపు అవకాశం ఇస్తాను. థ్యాంక్యూ.

Now, Introduction of Government Bills.

GOVERNMENT BILLS

1. The Telangana Institute of Medical Sciences Bill, 2023:

MR.SPEAKER: I request the Minister for Health, Medical & Family Welfare to move the Motion to introduce the Telangana Institute of Medical Sciences Bill, 2023.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR ROADS & BUILDINGS, LEGISLATIVE AFFARIS AND HOUSING) (DEPUTIZING THE MINISTER FOR HEALTH) : Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Institute of Medical Sciences Bill, 2023."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Institute of Medical Sciences Bill, 2023."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

2. The Factories (Telangana Amendment) Bill, 2023:

MR.SPEAKER:-I request the Minister for Labour & Employment, Factories and Skill Development to move the Motion to introduce the Factories (Telangana Amendment) Bill, 2023.

SRI CH. MALLA REDDY (MINISTER FOR LABOUR & EMPLOYMENT, FACTORIES AND SKILL DEVELOPMENT):- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Factories (Telangana Amendment) Bill, 2023."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Factories (Telangana Amendment) Bill, 2023."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

3. The Telangana State Minorities Commission (Amendment) Bill, 2023:

MR.SPEAKER:- I request the Minister for Minority Welfare to move the Motion to introduce the Telangana State Minorities Commission (Amendment) Bill, 2023.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR ROADS & BUILDINGS, LEGISLATIVE AFFARIS AND HOUSING) (DEPUTIZING THE MINISTER FOR MINORITY WELFARE): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana State Minorities Commission (Amendment) Bill, 2023."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana State Minorities Commission (Amendment) Bill, 2023."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

Now, the House is adjourned for tea-break.

(Then the House was adjourned at 12.07 P.M. for tea break)

(టీ విరామానంతరం సభ మధ్యాహ్నం 12.50 గంటలకు ప్రారంభమైనది)

12.50 మ.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

లఘు చర్చలు

MR. SPEAKER: Now Short Discussion on consequences of excessive rainfall in the State and measures being taken by the Government.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి(భూపాలపల్లి):- ధన్యవాదాలు అధ్యక్షా.రాష్ట్రంలో గత నెలలో 21వ తారీఖు నుండి ప్రారంభమైనటువంటి అకాల వర్షాల వలన తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో అత్యంత ఎక్కువ వర్షపాతం నమోదు కావడం, దాని వలన నేను ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నా నియోజకవర్గం భూపాలపల్లి, ములుగు, హన్మకొండ, మహబూబాబాద్

తదితర ప్రాంతాల్లో వర్షపాతం అతి ఎక్కువగా నమోదు కావడం జరిగింది. దాదాపుగా నేను పుట్టినప్పటి నుండి కూడా అంత పెద్ద వర్షపాతం ఎప్పుడూ చూడలేదు. సుమారు రాత్రి పదిన్నర గంటల సమయంలో మేమందరం భారీ వర్షం గురించి రాష్ట్ర ప్రభుత్వం మరియు వాతావరణ శాఖ నుండి ఎలర్ట్స్ వస్తుంటే, ఆ నేపథ్యంలో నేను మా జిల్లా కలెక్టర్‌గారితో వర్షం మాట్లాడ్డం జరిగింది. అప్పటికి కూడా మాకు వారు చెప్పింది ఏమంటే ఒక మాదిరి వర్షపాతం వచ్చే సూచనలు మాత్రమే ఉన్నాయి, ఎక్కువగా దృష్టి అంతా కూడా కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాంతం మీద ఉంది. పై నుండి వర్షాలు ఎక్కువగా కురుస్తుండడంతో తీసుకోవలసిన చర్యల పైన దృష్టిసారిస్తున్న సందర్భంలో, రాత్రి 11 గంటల సమయంలో ప్రారంభమైన వర్షం చాలా విపరీతంగా, ఊహకు కూడా అందనంత పెద్ద ఎత్తున వర్షపాతం నమోదు కావడం జరిగింది. ముఖ్యంగా ములుగు జిల్లాలో ఉండే వెంకటాపురం మండలంలో దాదాపు 65 సెంటీమీటర్ల వర్షపాతం కేవలం మూడు, నాలుగు గంటల వ్యవధిలోనే నమోదై అక్కడ ఒక చెరువు తెగి, ఆ చెరువు ద్వారా మోరంచ వాగు మీద ఓవర్ ఫ్లో అయి, దాని వలన నా నియోజకవర్గంలో ఉండేటటువంటి ధర్మారావుపేట చెరువుతో పాటు మరో రెండు చెరువులు తెగడం, దాని వలన ఒకేసారి వచ్చిన వరద ఉధృతికి మోరంచపల్లి అనే గ్రామంలో ప్రజలందరూ నిద్రలో ఉన్నారు. తెల్లవారుఝామున నాలుగు గంటల సమయంలో ఊహించని విధంగా గ్రామంలోకి వరద నీరు ప్రవేశించింది. ఒక గంట తరువాత దాదాపు ఉదయం ఐదు గంటల సమయంలో మాకు సమాచారం అందింది. గ్రామం మొత్తం జల దిగ్బంధంలో చిక్కుకుందని తెలవగానే నేను, మా జిల్లా కలెక్టర్‌గారు, జిల్లా ఎస్.పి.గారు హుటాహుటిని అక్కడికి వెళ్లే ప్రయత్నం చేశాము.

కాని భూపాలపల్లి టౌన్‌లో కూడా వర్షపాతం ఎక్కువగా ఉండడం వలన మా వాహనాలు కూడా ముందుకు కదలని పరిస్థితిలో, ధైర్యం చేసి, ఎంతో కష్టం మీద అక్కడికి వెళ్లడం జరిగింది. అక్కడి పరిస్థితి చూసిన తరువాత అక్కడ ఒక్కమనిషి కూడా ప్రాణాలతో ఉన్నాడా, లేడా అనే ఒక భయంతో కూడిన అనుమానం మాకు కలిగింది. మొత్తం గ్రామం అంతా నీటితో నిండిపోయి ఉంది. ఏమిటి ఈ పరిస్థితి అని నేను, కలెక్టర్‌గారు విచారంతో చాలా బాధపడ్డాము. ఆ సమయంలో, అప్పటికి ఇంకా తెల్లవారనే లేదు. ముఖ్యమంత్రిగారికి మేము సమాచారం అందించడం జరిగింది. మా జిల్లాకు పూర్వ కలెక్టర్‌గా పనిచేసిన రాహుల్ బొజ్జాగారికి కూడా మేము సమాచారం అందించి, వీలైనంత తొందరలో సహాయక చర్యలు ప్రారంభించాలని వారిని కోరడం జరిగింది. వారు కూడా తక్షణమే స్పందించారు. ముఖ్యమంత్రిగారు కూడా జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, కావలసిన సహాయ చర్యలు అందిస్తామని చెప్పి, మాకు మనోధైర్యం కల్పిస్తూ, ఒకటికి నాలుగు సార్లు మాతో మాట్లాడుతూ, పరిస్థితి తెలుసుకున్నారు.

ఆ సమయంలో చాలా గ్రామాల నుండి ప్రజలు మాకు సమాచారం అందిస్తున్నారు. మా గ్రామాల్లో చెరువులు తెగినాయి, రోడ్లు కొట్టుకుపోయినాయి, ఇండ్లలోకి నీళ్లు వచ్చాయని చెప్పారు. కేవలం మోరంచపల్లి మాత్రమే కాదు, ఆ పరిసర గ్రామాల ప్రజల నుండి మాకు ఫోన్లు చేయడం జరిగింది. నా నియోజకవర్గంలో ఉండే చలివాగు, మరో పక్క మానేరు వంటి ఉప నదులు ఉధృతంగా ప్రవహించడంతో వరద నీరు ఇళ్లలోకి వచ్చి, ప్రజలు నిరాశ్రయులైన పరిస్థితి ఏర్పడింది. అటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగారి కార్యాలయం నుండి వచ్చిన మెస్సేజ్‌లుగాని, మా జిల్లామంత్రి దయాకర్‌రావు గారు, అదే విధంగా గిరిజన శాఖామాత్యులు సత్యవతి రాథోడ్‌గారు అందరం కలిసి సమన్వయంతో ప్రయత్నం చేయడం జరిగింది. కాని వాతావరణం అనుకూలించక పోవడంతో, ఆఖరికి హెలికాప్టర్ కూడా టేకాఫ్ అయ్యే పరిస్థితి లేదు, మీరే ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేసుకోండని చెప్పడంతో, మాకు ఏం చేయాలో తోచలేదు. పోలీస్ శాఖ మరియు అగ్నిమాపక శాఖ ద్వారా బోట్లు తెప్పించి, వాటి ద్వారా గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేశాము. ప్రజలకు కావలసిన మంచినీరు, భోజన వసతి కూడా ఏర్పాటుచేసి, ఆయా గ్రామాల ప్రజలను పక్క ఊళ్లలో ఉండే పాఠశాలల్లోకి పంపించడం జరిగింది.

అదే సందర్భంలో మోరంచపల్లికి అవతల గ్రామాల్లో ఉండే పోలీసు సిబ్బంది మరియు మా పార్టీకి చెందిన యువ కార్యకర్తలను మోటివేట్ చేసి, వారిని సహాయ కార్యక్రమాల్లో నిమగ్నం చేసి, ప్రజలను అన్ని రకాలుగా ఆదుకోవడం జరిగింది. వరద ఉధృతికి ఐదుగురు వ్యక్తులు నీటిలో కొట్టుకుపోవడం జరిగింది. వారి ఆచూకి కొరకు హెలీకాప్టర్ల ద్వారా ప్రయత్నం చేశాము. ఆ ప్రాంతంలో ఎంత గాలించినా వారి ఆచూకీ కనిపించకపోవడం చాలా దురదృష్టకరం. మోరంచపల్లి వెంబడి ఉండే నైనపాక బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్నది. ఆ బ్రిడ్జి దగ్గర కొంతమంది కార్మికులు చిక్కుకుపోయి, ఒక మిషన్ ఉంటే అక్కడ వారు తలదాచుకోవడం జరిగింది. మరి కొంత సమయం గడిస్తే ఆ మిషన్ కూడా మునిగిపోయే పరిస్థితి వచ్చింది. ఆ సమయానికి అక్కడికి హెలికాప్టర్ చేరుకుని, ఆరుగురు వ్యక్తులను సురక్షితంగా తీసుకురావడం జరిగింది. ఇటువంటి ప్రకృతి వైపరీత్యం ఎవరూ కూడా ఊహించనటువంటిది. ఇది చాలా దురదృష్టకరమైనటువంటి సంఘటన. నా కంటే వయసులో పెద్ద వాళ్లు కూడా చెప్పారు మేము ఇటువంటి భారీ వర్షాలు ఎప్పుడూ చూడలేదు, ఇంత వరద ఎప్పుడూ కూడా రాలేదని వారు చెప్పడం జరిగింది.

ఈరోజు ప్రభుత్వపరంగా, గౌరవ ముఖ్యమంత్రిగారికి ఈ విషయం ఎప్పుడైతే తెలిసిందో అప్పటి నుండి అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయ పరుస్తూ, సహాయ చర్యలను వేగవంతం చేశారు. అనేక పునరావాస కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగింది. నా నియోజకవర్గంలో చాలా చెరువులు, కాకతీయుల కాలంలో నిర్మించినటువంటి గొలుసుకట్టు చెరువులు. ఒక చెరువు తెగితే, ఆటోమేటిగ్గా ఇతర చెరువుల మీద కూడా దాని ప్రభావం పడుతుంది. ఆ విధంగా దాదాపు 132 చెరువులు కొన్ని పాక్షికంగా, కొన్ని పూర్తిగా తెగిపోయినాయి. ఆ ప్రభావంతో మొత్తం పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లు కూడా పూర్తిగా ధ్వంసం అయినాయి. దానితో పాటు విద్యుత్తు శాఖకు జరిగిన నష్టం కూడా అంతా, ఇంత కాదు. దాదాపుగా 9 వేల స్తంభాలు పూర్తిగా పడిపోయినాయి. చాలా సబ్‌స్టేషన్లకి కరెంటు రానటువంటి పరిస్థితి. ఇటువంటి పరిస్థితి నుండి విద్యుత్తు శాఖ వెంటనే తేరుకుని కేవలం 24 గంటల్లోనే అన్ని గ్రామాలకు విద్యుత్తును పునరుద్ధరించడం జరిగింది. కేవలం మూడు గ్రామాలకు మాత్రం రెండు రోజుల తరువాత విద్యుత్తును ఇవ్వడం జరిగింది. కరెంటు లేకపోవడం వలన చాలా గ్రామాలకు ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించే పరిస్థితి ఏర్పడింది. ఏ మాత్రం ఆలస్యం లేకుండా, కేవలం రెండు రోజుల వ్యవధిలోనే పైపులను బాగుచేసి ప్రజలకు మంచినీటిని అందించడం జరిగింది. ఈ రకంగా ఇన్ని కార్యక్రమాలు జరుగుతుంటే, ప్రజలకు అన్ని రకాల సహాయ కార్యక్రమాలు అందిస్తున్నది. కేవలం మోరంచపల్లిలోనే కాదు, ఘన్‌పూర్ తదితర గ్రామాల్లో ఉండే ప్రజలను పునరావాస కేంద్రాలు, పాఠశాలల్లో సురక్షితంగా ఉంచి, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, కట్టుకోవడనికి దుస్తులు, బెడ్ షీట్స్ కూడా ఇవ్వడం జరిగింది.

1.00 మ. నీటన్నింటిని చాలా అలెర్ట్‌గా కనీసం నడుములేని స్థితిలో కూడా సాయంత్రం పూట వారందరికీ అన్ని రకాల సహాయచర్యలు చేపట్టడం జరిగింది. మెడికల్ క్యాంపులను నిర్వహించడం, ముఖ్యంగా మా జిల్లా కలెక్టర్‌గారు, ఎస్.పి.గారు చాలా చర్యలు చేపట్టడం జరిగింది. శ్రీధర్‌బాబుగారి నియోజకవర్గమైన మంథనిలో కూడా అదే రోజు కొంత మంది వ్యవసాయదారులు వారి పంట పొలాలకు వెళ్లి మధ్యలో ఉండిపోయారని తెలియగానే కలెక్టర్‌గారు మహారాష్ట్రలోని సిరివంచ నుంచి బోట్‌ను తెప్పించి ఆ వ్యవసాయదారులను సురక్షితప్రాంతాలకు చేర్చడం జరిగింది. అంటే ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ఇది ప్రభుత్వం యొక్క తప్పిదం, జిల్లా యంత్రాంగం తప్పిదం, శాసనసభ్యులు పట్టించుకోలేదు అని ప్రతిపక్షాలు కొన్ని విమర్శలు ప్రభుత్వం మీద చేస్తున్నారు. అంత ఇబ్బందికరమైన పరిస్థితులలో కూడా ఎక్కడ ఆదమరచకుండా చాలా కార్యక్రమాలను ప్రభుత్వం చేయడం జరిగింది. ప్రభుత్వ పరంగా సహాయకచర్యలు ఒక పక్క చేపడుతూనే డ్రోన్ కెమెరాల సహాయంతో డెడ్‌బాడీలను

గుర్తించి తీసుకెళ్లే ప్రయత్నంలో ఆరోజు ఒక డెడ్‌బాడీ దొరికింది. అది మూడు రోజుల తర్వాత దొరికిన బాడీ అయినందున బాగా డీకంపోజ్‌అయి ఎవరూ కూడా దానిని తీయడానికి ముందుకు రాని పరిస్థితులలో నిజంగా ఈ విషయంలో పోలీసు శాఖను అభినందించాలి. పోలీసు శాఖలోని ఒక సర్కిల్ ఇన్స్‌పెక్టర్, ఒక సబ్ ఇన్స్‌పెక్టర్ గార్లు వాళ్లే స్వయంగా ఆ డెడ్‌బాడీని వెూసుకుంటూ తీసుకొనిరావడం జరిగింది. పోలీసు శాఖ చేస్తున్న చర్యలను నిజంగా అభినందించాలి. వారే స్వయంగా వారి భుజాల మీద డెడ్‌బాడీని వేసుకుని పోస్ట్‌మార్టం చేయించిన పరిస్థితి చూశాము. అంటే ప్రభుత్వ యంత్రాంగం ఎంత సమర్థవంతంగా పని చేసిందని అనడానికి ఇది ఒక ఉదాహరణ.

ఈ కార్యక్రమాలను చేస్తూనే అక్కడి ప్రజలకు కావాల్సిన నిత్యావసర వస్తువులైన బియ్యం, చింతపండు, పప్పు, ఉప్పు, కారం, వెల్లిగడ్డ, ఉల్లిగడ్డతోపాటు, బట్టల సబ్బు, స్నానం సబ్బు వంటివి ప్రభుత్వ పరంగా అందించడం జరిగింది. నా నియోజకవర్గ ప్రజలకు బట్టలను అందించడంతోపాటు, వెజల్స్ కూడా ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. నేను స్వచ్ఛందంగా మా తండ్రిగారి పేరు మీద ఒక స్వచ్ఛంద సంస్థను నడుపుతున్నాను. ప్రతి కుటుంబానికి నాలుగు వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించడం జరిగింది. గ్యాస్ స్టవ్‌లు నీళ్లలో మునిగిపోతే గ్యాస్ వెళగదని సొంతంగా వాళ్లందరికి గ్యాస్ పొయ్యిలను కొనివ్వడం జరిగింది. నేను కూడా సొంతంగా ఇరవై అయిదు కిలోల బియ్యంతోపాటు నిత్యావసర వస్తువులను, వెజల్స్ అందించడం జరిగింది. మానవతా దృక్పథంతో ఈ మీడియాలో వచ్చిన ప్రచారం వల్ల హైదరాబాద్, వరంగల్ వంటి సుదూర ప్రాంతాల నుంచి కొంత మంది వచ్చి మేము కూడా విపత్తులో భాగస్వాములవుతామని వచ్చి పాల్గొని సహాయసహకారాలు అందించడం జరిగింది. ప్రభుత్వ అదేశాలు కొంత ఆలస్యమవుతాయని జిల్లా కలెక్టర్‌గారు, జిల్లామంత్రిగారు, శాసనసభ్యులందరం కలిసి మాట్లాడుకొని తక్షణ సహాయం క్రింద పది వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించడం జరిగింది. ఈ రకంగా ప్రభుత్వం ఆపదలలో ఉన్న వాళ్లను ఆదుకోవాలని వనసున్న ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూనే ముందుకుపోయే సందర్భంలో జరిగిన ప్రకృతి వైపరీత్యానికి నా నియోజకవర్గంలో దాదాపు వంద పంచాయతీ రోడ్లు డ్యామేజ్ అయ్యాయి. వాటిని రిపేర్ చేయడానికి దాదాపు వంద కోట్ల రూపాయలు కేటాయిస్తే తప్ప ఆ రోడ్లు రిపేర్ కావు. 132 చెరువులు ఏవైతే ఉన్నాయో వాటిని పునరుద్ధరించడానికి దాదాపు రూ.100కోట్లు, కాకతీయలు కట్టిన చెరువులైన చిన్న కోడెపాక చెరువు, దుమ్ముడి పల్లి చెరువు ఇటువంటి చాలా పెద్ద చెరువులు దాదాపు రెండు వేల ఎకరాలు ఆయకట్టు ఇచ్చే చెరువులు కూడా చాలా వరకు తెగిపోయాయి. మోరంచ ఉధృతికి మొత్తం ఇసుక మేటలు ఏర్పడ్డాయి. ఆర్ అండ్ బి రోడ్లు తెగిపోయాయి. అన్నింటికంటే ముఖ్యం టేకుమట్ల మండలానికి రహదారిగా ఉండే టేకుమట్ల రాఘవ రెడ్డి పేట బ్రిడ్జ్ దాదాపు పది సంవత్సరాల క్రింద కట్టడం జరిగింది. ఆ బ్రిడ్జ్ వర్షాల ఉధృతికి, నీటి ప్రవాహానికి 50ఫీట్లతో వేసిన ఒక బ్లాక్ కొట్టుకొని పోయింది. చాలా విచారమేమంటే ఆ చుట్టూ ప్రక్కల పది గ్రామాలు ఉంటాయి. ఆ గ్రామ ప్రజలు మండల కేంద్రానికి కూడా రాలేని పరిస్థితి ఉన్నది. గౌరవ ఆర్ అండ్ బి శాఖా మంత్రి, పంచాయతీ శాఖ మంత్రిగారు సభలోనే ఉన్నారు, అదేవిధంగా ఆ రోజు జరుగుతున్న పరిస్థితులను కేటీఆర్‌గారు కూడా తెలుసుకొని సహాయకచర్యల మీద ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నా నియోజకవర్గంతో పాటు ములుగు నియోజకవర్గంలో కొండాయి వంటి చాలా గ్రామాలలో ఎలాంటి పరిస్థితి వస్తుందో అని ప్రభుత్వం ప్రజలను అలర్ట్ చేసి సహాయక చర్యలు చేసి ఎక్కడైతే ప్రభుత్వం చూపించిన స్థలాల్లో ఉండమని చెప్పినా కూడా ప్రజలు మాకు ఏమి కాదు మేము ఇక్కడే ఉంటాము మాకు ఇలాంటివి అలవాటే అనే పద్ధతులలో ఉండడం వల్ల కానీ ఇంత విపరీతంగా ఫ్లడ్ రావడం

వల్ల కానీ ములుగు జిల్లాలో చాలా మందికి ఇబ్బంది జరిగింది. కొంత మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది.

హన్మకొండ తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పట్టణం. హన్మకొండలో అక్కడ ఉన్న వాగులు, వంకలు ఓవర్‌ఫ్లో కావడం వల్ల చాలా మంది ఇబ్బందిపడ్డారు. అపార్ట్‌మెంట్‌లల్లో ఉన్న వాళ్లకు సెల్లార్లల్లో నీళ్లు వచ్చాయి. అనేక మంది నిరాశ్రయులకు ప్రభుత్వం సహాయ చర్యలు ఏర్పాటు చేసి వరంగల్ పట్టణంలో కూడా వారికి భోజన వసతితోపాటు అన్ని రకాల సహాయ సహకారాలు అందించింది. కేవలం మాటలు చెప్పడానికి చాలా మంది వస్తున్నారు. వరదల కోసం వచ్చి బురద రాజకీయం చేస్తున్నారు. ఈ రాష్ట్రానికి సంబంధించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిగారు కూడా నా నియోజకవర్గానికి వచ్చారు. వారొచ్చారు కాబట్టి కేంద్రం నుంచి ఏమైనా సహాయం అనౌన్స్ చేస్తారెమో అని మేము అనుకున్నాము. వట్టి చేతులతో వచ్చి, వట్టి చేతులతోనే వెళ్లిపోవడం జరిగింది. ఇతర రాష్ట్రాలలో ఏవైనా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు గుజరాత్‌లో, వారు పరిపాలించే రాష్ట్రాలలోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం సహాయాన్ని అందిస్తుంది కానీ తెలంగాణ రాష్ట్రం విషయంలో చాలా నిర్లక్ష్యంగా మాకు ఏమి పట్టింపు లేదనేది సాక్ష్యాత్తు కేంద్ర మంత్రి పర్యటనకు వచ్చినప్పుడు వారు సహాయాన్ని అందించాల్సింది పోయి కేవలం వట్టి మాటలు చెప్పారు తప్ప ప్రజల కన్నీరు తుడిచే ప్రయత్నం మాత్రం చేయలేదు. ఏదిఏమైనా జరిగిన ప్రకృతి వైపరీత్యాలు, జరుగుతున్న పరిస్థితులను చూస్తే ఈ సంవత్సరం మేమంతా ఏమి ఆశించామంటే, వాతావరణ శాస్త్రజ్ఞులు ఈ సారి చాలా తక్కువ వర్షపాతం ఉంటుందని చెప్పారు. ఎల్‌నినో ఇయర్ వర్షాలు పడవని చెప్పడం జరిగింది. కానీ, దానికి పూర్తి భిన్నంగా, విరుద్ధంగా గోదావరి పరివాహక ప్రాంతంలో ఇంత పెద్ద మొత్తంలో వర్షాలు, వరదలు రావడం, అనేక ప్రాజెక్టులలో కొన్ని లక్షల క్యూసెక్‌ల నీళ్లు సముద్రంలో కలిసిపోయిన సందర్భాలు ఉన్నాయి.

ఈ రోజు ఈ సభద్వారా ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. అనేక మంది పంటపొలాల్లో పేరుకుపోయిన ఇసుకను తీయడానికి ప్రభుత్వం ఏమైనా సహాయసహకారాలు రైతు సోదరులకు అందించి రైతులను ఆదుకోవాలి. మా నియోజకవర్గంలోని చెరువులన్నీ బాగా తెగిపోయాయి. ఆ చెరువులను పునరుద్ధరించడానికి యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం నుంచి సహాయసహకారాలు అందించాలి. రూ.500కోట్లు తక్షణ సహాయం క్రింద అందిస్తున్నట్లుగా ప్రభుత్వం తెలియజేసింది కాబట్టి నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే దానికి గ్రీన్ ఛానెల్ ద్వారా ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల దగ్గర ఆ డబ్బులు పెట్టి పంచాయతీ రాజ్, అర్ అండ్ బి , ఇరిగేషన్ శాఖ , మిగతా ఏ శాఖ అయినా ఒక ప్రత్యేకమైన శ్రద్ధ పెడితే తప్ప వాటి అభివృద్ధికి అవకాశం ఉండదు. ఎందుకంటే వ్యవసాయం చేసుకోవడానికి అవకాశం ఉన్నది. ఎంతైతే నష్టం జరిగిందో అంతే లాభం ఏమంటే మోరంచ, సలివాగు, మానేరులో ఎప్పటికీ నీళ్లు ఉంటాయి కాబట్టి లిఫ్ట్ చేసుకోవడానికి విద్యుత్తు శాఖ ద్వారా పనులు జరుగుతున్నాయి. దాదాపు రూ.20 కోట్ల నుంచి రూ.25కోట్ల వరకు నష్టం జరిగిందని ఇప్పటికే విద్యుత్తుశాఖ వారు తెలియజేశారు. ఈ నష్టనివారణ చర్యలకు ప్రభుత్వం ఇచ్చే రూ.500కోట్ల సహాయంతోపాటు రైతుల పోలాల్లో పేరుకుపోయిన ఇసుకమేటలు కానీ, రోడ్లు తెగిపోవడం వల్ల వచ్చిన మొత్తం కంకర అంతా పంట పొలాల్లోకి వెళ్లాయి కాబట్టి దానికి తక్షణమే వ్యవసాయశాఖ కానీ ప్రభుత్వం కానీ ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇవ్వాలి. వరంగల్ పట్టణంలో మునిగిపోయిన ఇండ్లలో ఉండే పేదవాళ్లందరిని ఆదుకోవడానికి ప్రత్యేకమైన ఆలోచన చేయాలి. గౌరవ మంత్రి కేటీఆర్‌గారు మున్సిపల్ శాఖ మంత్రిగారు, ఇతర మంత్రులు కూడా సభలో ఉన్నారు. దయార్ద్ర హృదయుడైన మన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుగారు ప్రకృతి వైపరీత్యంలో ఇబ్బందిపడ్డ ప్రజలను ఆదుకోవడానికి ఒక ప్రత్యేకమైన దృష్టి పెట్టి, మానవతా దృక్పథంతో ఆదుకోవడానికి వారు వచ్చి తప్పకుండా సహాయసహకారాలు అందించాలని భూపాలపల్లి జిల్లాతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలందరి తరపున అభ్యర్థిస్తూ తప్పకుండా సహాయం అందుతుందని ఆశిస్తూ,

మీరు నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

1.10 మ. **శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని)** :- ధన్యవాదాలు అధ్యక్షా. రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల రైతులకు, సామాన్య ప్రజానీకానికి నష్టం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 40 వేల కుటుంబాలు తీవ్రంగా నష్ట పోయినట్లు వివిధ పత్రికల ద్వారా మాకు సమాచారం తెలిసింది. మా దగ్గర ఉన్న సమాచారం మేరకు చాలా మంది రైతు సోదరులకు సంబంధించిన దాదాపు 15 లక్షల ఎకరాల వరకు పంటలు దెబ్బతిన్నాయి. గతంతో పోలిస్తే ఈసారి పంటలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. మనం చూస్తా ఉన్నాం, ఈరోజు ప్రధానంగా ఉత్తర తెలంగాణ ప్రాంతానికి సంబంధించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గాని, ఉమ్మడి వరంగల్ జిల్లా గాని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. దాదాపు 50 మంది వరకు వరదల్లో మునిగిపోయి మరణించడంతోపాటు చాలా మంది ఇళ్లల్లో నీళ్లు వచ్చి, కొంతమంది ఇళ్లు కూలిపోయి సర్వం నిరాశ్రయులై, కట్టుబట్టలు కూడా లేకుండా ఇబ్బంది పడ్డ ప్రజలకు సంబంధించిన అనేక అంశాలను మనం వార్తా పత్రికల్లో చూశాం, చాలా మంది అధికారులు కూడా వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈరోజు అధికార లెక్కల ప్రకారం చూస్తే, రాష్ట్రంలో 3 వేల ఇండ్లు కూలి పోయాయని అంచనా ఇచ్చారు. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, పెద్దపల్లి, ఖమ్మం, మంచిర్యాల జిల్లాల్లోని అనేక గ్రామాలు ముంపునకు గురైనాయి. పాక్షికంగా అయినాయి. ఈరోజు భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లి గ్రామం, అలాగే కొండాయి గ్రామాలకు సంబంధించి పూర్తిగా ముంపునకు గురి కావడం మనం ప్రత్యక్షంగా చూశాం.

ఈరోజు రైతులకు భారీ ఎత్తున నష్టం జరిగింది. పంట పొలాల్లో ఇసుక మేటలు పెద్ద ఎత్తున రావడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించిన అంచనాల ప్రకారం గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రక్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం ప్రకారం గౌరవ మంత్రి కేటీఆర్ గారు సత్వర పరిష్కారం కోసం రూ.500 కోట్లు ఇస్తామని చెప్పారు. ఆ విషయం గురించి వార్తా పత్రికల్లో చూశాం. ఒకసారి ఆలోచన చేస్తే అధ్యక్షా, 15 లక్షల ఎకరాలకు సగటున రూ.10,000 ఇస్తే, రాష్ట్రప్రభుత్వం రూ.1500కోట్లు కేవలం పంట పొలాలకు సంబంధించిన నష్టానికే ఇవ్వాల్సిన అవసరం ఏర్పడుతుంది. కాని రూ.500 కోట్లు మాత్రమే విడుదల చేస్తామని మీరు చెప్పారు. దాన్ని మరొక్కసారి పరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే, రూ.500 కోట్లకు సంబంధించి, ఉదాహరణగా తీసుకుంటే కేవలం 15 లక్షల ఎకరాలకు సంబంధించి గాని, పంచాయతీరాజ్ శాఖ గాని, ఆర్ అండ్ బి గాని..... (మైక్ కట్)

శ్రీ కె. తారక రామారావు :- స్పీకర్ సార్, శ్రీధర్‌బాబు గారు చదువుకున్న వ్యక్తి, మంత్రిగా పని చేసిన వ్యక్తి, విశేషమైన అనుభవం కలిగిన వ్యక్తి, చాలా చక్కగా సంస్కారవంతంగా మాట్లాడే వ్యక్తి. కాని మాట్లాడేటప్పుడు సత్యదూరమైన మాటలు మాట్లాడటం కరెక్టు కాదు. ఇవ్వాళ వారు వర్షాలు పడ్డాయని అంటున్నారు నిజమే, దానికి సంతోషించాలి. ఎందుకంటే, మాన్‌సూన్ ఈసారి వన్ మంత్ లేటుగా వచ్చింది. తర్వాత వర్షాలు కుంభవృష్టిగా ఒకటేసారి జూలై 18వతేది నుంచి 28 వరకు విస్తృతంగా పడ్డాయి. మా భూపాలపల్లిలో అదేవిధంగా పూర్వ వరంగల్ జిల్లాలోని ములుగులో చాలా పెద్ద ఎత్తున వర్షాలు పడ్డాయి. గౌరవనీయులైన మంత్రివర్యులు, శాసన సభ్యులు ఎక్కడి వాళ్లు అక్కడ శాయశక్తులా ప్రయత్నం చేశారు, అధికారులు కూడా ప్రయత్నం చేస్తున్నారు. ఇట్లాంటప్పుడు గౌరవ శాసన సభ్యుడు ఇక్కడ నిల్చున్నప్పుడు ఏమి చెప్పాలి అధ్యక్షా, sweeping remarks. 15 లక్షల ఎకరాల్లో నష్టం జరిగితే ఒక్కొక్క ఎకరానికి ఇంత ఇస్తే, రూ.1500 కోట్లు... ఆయన పాటికి ఆయనే లెక్క చెప్పుకుని, ఎంత నష్టమైందో ఆయనే అంచనా వేసుకొని, ఆయనే దానిమీద ఎంత ఖర్చవుతుందో చెప్పుకుని మొత్తం రూ.1500 కోట్లు కాబట్టి ప్రభుత్వం రూ.500 కోట్లు మాత్రమే ఇచ్చింది, మిగతాని ఇవ్వలేదని బదనాం చేసినట్లు మాట్లాడుతున్నారు. అసలు నేను శ్రీధర్‌బాబు గారిని అడుగుతున్నా, మీ కాంగ్రెస్ పార్టీ ఏమైన ఫీల్డ్ మీదకి పోయి మొత్తం 15 లక్షల ఎకరాలు నష్టమైందని అంచనా వేసిందా? ఈ గాలి మాటలు ఏందండి? ఎటు పడితే అటు sweeping remarks ఏంది?

అధ్యక్షా, మాకు extension activity ఉంటుంది. అగ్రికల్చర్‌కి ఉంటుంది, రెవెన్యూకి ఉంటుంది. క్షేత్ర స్థాయిలో పంట ఎక్కడెక్కడ నష్టపోయిందో మొత్తం లెక్క తీయండి అని ముఖ్యమంత్రి గారు క్యాబినెట్ మీటింగులోనే ఆదేశమిచ్చారు. తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేశారు. ఇప్పుడు వరి పొలం ఉంది. వరి పొలంలో రెండు రోజులు నీళ్లు ఉన్నా, ఇబ్బంది కాదు, పంట మొత్తం పోదు. తాత్కాలికంగా నీళ్లు వచ్చి కొంత ఇబ్బందైనా నష్టం జరగదు. సోయానో, కాటనో అయితే నష్టం జరుగుతుంది. ఇదేది assessment లేకుండా sweeping remarks చేస్తూ ప్రభుత్వాన్ని బదనాం చేయడమే ఏకైక లక్ష్యమా?

వీళ్లకి ఏమైందంటే అధ్యక్షా, నిన్న గాక మొన్న ముఖ్యమంత్రి గారు రుణమాఫీ అనౌన్స్ చేయగానే కాంగ్రెస్ పార్టీకి ఫ్యూజులు ఎగిరిపోయాయి. ఇక దానితో ఏదో ఒకటి బదనాం చేయాలి, ఏదో ఒకటి బట్ట కాల్చి మీద వేయాలి అనే ఒక అనవసరపు ప్రయత్నం తప్ప ఇంకోటి కాదు. నేను సూటిగా శ్రీధర్‌బాబు గారిని అడుగుతున్నాను. అయ్యా! మీరు నిజంగా 15 లక్షల ఎకరాలు అంటున్నారు, ఏ జిల్లాలో ఎంతనో మీ దగ్గర లెక్క ఉందా? ఉంటే దయచేసి చెప్పండి, మా మినిస్టర్ గారు సమాధానం చెబుతారు. మీరు పూర్తి స్థాయి హేతుబద్ధంగా, ఆధార సహితంగా చెప్పండి. Sweeping remarks వద్దు, generalization వద్దు. రైతులు మొత్తం చూస్తున్నారు. ఎవరు రైతు ఫ్రెండ్లీ ప్రభుత్వం, ఎవరు రైతులను రాబందుల మాదిరిగా కాల్చుకొని తిన్నారు. ఏ పార్టీ ఈరోజు 3 గంటల కరెంటు ఇస్తామని అంటున్నది, ఏ పార్టీ 24 గంటల కరెంటు ఇస్తుందనేది దేశం మొత్తానికి తెలుసు. అమెరికాకు పోగానే వారికి ఇవ్వాళ కొత్త కొత్త ఆలోచనలు వస్తున్నాయి. అమెరికాకు పోగానే మనసులో మాటలు తన్నుకొని వస్తున్నాయి. తెలంగాణలో సన్నకారు రైతులు ఉంటారు, 90 శాతం మంది చిన్న, సన్నకారు రైతులు, వీళ్లకి 3 గంటలు చాలు, 3 గంటల కంటే ఎందుకు ఎక్కువ అని వాళ్ల అధ్యక్షుడు మాట్లాడుతాడు. వీళ్లు వచ్చి మాకు రైతుల గురించి సుద్దులు చెప్పాలి, మేము వినాలా అధ్యక్షా? రెండుసార్లు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రైతుబంధు ప్రవేశపెట్టి రూ.73,000కోట్లు ఇవ్వాళ రైతుల ఖాతాలో వేసిన ముఖ్యమంత్రి కేసీఆర్.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

రైతు బీమా ప్రపంచంలో ఎక్కడైనా ఉందా అధ్యక్షా? 50 ఏండ్లలో వీళ్లు ఎన్నడన్నా ఒక 6 గంటల కంటే ఎక్కువ కరెంటు ఇచ్చారా? ఇక వీళ్లొచ్చి ఇక్కడ నిలబడి మాకు రైతుల తరపున వకాల్తా పుచ్చుకొని మాట్లాడితే మేము వినాలా సార్? Don't pass sweeping generalization Sridhar Babu garu. శాస్త్రీయంగా లెక్క ఉంటే ఉందని చెప్పండి, లేకపోతే లేదని ఒప్పుకోండి తప్ప ఇది మంచిది కాదు. ఈ రకమైన దుష్ప్రచారం మంచిది కాదు. I request the Hon'ble Member. మాట్లాడేటప్పుడు శ్రీధర్‌బాబు గారు, మీకంటే గట్టిగా, మీకంటే ఎక్కువగా, మీకంటే పూర్తి స్థాయి ఆధారాలతో మాట్లాడే సత్తా ప్రభుత్వానికి ఉంది. Don't make sweeping generalizations. అనవసరపు ప్రయత్నం చేయకండి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, నేను చెప్పే 15 లక్షల ఎకరాల విషయంలో గౌరవ మంత్రి కేటీఆర్ గారు పూర్తి స్థాయిలో విన్నారో, లేదో. మా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన శాసన సభ్యులం గాని, మా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఇతర మిత్రులు గాని ఫీల్డ్ లెవల్లో చేసినప్పుడు, అంచనాల ప్రకారం పత్రికలలో వచ్చిన సమాచారాన్ని చూసినప్పుడు మీకు అధికార యంత్రాంగం ఉంటుంది. వారు ఇచ్చే సమాధానం తీసుకొని ఈ విధంగా కాదు, ఆ విధంగా అవును అని చెప్పడానికి మాకు ఓపిక ఉంది. మీకు కూడా ఓపిక ఉండాలి. అధికారంలో ఉండి ఓపిక లేకుంటే ఎట్లా అధ్యక్షా? బలముందని కేటీఆర్ గారు అందరి మీద బల ప్రయోగాన్ని ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తా ఉంటే ఎట్లా? ఏంది అధ్యక్షా ఇది. మీరే రెస్పాన్స్‌కి రావాలి. ఈరోజు నేను గౌరవ మంత్రి గారికి చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఉదాహరణకు – నా నియోజక వర్గానికి సంబంధించి నేను అధికార సమాచారం మేరకే తెలియజేస్తున్నాను. నేను sweeping remarks చేయలేదు. గౌరవ మంత్రి కేటీఆర్ గారికి తెలియజేస్తున్నాను. ప్రభుత్వం సమాచారం మేరకే 5,200 ఎకరాలు పూర్తి స్థాయిలో పొలాలు నష్టపోయాయని ఒక్క నియోజక వర్గానికి సంబంధించిన అంశాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇది అధికార సమాచారం. Sweeping remarks చేయడం లేదు గౌరవ మంత్రిగారు. ఫీల్డ్ లెవల్లో మేము గాని, సీతక్క గారు గాని, పొడెం వీరయ్య గారు గాని పూర్తి స్థాయిలో తిరిగి తీసుకొచ్చిన సమాచారం, ఏదో గాలిలో వచ్చిన మాటలు మాట్లాడటం లేదు.(మైక్ కట్)

1.20 మ. **శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి** :- అధ్యక్షా, శ్రీధర్‌బాబు గారు మళ్లీ అధికారిక లెక్కలు అని పేపరు చూపిస్తున్నారు, మా అగ్రికల్చరల్ శాఖ అధికారులు సమాచారం సేకరిస్తున్నారు, ఇంకా జరుగుతూనే ఉంది అధికారిక లెక్కలు అని శ్రీధర్ బాబు గారు పదే పదే సభను మిస్‌లీడ్ చేస్తున్నారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ డి.శ్రీధర్ బాబు:- సార్, you have to come to our rescue. We did not say anything. ఇంక కూడా ఏమీ మాట్లాడొద్దని గౌరవ కేటిఆర్ గారు మమ్మల్ని ఇబ్బంది పెడితే ప్రతిపక్ష సభ్యులుగా మేం ఏం చేస్తాము.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, ఒక చిన్న రిక్వెస్ట్. గౌరవ శ్రీధర్‌బాబు గారు కాంగ్రెస్ పార్టీ తరపున మాట్లాడుతున్నారు, వారికి ప్రతి రాష్ట్రంలో ఒక శాఖ ఉంటుంది, ఆ శాఖకు ఒక అధ్యక్షుడు ఉంటారు. ఆ శాఖ పార్టీ అధ్యక్షుడు బాహాటంగా తెలంగాణలో ఉండే చిన్న, సన్నకారు రైతాంగానికి అంటే మూడెకరాల కంటే ఎక్కువ భూమి లేని రైతులకు మూడు గంటల విద్యుత్తు సరఫరా చాలు. గతంలో మా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గంటల విద్యుత్తు సరఫరాను రైతులకు అందించి ప్రజలను చావగొట్టాము, మళ్లీ ప్రజలు ఆ పార్టీకి అవకాశమిస్తే రైతులకు మూడు గంటల విద్యుత్తు సరఫరానే ఇస్తాము, 24 గంటల కరెంటు ఇవ్వమని కుండ బద్దలు కొట్టినట్లు కెమెరాల ముందు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెప్పారు. శ్రీధర్‌బాబు గారు మాకు సుద్దులు, నీతులు చెప్పే ముందు వారి కాంగ్రెస్ పార్టీ విధానమేంటి..... మూడు గంటలే కరెంటు ఇస్తం, గతంలో రైతులను సావగొట్టినట్లే సావగొడుతం, ఎరువుల కోసం, విత్తనాల కోసం రైతులను ఇబ్బంది పెడుతాం, షరా మామూలుగా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వస్తే అన్ని రకాలుగా రైతులను పీడించుకొని రాబందుల్లా పీక్కొని తినడమే మా విధానం అని చెబుతారా?

దరణి పోర్టల్‌ను రద్దు చేస్తాం, దళారీల ప్రభుత్వం తెస్తాం అని వారి అధ్యక్షుడి మాటను ఓన్ చేసుకుంటారా లేదంటే వారి అధ్యక్షుడు చెప్పింది తప్పు అని రైతులకు క్షమాపణ చెబుతారా అనేది శ్రీధర్‌బాబు గారు చెప్పాలి. వారు ఒక వ్యక్తిగా మాట్లాడడం లేదు ఒక పార్టీ ప్రతినిధిగా శాసనసభలో మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెప్పిన మూడెకరాల భూమి ఉన్న రైతుకు మూడు గంటలు మాత్రమే కరెంటు చాలు అని చెప్పిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. గతంలో ఒక పెద్దాయన వ్యవసాయం దండుగ అన్నారు, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉచిత కరెంటు దండుగ అంటున్నారు. దయచేసి ప్రజలు, రైతులు వినాలి, కాంగ్రెస్ పార్టీ యొక్క డొల్లతనాన్ని, కాంగ్రెస్‌పార్టీ విధానాలను ప్రజలు అర్థం చేసుకోవాలి. దీనిపై గౌరవ శ్రీధర్‌బాబు గారు సంజాయిషీ కూడా ఇవ్వాలి, వారి పార్టీ తరపున మాట్లాడుతున్నప్పుడు వారి అధ్యక్షుడు మాట్లాడిన మూడు గంటల కరెంటు రైతులకు చాలు అన్న మాటను ఉపసంహరించుకోవాలి. తెలంగాణ రైతులు ఇప్పుడిప్పుడే బాగు పడుతున్నారు కాబట్టి వారికి కచ్చితంగా క్షమాపణ చెప్పాలని శ్రీధర్‌బాబు గారిని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, గౌరవ శాసన సభాపతిగా మీరు సమయం ఇచ్చి విద్యుత్తుపై చర్చ పెడితే కాంగ్రెస్ పార్టీ తరపున మేమందరం ఆ చర్చలో భాగస్వాములమై గౌరవ మంత్రిగారు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తాము. వరదలకు సంబంధించిన అంశం గురించి వచ్చినప్పుడు దానికి ప్రభుత్వపరంగా సమాధానం ఇవ్వలేక సభలో లేని అంశాన్ని ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. వరదలకు సంబంధించి ప్రభుత్వానికి సమస్య పరిష్కారానికి మార్గం లేదంటే వారు అడిగిన ఉచిత విద్యుత్తుపై చర్చ పెట్టుకుందాం. శాసనసభ వ్యవహారాల మంత్రిగారూ మేం కూడా ప్రతిపాదన చేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ పక్షాన గతంలో కరెంటు సమస్యపై ఏవిధమైన చర్యలు తీసుకున్నామో, రాబోయే కాలంలో ఏవిధమైన నిర్ణయాలు

తీసుకుంటామనేది గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొస్తామని తెలియజేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

వరదల గురించి మాట్లాడండి, మేము అవకాశం వచ్చినప్పుడు కచ్చితంగా మీరు అడిగిన అన్ని విషయాల గురించి మాట్లాడతాము.

(అధికార పక్షం నుండి అంతరాయం)

నేను లేచి ఒక్క నిమిషం మాట్లాడగానే ఈవిధంగా దాడి చేయడం కరెక్టు కాదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు మీ మీద ఆరోపణలు చేయడం లేదు శ్రీధర్‌బాబు గారూ, వారు మిమ్మల్ని వాస్తవాలు మాట్లాడమని కోరుతున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మీరు కాంగ్రెస్ పార్టీ పక్షాన వరదల మీద చర్చ చేయడానికి అవకాశం ఇచ్చారు, వరదలలో నష్టపోయిన ప్రాంతాలను సందర్శించి వచ్చిన తరువాతనే మా గౌరవ సభ్యులు సభ దృష్టికి, మీ దృష్టికి వారి సహాయ సహకారాలు ఏ విధంగా తీసుకొస్తున్నారనే విషయం మాట్లాడారు, దానికి వారు పదే పదే మా సభ్యుడిని మాట్లాడనీయకుండా గౌరవ మంత్రిగారు అసలు విషయం పక్కన పెట్టి అనర్గళంగా, కరెంటు గురించి మట్లాడుతూ, వారికి కావలసిన ఉపన్యాసం ఇస్తున్నారు. కరెంటు గురించి కూడా మాట్లాడుతాము. మూడు గంటల కరెంటు అని ఎవరూ చెప్పలేదు, ఉచిత కరెంటు గురించి మాట్లాడాల్సింది మేము, ఎందుకంటే ఉచిత కరెంటును ఇచ్చిందే మా కాంగ్రెస్ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ నుండి అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- సార్, మళ్లీ వారే సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులకు మూడు గంటల కరెంటు సరఫరా చాలు అన్న మాటను వారు అనలేదు అంటున్నారు కాబట్టి మీరు అనుమతిస్తే వీడియోను సభలో ప్రదర్శిస్తాము. తెలంగాణలో 95శాతం చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు, రైతులు పంట పండించుకోవడానికి ఎకరానికి గంట కరెంటు చాలు, మూడెకరాలున్న రైతులకు మూడు గంటల ఉచిత కరెంటు చాలు అని అన్న మాటను భట్టి గారు కాదని అంటున్నారు, అవును అని మేము అంటున్నాము. మీరు అనుమతిస్తే వీడియో చూపిస్తాము.

(అధికార పార్టీ నుండి అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- వరదల పరంగా ఇబ్బంది పడుతున్న రైతాంగ సోదరులకు గానీ, సామాన్య ప్రజానీకానికి సంబంధించిన అంశం మీద గానీ అంచనాల ప్రకారం పత్రికల ద్వారా, మీడియా ద్వారా వచ్చిన అనేక అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాము. పది లక్షలు కావచ్చు, పదిహేను లక్షలు కావచ్చు, ఇరవై ఐదు లక్షలు కావచ్చు ప్రభుత్వ యంత్రాంగం ఉంటుంది కాబట్టి నష్టాన్ని బేరీజు వేసుకొని అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారం డిక్లేర్ చేయాలని కోరుతున్నాను. గతంలో మీరు అధికారికంగా నాలుగు వందల యాభై కోట్ల రూపాయలు డిక్లేర్ చేశారు. అధికార పరంగానే ఆ నాలుగు వందల యాభై కోట్ల రూపాయల నుండి కేవలం 150 కోట్ల రూపాయలే ఖర్చు చేశామని మీ ప్రభుత్వమే చెప్పింది. ఈ సారి 500 కోట్ల రూపాయలు కేటాయించామని చెబుతున్నారు కాబట్టి ఈ సారి ఎంత ఖర్చు చేస్తారో, ఏవిధంగా ఇబ్బందికర పరిస్థితులలో ఉన్న రైతులను గానీ, సామాన్య ప్రజానీకాన్ని గాని ఆదుకుంటారో చెప్పాల్సిన ధర్మం, బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉన్నదని తెలియచేస్తున్నాను. మీడియా ద్వారా గానీ, పత్రికల ద్వారా గానీ మాకు వచ్చిన సమాచారం ప్రకారం వికారాబాద్ జిల్లాలో పది వేల ఎకరాలకు సంబంధించి పత్తి, కంది, వొక్క జొన్న పంటలు నష్టపోయాయి. నిర్మల్, ఖానాపూర్, బైంసా ప్రాంతాలలోని పంట పొలాలలో ఇసుక మేటలు వేసి రైతులు ఇబ్బంది పడుతున్నారు. పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలలో ఇరవై వేల ఎకరాలలో వరి, పత్తి పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. మీ జిల్లాలలో కూడా ఈ రోజు మీడియాలో వచ్చిన సమాచారాన్ని పరిశీలించమని కోరుతున్నాను, 22వేల ఎకరాలలో 5వేల ఎకరాలు మొక్కజొన్న, 6వేల ఎకరాలలో

సోయాబీన్, 1500 ఎకరాలలో పసుపు పంటలు దెబ్బతిన్నాయని మా దృష్టికి వచ్చినందున పరిశీలించాలని కోరుతున్నారు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- సార్, వారు మళ్లీ నంబర్లు చెబుతున్నారు, మళ్లీ మళ్లీ సభను మిస్‌లీడ్ చేస్తున్నారు. నిజంగానే వారు వెరిఫై చేసి, అధికారిక లెక్కలు వచ్చినట్లయితే దాని గురించి మాట్లాడితే బాగుంటుంది. అదేమీ లేకుండానే కాంగ్రెస్ పార్టీ సభ్యులు జిల్లాల వారీగా లెక్కలు చెబుతున్నారు, తమరు అనుమతిస్తున్నారు. నెంబర్లు ఎలా చెబుతారు, మొత్తం విషయాన్ని జనరలైజ్ చేసి చెబితే మాకెలాంటి అభ్యంతరం లేదు. కానీ వాళ్లది ఏదో ప్రభుత్వం ఉన్నట్లు, వాళ్లే అధికారులను పంపించి రిపోర్టులు తెప్పించుకున్నట్లు నెంబర్లతో సహా చెప్పుకుంటూ పోతే ఎట్లా? కాంగ్రెస్ నాయకులకు రైతుల మీద అంత ప్రేమ ఎక్కడున్నది. రైతులకు మూడు గంటల కరెంట్ చాలునని అన్నవాళ్లకు రైతుల మీద అంత ప్రేమ ఎక్కడి నుంచి వచ్చింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- శ్రీధర్‌బాబు గారూ, సంఖ్యా పరంగా కాకుండా మీరు ఏం చెబుతారో చెప్పండి. మీరు చర్చ కొనసాగించండి. కానీ నెంబర్ల జోలికి వెళ్లకండి, మీరు సలహా ఇవ్వండి. ఎందుకంటే నెంబర్లను గవర్నమెంటు తీసుకుంటుంది.

1.30 మ. **SRI D. SRIDHAR BABU** :- If I speak something wrong, I stand corrected. My point here is that I made all these observations basing on the Newspaper reports and the Media reports. I made the point clear. I did not make all this with my own provocation. ఈ రోజు నేను ఒకటి చెబుతున్నాను, రాష్ట్రవ్యాప్తంగా ఒకసారి మనం ఆలోచన చేద్దాము. మీ నియోజకవర్గం, మా నియోజకవర్గంలో, ఈ రోజు వేలాది ఎకరాలలో ఇసుకమేటలు వేశాయి. ఇంతకుముందు గౌరవ భూపాలపల్లి శాసన సభ్యులు కూడా పంట పొలాల్లో ఇసుక మేటల గురించి ఒక అంశాన్ని లేవనెత్తారు. గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను we have to come up with a solution. నేనేమంటున్నానంటే I am not criticizing. ఇసుక మేటలు వచ్చినప్పుడు అంచనాల తరువాత మీరు ఇచ్చే నష్టపరిహారంతోపాటు పంట పొలాల్లో రెండు నుంచి మూడు ఫీట్ల లోతు ఇసుక మేటలు వేశాయి. మా ప్రాంతంలో ఇసుక రీచ్‌లకు సంబంధించి కొంత మంది, మాఫియా ఇసుక గుట్టలు పేర్చుకుంటే నది ప్రవాహం వచ్చి ఇసుకంతా పొలాలలోకి వచ్చి రెండు నుంచి మూడు ఫీట్లు ఇసుకమేటలు వేశాయి. వచ్చే పంట కాలానికైనా రైతులు పంట సాగు చేసుకోడానికి ఒక్కో ఎకరాకు రూ.50 వేలు ఖర్చు అవుతాయి, దీనికి ప్రభుత్వం నుంచి పరిష్కారమార్గం చూడాలని కోరుతున్నాము.

మానేరు, గోదావరి నదిలో భారీ ఎత్తున చెక్ డ్యాములు, బ్యారేజీలు కట్టారు అది వేరే అంశం. మానేరుకు సంబంధించి గౌరవ మంత్రిగారు కూడా ఆలోచన చేయండి. ఇంతకుముందు వేములవాడ గౌరవ శాసన సభ్యులు రమేష్‌గారు జీరో అవర్‌లో సభ దృష్టికి తీసుకువచ్చారు. చెక్ డ్యాములు కట్టేందుకు ఆలోచన చేశారు, అది శాస్త్రీయబద్ధంగా ఉందా లేదా? ఎంతవరకు శాస్త్రీయబద్ధంగా ఉందని మళ్లీ పరిశీలన చేయాలని కోరుతున్నాను. చెక్ డ్యాముల నిర్మాణం శాస్త్రీయ బద్ధంగా లేదు, దాని వల్లనే భారీ వర్షాలకు మానేరు, స్థానికంగా ఉన్న చెరువులు, కుంటల నుంచి వచ్చిన నీరుతో చాలా మంది రైతులు నష్టపోయారు. ఆ ప్రాంతంలోని రైతుల యొక్క పొలాలలో ఇసుక మేటలు వేశాయి, ఇది వాస్తవం. చెక్ డ్యాములు శాస్త్రీయ బద్ధంగా ఉన్నాయో లేవో ఒకసారి పరిశీలన చేయమంటున్నాము. ఈరోజు నేను ఉదాహరణకు చెబుతున్నాను, మీరు కూడా రండి, మా నియోజకవర్గానికి మేము వెళ్లాము, నడుచుకుంటూ వెళ్లాము.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- ఏం మాట్లాడుతున్నారు సార్, ఈ రాష్ట్రంలోని రైతులంతా కేసిఆర్‌గారు చెక్ డ్యాములు కట్టించడం మూలంగా వేల, లక్షల ఎకరాల బోర్లల్లో నీళ్లు వచ్చి మేము రెండు, మూడు పంటలు పండించుకుంటున్నామని, మొత్తం రైతులంతా చెక్ డ్యాముల దగ్గర కేసిఆర్‌గారికి పాలాభిషేకం చేస్తున్న సందర్భంలో... ఉపద్రవం వచ్చింది.

ఉపద్రవం వచ్చినప్పుడు కొద్దిగ నష్టం జరుగుతుంది. దాన్ని తీసుకువచ్చి చెక్ డ్యాముల వల్ల కేసిఆర్‌గారికి పేరు వచ్చింది, ఆ చెక్ డ్యాముల మీద బురద జల్లాలి, బురద జల్లితే కెసిఆర్ గారి పేరుపోతదన్న ఒక దిక్కుమాలిన ప్రయత్నం గౌరవ ఎమ్మెల్యేగారు చేస్తున్నారు. అది ఎప్పటికీ సక్సెస్‌కాదు. ఎందుకంటే మీ నియోజకవర్గంలో కట్టారు, మా నియోజకవర్గంలో కట్టారు, రైతులెంత సంతోషంగా ఉన్నారో అందరికీ తెలుసు కాబట్టి ఈ బురద రాజకీయాలు మానుకోవాలి శ్రీధర్ బాబుగారు. ఉపద్రవం వచ్చింది కొద్దిగా ఇసుక మేటలు వేశాయి, దానికి ప్రభుత్వం ఏం చేయాలో మేము సమాధానం చెబుతాము. అంతేకానీ చెక్ డ్యాములు వద్దని ఒకరు, చెక్ డ్యాములు శాస్త్రీయంగా లేవని ఒకరు, చెక్ డ్యాముల వల్ల రైతులకు సంవత్సరానికి రెండు, మూడు పంటలు పండించుకుని లక్షలాది మంది రైతులు బ్రహ్మాండంగా, సంతోషంగా ఉన్నారు. దాన్ని తీసుకొని ముఖ్యమంత్రిగారి మీద, వారు చేసే కార్యక్రమాల మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు, అది మంచి పద్ధతి కాదు. వారు డీవియేట్ అవుతున్నారు. వరదలు కూడా కావు, అధిక వర్షాల వల్ల సంభవించిన పరిణామాల వల్ల ఏం నష్టం జరిగింది. దానికి ఏం చేస్తారు, దానికి ప్రతిపక్ష సభ్యులు ఏమైనా సూచనలు ఇస్తరా, కన్‌స్ట్రక్టివ్ సూచనలు ఇస్తే ప్రభుత్వం తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కూర్చోని వినడానికి సిద్ధంగా లేము.

శ్రీ టి.హరీష్ రావు:- గౌరవ సభ్యులు శ్రీధర్ బాబు గారు, వారి కాంగ్రెస్ పార్టీ విధానాన్ని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ విధానమేమిటన్నది రాష్ట్రం వ్యాప్తంగా ప్రజలందరూ గమనిస్తున్నారు. 24 గంటల కరెంట్ వద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మాట్లాడతారు. ఈ సభలో ఉప నాయకుడిగా ఉన్న శ్రీధర్ బాబు గారు, మాజీ మంత్రిగారు చెక్ డ్యాములు వద్దు, చెక్ డ్యాముల నిర్మాణం వల్ల ప్రజలకు లాభం లేదని మాట్లాడుతున్నారు. మరో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ధరణిని రద్దు చేయాలని మాట్లాడుతున్నారు. ఏం చెప్పదలచుకున్నారు. ధరణి వద్దు, చెక్ డ్యాములు వద్దు, 24 గంటల కరెంట్ వద్దు ఇదేనా కాంగ్రెస్ పార్టీ విధానం, ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలు చెక్ డ్యాములు కావాలంటే బిఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తారు, చెక్ డ్యాములు వద్దంటే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తారు. 24 గంటల కరెంట్ వద్దని కాంగ్రెస్ పార్టీ అంటోంది, 24 గంటల కరెంట్ కావాలకున్న వాళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి కేసిఆర్‌గారిని ఆశీర్వదిస్తారు. ఈ 24 గంటల కరెంట్ అవసరంలేదన్న రైతులు ఎవరైనా ఉంటే వాళ్లు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తారు. ధరణి వద్దని అంటున్నారు, ధరణి వల్ల ఆన్‌లైన్‌లో దరఖాస్తు లేదు, దస్తర్‌కు పోయేది లేదు, ఆన్‌లైన్‌లో డైరెక్ట్‌గా రైతుబంధు డబ్బులు పడుతున్నాయి. నేడు రైతు చనిపోతే లక్షా ఐదు వేల కుటుంబాలకు దరఖాస్తు లేకుండా రూ.5,00,000 ఎక్స్‌గ్రేషియా రైతుల అకౌంట్లలో పడుతుందంటే దానికి ధరణియే కారణం. అటువంటి ధరణి వద్దంటారు. అంటే రైతులకు రైతు బంధు పడొద్దు, రైతు బీమాలు పడొద్దు, లంచాలు కావాలి, పైరవీకారులు కావాలి, పాత కాంగ్రెస్ పార్టీ జమానా కావాలి. దరఖాస్తులు పట్టుకొని నాయకుల చుట్టూ దస్తర్‌ల చుట్టూ ప్రజలు కాళ్ల చెప్పులు అరిగేలా తిరగడం అనేది మీ నీతి, కానీ మా నీతి అదికాదు. ఇవాళ నేను బాధతో మాట్లాడుతున్నాను, శ్రీధర్ బాబుగారి లాంటి సీనియర్ సభ్యులు చెక్ డ్యాములు వద్దని అంటారని నేను కలలో కూడా ఊహించలేదు. చెక్ డ్యాముల వల్ల నష్టమని అంటారా ఎవరైనా, 24 గంటల కరెంట్ వద్దు, ధరణి వద్దు, చెక్ డ్యాములు వద్దు ఇది ఒక బాధ్యతాయుతమైన... నేను మాట్లాడిన మాటలు ప్రజలు వింటున్నారు, శ్రీధర్ బాబుగారు మాట్లాడిన మాటలు ప్రజలు వింటున్నారు. ఎవరి నీతి ఏంటో అంతిమంగా ప్రజలు కదా నిర్ణయించేది.

(కాంగ్రెస్ పక్ష నేతల నుంచి అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- సార్, unscientific construction of Irrigation projects, వల్ల ముంపులకు గురవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇంజనీర్లతో డిజైన్ చేయించిన ప్రాజెక్టులలో నీళ్లు పారుతున్నాయి. మీరు డిజైన్ చేశారు, నీరు పారడంలేదు, ముంపుకు గురవుతున్నాయని

చెబుతున్నారు. అది చెబుతుంటే చెక్ డ్యాములు వద్దన్నారు, Sir, your unscientific construction of Irrigation project of సీతమ్మ సాగర్.....

(అంతరాయం)

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, రికార్డులు చెక్ చేయండి, శ్రీధర్ బాబుగారు చెక్ డ్యాములు వద్దు, చెక్ డ్యాముల వల్ల నష్టం జరుగుతుందని మాట్లాడారు, రికార్డులు వెరిఫై చేయండి. మెదక్ జిల్లా మంజీరా నది మీద కాంగ్రెస్ పార్టీ అరవై ఏళ్లలో ఒక్క చెక్ డ్యాం కట్టలేదు. ఆ మంజీరా నది మీద వరుస చెక్ డ్యాములు కడితే మెదక్ జిల్లా ప్రజలంతా ముఖ్యమంత్రికిక్షీరాభిషేకాలు చేస్తున్నారు. ధరణి ప్రభుత్వానికి అధికారంలో ఉండే పార్టీకి పెద్ద అస్త్రం. ధరణి కంటే ముందు రెవెన్యూ తహశీల్దారు, వీఆర్వో, రెవెన్యూ మినిస్టర్, అధికారం ఆర్డీవోల దగ్గర జిల్లా మంత్రుల దగ్గర రెవెన్యూ మినిస్టర్ దగ్గర ఉండే కానీ, ముఖ్యమంత్రిగారు అధికారం మాకు వద్దని ప్రజల చేతుల్లో పెట్టారు. నీ వేలి ముద్రతోనే, నీ యొక్క ఫిగర్స్ మారతాయి, పేరు మారుతుంది తప్ప ఏ తహశీల్దారు, రెవెన్యూ మినిస్టర్, వీఆర్వో చివరికి ముఖ్యమంత్రిగారికి కూడా మార్చే అధికారం లేకుండా రైతులకే అధికారం ఇచ్చిన పద్ధతి ధరణిది. ధరణిలో మా అధికారాన్ని ప్రజల చేతుల్లో పెట్టాము. కానీ మీరు ఏం ఆలోచిస్తున్నారు, ధరణి వద్దు అంటే ఆ అధికారం మళ్లీ నాయకుల చేతుల్లోకి, పైరవీకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల జేబుల్లోకి రావాలనే ఆలోచన మీది అయితే, అధికారం ప్రజల చేతుల్లో ఉండాలన్నది బిఆర్ఎస్ ఆలోచన. ధరణి వద్దు, కరెంట్ వద్దు, చెక్ డ్యాములు వద్దు ఇదేమిటి?

శ్రీ డి.శ్రీధర్ బాబు :- Speaker Sir, you have to come to our rescue. All the Hon'ble Three Ministers, ప్రత్యేకంగా గౌరవ మంత్రిగారు, చాలా అనుభవం ఉన్న హరీష్ రావుగారు లేని మాటలు చెప్పి సభను పక్కదారి పట్టిస్తున్నారు. అసలు నేను చెప్పిందేమిటి..

MR. SPEAKER:- Please speak on subject.

శ్రీ డి.శ్రీధర్ బాబు:- సార్ సక్సెట్ డీవియేట్ కాలేదు, నేను డీవియేట్ కాలేదు బిఆర్ఎస్ నాయకులే డీవియేట్ అవుతున్నారు. ఒకరు కరెంట్ గురించి మాట్లాడతారు, ఒకరు ధరణి గురించి మాట్లాడతారు ఇంకొకరు ఇంకా దేని గురించో మాట్లాడతారు. ఈ రోజు గౌరవ సభాపతిగారికి మేము తెలియజేసేది ఏమిటంటే సత్యదూరమైన మాటలు మేము మాట్లాడితే, సబ్జెట్‌కు సంబంధం లేని అంశాలు ఉంటే రికార్డుల నుంచి తొలగించండి.

1.40 మ. మేం కేవలం ప్రాజెక్టులను శాస్త్రీయబద్ధంగా కట్టారా లేదా అనేది ఒకసారి రీ-ఎగ్జామిన్ చేయాలని కోరుతుంటే గౌరవ మంత్రిగారు కలుగజేసుకొని రాష్ట్ర ప్రజలందరినీ పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారు. చెక్ డ్యాములకు సంబంధించి.....

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు వరలా చెక్ డ్యాముల టాపిక్‌ను లేవనెత్తి అదే మాట్లాడుతున్నారు. అసలు శాస్త్రీయంగా కట్టడమంటే అర్థమేమిటని అడుగుతున్నాను. అందులో డిపార్టుమెంటు నుంచి టెక్నికల్ శాంక్షన్‌లను ఇంజనీర్లు ఇస్తారు.

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ డి.శ్రీధర్‌బాబు గారి నుంచి అంతరాయం)

మీరు కూడా గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవజ్ఞులై ఉండి how can you say, ప్రాజెక్టుల కట్టడాలు శాస్త్రీయంగా లేవని ఎలా అంటారు. శాస్త్రీయంగా ఉండటం కోసం ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు డిజైన్‌లు ఇస్తారు, టెక్నికల్ శాంక్షన్ ఇస్తారు. గౌరవ సభ్యులు శాస్త్రీయంగా లేవని మళ్లీ, మళ్లీ ఎలా మాట్లాడతారని అడుగుతున్నాను. గౌరవ సభ్యులు వెంటనే దానిని విత్‌డ్రా చేసుకోవాలి.

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ డి.శ్రీధర్‌బాబు గారి నుంచి అంతరాయం)

అనుకోని వరదలు వచ్చినప్పుడు కొన్ని సంఘటనలు జరుగుతాయి. అకాల వరదల వల్ల రాజస్థాన్‌లో గాని

గుజరాత్‌లో గాని నష్టాలు జరగలేదా అని అడుగుతున్నాను. ఒక ప్రోగ్రామ్‌నే శాస్త్రీయంగా జరగలేదని దుష్ప్రచారం చేస్తున్నారు, అది మంచి పద్ధతి కాదు కాబట్టి వెంటనే ఆ పదాన్ని శ్రీధర్‌బాబు గారు విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, నేను మాట్లాడిన ప్రతి మాటను కౌంటర్ చేస్తా ఎలా? మా ప్రాంతంలో వరదలొచ్చి వేలాది ఎకరాలలో ఇసుక మేటలు వేశాయి. అందువల్ల నేను బాధతో చెబుతున్నాను. ప్రభుత్వం దీని మీద వెంటనే ఒక హౌస్ కమిటీ వేస్తే అధికార పక్షానికి చెందిన శాసనసభ్యులే వస్తారు. నేను హౌస్ కమిటీ వేయాలని ఎందుకు చెబుతున్నానంటే ఇసుకమేటలకు సంబంధించి నేను గౌరవ మంత్రిగారిని అడిగేదేమంటే ప్రత్యేకమైన ప్యాకేజీ .....

(అంతరాయం)

MR.SPEAKER:- Sridhar Babu Garu, I am asking you to continue.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, పంటల బీమా పథకానికి సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం మన రాష్ట్రంలో అమలు కావడం లేదు. ఈ పథకాన్ని అమలు చేసి ఉంటే నష్టపోయిన రైతాంగ సోదరులకు ఈ సమయంలో ఉపయోగకరంగా ఉండేది. గత ఏడాదిలో యాసంగి పంటకు సంబంధించి 10వేల రూపాయలు ఇస్తే కొంత మేరకు రైతులకు ఉపశమనం కలిగింది. మీరు ఎన్యూమరేట్ చేసిన రైతు సోదరులకు, గతసారి నష్టపోయిన రైతాంగ సోదరులకు 10వేల రూపాయలు అందలేదు. దయచేసి దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే 450 కోట్ల రూపాయలను గతసారి ఈ ప్రభుత్వం డిక్లేర్ చేసినప్పటికీ అందులో కేవలం 150 కోట్ల రూపాయల వరకే ఖర్చు చేశారని గౌరవ మంత్రిగారే ఆన్ రికార్డులో చెప్పడం జరిగింది.

భద్రాచలానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు వెయ్యి కోట్ల రూపాయలతో కరకట్ట నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. పాలసీ ఇష్యూలో కమిట్‌మెంటు ఉండొచ్చు, కమిట్‌మెంటు లేదని మేం అనడం లేదు. కానీ కింద ఉన్న యంత్రాంగం ఆ కమిట్‌మెంటును చూపెట్టకుంటే ప్రభుత్వంపైన ఈ విధమైన అపవాదు వచ్చే ఆస్కారముంటుంది. భద్రాచలంలో వెయ్యి కోట్ల రూపాయలతో కరకట్టల నిర్మాణం చేస్తామని చెప్పినప్పుడు దానికి పూర్తి స్థాయిలో శాంక్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని చేస్తూ పని మొదలు పెట్టాల్సిన అవసరముండెను. అది చేయకపోవడం వల్ల అక్కడ మరోసారి వరదలు వచ్చాయి, కాబట్టే ఆ అంశం తప్పకుండా చర్చకు దారితీస్తుంది. ఆ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు వెయ్యి కోట్ల రూపాయలకు సంబంధించిన కరకట్ట నిర్మాణం జరగాలి.

ఇక్కడ పెద్దలు హరీష్‌రావు గారు, కేటీఆర్ గారు, ప్రశాంత్‌రెడ్డి గారు ఉన్నారు. నేను ఏమంటున్నానంటే ఈ ప్రభుత్వం పెద్దఎత్తున బ్యారేజీ నిర్మాణాలు చేపట్టింది. మా ప్రాంతానికి సంబంధించి పదే పదే చెబుతున్నాను. ఈ బ్యారేజీలు కట్టి నీటిని నిల్వ చేసినప్పుడు అనేక గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. దానికి సంబంధించి ప్రధానంగా ఒక పాలసీ ఇష్యూ తీసుకోవాలి. పూర్తిస్థాయిలో పెద్దఎత్తున కరకట్టల నిర్మాణాలు చేయాలి, దాని గురించి ఈ ప్రభుత్వం ఆలోచన చేయకుండా టెంపరరీ రిలీఫ్ గురించి ఎందుకు ఆలోచన చేస్తున్నది? వీటితోబాటు కరకట్టలు ఎక్కడైతే ముంపుకు గురవుతున్నాయో, ఏ ప్రాంతాలలోనైతే కరకట్టల నిర్మాణాలు చేపట్టకపోతే ఎక్కువ స్థాయిలో భారీ వర్షం వచ్చినప్పుడు బ్యారేజీలో.....

మిస్టర్ స్పీకర్ :- శ్రీధర్ బాబు గారూ, ఇక మీరు కంక్లూడ్ చేయండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- ఇవి లేకపోతే ఇబ్బందికరంగా ఉన్నది. నేను మాట్లాడుతుంటే మధ్యలో గౌరవ మంత్రులే ఎక్కువ సమయం తీసుకుంటున్నారు. నేను గతంలో కూడా అనేక సందర్భాలలో చెప్పాను. మా ప్రాంతానికి సంబంధించి దామరకుంట, విలాసాగర్, గంగారం, అన్నారం, సూరారం, ఖానాపూర్, వెంకటాపూర్ వంటి ప్రాంతాలు అనేక సందర్భాలలో ముంపుకు గురవుతున్నాయి. ఆ ముంపుకు గురైన ఆ రైతు సోదరులకు నష్ట పరిహారం చెల్లించి వారి

భూములన్నింటిని భూసేకరణ చేస్తూ వారికి ఇబ్బందికరమైన పరిస్థితి వచ్చినప్పుడు ఆదుకోవాలని కోరుతున్నాను. అంతలోపల కూడా ఈ ప్రభుత్వం కరకట్టల నిర్మాణం చేయాలి, మీరు కూడా గొప్ప అనుభవజ్ఞులు. మొత్తం బ్యారేజీల నిర్మాణాలు ఎక్కడయ్యాయో, ఎక్కడైతే చెక్ డ్యాములు కడుతున్నారో అక్కడ కరకట్టల నిర్మాణం చేస్తే పెద్దఎత్తున ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఈ విధమైన నష్టం వాటిల్లకుండా ఉంటుందని నా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను.

కేంద్రానికి సంబంధించి భారీ వర్షాలు పడినప్పుడు సెంట్రల్ టీమ్స్ రాష్ట్రానికొచ్చి ఎన్యూమరేట్ చేస్తున్నారు, ఈ రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల జరిగిన నష్టానికి సంబంధించి వారు పూర్తి స్థాయిలో ఇన్ని వేల కోట్ల రూపాయల నష్టం జరిగిందని కేంద్ర బృందం వస్తుంది, పర్యటిస్తుంది కానీ నిధులు వస్తున్నాయా లేదా అనేది మాత్రం కేంద్రానికి, రాష్ట్రానికే తెలుసు. ఆ నిధులు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదా లేదంటే కేంద్ర ప్రభుత్వమే ఇవ్వడం లేదా అనే దాని గురించి ఒక స్పష్టత లేదు. ఈరోజు గౌరవ కేంద్రమంత్రి గారు చెప్పిందేమంటే ప్రతి సంవత్సరం NDRF కింద 900 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి వినియోగించే అస్కారముంటుందని మంత్రిగారు పత్రికలలో కూడా ఇవ్వడం జరిగింది. గడచిన మొమ్మిది సంవత్సరాల నుంచి ఇటు రాష్ట్రం నుంచి నష్టపరిహారం రాదు, అటు కేంద్రం నుంచి రావడం లేదనే విషయాన్ని నేను బాధతో చెబుతున్నాను. నష్టపోయిన రైతాంగ సోదరులకు ఇన్‌పుట్ సబ్సిడీ అంటే పంట నష్టపరిహారం ఇచ్చే కార్యక్రమం చేయాలి, ఎందుకంటే ప్రతి సంవత్సరం అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన సందర్భంలో మేము ప్రజా ప్రతినిధులుగా గ్రామాల పర్యటనకు వెళ్లినప్పుడు మాకు ఎందుకు పంట నష్ట పరిహారం ఇవ్వడం లేదని మమ్మల్ని అడుగుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

ఏ విధంగానైతే ప్రకృతి వైపరీత్యంతోబాటు మానవ తప్పిదం ఉందని నేనెందుకు చెబుతున్నానంటే మీరు కూడా ప్రత్యక్షంగా ఒక రైతు. వేసవి కాలంలో ప్రకృతి వైపరీత్యాలు ఈ విధంగా వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవడానికి ఆస్కారముంటుందో చెరువులు, కుంటల పరంగా ఆ కుంటలకు, వాటి భద్రతలకు నీటి పారుదల శాఖ అధికారులు ప్రతి కుంట, ప్రతి చెరువు దగ్గరికి వెళ్లి పర్యవేక్షణ చేసి అవి పటిష్టంగా ఉన్నాయా లేవా అని చూసే బాధ్యతను విస్మరించారు.

మరీ ముఖ్యంగా మోరంచ వాగుకు సంబంధించి ఈరోజు 69 చెరువులు తెగిపోవడం వలన నీరంతా ఒకటేసారి వచ్చిందంటే అది ఎవరి వైఫల్యం, అది ప్రకృతి వైఫల్యం కాదు కదా? ఈరోజు పూర్తి స్థాయిలో కుంటలు, చెరువులు పటిష్టంగా ఉన్నాయా లేవా అనేది పర్యవేక్షణ చేయాల్సిన నీటి పారుదల శాఖ అధికారులు విస్మరించడంతో ఈ విధమైన కార్యక్రమం జరిగిందని మేం గట్టిగా భావిస్తున్నాము. అది ఎంతవరకు జరిగిందో చూడాల్సిన అవసరమున్నది.

అకాల వర్షాల వలన మన రాష్ట్రంలో అనేక మంది ఇండ్లు కోల్పోయారు. కొన్ని ఇండ్లు ధ్వంసమయ్యాయి. వీరందరికి డబుల్ బెడ్రూం ఇండ్లతోబాటు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి, ఎందుకంటే వారి ఇండ్లలో ఉన్న మొత్తం సామాన్లతో సహా అన్నీ వరదల్లో కొట్టుకుపోయాయి. కాబట్టి కూలిపోయిన ఇండ్లకు 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను వెంటనే ప్రకటించి వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలి. ఎక్కడైతే లోతట్టు ప్రాంతాలున్నాయో అక్కడ అధికార యంత్రాంగం దగ్గర్లో ఉంటుంది, ఇలాంటి ఆపద వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాలలో నివాసముంటున్న ప్రజలకు ప్రత్యామ్నాయ హౌస్ సైట్స్‌ను ఇప్పించి అక్కడ డబుల్ బెడ్రూం ఇండ్ల వసతి కల్పించి వారందరినీ ఆదుకునేందుకు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం అయిపోయింది, వచ్చే సంవత్సరం చూసుకుందాంలే అంటే ఈ ప్రభుత్వానికి ఇంక మూడు, నాలుగు నెలల సమయం మాత్రమే ఉన్నది. దాని పరంగా కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే వచ్చే ఎన్నికలలో అధికారంలోకి మా కాంగ్రెస్ పార్టీ వస్తుంది కాబట్టి మేం

తప్పనిసరిగా నేను చెప్పిన విధంగా అన్ని కార్యక్రమాలను చేపడతామని తెలియజేస్తున్నాను.

1.50 మ. **మిస్టర్ స్పీకర్** :-శ్రీధర్‌బాబు గారు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, శ్రీధర్‌బాబు గారు మళ్లీ డీవియేట్ అవడం వల్ల మళ్లీ మేము మాట్లాడాల్సి వస్తుంది. వారు మాట్లాడుతూ, మాకు మూడు నెలలు, నాలుగు నెలలు టైమ్ ఉందని అంటున్నారు. ప్రజలు అన్ని కూడా చూస్తున్నారు. ఇంతకుముందు మా కెటిఆర్ గారు చెప్పినట్లు వచ్చేసారి కూడా కెసిఆర్ గారే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారు. ఖచ్చితంగా ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం మాకే ఉంటుంది. వారు పగటి కలలు కంటున్నారు. మూడు గంటల కరెంట్, ఇంకా అటువంటివి మాట్లాడితే అది కూడా ఉండదు, మొత్తానికే పోతుంది. ఇప్పుడు నలుగురే ఉన్నారు. కానీ, అది కూడా తగ్గిపోతుంది.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, వారు మాట్లాడితే ఏమి లేదు గానీ, మేము మాట్లాడితే కౌంటర్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నారు. ఇసుక మేటలకు సంబంధించి ఒక ప్రత్యేక ప్రణాళిక తీసుకోవాలని కోరుతున్నాను. అధ్యక్షా, గత సంవత్సరం 2022లో వరద నీటివల్ల మంథని మున్సిపల్ ప్రాంతానికి సంబంధించిన మంథని పట్టణ ప్రాంతాల్లోని అనేక ఇండ్లల్లోకి నీరు వచ్చి నష్టం వాటిల్లింది. అక్కడ వాణిజ్య వ్యాపారం చేస్తున్న మిత్రులందరి దుకాణాల్లోకి నీరు వెళ్లడంతో వారందరు నష్టాల్లోకి వెళ్లారు. బొగ్గులవాగు ఉప్పొంగడం వల్ల 1500 ఇండ్లల్లోకి నీరు చేరింది. ఉదాహరణకు కిరాణషాపు, టెంట్‌హౌస్‌లు, సిమెంట్ దుకాణాలు, ఫర్టిలైజర్ దుకాణాలకు సంబంధించి దాదాపు రూ.10కోట్లు నష్టం వాటిల్లింది. వారికి నష్టపరిహారం డిక్లేర్ చేస్తామని ఇప్పటివరకు డిక్లేర్ చేయలేదు. మారుమూల ప్రాంతాలైన పలివెల, మహదేవ్‌పూర్, కాటారం మండలాలకు సంబంధించిన అనేక గ్రామాల్లో కొద్దిమందికి మాత్రమే పదివేల రూపాయల నష్టపరిహారం అందించారు. కలెక్టర్ యంత్రాంగం ద్వారా enumeration చేసిన ప్రతి ఒక్కరికీ పదివేల రూపాయలు వచ్చే విధంగా గత సంవత్సరం ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

నేను స్పీకర్ గారిని కోరుతున్నాను. సత్య దూరమైన మాటలు, నేను కాదు అధ్యక్షా, అధికారంలో ఉన్న మంత్రులు....

MR. SPEAKER:- Don't go into that. Conclude your subject.

SRI D. SRIDHAR BABU:- Sir, it has to be stand corrected. It is in the record Sir.

MR. SPEAKER:- Conclude your subject. I have given time to conclude.

SRI D. SRIDHAR BABU:- Sir please, either you have to expunge from the records or...

MR. SPEAKER:- Please don't deviate. మీరు వరదల గురించి చెప్పాల్సింది చెప్పారు, సలహాలు ఇచ్చారు.

SRI D. SRIDHAR BABU:- You have to come to our rescue Sir. This is on record Sir. Whatever I didn't say.

MR. SPEAKER :- Again you are going back...you are deviating... మీరు ఇక్కడనుండి వస్తారు, వారు అక్కడినుండి వస్తారు. మీరు సెబ్జెక్ట్‌కి డీవియేట్ అవుతున్నారు. మీరు వరదల మీద మాట్లాడినంతసేపు నేను ఏమి అనలేదు. ప్రభుత్వానికి సలహాలు ఇచ్చారు బాగానే ఉంది. I don't allow.

SRI D. SRIDHAR BABU :- (Without mike) Sir, I am requesting you...

(Interruption)

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANGUTTA) :- Hon'ble Speaker Sir, what Telangana witnessed in the last week of July due to heavy rains and flooding in parts of the State is nothing new. It followed an oppressive extended summer with soaring temperature during the months of May and June. The monsoon remained elusive for a month. But then the State saw torrential rains from July 21st to 27th causing floods in 10 districts and rain related damages in other

Districts in the State. The Hon'ble Chief Minister Saheb has given a detailed account of the consequences of excessive rain fall in the State and relief measures that have been taken by the Government. Before I go into the specifics, I would like to recall the scenario across the Globe during the last couple of months – China, South Korea, Japan, India, Bangladesh and Sri Lanka in Asia, Spain in Europe, United States witnessed torrential rains that inundated large tracts and affected millions of people besides causing flash floods, land slides and power cuts. At the same time, the Gulf countries, including Saudi Arabia and UAE had scorching summer while Turkey has also seen floods. Right now the European countries and parts of United States are reeling under the wave and Canada is breathing for fresh air. Fires are polluting the atmosphere of Greece and many parts of Europe. All these are not isolated events but there is a pattern behind what is affecting the climate and weather across the Globe. The global warming is causing the climate change which in turn is resulting in extreme weather conditions. Truly the vagaries of nature are visible now. This is because all the countries in the world – developed or developing ones, failed to take steps to contain the global warming over the last few decades. The weather experts say that we are in the midst of the extreme climate mess. Our oceans are warming up. Summers are getting hotter causing wildfire outbreaks. Global warming is creating a warmer atmosphere which holds more moisture which in turn create more deadly downpours to make the matters worse. This is an El Nino year which is the hot phase of natural fluctuation in the earth's climate system. India is no stranger to these extreme climate changes that are taking their toll. Only last month the National Capital Delhi as well as other Northern States of Himachal Pradesh, Haryana, Punjab, Uttarakhand, Uttar Pradesh besides Assam witnessed extreme water logging due to heavy rains. Gujarat and Maharastra also saw heavy rains. Even Ahmedabad Airport was flooded. Madhya Pradesh, Andhra Pradesh, Chattisgadh were affected due to swollen rivers. Sir, while flash floods ravaged many districts in Godavari basin of the State, the catchment areas in the River Krishna received deficient rainfall. Hyderabad also saw heavy rains on a few days but the impact was not as severe as was the case during October, 2020 rains and floods. Excess water was released from Osman Sagar, Himayat Sagar and Hussain Sagar. But timely clearance of Nalas saved the day for large parts of Hyderabad. However, we have to be vigilant since the months of September and October usually bring torrential rains under the impact of cyclonic storms brewing from Bay of Bengal. I would request the Government to keep a watch on all the water bodies, especially the major reservoirs and dams, so that we don't face any flooding if heavy rains occur in next few weeks, especially in the month of September. The reason for me saying this is that I was going through the water levels in irrigation projects as on 2nd of August, 2023. When we see Singur Dam, Sangareddy, gross storage capacity in TMC is 29.917 but the present storage is 27.51 TMC. Water inflow in cusecs is 4480, water outflow is 3207 cusecs to the River Basin of Godavari. In Nizam Sagar, Kamareddy also the storage capacity is 17.8 TMC and the present storage is 17.8, water flow is 7925 and outflow is 7925. Sri Ram Sagar Project also when we see, the storage capacity is again 90.31 TMC and the present storage capacity in TMC is 84.29 and the water inflow is 8,869 cusecs and water outflow is 8,869 cusecs.

2.00 మ. In Yellampally, Karimnagar, the storage capacity is 20.17 and present storage capacity is 17.4, water inflow is 42,302 cusecs and outflow is 39,381. In lower Manair, the storage capacity is 24.07 and present storage capacity is almost 23.04, inflow is 4,303 and outflow is 4,303. In Mid Manair Dam, the gross storage capacity is 25.87 TMC and the present storage is 20.43.

آج یا ایک بارش میں جتنے بھی میں نے نام لئے ہیں، یہ سارے کے سارے علاقے تقریباً پورے کے پورے بھر چکے ہیں۔ اور پھر ابھی ہم کو دو مہینے ستمبر اور اکتوبر ہیں، اور بعض وقت نومبر میں بھی بارش ہوتی ہے۔

So, we need to be very careful and we need to see that...

اگر پھر سے ان دو ندیوں میں بارش ہوگی تو ہم کیا اقدامات اٹھائیں گے اور کس طریقہ سے اس کا سامنا کریں گے؟

Hon'ble Speaker Sir, if I am wrong I may be corrected. I was reading in the newspaper that...

کڈم کے پاس دروازے پورے بند ہو گئے تھے کیونکہ ان دروازوں کو maintain نہیں کیا گیا تھا۔

Through this House, I would like to take this opportunity to thank and appreciate the services of four youngsters belonging to Nirmal district, who helped in lifting the gates of the dam. We need to appreciate such people.

دو دروازے نہیں کھل رہے تھے، ان بچوں نے اپنی جان کی بازی لگا کر ان دروازوں کو کھولا۔ ہم ان کی بہادری کی قدر کرتے ہیں کیونکہ ان کے اس اقدام کی وجہ سے کئی جانوں اور کئی گاؤں کو بچایا جا سکا۔

This is what is needed. Hon'ble Speaker Sir, going further ahead, as I was going through the notes which were tabled, I read all the pages and also read in the newspaper that the Central Government has appointed an Inter Ministerial Team to assess rain and flood damages in Telangana. As a result, the team is scheduled to visit Telangana and they have been doing the same from the last two days. As per the information that I have, today, the said team is having a meeting with the Chief Secretary of Telangana. Now, the Central team is led by the Advisor to the National Disaster Management Authority i.e., Mr. Kunal Satyarthi comprising of officials from Agriculture, Jal Shakti, Finance, Power, Road Transport, Highways and National Remote Sensing Centre. The said team will make first hand assessment of the damage and the steps taken by the State Government in rescue and relief works for the damage.

Hon'ble Speaker Sir, through you, I would like to ask the Government about the notes being presented to the said Committee. Are we presenting them the same note which has been presented in this House or are we presenting something else? This is a very important issue. In the meeting, if we compare real list presented by the Chief Secretary containing the information about the acres of land and crops which has been damaged, roads, irrigation projects and the people who lost their lives in this flood to the note given in this House, I am sorry to say, this note has nothing much for demanding aid from the Central Government. I have read in the newspapers that 42 people have lost their lives and I also saw the pictures of the same. The Police officials and other Revenue officials went in search of the bodies and found them. But as far as this note is concerned, nothing has been mentioned about the loss of lives.

اس نوٹ میں کہیں پر بھی نہیں لکھا گیا ہے کہ اس سیلاب میں کتنی جانیں گئی ہیں۔

I would like to say that the officials need to consider the Assembly Sessions seriously. This has been mentioned again and again. I would like to say with lot of anguish that I have read in the newspapers about the lives being lost by 42 people but the note tabled in this House is not mentioning about a single life being lost.

Further going ahead, as I was listening to my learned friend belonging to the Congress party, he mentioned that 16 lakh acres were damaged. According to these statistics, the impact is glaring to 2,067 villages which were spread around 226 Mandals in 10 districts and they were affected badly. Over 16 lakh acres of paddy and other crops were damaged, 42 persons lost their lives, 7,922 houses were fully and partially damaged, 756 minor irrigation tanks were breached, Panchayat Raj State roads, stretches of national highway were damaged, water supply was affected in 64 villages and 1,199 habitations and power supply was disrupted in 773 villages. The note is not even mentioning about the acres in which there was crop loss. Newspapers are mentioning that 16.09 lakh acres were damaged but the note is not mentioning anything about the crop loss. This is very important but the note is not mentioning about that.

Going further ahead, in 141 urban local bodies excluding GHMC in the State, the relief and restoration work would require Rs.380.00 crores. GHMC area had faced heavy rains as a result caused damages to the roads. Restoration works for the damages would require Rs.255.66 crores. I may point out that many roads in GHMC area are badly damaged and restoration for the affected areas would require an estimated fund of about Rs.1,000.00 crores. Among the ULBs, Greater Warangal Municipal Corporation, Nirmal, Parkal, Koratla, Bhupalpally, Jammikunta, Khammam Municipal Corporation, Mahabubabad, Bhainsa, Nizamabad Municipal Corporation, Peddapally and Narsampet are the worst affected areas in respect of water logging and brought normal life to a standstill in Greater Warangal i.e., the tri cities of Warangal, Hanamkonda and Kazipet. Inundation of low lying areas in GHMC has also been seen. However, I may say that the situation was not as bad as it was in 2020 floods. Despite heavy downpour, Old City had remained free of flooding mainly because of Nala widening works which were taken up. The upstream tanks also did not breach due to rain flow. However, Prakash Nagar in Begumpet, Boudha Nagar in Secunderabad, Patel Nagar in Amberpet, Bharath Nagar in Ramanthapur, Thallabasthi in Kavadiguda were affected with water stagnation. Bholakpur, Musheerabad Fish Market, Chaderghat, Golnaka, Langer House, Gudimalkapur, Mehdipatnam, Moosapet, KPHB Colony, Kondapur, Miyapur, Uppal, Nacharam, Malkajgiri and Bagh Amberpet had suffered extensive damage to the roads.

2.10 మ. Sir, when I am talking about the City, I would like to again say that in the year 2020, we faced lot of problems due to the lakes in the upper area at Jalpally.

جل پلی کا تالاب پھر جانے سے پانی عمدہ ساگر میں آیا اور عمدہ ساگر سے پانی پلے چیرو میں آیا۔ پلے چیرو سے ہم حلقہ ہیشورم میں جاتے ہیں جو سیتا اندرا ریڈی صاحبہ کا حلقہ ہے۔ وہاں پر بھی تالاب ہیں۔ وہ بھی ٹوٹے ہیں۔ اگر اس وقت شہر حیدرآباد اور ہمارا جی ایچ ایم سی علاقہ بچا تو اس کی وجہ یہ ہے کہ یہ پہلی بارش تھی اور تالابوں میں پانی کو لینے کی جگہ تھی، اس لئے اب لے لئے۔ لیکن اگر اب پھر بارش ہوگی تو کیا ہوگا؟ یہ ہمیں نہیں معلوم۔

We never know. Hon'ble Dy.Speaker Sir, my question through you to the Government is, are we preparing ourselves for the coming 2 months?

بارش اب شروع ہوئی ہے اور ابھی باقی ہے۔ اگست کا مہینہ چل رہا ہے، ستمبر اور اکتوبر باقی ہیں۔ اسپیکر صاحب! آپ بھی حیدرآباد سے تعلق رکھتے ہیں۔ ستمبر کے بارے میں کہا جاتا ہے کہ وہ ستمگر کا مہینہ ہوتا ہے کہ اس مہینہ میں بارش بہت ستم کرتی ہے۔ یہ آپ بھی جانتے ہیں۔ تو اب کیا ہوگا؟

These are the questions that need to be answered but, unfortunately, Hon'ble Deputy Speaker Sir, when we see this Note, it is very silent on the futuristic measures that we would be taking. The amount required for permanent restoration works and relief assistance for the damage caused to life and property both private and public due to the heavy rains and floods would be Rs.3,591 crore. For immediate restoration, an outlay of Rs.2,635 crore would be required. The total requirement of funds is Rs. 6,226 crore. This excludes Irrigation sector. These are my figures. I would have appreciated if this was mentioned. The State Cabinet sanctioned Rs.500 crore for relief and restoration works as against the requirement of Rs.6,226 crore. Now the question which arises is, from where did I come to the figure of Rs.6,226 crore. Seeing the Note, I calculated and prepared my statement. In the Note itself it is mentioned that we require Rs.6,226 crore. When the requirement is Rs.6,226 crore, the relief given by State Government is only Rs.500 crore. I would like to know from the Government whether they are going to give more money for restoration works and for the damaged crops and what is the plan which the Government has? I hope the State Government would come up with comprehensive assessment of damage caused by heavy rains and floods and submit the report to the Central team which is currently touring the State to see the damage caused in various districts and also the same report should be tabled in this House. The farmers have suffered extensive damage to the crops. The Hon'ble Chief Minister had announced that

compensation of Rs.10,000 per acre would be given to the affected farmers which means an amount of Rs.1,609 crore would be required for 16,00,009 acres. This is as per my calculation. I hope the Government would take necessary steps and see that this amount is released to the affected farmers. I may point out that the compensation should be paid to those cultivating lands i.e., owners. The Official note gives brief details of Godavari river and its tributaries especially Pranahita which carries combined waters, Penuganga Warda and Indravathi which joins river Godavari on the downstream side of Medigadda barrage. The State has been witnessing very heavy rains resulting in recurrent flooding in the catchment areas in the last two seasons. This flooding has been affecting Kadem reservoir, Bhopalapalli and Mulugu district and Bhadrachalam reservoir areas.

Hon'ble Deputy Speaker Sir, I may point out here that Pranahitha project was designed as Kaleshwaram project with a total of 20 reservoirs and 20 lifts for conveying water to reservoirs. The total capacity of reservoir is 147.7I TMC and the total quantity of water to be lifted from Godavari is 195 TMC. The power requirement for lifting this quantum of water is 4,627 megawatts. If I am wrong I may be corrected. The Kaleshwaram project was completed in a record time and there has been 5 monsoon seasons since its commissioning. The total quantum of water lifted so far is 168 TMC; out of this, 118 TMC were let in Godavari owing to the floods and out of the remaining 50 TMC only 25 TMC were used for irrigation and 25 TMC were stored in the reservoir. If I am wrong I may be corrected but this is the fact and these are the true figures. Sir, while the Godavari basin is surplus with excess rain water flows, the Krishna river basin has been getting deficient inflow. The result is that the areas under Krishna river basin are witnessing dry spells causing concern to the farmers. Palamuru - Rangareddy Lift Irrigation Scheme is being implemented to augment the irrigation facilities in this basin. However, unless there is flood flow in Almatti and other dams in the neighbouring Karnataka State, there are no inflows into the reservoirs of River Krishna and Telangana states. Sir, Srisailam and Nagarjuna Sagar dams are not filled up during successive monsoons affecting the ayacut in this basin. There are inter-state disputes over sharing of Krishna Water. Krishna Water Dispute Tribunal is silent on the issue despite the Telangana Government's repeated representations for sharing of Krishna water allocation on 50 : 50 basis between Telangana and A.P now. Frequent flooding occurring in GHMC and other Municipal areas in the state is becoming a serious problem which needs tackling not only on short term basis but also on long term basis and urban flooding action needs to be drawn up through the Telangana State Development Planning Society and Telangana State Disaster Response Service Department in coordination with Irrigation, Transport, Roads and Buildings and Municipal Administration & Urban Development Departments.

آج بارش حد سے زیادہ ہورہی ہے۔اور urbanization کی وجہ سے۔۔۔

I am concluding Sir and before that I would like to give few suggestions. I hope that the Government takes note of the suggestions which I am giving right now. Sir, Telangana needs to have a robust Flood Management Policy as floods are becoming frequent phenomenon in the State. The important thing which we all need to understand is that

پہلے جب بارش ہوتی تھی تو اتنی مقدار میں نہیں ہوتی تھی جتنی اب ہورہی ہے۔ جو بھی designing ہے چاہے وہ storm water کا ہو تو وہ ایک capacity کو لینے کے لئے design کیا گیا ہے۔ لیکن اب جو بارش ہورہی ہے وہ بہت زیادہ ہورہی ہے۔

So, we need to have a Flood Management Policy and Redesigning because the entire world is witnessing excess rainfall not only the State of Telangana or our country.

آج بارش حد سے زیادہ ہورہی ہے۔اور urbanization کی وجہ سے۔۔۔

Everyone wants lovely beautiful C.C. Road

آج کھلی زمینات نہیں ہیں۔اس وجہ سے بھی نقصانات ہورہے ہیں۔

آپ بھی شہر حیدرآباد کے ہیں، آپ اس بات کو جانتے ہیں اور اس بات سے انکار نہیں کریں گے کہ یہ میسی ندی اور موسی ندی، یہ دو ندیاں بارش کے پانی کے لئے بنائی گئی تھیں۔ یہ دو ندیاں بارش میں بھر کر بہتی تھیں۔ لیکن آج جب ہم ان دو ندیوں کو دیکھتے ہیں تو سال کے بارہ مہینے وہاں کچرا اور بہہ رہا ہے۔ تو ان ندیوں میں کیا بہہ رہا ہے؟

2.20 మ. The problem starts here. Storm water drains should be separate.

(HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR)

آج پورے شہر حیدرآباد میں sewage کو storm water drains میں ملا رہے ہیں۔

It is not only in Hyderabad Sir, but it is in all over the State I would say.

بڑے بڑے نالوں میں ۔۔۔

they are mixing the sewage in storm water drains.

تو اس وجہ سے بھی problem ہو رہا ہے۔

One more important thing is that they are not taking out the silt.

میں بولوں گا کہ موسی ندی، میسی ندی اور storm water drains کی silt ہوتی ہے، وہ silt نہیں نکالی جاتی۔

Sir, let us see as to what was the real capacity of the big reservoirs when they are constructed and what is the reservoir capacity now. The reason is that they are not only maintaining the gates...

بلکہ تالاب جب سوکھ جاتا ہے تو اس میں سے بھی مٹی اور silt نکالنا ہے، وہ بھی نہیں نکالی جاتی۔

This is the reason that I am saying this. The Telangana State needs to have a robust Flood Management Policy as floods are becoming frequent phenomenon in the State. The State needs to adopt both short term and long term measures to effectively deal with prospects of increasing flood intensity. Flood intensity is increasing. So we need to have a planning. There should be a proper flood risk mapping for better formulation of plans and measures.

Sir, there is an urgent need for extension of comprehensive flood forecasting network. This is very important point. Sir, we have seen that few private people on social media are giving real time updates about the forecast. We can seek their services and engage a team of experts to improve our forecasting system.

دو دن زبردست بارش ہوتی ہے اور اس کے بعد ہم بولتے ہیں کہ اور دو دن ہونے والی ہے۔ چلو اسکولس وغیرہ سب بند کر دو۔ اس کے دوسرے دن بارش ہی نہیں ہوتی۔

This means that the weather forecasting is not being done properly. Sir, going further ahead, the flood forecasting should be improved through the use of hydraulic and hydrologic models which are linked to the weather forecasting system, the real time data acquisition system and the reservoir operation system. We need to understand that due to global warming, the State's flood vulnerability zones are also changing.

Sir, when I was reading an article I was surprised that...

میں اخبار میں ایک آرٹیکل پڑھ رہا تھا کہ ایک ماہر سیول انجینئر نے کہا کہ اگر حیدرآباد میں زوردار بارش ہوگی جیسا دوسری ریاستوں میں ہو رہی ہے یا جیسی ملک میں ہوئی، اگر ویسی بارش حیدرآباد میں ہوگی تو۔۔۔

30% of Hyderabad's buildings are in danger because of such rains. These are the serious measures. When we have a discussion, we should take the measures. We have to also develop a special flood prone area programme similar to the drought prone area programme.

Drought کے لئے ہمارے پاس ایک پروگرام ہوتا ہے۔

Now the floods are occurring frequently. Through you I would request the Government to please have this programme.

Floods کے لئے بھی آپ چار ممبرس کی ایک کمیٹی بنا کر دیکھئے جیسا کہ drought prone علاقوں کو دیکھتے ہیں۔

We should also identify the flood prone areas and see that the State should also undertake Legislation to prevent unauthorised river bed

cultivation and encroachment into drains etc. which is not happening.

صاحب! ہم یہاں ٹھہر کر ایک دوسرے پر تنقید کرتے ہیں۔ But I would say that ہم سب کو عوام کو ایک پیغام دینا ہے کہ storm water drains میں برائے مہربانی آپ کچرا اور waste مت پھینکئے۔

What we see is that in the storm water drains we see pillows, buffaloes, we see all waste, everything is getting choked. We need to bring awareness among the people. We have seen in the past that flood management works were not taken up in an integrated manner and even the flood damage assessments are not being done adequately. There is also need to have disaster management plan for all major dams. This is very important. There is also a need to have disaster management plan for all major dams in Telangana and equip them with risk reducing processes. With increased effects of climate change, they should focus on development of community resilience in flood prone areas activity which damages the environment and increases the vulnerability to flood.

Sir, the restoration work should be taken up in a co-ordinated manner wherever heavy rains and flooding occurs in GHMC area, SNDP, SRDP and CRMP works are implemented and the Hyderabad Metropolitan Water Supply & Sewerage Board should take up the work of augmentation of sewerage and water supply network. Since the civic infrastructure under different departments is affected, these agencies need to work in a co-ordinated manner to ensure proper restoration work.

Lastly, I would request the Municipal Administration Department to fully assess the damage caused to civic infrastructure in GHMC, other municipal and panchayat areas and adjoining municipalities and Municipal Corporations and allocate at least Rs. 2,000 crores for the restoration works. There is also need to expedite the ongoing works on ROBs and flyovers in GHMC, particularly in old city and adjoining areas. Sir, I thank you very much Hon'ble Deputy Speaker Sir, for giving me this opportunity.

MR.DEPUTY SPEAKER:- Sandra Venkata Veeraiah.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య(నత్తుపల్లి): అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఈ మధ్య కాలంలో భారీ వర్షాలు సంభవించిన పరిస్థితులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల మీద లఘుచర్చలో మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన మీకు, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా ఇలాంటి విపత్కర పరిస్థితులను చూస్తే, సంవత్సరం మొత్తం కురవాల్సిన వర్షాలు ఒకే రోజు కురవటం జరిగింది. చైనా బీజింగ్‌లో ఒక గంటలో 140ఏండ్ల రికార్డ్ బద్దలు కొట్టే వర్షాలు పడి చనిపోయినట్లుగా నిన్ననే పేపర్లల్లో చూసి ఉంటారు. అమెరికా, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లో కూడా చూశాము. అయినప్పటికీ ఒక దూరదృష్టి కలిగిన ముఖ్యమంత్రిగారు వాతావరణ శాఖ అప్రమత్తం చేసిన వెంటనే రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని సమన్వయ పరచి గౌరవ మంత్రివర్గ సభ్యులను జిల్లా కేంద్రాల్లో ఉంచి, శాసనసభ్యులను ఆయా ప్రాంతాల్లో ఉంచి పార్టీ కార్యకర్తలు నాయకులను కూడా ఇలాంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు అండదండగా ఉండేట్లు చేయడం జరిగింది. అందుకు కావలసిన అన్ని సహాయక చర్యలను తీసుకోవడమేకాకుండా ఆయా జిల్లాలలో పని చేసిన జిల్లా కలెక్టర్లను అనుభవజ్ఞులైన వారిని పరిశీలకులుగా పంపి వారు తీసుకున్న అనేక రకాల నివారణ చర్యల ఫలితంగా ప్రాణ నష్టాన్ని నివారించడం జరిగింది. కొంత ఆస్తి నష్టాన్ని నివారించే చర్యలు కూడా తీసుకోవడం జరిగింది. అగ్ర రాజ్యాలుగా పేరు గాంచిన అమెరికా, చైనాలో ఎంత అడ్వాన్స్ టెక్నాలజీ ఉన్నప్పటికీ ఇలాంటి విపత్కర పరిస్థితులు ప్రకృతికి ఎదురొడ్డే ఒక మెకానిజం ప్రపంచంలో లేని విషయాన్ని ప్రతిపక్షాలు గమనించాల్సిన అవసరం ఉన్నది. రాజకీయం కోసమో, లేకుంటే విమర్శించాలి కాబట్టి విమర్శించడం కాకుండా ఇలాంటి విపత్కర పరిస్థితి వచ్చినప్పుడు అందరం ఐక్యంగా ఉండి బాధితులకు ఏ రకంగా సహాయం చేయాలో

ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. బాధ్యత కలిగిన కేంద్ర ప్రభుత్వం యొక్క పాత్ర కూడా ఈ సందర్భంగా చర్చించుకోవల్సి ఉన్నది. గతంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక రకాల పంటనష్టం జరిగినా, ఇలాంటి వరదలు వచ్చినా కూడా కేంద్రప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఏ రకంగా సహాయం చేస్తున్నది, తెలంగాణ రాష్ట్రం విషయంలో ఏ రకమైన సహాయం చేస్తున్నదనే విషయం తెలంగాణ సమాజం గమనిస్తుంది. కేంద్రప్రభుత్వం ఇలాంటి విపత్కర పరిస్థితులు సంభవించినప్పుడు రాజకీయ అంశాల జోలికి పోకూడదు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గారు ఏ పథకం ప్రవేశపెట్టినా రాజకీయ కోణం ఉండదు, మానవీయ కోణం మాత్రమే ఉంటుంది.

నిన్న కొంత మంది ఎమ్మెల్యేలు రైతు రుణమాఫీ చెక్కులు ఇవ్వండి మేము ఇచ్చేస్తామంటే అది మంచి పద్ధతి కాదు నేరుగా చెక్కులు రైతుల అకౌంట్లల్లోనే వేయాలని ఆలోచించిన ఒక గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. అంటే వారు ఒక పథకం రూపకల్పన చేసినా అందులో రాజకీయ కోణం ఉండదు, మానవీయ కోణం ఉంటుందని చెప్పడానికి ఇది ఒక నిదర్శనం. రాష్ట్రంలో అమలుజరుగుతున్న ఏ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల విషయం చూసినా పార్టీ కోణం ఉండదు పేదరిక కోణం ఉంటుంది. కేంద్రప్రభుత్వం కూడా అలాంటి వైఖరిని అవలంబించాల్సిన అవసరం ఉన్నది. కొంతమంది మిత్రులు భద్రాచలానికి ముఖ్యమంత్రిగారు వెయ్యి కోట్ల రూపాయలు ప్రకటించారు ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నారు. ఈ విషయాన్ని యావత్ సభ ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. పోలవరం ప్రాజెక్టు పూర్తి కాకముందే బ్యాక్ వాటర్ వల్ల ఏర్పడిన ముంపును శాస్త్రీయంగా చేయాల్సిన అవసరం ఉంది. భద్రాచలం ప్రాంతంలో కరకట్టలు కట్టాలన్నా రెండు అంతర్ రాష్ట్రాలకు సంబంధించిన తెలంగాణ భూభాగం, ఆంధ్రభూభాగం ఉంది. ముఖ్యమంత్రిగారు భద్రాచలం వచ్చినప్పుడు ఏ విధంగా భద్రాచలం ప్రాంతంలో అటు పినపాక, ఇటు భద్రాచలంలో కానీ శాశ్వత నివారణ చర్యలు చేయాలని ఇదివరకే ఒక నిపుణుల కమిటీని ఇరిగేషన్ శాఖ అధికారులతో వేయటం జరిగింది. తెలంగాణ శాసనసభ కానీ, సమాజం కానీ గుర్తించుకోవాల్సిన అంశం ఏమంటే కేంద్రప్రభుత్వ పాత్ర కూడా ఇందులో ఇమిడి ఉన్నది.

2.30 మ. ఇప్పటికే ఫుల్ ఫ్లెడ్జ్‌లో గేట్ల నిర్మాణం చేపట్టకముందే, ఆ ప్రాజెక్టు పూర్తికాక ముందే అక్కడ ఉన్న రాక్ ఫిల్ డ్యామ్ వల్ల ఇప్పటికే బ్యాక్ వాటర్ ప్రభావం వల్ల ఇవ్వాళ భద్రాచలం శ్రీరాముడిని కూడా కాపాడుకోలేని పరిస్థితి వస్తున్నది. ఏ రకమైన ముందు చూపు లేకుండా, ఏ ప్రాంతం ఎంత మునుగుతుందో, ఎంత జనాభాకి నష్టం జరుగుతుందనే ఒక ఆలోచన చేయకుండా, ఈరోజు జరుగుతున్న నష్టాన్ని పూడ్చి, భద్రాచలం ప్రాంతాన్ని కాపాడవలసిన బాధ్యత పోలవరం అథారిటీతోపాటు కేంద్ర ప్రభుత్వం మీద కూడా ఉన్నది.

ఇప్పటికే మన తెలంగాణ ఇరిగేషన్ అధికారులు రూ.1500 కోట్లు అంచనా వేసి భద్రాచలం, పినపాక ప్రాంతాల్లో గోదావరికి రెండుపక్కల పూర్తి స్థాయిలో శాశ్వత చర్యలు చేపడితే బాగుంటుందని రెండు రోజుల క్రితమే కేంద్ర జల సంఘానికి, పోలవరం అథారిటీకి కూడా ఒక లేఖ రాశారు. ఎందుకంటే నీళ్లు వదిలేటప్పుడు నిల్వ ఎంత ఉండాలో అధ్యయనం చేసి, ఆ ప్రాంతాల ప్రజలు ముంపుకు గురి కాకుండా ఉండేటట్లు పూర్తి అవగాహనతో చేయవలసిన అవసరం ఉంది. పోలవరం ప్రాజెక్టు విషయంలో గాని, ఆ రాష్ట్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో గాని మేము ఏమి వ్యతిరేకం కాదు. వాళ్ల యొక్క బ్యాక్ వాటర్ ఆనకట్టల పెంపు వల్ల తెలంగాణ ప్రాంతానికి ఏర్పడుతున్న ముప్పు విషయంలో గాని, అక్కడ ఉన్న ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయం మీద కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. భద్రాచలంలో ఇది ఒక ప్రధానమైన సమస్య. కాబట్టి ముఖ్యమంత్రి గారు ప్రకటించిన కొన్ని ప్రతిబంధకాలు ఉన్నాయి. కొంత అవరోధం ఉన్నది. రెండు రాష్ట్రాలకు ముడిపడిన సమస్య కాబట్టే భద్రాచలంలో కొంత

ఇబ్బందికరమైన పరిస్థితి వచ్చింది. కాని అదే మన ఖమ్మం, మున్నేరు, పాలేరు ప్రాంతాలు మునిగిపోయి, ఇబ్బందులు తలెత్తినప్పుడు క్యాబినెట్ మీటింగులో ముఖ్యమంత్రి గారు అప్పటికప్పుడే దానికి సంబంధించిన పూర్తిస్థాయి నివేదిక తెప్పించుకొని రూ.150 కోట్లు ఆమోదించడం జరిగింది. అటువంటి ముఖ్యమంత్రి గారు భద్రాచలం విషయంలో పక్షపాతం చూపరని ఆ ప్రాంత ప్రజలు గమనించాలి. పోలవరం బ్యాక్‌వాటర్ వల్ల ఏర్పడుతున్న ఈ సమస్యను పరిష్కరించినట్లయితే పెద్ద ఎత్తున ఇబ్బంది లేకుండా ఉంటుంది. అందుకు కేంద్ర ప్రభుత్వం కూడా ఈ దిశగా కృషి చేయవలసిన అవసరముందని నేను విజ్ఞప్తి చేసున్నాను.

ఇవ్వాళ ఇంత పెద్ద విపత్కర పరిస్థితి వస్తే తెలంగాణ ప్రభుత్వం మరియు గౌరవ మంత్రి గారు తక్షణమే స్పందించడం జరిగింది. మా జిల్లా మంత్రి గారు మొదటి నుంచే పెద్ద ఎత్తున ఆదుకున్నారు. మా పాలేరు ఎమ్మెల్యే గారు ఆదుకున్నారు. మా రాజ్యసభ సభ్యులు పార్థసారధి రెడ్డి గారు ఒక కోటి రూపాయలు సొంతంగా ఖమ్మం జిల్లా వరద బాధిత ప్రాంతాలకు ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం ఏ రకంగా ఆదుకుంటుందో, అదేవిధంగా ముఖ్యమంత్రి గారి పిలుపు మేరకు ప్రజా ప్రతినిధులు కూడా బాధితులను పెద్ద ఎత్తున ఆదుకోవడం జరిగింది. మా ఖమ్మం జిల్లా కలెక్టరు గారు గాని, కొత్తగా వచ్చిన భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కలెక్టరు గారు కూడా స్పందించి యంత్రాంగాన్ని సమన్వయ పరచి పెద్ద ఎత్తున ఆదుకోవడం జరిగింది. ఖమ్మంలో మొన్న కురిసిన భారీ వర్షాల సందర్భంగా వచ్చిన వరదలో చిక్కుకుపోయిన ఒక కుటుంబాన్ని National Disaster Response Force (NDRF) బృందాలు కాపాడాయి. ఈ ఘనత సమయానికి స్పందించిన ప్రభుత్వానికి దక్కుతుంది. ఈ విధంగా ముఖ్యమంత్రి గారు ఒక ముందు చూపుతో ఈరోజు వరదలు, విపత్కర పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడం జరిగింది. ఈ విధంగా ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని సమన్వయ పరచి, మంత్రివర్గ సభ్యులను, జిల్లా కలెక్టర్లను, రాష్ట్ర సచివాలయంలో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి, పోలీసు సిబ్బందిని సమన్వయం చేసి రాష్ట్రసిఎస్ గారి నుంచి మొదలు క్రింది స్థాయి సిబ్బంది వరకు అందరూ సమన్వయంతో కృషిచేయడం జరుగుతోంది.

మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంటుతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున సిబ్బందిని పిలిపించి భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలోని ప్రతి ఇంటింటికి వెళ్లి అక్కడ అంటు రోగాలు ప్రబలకుండా పారిశుద్ధ్య సౌకర్యాలు మెరుగుపరచడం జరిగింది. ఈ విధంగా కృషిచేయడం వల్లనే ఈరోజు ఈ విష జ్వరాలు ప్రబలకుండా, అక్కడ ఏ రకమైన ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ముందు చూపుతో చర్య తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా ముఖ్యమంత్రి గారు మా ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో గాని, వరంగల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు వచ్చినప్పుడు అక్కడ పంటలు నష్టపోయిన రైతులకు వనిపికి రూ.10,000/-ల చొప్పున ప్రకటించడమే కాదు, వారి అకౌంట్‌లో డబ్బులు వేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. గతంలో కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు నివేదికలు పంపినా మన రాష్ట్రానికి సహాయం చేయలేదు. దురదృష్టం, కేంద్ర ప్రభుత్వం ఈ పంటల బీమా పథకాన్ని సమగ్రంగా అమలు చేయకపోవడం వల్ల, ఇవ్వాళ వ్యవసాయ సర్వే నెంబరు ఆధారిత బీమా లేకపోవడం వల్ల, మనం ప్రీమియం ఎక్కువగా చెల్లించడం, చివరికి పరిహారం ఇచ్చినప్పుడు అనేక కఠినమైన నిబంధనలు పెట్టడం, మండలాన్ని యూనిట్‌గా తీసుకోవడం వల్ల ఈరోజు రైతులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం అకాల వర్షం వచ్చి పంటలు నష్టపోయిన రైతులకు పంట ఆధారిత బీమాని ప్రవేశపెట్టి, వారిని ఆదుకోవాలి.

కొన్నిసార్లు ప్రకృతి వైపరీత్యాన్ని తట్టుకొని ఎవరూ కూడా నిలబడ లేరు, ఏ ప్రభుత్వం కూడా ఆదుకోలేదు. కాని ఇవ్వాళ బీమా సౌకర్యం సక్రమంగా లేని పరిస్థితి వల్ల, లోప భూయిష్టమైన పంటల బీమా పథకం ఉండటం వల్ల ఈరోజు రైతులకు అది ఉపయోగంగా లేదనే విషయాన్ని ఈ

సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కాబట్టి రైతులు పంటలు నష్టపోతున్న సందర్భంలో ఏ రకమైన బీమా సౌకర్యం ఉండాలి, ఏ రకమైన నిబంధనలు విధిస్తే రైతుకు న్యాయం జరుగుతుందో ఆ రకమైన విధానాలను సవరించాల్సిన సందర్భముందని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. తప్పకుండా తెలంగాణ ప్రభుత్వం విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు రైతులు, బాధితుల పక్షాన నిలబడుతుంది. రాజకీయ స్వార్థం కోసం విమర్శలు చేయవలసిన అవసరం లేదు.

ఇది రైతు ప్రభుత్వం. భారతదేశంలోనే కాదు నాకు తెలిసి ప్రపంచంలోనే లేదనుకుంటా ఎవరైనా రైతు చనిపోతే రైతు బీమా పథకాన్ని ప్రవేశపెట్టిన ఒక గొప్ప ప్రభుత్వం, రైతు బంధు ఇస్తున్న ప్రభుత్వం, రైతుల అకౌంట్‌లో నేరుగా రుణమాఫీ డబ్బులు వేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. మానవత్వం కలిగిన మన ముఖ్యమంత్రి గారు తప్పకుండా బాధితుల యెడల అండగా ఉండి, బాధితుల కోసమే పని చేస్తున్నారు. ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రంలోని పథకాలు దేశంలో ఏ రకంగా రోల్ మోడల్‌గా ఉన్నాయో మనందరికీ తెలుసు.

ఎప్పుడైనా విపత్కర పరిస్థితులు వచ్చి పంటలు నష్టపోయినప్పుడు చూడటానికి అధికారులు వెళ్లాలి, రోడ్లు ఎంత దెబ్బ తిన్నాయో తెలుసుకోవడానికి ఇంజనీర్లు వెళ్లాలి. ఏదైనా శాస్త్రీయ సర్వే జరగాలి తప్ప, అప్పటికప్పుడు ఏదో ఊహించి లెక్కలు వేసి పరిహారం చేస్తే బాధితులకు న్యాయం జరుగదు. ఏ ప్రమాదం జరిగినా దాన్ని సరిచేయడానికి కొంత సమయం పడుతుంది. తప్పకుండా ఇసుక మేటలు రావడం వల్ల నష్టపోయిన రైతుల విషయంలో గాని, ముంపు ప్రాంతాల విషయంలో గాని, ఇళ్లు కోల్పోయిన వారి విషయంలో గాని, చనిపోయిన కుటుంబాలలోని బాధితులను ఆదుకోవడంలో గాని తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు వారి యెడల అండగా ఉంటారని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విధంగా ఉత్పన్నమైన పరిస్థితుల విషయంలో ముఖ్యమంత్రి గారి ముందుచూపు వలన రాష్ట్రస్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం వల్ల రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉన్నారు. ఈరోజు అన్ని విధాలుగా ప్రజలను రక్షించుకునే ఒక గొప్ప అవకాశం కలిగిందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ, కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ఏర్పడిన సమస్య మీద ఒక అధ్యయన కమిటీని వేసి, రెండు రాష్ట్రాలకు సంబంధించిన ఇంజనీర్ బృందాలతో సమీక్షించి భద్రాచలం ప్రాంతాన్ని, శ్రీరాముడిని కాపాడవలసిన అవసరముందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రఘునందన్ రావు(దుబ్బాక) :- అధ్యక్షా, గత నెలలో రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల వల్ల కలిగిన నష్టం, దానివల్ల సంభవించిన ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా ప్రజలను ఏ రకంగా ఆదుకోవాలనే అంశానికి సంబంధించి జరుగుతున్న చర్చలో మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు అధ్యక్షా.

ముందుగా మనందరం, ప్రజలు ఆలోచించాల్సింది ఈ ప్రకృతి వైపరీత్యాలకు గల కారణం ecological imbalance జరుగుతున్నట్లు, ప్రకృతి ప్రకోపణలు ఒక తెలంగాణకో, ఒక రాష్ట్రానికో పరిమితం కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ ecological imbalance వల్ల వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల అనేక రకాలైన దుష్పరిణామాలు వస్తూ ఉన్నాయి. దానివల్లనే ఇటువంటి వరదలు అకాలంగా చెప్పా పెట్టకుండా సీజన్ కాకపోయినా వస్తున్నందు వల్ల ప్రభుత్వాలు సిద్ధంగా లేనటువంటి సందర్భం ఉంది. అంటే ఇంత వర్షం పడుతుందని ఎక్స్‌పెక్ట్ చేయనటువంటి సందర్భంలో వీటన్నింటిని కూడా మనం ఆలోచించుకోవాలంటే ముందు ecological imbalance ఎక్కడ జరుగుతోంది, పర్యావరణం ఎందుకు దెబ్బ తింటోంది, దెబ్బ తింటున్న పర్యావరణాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రతి వ్యక్తిమీద ఉందనే ఒక మెసేజ్‌ని ఈ శాసన సభ ద్వారా మనందరం కూడా పంపించవలసిన అవసరముంది.

పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, పట్టణాల్లో అయితే నాలాలు కబ్జా చేసుకొని ఇండ్ల నిర్మాణం చేయడం ఇట్లాంటి వాటి వల్ల అనేక రకాలైన ఉపద్రవాలు వస్తున్నాయి. గతంలో మున్సిపల్ మంత్రి గారు ఇదే సభలో మాట్లాడుతున్నప్పుడు ఇటు భాగ్యనగరంలో గాని, అటు వరంగల్ పట్టణంలో గాని దాదాపు 75 శాతం నాలాలు ఆక్రమణకు గురైనాయని, వీటిని సాధ్యమైనంత త్వరగా తొలగించే ప్రయత్నం చేస్తామని చెప్పారు.

2.40 మ. పట్టణీకరణ పెరుగుతున్న సమయంలో పెరుగుతున్న భూమి విలువ కారణంగా ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా దానిని ఆక్రమించుకొని, అది నాలానా, చెరువా, కుంటనా అని కూడా ఆలోచించకుండా వర్షాకాలంలో వచ్చే వరదకి ఎదురుగా ఇండ్లు కడుతున్నామని చూడకుండా నిర్మాణాలు చేపడతున్నారు. అక్రమ నిర్మాణాలు పెరిగిపోవడం వల్ల ఈ రకమైన వరదలొచ్చినప్పుడు నష్టాలకు దారితీస్తోంది. వరంగల్ భద్రకాళి ఆలయానికి సమీపంలోని మూడు, నాలుగు కాలనీలలో నాలుగు నుంచి ఐదు అడుగుల మేర నీళ్లు వచ్చి అక్కడ ఉన్న అనేక రకాల పంటలు పాడయ్యాయి. ఇటీవల రాష్ట్ర కేబినేట్ సమావేశం తరువాత గౌరవనీయులు మునిసిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ, రూ.500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయం కింద విడుదల చేసిందని తెలియజేశారు. ఈ రోజు సభ ముందు ఉంచిన, వివిధ శాఖలు అంచనా వేసిన రాష్ట్రప్రభుత్వం తరుపున మా అందరి టేబుల్ మీద పెట్టిన వివిధ శాఖలలో జరిగిన నష్టాలను అంచనా వేసుకొని చూసినట్లైతే అది GHMC, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, వ్యవసాయ శాఖలపరంగా సుమారు రూ. 4,500 కోట్లు ప్రాథమిక అంచనాల మేరకు ఖర్చువుతుందని తెలుస్తోంది. అందుకని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధింత మంత్రులకు ఇది ఒక మునిసిపల్ శాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం మాత్రమే కాదు, దీంట్లో అనేక రకాల శాఖలకు చెందిన అంశాలు ఉన్నాయి. వ్యవసాయ శాఖ, పౌల్ట్రీ ఫాం, షాపులు, ఇండ్లు, కరకట్టలు ఇంకా అనేక రకాలుగా నష్టం జరిగింది. వీటన్నింటి క్రోఢీకరించి అన్ని శాఖలకు ఒక డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేస్తే ముందు జాగ్రత్త చర్యగా బాగుంటుంది. కొంతమంది నిష్ణాతులైన సైంటిస్టులు కూడా ఈ కమిటీలో ఉంటే ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ఎకలాజికల్ ఇంబ్యాలెన్స్ జరుగుతున్నప్పుడు ఈ కమిటీ చేసే సూచనల మేరకు ప్రకృతి పర్యావరణం దెబ్బతినకుండా ఉండడానికి కొన్ని సూచనలు చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎకలాజికల్ ఇంబ్యాలెన్స్ కమిటీ పెరుగుతున్న పట్టణీకరణ, ఏ రకంగా మొక్కలు నాటాలి, ఏ విధంగా నీళ్లను డైవర్ట్ చేయాలి. వాగులు, వంకల నుంచి వస్తున్న వరదలను కంట్రోల్ చేయడం కోసం తీసుకోవాల్సిన చర్యల కోసం ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేస్తే బాగుంటుందని నా విజ్ఞప్తి. ఇటీవల వచ్చిన అకాల వర్షాలు, వరదల వలన 41 మంది చనిపోయినట్లు అధికారికంగా కేబినెట్ సమావేశం తరువాత గౌరవ మంత్రిగారే మీడియా ముందు మాట్లాడుతూ చెప్పారు, ఆ 41 కుటుంబాలకు ఇప్పటివరకు ఏ రకంగా నష్టపరిహారం ఇస్తున్నారు లేదా చనిపోయిన వ్యక్తులకు నేను మీ ద్వారా వారికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే ఒక్కో కుటుంబానికి దాదాపు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తే బాగుంటుందని నేను మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

వరంగల్, మంచిర్యాల, గోదావరి ఇంకా అనేక పట్టణాలలో వరదలు వచ్చాయి. ఊర్లలో ఎప్పుడైనా మనం రాత్రిపూట ఇంటికి తాళం వేసి బయటకు వెళితే ఇంట్లో దొంగలు పడి బంగారం, వెండి ఇంకా విలువైన వస్తువులను తీసుకొని వెళ్తారు కానీ, అర్ధరాత్రి పూట వచ్చిన అకాల వరదల వలన అక్కడ ఉన్న ప్రజలకు ఏమీ మిగలలేదు, ఇది పోయింది, ఇది ఉన్నదని అనేది లేకుండా బియ్యం, మంచి నూనె, ఉప్పు, గ్యాసు, నూనె వంటివన్నీ ఇంట్లో ఏమీ లేకుండా పోయాయి. దొంగలు పడితేనైనా ఏమైనా మిగులుతాయి కానీ ఈ వరదల వలన ఏ ఒక్క వస్తువు కూడా పనికిరాకుండా పోయాయి. దీన్ని శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మంచిర్యాల, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాంతాల దగ్గర బ్యాక్ వాటర్ వల్ల ప్రతి ఏడాది వందల ఎకరాలలో పొలాలు

నీట మునుగుతున్నాయి. సుందిళ్ల, అన్నారం వద్ద బ్యాక్ వాటర్ ఎక్కువ పెరిగి అక్కడ ఉండి పంట సాగు చేసుకునే రైతులు వరదలు వచ్చినప్పుడు తమ భూమి మునిగిపోతుందని, ఆ భూమిని తీసుకొని ఎంతో కొంత నష్టపరిహారం ఇస్తే ప్రతి సంవత్సరం ఇలా నష్టపోయే పరిస్థితి రాకుండా ఉంటుందని పలు దఫాలుగా జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యాక్ వాటర్‌లో మునిగిపోతున్న భూములను ప్రభుత్వమే భూసేకరణ ద్వారా తీసుకొని టెంపరరీ/పర్మినెంట్‌గా వారికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చూయించినట్లైతే ఆ ప్రాంతాలలోని రైతులకు సహాయ పడినట్లు ఉంటుంది.

పంట నష్టం విషయానికొస్తే ఒక్కో రకమైన రిపోర్ట్ ఒక్కో రకంగా వచ్చింది. కేంద్ర ప్రభుత్వం 31వ తారీఖున వెంటనే కేంద్ర కమిటీని, NDRFకు అనుబంధంగా పనిచేస్తున్న కౌలాస్ సత్యార్థి అనే సీనియర్ అధికారి నేతృత్వంలో ఒక కమిటీని పంపించింది. నిన్న సాయంత్రం ఆ కమిటీ ఐదు జిల్లాలను తిరిగి వచ్చిన తరువాత గౌరవ చీఫ్ సెక్రటరీగారితో సమావేశం ఏర్పాటు చేసి ప్రాథమికంగా ఎక్కడెక్కడ ఎంత నష్టం జరిగిందని రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఒక ప్రాథమిక నివేదికను కేంద్రానికి అందజేయడం జరిగింది. వరదల్లో చనిపోయిన కొంతమంది ఇంకా దొరకలేదని, మోరంచపల్లి గ్రామంలో బండ మహాలక్ష్మి అనే మహిళ ఇంకా దొరకలేదని కొన్ని వార్తలు వస్తున్నాయి, ఇలాంటి ఘటనలలో రాష్ట్రప్రభుత్వం సీరియస్‌గా మనకున్న ఏజెన్సీలన్నింటిని ఉపయోగించి సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని మీ ద్వారా రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గత ఏడాది వచ్చిన వరదల సమయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, భద్రాచలం ప్రాంతాల్లో పర్యటించి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు ఇస్తామని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఈ నష్టపరిహారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1500 నుంచి 2000 మంది రైతులకు అందలేదని రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల ద్వారా నష్టపోయిన రైతులెవరైనా ఉండి వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల నష్ట పరిహారం అందకపోతే వారికి ఆ నష్ట పరిహారం తొందరగా అందేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో లోయర్ పెన్‌గంగ మీద కడతామని చెప్పిన చెనాక-కొరాట ప్రాజెక్టు 2016 ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టు పూర్తి కాకపోవడం వల్ల 26 గ్రామాల్లోని ప్రజలు వర్షాలు కురిసినప్పుడు ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి ఆ చెనాక-కొరాట ప్రాజెక్టును కూడా త్వరగా పూర్తి చేయాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆదిలాబాద్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎ.బి.పాండ్యా గారి నేతృత్వంలో కమిటీని వేసి కడెం ప్రాజెక్టుకు వస్తున్న ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో ఎంత, దానికోసం తీసుకోవాల్సిన చర్యల గురించి ఎ.బి.పాండ్యా గారి నేతృత్వంలో ఆ కమిటీ చేసిన సూచన ఇన్‌ఫ్లో 3.8 లక్షల క్యూసెక్కుల కంటే ఎక్కువ పెరుగుతుంది, ఇటీవల 4 లక్షల క్యూసెక్కుల కంటే ఎక్కువ వరద వచ్చింది, కొన్ని గేట్లు ఓపెన్ కాక ఇబ్బంది అయింది కాబట్టి ఎ.బి.పాండ్యా గారి కమిటీ సిఫార్సు చేసిన విధంగా ఆ గేట్ల పునరుద్ధరణతోపాటు అక్కడ అదనపు స్పిల్ వే ఏర్పాటు చేయాలని ఆ నివేదికను ఇచ్చింది. ఆ కమిటీ నివేదికను యదావిధిగా అమలు చేస్తే కడెం లాంటి ప్రాజెక్టులు ప్రమాదవశాత్తు తెగిపోవడానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి అక్కడున్న మూడు పిల్లర్లు ఇప్పటికే డ్యామేజ్ అయ్యాయి. ఏ నిమిషమైనా అక్కడ ఇబ్బందులు వస్తాయనే పరిస్థితి వచ్చినందున కడెం ప్రాజెక్టుకు శాశ్వత పరిష్కారం చూపించాలని రాష్ట్ర ప్రభుత్వానికి నేను మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. రైతులు నష్టపోయిన ప్రాంతాల్లో గతంలో ముఖ్యమంత్రిగారు పర్యటించినప్పుడు ఎకరాకు రూ.10 వేలు ఇచ్చినట్లు, ఇప్పుడు కూడా పంట నష్టం జరిగిన రైతన్నలకు వెంటనే ఎకరాకు రూ.10వేల ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

వరంగల్, మంచిర్యాల ఇతర పట్టణాలతోపాటు గ్రామాలలో ఎక్కడైతే ఇండ్లలోకి నీరు వచ్చి మొత్తం వస్తువులు

పాడయ్యాయో వారికి తక్షణ పరిహారం కింద రూ.50 వేలు ఇస్తే ఉప్పు, పప్పు, గ్యాస్ సిలిండర్ కొనుక్కోవడానికి అవకాశం ఉంటుంది. మోరంచపల్లి గ్రామం లాగా ఎక్కడైతే పూర్తి స్థాయిలో ఇండ్లు కూలిపోయాయో.... రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో గృహలక్ష్మి పథకం కింద ఎవరి జాగాలో వాళ్లు ఇళ్లు కట్టుకోవడానికి రూ.3 లక్షలు ఇచ్చే కొత్త పథకాన్ని ప్రకటిస్తున్నట్లు పత్రికల్లో చూశాము. మోరంచపల్లి, వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇండ్లు కూలిపోయిన వారికి రూ.3 లక్షలతోపాటు మరో 2 లక్షలు కలిపి మొత్తం రూ.5 లక్షలు వారికి గతంలో 2 BHK కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఏవిధంగా ఇచ్చామో ఆ విధంగానే వరదలో కూలిపోయిన ప్రతి ఇంటిని ప్రభుత్వం గుర్తించి వారికి రూ.5 లక్షల రూపాయలు ఇచ్చి వారికి నిలవడానికి ఒక నీడ ఇచ్చేలా చూడాలని కోరుతున్నాను.

వరంగల్ భద్రకాళి ఆలయంలో షాపులకు ఇన్సూరెన్స్ లేదు. ఒక్కొక్క షాపులో 20 లక్షల రూపాయల విలువ చేసే ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా వరద నీటిలో మునిగిపోయి నష్టపోయారు. వాటిని కూడా అంచనా వేసి ప్రజలను ఆదుకోవాలని తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మేము ఇస్తున్న సూచనలతోపాటు చివరిగా ఒక మాట కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఫసల్ బీమా పథకం కింద రైతన్నలకు పంట ఇన్యూరెన్స్ చేసి ఉంటే ఈ రకంగా ప్రతీసారి మనం నష్టపోయినప్పుడు రూ.10 వేల పరిహారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాల్సిన పరిస్థితి వచ్చేది కాదు. మెజారిటీ గ్రామాలు ఈ ఫసల్ బీమా యోజనను తమ తమ రాష్ట్రాలలో అమలు పరుస్తున్నాయి. మన రాష్ట్రంలో కూడా ఈ పథకాన్ని అమలు చేయాలి,ఈ శాసనసభలో ఉన్న పెద్దలందరి సలహాలు, సూచనల మేరకు ఈ పథకంలో ఇంకా ఏమైనా మార్పులు అవసరం ఉంటే చేయాల్సిందిగా మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

వరదల వల్ల జరిగిన నష్టానికి సంబంధించి ఒక నివేదికను రాష్ట్రప్రభుత్వం ప్రజల ముందు ఉంచి పత్తి, పెసర, మొక్కజొన్న, సోయాబీన్, పసుపు, కంది వంటి పంటలకు సంబంధించి కొన్ని గణాంకాలు మా దగ్గర ఉన్నాయి, అవి సరైనవి కాకపోవచ్చు, మా దగ్గర ఉన్నవి ఆయా ప్రాంతాలలోని ప్రాథమిక సమాచారం లేదా దిన పత్రికల నుంచి వచ్చింది. కొద్ది సేపటి క్రితం గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ, ఒక మాట అన్నారు.

2.50 మ. మీ దగ్గర ఏమైనా గణాంకాలు ఉంటే మాకు పంపించండి, మా దగ్గర కూడా గణాంకాలు ఉన్నాయిని వెరిఫై చేస్తామని చెప్పారు. నిన్న సాయంత్రం కేంద్రం నుంచి వచ్చిన కమిటీ కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదికలు, మా దగ్గర ఉన్న ప్రాథమిక అంచనాలు కూడా వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. నా విజ్ఞప్తి ఏమిటి అంటే ప్రతి సంవత్సరం వరదలు రావడం, ప్రతి సంవత్సరం ఎంత నష్టం జరిగింది, అటు రైతులు, ప్రజలు నష్టపోవడం కంటే సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ఒక ఆరు నెలల లోపలే కమిటీని నియమించి 2, 3 నెలల్లో భాగ్యనగరానికి రాబోయే నష్టాన్ని అడ్డుకోవడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఈ డిజాస్టర్ మానేజ్‌మెంట్ కమిటీ లోపల కాళేశ్వరం బ్యాక్ వాటర్, కూలిపోతున్న ఇళ్లకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు మిషన్ కాకతీయ కింద చెరువులు, కుంటలను చాలావరకు రిపేర్ చేయించి ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని సక్సెస్ ఫుల్‌గా తీసుకువచ్చే ప్రయత్నం జరిగింది. అయినప్పటికీ మోరంచపల్లి, ఆ పక్కనే ఉన్న కొండాయి గ్రామంలో వచ్చిన వరదలకు కారణం ఏమిటంటే అక్కడ ఉన్న చెరువు కట్టలు బలహీనంగా ఉండడం దాని వల్ల కొన్ని చెరువు కట్టలు తెగిపోయి అర్ధరాత్రి వరదలు వచ్చినట్లు కనిపిస్తున్నాయి. గతంలో మిషన్ కాకతీయ ద్వారా రిపేర్ చేయబడిన చెరువులు, కుంటలు కాకుండా ఇంకా మిగిలిపోయిన చెరువులు, కుంటలను మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించాలని కోరుతున్నాను. మిషన్ కాకతీయ ద్వారా రిపేర్ చేయబడి, ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తి స్థాయిలో నిండిపోయిన చెరువులు, కుంటల కట్టల సామర్థ్యాన్ని ఇరిగేషన్ అధికారులు పరిశీలించి, భవిష్యత్తులో వర్షాలు వస్తే ఇలాంటి నష్టాలు

రాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ పంట కాలంలోనైనా కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమా యోజనను రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకురావాలని మీ ద్వారా ప్రభుత్వం పెద్దలకు విజ్ఞప్తి చేస్తూ నష్టపరిహారాన్ని వెంటనే ప్రజలకు అందజేయాలని విన్నవించుకుంటున్నాను. కడెం ప్రాజెక్టు నిర్వహణను యుద్ధ ప్రాతిపదికన మంత్రిగారు, మంత్రుల సబ్ కమిటీ వెళ్లి పరిశీలించి, కాపాడాలని కూడా మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER :- Discussion on Short Discussion is over. Now, reply by Minister for Roads & Buildings and Legislative Affairs.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- రాష్ట్రంలో సంభవించిన అతివృష్టి వల్ల ఏర్పడిన పరిణామాలు-ప్రభుత్వం తీసుకున్న చర్యలు అనే లఘు చర్చ మీద గౌరవ శాసన సభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డిగారు, శ్రీధర్ బాబు గారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు, సండ్ర వెంకట వీరయ్యగారు, రఘునందన్ రావు గారు మాట్లాడుతూ అనేక సూచనలు ఇచ్చారు, సమస్యలు కూడా ప్రస్తావించారు వారందరికీ ధన్యవాదాలు.

జూలై మాసంలో రెండు దఫాలుగా అంటే జూలై 18 నుంచి 22 వరకు, 24 నుంచి 28 వరకు రెండు దఫాలలో భారీ వర్షాలు కురిసాయి. భారీ వర్షాలు అంటే ఆకాశంలో చిల్లు పడితే ఎట్లా పడతాయో అట్లా కురిసాయి, అది స్ప్రెడ్డెడ్ వర్షం అయితే పరవాలేదు, కానీ కొద్ది గంటల్లోనే, చిల్లుపడి నెత్తిమీద పడినట్లు, ఒకే సారి కుండలోంచి నీళ్లు పడినట్లు పడడం జరిగింది. నా నియోజకవర్గంలో మొదలు జూలై 24వ తేదీ రోజున నా సొంత గ్రామం వేల్పూరు, మండలంలోనే ఆరు గంటల కాలంలో 46 సెంటీమీటర్లు పడింది. రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో వర్షం కురవడం ప్రారంభమైతే పదకొండు గంటలకు అక్కడి నుంచి నాకు ఫోన్లు రావడం ప్రారంభమైంది. అధికారులతో మాట్లాడి రెస్క్యూ ఆపరేషన్స్ చెప్పి, ఉదయాన్నే నాలుగు గంటలకు బయల్దేరి, ఆరున్నర వరకు అక్కడికి వెళితే మా సొంత గ్రామం వేల్పూరుకి వెళ్లలేకపోయాను. రోడ్లన్నీ తెగిపోయాయి, రాత్రి ఒకేసారి ఇట్లా అయిపోయిందని ధైర్యం కోల్పోయాను. 15-20 సెంటీమీటర్ల వర్షం పడితేనే Cloud Burst అంటారు, దానికి మించి 46 సె.మీ వర్షం పడింది అంటే Cloud Burst కంటే రెండు రెట్లు ఎక్కువ. 7.30 గంటలకు సిఎం గారు ఫోన్ చేసి రాత్రి బాగా వర్షం పడినట్లు ఉంది వేల్పూరు మండలంలో, 46 సె.మీ. వర్షం నమోదైంది. నువ్వేమీ అధైర్య పడకు, ఇదొక ప్రకృతి మైరీత్యం దీన్ని మనం ఆపలేము, ముందస్తు సహాయక చర్యలు తీసుకుంటే ప్రాణ నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని తగ్గించుకోవచ్చు, ఆ వంతుగా నువ్వు పని చెయ్యి, నేను ఇక్కడి నుంచి ఇన్‌పుట్స్ ఇస్తుంటామని వారు ధైర్యం చెప్పారు. మన తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి ఆవరేజ్ రెయిన్ ఫాల్ 90 సెం.మీ., అయితే లక్ష్మీదేవిపేటలో 65 సెం.మీ. వర్షం కురిసింది, ఆవరేజ్ రెయిన్ ఫాల్‌లో 75 శాతం ఆరు గంటలలోనే కురిసింది. మొత్తం సంవత్సరం అంతా కురిసే వర్షపాతంలో 75 శాతం కేవలం ఆరు గంటల్లోనే లక్ష్మీదేవిపేట గ్రామంలో కురిసింది. వాజేడులో 52 సెం.మీ. పడింది, ఒక్క రోజు రాత్రే కేవలం ఆరు గంటల్లోనే సుమారు 60 శాతం వర్షపాతం నమోదైంది. వేల్పూరులో 46 సె.మీ. అంటే సంవత్సరమంతా పడే వర్షపాతంలో సగం వర్షపాతం ఆ ఆరు గంటల్లోనే పడింది. ఇంత డెన్‌సిటీగా ఉన్న వర్షాలు పడ్డాయి. జూలై 17 నాటికి -20 శాతం వర్షపాతం ఉండేది, అంటే డెఫిసిట్ రెయిన్ ఫాల్ ఉండేది. ఈ ఎనిమిది రోజులు కురిసిన వర్షాలు వర్షాలతో +66 శాతం అధిక వర్షపాతానికి వెళ్లి పోయింది. ఉత్తర తెలంగాణకు చెందిన పది జిల్లాలు... మొత్తం రాష్ట్రమంతటా అధిక వర్షపాతం నమోదైంది, ఒక్క నల్గొండ తప్ప. అక్కడ ఇంకా కొద్దిగా డెఫిసియెంట్ ఉంది.

ఈ ఏడెనిమిది రోజుల వర్షం సృష్టించిన పరిణామాలేమిటంటే మొత్తం రాష్ట్రమంతటా అధిక వర్షపాతం నమోదైంది, ఒక్క నల్గొండ తప్ప. చాలా నష్టం జరిగింది, ఒక లాభం ఏమిటంటే డెఫిసియెన్సీ ఉన్న ప్రాంతాల్లో చెరువులు, రిజర్వాయర్లు నిండాయి, కొన్ని జిల్లాల్లో అది కూడా జరిగింది. ముఖ్యమంత్రిగారు మాకు చెప్పారు, ఎవరూ అధైర్య

పడొద్దు, ముందుకు పోవాలి, ప్రికాషనరీ మెజర్స్ తీసుకోవాలని అన్నారు. గ్రామంలోకి వెళుతున్నప్పుడు ఇంత పెద్ద వర్షం మేము మా జీవితంలో ఎప్పుడూ చూడలేదని ప్రజలు కూడా అంటున్నారు. మీ వయస్సు ఉన్న వాళ్లు, అరవై సంవత్సరాల పైబడి వారు కూడా లైఫ్‌లో ఇంత వర్షం చూడలేదు, కుండపోత వర్షం చూడలేదన్న మాట మాట్లాడారు. అందుకే ముఖ్యమంత్రిగారు అందరు అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులను ప్రజాప్రతినిధులను సమన్వయం చేసి ముందుకుపోవాలని 24X7 పర్యవేక్షించారు. ఆ మూడు నాలుగు రోజులలోనే నాకు పన్నెండుసార్లు ఫోన్ చేశారు. ప్రతి శాసన సభ్యుడికి, ప్రతి ఎమ్మెల్సీకి, మంత్రులకు అందరికీ ఫోన్లు చేస్తూ.... అంటే వారు చేసిన పని ఏమిటంటే కడెం ప్రాజెక్టు గురించి ఇంతకుముందు చెప్పారు. రెండు గంటల్లోనే టక్కున నాలుగు లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. కడెం ప్రాజెక్టు అంత వరద వచ్చిందంటే పైన SRSPలో ఏమైంది, అక్కడ ఎంత వరద వస్తుంది, అక్కడ నుంచి కిందకు వెళుతుంటే ఎల్ఎమ్‌డీ, ఎమ్ఎమ్‌డీ, అప్పర్ మానేరు డ్యాం, గోదావరి, లక్ష్మీ, సరస్వతి, గాయత్రి, నిజాం సాగర్ నదులలో ఎంత వరద వస్తుంది, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని అన్నింటిని పర్యవేక్షించుకుంటూ ఎంత వరద వస్తుంది, ఎంత వరదను బయటకు విడుదల చేయాలి. బయటకు వదిలేస్తే ఏమవుతుంది, క్రింది ప్రాంతాల వారి సంగతేంటి, అక్కడ లోతట్టు ప్రాంతాలను ఏం చేయాలి, అక్కడ ఏం ప్రికాషనరీ మెజర్స్ తోసుకోవాలి. వర్షం కురుస్తూనే ఉంది, అదొక సమస్య, ఎక్కువ వరదల వచ్చేశాయి అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఇది వురో సవుస్య. ప్రాజెక్టులు నిండిపోయాయి, ఆ ప్రాజెక్టుల నుంచి నీళ్లను వదిలితే ఆ నీళ్లు ఎటుపోవాలి, అక్కడ ఏం జరుగుతుంది, అక్కడ ఏం చేయాలి ఇది ఇంకో సమస్య.. ఇలా అనేక విధాలుగా వచ్చే సమస్యలను ముఖ్యమంత్రిగారు 24X7 పర్యవేక్షిస్తూ, మా అందరికీ సూచనలిస్తూ, అధికారులకు సూచనలిచ్చారు కాబట్టే ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టంకానీ ఎక్కువగా జరగకుండా ఇవ్వాళ కాపాడుకోగలిగామని ఈ సందర్భంగా నేను మీ ద్వారా ఈ సభకు, రాష్ట్ర ప్రజలకు మనవి చేస్తున్నాను.

3.00 మ. లోతట్టు ప్రాంతాలలో ఎటువంటి సహాయక చర్యలు తీసుకోవాలి లేదంటే రెస్క్యూ ఆపరేషన్‌లు ఎక్కడ జరగాలి అనేది మానిటర్ చేస్తూ ఎనిమిది NDRF టీంలను నాలుగు బోట్లతో కూడిన టీమ్స్‌ని పెట్టి రెస్క్యూ ఆపరేషన్ చేశారు. అలాగే ఒక హెలికాప్టర్‌ను కూడా పెట్టి అవసరమున్నచోట అంటే భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం వంటి ఏరియాలలో ఆహారం పొట్లాలు వదలడం కావచ్చు, వరదల్లో చిక్కుకున్న ప్రజలను తీసుకురావడం వంటి వాటికి హెలికాప్టర్‌ను వాడటం జరిగింది. కొత్తగా 18 ఫైర్ టీమ్స్‌ను గౌరవ ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేయించారు. ఏ జిల్లాకు ఆ జిల్లాలో ఫైర్ టీమ్స్ ఉన్నాయి, ఇవి కాకుండా ఇంకొక 18 ఫైర్ టీమ్స్‌ను పెట్టి ఒక్కొక్క టీంకు 10 మంది, 18 మంది చొప్పున అందుబాటులో ఉంచడం జరిగింది. అలాగే 16 రిలీఫ్ వాహనాలను డిప్లాయ్ చేసి అంటే సుమారు 15వందల మందిని రెస్క్యూ టీం కాపాడగలిగింది. మోరంచపల్లిలో జరిగిన ఆ ఘటనలో 100 మందిని రెస్క్యూ చేసింది కూడా ఈ రెస్క్యూ టీమే. వీటితో బాటు టూరిజం శాఖకు చెందిన బోట్లను కూడా శ్రీనివాస్‌గౌడ్ గారిని రిక్వెస్ట్ చేసి అందుబాటులో పెట్టడం జరిగింది.

ఇవే కాకుండా లోతట్టు ప్రాంతాల వారిని పైకి తీసుకొచ్చి వారిని రిలీఫ్ క్యాంపునకు తరలించడానికి కారణం వారి ఇండ్లు వరదల్లో కూలిపోవడం లేదంటే పార్షియల్‌గా దెబ్బతినడం, వారి ఇంటి సామాగ్రి కూడా వరదల్లో కొట్టుకుపోయాయి. 139 గ్రామాలలో వరదల వల్ల ఈ ఎఫెక్టు జరిగి 7వేలా 870 ఇండ్ల నుంచి 27వేల మందిని తీసుకొచ్చి 157 పునరావాస కేంద్రాలలో పెట్టడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు చేస్తూనే ఏడుగురు స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగింది, వీరు ఎవరంటే ఆయా జిల్లాలలో వారు గతంలో వివిధ హోదాలలో పనిచేసి ఆయా జిల్లాల భౌగోళిక పరిస్థితులు వారికి బాగా తెలిసుండి, ఆ రోడ్ల కనెక్టివిటీ గురించి కూడా బాగా తెలిసున్న వారు కాబట్టి వారిని స్పెషల్‌గా

డిప్లాయ్ చేసి వారి సర్వీసులను కూడా అవసరమున్న చోట ఉపయోగించుకోవడం జరిగింది. అలాగే జిల్లా స్థాయిలో 24/7 కంట్రోల్ రూములు, కలెక్టరేట్‌లతో బాటు రాష్ట్ర సచివాలయంలో కూడా కంట్రోల్ రూమును ఏర్పాటు చేయడం జరిగింది. వరదలొచ్చిన రెండు, మూడు రోజుల తరువాత వాటర్ రిసీడ్ అవుతుంటే శానిటేషన్ ఇబ్బంది వస్తుందనే ఉద్ధేశంతో శానిటేషన్ కార్యక్రమాలను కూడా అన్ని గ్రామ పంచాయతీలు, అన్ని మునిసిపల్ బాడీస్‌ను ముఖ్యమంత్రిగారు అలర్ట్ చేసి ఎక్కడైతే నీరు నిల్వ ఉన్నదో అక్కడ దోమలు జమ కాకుండా మందు జల్లడం, త్రాగునీరు కలుషితం కాకుండా ఉండేందుకు కావలసిన పౌడర్లు చల్లడం వంటి చర్యలు చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రిగారే స్వయంగా 24/7 మానిటరింగ్ చేసి గౌరవ మంత్రివర్యులను, గౌరవ శాసనసభ్యులను, గౌరవ ప్రజాప్రతినిధులను, అధికారులను ఫీల్డులో పెట్టడం మూలంగా బ్రహ్మాండంగా ఆస్తి నష్టాన్ని, ప్రాణ నష్టాన్ని కాపాడుకోవడం జరిగింది. రెస్క్యూ ఆపరేషన్స్ సమర్థవంతంగా చేయగలిగామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో వివిధ రకాల పార్టీలకు చెందిన నాయకులు ఉంటారు కాబట్టి వారు రక రకాలుగా మాట్లాడవచ్చు కానీ రెస్క్యూ ఆపరేషన్స్ జరిగిన విధానం మాత్రం చాలా సమర్థవంతంగా జరిగిందనేది మాకు తెలుసు, పైన ఉన్న భగవంతుడికి కూడా తెలుసు. ముఖ్యమంత్రిగారు రెండు, మూడు రోజులైతే ఎంత బిజీగా ఉన్నారంటే వారు కనీసం రోజులో రెండు, మూడు గంటలైనా విశ్రాంతి తీసుకున్నారో లేదో నాకైతే అనుమానమే. అంత కాన్‌స్టాంట్‌గా కూర్చొని వారు పని చేశారు. ఈ ఆపత్కాల పరిస్థితులలో రెవెన్యూ అండ్ పోలీసు శాఖ వారు ఎనిలేని కృషిచేశారు. ఎందుకంటే నేను ఫీల్డులో ఉన్నాను కాబట్టి నేను వారి కష్టాన్ని నా కళ్లతో చూశాను. మా వేల్పూరు ఎస్సై రాత్రి మూడు గంటల సమయంలో నాకు ఫోన్ చేసి పరిస్థితులను వివరించేది. ఈ విధంగా ఈ రెండు శాఖలు 24/7 పనిచేసి 27వేల మందిని లోతట్టు ప్రాంతాల నుంచి బయటికి తీసుకొచ్చారు. అలాగే ఎలక్ట్రిసిటీ సిబ్బంది చాలా గొప్పగా పనిచేశారు, ఈ విషయాన్ని వార్తా పత్రికలలో కూడా చూశాము. వారు వర్షం పడుతుంటే కూడా లెక్కచేయకుండా నీళ్లలో ఈదుకుంటూ వెళ్లి కరెంటు పోల్ ఎక్కి పవర్‌ను రెస్టోర్ చేశారు. వాళ్లందరికి నేను ఈ సభ నుంచి సెల్యూట్ చేస్తున్నాను.

అలాగే ఇరిగేషన్ శాఖ సిబ్బంది వర్షం పడుతుంటే కూడా వారు సాహసం చేసిన ఎన్నో సందర్భాలున్నాయి. నేనే ప్రత్యక్షంగా అయిదారు చెరువుల దగ్గరికి వెళ్లి చూశాను. వర్షం పడుతుంటే కూడా ఇరిగేషన్ శాఖ ఏఇలు, డిఇలు, ఇఇలు, ఎస్ఇలు మొదలైన వారందరూ ఫీల్డులోనే ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు చేపట్టిన మిషన్ కాకతీయ వలన చాలా లాభం జరిగింది. ఒకవేళ మిషన్ కాకతీయం కార్యక్రమాన్ని అమలు చేయకుండా ఉండి ఉంటే ఏం జరుగునో అనేది ఊహించడానికే భయమేసే పరిస్థితి తప్పకుండా ఉన్నది. ఒక వారం రోజులు ముసురు రూపంలో నలభై సెంటీ మీటర్ల వర్షం కురిసిందంటే పరవాలేదు, కానీ ఒకటేసారి కేవలం ఆరు గంటల్లోనే 40, 50 సెంటీమీటర్ల వర్షం పడింది. ఆ స్లూస్, అలుగు రెండూ కలిపి డిశ్చార్జ్ ఎంతైతే ఉంటదో దానికి పది రెట్లు, పదిహేను రెట్లు, ఇరవై రెట్లు చెరువుల్లోకి ఇన్‌ఫ్లో వచ్చింది. అయినప్పటికీ చాలావరకు చెరువులను కాపాడుకోగలిగాము. కాబట్టి ఇరిగేషన్ సిబ్బందికి సెల్యూట్ చేస్తున్నాను.

మా ఆర్ అండ్ బి శాఖ సిబ్బంది కూడా ఎక్కడెక్కడ రోడ్లు తెగిపోయాయి, కల్వర్టులు తెగిపోయాయో వాటన్నింటిని వెనువెంటనే రెస్టోరేషన్ చేశారు. అలాగే పి.ఆర్ డిపార్టుమెంటు కూడా వాళ్ల రోడ్లకు సంబంధించి కూడా అదే విధంగా వెను వెంటనే చర్యలు చేపట్టారు కాబట్టి ఆర్ అండ్ బి మరియు పి.ఆర్ డిపార్టుమెంటు వారందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డ్యామేజెస్‌కు సంబంధించి ప్రభుత్వం అందజేసిన నోట్స్‌లో క్లియర్‌గా ఉన్నాయి. చెరువులకు సంబంధించి మాత్రం ప్రత్యేకంగా సభ దృష్టికి తీసుకురావాల్సిన అవసరమున్నది. చెరువుల గురించి ఇందాక శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ చెరువులు వీక్ ఉన్నదగ్గర

తెగిపోయాయని చెప్పారు. వారి ఇంటర్‌ప్రిటేషన్ అది కావచ్చు కానీ నా ఇంటర్‌ప్రిటేషన్ ఏమిటంటే తప్పనిసరిగా మిషన్ కాకతీయ వల్ల చెరువులు, చెరువు కట్టలు బలపడ్డాయి, తూములు బాగుచేయబడ్డాయి, అలుగులు బాగు చేయబడ్డాయి. మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు హరీష్‌రావు గారు ఆ శాఖకు మంత్రిగా ఉండి దానినొక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనల ప్రకారం మన తెలంగాణ ఇరిగేషన్ ఓరియంటేషనే చెరువులు అనేది ముఖ్యమంత్రిగారి ఆలోచన. కాబట్టి ఆ చెరువులను ముందుగా బాగు చేసుకుంటే ఇప్పటికే వేసిన బోర్లలోకి నీళ్లు వస్తాయి, అది తెలంగాణ రైతుకు లాభం జరుగుతుందని ఆలోచించి ముఖ్యమంత్రిగారు మిషన్ కాకతీయ అనే కార్యక్రమాన్ని పెడితే దానిని హరీష్‌రావు గారు ఎంత అద్భుతంగా ముందుకు తీసుకెళ్లారంటే ఆల్‌మోస్ట్ ఒక తెలంగాణ ఉద్యమం ఏ విధంగా జరిగిందో ఆ విధంగా మిషన్ కాకతీయ ఉద్యమం జరిగింది. ఈ సందర్భంగా హరీష్‌రావు గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. హరీష్‌రావు గారి కృషివల్ల ఇవ్వాళ చెరువులు బాగున్నాయని చెప్పడానికి నాకెలాంటి సందేహం లేదు. ఎందుకంటే మిషన్ కాకతీయ కార్యక్రమం కంటే ముందు 2009వ సంవత్సరంలో ఇలాగే వర్షాలు ఎక్కువగా వస్తే 1107 చెరువులు తెగిపోయాయి. 2010లో 4,251 చెరువులు, 2011లో 393 చెరువులు, 2012లో 659 చెరువులు, 2013లో 1868 చెరువులు ఇంత పెద్ద మొత్తంలో చెరువులు తెగిపోయాయి. ఇది మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని మొదలు పెట్టకముందు జరిగింది.

3.10 మ. అధ్యక్షా, నేను ఏ ప్రభుత్వాన్ని తప్పు పట్టడం లేదు, వాస్తవ పరిస్థితి చెబుతున్నాను. మిషన్ కాకతీయ తరువాత వచ్చిన ఫలితాలు 2018-19, 2019-20 తరువాత చూసుకుంటే 2018లో పోస్ట్ మిషన్ కాకతీయ - 125, 2019లో 100 చెరువులు తెగిపోయాయి. ఎక్కడి వంద, ఎక్కడి వంద ఇరవై ఐదు, ఎక్కడి నాలుగు వేలు, ఎక్కడి 1100, ఇవన్నీ నిజాలు. అలాగే 2021లో 300, 2022లో 138, ఇప్పుడు మొన్న 305. అంటే 760 చెరువులు చెడిపోయాయి. 760లో రియల్‌గా బ్రీచ్ అయినవి 305, మిగతావి కొన్ని నీళ్లు పైనుంచి పోవడం వల్ల, ఏమి చేస్తాము అధ్యక్షా, వర్షం ఎక్కువ వస్తుంది అనగానే ముందస్తు చర్యలుగా చెరువును కొంత పక్కకు తెంపివేస్తాము. ఇంత వర్షాలల్లో కట్టలు తెగిపోయింది మాత్రం కేవలం 305 చెరువులు మాత్రమే. ఇదంతా కేవలం మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని తీసుకోవడం వల్లనే సాధ్యమైందని మీద్వారా సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. లేకపోతే ఊహించలేము, అన్నీ గొలుసుకట్టు చెరువులు. నా నియోజకవర్గంలోనే పది చెరువుల కట్టలు తెగిపోయాయి. నా మండలంలోనే ఆరు చెరువుల కట్టలు తెగిపోయాయి, అంటే 46 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. కాబట్టి, ఖచ్చితంగా మిషన్ కాకతీయ వల్ల లాభం జరిగింది.

అలాగే తాత్కాలిక పునరుద్ధరణకు అన్ని శాఖలు ప్రాథమిక అంచనాలు అందజేయడం జరిగింది. నాదగ్గర ఉన్న లెక్క మూడు రోజుల క్రితంది. తాత్కాలిక పునరుద్ధరణకు రూ.30కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.1080కోట్లు అని సాగునీటి శాఖ అధికారులు ఇచ్చారు. అలాగే రోడ్లు భవనాల శాఖాధికారులు కూడా 768రోడ్లు డ్యామేజ్ అయ్యాయని, 523 పునరుద్ధరణ చేయడం జరిగింది. తాత్కాలిక పునరుద్ధరణకు రూ.253కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.1231కోట్లు అంచనాలు ఇవ్వడం జరిగింది. అట్లాగే, పంచాయతీరాజ్ రోడ్లకు 697 రోడ్లు డ్యామేజ్‌కాగా, అందులో 430 పునరుద్ధరణ చేయడం జరిగింది, తాత్కాలిక పునరుద్ధరణకు రూ.1087కోట్లు, శాశ్వత పునురద్ధరణకు రూ.1339కోట్లు అంచనాలు ఇవ్వడం జరిగింది. అట్లాగే మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరాలో భాగంగా 64 గ్రామాలకు సంబంధించి 1199 లొకేషన్స్‌లో, 2548 ఇండ్లకు నీళ్లు పోలేదు, త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది కాగా, ఇందులో మొత్తానికి మొత్తంగా రెండు రోజుల్లో 100శాతం పునరుద్ధరించడం జరిగింది. కాబట్టి, ఈ సందర్భంగా మిషన్

భగీరథ సిబ్బందికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

అలాగే విద్యుత్ శాఖకు సంబంధించి 773 గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోగా, ఇప్పటికే 769 గ్రామాలకు విద్యుత్ సరఫరాని రిస్టోర్ చేయడం జరిగింది. ఇంకా నాలుగు గ్రామాల్లో నీళ్లు అలాగే ఉండడం వల్ల విద్యుత్‌ను రిస్టోర్ చేయలేకపోయాం. ఇందులో భాగంగా 23,000 పోల్స్‌ని పాతడం జరిగింది, 3400 DTRs ను రెక్టిఫై చేసినారు. ఇలా విద్యుత్ సిబ్బంది కూడా చాలా అద్భుతమైన పని చేశారు.

వ్యవసాయ శాఖకు సంబంధించి పరిశీలిస్తే, చాలామంది చాలా విషయాలు మాట్లాడారు. రైతులు నష్టపోయారు కాబట్టి, కోతకు గురైన భూముల వివరాలు వెంటనే తెప్పించాలని మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి గారు మమ్మల్ని ఆదేశించడం జరిగింది. ఆ వివరాలు వచ్చిన తరువాత దానిపై గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకుంటారు. అలాగే ఇసుకమేటలు పెట్టిన పొలాల్లోంచి ఏ మార్గంలో ఇసుక మేటలు తొలగించవచ్చో తెలపాలని ముఖ్యమంత్రి గారు మమ్మల్ని ఆదేశించడం జరిగింది. వాటిపై కూడా వ్యవసాయాధికారులు నివేదిక ఇవ్వగానే దానిపై కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకుంటారు. పంట నష్టం గురించి ఆలోచిస్తే, ఇంతకుముందు కెటిఆర్ గారు అన్నట్లుగా ఒక్కొక్క పంటకు ఒక్కొక్క రకంగా నష్టం ఉంటుంది. వరి పొలాల్లోకి చాలా ప్రాంతాల్లో నీళ్లు వచ్చి రెండు, మూడు రోజుల్లో ఆ నీళ్లు వెళ్లిపోయాయి. అలా వెళ్లిపోయిన వద్ద పొలాలు చెడిపోలేదు. కానీ, నీటి నిలువ ఉన్న పొలాల్లో వరి చెడిపోతే చెడిపోవచ్చు, కానీ వరి సాధారణంగా చెడిపోదు. గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి వర్యుల ఆదేశాలతో అధికారులు ఆ వివరాలు కూడా తీసుకుంటున్నారు. అలాగే కాటన్, సోయా కొద్దిగా చెడిపోయే అవకాశాలుంటాయి. వాటి వివరాలు కూడా తెప్పిస్తున్నాము. వాటికి విత్తనాలు మళ్లీ ఇవ్వాలా, ఎరువుల అవసరం ఉందా, ఎంత క్రాప్ డ్యామేజ్ అయింది అనే వివరాలు త్వరలో వస్తాయి. ఇవన్నీ కూడా వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు తగు నిర్ణయం తీసుకుంటారని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ పరిధిలోని రోడ్లు కూడా డ్యామేజ్ అయ్యాయని చెబుతున్నారు, వారు రూ.255కోట్లు కావాలని అడిగారు. అలాగే other than GHMC ప్రాంతాల్లోని వారు తాత్కాలిక రిస్టోరేషన్‌కి రూ.76కోట్లు కావాలని, శాశ్వత ఖర్చు కొరకు రూ.304కోట్లు కావాలని అడిగారు. జిహెచ్ఎంసి విషయంలో పోయిన సంవత్సరం, అంతకుముందు సంవత్సరం, దానికి ముందు సంవత్సరం లేదూ, నాలుగైదు సంవత్సరాల క్రితం రెండు, మూడు సార్లు మనకి వర్షాలు ఎక్కువ వచ్చిన సందర్భాలు ఉన్నాయి. కానీ, రోజు రోజుకి వర్షాల వల్ల నష్టం తగ్గుతోంది. దీనికి కారణం ఏమిటంటే, మున్సిపల్ శాఖా మంత్రివర్యులు కెటిఆర్ గారు Strategic Nala Development Programme(SNDP) అనే ఒక కార్యక్రమాన్ని రూ.985కోట్లతో తీసుకున్నారు. ఇందులో భాగంగా మొత్తం 55 ప్రాజెక్ట్‌ని గుర్తించడం జరిగింది. దీనివల్ల వర్షం నీరు ఏదైతే ఉన్నదో ఆ నీరు అక్కడున్నటువంటి చెరువుల్లోకి అయినా పోవాలి, లేదా మూసీ నదిలోకి గానీ లేదా ప్రక్కనున్నటువంటి ఏదైనా నదిలోకి పోవాలి. అలా ఆలోచించి ఈ హైదరాబాద్ మహానగరంలో కురుస్తున్న ఆ వర్షపు నీరు వెళ్లేటువంటి చెరువు కట్టలను పరిపుష్టి చేయడం ఒక అంశమైతే, రెండవది – Storm Water drains ఏవైతే ఉన్నాయో వాటికి వచ్చిన నీటివల్ల అవి తెగిపోయి కాలనీల్లోకి నీరు పోకుండా ఉండేందుకు strengthen చేసుకోవడం. మూడు – వర్షపు నీరు నిలుస్తున్న ప్రాంతాలు ఏవైతే ఉన్నాయో, ఆయా ప్రాంతాల నుండి వర్షపు నీటిని తీసుకొనిపోయి సేఫ్‌గా వదులుతూ ఆయా ప్రాంతాల్లో నీరు నిలువ ఉండకుండా కొత్తగా డ్రైనేజీ సిస్టమ్‌ను అభివృద్ధి పరచడం. ఇలా Strategic Nala Development Programme(SNDP) అనే ఒక కార్యక్రమాన్ని కెటిఆర్ గారు తీసుకున్నారు కాబట్టే, ఇన్ని వర్షాలు వచ్చినా హైదరాబాద్‌లో అంత నష్టం జరగడం లేదు. క్రమేణా

సంవత్సరం, సంవత్సరం నష్టాలు తగ్గుతున్నాయి. ఇందులో భాగంగా 55 ప్రాజెక్టులు వారు తీసుకుంటే, ఇప్పటికే 31 ప్రాజెక్టులు పూర్తయ్యాయి, 24 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. దీనివల్ల హైదరాబాద్‌లో అనుకున్నంత నష్టం జరగలేదు. గత సంవత్సరం కంటే ఇప్పుడు బెటర్‌గా ఉంది, కొత్తగా నాలాలు నిర్మించారు, ఆ నాలాల్లోంచి నీరు పోతోంది, మా కాలనీల్లో నీరు నిలువడం లేదని హైదరాబాద్ వాసులు చాలామంది చెబుతున్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ గారికి ఈ సభద్వారా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జిహెచ్ఎంసి అధికారులు చాలా అద్భుతమైన జాబ్ చేశారు.

అట్లాగే చాలా ఇండ్లు కూలిపోయాయని అలవోకగా సభ్యులు మాట్లాడారు. మాకు వచ్చిన రిపోర్ట్ ప్రకారం ఈ రాష్ట్రంలో 419 ఇండ్లు పూర్తిగా కూలిపోయాయి. కాంపౌండ్ వాల్ పడిపోయి గానీ, పారపెట్ వాల్ పడిపోయి గానీ, పాక్షికంగా కూలిన ఇండ్లు 7,505. అంటే, పాక్షికంగా కూలిన ఇండ్లను కూడా పూర్తిగా కూలిన ఇండ్లల్లో వేసి వేలాదిగా ఇండ్లు కూలిపోయాయని పలువులు సభ్యులు మాట్లాడుతున్నారు, అది వాస్తవం కాదు. పూర్తిగా కూలిపోయిన ఇండ్లు దాదాపుగా పేదల ఇండ్లే ఉంటాయి. వారందరినీ కూడా గృహలక్ష్మి కార్యక్రమంలో తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించడం జరిగింది. పాక్షికంగా కూలిన వారికి నార్మ్స్ ప్రకారం ప్రభుత్వం నుండి సహాయం అందించడం జరుగుతుంది. మన దగ్గర మరణించిన వారికి రూ.4లక్షలు ఇవ్వడం జరుగుతోంది. అట్లాగే రైతుబంధు ఉన్న వారికి వెంటనే అదనంగా ఐదు లక్షల రూపాయలు వస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో మరణించినటువంటి రైతులకు ఐదు లక్షలు మరియు ఈ నాలుగు లక్షలు ప్రభుత్వం నుండి అందుతుంది. ఇంకా కొంత ముందుకు వెళ్లి నార్మ్స్ ప్రకారం ఇస్తున్న నాలుగు లక్షలు కాకుండా ఒక లక్షల రూపాయలు పెంచి మొత్తంగా టాపప్‌గా ఐదు లక్షలు అందజేయాలని క్యాబినెట్‌లో చర్చకు వచ్చింది ఆ విషయంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు త్వరలో నిర్ణయం తీసుకుంటారు.

3.20 మ. ఇంత నిరంతరంగా వానలు పడినా కానీ ముఖ్యమంత్రిగారి డైరెక్షన్‌లో వారు 24 గంటలు మానిటరింగ్ చేయడం వల్ల ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు అందరూ క్షేత్ర స్థాయి పనుల్లో నిమగ్నమై ధైర్యంగా పరిస్థితిని ఎదుర్కొన్నాం. కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం వస్తుందా? రాదా అని ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ ఎదురు చూడలేదు. కేంద్రం నుంచి సహాయం రాకున్నా కూడా రాష్ట్రమే చాలా సందర్భాలలో ప్రజలను ఆదుకున్న సందర్భాలు ఉన్నాయి.

గతంలో హైద్రాబాదులో వర్షాలు పడినపుడు నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.10,000/- ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. అలాగే మొన్న రెండు సార్లు వడగండ్ల వాన పడినపుడు నాలుగున్నర లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని గుర్తిస్తే, ఎకరానికి రూ.10,000/- చొప్పున 455 కోట్ల రూపాయలకు గానూ, ఇప్పటికే రూ.150 కోట్లను ముఖ్యమంత్రిగారు రిలీజ్ చేశారు. ఇంకా 300 కోట్ల రూపాయలు విడుదల ప్రాసెస్‌లో ఉంది. అవి కూడా ఇస్తాము. దానిలో ఏమీ ఇబ్బంది లేదు. ఇట్లా ప్రతీసారీ కూడా ముఖ్యమంత్రిగారు రైతు మిత్రుడుగానే రైతు పక్షపాతి గానే ఉంటున్నారు. పేదల మిత్రుడుగా, పేదల పక్షపాతిగా ఉంటూ వస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికార బృందం పంట నష్టం వివరాలను సేకరిస్తున్నారు. పక్కా సమాచారం వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు తగు నిర్ణయాలు తీసుకుంటారని తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను అధ్యక్షా.

గండ్ర వెంకట రమణారెడ్డిగారు పంట నష్టం గురించి మాట్లాడుతూ, ప్రత్యేకంగా టేకుమట్ల బ్రిడ్జి గురించి మాట్లాడారు. ఒక బృందాన్ని అక్కడకు పంపించి దాని విషయంలో ఏమి చేయాలో ఆలోచిస్తాం. శ్రీధర్‌బాబుగారు మాట్లాడుతూ వారు చాలా చాలా మాట్లాడారు. వాటిల్లో చెరువుల విషయం గురించి అల్‌రెడీ చెప్పాను. భద్రాచలంలో 1000 కోట్ల రూపాయలతో కరకట్ట నిర్మాణం చేయాలని ఆలోచన చేశాము. అది నిజమే. అయితే అక్కడ పోలవరంతో లింకు ఉన్నది. సుప్రీంకోర్టు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి

చెప్పింది., మీరు కూడా కట్టాలి లేదా తెలంగాణ ప్రభుత్వం వారు కడితే వారికి మీరు పైసలు ఇవ్వాలి అనే విషయాన్ని సుప్రీంకోర్టు చెప్పింది. అది వారు ఏదీ తేల్చడం లేదు. ఒక దిక్కు కడితే ఇంకొక దిక్కు ఇబ్బంది వస్తుంది. కాబట్టి భద్రాచలంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తొందరలోనే ప్రక్క రాష్ట్రంతో ఈ సమస్యని పరిష్కరించుకొని ఆ కార్యక్రమాన్ని చేపడుతామని శ్రీధర్‌బాబుగారికి నేను మనవి చేస్తున్నాను. ఆయన మంథని విషయం గురించి ప్రస్తావించారు. ఆ రిపోర్టులు తెప్పించుకుని ముఖ్యమంత్రిగారి దృష్టికి తప్పకుండా తీసుకువెళతాము. అలాగే గతంలో నష్టపరిహారం ఇవ్వలేదని మాట్లాడారు. ఫసల్‌బీమా గురించి మాట్లాడారు. రఘునందన్‌గారు కూడా మాట్లాడారు. ఫసల్ బీమా ఎప్పుడూ కూడా విజయవంతంగా జరగలేదు. ఏ రైతుకూ కూడా అందలేదు. అది కేంద్రప్రభుత్వం తీసుకొచ్చినటువంటి బీమా పథకం. ఈ పథకం ద్వారా లాభంలేదని గుజరాత్ రాష్ట్రంలో ఈ ఫసల్ బీమా పథకాన్ని తీసేశారు. కాబట్టి రైతుకు తప్పకుండా దీనికంటే మంచి పథకం రావలసి ఉంది. అందుకోసమే బి.ఆర్.ఎస్ పార్టీ తరపున చాలా సార్లు ఈ సభ కూడా తీర్మానం చేసింది. మా ఎం.పిలు పార్లమెంటులో కూడా అడిగారు. అన్ని రకాల పంటలకు సర్వే నెంబర్లవారీగా, రైతుల వారీగా పంటల బీమా ఉండాలని మేము కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేయడం జరిగింది. వారు రూపకల్పన చేయడం లేదు. కాబట్టే ఈ ఫసల్ బీమా పథకాన్ని రైతులు ఉపయోగించుకోవడం లేదు. ప్రభుత్వం కూడా దానికి కాంట్రిబ్యూషన్ కట్టే సందర్భం కూడా రావడం లేదు.

శ్రీధర్‌బాబు గారు నష్ట పరిహారం ఇవ్వడం లేదని మాట్లాడారు. సరే., కేసీఆర్‌గారు ఏమి చేయాలో అది చేస్తారు. వివరాలు వచ్చిన తరువాత వారు నిర్ణయం తీసుకుంటారు. అవి ఈ సభ ద్వారా ప్రజలకు కూడా తెలియజేస్తాము. శ్రీధర్‌బాబు గారు కాంగ్రెసు పార్టీని రిప్రజెంట్ చేస్తున్న శాసన సభ్యులు, వారంటే నాకు చాలా గౌరవం ఉంది. కాంగ్రెసు పార్టీ వారు అధికారంలో ఉన్నపుడు ఏమి జరిగిందో ఈ రాష్ట్రంలో ప్రజలకు తెలియాలి. కేసీఆర్‌గారు చేసేది చేస్తారు. రోడ్ల విషయంలో జరిగిన నష్టం కావచ్చు, బ్రిడ్జిలు కావచ్చు, మనుషులకు సంబంధించి కావచ్చు, కోతకు గురైన భూముల విషయం కావచ్చు, ఇసుక మేటల విషయం కావచ్చు ఏదైనా సరే మొత్తం పక్కా వివరాలు వచ్చిన తరువాత కేసీఆర్‌గారు నిర్ణయం తీసుకుంటారు.

అధ్యక్షా నష్టపరిహారం రూ.25,000/- ఇవ్వాలి, రూ.50,000/- ఇవ్వాలని నోటికి ఎంత వస్తే అంత డిమాండు చేస్తున్నారు. వీళ్ళు అధికారంలో ఉన్నప్పుడు 2004వ సంవత్సరం నుంచి 2011వ సంవత్సరం వరకు నా దగ్గర అఫీషియల్ రికార్డు ఉన్నది. కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నపుడు వరదల్లో నష్టపోయిన ప్యాడీ, పల్లీ, పత్తి, చెరకు పంటలకు ఎకరానికి వీళ్ళు రూ.2429/- ఇచ్చారు. ఇది అఫీషియల్ రికార్డు. వారు ఇప్పుడు రూ.25,000/- ఇవ్వాలని, నోటికి ఎంత వస్తే అంత డిమాండ్ చేస్తున్నారు. అట్లానే జోవార్, బాజ్రా పంటలకు ఎకరానికి రూ.1215/- మక్కపంటకు రూ.2024/- ఎకరానికి ఇచ్చారు. ఇకనస్ఫూవర్, సోయాబీన్‌లకు రూ.1518/- ఎకరానికి ఇచ్చారు. టొబాకో సరే మన దగ్గర లేదు. కొద్దిగా ఉంది, దానికి కూడా రూ.2429/- ఎకరానికి ఇచ్చారు.

2009వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం వరకు సంబంధించినటువంటి కరువు కావచ్చు, ఫ్లడ్స్ కావచ్చు, సైక్లోన్ కావచ్చు, హెవీ రైన్స్ కావచ్చు, అప్పుడు నష్టాలు జరిగితే వీళ్ళు 2009వ సంవత్సరంలో 2010వ సంవత్సరంలో, 2011వ సంవత్సరంలో, 2012వ సంవత్సరంలో, 2013వ సంవత్సరంలో అంటే ఐదారు సంవత్సరాల క్రితం రైతులకు నష్టపరిహారం ఇస్తామని 10 లక్షల 51వేల 537 ఎకరాలకు గానూ 1లక్ష 13వేల 761 మంది రైతులకు 2009వ సంవత్సరం నుంచి 2014వ సంవత్సరం వరకు వారు ప్రకటించిన రూ.404.580 కోట్లు నష్టపరిహారం ఇవ్వలేదు. ఎగవేసినారు అధ్యక్షా. ఐదు సంవత్సరాలలో కూడా వాళ్ళు రైతులకు నష్టపరిహారాన్ని ప్రకటించి ఇవ్వాల్సినవి కూడా వాళ్ళు ఇవ్వలేదు. ఎగవేసినారు. ఆ నష్టపరిహారాన్ని కేసీఆర్‌గారి

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.404.580 కోట్ల నష్టపరిహారాన్ని జి.ఒ.ఆర్.టి.నెం.6., తేది.12.08.2014 నాడు కేసీఆర్‌గారు ఇచ్చారు. 2009 వ సంవత్సరంలో జరిగిన నష్టానికి ప్రకటించిన నష్టపరిహారాన్ని కూడా వాళ్ళు ఐదు సంవత్సరాలలో ఇవ్వలేదు, కేసీఆర్‌గారు ఇచ్చారు అధ్యక్షా.

2009వ సంవత్సరం నుంచి 2013వ సంవత్సరం వరకు సంభవించిన వడగండ్ల వానలకు 2014 వ సంవత్సరంలో 2 లక్షల 55 వేల 338 ఎకరాలకు గానూ 78.85 కోట్లు నష్టపరిహారాన్ని వాళ్ళు ప్రకటిస్తే ఇచ్చింది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే అధ్యక్షా. వాళ్ళు ఇవ్వలేదు. అధ్యక్షా, మీరు వ్యవసాయ మంత్రిగా ఉన్నపుడు, మీరు లక్ష్మీ పుత్రుడు మీ చేతులతోనే జి.ఓ.ఆర్.టి.నెం.7, తేది.12.08.2014 నాడు విడుదల చేసి ఇచ్చారు. అలాగే ఫిబ్రవరి, మార్చి 2014 సంవత్సరంలో అన్‌సీజనల్ రైన్స్ సంభవిస్తే అపుడు కేసీఆర్‌గారి ప్రభుత్వంలో మీరు వ్యవసాయ మంత్రిగా ఉన్నారు, దానికి నష్టపరిహారంగా రూ.23.9 కోట్లు, జి.ఓ.ఆర్.టి.నెం.64, తేది.09.09.2015 నాడు విడుదల చేశారు. ఇట్లా మొత్తం 800 కోట్ల రూపాయల పై చిలుకు కాంగ్రెసు పార్టీ వారు అధికారంలో ఉన్నపుడు వరదల్లో, వానల్లో, వడగండ్లతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇస్తామని చెప్పి బొంకి వాళ్ళు ఐదు సంవత్సరాలు ఇవ్వకుండా ఎగబెడితే మళ్ళా కెసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత తెలంగాణ వచ్చిన తరువాత మీరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నపుడు మనం ఇచ్చాము అధ్యక్షా డబ్బులు.

3.30 మ. అధ్యక్షా, వాళ్లు ఈ రోజు రైతుల మీద కపట ప్రేమ ఒలకబోస్తున్నారు. వాళ్లా అధ్యక్షా, ఈరోజు సబ్సిడి క్రింద రూ.1450 కోట్లు, నష్టపోయిన రైతులకు ఇచ్చింది. హైదరాబాద్‌లో వరదల కొరకు ఖర్చుపెట్టిన రూ.650 కోట్లు కలుపుకుంటే మొత్తం రూ.2100 కోట్లు పేదలకు, రైతులకు కేసీఆర్ ప్రభుత్వం చెల్లించింది. ఐదు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క రైతుకు ఒక్క రూపాయి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించలేదు.

అధ్యక్షా తమరే వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు డబ్బులు రిలీజ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. మూడు గంటలు కరెంటు చాలు అన్నోళ్లు వీళ్లు రైతులకు న్యాయం చేస్తారు అని ఊహించుకోవడం కూడా కష్టమే. పాపం ఆ ప్రజలు, రైతుల పరిస్థితి ఏమిటో, ఏం జరగబోతుందో చూడాలి.

అక్బరుద్దీన్‌గారు మాట్లాడుతూ చాలా కన్‌స్ట్రక్టివ్ సజెషన్ ఇచ్చారు. శ్రీధర్‌బాబుగారి నుండి నేను అలాంటి సూచన ఆశించాను. కాని ఆయన ఎందుకో ఇవాళ రాంగ్ రూట్‌లో పోయినారు. మీ అధ్యక్షుడి మాట వినకండి దయచేసి. మీకు మంచి పేరుంది.

(అంతరాయం)

సార్ నన్ను మాట్లాడనివ్వండి (శ్రీ శ్రీధర్‌బాబు గారిని ఉద్దేశించి) నేను ఏమైనా అన్నానా మిమ్మల్ని? నేను మీరు మంచోళ్లు అన్నాను సార్. అక్బర్‌గారు ఏమన్నారంటే మనం ఇప్పుడు ఆగస్టులో ఉన్నాము. రిజర్వాయర్ల వారీగా వారు చెప్పినారు. అవన్నీ వాస్తవాలే. రిజర్వాయర్లు ఆల్‌మోస్ట్ నిండుకున్నాయి. ఎంత ఇన్‌ఫ్లో వస్తే అంత ఔట్‌ఫ్లో మీరు చేస్తున్నారు, మనం ఇంకా ఆగస్టులోనే ఉన్నాము, సెప్టెంబర్‌లో వర్షాలు వస్తాయి, అక్టోబర్‌లో రావచ్చు. అప్పుడు ఎట్లా? ఏమైనా కార్యాచరణ రూపొందించుకుంటున్నారా అని అడిగారు అధ్యక్షా. చాలా మంచి సూచన. తప్పకుండా ప్రభుత్వం తగు కార్యాచరణ రూపొందించుకుంటుంది. ఇప్పుడు మనకు పంటల సీజన్.

اب ہمیں کسانوں کے لئے پانی چھوڑنا پڑتا ہے۔

అన్ని విషయాలు కూడా కేసీఆర్‌గారి దృష్టిలో ఉన్నాయి. రైతులకు ఎప్పుడు, ఎంత నీళ్లు వదలడం, ఎప్పుడు వదలడం, రేపు సెప్టెంబర్‌లో వర్షాలు వస్తే ఏం చేయడం వంటి విషయాలన్నీ కూడా గమనంలోకి తీసుకుని, ముందుకు

పోతాము. వారు కడెం ప్రాజెక్టు గురించి కూడా చెప్పారు. గౌరవ సభ్యులు రఘునందన్‌రావుగారు కూడా దీని గురించి చెప్పారు. ఒక రెండు గంటల్లోనే కడెం ప్రాజెక్టుకి ఉధృతంగా వరద ప్రవాహం వచ్చి చేరింది. నాలుగు లక్షల క్యూసెక్కుల నీరు వచ్చింది. రఘునందన్‌గారు చెప్పినట్లు దీనికి ఒక సెంట్రల్ టీం వచ్చింది. Dam Safety Team వచ్చింది. వాళ్లు పరిశీలించి, వెళ్లారు. ఇంకా మనకి రిపోర్టు రాలేదు. అందుకయ్యే ఖర్చుకి కేంద్రం 70 శాతం ఇస్తుంది, రాష్ట్రం 30 శాతం పెట్టుకోవాలని చెప్పారు. దాని ప్రకారం కేంద్రం నుండి 70 శాతం ఇప్పించండి, రాష్ట్రం నుండి 30 శాతం ఖర్చుపెట్టుకుని చేసుకుందాం. దేశవ్యాప్తంగా Dam Safety క్రింద వారికి ఒక ప్రొవిజన్ ఉంది. కడెం గురించి ముఖ్యమంత్రిగారు కూడా సీరియస్‌గా ఆలోచిస్తున్నారు. రిపోర్టు రాగానే ఆ పనులు కూడా జరుగుతాయని మనవి చేస్తున్నాను.

అలాగే అక్బర్‌గారు ఇంకొక మాట అన్నారు. సెంట్రల్ టీంకి ఏ రిపోర్టు ఇస్తున్నారు అని అడిగారు.

آپ کے پاس جو نوٹ ہے، وہ preliminary estimate ہے۔ ہم سنٹرل ٹیم کو وہی بولیں گے کہ یہ preliminary estimate ہے۔ وہ چاروں ہی ہوئے۔ پانی پورا حاصل ہونے کے بعد ہم اچھا estimate دیں گے۔ وہ لوگ بھی ویسے ہی بولتے ہیں۔ پہلے preliminary estimate لیتے، پھر بعد میں actual estimates لیتے۔ اکبر صاحب نے کہا کہ ہمارے پاس جو رپورٹ ہے، اس میں اموات کے بارے میں نہیں ہے۔ ویسا نہیں ہے، نوٹ میں ہم نے اموات کے بارے میں نہیں لکھا۔ آپ نے بھی کہا کہ 44 افراد کی موت ہوئی ہے۔ سرکاری عہدیداروں نے ہمیں رپورٹ دی ہے۔ وہ ہمارے پاس بھی ہے۔ آپ نے سیلاب کی ایک پالیسی بنانے کے بارے میں کہا۔ That is also a right suggestion. سیلاب کی ایک پالیسی ہونی چاہئے۔ نالوں کا جو discharge ہے، آپ نے اس کو re-design کرنے کے بارے میں بھی کہا۔ کے ٹی آر صاحب وہی کر رہے ہیں۔ Strategic Nala Development Programme کا وہ ایک حصہ ہے۔ آپ نے صحیح کہا کہ پہلے نالوں کا ایک design ہوا، بارش زیادہ ہوئی، آپ نے global warming کے بارے میں بھی صحیح کہا۔ Global warming کی وجہ سے زیادہ بارش ہو رہی ہے۔ ایک فٹ کا discharge ہے، لیکن وہاں دو فٹ کا پانی آ رہا ہے۔ اس کو re-design بھی کرنا ہے۔ حکومت اس پر بھی غور کرے گی۔ آپ نے 500 کروڑ روپئے کا ذکر کیا۔ Rs.500 crores is the initial support جو temporary restoration کے لئے ہے، وہ 500 کروڑ روپئے ہے۔ جب بھی جتنی ضرورت ہو Government is ready to add it. اس میں اس کو شامل کر کے اچھا کر لیں گے۔

అలాగే సభ్యులు శ్రీ సండ్ర వెంకటవీరయ్యగారు భద్రాచలం గురించి తమ డీప్ కన్‌సర్న్ వ్యక్తం చేశారు. పోలవరం ముంపు సమస్య పరిష్కారం కావాలి, అది ఇంటర్ స్టేట్ సమస్య అని చెప్పారు. దాన్ని సెటిల్ చేసుకోవడం కొరకు ఇటు మనము, అటు వాళ్లు కరకట్టని నిర్మించడం గురించి మాట్లాడుతూ, సమన్వయంతో త్వరగా సెటిల్ చేసుకోవాలని కోరారు. మన ముఖ్యమంత్రిగారు కూడా ఇరిగేషన్ శాఖ అధికారులకు మొన్ననే ఆదేశాలిచ్చారు. త్వరలోనే ఇంటర్ స్టేట్ సొల్యూషన్ ఎవాల్వ్ చేసుకుని, భద్రాచలం సమస్యని once for allగా క్లోజ్ చెయ్యాలని చెప్పారు. గౌరవ రవాణా శాఖా మంత్రి అజయ్‌కుమార్‌గారు కూడా మున్నేరు వాగు సమస్య గురించి చెబుతూ, అక్కడ సెటిలయిన ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. అక్కడ కూడా కరకట్టలు కావాలని మొన్ననే ముఖ్యమంత్రిగారిని అడిగినారు. అయితే కరకట్టలు కావాలా లేక రిటైనింగ్ వాల్స్ కావాలా ఏం చేయాలో పరిశీలించవలసిందిగా ముఖ్యమంత్రిగారు అధికారులను ఆదేశించారు. రిపోర్టు తెప్పించి, పరిశీలించే పని జరుగుతున్నది.

అలాగే రఘునందన్‌రావుగారు మాట్లాడుతూ, Disaster Management కొరకు ఒక కమిటీ వేయాలని చెప్పినారు. వారి సూచనని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోతాము. It is also a good suggestion. అలాగే వారు వరదల్లో చనిపోయిన వారికి ఇరవై లక్షల రూపాయలు ఇవ్వాలని చెప్పారు. గత సంవత్సరం ప్రకటించిన పరిహారం అందరికీ అందలేదని చెప్పారు. ఇప్పుడే దానికి సమాధానం చెప్పాను. రూ.450 కోట్లకిగాను రూ.150 కోట్లు విడుదల చేశాము, ఇంకా రూ.300 కోట్లు ప్రాసెస్‌లో ఉన్నాయి. అవి కూడా తొందరగానే విడుదల చేస్తాము. వారు ఫసల్ బీమా గురించి కూడా చెప్పడం జరిగింది. చెరువుల గురించి కూడా వారు ప్రస్తావించారు. వరంగల్ టౌన్ గురించి కూడా వారు బాధను వ్యక్తం చేశారు. మా మంత్రివర్యులు కూడా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చారు. గౌరవ శాసన సభ్యులందరూ కూడా దీనిని కేటీఆర్‌గారి దృష్టికి తీసుకువచ్చారు. దాని పట్ల కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తుంది. అలాగే వారు చనాకా-కొరాట గురించి చెప్పారు. అది కూడా నోట్ చేసుకున్నాము. అధికారులకు తగు ఆదేశాలిస్తాము.

వారు డబ్బుల విషయం గురించి చెప్పారు. అక్కడ నేను కొంత విభేదించవలసి వస్తుంది. ఎందుకంటే సెంట్రల్ టీం వచ్చింది. కూర్చున్నారు, మాట్లాడారు, వెళ్లారు. ఇలా చాలాసార్లు జరుగుతున్నది. నేను రాష్ట్రప్రయోజనాల గురించి మాట్లాడుతున్నాను తప్ప, ఎవరినీ విమర్శించాలని కాదు. తెలంగాణ పట్ల చాలా వివక్ష జరుగుతున్నది. ఈ సెంట్రల్ టీంలు వస్తున్నయి, పోతున్నయి, కాని మనకు మాత్రం ఏమీ ఇవ్వడం లేదు. ఏమన్నా అంటే మొన్న కిషన్ రెడ్డిగారు అంటారు ఎనిమిది వందల కోట్లు తొమ్మిది వందల కోట్లు ఎస్ఆర్డిపి డబ్బులు ఉన్నయి, అని వాడటం లేదు అని. తప్పకుండా వాడతాము, ఎందుకు వాడం? కాని ఈ ఎస్ఆర్డిపి డబ్బులు ఏవైతే ఉన్నాయో, దానికి చాలా నిబంధనలుంటాయి. వాడుకోవడానికి చాలా ఇబ్బంది. ప్రతి దానికి నిబంధనలే. ఉదాహరణకి చెప్పాలంటే మొన్న హైదరాబాద్‌లో వరదలు వచ్చాయి. అయితే వారి నిబంధనల ప్రకారం ఒక కుటుంబానికి రూ.1800 నుండి రూ.3800 కంటే ఎక్కువ ఇవ్వలేము. జరిగిన నష్టాన్ని బట్టి. ఎంత నష్టం అన్నా జరగనీ, రూ.3800 కంటే ఎక్కువ ఇవ్వలేము. ఎస్ఆర్డిపి నిబంధనల ప్రకారం. ముఖ్యమంత్రిగారేమో పదివేల రూపాయలు ఇచ్చినారు అధ్యక్షా. రూ.650 కోట్లు ముఖ్యమంత్రిగారు స్టేట్ ఫండ్స్ నుండి హైదరాబాద్ వరదల సందర్భంగా ఖర్చుపెట్టినారు. ఎస్ఆర్డిపి నుండి ఎక్కువగా ఖర్చు పెట్టుకోలేకపోయినాము. అది ఇబ్బంది.

అలాగే క్రాప్ కింద రూ.3,400 ఉంటే దానిని ఈ మధ్యే రూ.4,800కి పెంచారు. కరోనా సమయంలో కూడా మనం ఎస్ఆర్డిపి డబ్బు వాడుకున్నాము అంటే వాళ్లు అనుమతించింది రూ.300 కోట్లు మాత్రమే. ఏవో నిబంధనలు. కాని కరోనా సమయంలో రాష్ట్రప్రభుత్వం ఖర్చు పెట్టింది not less than Rs.10,000 crores.

3.40 మ. అంటే విపత్కాల పరిస్థితులల్లో ఆపదలువచ్చినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు కేంద్రంవైపు చూడకుండా ..... అంటే నిధులు ఇవ్వమని అడగడం మన బాధ్యత అడుగుతున్నాము, కేంద్రం నుంచి నిధులు వచ్చినా రాకున్నా పేద ప్రజలను, రైతులను ఆదుకునే వ్యక్తి కేసీఆర్ గారని ఈ సందర్భంగా సభ్యులందరికి మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఇవే ఉదంతాలు. మన ప్రభుత్వం నుంచి లెటర్ రాస్తాము. కమిటీ వచ్చి మనం ఎస్టిమేట్ ఇచ్చిన తర్వాత వాళ్లు వెళ్లిపోతారు కానీ నిధులు మాత్రం రావు. For instance 2016వ సంవత్సరం సెప్టెంబర్ నెలలో వర్షాలు బాగా వచ్చాయి. మనం రూ.3851కోట్లు కావాలని రిపోర్టు సెంట్రల్ కమిటీకి ఇచ్చాము. జీరో ఒక్క రూపాయి కూడా రాలేదు. మనం రిపోర్టు ఇచ్చాము. ఇటీవల కేంద్రమంత్రిగారు బయట మాట్లాడుతూ, రూ.900కోట్లు ఉన్నాయి మీరు రిపోర్టు ఇవ్వడం లేదు , ఇస్తే మేము తెస్తామన్నారు. మేము రిపోర్టు ఇచ్చాము. 2016వ సంవత్సరం సెప్టెంబర్ నెలలో రూ.3851కోట్లు కావాలని చెబితే ఒక్కరూపాయి కూడా రాలేదు. ఇంతకుముందు చెప్పినట్లు 2020వ సంవత్సరంలో హైదరాబాద్‌లో వరదలు వచ్చినప్పుడు రూ.5000కోట్లు నష్టం వాటిల్లింది రూ.1350కోట్లు ఇవ్వమని అడిగారు. అందులో కూడా సున్నా ఒక్క రూపాయి కూడా రాలేదు. ఇంకా దీనికి పుండు మీద కారం చల్లినట్లు NDRF (National Disaster Response Fund) దానికి నిబంధనలు ఉండవు. చాలా ఈజీగా దాని నుంచి ఖర్చు పెట్టుకోవచ్చు. SDRF కి నిబంధనలు ఉన్నందున మనకు డబ్బులు ఇవ్వడం లేదు. NDRF నుంచి మాత్రం సున్నా, ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. కేంద్రప్రభుత్వ వైఖరి ఈ విధంగా ఉన్నది. పార్లమెంట్‌లో 2022, జులై19వ తేదీనాడు కేంద్రహోమ్‌శాఖా సహాయమంత్రి నిత్యానంద్‌రాయ్ వారు స్వయంగా వెల్లడించిన మాట ఏమంటే 2018-19నుంచి 2021-22వరకు దేశంలో రాష్ట్రాలకు విపత్తు సహాయం క్రింద కేంద్ర ప్రభుత్వం రూ.44,219కోట్లు విడుదల చేసింది. తెలంగాణకు మాత్రం సున్నా. NDRF క్రింద అన్ని రాష్ట్రాలకు రూ.44,219కోట్లు విడుదల చేస్తే, మన తెలంగాణ రాష్ట్రానికి మాత్రం సున్నా. అంటే మన దగ్గర SDRF నిధులు పెడతారు, దానికి నిబంధనలు ఉన్నందున మనం వాడుకోలేము. నిబంధనలు సరళంగా ఉండే NDRF నిధులు మాత్రం వేరే రాష్ట్రాలకు ఇస్తారు, మనకు ఇవ్వరు.

ఇది కేంద్ర వివక్ష. అందుకే గుజరాత్‌లో వర్షం పడితే, ప్రధానమంత్రిగారికి ఢిల్లీలో సర్ది అవుతుందనే ఒక జోక్ ఉంది. సర్ది అంటే జలుబు. గుజరాత్ నుంచి ఢిల్లీకి వరదల రిపోర్టులు కూడా పోకముందే అడ్వాన్స్ పైసలు అనౌన్స్ చేస్తారు. ఇంకా మీకు గమత్తు జోక్ చెబుతాను. NDRF (National Disaster Response Fund) నిధులకు సంబంధించి 2015-16 నుంచి 2023-24 దాకా ఏ రాష్ట్రానికి ఎంత ఇచ్చారనే లిస్టు నా దగ్గర ఉంది. ఈ కేంద్రప్రభుత్వ వైఖరి వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఎంత అన్యాయం జరుగుతుందనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరుతున్నాను. మహారాష్ట్రరాష్ట్రానికి ఎనిమిది సంవత్సరాలల్లో NDRF నిధులు రూ.12,572కోట్లు ఇచ్చారు. అక్కడ ఎవరి ప్రభుత్వం ఉన్నదంటే బిజేపీ ప్రభుత్వమే, కర్ణాటక రాష్ట్రానికి రూ.12,271కోట్లు, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి రూ. 6,916కోట్లు, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి రూ.4,644కోట్లు, తెలంగాణ రాష్ట్రానికి రూ.854కోట్లు మొత్తం తొమ్మిది, పది సంవత్సరాలలో ఇచ్చారనే ఆఫీషియల్ రికార్డులో ఉన్న విషయాన్ని చెబుతున్నాను. అందుకే బిజేపీ కేంద్రప్రభుత్వ వైఖరిని తెలంగాణ ప్రజలు గమనించాల్సిన అవసరం ఉన్నది.

కాంగ్రెస్ పార్టీ వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేశారనే విషయాన్ని ఇందాక చెప్పాను, అది కూడా గమనించాల్సిన అవసరం తెలంగాణ ప్రజలకు ఉన్నది. ఈ రెండు పార్టీలు కూడా తెలంగాణ ప్రజల క్షేమం కోరే పార్టీలు కావు, తెలంగాణ రైతుల క్షేమం కోరే పార్టీలు కావు, కాంగ్రెస్‌పార్టీ వాళ్లేమో రైతులకు మూడు గంటల కరెంటు అంటారు. బిజేపీ పార్టీవాళ్లేమో మోటర్ల దగ్గర మీటర్లు పెడతామంటారు. ఈ విధంగా వాళ్ల వైఖ రి ఉన్నది. నిధులు ఇవ్వకుండా ఉల్టా మా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇస్తున్నందుకు కాళ్లల్లో కట్టెపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రైతులకు వాళ్లు నిధులు ఇవ్వరు, NDRF నిధులు ఇవ్వరు కానీ గ్యాస్ సిలిండర్ ధర మాత్రం పెంచుతారు. పెట్రోలు ధర పెంచుతారు, డీజల్ ధర పెంచుతారు, రైతులు పేద ప్రజల మీద నడ్డివిరిగిపోయేంత అధికారభారం మోపుతారు. కానీ, మనం వర్షాలతో, వరదలతో ఇబ్బందిపడుతున్నప్పుడు మాత్రం నిబంధనలు సరళంగా ఉండే NDRF నిధులు మాత్రం ఇవ్వరు. SDRF నిధులు పెట్టి అవి దేనికి వాడుకోలేని నిధులు పెట్టి ప్రజలను మోసం చేసే వ్యాఖ్యలు బయట చేస్తున్నారు. దయచేసి మీ ద్వారా గౌరవసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనించాలని కోరుతున్నాను. చివరకు ఏది ఏమైనా సరే మొత్తం పక్కా వివరాలు అందిన తర్వాత ఇప్పటికే రిస్టోరేషన్ పనులన్నీ జరుగుతున్నాయి. ఎక్కడికక్కడ రోడ్ల మరమత్తులు, చెరువుకట్టల మరమత్తులు జరుగుతున్నాయి. మొత్తం పక్కా వివరాలు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారు తగు నిర్ణయం తీసుకుంటారు. ఎవ్వరు కూడా భయపడాల్సిన పని లేదని మీ ద్వారా తెలంగాణ రాష్ట్రప్రజలకు, గౌరవ సభ్యులకు మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ, జై కేసీఆర్.

శ్రీ ఎమ్.రఘునందన్‌రావు:- అధ్యక్షా, ఒక్కలైన్ చెప్పి ముగిస్తాను. NDRF, SDRF కి సంబంధించి గౌరవ మంత్రిగారు చెప్పిన గణాంకాలు పూర్తిగా అవాస్తవాలు, సత్యదూరాలు. నేను ప్రభుత్వ వెబ్‌సైట్ నుంచి వివరాలు తీసుకొచ్చాను. 2014-2015వ సంవత్సరంలో NDRF క్రింద రూ.172.41కోట్లు భారతప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది. ఇందాక మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పిన 2016-17 సెప్టెంబర్‌లో వచ్చిన వరదలకు రూ.544.16కోట్లు కేంద్రప్రభుత్వం ఇచ్చింది.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా , వారు సభను మిస్‌లీడ్ చేస్తున్నారు. ఏమి ఇవ్వలేదు. నేను మన ప్రభుత్వ రికార్డ్‌ని తీసుకొచ్చాను. మనకు ఎప్పడెప్పుడు ఏ నిధులిచ్చారనే మన ప్రభుత్వ రికార్డ్ తీసుకొచ్చాను. ఇస్తామని చెప్పి మీ దగ్గర SDRF డబ్బులు ఉన్నాయి కదా అందులో నుంచి వాడుకోండని చెప్పారు. ఇది వాళ్లు చేస్తున్న పని అంతా మోసం, ఏమీ ఇవ్వలేదు. ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ..... నిన్న కేంద్రమంత్రిగారు కూడా అన్నారు కదా, మీ దగ్గర రూ.900కోట్లు ఉన్నాయి కదా అవి వాడుకోండి. అవి వాడుదామంటే సవాలక్ష నిబంధనలు ఉంటాయి. దయచేసి

మిస్‌లీడ్ చేసే విధంగా మాట్లాడకండీ. నిధులు ఏమీ ఇవ్వలేదు, మా దగ్గర రికార్డ్ ఉన్నది.

శ్రీ ఎమ్.రఘునందన్‌రావు (మైకు లేకుండా):- అధ్యక్షా, భారతప్రభుత్వ వెబ్‌సైట్‌లో నుంచి తీసిన గణాంకాలనే నేను చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఆ వివరాలను పంపించండి.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :-అధ్యక్షా, గౌరవ మంత్రిగారికి మేము ఒక సూచన చేశాము. మానేరు నది అటు గోదావరి నది ఒడ్డున కరకట్టల నిర్మాణం విషయంలో ఒక సూచన చేశాము. Multiutility కరకట్టలు పూర్తి స్థాయిలో నిర్మాణం చేస్తే అంటే ఇప్పటివరకు కట్టిన బ్యారేజ్‌లకు, చెక్‌డ్యామ్‌లకు సంబంధించి తప్పకుండా పెద్దఎత్తున ఉపయోగకరంగా ఉంటుందని మా ఆలోచన. మేము చేసిన ఆ సూచన విషయంలో మంత్రిగారు మాట్లాడలేదు. రాష్ట్రంలో చాలా చెరువులు గత సంవత్సరం తెగిపోయాయి. అనేక సందర్భాలల్లో శాసనసభ దృష్టికి, గౌరవ మంత్రిగారి దృష్టికి అదే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాము. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశం ఇంకా పెండింగ్ పెట్టడం వల్ల ఈ చెరువులకు సంబంధించి మా దగ్గర ఉన్న గూడూరు, వీరాపూర్, రుద్రారం సంబంధించన ప్రధానమైన చెరువులలో నీటి నిలువ లేకుండా పోతున్నది. వెనువెంటనే చేపట్టాలని అనేక సందర్భాలలో కోరాము. ఇప్పటికైనా ఈ సందర్భంలో దానికి ప్రత్యేకమైన దృష్టితో చెరువులతోపాటు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

3.50 మ. Partially damaged houses ఏవైతే ఉన్నాయో వాటికి ఇమ్మీడియెట్ రిలీఫ్ ఏమి ఇస్తున్నారు? వాటికి సంబంధించి ప్రభుత్వం నుంచి స్పష్టత రాలేదు. మేము ఏమంటున్నామంటే, ఇప్పటికే పూర్తి స్థాయిలో అంచనా వేసేది ఉండే, వారం రోజులు అవుతోంది. ఎదురు చూస్తున్నాం. ప్రభుత్వం అక్కడ ఏదైనా చేస్తుందేమోనని ప్రజలు ఎదురు చూస్తున్న తరుణంలో కొన్ని సందర్భాలలో ఇండివిజ్యువల్స్ చేశారు. ఆ ప్రాంతానికి సంబంధించి అక్కడి ప్రతినిధులు చేసి ఉండొచ్చు. కాని ప్రభుత్వం నుంచి సహకారం అందలేదు, అందే విధంగా కార్యాచరణ తీసుకుపోవాలని మేము కోరుతున్నాం. మున్సిపల్ ప్రాంతానికి వచ్చేసరికి గ్రేటర్ హైదరాబాద్‌కి సంబంధించి SNDP(Strategic Nala Development Programme)కి సంబంధించిన కొన్ని అంశాలు మీరు చెప్పడం జరిగింది. వెనువెంటనే ఆ కార్యాచరణ తీసుకొని చేయవలసిందిగా నేను ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

రెండవ అంశం, 2009 సంవత్సరం నుంచి 2014 సంవత్సరం వరకు వారు చెప్పిన లెక్కల్లో ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో మొత్తం పూర్తి స్థాయిలో అమలు జరగలేదు. ఇప్పుడు కూడా రైతుల దగ్గరికి వెళ్లి కనుక్కోండి. అంతకుముందు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఉన్నాం, ఆఖరు రెండు సంవత్సరాలు వచ్చే వరకు మేము కేంద్ర ప్రభుత్వానికి పంపించింది తిరిగి వచ్చే క్రమంలో మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి మీకు ఆ అవకాశం దొరికిందని మనవి చేస్తూ, వాళ్లే ఏదో ఇచ్చినట్లు చెబుతున్నది సత్యదూరమైన మాట అధ్యక్షా.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- సార్, వారు ఇప్పుడు మానేరు, గోదావరి కరకట్టల గురించి చెప్పారు. మేము పంపిస్తాం, టెక్నికల్ రిపోర్టు తెప్పించుకుంటాం. ముఖ్యమంత్రి గారు తగు నిర్ణయం తీసుకుంటారు. వారి నియోజకవర్గంలోని చిన్న కాళేశ్వరం దగ్గర కొన్ని చెరువుల గురించి చెప్పారు. తప్పకుండా ఇమ్మీడియెట్‌గా ఇరిగేషన్ అధికారులను ఆదేశిస్తాం. మీరు చెరువుల పేర్ల వివరాలను దయచేసి పంపించండి. ఇమ్మీడియెట్‌గా చెరువుల దగ్గరకి పంపిస్తాం. అలాగే మున్సిపాలిటీకి సంబంధించిన విషయాలను చెప్పాను. ఎందుకు సార్ మళ్లీ వారు గెలుక్కోవడం? వాళ్లు ఇవ్వలేదు మనం ఇచ్చినాం సార్. మీరే ఇచ్చారు సార్. పోని వాళ్ల మాటనే అనుకుందాం. నేను 2009 నుంచి 2014 వరకు అని చెప్పాను. వాళ్లు ఏమన్నారు, 2 సంవత్సరాలు మేము ఇవ్వలేదు పైకి పంపించాం, రాలేదన్నారు. వారేమో 2 సంవత్సరాలు పైకి

పంపిస్తారు, రాదు. నిన్న కాగానే, ఇవ్వాళే ఇవ్వమంటారు సార్. ఏంది సార్ ఈ అన్యాయం? ప్రజలు గమనించరా? ప్రజలు ఆలోచించరా సార్? ఉన్న విషయం అది. వాళ్లు ఇవ్వలేదు, రూ.800 కోట్లు మీరు ఇచ్చారు, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలిస్తే, మంత్రి వర్యులుగా మీరే జి.ఓ.లు ఇచ్చారు, అది మీకు కూడా తెలుసు. కాబట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం దయచేసి చేయకండి. మీ చెరువులు మంచిగా చేయిస్తాం. ఇమ్మీడియెట్‌గా అధికారులను పంపిస్తామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్(హుజూరాబాద్) :- సార్, మంత్రి గారికి ఒక చిన్న సూచన. పొద్దున మేములవాడ ఎమ్మెల్యే రమేష్ గారు చాలా మంచి పాయింట్ లేవనెత్తారు. ప్రభుత్వం గొప్ప సంకల్పంతో గ్రౌండ్ వాటర్ పెరగాలనే కాన్సెప్ట్‌తో వాగుల మీద చెక్‌డ్యామ్‌లు ప్రోగ్రామ్ మీకు తెలుసు. తమరికి గుర్తు చేసే అంశం ఏమిటంటే, గతంలో కూడా ఈ నాట్ల పేరిట మనం కట్టుకునేది. కుడి వైపు, ఎడమ వైపు తప్పకుండా కాలువలు ఉండి పొలాలకు నీళ్లు పారించుకునేది. కాని ఈసారి పెర్కోలేషన్ కోసమని చెప్పిన మాట వాస్తవం. అయితే మనం కొద్దిగా ఎక్కువ నీళ్లు ఆగాలనే ఉద్దేశ్యంతో 6 ఫీట్ల నుంచి మొదలు పెట్టి 12 ఫీట్లకు పెట్టుకున్నాం. దానివల్ల ఏమవుతుందంటే, మొత్తం ఇసుక వచ్చి ఇక్కడ ఆగడం వల్ల నీళ్లు దానిపైన పోయే పరిస్థితి వచ్చినప్పుడు ఎక్కువగా పరుచుకొని పోతుంది కాబట్టి, దానికేమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం తప్పకుండా ఆలోచించే అక్కరున్నది. ఎందుకంటే, అది మనం కట్టినప్పుడు ఊహించలేక పోయాం. దీని ఎక్స్‌పీరియెన్స్ ఏందో అర్థమైంది కాబట్టి అదొక్కటి చేసి పెట్టండి.

రెండవ మాట ఏమిటంటే, చాలా గ్రామాల్లో వరదల వల్ల పశువులు కూడా కొట్టుకుపోయాయి. ఒక్కొక్క బర్రె విలువ 80 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు ఉంటుందని మనకు తెలుసు కాబట్టి ఆ పశు సంపద విషయంలో రిపోర్ట్ వచ్చిన తర్వాత వారికి కొద్దిగా సాయం చేస్తే, వాటి మీదనే బతికే కుటుంబాలకు కొద్దిగా ఆసరయ్యే ఆస్కారముంటుంది. మూడవది ఏమిటంటే, 419 ఇళ్లు పూర్తిగా కొట్టుకు పోయాయని చెప్పారు. వాళ్లకు రూ.3.00 లక్షలు ఇస్తారా, రూ.5.00 లక్షలు ఇస్తారా ఒకటి. నాల్గవది ఈ పాక్షికంగా నష్ట పోయిన వాళ్లకు ఎంత ఇస్తే వారికి ఆసరా ఉంటుందనేది మరొకటి. మనందరికీ తెలుసు. వర్షాల వలన వరదలు వచ్చి షాపులు మునిగిపోవడం వలన వారు కట్టు బట్టలతో బయటికి వచ్చారు. చాలా కొట్టుకు పోయాయి కాబట్టి కనీసం వారికి ఏదైనా ఆసరా కల్పించినట్లయితే వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండే ఆస్కారముంటుంది. మేము ఊర్లోకి వెళ్లినప్పుడు చూస్తే, మనిషి చనిపోతే ఎలా ఏడుస్తారో, అలా మీద పడి ఏడుస్తున్నారు కాబట్టి ఇంత పెద్ద వ్యవస్థలో ఆ కుటుంబాలను ఆదుకోవడమనేది ఒక మంచి సంకేతంగా పోయే ఆస్కారముంటుంది. పాజిటివ్‌గా ఆలోచన చేసి, వారికి సహాయ, సహకారాలు అందించాలని తమరిని కోరుతున్నాను.



کریم نگر یا نظام آباد یا حیدرآباد وغیرہ میں ہوا، جہاں جہاں پر بھی نقصان ہوا آپ نے دیکھا ہوگا کہ شہر حیدرآباد کے علاقے چندرائن گٹہ، کاروان اور بہادر پورہ وغیرہ میں کئی گھروں میں بارش کا پانی داخل ہو گیا۔ حکومت کی جانب سے ان کی امداد کرنے کی کافی ضرورت ہے۔ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں۔ آٹھ دن پہلے عثمان ساگر اور حمایت ساگر کے دروازوں کو کھولا گیا تھا۔ جب ان دروازوں کو کھولا جاتا ہے تو پانی موسیٰ ندی اور مُسی ندی میں آتا ہے۔ جیسا کہ ہمارے فلور لیڈر بتا رہے تھے، ان ندیوں کو کچھ خاص طور سے توڑنے کی ضرورت ہے کیونکہ ان میں کافی مقدار میں silt جمع ہو چکی ہے۔ ان ندیوں میں جتنا بھی پانی بہہ رہا ہے، وہ پورا storm sewage water کا پانی بہہ رہا ہے۔ اس لئے ان کو کچھ خاص طور سے توڑنے کی ضرورت ہے۔

శ్రీమతి డి. అనసూయ(ములుగు):- ధన్యవాదాలు సార్. మొన్న రాష్ట్రంలో కురిసిన వర్షాల వలన ములుగు నియోజకవర్గంలో దాదాపుగా 15 మంది చనిపోయారు. కాని రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఎంత లెక్క ఉన్నదో తెలియదు. కొండాయి అనే గ్రామంలో ఏడుగురు ముస్లింలు, ఒక ఆదివాసి కుటుంబం, అదేవిధంగా లక్ష్మీదేవిపేటలో పడిన వర్షపాతానికి అక్కడ దళిత కుటుంబంలో ముగ్గురు కొట్టుకొని పోయారు, వారి బాడీలు ఇంకా దొరకనటువంటి పరిస్థితి ఉంది. గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్టునగర్‌లో ఒక ముస్లిం కుటుంబం, మొత్తంగా పది మంది ముస్లింలు, ఇద్దరు ఆదివాసీలు, దళిత కుటుంబంలో ఒకరు. వాళ్లు వరదల్లో కొట్టుకు పోయి చనిపోయారు. కట్టుబట్టలతో మిగిలిన వారు ఉన్నారు. వారి జీవనం ఎట్లా జరగాలి? ప్రభుత్వం నుంచి తక్షణ సహాయం ఇంత వరకు అందలేదు. అదేకాకుండా జంపన్నవాగు వెంబడి ఈ వరద ఉధృతికి దాదాపుగా 14, 15 గ్రామాలలోని పొలాలు మొత్తం కొట్టుకు పోయాయి. అంటే పొలాలు కాకుండా అక్కడ ఇసుక మేటలు పెట్టడంతో పాటు మొత్తం రాళ్లు తేలిన పరిస్థితి ఉన్నది. వాటిని ఎట్లా చదును చేసుకోవాలి? కాబట్టి రైతులకు ఒక భరోసా కల్పించాలి. అలాగే గొర్రెలు, బర్రెలు అన్నీ కూడా కొట్టుకు పోయాయి. మేడారం జాతర దగ్గర రోడ్డు వెంబడి చిన్న చిన్న దుకాణాలు పెట్టుకున్న వ్యాపారస్తులందరూ సర్వస్వం కోల్పోయారు. నేను రాజకీయాలు ఏమి మాట్లాడటం లేదు. అదేవిధంగా పశు సంపద గాని, పంట నష్టం గాని, చనిపోయిన మనుషులు గాని, ఇండ్లు కోల్పోయిన వాళ్లకు గాని తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందని ఎంతో ఆవేదనతో, ఆశతో అక్కడి ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వారం రోజులైంది.

4.00 మ. ఇప్పటివరకు ఇంకా కేసీఆర్‌గారు వచ్చిన తర్వాత చెబుతారంటే దీన్ని అంతా కేటీఆర్‌గారు ఈ రెండు మూడు రోజులు మానిటరింగ్ చేశారు. ఆ ప్రకటన మీరు చేయాల్సి ఉండేది. ఎంత సేపు అవి పాతవని అంటున్నారు. గతంలో ఎప్పుడు పడనంత వర్షం పడిందని మీరే అంటున్నారు. గతంలో ఇచ్చిన నష్టపరిహారానికి అప్పుడున్న ధరలకు ఇప్పుడున్న నష్టాన్ని మీరు అంచనావేసుకొని ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి దయచేసి మా ప్రజల తరపున కోరుతున్నాను. ఆ ప్రజలందరూ పునరావాస కేంద్రాలలో ఉన్నారు. మళ్లీ వెళ్లి వాళ్లఇండ్లల్లో ఉండాలంటే ఆ ఇండ్లల్లో పాములు,తేళ్లు వాగుల వంకల వెంబడి ఉన్నాయి. ఆల్‌రెడీ సుమారు ముగ్గురికి పాములు కూడా కుట్టాయి. ఆ ప్రజలను లోతట్టు ప్రాంతాల నుంచి ఎత్తైన ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఉన్నది. గతంలో ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు కూడా చెప్పాము. కానీ, అక్కడ మాకు ఫారెస్ట్‌అధికారులకు ఎప్పుడూ యుద్ధం జరుగుతూనే ఉంటుంది. దయచేసి ఒక జి.ఓను ఇచ్చి కలెక్టర్లకు స్పష్టత ఇవ్వాలి. ముంపు ప్రాంతాల గోదావరి, జంపన్నవాగు పరిసరాల్లో ఏవరైతే ఉన్నారో వారికి ఒక స్పెషల్ ప్యాకేజీ క్రింద ఇండ్ల స్థలాలు వాటితోపాటు ఇండ్ల నిర్మాణానికి ఒక స్పెషల్ జి.ఓ.ను లేదా ఆర్డర్ ఇస్తారా ఏ విధంగా చేస్తారో చెప్పాలి. కొండాయిలో ఇప్పుడు బ్రిడ్జీ మొత్తం కూలిపోయినందున, ఆ తీగల వంతెన ఐరన్‌తో లేక ఏదోవిధంగా తాత్కాలికంగా ఏర్పాటు చేయాలి. ఆర్ అండ్ బి మంత్రిగారే ఈ విషయాన్ని చూస్తున్నారు. అక్కడ కూడా రోడ్ మంజూరు చేశారు. కానీ ఫారెస్ట్‌వాళ్లు ఐదేళ్ల నుంచి చేయనివ్వడం లేదు. అదేవిధంగా ఎలిసెట్టిపల్లె చుట్టూ వరదలు వస్తే మాకు తప్పకుండా

హెలికాప్టర్స్ కావాల్సిందే, ప్రభుత్వం ముందే రెడ్ అలర్ట్ ప్రకటించింది. వర్షపాతం ఎంత నమోదయిందో మాకు తెలియదు. మీకు తెలుసు కాబట్టి మీరు ముందే అధికారులను అలర్ట్ చేయాల్సిఉండేది. కానీ చేయకపోవడం మూలంగా నేడు 15మంది చనిపోవడం జరిగింది. దయచేసి మా ప్రజలను ఆదుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీమతి అజ్మీర రేఖ(ఖానాపూర్) :- అధ్యక్షా, మీరందరికి తెలుసు, ఇటీవల కడెం డ్యామ్‌లో నాలుగు గేట్లు రిపేర్ కాలేదు. దాదాపు మూడు లక్షల పైచిలుకు క్యూసెక్కుల నీరు రావడం జరిగింది. గత సంవత్సరం కూడా చాలా ఇబ్బంది పడ్డాము. దయచేసి ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఆ గేట్లు రిపేర్ చేసి మరిన్ని గేట్లు పెంచితే బాగుంటుంది. వాస్తవంగా ఇబ్బందిపడుతున్నాము. ప్రశాంతన్న కచ్చితంగా ముఖ్యమంత్రిగారికి చెప్పి వెంటనే గేట్లు రిపేరు చేయడం, గేట్లను పెంచడం చేయాలని కోరుతున్నాను. ఇతర పార్టీ సభ్యులు కూడా ఈ అంశం గురించి మాట్లాడినందుకు ధన్యవాదాలు. ఇప్పుడు బిజేపీ పార్టీ సభ్యులు కూడా సెంట్రల్ నుంచి ఫండ్ ఇప్పిస్తామని అన్నారు. కచ్చితంగా నిధులు ఇప్పించి మా ఎస్‌టి నియోజకవర్గాన్ని కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ బాల్క సుమన్(చెన్నూరు) :- అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని రెండు,మూడు క్లారిఫికేషన్లు అడగదలచుకున్నాను. ఇటీవల కురిసిన విపరీతమైన వర్షాల వల్ల మా చెన్నూరు నియోజకవర్గంలో కొంత ఇబ్బంది జరిగింది. ముఖ్యంగా చెన్నూరు మండలంలో సుందరశాల, పొక్కూరు, నర్సక్కపేట, చెన్నూరు పట్టణం అక్కెపల్లి, చింతలపల్లి,నాగపూరు, బీరవెల్లి, సోమనపల్లి, కోటపల్లి మండలంలో దేవులవాడ, పారుపల్లి, లింగన్నపేట, ఆల్‌గామా, వెంచపల్లి, రాంపూర్, కొల్లూరు, సూపాక, అన్నారం, అర్జున్‌గుట్ట, రాపన్‌పల్లి, బొరంపల్లి, ఎదులబందం, పుల్లగాం, సిర్సా, జయపూర్ మండలంలో నాలుగు గ్రామాలు వేలాల,శివారం, పౌనూరు కిస్తాపూర్‌లో కొంత నష్టం జరిగింది. తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు రూ.500కోట్లు తక్షణ సహాయం క్రింద అందించారు. ఇంకా పైనల్ అసెస్‌మెంట్ చేసి రిపోర్టు ఇవ్వమని సి.ఎస్.గారు కలెక్టర్లను ఆదేశించారని కేబినేట్ సమావేశం తర్వాత తెలిసింది. మా గ్రామాల రైతాంగాన్ని ప్రజలను ఆదుకోవాలని నేను కోరుతున్నాను. మరో ముఖ్యమైన విషయమేమంటే, చెన్నూరు నియోజకవర్గం కొంత వాగులన్నీ ప్రాణహిత గోదావరి వైపు ఉంటుంది. వాగులన్నీ ఈస్ట్ ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఉంటుంది. అంటే ముఖ్యంగా మంచిర్యాలకు సంబంధించిన వాగులన్నీ ప్రాణహిత గోదావరి వైపు వస్తుంటాయి. మా దగ్గర ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి ఆశీర్వాదంతో మంత్రుల సహకారంతో గత తొమ్మిదిన్నర సంవత్సరాలల్లో చాలా బ్రిడ్జ్‌లు కట్టుకున్నాము. ఇంకా పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ పరిధిలో వాగులపైన 19 బ్రిడ్జ్‌లున్నాయి. ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ పరిధిలో ఏడు బ్రిడ్జ్‌లున్నాయి. నేను మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను ఇప్పటికే నేను చాలా సార్లు రెప్రజెంటేషన్లు ఇచ్చాను. ప్రతి సారి వర్షాకాలం వాగులు పొంగడం వల్ల మా ప్రజానికం ఇబ్బందులుపడుతున్నారు. ఈ బ్రిడ్జ్‌లకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని నేను తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇతర పార్టీలకు సంబంధించిన శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రాజెక్టులు, చెక్‌డ్యామ్‌లు కట్టడం వల్లనే ఏదో ఇబ్బంది జరుగుతుందని, మునుగుతున్నాయని లేని ప్రయత్నాలు చేస్తున్నారు. ఏదో అపోహలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. నేను ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు మీద వ్యతిరేకంగా మాట్లాడినటువంటి వాళ్లకు ఒక్క విషయం గుర్తు చేస్తున్నాను. అక్కడ మా నియోజకవర్గం ఉన్నది. ఆ ప్రాంతమంతా మా రైతాంగం ఉంటారు కాబట్టి తమరి ద్వారా సదరు సభ్యులకు నేను తెలియజేస్తున్నాను. మేడిగడ్డ దగ్గర గతంలో 1970-71, 1973-74, 1975-76, 1981-82, 1983-84, 1988-89, 1990-91, 1994-95, 2006-07, 2013-14 ఈ సంవత్సరాల్లో గోదావరి లేదా ప్రాణహితలో కాని

వరద వచ్చింది అప్పటికి కాళేశ్వరం ప్రాజెక్టు మనం కట్టలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు మనం 2016వ సంవత్సరంలో మొదలుపెట్టాము. కాళేశ్వరం ప్రాజెక్టు2019వ సంవత్సరంలో మనం పూర్తి చేసుకున్నాము. కానీ ప్రతిపక్ష సభ్యులు కావాలని మా ప్రాంత రైతాంగాన్ని రెచ్చగొట్టేవిధంగా మాట్లాడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే ఆ ప్రాంతంలో పంటపొలాలు మునుగుతున్నాయని అపోహలు సృష్టిస్తున్నారు. అదంతా తప్పని తమరి ద్వారా రైతాంగానికి తెలియజేస్తున్నాను. ఈ విషయంలో గౌరవ మంత్రిగారిని కూడా నేను కోరుతున్నాను. ఈ సభ ద్వారా ప్రభుత్వం కూడా ప్రతిపక్షాలు చేసే కుట్రలు, ప్రతిపక్షాలు ప్రజల మధ్య సృష్టించే అపోహలను క్లారిఫైచేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మొన్న కూడా గోదావరిలో ఆరు లక్షల క్యూసెక్ల వరద శ్రీపాదయల్లంపల్లి నుంచి దిగువకు వచ్చింది. ప్రాణహితలో లక్ష్మీబ్యారేజ్ దగ్గర సుమారు అయిదారు లక్షల క్యూసెక్ల వరద వచ్చింది. గోదావరిలో మూడున్నర లక్షల నుంచి నాలుగు లక్షల క్యూసెక్ల వరద వస్తేనే పొలాల వెంట పోదు, కానీ వరద ఎక్కువ రావడం వల్ల అక్కడ ఇబ్బంది జరిగింది. అయినా దాన్ని ఇదేదో ప్రభుత్వం చేసింది, కాళేశ్వరం కట్టడం వల్లనే ఈ విధంగా అయిందని ప్రతిపక్షాలు అపోహలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. దీన్ని కూడా సభ ద్వారా గౌరవ మంత్రిగారు ఆ ప్రాంత రైతాంగానికి మంచి వివరణ ఇవ్వాల్సిందిగా మీ ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ చెన్నమనేని రమేష్(వేములవాడ):- నేను ఉదయం మాట్లాడిన చెక్డ్యామ్ల గురించి గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు, బిజేపి పార్టీ సభ్యులు దాన్ని సమర్థిస్తూ మాట్లాడారు కానీ మొత్తానికి నేను చెప్పిన విషయాన్ని కొంత వరకు వక్రీకరించడం కూడా జరిగింది. వాళ్లు ప్రతిపక్షంలో కూర్చున్నారు కాబట్టి అప్పుడప్పుడు వక్రీకరిస్తుంటారు. దాన్ని నేను తప్పుపట్టడం లేదు. కానీ ఇద్దరు సభ్యులు నా పేరు తీసుకున్నారు కాబట్టి విషయం నేను చెప్పాలి. నా పేరు తీసుకున్నందుకు మీకు ధన్యవాదాలు. కరువుప్రాంతమైన రాజన్నసిరిసిల్ల జిల్లాలో వాస్తవంగా తెలంగాణ రాష్ట్రం రాకముందు యల్లంపల్లి ప్రాజెక్టు పూర్తికాలేదు. గ్రామాలన్నీ మునిగిపోయాయి. 14ముంపు గ్రామాలయ్యాయి కానీ ప్రాజెక్టును గత పాలకులు పూర్తి చేయలేదు. గౌరవ మంత్రిగారు హరీష్రావుగారు రెండువేల కోట్లరూపాయలు ఖర్చు పెట్టి యల్లంపల్లి నుంచి 2018వసంత్సరంలో మొట్టమొదటిసారి మాకు 55వేలఎకరాలకు నీళ్లు అందించడం జరిగింది. On the Record. అప్పటినుంచి మా దగ్గర మధ్యమానేరు కూడా నిండింది కాబట్టి అక్కడ 27 టిఎమ్సిల నీళ్లు ఉన్నాయి కాబట్టి భూగర్భజలాలు గొప్పగా పైకి వచ్చాయి. దాని కారణంగా అతివృష్టి త్వరగా వచ్చే ప్రమాదం ఏర్పడింది. గతంలో నీటిచుక్క లేదు. ఇప్పుడుపెద్దఎత్తున ప్రాజెక్టు పూర్తి అయి నీళ్లు వచ్చాయి. కాబట్టి దాని ద్వారా ఇప్పుడు నేను చెప్పిన ఉదాహరణ ..మా మూలవాగు మీద రూ.66కోట్లతో 12చెక్డ్యామ్లు కట్టడం జరిగింది. ఐదు సంవత్సరాలుగా ఆ చెక్డ్యామ్లు కట్టిన కారణంగా భూగర్భజలాలు పెరిగి అటు ఉన్న రైతులందరూ లాభపడ్డారు. దాన్ని ఇప్పటికి కూడా స్వాగతిస్తున్నాము. నేను ఉదయం చెప్పినప్పుడు కూడా చెక్డ్యామ్లకు వ్యతిరేకం కాదని చెప్పాను. ఇప్పుడు సినారియో మారింది. ఒకప్పుడు దుర్భిక్షప్రాంతం ఇప్పుడు అతివృష్టిత్వరగా వచ్చే ప్రాంతంగా మారింది. బోర్లు వేయడానికి బోరింగ్ మిషిన్లు ఇప్పుడు లేవు. మిషిన్లు దొరకడం లేదు, అసలు అవసరం కూడా లేదు. అలాంటి పరిస్థితి వచ్చింది కాబట్టి ఈ చెక్డ్యామ్ల ద్వారా మొన్న జరిగిన విపరీతమైన పరిస్థితి ఏర్పడింది. మంత్రిగారు కూడా చెప్పారు. వారి దగ్గర 450 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదయింది. మాదగ్గర సుమారు150మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయింది. దానితో చెక్డ్యామ్ల సామర్థ్యం సరిపోక నీళ్లతోపాటు ఇసుక కూడా పొలాల్లోకి రావడం జరిగింది. ఇలాంటి కొత్త పరిస్థితులు ఏర్పడినవి కాబట్టి ఆ కొత్త పరిస్థితులకు అనుగుణంగా చెక్డ్యామ్ల హైట్ను తగ్గించడమా, రిటేనింగ్వాల్ వెడల్పుగా పొడవుగా చేయడమా అనేది కొత్తసవాలు.తెలంగాణ రాష్ట్రంలో కొత్త సవాలు వచ్చినప్పుడు దానికి జవాబు చెప్పే ప్రభుత్వం కూడా ఇక్కడ

ఉన్నది. ఈ విషయాన్ని అర్థం చేసుకొని వాళ్లు కోట్ చేశారనుకుంటున్నాను. ఇప్పుడు జరిగే రెవ్యూలో మంత్రిగారు రెవ్యూ చేసి ఏ విధంగా చెక్‌డ్యామ్‌లను అనుగుణంగా మార్చాలనే దానిపై వారు తప్పకుండా ఆలోచన చేస్తారని ఆశిస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

4.10 సా. శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్ (డోర్నకల్) :- ధన్యవాదాలు అధ్యక్షా, మున్నేరు, ఆకేరు మరియు పాలేరు నదులు ఈ మూడు నదులు నా నియోజకవర్గం నుండి ప్రవహిస్తున్నాయి. భారీ వరదలు, గత 20 ఏండ్ల నుంచి నేను చూడనటువంటి వర్షపాతం, వరద రావడం వలన డోర్నకల్‌లో ఆనకట్టలు, కరకట్టలు పూర్తిగా కొట్టుకుపోయాయి. ఆ కరకట్టలను ఆనుకొని పక్కనే డోర్నకల్‌కు వెళ్లే ఆర్&బి బ్రిడ్జి ఉంది, ఆ బ్రిడ్జి పక్కన రోడ్డు కూడా పూర్తిగా కొట్టుకుపోయి రాకపోకలకు ఇబ్బంది జరుగుతుంది కాబట్టి దానిని వెంటనే నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది. అదే విధంగా ఎన్నో పంచాయతీ రోడ్లు, ఆర్&బి రోడ్లు తెగిపోయాయి, దెబ్బతినడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. వాటిని వెంటనే పునరుద్ధరించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ మూడు నదుల వెంట గ్రామాలలోని రైతులు వ్యవసాయం చేస్తున్నారు, నదుల ఇరుపక్కల మోటర్లు పెట్టుకొని వాటర్‌ను లిఫ్ట్ చేసుకొని వ్యవసాయం చేసేవారు, వందల కొద్ది మోటర్లు వరదలో కొట్టుకుపోయాయి. వారికి ప్రభుత్వం తరపున ఏదైనా సహాయం చేయాలని కోరుతున్నాను. మా నియోజకవర్గంలో 1,200 పైగా పోళ్లు విరిగిపోవడం, కొట్టుకొని పోవడం జరిగింది, ఎలక్ట్రిక్ మోటర్లు వాటిని వెంటనే రెస్టోర్ చేయాలి. ఎనభై, తొంబై ట్రాన్స్‌ఫారములు వరదల్లో పడి కొట్టుకొనిపోయాయి, కాలిపోయాయి, వాటిని కూడా వెంటనే రెస్టోర్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆర్&బి మంత్రిగారే మాట్లాడుతున్నారు కాబట్టి ఆర్&బి రోడ్లను వెంటనే రెస్టోర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- చెరువులు చేయాలని చెప్పించుకున్నారు, అన్ని చేయాలని చెప్పించుకొని మళ్లీ అవకాశం కావాలని అడుగుతున్నారు. మీరు చెప్పినవన్నీ కూడా చేయిస్తామని చెప్పాము.

(మైక్ లేకుండా.. మాట్లాడే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ సభ్యులు శ్రీధర్ బాబు)

సభ్యులు శ్రీధర్ బాబుగారు మాట్లాడుతూ, మానేరు, గోదావరి నదులకు కరకట్టలు కట్టాలని సూచన చేశారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:-మేము ఏం చెప్పాలో, ఏం మాట్లాడాలో మీరే డిసైడ్ చేస్తే ఎట్లా అండి?

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారూ, మీకు ప్రొటెస్ట్ చేయదలచుకుంటే చేసుకోండి, కానీ దానిమీద ఐదు, పది నిమిషాలు ఉపన్యాసం అంటే I don't allow. If you want to protest, protest but don't go on speaking....

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ప్రొటెస్ట్ ఎందుకు చేస్తున్నామనేది చెప్పాలి కదా? ఇటీవల వచ్చిన వరదలు రాష్ట్రంలోని ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. ఇది ప్రకృతి వైపరీత్యం తోపాటు, ప్రభుత్వ తప్పదాలు కూడా దీంట్లో ఉన్నాయి కాబట్టే ఇంత నష్టం జరిగింది. దీనికి సంబంధించి పంట నష్టం పరిహారం గురించి కానీ, పరిహారం వెంటనే అందించడం గురించి కానీ....

(అధికార పక్ష సభ్యులనుంచి అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- భట్టిగారికి చర్చలో మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. ప్రభుత్వ తప్పిదాలు ఏమైనా ఉంటే అవకాశం ఇచ్చినప్పుడు చర్చలో చెప్పాల్సింది ఉండే, అప్పుడు చెప్పకుండా ఇప్పుడు ప్రొటెస్ట్ అని ఒక ప్రిటెక్ట్స్ పెట్టుకొని దాని మీద చెప్పడమేమిటి నాకు అర్థం కాదు. ఎందుకు చేస్తాము? కాంగ్రెస్ నాయకుల ప్రొటెస్ట్ దేనికో చెప్పమనండి. ప్రభుత్వ తప్పిదాలు అంటే అప్పుడే చర్చలో చెప్పాలి. ప్రతిపక్షాలకు మేము సమాధానమిచ్చాము, చెప్పిన జవాబు నచ్చకపోతే ప్రొటెస్ట్ చెప్పమనండి. చర్చలో చెప్పాల్సింది ఇప్పుడు చెబితే ఎలా? మీరు అడిగిన దానికి జవాబు చెప్పాము. మా జవాబు మీద చెప్పండి, మా జవాబు నచ్చకపోతే ప్రొటెస్ట్ చేయండి. నా జవాబు మీకు ఏ అంశంలో

నచ్చలేదో మీరు చెప్పి ప్రొటెస్ట్ చేయండి. మళ్లీ ప్రభుత్వ తప్పిదాలు, వరదలు అంటూ మొదటికి వస్తే ఎట్లా.. ?

MR.SPEAKER:- Bhatti garu, the Minister has already given his reply. Now only clarifications. మీరు ప్రొటెస్ట్ చేయదలచుకుంటే చేయండి. But, don't go into details. I will not allow you to go into details.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- నేను ప్రొటెస్ట్ ప్రొసీజర్‌ని ఫాలో అవుతున్నాను. I am not deviating ప్రజల తరపున మేము అడిగిన అనేక అంశాలకు సంబంధించి సమాధానం ప్రభుత్వం నుంచి రాలేదు కాబట్టి. ముఖ్యంగా Immediate Relief గురించి కానీ, ఇళ్లు కోల్పోయిన వాళ్లకు ఇచ్చే నష్ట పరిహారం గురించి కానీ, పంట నష్టపోయిన రైతులకు ఇచ్చే నష్ట పరిహారం గురించి కానీ లేకపోతే ఇంత పెద్ద వరద ప్రమాదం సంభవించినప్పుడు కనీసం సభా నాయకులు సభకు వచ్చి, సభకు, ఈ రాష్ట్రానికి సమాధానం చెప్పి కొంత సంతృప్తి పరచాల్సిన వివరాల్లోకి వారు తీసుకొని వెళ్లలేదు కాబట్టి మేము ఈ అంశంపైన ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(ఈ దశలో వాకౌట్ చేసిన కాంగ్రెస్ పక్ష నాయకులు)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- ఇది ఏం అన్యాయం, అన్ని విషయాల గురించి చెప్పాను, ప్రతి అంశం మీద, టెంపరరీ రెస్టోరేషన్ కోసం ఎంత అవసరం ఉంది, పర్మినెంట్ రెస్టోరేషన్ కోసం ఎంత అవసరం ఉంది. ప్రతి విషయం మీద ప్రతిపక్షాలకు సవివరంగా చెప్పాము. ప్రతిపక్షాలకు ఉన్న బాధ ఏమిటంటే గతంలో వారు అధికారంలో ఉన్నప్పుడు వర్షాలు కురిస్తే రైతులకు ఇవ్వాల్సిన పరిహారం ఇవ్వలేక తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం పంట నష్ట పరిహారం ఇచ్చింది. ఇప్పుడు బయటపడ్డది, ప్రజలకు ఇప్పుడు తెలిసిపోయింది. ఇప్పుడు వాళ్లకు ఆ బాధ ఉంది అందుకోసమే ఈ ప్రొటెస్ట్, వాకౌట్ నాటకం చేస్తున్నారు. వాళ్లు ఉన్నప్పుడు రైతులకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఐదు సంవత్సరాలు ఊరికే మభ్యపెట్టారు. ప్రతి సంవత్సరం ప్రకటన, తరువాత ఇవ్వకపోడం, మభ్యపెట్టడం. మళ్లా గతి..కేసిఆర్ గారి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రైతుల బాధ తెలిసిన వారు కాబట్టి, గత ప్రభుత్వం ప్రకటించినా మనం ఇద్దామని ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు అనుకొని రైతులకు సహాయం చేశారు, అది ప్రజలందరికీ తెలిసిపోయింది.

ప్రతిపక్షాలు అడిగిన ప్రతీదానికి మనం సమాధానం ఇచ్చాము, దేనికి సమాధానం ఇవ్వలేదు? అన్నింటికీ సమాధానం ఇచ్చాము. ఊరికే బూటకం చెప్పుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చేతకాక, ఆ చేతకానితనం ఇప్పుడు బయటపడ్డదని ఆ అక్కసుతోటే ఇవ్వాళ వాళ్లు వాకౌట్ చేశారు, ప్రొటెస్ట్ చేశారని నేను భావిస్తున్నాను.

MR.SPEAKER:- Now Short Discussion and Reply on Consequences of the excessive rainfall in the State and Measures being taken by the Government is over.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- సభ్యులు ఈటల రాజేందర్ గారు మాట్లాడుతూ చెక్ డ్యాముల గురించి చెప్పారు, చెక్ డ్యాములు అశాస్త్రీయంగా ఏమీ లేవు, శాస్త్రీయంగానే ఉన్నాయి, డిజైన్ ప్రకారమే ఉన్నాయి. కానీ అనుకున్న దాని కంటే ఎక్కువ వరద వచ్చింది కాబట్టి అంత ఎత్తు ఉండాల్సిన అవసరం ఉందా లేదా, పక్కకు రిటైనింగ్ వాల్ కట్టుకోవాల్సిన అవసరం ఉందా? కచ్చితంగా దీని గురించి పునరాలోచిస్తాము. ఇప్పుడు వచ్చే అన్ని డిజైన్లలో కూడా ఏం చేయవచ్చు, ఇంతకు ముందు కూడా చేశాము, అన్ని కూడా ఇంటాక్ట్ ఉన్నాయి, అట్ల ఏమీ పోలేవు. వందలో ఒక్కటి మట్టి కట్ట ఏదైనా ఉంటే పోయింది అది తప్పిస్తే ఏమీ కాలేవు. కచ్చితంగా వారి సలహా సూచనలు పాటిస్తాము, దాన్ని వెరిఫై చేస్తాము. అట్లాగే పశువుల, షాపుల విషయం చెప్పారు అది కూడా మేము ఎన్యూమరేట్ చేయించాము. ముఖ్యమంత్రిగారు త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటారు.

సభ్యులు కౌసర్ గారు హైదరాబాద్ జరిగే SNDP కార్యక్రమం గురించి మట్లాడారు అన్నీ కూడా మేము నోట్ చేసుకున్నాము, గౌరవ మంత్రి కేటిఆర్‌గారికి ఆ విషయాలన్నీ తెలియజేస్తాము.

4.20 సా. అధ్యక్షా, నిన్న నేను ఎక్కడో మీడియాలో చూసిందేమంటే సీతక్క గారు మాట్లాడుతూ మా ములుగు నియోజకవర్గంలో అధిక వర్షాల వల్ల ఇంత నష్టం జరుగుతుంటే కూడా మంత్రులెవరూ రాలేదనే మాట మాట్లాడారు. అది తప్పు. వారు మళ్లీ తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. ములుగు నియోజకవర్గంలో మా మంత్రి సత్యవతి రాథోడ్‌గారు అక్కడే మూడు, నాలుగు రోజులుండి అక్కడ పర్యటించడంతోబాటు వరద సహాయక చర్యల్లో ముమ్మరంగా పాల్గొన్నారు. సీతక్కగారికి ఏం ఐడియా ఉందో నాకైతే తెలియదు గాని వారు మాట్లాడింది తప్పు అని తమరి ద్వారా నేను ఈ రాష్ట్ర ప్రజలకు మనవిచేస్తున్నాను.

(ఈ దశలో ఛాయా చిత్రాన్ని సభకు చూపించారు)

అట్లాగే రెడ్యా నాయక్‌గారు కడెం గేట్ల గురించి మాట్లాడారు. తప్పకుండా ముఖ్యమంత్రిగారు దాని విషయం ఆలోచిస్తున్నారని వారికి మనవి చేస్తున్నాను. అలాగే సుమన్‌గారు వారి నియోజకవర్గమైన చెన్నూరులోని పంటల విషయం కావచ్చు, రోడ్లు, బ్రిడ్జీల విషయాల గురించి మాట్లాడారు. తప్పనిసరిగా వాటన్నింటిని ఎంక్వైరీ చేయించి తొందరలోనే రెస్టోర్ చేసి మంచిగా చేపించే కార్యక్రమం చేపడతాము. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు గురించి కూడా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులు నిజాలు చెప్పరు, మేం నిజాలు చెబుతుంటే సభలో ఉండకుండా బయటికి వెళుతున్నారు. కాళేశ్వరం గురించి సుమన్‌గారు చెప్పినట్లుగా అక్కడ బ్యారేజీ కట్టడానికి ముందే వరదలు వచ్చినప్పుడు ఏ ప్రాంతాలైతే కొద్దిగా ముంపుకు గురయ్యేవో అవే ప్రాంతాలు ఇప్పుడు ముంపుకు గురవుతున్నాయి. బ్యారేజీ కట్టడం మూలంగా కొత్తగా ఏ ప్రాంతాలు కూడా ముంపుకు గురికావడం లేదు. దీని గురించి నిన్ననే నేను ఇఎన్‌సి గారితో మాట్లాడితే వారు ఆ విషయం నాకు చెప్పారు. కాబట్టి బ్యారేజీ పర్‌ఫెక్టుగా కట్టారు. కొంత ప్రాంతం ముంపుకు గురవుతున్న మాట వాస్తవం, అందులో ఎలాంటి అనుమానం లేదు. కానీ బ్యారేజీ కట్టడం కంటే మొదలు కూడా ఆ రైతులకు అదే ఇబ్బంది ఉండేది. ఏది ఏమైనా దానిని కూడా నివారించాల్సిన అవసరమున్నదని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ విషయంలో సుమన్ గారు కూడా రిక్వెస్టు చేస్తున్నారు. బ్యారేజీ వల్ల ముంపుకు గురవుతుందన్న మాట కరెక్టు కాదనే విషయం మీద్వారా నేను ప్రజలకు తెలియజేస్తున్నాను.

రెడ్యా నాయక్‌గారు కూడా వారి నియోజకవర్గంలోని రోడ్లు, కరెంటు పోల్స్, సబ్ స్టేషన్‌ల విషయం గురించి మాట్లాడారు. వీలైనంత తొందరగా చేస్తాము. నాకు తెలిసి ఇప్పటికే రెస్టోర్ అయి ఉండాలి. ఒకవేళ కాకపోతే వెంటనే పూర్తి చేయిస్తానని తమరి ద్వారా వారికి మాటనిస్తూ, ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER :- Reply on short discussion is over. Now, second short discussion. Measures taken by the Government for strengthening Education & Health Sectors in the State. Now, Gadari Kishore Kumar.

శ్రీ గాదరి కిషోర్ కుమార్(తుంగతుర్తి):- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్య, వైద్య రంగాలను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లిందనే దానికి సంబంధించిన లఘు చర్చపై ప్రసంగించే అవకాశమిచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విద్య కేవలం రాజ్యాంగం కల్పించిన నిర్బంధ విద్య అనే చట్టం ద్వారా మనకు అందుబాటులోకి వచ్చింది కాబట్టి రొటీన్‌గా చేసే కార్యక్రమాలు, గత ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రభుత్వాన్ని నడిపించాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వ పెద్దలైన గౌరవ ముఖ్యమంత్రిగారు, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారి ఆలోచనా విధానం అలా లేకుండా ఒక నూతన ఒరవడిని సృష్టించే విధంగా విద్య కేవలం హక్కు మాదిరిగా కాకుండా మానవాభివృద్ధికి ఒక శక్తివంతమైన ఛోదకము మరియు పేదరికాన్ని నిర్మూలించడానికి ఒక బలమైన సాధనం, ఆరోగ్యం మెరుగుపర్చుకోవడానికైనా, సమానత్వానికి, లింగ సమానత్వానికి, శాంతికి, పర్యావరణ స్థిరత్వానికి చివరికి రాజకీయ స్థిరత్వానికి కూడా విద్య అనేది చాలా అవసరమనే

ఒక అవగాహనతో ఈ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ఏ విధంగా మెరుగుపర్చవచ్చుననే ఒక మంచి ఆశయంతో కేసీఆర్ గారు చాలా అద్భుతంగా విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి అందరికీ విద్యను అందుబాటులోకి తీసుకొచ్చే ఒక గొప్ప ప్రయత్నానికి నాంది పలికారు.

ఈ ప్రభుత్వం 2030 నాటికి వంద శాతం అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో జాతీయంగా గాని రాష్ట్రీయంగా గాని ఒక గొప్ప ప్రయత్నంతో ముందుకు సాగుతున్నది. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 74 శాతం వరకు అక్షరాస్యత కొనసాగుతున్న సందర్భం, సాధ్యమైనంత తొందరలో వంద శాతం అక్షరాస్యతకు చేరాలంటే విద్యా వ్యవస్థలో ఇంకా ఏ విధమైన మార్పులు తీసుకొస్తే అది ప్రాథమిక విద్య అయినా, ప్రాథమికోన్నత విద్య అయినా ఉన్నత విద్య అయినా విశ్వ విద్యాలయాలకు సంబంధించిన విద్య అయినా ఏదైనా ఏం చేస్తే బాగుంటుందనే ఆలోచనల నుంచే కేసీఆర్ గారు చాలా అద్భుతమైన కార్యక్రమాలను ప్రధానంగా విద్యా వ్యవస్థలో తీసుకొచ్చే ప్రయత్నం సాగుతున్నది.

భారతదేశంలో ఎక్కడా లేని విధంగా కేజి టు పిజి అనే ఒక కాన్సెప్ట్‌ను డెవలప్ చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో, తెలంగాణ ఉద్యమం కొనసాగుతున్నప్పుడు వేమందరం బాహాటంగా భాగస్వాములుగా ఉన్నప్పుడే ఒక మంచి చర్చకు నాంది పలికే ప్రయత్నంలో కేసీఆర్ గారితో కలిసున్నాము. ఆరోజు విద్యార్థి ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రసమితి విద్యార్థి విభాగం తరపున ఉద్యమంలో భాగస్వాములుగా ఉండి ఉద్యమం కోసం కొట్లాడుతున్నప్పుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో మమ్మల్ని పక్కన కూర్చోబెట్టుకొని తెలంగాణ ఏర్పాటైన తరువాత తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఏ విధంగా ఉండాలి, కెజి టు పిజి కాన్సెప్ట్‌ను గనుక తీసుకుంటే దానికి సంబంధించిన ఉచిత విద్య మొత్తం కూడా ఏ విధంగా తీసుకొని రావాలనే ఒక కాన్సెప్ట్‌ను డెవలప్ చేయడం కోసం దాదాపు వారం రోజులపాటు ఒక వర్క్ షాపు మాదిరిగా విద్యార్థి నాయకులందరిని కూర్చోబెట్టుకొని చర్చ చేసే ప్రయత్నం ఆరోజుల్లోనే జరిగింది. ఎందుకంటే ఒక పరిణామాత్మకమైన, గుణాత్మకమైన అభివృద్ధి కొరకు నిరంతరం ఒక తపస్సు లాగ, ఒక మహర్షి లాగ దాని గురించే తపిస్తూ ప్రయత్నం చేసే వ్యక్తి కేసీఆర్ గారు కాబట్టే అదే పరిస్థితి విద్యా వ్యవస్థకు సంబంధించి కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఉద్యమ సందర్భంలోనే వారి ఆలోచనల నుంచి పుట్టిన ఈ ఆశయ లక్ష్య సాధన కోసం అప్పటి నుంచి కేసీఆర్ గారు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఆ గుణాత్మకమైన మార్పు కోసమే 2014-15 కాలంలో ఉన్న దాదాపు తొమ్మిది వేలు, తొమ్మిది వేల అయిదు వందల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ఈరోజు మనం విద్యా వ్యవస్థకు వెచ్చించినది చూస్తే మొన్న పెట్టిన బడ్జెట్‌లో దాదాపు 30వేల కోట్ల రూపాయలకు చేరుకున్నది అంటే మూడంతలు పెరిగిందంటేనే విద్యపై వారికున్న మక్కువను మనం అర్థం చేసుకోవచ్చు.

విద్యతోనే మనం ఏదైనా సాధిస్తామనే లక్ష్యం కోసం వారు పనిచేయాలనుకున్నారు కాబట్టే ఈ రెండవ టర్మ్‌లో ప్రత్యేకమైన దృష్టిని విద్య మీద పెట్టారు. మొదటి టర్మ్‌లోనేమో ఇరిగేషన్, వ్యవసాయం మీద పూర్తి కాన్‌సంట్రేషన్ పెట్టి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో తిండి గింజలకు కొరత ఉండకూడదు, తెలంగాణలో ఆకలిచావులు ఉండకూడదని మొదటి దఫా వాటికి ప్రాధాన్యతనిచ్చారు. రెండవ టర్మ్‌లో విద్య, వైద్యం మీద పూర్తిగా కాన్‌సంట్రేషన్ చేసి ఎక్కడా చిన్న ఇబ్బంది లేకుండా చేయాలనే ఒక లక్ష్యం కోసం సాధిస్తున్నప్పుడు ఉద్యమ ప్రస్థానంలోనే నన్నే కూర్చోబెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో ఉండే విద్యా వ్యవస్థలో కెజి టు పిజి అంటే నిర్బంధ విద్య ద్వారా కూడా వాస్తవానికి స్కూల్ లెవల్‌లోనే ఉచిత విద్య ఉంటుంది. కానీ ఇంటర్మీడియట్, డిగ్రీలో కూడా ఉచిత విద్య ఇవ్వాలంటే దాని కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలని కేసీఆర్ గారు ఆలోచన చేసి నన్ను కూర్చోబెట్టుకొని నువ్వు ఒక గురుకుల పాఠశాలలో చదువుకున్నావు, అసలు గురుకుల పాఠశాలకు సంబంధించిన కాన్సెప్ట్ ఎలా ఉంటుంది, ఆ పాఠశాలల్లోని టైం టేబుల్ ఎలా

ఉంటుంది, వాళ్లకుండే బడ్జెట్ ఎలా ఉంటుంది, వాళ్లకుండే హాస్టల్ సౌకర్యం ఎలా ఉంటుంది, అలాంటి హాస్టల్ వసతుల వంటివన్నీ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలంటే మనం ఏం చేయొచ్చు అనే దానిని ఆ రోజుల్లోనే మాతో చర్చించి ప్రధానంగా అన్ని అంశాలను ఒక బ్లూ ప్రింట్ మాదిరిగా రాసిపెట్టుకున్నారు. సర్వేల్ రెసిడెన్షియల్ అనే ఏదైతే గురుకుల పాఠశాల ఉన్నదో అది పి.వి.నరసింహారావు గారు విద్యాశాఖ మంత్రిగా ఆ తరువాత ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి ఆలోచనల నుంచి వచ్చిన ఒక గురుకుల పాఠశాల, నారాయణరెడ్డి గారు అనే ఒక వ్యక్తి భూదాన్ ఉద్యమంలో భాగంగా 40 ఎకరాల భూమిని దానం చేస్తే అక్కడ 1971లో ఆ పాఠశాలను స్థాపిస్తే దాని కొనసాగింపుగా ఈరోజు వరకు రక రకాల గురుకుల పాఠశాలలు డెవలప్ అవుతూ వచ్చాయి. ఆ సొసైటీ నుంచి దాదాపు 37 గురుకుల పాఠశాలలు ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో రన్ అవుతున్నాయి. ఆ సొసైటీకి ఛైర్ పర్సన్‌గా కూడా మన విద్యాశాఖ మంత్రివర్యులు సబితక్క గారే ఉంటారు. వారిని ఇందాకనే నేను రిక్వెస్టు చేసిందేమంటే అక్కా నేను చదువుకున్న పాఠశాల బిల్డింగుకు కోట్ల రూపాయలు మంజూరు చేసి పూర్తి చేసుకున్నాం, దాని ప్రారంభోత్సవం కూడా ఉన్నది, అలాగే ఆ పాఠశాల మొదలై 50 సంవత్సరాలు పూర్తయినందున దయచేసి మీరు టైం ఇచ్చి అక్కడికి వచ్చి ఆ కార్యక్రమాన్ని పూర్తి చేసుకుంటే బాగుంటుందని అంటే ఆగస్టు,15 తరువాత ప్రోగ్రాం పెట్టడానికి ప్లాన్ చేయమని వారు కూడా చెప్పారు. ఆ కాన్సెప్ట్‌ను డెవలప్ చేసుకుంటూ వచ్చిన తరువాత సోషల్ వెల్ఫేర్‌లో కూడా ఎక్కువ వెనుకబాటుకు గురైన ఏ తరగతుల వారైతే ఉన్నారో వారిని అభివృద్ధి పర్చాలంటే ఆ కాన్సెప్ట్‌లో అభివృద్ధి పరిస్తే బాగుంటుందని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎస్.ఆర్.శంకరన్‌గారు వారు ఐఏఎస్ ఆఫీసర్‌గా, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నప్పుడు ఏదైతే సర్వేల్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల కాన్సెప్ట్ ఉన్నదో దానిని తరువాత సోషల్ వెల్ఫేర్‌లో ప్రవేశపెట్టి వారు కూడా కొంత ప్రయత్నం చేశారు. వాటన్నింటిని గమనంలోకి తీసుకొని కేసీఆర్ గారు ఈ విద్యా వ్యవస్థను ఎలా మెరుగు పర్చుకోవచ్చు అంటే పాఠశాల విద్య ప్రభుత్వ పరిధిలో జరుగుతున్నవి ఏ విధంగా ఉండాలి, స్థానిక సంస్థల ద్వారా జరుగుతున్నటువంటి పాఠశాలలో ఏ విధంగా ఉండాలి, గురుకుల పాఠశాలల్లో ఏ విధంగా ఉండాలి, జూనియర్ కళాశాలలు ఏ విధంగా ఉండాలి అనేది ఆలోచించి ఒకొక్కటిగా చేసుకుంటూ ఈరోజు పూర్తి స్థాయిలో ఎవరూ ఊహించని రీతిలో అద్భుతమైన ప్రగతి పథంలో తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ కొనసాగుతున్నదని చెప్పడానికి నాకెలాంటి అతిశయోక్తి లేదని నేను బల్ల గుద్ది చెబుతున్నాను.

పిల్లల భవిష్యత్తు, భావి తరాలు బాగుంటేనే ఈ రాష్ట్రం యొక్క భవిష్యత్తు బాగుంటుందని నెహ్రూ గారు చెప్పిన ప్రకారం ఈ దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మాణమవుతున్నది. కాబట్టి తరగతి గదిలో ఉన్న పిల్లలకు ఏం కావాలన్నా వాటిని పూర్తి స్థాయిలో ఇచ్చే ప్రయత్నం మనం చేయాలనే లక్ష్యం కోసం మనం పనిచేస్తే బాగుంటుందని మన భారత దేశ తొలి ప్రధాని గారు కూడా చెప్పారు. అంటే రెగ్యులర్‌గా మూస పద్ధతిలో ఉండే పాఠశాలలకు స్వస్తి చెప్పాలి, కొత్తగా మనం ప్రయత్నం చేయాలి, దాని కోసం మనం ఎలాంటి ప్రయత్నాలు చేస్తే బాగుంటుందని ఆరోజు ఆలోచన చేశాము. గురుకుల పాఠశాలలకు సంబంధించి ఒక కాన్సెప్ట్ డెవలప్ అయినప్పుడు వాస్తవానికి అంబేద్కర్ గారి 125వ జయంతిని పురస్కరించుకొని అదే సందర్భంలో శాసనసభ సమావేశాలు జరుగుతుంటే ఇక్కడున్న దళిత శాసనసభ్యులందరు కూడా అప్పుడు జగదీశ్వర్‌రెడ్డి గారు ఎస్.సి డెవలప్‌మెంటు శాఖ మంత్రిగా ఉండి వారు మమ్మల్ని పిలిచి ఒక చిన్న మీటింగును ఏర్పాటుచేసి ఏం చేద్దామని అడిగితే మేమందరం 125 ఫీట్ల అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది కాబట్టి ఒకసారి ముఖ్యమంత్రిగారికి రెప్రజెంట్ చేద్దామని ఆలోచించి అందరం వెళ్లి ముఖ్యమంత్రి గారిని కలిసి అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని 125 ఫీట్ల విగ్రహాన్ని పెడితే బాగుంటుందని మన వాళ్లందరు అంటున్నారు కాబట్టి దాని కోసం ప్రయత్నం చేస్తే బాగుందని మేం అంటే అంబేద్కర్

గారికి ఈ ప్రపంచంలోనే ఏ నాయకునికి లేనన్ని విగ్రహాలు ఉన్నాయి. మనం పెట్టే విగ్రహం ఇంకొక సంఖ్యను పెంచుతుంది. కానీ అంబేద్కర్ గారి ఆలోచనా విధానాన్ని కొనసాగించాలంటే 125 ఫీట్ల విగ్రహం పెట్టడానికి అది పెద్ద ఇష్యూ కాదు, పెడదాం, దానితోబాటుగా వారి ఆలోచనలను కొనసాగించాలంటే ఆ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నుంచి 125 గురుకుల పాఠశాలలను ఇస్తానని చెప్పి వెంటనే వాటిని ప్రకటించి వాటిని అమలు చేసిన ఏకైక నాయకుడు ఈ భారతదేశంలోనే ఆ కాన్సెప్ట్ ఉన్న నాయకుడు కేవలం కేసీఆర్ గారు.

4.30 సా నూట ఇరవై ఐదు అడుగుల ఎత్తు గల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని అనుకున్నాము. వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారిని కలుద్దామని అనుకున్నాం. వారి దగ్గరకు వెళ్లి అదే అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారికి వివరించడం జరిగింది. వారికి వివరించగానే తాను అన్నది ఏమంటే, అంబేద్కర్ గారికి ఈ ప్రపంచంలోనే ఏ నాయకుడికి లేనటువంటి విగ్రహాలు ఉన్నాయి. మనం పెట్టే విగ్రహం ఎత్తు ఇంకొక సంఖ్యను పెంచుతుంది. కానీ, అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని కొనసాగించాలంటే 125 అడుగుల విగ్రహాన్ని పెడదాము, అది పెట్టేద్దాం. దానితోపాటుగా వారి ఆలోచనలను, ఆదర్శాలను కొనసాగించాలంటే, సాంఘిక సంక్షేమ శాఖ నుండి 125 గురుకుల పాఠశాలలను ఇస్తా అని చెప్పి, వెంటనే ప్రకటించి వాటిని ఇంప్లిమెంట్ చేసినటువంటి ఏకైక నాయకుడు కేవలంకేసీఆర్ గారు. మేము వాస్తవానికి 125 అడుగుల విగ్రహాన్ని పెడితే చాలనే కాన్సెప్ట్‌లో సార్ దగ్గరకు వెళ్లాం. కానీ, వారి ఆలోచన మాత్రం చదువుకునేటువంటి వెసులుబాటును అందరికీ కల్పించి, విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తే బాగుంటుందని 125 గురుకుల పాఠశాలలను ఒకటేసారి ఒక జి.ఓ.తో ఇచ్చి అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేయడం జరిగింది.

దాని తరువాత మళ్లీ బీసీలు సార్ దగ్గరకు వచ్చి, సార్ మాకు కూడా బిసి గురుకుల పాఠశాలలు కావాలని అడిగారు. అలాగే తరువాత ఎస్టీ, మైనారిటీ వాళ్లు గురుకుల పాఠశాలలను అడగడం జరిగింది. దాంతో ఇప్పుడు మొత్తంగా ఇలా ఐదు రకాల సొసైటిల నుండి 1002 గురుకుల పాఠశాలలు ఈరోజు అత్యద్భుతంగా పని చేస్తున్నాయి. 1002 గురుకుల పాఠశాలలు భారతదేశంలో మరో రాష్ట్రంలో ఎక్కడా లేవు, కేవలం మన తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయి. మన కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నవోదయ పాఠశాలల్లో మన రాష్ట్రానికి ఒక్కటి ఇవ్వకపోయినా కేసీఆర్ గారు ఎక్కడా కూడా వెనకడుగు వేయకుండా పూర్తిస్థాయిలో గురుకుల పాఠశాలలను అందుబాటులోకి తీసుకొని వచ్చి వాటన్నింటినీ అద్భుతంగా నడిపించడం జరుగుతుంది. ప్రతి నియోజకవర్గంలో బాలురకు సంబంధించిన గురుకుల పాఠశాలు గానీ, బాలికల గురుకుల పాఠశాలలు గానీ, అవి మైనారిటీనా, బిసిలయా ఏదో ఒకటి ఇవ్వడం జరిగింది.

నేను శాసనసభ్యుడిగా గెలువక ముందు గతంలో తుంగతుర్తి నియోజకవర్గంలో మూడు గురుకుల పాఠశాలలు ఉంటే, నూతనంగా ఆరు తీసుకురావడంతో మొత్తంగా తొమ్మిది గురుకుల పాఠశాలలు ఒక తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్నాయి. వాటిలో అడ్మిషన్స్ నడుస్తున్నాయంటే మాకు తల ప్రాణం తోకకు వస్తుంది. కొందరు నా దగ్గరకు వచ్చి మా అమ్మాయి పరీక్ష ఉన్న రోజు జ్వరం వచ్చి పరీక్ష వ్రాయలేకపోయింది సార్, మా అమ్మాయి అడ్మిషన్ కొరకు మీరు సెక్రటరీ గారికి ఒక లెటర్ ఇవ్వండని చెప్పి వస్తుంటారు. అంటే, గురుకుల పాఠశాలల్లో సీట్ల కొరకు తాపత్రయపడి కాంపిటీటీవ్‌గా వచ్చిన పరిస్థితి కనపడుతుందంటేనే అందులో జరిగేటువంటి చర్యలు ఎలా ఉన్నాయో ఆలోచించుకోవచ్చు. అవి బోధనపరమైనా, బోధనేతరపరమైనవి అయినా ఎంత అద్భుతంగా జరుగుతున్నాయో మనం అర్థం చేసుకోవచ్చు. అక్కడ ఇచ్చేటువంటి ఫుడ్ విషయంలో కానివ్వండీ, వౌలిక సదుపాయాల విషయంలో కానివ్వండీ, ఉపాధ్యాయుల విషయంలో కానివ్వండీ అద్భుతంగా ఉంది. కాబట్టే, ఎంతమందికో అవకాశం ఇచ్చి చదువుకునే ప్రయత్నం

చేస్తున్నప్పటికినీ ఇంకా పోటీ పడుతూ మాకూ అడ్మిషన్ కావాలని మాదగ్గరకు రావడం జరుగుతుంది.

నియోజకవర్గాల్లో ఉన్నటువంటి గురుకుల పాఠశాలల్లోని అడ్మిషన్స్ పూర్తిస్థాయిలో నియోజకవర్గంలోని పిల్లలకు ఇవ్వకుండా రాష్ట్ర వ్యాప్తంగా గానీ, జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పిల్లలకు అడ్మిషన్స్ ఇవ్వడం వల్ల, నియోజకవర్గంలోని పిల్లలు పూర్తిస్థాయిలో అడ్మిషన్స్ పొందలేకపోతున్నారు. కాబట్టి, దయచేసి నియోజకవర్గానికి కనీసం 50శాతం రిజర్వేషన్ గనుక ఉంటే, మిగతా 50శాతం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులకు ఓపెన్ కోటాలో అడ్మిషన్స్ ఇస్తే ఆయా నియోజకవర్గాల్లోని పిల్లలకు న్యాయం జరుగుతుందని, ఆ అంశం పరిశీలించాలనికేసిఆర్ గారిని రెక్వెస్ట్ చేయడం జరిగింది. దానిని గమనంలోకి తీసుకొని ఆవిధంగానే వారు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దాంతో ఇప్పుడు ఉన్నటువంటి అన్ని గురుకుల పాఠశాలల్లో ఆయా నియోజకవర్గానికి సంబంధించిన విద్యార్థులకు యాభై శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది.

దాని తరువాత, విద్యార్థులందరు 10వ తరగతి పూర్తయిన తరువాత ఇంటర్‌మీడియట్‌కి మరో చోటికి వెళ్లాలంటే విద్యార్థుల్లో ఆత్మనూన్యతా భావం కలగడం. మరీ ముఖ్యంగా దళిత, బహుజన సామాజిక వర్గానికి చెందిన అమ్మాయిలు మరో చోటకి వెళ్లి ఇండ్లు కిరాయికి తీసుకొని చదువుకోవాలంటే వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మనం గమనిస్తుంటాం. దీనిని అర్థం చేసుకొని గౌరవ ముఖ్యమంత్రి గారు 10వ తరగతి వరకు ఉన్నటువంటి గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. దాని తరువాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఆ జూనియర్ కళాశాలల్లో మరో 22, 23 జూనియర్ కళాశాలలను మహిళా డిగ్రీ కళాశాలలుగా తీర్చిద్దిడం జరిగింది.

ఎంత అద్భుతంగా అంటే, ఈరోజు, 10వ తరగతిలో, ఇంటర్ మీడియట్‌లో, డిగ్రీలో చదువుకున్నటువంటి పిల్లలు మల్టీ నేషనల్ కంపెనీల్లో చాలా అద్భుతమైనటువంటి ఉద్యోగాల్లో ముందుకు సాగుతున్నటువంటి పరిస్థితి. అదేవిధంగా ఐఐటిల్లో కానివ్వండి, ఎంబిబిఎస్ సీట్లల్లో కానివ్వండి, ఇంజనీరింగ్ సీట్లల్లో కానివ్వండీ అత్యద్భుతంగా రానిస్తున్నటువంటి పరిస్థితి మన కళ్లముందు కనబడుతోంది. గతంలో ఉన్నటువంటి గురుకులాల సంఖ్య 239 ఉంటే అది ఈరోజు 1002 వరకు చేరిందంటే, ఈ గురుకుల పాఠశాలల్లో చదువుతూ లబ్ధి పొందుతున్నటువంటి విద్యార్థుల పరిస్థితిని గమనించవచ్చని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

SC Welfare కానివ్వండీ, BC Welfare కానివ్వండీ, Minorities Welfare కానివ్వండీ, అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ కానివ్వండీ ప్రతి నియోజకవర్గంలో ఏదో ఒకటి బాలురది గానీ, బాలికల గురుకుల పాఠశాల గానీ ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎస్సీ వెల్ఫేర్‌లో 85శాతం మంది ఎస్సీ పిల్లలను తీసుకొని, మిగతా 15శాతంలో ఓపెన్ క్యాటగరీకి చెందిన పిల్లలను తీసుకునేవారు. అలాగే ఎస్టీ వెల్ఫేర్‌లో 85శాతం మంది ఎస్టీ పిల్లలను తీసుకొని, మిగతా 15శాతంలో ఓపెన్ క్యాటగరీకి చెందిన పిల్లలను తీసుకునేవారు.

కానీ, ఓపెన్ క్యాటగిరీలో ఉన్నటువంటి పిల్లలు కూడా చాలామంది వెనకబాటుకు గురై ఉన్నారని, వారిని కూడా పరిశీలించాలని ఇప్పటికే చాలా విజ్ఞప్తులు ముఖ్యమంత్రి గారికి వచ్చి ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు దీనిని గుర్తించి, దీనిగురించి ఏదైనా ఆలోచన చేయాలనే సందర్భం వచ్చింది. ఏదైతే గురుకుల సొసైటీకి గౌరవ ఎస్సీ వెల్ఫేర్ మంత్రివర్యులు ఛైర్మన్‌గా ఉన్నారో, నేను చదువుకున్నటువంటి సర్వేయల్ రెసిడెన్షియల్ స్కూల్ ఏదైతే చెప్పానో అది కూడా ఆ సొసైటీ కిందనే ఉంటుంది. అటువంటివి రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 37 స్కూల్స్ మాత్రమే నడుస్తున్నాయి. అటువంటివే ఆ సొసైటీనుండి ప్రతి నియోజకవర్గానికి ఒక స్కూల్ గనుక పెట్టగలిగితే ఓపెన్ క్యాటగిరీలోని ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు చాలా లబ్ధి చేకూరుతుందని, వారికి ప్రత్యేక సొసైటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదనేటువంటిది నా ప్రత్యేకమైన విజ్ఞప్తిని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. అది

విద్యార్థులందరికీ లాభదాయకమైనటువంటిదని గుర్తు చేస్తున్నాను.

అదేవిధంగా గురుకుల పాఠశాలలకు వచ్చేటువంటి పిల్లల సంఖ్య పెరిగిన తరువాత, గ్రామాల్లో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లేటువంటి విద్యార్థుల సంఖ్య తగ్గింది. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య కూడా కొద్దిగా తగ్గిపోయింది. అలా తగ్గిపోయిన కొన్ని ప్రాంతాల్లో కొన్ని ప్రభుత్వ పాఠశాలలను తొలగించాల్సిన పరిస్థితి మనం చూస్తున్నాం. ఆ క్రమంలోనే ప్రస్తుతమున్నటువంటి ప్రాథమిక పాఠశాలలను కాపాడుకొని వాటిని బాగు చేసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించడం జరిగింది. అందులో భాగంగానే మన ఊరు – మన బడి, మన ఊరు – మన బస్తీ కార్యక్రమాన్ని కేసిఆర్ గారు తీసుకురావడం జరిగింది. అందులో మూడు సంవత్సరాల వెసులుబాటుతో మూడు విడతలుగా మొదటి సంవత్సరం 33 శాతం పాఠశాలలను బాగు చేసుకోవడం, రెండవ సంవత్సరం 33 శాతం పాఠశాలలను బాగు చేసుకోవడం, మూడవ సంవత్సరం మిగిలిన 34 శాతం పాఠశాలలను బాగు చేసుకోవాలని నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా మంచి లక్ష్యంతో బృహత్తర ప్రణాళిక ద్వారా సకల సౌకర్యాల సదుపాయాలతో, సర్వాంగ సుందరంగా మన పాఠశాలలు ఆవిష్కరించబడాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 26,065 పాఠశాలలకు రూ.7,589కోట్లతో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఒక మంచి ఆలోచన చేయడం జరిగింది.

ఇప్పటికే మా నియోజకవర్గాల్లో మాకు ఉన్నటువంటి పాఠశాలల్లో 33శాతం పాఠశాలలను పరిగణలోకి తీసుకొని అందులో కూడా ఎలాంటి సిఫారసులు చేయకుండా ఎంపిక చేయడం జరిగింది. ఎక్కడెక్కడా ఎంతెంతమంది విద్యార్థులున్నారనేది ఎప్పుడైతే విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందో అప్పుడే తెలిసిపోతుంది ఆయా పాఠశాలల్లో ఎంతెంతమంది ఉన్నారనేది. కాబట్టి, ఎలాంటి సిఫారసులు లేకుండా ఎక్కువమంది విద్యార్థులున్నటువంటి పాఠశాలలను మొదటి విడతగా ఎంపిక చేయడం జరిగింది. అలాగే లోకల్‌గా ఉన్నటువారు ఇన్‌వాల్వ్ అయితేనే వాటిని వెంటనే అభివృద్ధిలోకి తీసుకురావడం జరుగుతుందని ఆలోచించి, సివిల్ పనులు ఏవైతే ఉంటాయో వాటిని ఆ స్కూల్ మేనేజ్‌మెంట్‌కే అప్పగించి తొందరగా పని పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలివ్వడం జరిగింది. టెండర్ల పేరుతోనో, మరో పేరుతోనో కాలయాపన చేయవద్దని తెలియజేయడం జరిగింది.

నాకు తెలిసి మొదటి విడుతలో భాగంగా తొమ్మిది వేల పైచిలుకు పాఠశాలలను దాదాపు రూ.3,500కోట్లతో ఒక్కో పాఠశాలలో Kitchen Sheds, Dining Halls, Class Rooms, Toilets లాంటి తదితర 12 రకాల పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా చేసుకొని వాటిని ప్రారంభించడం జరిగింది. ఇప్పటికే పనులు పూర్తయిన కొన్ని పాఠశాలలను మేము ప్రారంభించుకోవడం కూడా జరిగింది. మరికొన్ని పాఠశాలల పనులు పురోగతిలో ఉన్నాయి.

4.40 సా. అంటే ఒక్క ఆంశం అని కాకుండా గురుకుల పాఠశాలల కాన్సెప్ట్‌ని డెవలప్ చేసి ఈ ఐదు రకాల సొసైటీతోని వ్యవస్థ రన్ అవుతూనే ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు ఇబ్బంది పడొద్దని వాటికి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాము. ఎక్కడ ఏమి అవసరం ఉన్నా, టీచింగ్, నాన్-టీచింగ్‌కు సంబంధించినవి అడ్జస్టు చేసుకుంటూ అద్భుతంగా అన్నీ పాఠశాలలూ ముందుకుపోయే ప్రయత్నం చేస్తున్నాయనే విషయాన్ని చెపుతున్నాను.

కేసీఆర్ గారు మన ఊరు – మన బడి కాన్సెప్టును అందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని చెప్పారు. ఎసిడిపి (అసెంబ్లీ కాన్స్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) కార్యక్రమానికి మాకు ఇచ్చిన ఐదు కోట్ల రూపాయలలో రెండు కోట్ల రూపాయలని ప్రతి సంవత్సరం ఎం.ఎల్.ఎలందరూ ఇస్తామని ఏకగ్రీవ తీర్మానం చేసి కేసీఆర్ గారికి సహకరించాము. కొంతమంది ఎం.ఎల్.ఎలు పాఠశాలలను దత్తత తీసుకొని దాదాపు 15-20 కోట్లతో సొంతంగా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారు. విద్యావ్యవస్థపై

కేసీఆర్ గారికి ఉన్న ఆలోచన విధానాన్ని కొనసాగించడానికి మన వంతు ప్రయత్నం చేద్దామని పాఠశాలలను దత్తత తీసుకొని సహకరిస్తున్నాము. దీనంతటికీ కారణం కేసీఆర్ గారు., ఆయన ఈ తెలంగాణకు జాతిపిత అనే విషయాన్ని మీ అందరి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను.

ప్రాథమిక పాఠశాలలలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తూనే చాలా మంది పిల్లలు మధ్యాహ్నం పూట లంచ్ బాక్సులు తెచ్చుకోవాలంటే, దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఇబ్బందుపడుతున్నారని, ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకం ఉన్నప్పటికినీ, రాగిజావ అనే కొత్త కాన్సెప్టుని శాలిగౌరారం మండలంలో ప్రారంభించినపుడు ప్రజలు చాలా మంది ఆనందపడ్డారు. అప్పుడు నేను కూడా అక్కడ ఉన్నాను. పిల్లలకు వారానికి మూడు రోజులు రాగిజావని పెడదామనే సూక్ష్మమైనటువంటి ఆలోచన ఎవరికి వస్తుంది అధ్యక్షా. కేసీఆర్ గారు మాత్రమే మనసు పెట్టి ఆలోచిస్తారు, కేసీఆర్ గారికి మాత్రమే ప్రజల మీద ప్రేమ ఉంటుంది, కాబట్టి కేవలం వారి మైండులో మాత్రమే ఇలాంటి ఆలోచనలు వస్తాయి. దయచేసి దాన్ని గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది.

గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి అమ్మాయిలకు చిన్న ఇబ్బంది కూడా రావద్దని ఒక తండ్రి లాగా ఆలోచన చేసి నెలసరి సందర్భంలో కూడా హైజీన్ కిట్స్ పంపిణీ చేసినటువంటి ఏకైక తండ్రి ఈ తెలంగాణా రాష్ట్రానికి ఉన్నది ఎవరు అంటే అది కేసీఆర్ గారే. ఎవరికొస్తది అధ్యక్షా ఇంతకంటే గొప్ప ఆలోచన.

ప్రతి సందర్భాన్ని కూడా మనసు పెట్టి ఆలోచన చేసి, ఒక సమస్య వచ్చిందంటే.. పరిపాలకులకు ఉండాల్సిన నేపథ్యం ఏంటంటే.. ఒక సమస్య వస్తే తక్షణ పరిష్కారం కాదు శాశ్వత పరిష్కారం చూపించాలి. కేసీఆర్ గారి ఆలోచన ఎప్పుడూ కూడా ఏ సమస్యకైనా కూడా శాశ్వత పరిష్కారమే ఉంటుంది. ఏదో అప్పటిమందం ఉపశమనం కోసం చాక్లెట్లు, పిప్పరమెంట్లు పెట్టి తృప్తి పరచి పక్కకు పంపించే తక్షణ పరిష్కారాలు కేసీఆర్‌గారు చేయరు. అందుకనే వారిని అర్థం చేసుకోవడానికి చాలా మందికి టైం పడుతుంది. నిర్ణయం ఆలస్యం జరగొచ్చు కానీ పరిష్కారం మాత్రం శాశ్వతంగా ఉండేటువంటి దిశలోనే వారి ఆలోచన ఉంటుంది.

డైట్ చార్జీలు – డైట్ చార్జీలు సరిపోవడం లేదు, విద్యార్థులకు ఇబ్బంది అవుతున్నదని ఒక్క మాట చెపితే, వెంటనే కేసీఆర్‌గారు డైట్ చార్జీల పెంపు పై నిర్ణయం తీసుకుని అమలు చేయండని చెప్పారు. ఇది ఎంత గొప్ప నిర్ణయమో దయచేసి మనం ఆలోచించాలి. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంది కాబట్టే రాష్ట్రంలో ఈ సంక్షేమ పథకాలన్నీ అమలుజరుగుతున్నాయనే విషయాన్ని గమనించాలని మీద్వారా సభ్యులను, ప్రజలను కోరుతున్నాను.

మధ్నాహ్న భోజన పథకం– కేంద్ర ప్రభుత్వం వారు మేము కలిపి చేస్తున్న కార్యక్రమం ఇది. సహాయం చేస్తున్నాము అంటున్నారు కానీ వాస్తవంగా అది చాలా తక్కువ. మనం పెట్టే ఖర్చులో అది 15 శాతం కూడా ఉండదు. ఐదవ తరగతివరకే మధ్యాహ్న భోజనం ఉంది, 9, 10వ తరగతుల పిల్లలకు ఈ కార్యక్రమం అందించడం లేదు, వారానికి మూడు గుడ్లు ఇస్తే ఖర్చు పెరుగుతుంది, ఎట్లా చేద్దాం అని ముఖ్యమంత్రిగారిని అడిగినపుడు, కేంద్రప్రభుత్వం నిధులు ఇచ్చినా ఇవ్వకపోయినా మనం చేద్దాం, 10వ తరగతి వరకు మధ్యాహ్న భోజనం అందించండని ఆయన ఆదేశాలిచ్చారు. దీనివల్ల గతంలో కంటే ఇప్పుడు 50 శాతం కంటే కూడా ఖర్చు ఎక్కువ పెరిగింది. అంటే మధ్యాహ్న భోజన పథకానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కలిపి పెడుతున్న ఖర్చు 875 కోట్ల రూపాయలు ఉంటే, అందులో రూ.675 కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చు పెడుతుంది. వాళ్ళు ఇచ్చేది రూ.200 కోట్లు కూడా ఉండదు. మళ్ళీ వాళ్ళు మేమిచ్చే ప్రయత్నం చేస్తున్నామని చెపుతున్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు సన్నబియ్యం విషయంలో కాంప్రొమైజ్ కాకుండా అందరికీ సన్నబియ్యమే పెట్టండని కేసీఆర్‌గారు ఆదేశాలిచ్చారు. మధ్యాహ్నభోజనంలో సన్నబియ్యాన్ని అందించే అంశానికి నాంది పలికింది కేసీఆర్ గారు.

మధ్యాహ్న భోజన పథకంలో వంటచేసే హెల్పర్లకు గతంలో చాలా స్వల్పంగా 1000 రూపాయలు మాత్రమే వారికి గౌరవ వేతనం అందించేవారు. దాన్ని 3000 రూపాయలకు పెంచుతూ కేసీఆర్‌గారు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 54 వేలమంది, అంటే 130 కోట్ల పై చిలుకు రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుంది. అయినా సరే ఎక్కడా కాంప్రొమైజ్ కాకుండా కేసీఆర్‌గారు ఇచ్చేయ్యమని చెప్పారు.

రాగిజావను దాదాపు 21 లక్షల మంది పిల్లలకు అందిస్తున్నారు. ఎంత ఖర్చు అయినా పరవాలేదు, పిల్లలు మంచిగుంటే బాగుంటుందికదా, మనకు పైసలు ముఖ్యం కాదు అని చెప్పారు. రాగిజావకు 30,32 కోట్లు అవుతాయని అధికారులు అంటే, రాష్ట్రం మీద 30-32 కోట్లు భారం పడినా ఏమీ కాదు పిల్లల భవిష్యత్తు బాగుండాలి వెంటనే ఆ కార్యక్రమాన్ని కూడా అమలు చేయమని ఆదేశాలిచ్చారు.

మోడల్ స్కూల్స్ - రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని మోడల్ స్కూల్స్ చాలా అద్భుతంగా పనిచేస్తున్నాయి. ప్రధానంగా బాలికలకు సంబంధించి వెనుకబాటుకి గురై డ్రాపవుట్స్ ఉన్న దగ్గర ఇంగీషు మీడియం మాధ్యమాన్ని కూడా ప్రోత్సహించాలని కేంద్ర ప్రభుత్వ కాన్సెప్టుతో డెవలప్ చేసిన ప్రాజెక్టు అది. మోడల్ స్కూల్స్‌ని మొదట కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నప్పుడు 40 శాతం రాష్ట్రప్రభుత్వం, 60 శాతం కేంద్రప్రభుత్వం నిధులతో ఈ పథకాన్ని ప్రారంభించారు. కేంద్రంలో మోదీగారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం ఆ నిధుల వాటాని 50 శాతానికి, ఆ తరువాత 25 శాతానికి తగ్గించి, ఆ తరువాత మొత్తానికే ఏమీ ఇవ్వమని చేతులెత్తేసి మోడల్ స్కూల్స్‌కి మంగళంపాడించారు. ఆ స్కూల్స్‌లో చదివే విద్యార్థులకు, అందులో పనిచేసే సిబ్బందికి ఎలాంటి సర్వీసు రూల్సు లేకుండా గాలిపటం లాగా వాటిని గాలిలో వదిలేశారు. చాలా రాష్ట్రాలలో మోడల్ స్కూల్స్‌ని తీసేశారు. కేసీఆర్ గారు వాళ్ళందరినీ రాష్ట్రప్రభుత్వంలో విలీనం చేసుకుని, ఉన్న 194 మండలాలను పెంచుకుంటూ, వాటిని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోకి తీసుకుని అందులో పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రతను ఇస్తూ ప్రభుత్వం మీద ఎంత భారం పడినా సరే ఎక్కడా మనం వెనకడుగు వేయొద్దని మోడల్ స్కూల్స్‌ని ముందుకు తీసుకువెళ్ళారు కేసీఆర్ గారి పుణ్యానే ఈరోజు మోడల్ స్కూల్స్ నడుస్తున్నాయి. మొదటలో దాదాపు 43,000 మంది విద్యార్థులు తెలంగాణలో ఈ మోడల్ స్కూల్స్ ద్వారా లబ్ధి పొందితే, ఇప్పుడు దాదాపు 1,28,000 మంది విద్యార్థులు మోడల్ స్కూల్స్ ద్వారా లబ్ధి పొందుతున్న విషయాన్ని మీద్వారా ఈ సభకు గుర్తు చేస్తున్నాను.

కస్తూర్భా పాఠశాలలు - మోడల్ స్కూల్స్ మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం 60%, రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులతో నిర్వహించేవి. ఇవి గతంలో 391 పాఠశాలలు ఉంటే మన ప్రభుత్వం వచ్చిన తరువాత 84 నూతన కస్తూర్భా పాఠశాలలను ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలల నిర్వహణకు 650 కోట్ల రూపాయలు అవుతున్నా కానీ వెనకడుగు వేయొద్దు, విద్యావ్యవస్థను పటిష్టం చేయాలని కేసీఆర్‌గారు చెప్పారు. అనాథ పిల్లలను, చదువుకునే స్థోమత లేని కుటుంబాలలో ఉన్న ఆడపిల్లలకు ఈ పాఠశాలల్లో ఉచితంగా విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు భరోసానిచ్చే ప్రయత్నంలో భాగంగా ఈ కస్తూర్భా పాఠశాలలు చాలా కీలక పాత్రను పోషిస్తాయి.

ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రపంచంతో పోటీ పడే విద్యార్థులుగా మన వాళ్ళు తయారు కావాలి. మన పిల్లలందరూ అంత గొప్పగా ముందుకు సాగాలంటే తెలుగు మీడియంకే పరిమితం కాకుండా ఇంగ్లీషు మీడియంలో విద్యా బోధన కొనసాగిస్తే బాగుంటుందని ఆలోచన చేశారు. అంతర్జాతీయ స్థాయిలో మన వాళ్ళు పోటీ పడాలనే లక్ష్యంతో 2023వ సంవత్సరంలో ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు అందరికీ ఇంగ్లీషు మీడియాన్ని ఇంప్లిమెంటు చేసే ప్రయత్నం చేస్తూ దాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో దాదాపు 80,564 మంది ఉపాధ్యాయులకు విద్యాశాఖ ప్రత్యేక శ్రద్ధ పెట్టి అజీం ప్రేమ్‌జీ

విశ్వవిద్యాలయంతో ఒప్పందం కుదుర్చుకుని దాని సహకారంతో ఉపాధ్యాయులందరికీ శిక్షణ ఇప్పించారు.

విద్యా ప్రమాణాల పెంపు, గుణాత్మకమైన మార్పు, విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యేలా బోధించడం కోసం తొలిమెట్టు అనే ఒక కొత్త కాన్సెప్టుని డెవలప్ చేసుకుని దాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం మన పాఠశాలల్లో ప్రవేశ పెట్టే ప్రయత్నం చేసింది. అదికూడా అద్భుతంగా ముందుకు సాగుతున్నది. ఉచితంగా ఇచ్చేటువంటి యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్సు గురించి ఇగ రొటీన్‌గా చేప్పేవి నేను చెప్పే అవసరం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దాదాపు 9000 టీచర్ పోస్టులను రిక్రూట్ చేశారు.

ప్రధానంగా కాంట్రాక్టు అధ్యాపకులకు సంబంధించిన రెగ్యులరైజేషన్ – జి.ఒ.నెం.16 ప్రకారం ఆరోజు 2016వ సంవత్సరంలో ఫైనాన్సు డిపార్టుమెంటు నుంచి వచ్చిన ఆ జి.ఒప్రకారం కూడా సాంకేతిక శాఖలో, ఇంటర్మీడియట్, డిగ్రీ అందరినీ కలిపి దాదాపు 3896 మంది కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులర్ చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది, కేసీఆర్ గారికి దక్కుతుందనే విషయాన్ని నేను మరొక్క సారి మీ ద్వారా సభకు గుర్తు చేస్తున్నాను.

4.50 సా. అధ్యక్షా, యూనివర్శిటీల్లో ఎవరైతే కాంట్రాక్టు అసిస్టెంటు ప్రొఫెసర్లు ఉంటారో వారు కూడా రిక్వెస్ట్ పెట్టారు మాకు కూడా సిమిలర్‌గా, జీ.ఓ. 16 ప్రకారం UGC కానివ్వండి, AICTE కానివ్వండి, ఏవైతే రూల్స్‌గాని, నార్మ్స్ పెట్టారో దాని పరిధిలోకి మేము కూడా వస్తున్నాము. చాలా క్లారిటీగా ఉంది. 1,412 రకాల యూనివర్శిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్స్ కేటగిరిలోకి మేము కూడా వర్తిస్తాము కాబట్టి, పరిశీలించి మాకు కూడా రెగ్యులరైజ్ చేస్తే బాగుంటుందని వాళ్ల అభ్యర్థన. ఏ మాత్రం అవకాశం ఉన్నా, యూనివర్శిటీల్లో ఉన్న ఈ కాంట్రాక్టు టీచర్స్ అందరినీ కూడా రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. అదొక్కటి కూడా అయిపోతే బాగా లాభం జరుగుతుంది, చాలా మంది తెలంగాణ ఉద్యమానికి అనుకూలంగా పనిచేసిన వాళ్లే వాళ్లంతా. దాని కొరకు కూడా ప్రయత్నం చేస్తే బాగుంటుందని అనుకుంటున్నాను.

దానితోపాటుగా అధ్యక్షా, ఇంటర్మీడియట్ విద్యకి సంబంధించి చాలా మందికి అర్థం కాక, జూనియర్ కాలేజీలు రాలేదు, మా దగ్గర జూనియర్ కాలేజీలు ఇవ్వడం లేదు అని మాట్లాడుతున్నారు. మాడల్ స్కూల్స్‌లో ఉన్నటువంటి వాటిని గానివ్వండి, కస్తూర్బాలో కానివ్వండి, అదే విధంగా గురుకుల పాఠశాలలు కానివ్వండి అన్నీ కూడా అప్‌గ్రేడ్ చేసి, ఇంటర్మీడియట్ వరకు తీసుకొచ్చినం. నాకు తెలిసి, నాకున్న అవగాహన మేరకు ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించి విద్యార్థులకు ఇబ్బంది కలిగే పరిస్థితి ఉందని నేను అనుకోవడం లేదు. దానికి సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు అనుకోండి, లేకపోతే కాలేజీల్లో చదివే పిల్లలకు సంబంధించి వసతులు అనుకోండి, ఎక్కడా ఇబ్బంది లేకుండా అన్నిటిని కూడా కంప్లీట్ చేయాలనే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది. కొన్ని కాలేజీల్లో ఉన్నటువంటి పోస్టులు జూనియర్ లెక్చరర్స్, లైబ్రరేరియన్, ఫిజికల్ డైరెక్టర్ ఇవన్నీ కలిపి దాదాపు ఒక 1300 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని కూడా త్వరితగతిన భర్తీ చేస్తే కనుక మిగతా విద్యార్థులకు కూడా లాభం జరుగుతుందనే విషయాన్ని ఒకసారి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. నాకు తెలిసి ఇప్పటికే పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కి అప్పజెప్పారని అనుకుంటున్నా, పేపర్లో చదివినట్లు నాకు గుర్తు. అది కనుక తొందరగా అయిపోతే ఇబ్బంది లేదనుకుంటున్నాను.

అదే విధంగా పాలిటెక్నిక్‌కి సంబంధించి మనం 12 పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేసుకున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దానికయ్యే ఖర్చు కొరకు రూ.130 కోట్లు కేటాయించుకున్నాము. ఏ విద్య అయినా, ప్రాథమిక విద్య అయినా, ఉన్నత విద్య అయినా, డిగ్రీకి సంబంధించిన విద్య అయినా ఏదైనా మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తుని తీర్చి దిద్దుతూ, ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడం అనే లక్ష్యంతో ఈ డిగ్రీ కళాశాల్లో కోర్సుల

మార్పు చేయడం జరిగింది. నాకు తెలిసి గతం కంటే ఇప్పుడు దోస్త్ ద్వారా అడ్మిషన్లు పెరిగినాయి. గతంలో కొంత తగ్గిపోయిన పరిస్థితి ఉండేది. కాని దోస్త్ అనే కాన్సెప్ట్ డెవలప్ చేసి, ఎలాంటి రికమండేషన్స్ లేకుండా, ఆన్ లైన్ ద్వారా మాత్రమే అడ్మిషన్లు తీసుకునే విధానం ద్వారా వచ్చిన ఈ లబ్ధిలో అనుకున్న ప్రయోజనం చాలా మటుకు నెరవేరింది. గత ఒకటి, రెండు సంవత్సరాలు మాత్రం చిన్న గ్యాప్ లాంటిది ఏర్పడింది. ఎలాంటి కోర్సులు పెడితే విద్యార్థులు వస్తారు, ఉపాధి లక్ష్యంగా కనుక మనం కొత్త కోర్సులను ప్రవేశపెడితే అడ్మిషన్లు పెరుగుతాయి, విద్యార్థులకు వెంటనే ఉపాధి లభిస్తుందనే లక్ష్యంతో కొత్తకొత్త కోర్సులను డెవలప్ చేసుకుని ముందుకు పోతున్నాము. నాకు తెలిసి ఈ నాలుగైదు ఏళ్లలో అడ్మిషన్లు అరవై శాతం కంటే ఎక్కువగా పెరిగినట్లు మా వాళ్లు చెప్పిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. దేశవ్యాప్తంగా గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ 27.3 శాతం ఉంటే, తెలంగాణ వచ్చిన తరువాత మన రాష్ట్రంలో 36.2 శాతానికి పెరిగిందంటే మన విద్యా వ్యవస్థ పటిష్టత కోసం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేసిన కార్యక్రమాలు ఏ విధంగా ఉన్నాయి, విద్యార్థులు ఆ లక్ష్యం కోసం ఏ విధంగా పనిచేస్తున్నారు, ఇచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని ముందుకి ఏ విధంగా పోతున్నారు అనే దానిని కూడా మనం అర్థం చేసుకోవాలి.

ఉన్నత విద్యా శాఖలో దాదాపు 3332 పోస్టులను భర్తీ చేసే ప్రక్రియ కొనసాగిస్తామని చెప్పారు. దీనిలో దాదాపు 2400 బోధనకు సంబంధించినవి, 831 బోధనేతర ఉద్యోగాలు ఉన్నాయి. యూనివర్శిటీల్లో ఖాళీగా ఉన్న దాదాపు 1061 పోస్టులకు కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బిల్లు కూడా గతంలో అసెంబ్లీలో పాస్ చేసి, గవర్నర్‌గారి ఆమోదానికి పంపించాము. కాని మనం ఆశించిన రీతిలో గవర్నర్‌గారి ఆమోదం రాకుండా, పెండింగ్‌లో పెట్టి, రిజెక్ట్ చేసే పరిస్థితి కనిపిస్తున్నది. అది కనుక వెంటనే ఆమోదించబడినట్లయితే, రాష్ట్రప్రభుత్వం యూనివర్శిటీలలో ఉండే ఖాళీలను వెంటనే భర్తీ చేస్తుందని మేము ఆశిస్తున్నాము. బిల్లును పాస్ చేసుకోవడానికి రాజ్యాంగపరమైన ప్రాసెస్‌ను పూర్తిచేసుకుని, విద్యార్థులు నష్టపోకుండా రిక్రూట్‌మెంట్‌ని వెంటనే చేపడతారని మేము ఆశిస్తున్నాము.

అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా ఒక మహిళా యూనివర్శిటీకి ప్రతిపాదన తీసుకువచ్చి, దాదాపు ప్రాసెస్ పూర్తి చేశారంటేనే మనం అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే అందు కొరకు వంద కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి, దానికి సంబంధించిన ప్రాసెస్ కంప్లీట్ చేసుకోమన్నారు. ఆ విధంగా మహిళా యూనివర్శిటీని తీసుకురావడం ద్వారా ఇంటర్మీడియట్, డిగ్రీతో ఆగిపోకుండా మహిళలు యూనివర్శిటీ విద్యను అభ్యసించే లక్ష్యాన్ని చేరుకోవడానికి మనం సహకరించడం జరుగుతుంది. అలాగే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీగారి పేరు మీద ఉద్యానవన విశ్వ విద్యాలయాన్ని కూడా మన రాష్ట్రంలో పెట్టుకోవడం, అలాగే తెలంగాణలో అటవీ శాఖకి సంబంధించిన విశ్వవిద్యాలయాన్ని కూడా మనం పెట్టుకోవడం నిజంగా చాలా గర్వించదగిన విషయం. మనందరం గుర్తుపెట్టుకోవాలి, ప్రజలు కూడా అర్థం చేసుకోవాలని నేను కోరుతున్నాను.

అలాగే విదేశీ విద్యకు సంబంధించి అంబేద్కర్‌గారి పేరు మీద ఇరవై లక్షల రూపాయల స్కాలర్ షిప్స్ ఇస్తున్నామో, చాలా అద్భుతమైన ఆలోచన, అద్భుతమైన కాన్సెప్ట్ అని మేము భావిస్తున్నాము. దాని తరువాత మహాత్మా జ్యోతీబా పూలే మీద బీసీలకు కానివ్వండి, మైనారిటీలకు కానివ్వండి అద్భుతంగా ఇస్తున్న ఒక మంచి కార్యక్రమం ఇది. మధ్యలో కొన్ని యూనివర్శిటీలను పరిగణనలోకి తీసుకోవడం లేదు, కొన్ని కంట్రీస్‌ని పరిగణనలోకి తీసుకోవడం లేదు లేకపోతే సులభతరమైన రూల్స్ లేకపోవడం వల్ల కొంతమంది విద్యార్థులకి ఎలిజిబిలిటీ రావడం లేదు అని, అప్పీల్ చేయడం వల్ల, అటువంటి వాటన్నిటిని కూడా కన్సిడర్ చేశారు. యూనివర్శిటీలను పెంచారు, దేశాలను పెంచారు, కోర్సులను కూడా పెంచారు. ఈ కాన్సెప్ట్ పెట్టిన తరువాత 5653 మంది విద్యార్థులు ఇప్పటివరకు, దాదాపు వెయ్యికోట్ల రూపాయలతో

విదేశాలకు వెళ్లి, విద్యను అభ్యసించడం జరిగింది. అందులో ఎస్సీ విద్యార్థులు దాదాపు 1028 మంది, ఎస్టీకి చెందిన పిల్లలు 2035, బీసీ విద్యార్థులు 309. మరీ ముఖ్యంగా ఇక్కడ ఆహ్వానించదగ్గ పరిణామం ఏమిటంటే అధ్యక్షా, అందరికంటే ఎక్కువగా 2626 మంది మైనారిటీకి సంబంధించిన పిల్లలు అద్భుతంగా ఈ పథకాన్ని ఉపయోగించుకుని, దేశవిదేశాలకు పోయి, చదువుకుంటున్నారంటేనే దాన్ని మనం అర్థం చేసుకోవచ్చు. కేసీఆర్‌గారు ఇచ్చినటువంటి అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకుంటూ, ఏ విధంగా ముందుకు సాగుతున్నారో మనం అర్థం చేసుకోవచ్చు.

దానితోపాటుగా ఉన్నటువంటి కాన్సెప్ట్ ని డెవలప్ చేయడం కోసం, TASK అనే మరొక కొత్త కార్యక్రమాన్ని తీసుకోవడం ద్వారా మన వాళ్లు చేసే ప్రయత్నం గొప్పదని నా భావన. దీనిని ఉపయోగించుకుని అధ్యాపకులు, విద్యార్థులు తమ తమ స్కిల్స్ పెంచుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. Telangana Academy for Skill and Knowledge (TASK) అని పెట్టి, దాని ద్వారా అభ్యసన, ప్రణాళిక, బోధన, మూల్యాంకన ప్రక్రియలను మెరుగుపరచడం కోసం దీన్ని ఉపయోగించుకోవచ్చు. విద్యావిషయక ప్రణాళికలు, పరిపాలనా పర్యవేక్షణ సజావుగా ముందుకు సాగాలంటే మన తెలంగాణ ప్రభుత్వం ఈ TASKని ఉపయోగించి, విద్యార్థుల నైపణ్యాల పెంపునకు, ప్రపంచ నైపుణ్యాల ప్రామాణీకరణను చేరుకోవడానికి ఉపయోగపడేలా ఈ TASK అనే కొత్త స్కీం డెవలప్‌చేయడం జరిగింది. ఒకటొకటిగా ఏ విషయం తీసుకున్నా, తెలంగాణ విద్యారంగంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్నటువంటి ఈ కార్యక్రమాలన్నీ కూడా చాలా అద్భుతంగా కనబడుతున్నాయి. దానికోసం కొనసాగుతున్న పథకాలను ముందుకు తీసుకుపోతూనే, మిగిలిపోయిన చిన్నచిన్న ఇష్యూస్ ఏమైనా ఉన్నా కూడా వాటిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, పూర్తిచేస్తుందని ఆశిస్తున్నాము.

2008 డిఎస్సీ పంచాయతీ ఒకటి ఉన్నది. అది కూడా సభ ద్వారా మంత్రిగారి దృష్టికి మరియు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను. 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అప్పడున్న ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు ఒక జీ.వో. పాస్ చేసి, ఏవైతే నోటిఫికేషన్ ఇచ్చిన బి.ఇడి. విద్యార్థులు తరువాత డి.ఎడ్. విద్యార్థులకు 30 పర్సెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని నోటిఫికేషన్‌లో ఇచ్చింది ఒక తీరుగా ఉంటే, నోటిఫికేషన్ తరువాత మరొక జీ.ఓ. పాస్ చేసి, 30 శాతం ఉద్యోగాలు డి.ఎడ్. అభ్యర్థులకు ఇవ్వడం వల్ల బి.ఇడి. విద్యార్థులు నష్టపోయారు. వాళ్లకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చి, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కూడా పూర్తయి, తరువాత ఆపివేసినటువంటి పరిస్థితి కూడా ఉన్నది. వాళ్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి కనబడుతున్నది. వారికి సంబంధించిన సమస్య పరిష్కారం కోసం ఏ చిన్న అవకాశం ఉన్నా, దానిని పరిగణనలోకి తీసుకుంటారని ఆశిస్తున్నాను.

అలాగే వైద్యానికి సంబంధించి నా నియోజక వర్గమైన తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి కావాలని అడిగిన వెంటనే మంత్రిగారు శ్రీ హరీష్‌రావు గారు, ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు స్పందించి, నేను అడిగిన దానిని కేటాయించి, రూ.44 కోట్లు మంజూరు చేసినందుకు వారికి ఈ సభ ద్వారా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

5.00 సా. వైద్య రంగానికి సంబంధించి మాట్లాడడం మొదలు పెడితే దాదాపు 60పేజీల మొత్తం డేటా ఉన్నది. ఎవ్వరు ఊహించని కార్యక్రమాలు అసలు కలలో కూడా ఊహించని పరిస్థితి చేయడం జరిగింది. అన్నీ రకాల కార్యక్రమాలతో ఈ రాష్ట్రప్రభుత్వం అద్భుతంగా ముందుకు సాగుతున్నది. 100పడకల ఆసుపత్రితోపాటు మరో రెండు విషయాలను వారి గమనంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాను.

నూతనంగా ఏర్పడిన మండలాలలో ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఇచ్చే అవకాశం ఉంటే దయచేసి పరిశీలించాలని మంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను. మరీ ముఖ్యంగా గతంలో ఎవరైతే అసలు ఆదరణకు నోచుకోలేని ఆశావర్కర్లు కానీ, రెండవ ఏఎన్ఎమ్స్‌కి

సంబంధించి మొదటి సారి 2014వ సంవత్సరంలో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కేసిఆర్‌గారు పార్లమెంటరీ సెక్రటరీగా ఒక క్యాబినేట్ హోదాలో హెల్త్ అండ్ మెడికల్‌కు సంబంధించి నాకు అవకాశం ఇస్తే ఆ రోజు వారితోపాటు నేను జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిగారు అప్పుడు మంత్రిగా ఉండడం వల్ల కేసీఆర్‌గారితోపాటు రెవ్యూలో కూర్చుంటే దాదాపు 11గంటలు రెవ్యూ చేశాము. ఆరోజు ఆశాలకు సంబంధించి వివిధ రాష్ట్రాలలో అందరిని తీసేస్తున్నారు, అసలు వారిని పరిగణనలోకి తీసుకోవడం లేదంటే.. లేదు, లేదు వాళ్లను కొనసాగిద్దాము, వాళ్లకు ఒక ఉద్యోగ భద్రతలాగ మినిమమ్ శాలరీ ఇస్తే బాగుంటుంది అనుకొని ఆ తర్వాత దానిని పెంచుకునే ప్రయత్నం చేద్దామంటే మొదటిసారి ఆరు వేల రూపాయలు చేసుకున్నాము. మేము మూడు వేలు, నాలుగు వేలు అని అంటుంటే కూడా కేసీఆర్‌గారు ఆరు వేల రూపాయలు చేద్దామని వాళ్లకు అవకాశం ఇచ్చారు. అదే సమయంలో పది వేల రూపాయలు ఉన్న 2nd ఏఎన్ఎమ్స్‌కి సంబంధించి కూడా మళ్లీ కేసీఆర్‌గారే ఆలోచన చేసి వారి జీతాన్ని ఇరవై వేల రూపాయలు చేయడం చూస్తే గతంలో చేసినవన్నీ మరచిపోయే పరిస్థితి వచ్చింది. దయచేసి వారికి సంబంధించిన రెండు ఆంశాలను పరిగణలోకి తీసుకోవాలి. ఆశా వర్కర్స్‌కి సంబంధించి ఇన్సెంటివ్ క్రిందనే ఇస్తున్నాము. అలాకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,500లలో సువారు వెయ్యి రూపాయలు లేదా రూ.1500 కేంద్రప్రభుత్వం ఇస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇచ్చే డబ్బులు ఇన్సెంటివ్‌లాగ కాకుండా పర్మినెంట్ శాలరీ క్రింద ఏమైనా ఇవ్వగలుగుతారా అనే విషయాన్ని పరిశీలించమని మంత్రి హరీష్‌రావు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రెండవ ఏఎన్ఎమ్స్‌కి సంబంధించి నేషనల్ హెల్త్ మిషన్‌లో మొట్టమొదటిగా తీసుకున్నప్పుడు వాళ్లకు వచ్చిన ప్రధానమైన సమస్య ఏమంటే మొదటి ఏఎన్ఎమ్స్ యొక్క బేసిక్ శాలరీ మించి వారికి శాలరీ ఇవ్వడానికి అవకాశం లేదు. మొదటి ఏఎన్ఎమ్స్ యొక్క బేసిక్ శాలరీ ఇప్పుడు రూ.31,000లు ఉన్నది. రెండవ ఏఎన్ఎమ్స్ యొక్క శాలరీ ప్రస్తుతం రూ.25,000లు. రెండవ ఏఎన్ఎమ్స్‌ను పర్మినెంట్ చేయాలనే విషయాన్ని ప్రక్కన పెడితే కనీసం వారి జీతాల పెంపుకు సంబంధించి రూ.31,000లు పెంచే వెసులుబాటు ప్రభుత్వానికి ఉన్నది కాబట్టి ఆ పని చేసినా వాళ్లందరికి లబ్ధి చేకూర్చే అవకాశం ఉంటుంది. ఆశా వర్కర్లు, రెండవ ఏఎన్ఎమ్స్‌ల విషయంలో దయచేసి పరిశీంచాలి. వారు కోనా సమయంలో కూడా అద్భుతమైన ప్రతిభ ప్రదర్శించి అందరికి సేవలందించారు కాబట్టి ఒక దృక్పథంతో వాళ్లందరిని క్నిడరేషన్‌లోకి తీసుకుని, మంత్రిగారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి ఈ రెండు సమస్యలు పరిష్కరిస్తారని ఆశిస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Panel Speaker Sir, I take this opportunity to participate in the Short Discussion on the Measures taken by the Telangana Government for strengthening the Educational Sector in the State. The Hon'ble Minister for Education, Madam Sabitha Indra Reddy saheba has given a detailed account of these initiatives and outcomes over the last 9 years in the Note circulated to us for the Short Discussion. She has pointed out that the total allocation for Education has increased almost three folds from Rs. 9,518 crore in 2014-15 to Rs.29,611 crore in the current financial year i.e. 2023-24. I compliment the Telangana Government for focussing on the Educational Sector besides Medicare and other Sectors. At the same time, there are few places where it is required that an attention is tobe given which I am going to bring to the kind notice of the Minister for Education. Sir, already we have discussed in the morning about the enormous growth in the number of Residential Schools for the weaker sections including opening of the schools for Minorities and Backward Classes apart from Scheduled Castes and Scheduled Tribes. While the number of residential schools have more than doubled and the allocation has gone four folds in the last nine years. There is one thing which I would like to bring to your kind notice. In the morning there was a question about

the number of residential schools which were there before Telangana and now. Unfortunately, the number of residential schools which have been mentioned now is different from the reply given by the Minister. I don't know why there is difference. It needs to be corrected. But I think this should be corrected. I am just not having that paper. I will just give it to you. Hon'ble Panel Speaker Sir, as far as residential schools are concerned, the residential schools are functioning very good I would say. To come on record I can also say that they are doing wonderful work in the field of Education. Many students are getting benefited from the residential schools. Lot of students are cracking the exams in IITs and IIMs and also seeking admissions in very renowned universities. They are getting good scores in NEET, also in EAMCET and other competitive exams. So, I would say that the residential schools are doing wonderful work. Earlier in the morning I had asked the Minister Saheba to give me the details as to how many students are studying in the residential schools. But in the Note, Minister Saheba has given the details as 7,44,759 students from 2014 to 2023 and has also given the details of budget allocation for residential institutions which has increased from Rs. 973.37 crore in the year 2013-14 to Rs. 4049.01 crore in the financial year 2023-24. So, I congratulate the Government for the wonderful work which is being done in residential schools as far as 7,44,759 students are concerned. At the same time, Sir, when we see the Note tabled, at page No. 2, there is a detail about the school education which says that there are 26,065 schools with an enrolment of 23,21,765 students and 1,03,471 teachers in School Education Department. Sir, now the question that arises is that as far as 7,74,000 students are concerned we are doing a wonderful work and the work is very good, but when we see 26,065 schools, as per the information which I have, the total number of Government residential schools is not 26,065, but the total number of Government schools is 27,477. Sir, this figure which I am mentioning is not mine. Recently we had a meeting of Public Accounts Committee. In the Public Accounts Committee, we held a discussion about the School Education Department. In that meeting the Education Department had given the details and said that they have 27,477 Government schools over here. I really don't know which number is right. From the last five years I have been screaming, shouting and saying that when one comes to this House, not us, the Officials, they should come prepared and they should come with the right numbers and right figures. Anyway Sir, going further ahead, when I say that these residential schools are doing wonderful work, the Government schools are also not really in a bad shape, they are also doing good work. But there is lot of scope of improvement which is required.

ہم کو اس بات پر توجہ دینی چاہئے کہ ان سرکاری اسکولوں میں تلگو میڈیم اسکولس ہیں، اردو میڈیم اسکولس ہیں اور انگلش میڈیم کے بھی اسکولس ہیں۔ جب میں اردو میڈیم کی بات کرتا ہوں تو چیئرمن اسپیکر صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحبہ کو یہ بات یاد دلانا چاہتا ہوں کہ انہوں نے ایوان میں تیقن دیا تھا کہ ہم سیٹس کو بہت جلد de-reserve کریں گے اور ڈی ایس سی منعقد کریں گے۔ صاحب! ڈیڑھ سال سے زائد کا عرصہ گزر چکا ہے اور آج تک بھی ان سیٹس کو de-reserve نہیں کیا گیا۔ میں یہ بتانا چاہتا ہوں کہ اردو میڈیم میں جو recruitment ہوتا ہے اس میں reservation policy رہتی ہے۔ Reservation policy میں ایس سی، ایس ٹی، بی سی سارے لوگ آتے ہیں۔ ان کو دینا ضروری ہے لیکن وہ اردو سے واقف نہیں ہوتے۔ تو اردو سے واقف نہ ہونے کی وجہ سے reservation policy کی وجہ سے وہ خالی جائیدادیں un-filled رہ جاتی ہیں۔ Rule position اور قانون کے حساب سے ایک سے دو مرتبہ اور دو سے تین مرتبہ Notification دینا پڑتا ہے۔ اس کے بعد بھی اگر کوئی نہیں آتے ہیں تو وہ سیٹس de-reserve ہو جاتے ہیں۔ منسٹر صاحبہ نے آج سے ڈیڑھ سال پہلے ایوان میں اس بات کا تیقن دیا تھا کہ ہم اس کو de-reserve کریں گے۔ جب ہم اردو میڈیم کو دیکھتے ہیں تو ہو سکتا ہے کہ میں غلط ہوں۔۔۔

5.10 సా. Sir, I would like to thank the State Government and in particular the Hon'ble Chief Minister Saheb, Sri K. Chandrasekhar Rao...

کہ ہم نے مطالبہ کیا تھا کہ پرانے شہر میں ہمیں جونیئر اور ڈگری کالج ہونا ہے تو اس وقت ہی ایم صاحب نے اعلان کیا تھا کہ چنچل گوڑہ اور فلک نما میں جونیئر کالج کا قیام عمل میں لایا جائے گا لیکن اس وقت صرف دو جگہوں پر کام ہوتا تھا۔ میں پھر یاد دلانا چاہتا ہوں کہ جب ہم نے اقلیتوں کے بارے میں بات کی تھی تو ہم نے بتایا تھا کہ مسلمانوں کو بھی on par with SCs and STs دینا چاہئے تو اس وقت ہم نے مطالبہ رکھا تھا، کے ٹی آر صاحب کو بھی یاد ہوگا کہ ہم نے کہا تھا کہ۔۔۔

There is no junior college in Bahadurpura and there is also no Degree

College in Bahadurpura. I had mentioned that there is 9 acres of land available in ITI, Bahadurpura.

وہاں پر آپ ایک جونیئر کالج کھول سکتے ہیں۔ کے ٹی آر صاحب نے اس وقت اخذ کر تیقن دیا تھا اور بولا تھا کہ ہاں، ہم پرانے شہر کے بہادر پورہ میں ITI کی زمین میں سے تھوڑی سی زمین لیں گے اور وہاں پر جونیئر کالج اور ڈگری کالج شروع کریں گے۔ تو میں نے اس وقت کہا تھا کہ۔۔۔

In addition to Urdu Medium, English Medium Junior and Degree College should also be started there. Bahadurpura Assembly Constituency doesn't have a Junior College and a Degree College. So, we have been repeatedly requesting for this. I hope that the Government will make a note of this.

پھر اس کے بعد ہم نے اردو کے تعلق سے کئی مطالبات رکھے۔ تو میں پینل اسپیکر صاحب! آپ کے ذریعہ ہمارے کے ٹی آر صاحب، ہریش راؤ صاحب، وزیر اقلیتی بہبود، وزیر تعلیم وغیرہ کی موجودگی میں ایک ہی گزارش اور مطالبہ کروں گا کہ آپ ایک میٹنگ ہم City Legislators کے ساتھ منعقد کیجئے تا کہ اردو میڈیم کے جو مسائل ہیں، چاہے وہ طلبہ کے ہوں، چاہے وہ اساتذہ کے ہوں، جہاں کہیں کے بھی ہوں، ہماری ریاست کے مسائل ہم تک آتے ہیں اور جمع ہوتے ہیں، اگر آپ ایک میٹنگ بلائیں گے تو ہم سارے مسائل کو آپ کے سامنے رکھ سکتے ہیں تا کہ ان مسائل کا جو بھی حل ممکن ہو سکتا ہے، ہم نکال سکتے ہیں۔ میں یہ بات اس لئے کہہ رہا ہوں کہ اگر ہم یہ کام کریں گے تو اقلیتوں کے سامنے ایک اچھا پیغام جائے گا بالخصوص اردو دوست لوگ جو اردو کو چاہتے ہیں، جن کی زبان اردو ہے اور جن کو اردو سے محبت ہے، ان تک ایک اچھا پیغام جائے گا کہ یہ حکومت اردو کے تعلق سے، اردو مدارس کے تعلق سے، اردو طلبہ کے تعلق سے اور اردو اساتذہ کے مسائل کے تعلق سے سنجیدہ ہے۔ تو اس کے لئے اگر ایک میٹنگ بلالی جائے گی تو ہم ان تک ایک اچھا پیغام پہنچا سکتے ہیں۔ پینل اسپیکر صاحب! اس میں ہم نے پہلے کہا تھا کہ۔۔۔

Regularisation of Contract Faculty in Government Degree Colleges of Telangana who are working for the past 22 years, including in Universities.

اس مسئلہ کو ہم نے پہلے بھی اٹھایا تھا۔ پھر ڈی ایس سی 1998ء اور 2000ء میں qualified candidates for the post and requested for their of Teachers تھے۔ اسی ڈی ایس سی کے بارے میں ہم نے پہلے بھی میٹنگ میں بات کی تھی absorption. اس کے بعد سرکاری اردو میڈیم اسکولس میں teaching and non-teaching staff کے services کو regularize کرنے کے لئے ہم نے مطالبہ کیا تھا، لیکن اس پر ابھی تک عمل نہیں کیا گیا۔ میں امید کرتا ہوں کہ حکومت اس پر بھی سنجیدگی کے ساتھ غور کرے گی۔

Hon'ble Speaker Sir, going further ahead, the Government has enhanced DIET charges of Post-Matric Hostellers to Rs.1,875/- per month and Rs.1,200/- per month for Class-V to VII and Rs.1,400/- per month for Class 8th to 10th. One key reason for achievement in the residential institutions has been the recruitment of the required staff, including teachers and non-teaching staff. Hon'ble Speaker Sir, I would like to say that

میں ایک بات بار بار بول رہا تھا اور ابھی بھی بولوں گا کہ آپ کنٹراکٹ لکچررس کو لیتے ہیں، temporary employees کو لیتے ہیں یا پھر کسی ایجنسی کے ذریعہ ملازمین کو لیتے ہیں اور بعد میں ان کے services کو regularize کرتے ہیں۔

Wherever we are taking-up the recruitment either on temporary basis or contract basis, I have been requesting not once but many a time that the reservation policy should be followed in such recruitment.

لیکن یہ نہیں ہو رہا ہے۔ جتنے بھی کنٹراکٹ لکچررس کے تقررات ہیں، ان میں مسلمانوں کو 4% تحفظات کی بنیاد پر جو ملنا چاہئے وہ نہیں ہو رہا ہے۔ وہ کچھ دن تک کام کرتے ہیں، بعد میں ان کے services کو regularize کرنے کا مطالبہ کرتے ہیں اور حکومت ان کے services کو regularize کرتی ہے۔ تو کنٹراکٹ کے جتنے بھی ملازمین ہیں، چاہے وہ ٹیچرس ہوں یا کوئی بھی ہوں، جب ان کو regularize کیا جاتا ہے تو وہ چار فیصد تحفظات جو مسلمانوں کا حق ہے، وہ مسلمانوں کو نہیں ملتا۔ اس طریقہ سے کئی محکمہ جات میں بشمول محکمہ تعلیم کے، مسلمانوں کا جو تحفظات کا حق ہے، ان تحفظات سے مسلمان محروم ہو رہے ہیں۔ میں یہ بات بار بار کہہ رہا ہوں۔ میں امید کرتا ہوں کہ حکومت اس پر بھی غور کرے گی۔

Sir, while the success of residential schools is noteworthy, it remains a fact that in number of Government run schools enrolment of students and strength of teachers have come down. Scores of Government Schools have been closed down and the number of private schools has gone up substantially. It should be a matter of concern. I hope that the enrolment of students and retention rate of students in the Government Schools will go up once the Mana-Vuru Mana-Badi and Mana-Basti Mana-Badi Scheme is implemented in three phases with an outlay of Rs.7290 Crores. I welcome this initiative. I welcome this plan. I welcome this programme. I welcome that it has been decided that in three phases these schools will be improved. But, at the same time,

Hon'ble Speaker Sir, through you I would like to know in first phase how much of amount has been spent on Mana-Vuru Mana-Badi. This has not been mentioned in the Note which has been given. I want to know how much of amount have you spent. If I have to go with the details, Hon'ble Speaker Sir, you yourself would be surprised, under RTI I got the information, which is the latest information about the drinking water available. 26,602 schools have drinking water facility, but 1,463 schools still do not have drinking water. And then coming to compound walls, 17,322 schools have the compound walls and 8,743 schools i.e. 34% schools do not have compound walls. Sir, this needs to be taken care of. In case of Electricity, 24,589 schools have electricity, but 1,476 schools i.e. 6% of Government Schools still do not have electricity.

5.20 సా. Coming to Playgrounds, 15,698 schools have a playground but 10,367 i.e., 40% of schools do not have a playground. Coming to computer rooms, 2,877 schools have a computer room but 1,765 schools do not have a computer room and it is required to establish a computer room in those schools. Now coming to toilets, we have taken up a good work. We have done a wonderful work. But still I would say that there are 64,665 toilets and 8,870 new toilets are required i.e., 12%. Additional classrooms that are available are 1,10,723 but the requirement is 9,997 i.e., a very small percentage of only 8%. I hope that the Government will make a note of this and look into the issue so that we can fulfill these gaps. Coming to Science labs, available are 996 and the requirement is 3,646 i.e., 79%. So, I hope that the Government will make a note of the figures which I have just now mentioned.

Going further ahead, in the twin cities of Hyderabad and Secunderabad as well as in the other districts the Government schools housed in their own premises lack basic infrastructure including toilets etc. I have given the details. The Education Minister, Smt. Sabitha Indra Reddy has talked about the new initiative to provide libraries and reading corners in 10,000 Government schools. We also welcome the introduction of English Medium parallel section in all Government schools in a phased manner for the academic years 2022-23 and 2023-24.

Hon'ble Speaker Sir, just 2 days ago, I had a chance to visit a Junior college in my constituency i.e., Falaknuma Educational Campus. I was so saddened to see that there were a lot of girls in a classroom who were sitting and studying. It was very dark and they could not read. One classroom had only one tube light and only one fan. Immediately, I issued instructions to my people and my team. We got 14 tube lights and 12 fans fixed in the entire Junior College. We also told the contractor who was working there for the construction of new a Junior College building to take up the work for toilets as girl students were studying there. It is really a very sad state of affairs. In Chanchalguda Junior College also the situation is just the same and when we talk about Golconda Junior College, you would be surprised and shocked to know this. In Golconda Junior College, they did not have a lab, proper classrooms and a proper library. From my Trust, which I have named it after my father, Salar-e-Millat Educational Trust. I gave Rs.25.00 lakhs and we got science lab, library and classrooms. In Falaknuma Degree College which is in my constituency, a Degree college was sanctioned and admissions were taken but the staff was not provided. For two years, students were studying without the required faculty. So two year back, from my Trust, I gave Rs.25.00 lakhs. There were several vacancies at that time. The vacancies have been filled and now there are only few vacancies. As a result, the situation is improving. So, I would like to say that we need to see that the facilities are improved. It is the same situation at Hussaini Alam Junior College also. I request Hon'ble Education Minster to kindly accompany us for a day for just few hours so that we could go and visit these campuses i.e., Hussaini Alam, Golconda and Falaknuma campuses.

When Mr. Kadiyam Srihari, the then Deputy Chief Minister who was also holding the responsibility of Education Minister, I took him there. Falaknuma campus has enrolment of more than 7000 students but still the facilities

are not available. I hope that these points which I am raising are being noted down. Introduction of bilingual textbooks, provision of tabs to primary and upper primary school teachers and provision of free textbooks, notebooks and workbooks are also a welcome initiative which may help augment the enrolment in Government Schools and enhance the retention rate. However, in every Budget Session during the discussion on the Budgetary Demands of Education, I have been highlighting the plight of Urdu Medium Schools and once again I am bringing the same to your kind notice.

آپ اردو میڈیم اسکولس پر توجہ دیجئے۔ ہم چاہتے ہیں کہ اردو میڈیم اسکولس ختم نہ ہوں۔ بچے اردو میڈیم اسکولس میں پڑھ کر آگے بڑھیں۔

There are several issues pertaining to Higher Education which needs to be tackled effectively and immediately. There are large number of vacancies of Junior Lecturers' posts in Government Junior Colleges, Lecturers' posts in Government Degree Colleges and Lecturers' and Professors' posts in the State University.

Hon'ble Speaker Sir, I would like to bring to your kind notice that the total number of Polytechnic Colleges in the State of Telangana is 56. For teaching staff, sanctioned posts are 1,675, working staff are 868 and the vacant posts are 807 i.e., 48% posts. For non-teaching staff, sanctioned posts are 1,972, working staff are 707 and the vacant posts are 1,265 i.e., 64% posts. In Junior Colleges, number of institutions are 407, sanctioned posts are 6,656, working staff are 985 and the vacant posts are 5,671 i.e., 85%. In Degree Colleges, the number of institutions is 132, sanctioned posts are 4,376, working staff are 1,320 and the vacant posts are 3,056, i.e., 70% posts. Going further ahead, in Universities, the number of institutions are 11, sanctioned posts are 2,798, working staff are 906 and the vacant posts are 1,892 i.e., 68%. In Polytechnic Colleges, Junior Colleges, Degree Colleges and Universities, the vacancy position is 74% and vacant posts are 11,426. For Non-teaching staff, total sanctioned posts are 10,596, working staff are 5,124 and vacant posts are 5,472. I am bringing this to the kind notice of the Government so that we can take care of the field of education. We are doing a wonderful work in Residential schools. The students are getting selected in IIMs and IITs and are cracking NEET, EAMCET and LAWCET exams. But as far as the Government schools are concerned these are being neglected. The enrolment is falling.

Hon'ble Speaker Sir, I have the details. The dropouts in Telangana State as per UDISC i.e., 2020-21 data, one would say that I am giving 2020-21 data. But the fact is they give the data after one year so the fresh data will come after some time. Enrolment in primary level i.e., 1st-5th standard is 110.6%. Enrolment is very good. Enrolment in upper primary level i.e., 6th-8th standard is 103.7% but the dropout level is 6.9%. Enrolment in secondary level i.e., 9th-10th standard is 92.3% but the dropout level is 11.4%. Enrolment in higher secondary level i.e., 11th-12th standard is 61.8% and the dropout level is 30.5%. It is a very high dropout. We need to take care of this and try to bring down this dropout level. We should really concentrate on this.

Hon'ble Speaker Sir, there are 85 MEOs looking after 1 Mandal each. 1 MEO is in charge of 7 Mandals, 8 MEOs are in-charge of 5 Mandals, 24 MEOs are handling 4 Mandals each, 59 MEOs are overseeing 3 Mandals each and 87 MEOs are managing 2 Mandals each. The State has 30 districts but the Government has sanctioned the DEO posts for only 12 districts. Isn't it sad?

5.35 సా. Sir, out of 12 DEOs sanctioned posts, only 7 DEOs are working and there are 5 vacancies and in 26 districts, only in-charge DEOs are running the show. These figures are very upsetting. In Telangana state, 56 Dy.D.E.Os posts are sanctioned but only 6 Dy.D.E.Os are working and remaining 50 posts are vacant. Sir, this is a very sad state which needs to be taken care of. Also 70 Senior Lecturer posts are vacant in DIETs. Similarly, out of 166 Telugu Lecturers posts, 152 posts are vacant and only 14 Telugu Lecturers are working; out of 40 Urdu Lecturers posts, 37 posts are vacant and only 3 Urdu Lecturers are

working in DIETs. If I am wrong I may be corrected. It is subject to correction. It is not that I am going to stand here and fight for my ego and prestige and say what I am saying is right. If my figures are wrong kindly correct me. I am here to accept.

At the same time, I would say that the Government has proposed a Common Recruitment Board to recruit teaching faculty in Universities. This august House has passed the Telangana Universities Common Recruitment Board Bill on 12th September, 2022 but the Bill is pending clearance with the Hon'ble Governor. I do not know the fate of that Bill. We want to know the fate of that Bill. In the meantime, the Government has notified 3,232 vacancies of teaching and non teaching staff for recruitment through Telangana Public Services. I would like to know from the Government whether there is any time frame for filling up these vacancies? When are you going to fill up these vacancies? The Government has taken a welcome decision to regularize the services of 3,896 contract employees in Education Department including 3,096 in Intermediate Education, 520 in Technical Education and 280 in Collegiate Education. Telangana Government has introduced free education for Intermediate courses in the Government Junior Colleges and our state is the first such state in the country to do so. We are here to appreciate what is good. My criticism is always a constructive criticism. I congratulate the Government for introducing free education for Intermediate courses in the Government Junior Colleges. However, there is need to improve infrastructure in the Government Junior Colleges in a phased manner so that the facilities are on par with Corporate Junior Colleges. The Higher Education, Collegiate Education and Technical Education were accorded higher budgetary allocation but most of the state Universities including Osmania University are facing resource crunch. For 2023-24, Osmania University has estimated expenditure of Rs.753.79 crore as against block grant of Rs.685 crore from the Government. The shortfall comes to Rs.42.65 crore after adding up an opening balance of Rs.24.36 crore. Faced with the shortfall, the Osmania University has raised steeply the tuition fee for courses in campus and constituent colleges drawing the ire of the University students. Through you I request...

عثمانیہ یونیورسٹی کے جو پیسے کم ہو رہے ہیں، وہ زیادہ نہیں ہیں۔

It is only Rs.42 crore.

آپ عثمانیہ یونیورسٹی کے لئے 50 کروڑ روپے جاری کردیجئے۔ یونیورسٹی نے مختلف کورسس کے لئے جو فیس بڑھائی ہے، وہ فیس کم ہو جائے گی۔ فیس بڑھانے کی وجہ سے طلبہ جو احتجاج کر رہے ہیں، وہ احتجاج بھی ختم ہو جائے گا۔ زیادہ پیسہ نہیں ہے۔ اگر 50 کروڑ نہ ہو سکے تو آپ صرف 20 کروڑ روپے ہی دے دیجئے۔

There are so many other issues which need proper attention of the Government. I hope that the Government would tackle these issues to the satisfaction of all the stakeholders. I am confident that all the issues which have been brought to your notice by me will be attended by this Government. This Government is doing step by step improvement in all the fields and I am sure that...

تعلیم کے میدان میں سرکاری اسکولس، جونیئر کالجس، ڈگری کالجس اور یونیورسٹیز کے تعلق سے میں نے جو کہا ہے، ان پر بھی تلنگانہ حکومت سنجیدگی کے ساتھ غور کرے گی اور ان پر ضروری اقدامات کرے گی۔ ہم کوشش کریں گے کہ بیکلاروں تلنگانہ صرف ایک یا دو شعبوں میں بیکلار نہ رہے بلکہ بی آر ایس حکومت اور کے سی آر کی قیادت میں تعلیم کے شعبہ میں بھی تلنگانہ بیکلار ہوگا۔ میں نے جتنے بھی مسائل اٹھائے ہیں، امید کرتا ہوں کہ حکومت ان کا نوٹ لے گی بالخصوص اردو کے تعلق سے، اردو اساتذہ کے تعلق سے، اردو طلبہ کے تعلق سے اور اردو اسکولس کے تعلق سے میں نے جو کہا ہے، ان پر ضرور غور کیا جائے گا۔ اسپیکر صاحب! میں پھر سے آپ کے ذریعہ سیتا اندر اریڈی صاحبہ کا شکریہ ادا کرتا ہوں اور ان سے درخواست کرتا ہوں کہ وہ ایک میٹنگ بلائیں تو ہم بیٹھ کر اردو کے مسائل آپ کے سامنے رکھیں گے۔

I thank you very much for giving me this opportunity.

جناب ٹی۔ ہریش راؤ (JANAB T.HARISH RAO): اکبر صاحب! آپ نے Health کے بارے میں بات نہیں کی۔

جناب اکبرالدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): ہے صاحب! Health کے بارے میں بھی میرے پاس مواد تیار ہے۔

5.45 సా. Hon'ble Speaker Sir, on the request of Hon'ble Finance & Health Minister, I have to continue with the other subject. Now coming to the Discussion on the Measures taken by the Government for strengthening the Health Sector in the State, I would like to touch upon a few issues. Compared to the situation that prevailed at the time of formation of Telangana State in June 2014, there has been a tremendous transformation in the Medical & Health Sector in the State. Thanks to the various initiatives taken by the Government and the higher budgetary allocation made for Medical & Health sector in the State's Budget for the last 10 years, Telangana has crossed several milestones, overtaking many other States in the country. When we talk about the field of health, I complement the Telangana Government for achieving 100% immunisation of children. I congratulate the Hon'ble Health Minister for this. In the year 2022 the infant mortality rate has decreased to only 211. This is also a very big achievement by the Telangana Government Sir. The state has filled up 22,455 vacancies of Doctors, Nurses and Paramedical staff in the last nine years and recruitment of another 6880, Nurses and other paramedical staff is in progress. I congratulate the Government for this achievement. The Government has decided to set up medical colleges in each of the 33 districts in the Telangana State from only 5 Government colleges in 2014. The State now has 26 Government Medical Colleges and 8 Government Medical Colleges have been sanctioned recently. I congratulate the Finance Minister, I congratulate the Government of Telangana and I congratulate the Hon'ble Chief Minster, K.C.R. saheb under whose leadership the health sector is growing and achieving a milestone.

Hon'ble Speaker Sir, the State has highest number of MBBS seats per lakh of population and second highest Post Graduates seats per lakh population. The number of MBBS seats in Government Medical Colleges has increased four folds to 3550 now and the number of P.G. seats in Government Medical Colleges has more than doubled to 1316 now. Hon'ble Speaker Sir, when I congratulate the Hon'ble Finance Minister and the Health Department and the Hon'ble Chief Minster under whose able leadership this achievement is happening, at the same time, through you, I would like to ask the Hon'ble Finance Minister saheb to kindly give a reply when he would rise to give us the reply as to what is the amount that is spent to make one MBBS Doctor? What is the amount that is incurred to make one Doctor? Also give me the details as to what is the amount that is incurred to make one Post Graduate and also the amount incurred to make one Super Specialist. The reason why I am asking this is that the people need to know what is it that the Government is spending to make one Doctor, what is it the Government spending to make one Post Graduate and what is that Government is spending to make one Super Specialist. At the same time, I would like the Hon'ble Finance Minister to give details as to how much of faculty and how much of teaching and non teaching staff is required for establishing one Medical College with a hospital. Also kindly give details as to what is the amount that would be incurred per month and per year on establishment and running of one medical college with a hospital. People need to know that. People think that it is very easy to establish a Medical College and a hospital. It is not that easy to establish a Medical College and a hospital because we run a Medical College and a hospital and we know how tough it is. It is very tough to run a Medical College and a hospital.

I would like to bring to your kind notice that as far as Post Graduate studies are concerned, in the other States in the convenor quota, the fees is reimbursed for Post Graduate students by the State Government and after completion they are absorbed as Senior Residents in the Government Colleges. But Sir, in the other States the convenor quota fees is borne by the student and the stipend is paid by the State Government. Sir, I request you to kindly look into this. If it is possible we should also implement that. The reason why I am saying this is that when we say that the number of Post Graduate seats in Government

Medical Colleges is more than doubled to 1316 now, for every Post Graduate a stipend has to be paid. For every Post Graduate student you have to pay him monthly money. If I am not wrong, it is somewhere around 53 or 56 thousand rupees which they have enhanced it now.

If you have to see this amount of Rs.1,316/-, if this amount goes up, it is a burden. As per my calculation, the State Government would require more than Rs. 1000 crores per month for payment of stipend to UG and PG interns, Post Graduates and Senior Residents.

So, we need to see that we have to have a good planning for that also. Sir, going further ahead, besides taking up the work of augmentation of Nizam's Institute of Medical Sciences from 1500 to 3500 bed capacity, the Hon'ble Chief Minister has also decided to establish 5 Super Speciality Hospitals apart from a 2000 bedded hospital in Warangal city . 4 Super Speciality Hospitals are being established in Hyderabad with 1000 to 1200 beds each. The Government hopes to raise the total number of hospital beds in all Government Hospitals in the state to 50,000. It is a very big and ambitious programme that the Government is taking up. It is not easy. I congratulate you for this. It has been a wonderful work in this field.

At the same time, when I say that ...

محترمہ ڈی ایم صاحب NIMS کو آگے بڑھانے کا مصمم ارادہ رکھتے ہیں تو اسپیکر صاحب! آپ بھی جانتے ہیں کہ ہمارے پرانے شہر کا ایک ہی سرکاری دواخانہ ہے اور وہ عثمانیہ دواخانہ ہے۔ ہم عثمانیہ دواخانہ کے تعلق سے بار بار بولتے رہے۔ آج میں یہاں کھڑے ہو کر پھر یہ بات دہرا رہا ہوں کہ آپ عثمانیہ دواخانہ کو نیا بنایئے۔ جب میں عثمانیہ دواخانہ کی بات کرتا ہوں تو اس کے ساتھ ہی ساتھ میں یہ بھی ضرور کہنا چاہتا ہوں کہ آپ خاص توجہ رکھئے کہ عثمانیہ دواخانہ میں موجود مسجد اور قبرستان کو کوئی بھی ہاتھ نہیں لگائے گا۔ یہ ضروری ہے۔ کیونکہ بعض لوگوں کی ناتجربہ کاری کی وجہ سے حال ہی میں جو کام ہوئے ہیں ان سے حکومت کی نیک نامی متاثر ہوئی ہے۔ میں امید کرتا ہوں کہ آپ عثمانیہ دواخانہ کے تعلق سے غور کریں گے۔

اس کے ساتھ ہی ساتھ محترم اسپیکر صاحب! میں ایک اور بات آپ سے کہنا چاہتا ہوں کہ میں نے بار بار منسٹر صاحب کو بتایا ہے اور لے جا کر بھی دکھایا ہے۔ آج آپ کی کو بھیج کر دیکھئے کہ چارمینار یونانی دواخانہ کا کیا حال ہے۔ اگر اس پر توجہ نہیں دی گئی تو عثمانیہ دواخانہ کی عمارت کی طرح وہ عمارت بھی گر جائے گی۔ ہوتا یہی ہے کہ ہماری عمارتیں عدم توجہ کا شکار ہوتی ہیں، ان پر کوئی توجہ نہیں دی جاتی اور وہ خستہ حال اور dilapidated condition میں ہو جاتی ہیں اور پھر کہا جاتا ہے کہ اس کے اندر جائیں گے تو لوگ مر جائیں گے، لہٰذا اس عمارت کو گرا دو، اور اس طریقہ سے ہمارے اسلاف کی یادگار نشانیوں کو مٹا دیا جاتا ہے۔ میں امید کرتا ہوں کہ منسٹر صاحب نظامیہ طبی کالج پر توجہ دیں گے۔ آپ اس کے لئے کچھ پیسہ دیجئے۔ میں دس سال سے اس کے بارے میں پکار رہا ہوں، چیخ رہا ہوں اور چلا رہا ہوں لیکن آج بھی اس پر کوئی توجہ نہیں ہے۔ وہ بھی گر جائے گا۔ عثمانیہ دواخانہ گرنے کے قریب ہے، گر رہا ہے، اب یہ بھی گر جائے گا۔ تو خدارا! آپ نظامیہ طبی کالج پر توجہ دیجئے کیونکہ اس کا بہت برا حال ہے۔ میں امید کرتا ہوں کہ آپ اس پر بھی توجہ دیں گے۔

میں نے آپ سے کچھ دن پہلے بھی کہا تھا کہ چندرائن گٹہ میں ہارس ایریا اسپتال ہے۔ ایسے ہی قلعہ گولکنڈہ میں ہمارا دواخانہ ہے۔ ایسے ہی ناپلی ہاسپٹل ہے۔ میں نے اس تعلق سے بھی کہا تھا۔ میں پھر سے کہہ رہا ہوں۔ محترم اسپیکر صاحب! مجھے کہتے ہوئے افسوس ہوتا ہے کہ حلقہ اسمبلی بہادر پورہ میں پالم روڈ، کاماٹی پورہ میں ایک چھوٹا سا اسپتال ہے۔ اس کی بڑی زمین ہے۔ آپ اس دواخانہ کے لئے کچھ پیسہ دیجئے تاکہ ہم اس کو ترقی دے سکیں۔ 100 بستر کا ایک دواخانہ پالم روڈ پر آ سکتا ہے۔ 150-100 بستر کا دواخانہ گولکنڈہ میں آ سکتا ہے اور 200-100 بستر کا دواخانہ ہم ہارس میں قائم کر سکتے ہیں۔ ہم بار بار بولتے رہے کہ ان سارے دواخانوں میں ڈائلاسس سنٹر کی بھی ضرورت ہے۔ ہم امید کرتے ہیں کہ منسٹر صاحب ڈائلاسس سنٹر کے تعلق سے بھی ضرور ہمدردی کے ساتھ غور کریں گے اور پرانے شہر کے لوگوں کی صحت کے تعلق سے بھی وہی دلچسپی لیں گے جو ریاست کے دوسرے علاقوں کے لوگوں کی صحت کے تعلق سے آپ لیتے ہیں۔

5.50 సా. Sir, another welcome initiative is the decision to establish a 100 bedded hospital in every Assembly Constituency in the State. Such hospitals are sanctioned in 107 Assembly Constituencies. I thank the Hon'ble Chief Minister Saheb and I thank the Finance Minister & Health Minister Saheb and Government of Telangana for this achievement. Another good initiative has been the establishment of Basti Dawakhanas in the Municipal Areas of the State particularly in GHMC area. There is a need to strengthen these Basti Dawakhanas with more staff, stocking of adequate quantities of medicines, equipping them with diagnostic facilities etc. Also there is a need to establish more dialysis centres all across the State to provide free dialysis to the poor patients. Hon'ble Speaker Sir, when I talk about poor patients, I would like to request through you which I am requesting for the last five years is about Aarogyasri rates. Aarogyasri rates need to be enhanced and needs to be corrected Sir.

It has been more than 10 years that the Aarogyasri rates have not been enhanced. But, at the same time, I thank the Telangana Government for increasing the amount from two lakhs to five lakhs. This is a very good initiative and I thank the Government. Sir, when I say to increase the Aarogyasri tariff, I request the Hon'ble Minister Saheb kindly to review all the hospitals which are permitted to take-up Aarogyasri cases and if they are not taking up Aarogyasri cases their registrations should be cancelled. The moment you are going to enhance the rates, all these hospitals will jump in that. When the rates are less, they don't want to take the cases. When the rates are enhanced they will jump. So, before enhancing Sir, you should call for the list of all the empanelled hospitals under Aarogyasri and see that which hospital has not taken or admitted Aarogyasri patients for a long time...

صاحب! آپ ان کا رجسٹریشن cancel کیجئے اور نئے دواخانوں کو اس میں شامل کیجئے۔

At the same time, Malla Reddy Sir is here. He will agree with me.

صاحب! ٹیچنگ ہاسپٹلس کے لئے آرگیمری کے تحت بہت سے کیس ہیں، جو صرف سرکاری دواخانوں میں ہیں۔ آپ ان کیسوں کو teaching hospitals کو دیجئے۔

If you are going to give those cases to Teaching Hospitals, the Teaching Hospitals will get teaching material. Now that you are coming up with so many hospitals and so many Medical Colleges, I am sure the private Medical Colleges will have a tough time getting the OP and getting the IP. For that I request the Hon'ble Finance Minister Saheb/Health Minister Saheb to kindly see that these cases under Aarogyasri which can be taken up only in Government Hospitals should be allowed to private hospitals that too only to teaching hospitals who have Medical Colleges.

Hon'ble Speaker Sir, KCR Kit Scheme and KCR Nutrition Scheme are good initiatives which have led to increase in institutional deliveries to 100%. The KCR Nutrition Scheme introduced in 2022 is expected to benefit six lakh pregnant women every year.

یہ میں اس لئے بتا رہا ہوں کہ کے سی آر کٹ حکومت کی ایک غیر معمولی کامیابی ہے۔ میں اس کے لئے مبارکباد دیتا ہوں۔

I would like to point out that the record allocation of Rs.11,595 Crores for Health and Medical Services in the State Budget for 2023-24 works out to 3.99% of the total budget. In the previous Financial Year 2022-23, Rs.10,711 Crores was allocated which works out to 4.17% of the total budget. Allocation for upgradation of facilities and provision of infrastructure and equipment in teaching hospital in the State Capital are also not adequate. Sir, Osmania, Gandhi, Niloufer, Chest, MNJ Cancer, Fever, ENT, Sarojini Devi Eye Hospital, Mental Hospital, Maternity Hospital at Petla Burj, Sultan Bazar, Shah Ali Banda and Area Hospitals at Barkas, Malakpet, Golkonda, Nampally and King Koti require more funds for expanding the facilities and addition of beds since there is rising demand for deliveries and surgeries at the Government Hospitals to avail benefits under KCR Kit Scheme. Hon'ble Speaker Sir, Gandhi Hospital and Osmania Hospital are running out of beds since they are flooded with hoards of patients suffering with serious diseases and requiring urgent treatment. Sir, there is overcrowding in Emergency, Gynaecology Medicine and Surgical wards of these two general Teaching Hospitals. Although the Gandhi Hospital has a strength of 1900 beds, even then it is not able to meet the current requirement. It is a premier tertiary care institution but the patients have to sleep on the floor. Sir, I have also spoken about the Osmania Hospital.

ٹیچنگ دواخانے کے بارے میں بھی میں نے آپ سے کہا ہے۔ میں امید کرتا ہوں کہ آپ اس پر بھی غور و خوض کریں گے۔ اسی طرح ہم C.M. Relief Fund کے تحت کئی درخواستیں دیتے ہیں۔ ان میں ہم جو amount دیتے ہیں، جیسے اگر ایک لاکھ روپئے کا مانگ دیتے ہیں تو اس میں مریض کو صرف پچاس ہزار روپئے ہی ملتے ہیں۔ تو میں آپ کے ذریعہ وزیر صحت کی توجہ اس بات پر لانا چاہتا ہوں کہ

serious ailments کے لئے ہم سی ایم ریلیف فنڈ کے تحت جو درخواستیں دیتے ہیں، جتنا پیسہ treatment کا آرہا ہے، آپ کم از کم اس کا 80% تو بھی دے دیں تو بڑی مہربانی ہوگی۔ اس سے غریبوں کا فائدہ ہوگا۔ میں امید کرتا ہوں کہ آپ اس پر بھی ضرور توجہ دیں گے۔ میں نے جو جو مسائل اٹھائے ہیں، امید کرتا ہوں کہ آپ ان پر ہمدردانہ غور کریں گے۔ میں آپ سے پھر سے یہ بات ضرور کہوں گا کہ ریاست تلنگانہ Health sector میں بہت تیزی سے آگے بڑھ رہا ہے اور وہ دن دور نہیں جب ہمارے ملک بھارت میں تلنگانہ صحت کے شعبہ میں No.1 State ہوگا۔ میں اس کے لئے آپ کو مبارکباد دیتا ہوں۔ آپ نے مجھے جو موقع دیا، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, మనం చర్చిస్తున్న రెండు అంశాల్లో ఒకటేమో – ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం. రెండవది – జ్ఞానవంతమైన తెలంగాణ కోసం. వీటిమీద పెట్టేటువంటి బడ్జెట్ నిధులను Expenditure కింద చూడకూడదు, investment కింద చూడాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చాలాసార్లు చెబుతుంటారు. ముఖ్యమంత్రి గారి మాటల్లో చెప్పాలంటే వారికి జ్ఞానాన్ని, ఆరోగ్యాన్ని గనుక అందిస్తే వారి కాళ్లమీద వారు నిలబడి బ్రతికే శక్తి సంతరించుకుంటుంది. వారి అభివృద్ధిలోనే తెలంగాణ రాష్ట్రం వికశిస్తుందని చెప్పి చాలా సందర్భాల్లో ముఖ్యమంత్రి గారు చెబుతుంటారు.

6.00 సా. నేను అంకెలల్లోకి పోను. కానీ రెండు విషయాలు మాత్రం స్పష్టం చేస్తాను. ఒకటి, Number of Residential Schoolsని పెద్ద ఎత్తున పెంచుకున్న మాట వాస్తవం. కానీ తెలంగాణ వచ్చే నాటికి 28 లక్షల మంది విద్యార్థులు ఉండేవారు, ఇప్పుడు ఆ విద్యార్థుల సంఖ్య 22 లక్షలు అని మంత్రిగారు చెపుతున్నారు. నాకు తెలిసి ఆ సంఖ్య కూడ తగ్గిపోయింది. ఎందుకంటే స్కూళ్ళలో విద్యార్థుల సంఖ్య తగ్గితే టీచర్ల సంఖ్య కూడా తగ్గుతుందని అక్కడక్కడ స్కూళ్ళలో కూడా ఎన్‌రోల్ చేసి చూపిస్తున్న సంగతి మనకు తెలుసు.

గవర్నమెంటు స్కూళ్ళు టిప్‌టాప్‌గా వున్నాయని ఇన్ని కార్యక్రమాలు చేసుకున్నప్పటికీ కొన్ని మౌలిక విషయాల పట్ల మాత్రం ఎక్కడో కొంత మనం వెనుకడుగులో ఉన్నామనే సత్యాన్ని గుర్తించాలి. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే సభలో 100 శాతం అక్ష్యరాస్యత ఉన్నది, ఎక్కడిలెక్కలివి, ఎవరు ప్రచురిస్తున్నారని వారు పదేపదే చెపుతుంటారు. కానీ ఈరోజుకీ కూడా విద్యారంగంలో క్రింది నుంచి పైకి చూస్తే నాలుగవ స్థానంలో మనము, మూడవ స్థానంలో బీహార్ ఉంది. 72 శాతం అక్ష్యరాస్యతతో మనం, 70 శాతం అక్ష్యరాస్యతతో బీహార్ రాష్ట్రం ఉంది. ఇప్పటికీ కూడా 100 శాతం అక్ష్యరాస్యతని మనం సాధించలేకపోయాము. రాష్ట్రంలోని ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూళ్ళు, కాలేజీలు ఎలా ఉన్నాయో అక్కడక్కడ మనం చూస్తున్నాము కాబట్టి దీన్ని పూర్తి స్థాయిలో సరిచేసుకునే అక్కర వుందని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా మీరు గవర్నమెంటు స్కూళ్లనే చదివారు, గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా దుబ్బాక గవర్నమెంటు స్కూల్లోనే చదివారు. మన చిన్నతనంలో గవర్నమెంటు స్కూల్లో హెడ్‌మాస్టరు వస్తున్నారంటే సైలెంటు అయిపోయేవాళ్ళం. ఎప్పుడో రెండు మూడు నెలలకు ఒకసారి నాదర్సాబ్ వస్తున్నాడంటే (ఇప్పటి మన ఎం.ఇ.ఒ) మూడునాలుగు రోజుల ముందే అన్ని రకాలుగా ప్రిపేరు అవుతుండేవాళ్ళం. కానీ ఈరోజు ఆ హెడ్‌మాస్టర్లు ఆ నాదర్సాబ్‌లు స్కూళ్లలో పర్యవేక్షించే స్థాయిలో లేరు. ఇంతకుముందు అక్బరుగారు కూడా చెప్పారు. 12 జిల్లాలలో మాత్రమే రెగ్యులర్ డి.ఇ.ఒ ఉన్నారు. ఈరోజు ఎం.ఇ.ఒలు కేవలం 18 మంది మాత్రమే ఉన్నారు 591 పోస్టులు ఖాళీ ఉన్నట్టుగా వారు చెప్పారు. నేను కూడా అదే చెపుతున్నాను. 5418 హెడ్ మాస్టర్లుకు, 2218 మంది మాత్రమే ఉన్నారు. ఈ పర్యవేక్షణలో ఎన్నివేల కోట్ల రూపాయలు పెట్టినప్పటికీ కూడా దీన్ని పూర్తి స్థాయిలో అమలుచేయలేనటువంటి అధికార యంత్రాంగం

లేకపోయినట్లయితే అది వల్లకాడులా ఉంటుందనే విషయం మనకు తెలును. ఏ ఇన్స్టిట్యూషన్‌కైనా హెచ్.ఒ.డి లేదా దాన్ని వర్యవేక్షించేవాళ్లు లేకపోతే ఫలితాలు ఎలా ఉంటాయో మనం చూస్తున్నాము. కాబట్టి తక్షణమే అన్ని పోస్టులను కూడా భర్తీ చేసే మెకానిజంని, ఆ కార్యాచరణని ప్రభుత్వం ప్రకటించాలని, దాన్ని అమలుచేయాలని కోరుతున్నాను.

న్యూళ్లలో కంటిన్‌జెన్సీ ఎంప్లాయిమెంట్ పేరిట గత 30-35 ఏళ్ళుగా చాలా మంది వనిచేస్తున్నారు. గతంలో నేను ఫైనాన్స్ మినిస్టరుగా ఉన్నప్పుడు వాళ్ళ జీతం రూ.1623/- ఉంటే దాన్ని రూ.4000/-లకు పెంచాము. ఇంకా చాలా మంది కంటిన్జెన్సీ ఎంప్లాయీస్ ఇప్పటికీ అదే 1600 రూపాయల పైచిలుకు జీతానికి వనిచేస్తున్నారు. 30-40 ఏళ్ళుగా న్యూళ్లలో వనిచేసినప్పటికీ వాళ్ళు ఉద్యోగం నుంచి దిగిపోయాక ఎలాంటి డబ్బులు వచ్చే అవకాశం లేదు కాబట్టి, ఆ కంటిన్జెన్సీ ఎంప్లాయీస్ ఎవరైతే ఉన్నారో వారి జీతాన్ని 10,000 రూపాయలకు పెంచి ఉన్న వారినైనా కాపాడుకోవాలని నేను కోరుతున్నాను.

కొన్ని న్యూళ్లలో హెడ్‌మాస్టరే క్లాను రూంలు తెరిచి గంట కొట్టే పరిస్థితి ఉన్నది. అన్నీ న్యూళ్ళలో విధిగా అటెండర్లను పూర్తిస్థాయిలో నియమించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

గురుకుల పాఠశాలల గురించి మనం ఇప్పటిదాకా చెప్పుకున్నాము. వాటిలో రెవల్యూషనరీ మార్పులు వచ్చాయి. ఐదు లక్షల మంది విద్యార్థుల నుంచి ఏడు లక్షల విద్యార్థుల వరకు మనం పెంచుకున్నాము. ఈ గురుకులాలు వచ్చిన తరువాత హాస్టళ్ళు బంద్ అయ్యాయనే మాట వాస్తవం. కానీ ఈరోజుకీ 30 లక్షల మంది విద్యార్థులు ఇంకా ప్రైవేటు విద్యా సంస్థల్లోనే చదువుకుంటున్నారు. అంటే పూర్తి స్థాయిలో మన విద్యాలయాల మీద, మన న్యూళ్ళ సిస్టం మీద నమ్మకం రాలేదు అనడానికి ఇది నజీవ సాక్ష్యం. 15,20 వేల జీతానికి వనిచేసే వాళ్లు కూడా వాళ్ళ పిల్లలను ప్రైవేటు న్యూళ్లలో చదివిస్తూ సంవత్సరానికి 50 వేలు, లక్ష రూపాయలు పిల్లల పై ఖర్చు చేస్తున్నారు. ఈ ప్రైవేటు న్యూళ్ల ఫీజుల విషయంలో ప్రభుత్వం కొంత నియంత్రణ పెట్టాలని కోరుతున్నాను. కమిటీలు, రిపోర్టులు వచ్చినప్పటికీ కూడా ఎక్కడో వాటిమీద సరైన చర్య తీసుకోకపోవడం వల్ల మధ్యతరగతి ప్రజానీకం, మిగతా వాళ్ళు ఇబ్బందివడే ఆస్కారం ఉంది. ప్రైవేటు న్యూళ్లలో మినిమం 50 వేల రూపాయల నుంచి ఐదు, వది లక్షల వరకు ప్రైమరీ లెవల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు కాబట్టి ఈ ఫీజుల పై నియంత్రణ పెట్టాలని నేను కోరుతున్నాను.

ఈ సమగ్ర శిక్షణలో కెజిబివి, ఆర్‌యుఆర్ఎస్, బోధనేతర సిబ్బంది, పిజిసిఆర్‌టి, సిఆర్‌టి, పిఇటి, ఎఎన్ఎం, అకౌంటెంట్స్, కుక్స్, వాచ్‌మెన్, స్కావెంజెర్స్, క్రాఫ్ట్, కంప్యూటర్ టీచర్స్., ఇలాంటి వారినందరినీ రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి వారికి ఎగ్జామ్ పెట్టి సెలక్షన్ చేశారు. గత 20-22 సంవత్సరాలుగా వారు వనిచేస్తున్నారు. ఒరిస్సా, హరియానా, ఢిల్లీ, మహారాష్ట్ర అనేక రాష్ట్రాలలో వీరిని పర్మినెంటు చేశారు కానీ తెలంగాణలో మాత్రం వీరిని వర్మినెంటు చేయలేదు. మన ప్రక్కకున్న మహారాష్ట్రలో వారికి రూ.30,500/లు, ఆంధ్రప్రదేశ్‌లో రూ.34,000/లు ఇస్తుంటే తెలంగాణలో మాత్రం ఇప్పటికీ రూ.19,500/లు మాత్రమే ఇస్తున్నారు. వారికి హెల్త్ కార్డులు లేవు, ఉద్యోగ భద్రత లేదు. కనీసం ప్రక్కకున్న ఆంధ్రప్రదేశ్‌లో మాదిరి మన వాళ్లకు జీతభత్యాలు ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఒకవేళ వీలైతే ఒరిస్సా, ఢిల్లీ, హరియాన రాష్ట్రాలలో చేసినట్లు వారందరినీ వర్మినెంటు చేయాలని కూడా తమరి ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

బానర ఐఐఐటి గురించి తమరికి తెలును అధ్యక్షా. ఈరోజు కేటిఆర్ గారు, మంత్రిగారు స్వయంగా వెళ్ళారు అక్కడకి. ఎంత పెద్ద ప్రెస్టేజియస్ ఇనిస్టిట్యూషన్లు ఉన్నప్పటికీ కూడా ఇన్‌చార్జుల వ్యవస్థ ద్వారా వాటిని నడిపితే ఫలితాలు ఎలా ఉంటాయనేదానికి నజీవ సాక్ష్యం బానర ఐఐఐటి. దయచేసి అలాంటి ప్రెస్టేజియస్ ఇనిస్టిట్యూషన్లు ఎక్కడ

ఉన్నప్పటికీ అక్కడ పూర్తి స్థాయిలో నియామకాలు జరపాలి తప్ప ఈ ఇన్‌చార్జ్‌ల వ్యవస్థ ఉండకూడదని నేను కోరుతున్నాను.

ఇంటర్మీడియట్, డిగ్రీలలో 72 శాతం అధ్యాపకుల ఖాళీలు ఉన్నాయని అక్బరుద్దీన్‌గారు చెప్పారు. ఖాళీలు ఉన్నాయని నేను భావించను అధ్యక్షా. అన్నిటిలో లెక్చరర్లు ఉన్నారు, కానీ వారంతా గెస్ట్ లెక్చరర్లుగా ఉన్నారు. ఈరోజు రెసిడెన్షియల్ స్కూళ్ళలో, కెజిబివిలలో గెస్ట్ టీచర్లు ఉన్నారు. అనేక రకాల స్కూళ్ల నుంచీ మొదలు పెట్టి డిగ్రీల వరకు కూడా గెస్ట్ లెక్చరర్ల వ్యవస్థ ఉంది. దాదాపు 15,600 మంది గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్నారు. ఈ రెసిడెన్షియల్ స్కూళ్లలో, సొసైటీల క్రింద పనిచేసే వాళ్లను ప్రతి సంవత్సరం ఆటోమేటిక్‌గా రెన్యువల్ చేస్తున్నారు. కానీ కాలేజీలలో పనిచేసే లెక్చరర్లను మాత్రం ప్రతీ సంవత్సరం రెన్యువల్ చేయడం లేదు. వాళ్లని పాపం రెన్యువల్ చేయకపోతే కోర్టుకు వెళ్ళి తెచ్చుకున్నారు. గతంలో శాసనసభలో నేను ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు ముఖ్యమంత్రిగారే స్వయంగా ఈ అంశాన్ని పరిశీలించమని వారికి చెప్పాను. పిల్లల ఫీజులు, ఇంటి కిరాయిలు, పాల బిల్లులు, బ్రతుకుదెరువు 12 నెలలు ఉంటాయి తప్ప 8 నెలలు ఉండవు. కాబట్టి దయచేసి వాళ్లకి 12 నెలల జీతంతో కూడిన రెన్యువల్ ఉండాలి తప్ప 8 నెలల జీతం ఇస్తే .. అందులోనూ క్లాసులు చెపితేనే వాళ్ళకు పైసలు వస్తాయి. ఒక క్లాసు చెపితే 390 రూపాయలు వస్తాయి. అధ్యక్షా గౌరవ మంత్రిగారికి తెలుసు, ఒక లెక్చరర్‌కి మాగ్జిమం 72 క్లాసులు ఉంటాయి. ఒక్కొక్క సారి లెక్చరర్లు లేకపోతే ఆ లెక్చరర్ 140 క్లాసులు తీసుకున్నప్పటికీ 72 క్లాసులకే డబ్బులు కట్టి ఇస్తారు తప్ప 73వ క్లాసుకి డబ్బులు ఇవ్వరు. కానీ వాళ్ళకి జీరో క్లాసులు వచ్చినపుడు మాత్రం జీతం ఇవ్వరు. మనకి స్కూళ్లకి, కాలేజీలకు హాలీడేలు వస్తే సంబరమయితే, ఆ లెక్చరర్లకు మాత్రం హాలీడేలు వచ్చినపుడు విషాదం ఉండే ఆస్కారం ఉంటుంది. కొన్ని సందర్భాలలో వారికి నాలుగు వేలు, ఐదు వేలు జీతం వచ్చిన సంఘటనలు కూడా ఉన్నాయి. కాబట్టి పి.హెచ్.డిలు డబుల్ పి.జిలు చేసిన వాళ్ళు అన్ని రకాల అర్హతలు ఉన్నవాళ్ళే లెక్చరర్లుగా సెలక్టు అయ్యారు కనుక అలాంటి లెక్చరర్లకి మీరు సంవత్సరమంతా జీతం ఇవ్వాలని, వారికి మినిమం సాలరీ 20-25 వేలు ఇవ్వాలని, పేరుకే లెక్చరర్ కానీ దీనంగా బ్రతికే ఆస్కారం ఉంటుంది కాబట్టి ఆ సమస్యని తప్పకుండా పరిష్కరించాలని తమరిద్వారా కోరుతున్నాను.

6.10 సా. అధ్యక్షా, ఆనాడు విశ్వ విద్యాలయాల గురించి మీరు, నేను ఇక్కడ పోరాటం చేశాము. ఈరోజు మనకి 12 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఒక్క పర్మనెంట్ పోస్టు కూడా భర్తీ కాలేదు. టెంపరరీ టీచర్లతో నడుస్తుంది తప్ప, ఎక్కడా కూడా ఖాళీలు నింపలేదు. నాన్-టీచింగ్ స్టాఫ్ విషయంలో కూడా 2014 నుండి రిక్రూట్‌మెంట్ జరపలేదు. ఈ మధ్యకాలంలో మేము ఖాళీలు గుర్తించాము, నోటిఫికేషన్ ఇస్తామని చెబుతున్నారు కాని ఒక్కటి మాత్రం సత్యం. ఇవ్వాళ గవర్నమెంట్ యూనివర్శిటీలన్నీ కూడా నిర్వీర్యమై పోతున్నాయి. ఇవ్వాళ మనం ప్రైవేటు యూనివర్శిటీలకు పర్మిషన్ ఇవ్వడం వల్ల గవర్నమెంట్ యూనివర్శిటీలను పట్టించుకోవడం లేదు. అణగారిన వర్గాల పిల్లలు చదువుకునేది ప్రభుత్వ యూనివర్శిటీల్లోనే. అక్కడ ఒక హాస్టల్ నిర్మాణం కూడా జరగలేదు. మెస్ చార్జీలు కూడా పెద్దగా పెరగలేదు. ఎంత శాతం పెరిగిందనేది ముఖ్యం కాదు. కాని ఒక ఇరవై ఏళ్ల క్రితమో, ముప్పై ఏళ్ల క్రితమో మనం ఏ మెస్‌లో అయితే భోజనం చేశామో అలాంటి వసతి నేడు లేదు కాబట్టి, అక్కడ చదువుకుంటున్న పిల్లలు పేదవాళ్లు కాబట్టి దయచేసి మనం ఆనాడు ఏ భోజనం అయితే చేశామో ఆ భోజనానికి సరిపడేటటువంటి డబ్బులు కేటాయించాలని కోరుకుంటున్నాను. రెండవ అంశం ఏమిటంటే మనం ఎన్ని చెప్పినప్పటికి కూడా హాస్టళ్లన్నీ కూడా సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల కంటే అధ్వాన్నమయిపోయినాయి. కొత్త హాస్టల్ బిల్డింగులు కట్టడం లేదు. చాలా దయనీయ పరిస్థితులు ఉన్నాయి. మీరు ఒకసారి గమనించండి. ఉస్మానియా విశ్వవిద్యాలయ ర్యాంకు విషయంలో మన స్థానం 18 మెట్లు కిందికి దిగిపోయింది.

జే ఎన్ టి యు కూడా క్రిందికి దిగిపోయింది. ఈ విశ్వవిద్యాలయాల విషయంలో మనం కొంత కేర్ తీసుకోవలసిన అవసరం ఉంది. వీటి మంచి,చెడులను గమనించవలసిన అవసరం ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- త్వరగా కంక్లూడ్ చెయ్యండి రాజేందర్‌గారు. ఎంత సమయం ఇవ్వమంటారు. ఇప్పటికే 15 నిమిషాలయింది. Kindly cooperate.

శ్రీ టి. హరీష్ రావు:- రాజేందర్‌గారు గతంలో ఏం మాట్లాడారు అధ్యక్షా? అటునుంచి ఎవరన్నా హాస్టళ్లు బాగాలేవంటే, వారిక్కడ నిలబడి సన్నబియ్యంతో పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాము, నేను బీసి హాస్టల్‌లో చదువుకున్నా, ఆ రోజుల్లో పురుగుల అన్నం తిన్నాము. ఇవ్వాళ కేసీఆర్‌గారి నాయకత్వంలో కడుపునిండా అన్నం పెడుతున్నాము, తిన్నంత అన్నం పెడుతున్నాము, రేషన్ లేకుండా అన్నం పెడుతున్నాము, సన్న బియ్యంతో అన్నం పెడుతున్నావు అని అన్నగారు ఇక్కడున్నప్పుడు మాట్లాడారు. ఈరోజు ఇక్కడి నుండి అక్కడికి పోగానే, ఒక్క ఏడాదిలోనే ఏం తేడా వచ్చింది? మరీ ఏడాదిలోపలనే అంతా కింద,మీద అయిపోయిందా? ఏడాది క్రితం వారు ఇక్కడున్నప్పుడు కేసీఆర్‌గారి నాయకత్వంలో అద్భుతంగా రెసిడెన్షియల్ స్కూళ్లు నడుస్తున్నాయి, కడుపునిండా, రేషన్ లేకుండా, సన్నబియ్యంతో అన్నం పెడుతున్నాము, చికెన్ పెడుతున్నాము, గుడ్లు పెడుతున్నాము అన్ని అన్నగారు అన్నీ చెప్పారు. రికార్డులు తెప్పించి చూస్తే అంతా తెలుస్తుంది. ఆరునెలలు, ఏడాది కాలేదు, అటుపోయి అంతా ఉల్టా మాట్లాడితే నిజాలు అబద్దాలుగా మారతాయా అధ్యక్షా? వాస్తవం మాట్లాడమని నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, నేను ఒక్క విమర్శ కూడ చేయలేదు. సూచనలు చేస్తున్నాను. ఈరోజు విద్యా శాఖలో జీ.ఓ.317 ప్రకారం రూల్ 3 ఏదో ఇచ్చి, కొంతమందిని సెట్‌రైట్ చేశారు. ఇంకా రెండువేల మంది భార్యాభర్తలుగా ఉన్నవారు వందల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేస్తున్నారు కాబట్టి ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు కూడా స్వయంగా ఏం చెప్పారు– భార్యాభర్తలు ఒకటే స్థానంలో ఉంటే ఎఫెక్టివ్‌గా పనిచేసే ఆస్కారం ఉంటుంది అని ఏదైతే చెప్పారో దాని ప్రకారం ఇంకా రెండువేల మంది మిగిలిపోయారు కాబట్టి తక్షణమే వారి సమస్య పరిష్కారం చేయాలని నేను కోరుతున్నాను. ఈ రెండువేల మందిలో కూడా 90 శాతం మహిళా టీచర్లే ఉన్నారు కాబట్టి దయచేసి మీరు ఆ బాధ ఏమిటో అర్థమైనవాళ్లుగా వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను. అలాగే ఈ టీచింగ్ డిపార్టుమెంట్‌లో వాళ్లకి మెడికల్ బిల్స్ రావడం లేదు. అలాగే వారి జీపిఎఫ్ డబ్బులు కూడా సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్నాయి. భాషాపండితులను అప్‌గ్రేడ్ చేయాలని తెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రిగారు స్వయంగా చెప్పి ఉన్నారు కాబట్టి, ఆ భాషా పండితుల అప్‌గ్రేడ్ ఇంకా కాలేదు అధ్యక్షా.

అలాగే ఇంతకుముందు సభ్యులు శ్రీ గాదరి కిషోర్‌గారు చెప్పినట్లుగా డిఎస్‌సి-2008 విషయం కూడా చాలా ముఖ్యమైనది. వాస్తవానికి కోర్టు 2022లో తీర్పు ఇచ్చింది. ఇది న్యాయము, వీరిని తీసుకోండని చెప్పి. మనమే ఎందుకో సుప్రీం కోర్టుకి పోయినాము. ఇది తగదు అధ్యక్షా. కొంతమందిని సెలక్ట్ చేసి, వారికి ట్రైనింగ్ కూడా ఇచ్చారు. వాళ్లని తప్పకుండా కొనసాగించాలని నేను కోరుతున్నాను. అలాగే ఆరోగ్య శాఖ విషయంలో, సరే మొన్నటి దాకా నేను కూడా అక్కడ ఉన్నాను కాబట్టి మంత్రిగారిని నేను ఒకటే కోరుతున్నాను. కరోనా సందర్భంలో మనం వివిధ విభాగాలలో మనం అనేకమంది సిబ్బందిని తీసుకున్నాము. ఈరోజు మనకు అనేక మెడికల్ కాలేజీలు వస్తున్నాయి కాబట్టి, అనేక ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేసుకుంటున్నాము కాబట్టి దయచేసి వారిని ఇంటికి పంపకండి. ఎందుకంటే 10 ఏళ్లు, 15 ఏళ్లు పనిచేసిన వారుంటారు కాబట్టి వారిని ఎక్కడో ఒకచోట సర్దుబాటు చేసే ఆలోచన చెయ్యాలని నేను కోరుతున్నాను.

అదే విధంగా పిహెచ్‌సీను సీహెచ్‌సీలుగా అప్‌గ్రేడ్ చేసుకున్నాం, కొన్ని ఆసుపత్రులను. అందుకు సంబంధించి

2021లో జీ.ఓ.ను జారీచేసి, దానిప్రకారం 84 ఆసుపత్రులను ఈ విధంగా అప్‌గ్రేడ్ చేసుకున్నాము. వాటికి ఇంతవరకు స్టాఫ్‌ను ఇవ్వలేదు, ల్యాబ్ టెక్నిషియన్‌ను ఇవ్వలేదు. ఎక్స్‌రే మిషన్లు ఇవ్వలేదు. అసలు ఒక రూపాయి ఫండ్ కూడా ఇవ్వలేదు. దయచేసి ఈ 84 ఆసుపత్రులకు ఆ అప్‌గ్రెడేషన్ ప్రకారం ఏమి రావాలో అవన్నీ కూడా తక్షణమే మంత్రిగారు ప్రొవైడ్ చేయాలని చెప్పి నేను కోరుతున్నాను అధ్యక్షా. అలాగే సెకండ్ ఏఎన్ఎంల గురించి మిత్రులు గాదరి కిషోర్‌గారు చెప్పారు. సెకండ్ ఏఎన్ఎంలుగాని, ఫస్ట్ ఏఎన్ఎంలుగాని సేమ్ సర్వీస్ చేస్తారు అధ్యక్షా. సమాన పనికి సమాన వేతనం ఏదైతే ఇవ్వాలో దాని ప్రకారం, ఈ సెకండ్ ఏఎన్ఎంలు కూడా ఇరవై ఏళ్లుగా పనిచేస్తున్నారు కాబట్టి వాళ్లను కూడా సమానంగా గుర్తించే వెసులుబాటు ఏమిటోగాని, సమాన జీతం ఇచ్చే ఏర్పాటు చేయాలని నేను వారిని కోరుతున్నాను.

అలాగే డాక్టర్ల విషయానికి వస్తే, నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తిచేసుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కి ఐదు లక్షల ప్యాకేజీ, పది లక్షల ప్యాకేజీ అని చెబుతున్నారు. ఐదున్నర సంవత్సరాల పాటు డాక్టర్ కోర్సు చదివిన ఒక డాక్టర్ మన దగ్గర పనిచేస్తూ, నలభై వేలు, ఏభై వేల జీత భత్యాలు ఎక్కడ సరిపోతాయి అధ్యక్షా? వైద్య విద్య ఎంత ఖరీదైనదో మనం చూస్తున్నాము. కాబట్టి మన ఆసుపత్రులు డాక్టర్లతో కళకళలాడాలంటే తప్పకుండా వారికి జీతభత్యాలు పెంచకుండా సాధ్యం కాదు. ఈ విషయాన్ని గతంలో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోయినప్పుడు అవును నిజమే, ఇది పెంచాలని అన్నారు కాబట్టి ఆ ప్రకారం డాక్టర్ల జీతభత్యాలు పెంచాలని నేను కోరుతున్నాను.

నేడు విద్యాపరంగా గాని, వైద్యపరంగా గాని కేటాయింపులు మాత్రం బ్రహ్మాండంగా ఉంటున్నాయి. ఉస్మానియా ఆసుపత్రి వందకోట్ల రూపాయలు, పేట్లబురుజు యాభై కోట్లు, ఇలా చేస్తున్నాము. అయితే ఆర్థికపరంగా ఇబ్బందులు ఉండడం వలన మనం అనుకున్నట్లుగా అలకేషన్ చేసిన డబ్బులు ఇవ్వలేకపోతున్నాము. దానివలన కనీస అవసరాలు తీర్చలేకపోతున్నాము. దయచేసి ఈ రెండూ చాలా ముఖ్యమైన డిపార్టుమెంట్లు కాబట్టి, ప్రత్యేకించి వైద్యంలో కేటాయించబడిన డబ్బుల కంటే ఎక్కువ ఖర్చుచేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆసుపత్రులలో నేడు మందులు లేవు, ఎక్విప్‌మెంట్ లేకపోతే నడవదు కాబట్టి, రోగాలు రోజురోజుకి పెరుగుతున్నాయి కాబట్టి వైద్యశాఖకు కేటాయించిన డబ్బులు మొత్తం ఖర్చుచేయాలి, అవసరమైతే ఎక్కువ ఇచ్చే ప్రయత్నం చేయాలని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను అధ్యక్షా.

మనం ల్యాబ్స్ ఏర్పాటుచేసుకున్నాము. అక్కడ కూడా స్టాఫ్ లేరు. ఆ ల్యాబ్స్‌ని విస్తరించవలసిన అవసరం కూడా ఉన్నది. ఈమధ్య కాలంలో క్యాన్సర్ పేషెంట్ల సంఖ్య పెరుగుతున్నది. అలాగే కిడ్నీ పేషెంట్ల సంఖ్య కూడా పెరుగుతా ఉంది. మనం 90,80 డయాలసిస్ సెంటర్లు పెట్టినప్పటికి కూడా ఇంకా అక్కడ రెండు,మూడు రోజులు వెయిటింగ్ చేసే పరిస్థితి ఉంది కాబట్టి దయచేసి మంత్రిగారు డయాలసిస్ సెంటర్లు, ఇంకా ఎన్ని అవసరం ఉన్నాయి, పేషెంట్లు ఎంత మంది ఉన్నారు అనే లెక్కలు ఉన్నాయి కాబట్టి అవి ఎక్కడెక్కడ అవసరం ఉందో చూసి, పేషెంట్లు ఇబ్బంది పడుతారు కాబట్టి, అలాంటి పేషెంట్లకు వాళ్లవాళ్ల ప్రాంతంలోనే, వారివారి ఆసుపత్రుల్లోనే ఈ డయాలసిస్ సెంటర్లు కొత్తవి శాంక్షన్ చేసి, పూర్తి స్థాయిలో వాళ్లకు సేవలు అందించాలని కోరుతున్నాను. అలాగే క్యాన్సర్ పేషెంట్ల విషయంలో కూడా మన ఆసుపత్రిలో వారికి తగ్గట్లుగా ఎన్ని ఉన్నాయి, మనం ఏం చేయగలుగుతున్నాము, ఇంకా ఏమి చేయాలో ఆలోచించి, చేయాలని కోరుతున్నాను. స్క్రీనింగ్ పరీక్షలు బయట చేయించాలంటే ఇరవై వేల రూపాయలు, ముప్పై వేల రూపాయలు అవుతుంది కాబట్టి, ఈ స్క్రీనింగ్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది. ఈరోజు టీచింగ్ ఆసుపత్రుల్లో క్యాన్సర్ జబ్బు కూడా చేర్చి ఉన్నారు కాబట్టి అలాంటి చోట కూడా ఆధునిక వైద్యపరికరాలు ఉంటే, ఎర్లీ డిటెక్షన్ వల్ల కొంత లాభం ఉంటుంది కాబట్టి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా ఆయుష్ విభాగంలో ఇప్పటివరకు పి.జీ.లకు ఇచ్చే స్టైపెండ్ ఇవ్వలేకపోతున్నాము అధ్యక్షా. వాళ్లకి పెంచే డబ్బులు కూడా పెంచలేకపోతున్నాం కాబట్టి దయచేసి వాళ్లకు కూడా పెరిగిన ధరలకు అనుగుణంగా, అల్లోపతిలో అయితే ఏవిధంగా మనం పెంచుకుంటున్నామో, అదే విధంగా, వారితో సమానంగా వీళ్లకు కూడా పెంచాలని నేను కోరుతున్నాను.

6.20 సా. వాళ్లు డాక్టర్లే, వీళ్లు డాక్టర్లే, వాళ్లకు ఎటువంటి అవసరమున్నదో వీళ్లకు కూడా అదే అవసరం ఉంటుంది. ఆయుష్ డిపార్ట్‌మెంట్‌లో చదువుకునే పీజీలకు ఇచ్చే స్టైపెండ్ పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాలని కోరుతున్నాను. రెండవది పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు ఇవ్వాలని కోరుతున్నాను. నిమ్స్ ఆసుపత్రిలో బెడ్లు పెంచుకుంటూ పోతూ, బ్రహ్మాండంగా సర్వీసులు ఇవ్వాలని ప్రభుత్వం అంటున్నది కానీ ఆ నిమ్స్ ఆసుపత్రికి కావాల్సిన నిధులను ప్రభుత్వం సకాలంలో ఇవ్వలేకపోతున్నది. మొత్తం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో మనందరికి అందుబాటు ఉండే ఏకైక ఆసుపత్రి నిమ్స్ ఆసుపత్రి. కాబట్టి దయచేసి ఆ నిమ్స్ ఆసుపత్రికి ఎప్పుడు వెళ్లిన బెడ్లు దొరకని పరిస్థితి ఉన్నందున ఎక్స్‌పాన్షన్ కోసం భూమి పూజ చేసినందుకు సంతోషం కానీ, ఆ ఆసుపత్రికి కేటాయించిన నిధులు, జీతభత్యాలు కూడా సకాలంలో ఇవ్వలేకపోతున్నారు కాబట్టి ఆ నిమ్స్‌కు సంవత్సరానికి సుమారు 150కోట్ల రూపాయాలు ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

ఇటీవల వర్షాలు కురవడం వల్ల సీజనల్ వ్యాధులు ఉత్తర తెలంగాణ జిల్లాలో విపరీతంగా సోకే ఆస్కారం ఉన్నది. దానికి తగ్గట్టుగా ప్రభుత్వం మందులు, డాక్టర్లను, స్పెషల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. చివరగా వైద్యంలో హరీష్‌రావుగారు అవగాహన ఉన్న మంత్రిగారు కాబట్టి వారు నిరంతరం పర్యటిస్తూనే ఉంటారు. వారు మొన్న జగిత్యాల ఆసుపత్రికి సడన్ విజిట్‌కు వెళ్లి అక్కడ డాక్టర్లు ఎంత మంది ఉన్నారు మొదలుగు అంశాల గురించి మాట్లాడారు. ప్రభుత్వం డాక్టర్లకు జీతభత్యాలు, మందులు, నిధులు సరిపడ ఇస్తే తప్పకుండా మానిటరింగ్ చేస్తారు తప్ప లేకపోతే అరకొర నిధులు, అరకొర స్టాఫ్‌తో ఎన్ని చేసినా ఉపయోగం లేదు. దయచేసి వైద్యం విషయంలో వారే ఆర్థికమంత్రిగా ఉన్నారు కాబట్టి ఈ విషయంలో ఆలోచన చేయాలి.

ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో కొంతమంది పనిచేస్తున్నారు, వారందరూ ఏజెన్సీల ద్వారా పని చేసే వాళ్లు, వాళ్లకు మూడు నెలలు , నాలుగు నెలలకు జీతం ఇస్తారని మనం అనుకుంటాము, కానీ ఒక్క నెల జీతం కూడా ఇవ్వరు, నాలుగైదు నెలలు వాళ్లకు నిధులు మంజూరు కాకపోతే ఎంత ఇబ్బందిపడుతున్నారో చూస్తున్నాము. చిన్న ఉద్యోగులకే అవసరాలు, బాధలు ఎక్కువ ఉంటాయి కాబట్టి, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో, ఆరోగ్యశాఖలో వేల సంఖ్యలో ఔట్‌సోర్సింగ్‌లో పని చేసే వాళ్లు ఉంటారు కాబట్టి వాళ్లకు ప్రతి నెల జీతాలు వచ్చేలా చూడాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.ఎమ్. సంజయ్ (జగిత్యాల):- అధ్యక్షా, ఆరోగ్యమే మహాభాగ్యం అనేది మన తెలంగాణ రాష్ట్రంలో సాధ్యమైందని గౌరవ ముఖ్యమంత్రిగారు నిరూపించారు. వారి అడుగుజాడల్లో నడిచే గౌరవ మంత్రివర్యులు హరీష్‌రావుగారు ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యం ఆసుపత్రుల్లో వైద్యం సామాన్యులకు అందే విధంగా వారు నిరంతరం పరితపిస్తున్నారు. మన రాష్ట్రంలో మొదటి నుంచి ఆరోగ్యమే మహాభాగ్యమనే నానుడి ఉన్నది. ఇంగ్లీషులో Health is Wealth అని చెబుతారు. ఒక వెల్త్ మాత్రమే కాదు ఆరోగ్యం బాగుంటేనే మహాభాగ్యమని దానికి మించిన ఆనందం లేదని ఎప్పటికప్పుడు మనం మాట్లాడుతుంటాము. తెలంగాణ రాష్ట్రంలో ఆసుపత్రులను బలోపేతం చేస్తూ, వైద్య విద్యలో నూతన శకాన్ని ప్రారంభించడం జరిగింది. ఆ విషయాలన్నీ చాలాసార్లు మనం మాట్లాడుకున్నాము. సమయం తక్కువగా ఉన్నందున క్లుప్తంగా నేను మాట్లాడుతాను.

తెలంగాణ రాష్ట్రం మొత్తంలో ఒక సూపర్ స్పెషాలిటీ వైద్యం కావాలంటే నిమ్స్ ఆసుపత్రి పేరు మొదట చెప్పవచ్చు. నేను జగిత్యాల ప్రాంతం నుంచి వచ్చాను కాబట్టి అక్కడి

విషయం చెబుతాను, గతంలో ఒక సామాన్యుడికి చిన్న బీమార్ వచ్చి కొద్దిగ సీరియస్ కేసు ఉంటే ఆసుపత్రి బయట నుంచే కరీంనగర్‌కి వెళ్లమని చెప్పేవారు. అక్కడ నుంచి కరీంనగర్‌కి వెళ్లగానే అక్కడ నుంచే ఎమ్‌జిఎమ్‌కి వెళ్లమని చెప్పేవారు. ఎమ్‌జిఎమ్‌కి వెళితే ఆ ఆసుపత్రిలో ఎటువంటి పరిస్థితి ఉండేదో మనకు తెలుసు. ఇవన్నీ గుర్తించిన గౌరవ ముఖ్యమంత్రిగారు నిమ్స్ ఆసుపత్రిలో 1800పడకలు ఉన్న దానికి అదనంగా ఇంకా 2000పడకలు దానితోపాటు ప్రశాంత్‌రెడ్డి అర్ అండ్ బి మంత్రిగారు ఆర్ అండ్ బి స్థలాన్ని కూడా నిమ్స్‌కు ఇవ్వడం వల్ల ఆ ఆసుపత్రి చాలా పెద్దఎత్తున విస్తరించడం జరుగుతున్నది. ఉత్తర తెలంగాణలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా అంతకుముందు ఎమ్‌జిఎమ్ ఆసుపత్రి వరంగల్ కనపడేది. తర్వాతనే ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు కనపడేవి. వరంగల్ ఆసుపత్రిలో అరకొర వసతులుంటే చాలా పెద్దఎత్తున 24 అంతస్తులతో దాదాపు 2400 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడమనేది నిజంగా గొప్ప విషయం. ముఖ్యమంత్రిగారికి ఉత్తర తెలంగాణ ప్రజలందరూ ఎల్లవేళలా కృతజ్ఞులై ఉంటారని తెలియజేస్తున్నాను. నిమ్స్ ఆసుపత్రి సరిపోదని హైదరాబాద్ నలుమూలలా నాలుగు సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులను తీసుకొనిరావడం జరిగింది. అక్కడ నూతనంగా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నాను. ఈ రకంగా ఒకవైపు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులే కాకుండా పల్లె, పల్లెన కూడా పేద ప్రజలకు వైద్యం అందే విధంగా పల్లెదవాఖానాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మధ్య కాలంలో జగిత్యాల నియోజకవర్గంలో మళ్లీ 16 పల్లె దవాఖానాలు ఇచ్చారు. నేను గౌరవ మంత్రివర్యులు హరీష్‌రావుగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. హైదరాబాద్ పట్టణంలో ఎన్నో బస్తీలు ఉంటాయి, బస్తీలల్లో సామాన్యుల కష్టనష్టాలు తెలిసిన గౌరవ ముఖ్యమంత్రిగారు దాదాపు 350బస్తీ దవఖానాలు మొదట్లో ప్రారంభించి ప్రస్తుతం దాదాపు 600వరకు తీసుకెళ్లడం జరిగింది. వివిధ బస్తీలల్లో సామాన్య, బీద, బడుగు బలహీన వర్గాల ప్రజలు వైద్యాన్ని తీసుకుంటున్నారు.

ప్రైమరీ హెల్త్ సెంటర్లను బలోపేతం చేయడం జరిగింది. ఈ ప్రైమరీ హెల్త్ సెంటర్లో గతంలో అరకొర వైద్యసేవలు ఉండేవి. మనం ఎప్పుడైనా ఆసుపత్రికి వెళ్లినప్పుడు మనం చూస్తుంటాము డాక్టర్ ఫీజు ఎంత అవుతుందో రక్తమల, మూత్ర పరీక్షలు, ఎక్స్‌రేలకు అంతకంటే పదిరేట్లు ఎక్కువ అవుతుంది. అలాంటి సమస్య లేకుండా నేడు ప్రతి జిల్లాలో డయాగ్నోస్టిక్ సెంటర్లను ఏర్పాటు చేయడం రక్త, మూత్ర పరీక్షలకు పెద్ద ఆసుపత్రులకు రాకుండా ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లినా అక్కడ నుంచి డైరక్టుగా వాహనాలల్లో .. ఉదాహరణ జగిత్యాల జిల్లా ఉందంటే అక్కడ 18 మండలాలుంటే ఒక ఆరు వాహనాలు 18 మండలాల నుండి రక్త, మల,మూత్ర పరీక్షల కోసం ఏవైతే శాంపుల్స్ ఇస్తారో వాటిని తీసుకొచ్చి ఇక్కడ టెస్టులు చేసి 24 గంటల్లో మళ్లీ పేషంట్లకు టెలిఫోన్ల ద్వారా మెసేజ్‌లు ఇస్తున్నారు. ఆ మెసేజ్‌లు తీసుకొని డాక్టర్ల వద్దకు వెళ్లి మంచి నాణ్యమైన వైద్యాన్ని పేషంట్లు పొందుతున్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటిని చూడలేదు. నేను జూన్ నెలలో జగిత్యాల ప్రభుత్వాసుపత్రికి వెళ్లినప్పుడు డయాగ్నోస్టిక్ సెంటర్‌కి వెళ్లి లిస్ట్ ఇవ్వమని అడిగితే దాదాపు 26,800మంది పేషంట్లు అక్కడ పరీక్ష చేయించుకుంటున్నారు. అంటే average holidays తీస్తే per day, more than thousand patients బ్లడ్ టెస్టులు కావచ్చు, వివిధ రకాల టెస్టులు చేయించడం జరుగుతుంది. అంటే సామాన్యుల ధనం ఎన్ని వేల కోట్ల రూపాయలు ఆదా అవుతున్నాయనే విషయాన్ని మనమందరం గుర్తుంచుకోవాలి. అందుకు మన ముఖ్యమంత్రిగారికి ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని తెలియజేస్తున్నాను. రక్తపరీక్షలు కూడా ఏవో చిన్న చిన్న రక్తపరీక్షలు కాదు, మొదట్లో దాదాపు 57రకాల రక్తపరీక్షలతో మొదలు పెట్టి నేడు 134రకాల రక్తపరీక్షలు చేస్తున్నారు. ఎల్‌ఫ్‌టి లివర్‌కి సంబంధించి, కార్డియాక్, pancreas, serum amylase పరీక్ష , థైరాయిడ్ టెస్టు ఈ

రకంగా అన్ని రకాల పరీక్షలతోపాటు టిఫా స్కాన్ చేయడం జరుగుతున్నది. ఈ మధ్యనే ప్రతి జిల్లాకు చాలా గొప్పగా ఒక రేడియాలజీ ల్యాబ్‌ను, వైరాలజీ ల్యాబ్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ రకంగా అనూహ్యమైన మార్పును ఏనాడూ ఎవ్వరూ ఊహించలేదు. ఇంతకు ముందు పెద్దలు మాజీమంత్రివర్యులు రాజేందరన్నగారు జగిత్యాల ఆసుపత్రిని మంత్రిహరీష్‌రావుగారు పరిశీలించిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ 2014వ సంవత్సరం కంటే ముందు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఏ విధంగా ఉండేదనే విషయం గురించి ఒకసారి తెలుసుకుంటే ఆనాటికి ఈనాటికి ఎన్నో రెట్లు మార్పు ఉన్నదనే విషయాన్ని మనం గుర్తు చేసుకోవాలి. ప్రభుత్వం చాలా పెద్దఎత్తున టార్గెట్ పెట్టుకున్నది కాబట్టి కొన్ని ఎక్కడైనా లోటుబాట్లు ఉండి అక్కడ అరకొర వసతులు తక్కువ ఉండి ఉండవచ్చు. నేను గతంలో ఒక సీనియర్ డాక్టర్‌గా IMA ప్రెసిడెంట్‌గా కూడా ఉన్నాను. ఎన్నడూ కూడా అప్పుడున్న ప్రభుత్వ ఆసుపత్రిలో 15మంది డాక్టర్లకు మించి ఎక్కువ మంది లేరు. వందకు పైన డాక్టర్లు ఉండాలి. ప్రస్తుతం 70పైన డాక్లర్లు ఉన్నారు అంటే ఎన్ని రెట్లు ఉన్నారో ఒక్కసారి ఆలోచన చేసుకోవాలి. ఆనాటికి ఈనాటికి సర్‌ప్రైజ్డ్ విజిట్ చేసినా దాదాపు ఆరువంతలు డాక్టర్లు ఎక్కువగా ఉన్నారు. నేను కూడా కొన్ని లోటుపాట్లు ఉన్నాయనే విషయాన్ని కూడా అంగీకరిస్తాను. 2014సంవత్సరానికి ముందు పరిస్థితి ఏ విధంగా ఉండేది, నేడు ఏ విధంగా ఉందనే విషయాన్ని చూస్తే నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నదని తెలుపుతున్నాను. వైద్య రంగంలో సామాన్యుల కోసం ఇన్ని రకాలుగా వైద్య సేవలు ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని ఒకటికి నాలుగుసార్లు మనము గుర్తించుకోవాల్సిన అవసరం ఉన్నది.

6.30 సా. అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఈరోజు ఆసుపత్రుల నిర్మాణం చేయడం జరిగింది. ప్రతి వైద్య కళాశాల కావచ్చు, అది ప్రైవేటు గాని, ప్రభుత్వం గాని ఆ ఆసుపత్రులకు...

మిస్టర్ స్పీకర్ :- తొందరగా పూర్తి చేయండి.

డా. ఎం. సంజయ్ :- అధ్యక్షా, ఒకరెండు నిమిషాలు మాట్లాడి ముగిస్తాను. 2023 సంవత్సరంలో దాదాపు 43,94,413 మందికి ఈరోజు ఆరోగ్యశ్రీ పథకంలో సేవలందినాయి. EHS (Employees Health Scheme) మరియు JHS (Journalists Health Scheme) లో 12,04,654 మందికి సేవలందినాయి. నాకు ఈ మధ్యన తెలిసిన విషయమేమిటంటే, అన్నిటికంటే ముఖ్యంగా ఈ ఆరోగ్యశ్రీ సేవలు గతంలో ప్రైవేటు ఆసుపత్రులకు వరంగా ఉండేది. కాని 2022-2023 సంవత్సరంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ ఆరోగ్యశ్రీ సేవలు ఎక్కువగా అందుతున్న విషయాన్ని ఈ సభ ద్వారా, తమరి ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను. ఒక ప్రతిపక్ష నాయకుడు ప్రెస్‌మీట్ పెట్టి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తున్నారు, పేరు కోసం ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద ఎమ్మెల్యే గారు చెక్కులు పంచుతున్నాడని చెప్పడం జరిగింది. ఆ విషయం గురించి జగిత్యాల జిల్లా పత్రికల్లో వచ్చింది, రాష్ట్ర స్థాయిలో కూడా వచ్చింది. కాని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులివ్వడమనేది మన ముఖ్యమంత్రి గారి మానవతా వాదానికి గొప్ప నిదర్శనం. ఈరోజు శాసన సభ్యులమైన మేమందరం కూడా 8 వేల నుంచి 10 వేలు, 20 వేల మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ వర్తించే వారికి ఇవ్వడం జరిగింది. గతంలో కంటే ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పథకం బలోపేతమైనది, ఎక్కువ మంది పేషెంట్స్ వినియోగించుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కొత్తగా ఏర్పాటైన మెడికల్ కాలేజీలు మరియు డాక్టర్ల నియామకానికి సంబంధించిన అన్ని విషయాలను ఇంతకుముందు ఓవైసీ గారు మరియు అందరూ కూడా చెప్పడం జరిగింది. సమయం తక్కువగా ఉంది కాబట్టి నాకు ఈ అవకాశమిచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను. జైహింద్, జై కేసీఆర్, జై తెలంగాణ.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మధిర) :- అధ్యక్షా, విద్య, వైద్యానికి సంబంధించి షార్ట్ డిస్కషన్ పైన మాట్లాడే

అవకాశమిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు. ఈ రెండూ కూడా చాలా ముఖ్యమైన అంశాలు. విద్య, వైద్యం పైన పాలకులు బాగా దృష్టి పెడితే నిజంగా ఆ రాష్ట్రం, సమాజం బాగుపడుతుంది. మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఇక్కడ ఉన్న వనరులను ప్రజలు, బిడ్డలు పెద్ద ఎత్తున ఉపయోగించుకోవచ్చు, దాంట్లో ప్రధానంగా విద్య, వైద్యం మీద బాగా నిధులు ఖర్చు పెట్టుకొని మానవ వనరులను అభివృద్ధి చేసుకోవచ్చు, తద్వారా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ప్రాంత ప్రజలు బాగా ఆశపడ్డారు. కాని దురదృష్టం ఎందుకో ఈ రాష్ట్రప్రభుత్వం ఏర్పడిన 2014 సంవత్సరం నుంచి ఈ సంవత్సరం ప్రవేశపెట్టుకున్న బడ్జెట్ వరకు కూడా చూస్తే, ప్రతి సంవత్సరం విద్య మీద కేటాయిస్తున్న బడ్జెట్ తగ్గుతూ వస్తోంది. సహజంగా అందరూ విద్య మీద బడ్జెట్ ఎక్కువగా కేటాయించి, దానిద్వారా ఇంకా బాగు చేయాలని ఆశపడతారు, పాలకులు కూడా దృష్టి పెడతారు. అత్యంత నిరాశాజనకంగా రాష్ట్రంలో పాఠశాలల పనితీరు ఉందని ఈ మధ్యనే ఎక్కడో పేపర్లో చదివాను. ముఖ్యంగా ప్రైమరీ ఎడ్యుకేషన్, హైస్కూల్‌కి సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజానీకం చాలా ఇబ్బంది పడుతున్నట్లుగా ఈ దేశంలో జరిగిన ఒక సైంటిఫిక్ సర్వేలో.....(మైక్ కట్)

శ్రీ టి. హరీష్‌రావు :- మీరు చెప్పేది రికార్డులోకి పోతుంది కాబట్టి కరెక్ట్ చేసుకుంటే మంచిది. (సభ్యులు శ్రీ భట్టి విక్రమార్క గారిని ఉద్దేశించి)

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- పోవడం కోసమేగా మేము మాట్లాడేది.

శ్రీ టి. హరీష్‌రావు :- మీరు ఒక మాట ఏమన్నారంటే, రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు విద్య మీద ప్రతీ సంవత్సరం ఖర్చు తగ్గుతూ వస్తోంది అని ఒక sweeping remark చేశారు. అలాట్‌మెంట్ గాని, ఎక్స్‌పెండీచర్ గాని as a Finance Minister, I need to correct it. విద్య మీద ఖర్చు చేసిన విషయమే నేను చెబుతున్నాను. 2014-15 సంవత్సరంలో రూ.9,518కోట్లు, 2015-16 సంవత్సరంలో రూ.14,143కోట్లు, 2016-17 సంవత్సరంలో రూ.17,649కోట్లు, 2017-18 సంవత్సరంలో రూ.17,546కోట్లు, 2018-19 సంవత్సరంలో రూ.17,400కోట్లు, 2019-20 సంవత్సరంలో రూ.18,732కోట్లు, 2020-21 సంవత్సరంలో రూ.16,000కోట్లు, 2021-22 సంవత్సరంలో రూ.21,600కోట్లు, 2022-23 సంవత్సరంలో రూ.24,603కోట్లు, ఈ సంవత్సరం బడ్జెటులో రూ.29,611కోట్లు. అంటే రూ.9,518 కోట్ల నుంచి రూ.29,611 కోట్లకు .. ప్రతి సంవత్సరం విద్య మీద ఖర్చు పెరుగుతూ వచ్చింది. కాని దురదృష్టం ఏమిటంటే మీరు ఖర్చు తగ్గుతూ వచ్చిందని ఒక sweeping remarks చేయడం కొంత బాధాకరం. మీరు దాన్ని కరెక్ట్ చేసుకుంటే we will be very happy.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, హరీష్‌రావు గారు చాలా తెలివిగా సమాధానం చెప్పారు. నేను ఏం చెబుతున్నానంటే, వారు ఎంత ఖర్చు పెట్టిందే చెప్పారు తప్ప బడ్జెట్ ప్రతి సంవత్సరం పెరుగుతోంది, దాంట్లో ఎంత శాతం ఖర్చు పెట్టింది చెప్పడం లేదు. లక్ష కోట్లు ఉన్నప్పుడు, 3 లక్షల కోట్లు ఉన్నప్పుడు మనం అలాట్ చేసే బడ్జెట్ తీరు ఏంటనేది మనం చూసుకోవాలి.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఒక్క నిమిషం, నేను అదే చెబుతున్నాను, 2014-15 సంవత్సరంలో 10.89 percent budget allotment for education. 2015-16 సంవత్సరంలో 9.69 శాతం, 2016-17 సంవత్సరంలో..... (మైక్ కట్)

SRI. T. HARISH RAO :- You are misleading the House. అయ్యా భట్టిగారూ, తెలంగాణ ప్రభుత్వం యొక్క ప్రాధాన్యతలు వేరు. విద్య అంటే కేవలం విద్యా శాఖ ద్వారా మాత్రమే కాదు ఈరోజు ఎస్సీ రెసిడెన్షియల్,

బీసీ రెసిడెన్షియల్, మైనారిటీస్ రెసిడెన్షియల్, అలాగే హెల్త్ డిపార్టుమెంట్ ద్వారా మెడికల్ ఎడ్యుకేషన్ మీద ఖర్చు పెడుతున్నాం, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ద్వారా అగ్రికల్చర్ యూనివర్శిటీని పెట్టి, పెద్ద ఎత్తున అగ్రికల్చర్ పాలిటెక్నిక్‌లు, అగ్రికల్చర్ కాలేజీలు తెచ్చినాం, హార్టీకల్చర్ కాలేజీలు తెచ్చాం, హార్టీకల్చర్ పాలిటెక్నిక్‌లు తెచ్చాం, అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా ఫారెస్ట్ యూనివర్శిటీని పెట్టి ఫారెస్ట్ కాలేజ్ తెచ్చినాం. విద్య మీద పెట్టే ఖర్చు గురించి మీరు తెలివిగా సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఎట్లా, కేవలం విద్యా శాఖ ద్వారా మాత్రమే ఖర్చును చూపించి, ఇది తక్కువ అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. విద్య మీద పెట్టే ఖర్చును విద్యాశాఖ పెట్టేదే కాదు, అన్ని శాఖలు కలిపి విద్యాశాఖ మీద పెట్టే ఖర్చును చూసి లెక్క పెట్టాల్సి ఉంటది. ఇందాక మీరు కేవలం విద్యా శాఖ మీద లెక్కలు చెప్పే ప్రయత్నం చేశారు. అట్లా పర్సంటెయిజే చెప్పాలనుకుంటే ఎడ్యుకేషన్ మీద తెలంగాణ ప్రభుత్వం పెడుతున్న ఖర్చు 2014-15 సంవత్సరంలో 15.03 శాతం, 2015-16 సంవత్సరంలో 14.05 శాతం, 2016-17 సంవత్సరంలో 14.05 శాతం. ఇట్లా మా దగ్గర లెక్కలున్నాయి. కాని మీరు ఏం చెబుతున్నారు, కేవలం ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా పెట్టే ఖర్చును మాత్రమే చూపించి, అదేదో విద్య మీద తక్కువ పెడుతున్నారనే చెప్పే ప్రయత్నం చేయడం సబబు కాదు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అయిపోయిందా సార్.

మిస్టర్ స్పీకర్ :- అయిపోయిందా మీది (నవ్వులు)

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- ఏంటి సార్ మీ ఉద్దేశం? కూర్చోమంటరా? కాదు సార్, నేను మాట్లాడిన 5 నిమిషాలలో 10 నిమిషాలు వారికే ఇచ్చారు. వారే తప్పు చెబుతున్నారు, నేనేమైన తప్పు చెప్పానా? నన్ను చెప్పనీయండి సార్. 2016-17 సంవత్సరంలో విద్యా పాఠశాలలకు సంబంధించి, ప్రభుత్వం పాఠశాలల్లో చదువుకునే పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంబంధించినది సార్ ఇది.

మిస్టర్ స్పీకర్ :- మీరు ఫిగర్స్ కరెక్ట్ చేసుకోండి. ఎందుకంటే మినిస్టర్ గారు అధికారికంగా చెబుతున్నారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- నేను చెప్పే లెక్కలు తప్పయితే, నేను మాట్లాడిన తర్వాత వారు కరెక్షన్ చేయవచ్చు. నేను చెప్పేది కూడా కరెక్టో కాదో వినాలి కదా.

మిస్టర్ స్పీకర్ :- వింటారు, అధికారికంగా వారి దగ్గర ఉన్న ఫిగర్స్ గురించి చెబుతున్నారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- నా దగ్గర ఉన్న లెక్కలు నేను చెబుతున్నాను సార్.

మిస్టర్ స్పీకర్:- మీ దగ్గర లెక్కలుండొచ్చు, నేను కాదనడం లేదు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- నాకు అందుబాటులో ఉన్న సమాచారం మేరకు నేను చెబుతున్నాను. ఒకవేళ తప్పయితే, వారు రిప్లై ఇచ్చేటప్పుడు చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :- తప్పని చెప్పారు కదా.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- నేను ఇప్పటికైన I still stand by this. విద్యా శాఖకు సంబంధించి 2014 సంవత్సరం నుంచి 2015 సంవత్సరం వరకు ఎంత శాతం తగ్గుతూ వచ్చిందో దాని గురించి నేను చాలా స్పష్టంగా మళ్లీ చెబుతాను, ఏ రిపోర్టు ప్రకారంగా ఉందో కూడా చెబుతాను. 2016-17 సంవత్సరంలో 8.23 శాతం, 2017-18 సంవత్సరంలో 8.49 శాతం, 2018-19 సంవత్సరంలో 7.61 శాతం, 2019-20 సంవత్సరంలో 6.76 శాతం, 2020-21 సంవత్సరంలో 6.69 శాతం, 2021-22 సంవత్సరంలో 6.78 శాతం, 2022-23 సంవత్సరంలో 6.24 శాతం. అంటే విద్యశాఖకు కేటాయించిన బడ్జెట్ విషయంలో చూసుకుంటే 2014-15 సంవత్సరంలో 10.08 శాతముంటే ఈసారి 6.24 శాతానికి వచ్చింది. పాద్దున్నుంచి చూస్తున్నాం, ప్రతిసారి లేచి మంత్రులు పదే పదే మాట్లాడుతుంటే, మాట్లాడుకోండి సార్.

6.40 సా. **శ్రీ.టి. హరీష్‌రావు** :- భట్టి గారూ, మీ మీద with all due respect, I want to say that మీరు

సభను మిస్‌లీడ్ చేస్తున్నారు. మీకు కేవలం విద్యాశాఖనే కాకుండా ఇతర శాఖలకు సంబంధించి మేము పెడుతున్న ఖర్చు ఇది అనేది క్లియర్‌గా చెప్పినప్పటికీ అది మీరు గమనించకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. దయచేసి సభను తప్పుదోవ పట్టించవద్దు. నేను ఒక చిన్న ఉదాహరణ చెబుతాను,దయచేసి వినండి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే పిల్లలు ఫస్ట్ క్లాస్ టు టెన్త్‌క్లాస్ వరకు రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదివే పిల్లలు 10,94,370 కాగా కేసీఆర్ గారి నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే పిల్లల సంఖ్య 70,44,759 అంటే మేము ఇక్కడ ఎక్కువ ఖర్చు పెడుతున్నాము. ఆ రోజు ఎస్.సి, ఎస్.టి, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే పిల్లల మీద గత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరానికి పెట్టిన ఖర్చు 973 కోట్ల రూపాయలైతే మేము పెడుతున్న ఖర్చు 4,049 కోట్ల రూపాయలు అంటే నాలుగింతలు ఎక్కువ ఖర్చు పెడుతున్నాము. ఈ లెక్కలు మీరు దాచిపెట్టి ఈ ఖర్చు రెసిడెన్షియల్ స్కూల్స్ పై పెట్టే ఖర్చు కానట్టు ఇదంతా విద్యపై పెట్టనట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిస్‌గైడ్ చేయడం కరెక్ట్ కాదు.

ఇంకా చెప్పాలంటే జూనియర్ కాలేజీలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మొత్తం రాష్ట్రంలో 400 కానీ ఎస్‌సి,ఎస్‌టి, బిసీ, మైనారిటీ కాలేజీలను కూడా మేము జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తే ఇవాళ రాష్ట్రంలో కొత్తగా కేసిఆర్‌గారి ప్రభుత్వంలో 1346 జూనియర్ రెసిడెన్షియల్ కాలేజీలు ఉన్నాయి. మీరు ఇంటర్మీడియట్ చూసి కేవలం 400 ఇంటర్మీడియట్ కాలేజీలే ఉన్నవి వాటి మీద పెట్టే ఖర్చు తక్కువ అంటే రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కూడా ఇంటర్మీడియట్ ఉన్నది. నేను పాఠశాల విద్య మీద లెక్క చెబుతున్నాను. మీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పాఠశాల విద్య మీద 979కోట్ల రూపాయలు ఖర్చు పెడితే మేం 4,049 కోట్లు ఖర్చు చేశాము, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో లక్షా తొంభై నాలుగువేల మంది పిల్లలు చదివితే ఏడు లక్షల నలభై నాలుగువేల మంది పిల్లలు చదువుతున్నరు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 400 ఇంటర్మీడియట్ కాలేజీలు ఉంటే మా ప్రభుత్వ హయాంలో రెసిడెన్షియల్,జూనియర్ కాలేజీలు 1346 జూనియర్ కాలేజీలు ఉన్నవి. మరి అక్కడ చదువుతున్న పిల్లలు ఎంత మంది, అక్కడ జరుగుతున్న ఖర్చు ఎంత ఇవేవి లెక్క చేయకుండా కేవలం ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ లెక్క చెప్పి ఇదేదో తగ్గిందంటే ఎక్కడికెళ్లి వస్తరు పిల్లలు? పక్క రాష్ట్రం కెళ్లి వస్తరా, ఆకాశంలో నుండి వస్తరా? మా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన దానికంటే క్వాలిటీ ఎడ్యుకేషన్ అందిస్తున్నది. ప్రతిరోజు అన్నం, పాలు, కోడిగుడ్డు, వారానికి రెండుసార్లు చికెన్ పెట్టి ఇంగ్లీషు మీడియంలో రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువిస్తుంటే మా పేద బీసీ, ఎస్‌సి, ఎస్‌టి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల నుంచి మంచి రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్నారు. అందుకే పిల్లల సంఖ్య లక్షా తొంభై నుంచి ఏడున్నర లక్షల వరకు పెరిగింది. ఈపిల్లలే అక్కడకు వెళ్లారు. ఇక్కడ రెట్టింపు ఖర్చు పెట్టి కడుపు నిండా భోజనం పెట్టి బట్టలిచ్చి, పుస్తకాలిచ్చి, షూ ఇచ్చి వాళ్లను కన్న బిడ్డల మాదిరిగా చూసుకుంటూ చదివిస్తున్నాము కాబట్టి ఆ సంఖ్య అంతగా పెరిగింది. I thought భట్టి విక్రమార్క గారు మేము చేసిన పనిని అభినందిస్తారని అనుకుంటే వారేదో కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేయడం, సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం వారి లాంటి సీనియర్ సభ్యులకు తగదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి మీరు సమయం ఇచ్చారు. మేము మాకు ఇచ్చిన సమయంలో మాట్లాడుతుంటే మధ్యలో మంత్రులకు మీరు మైకు ఇస్తుంటే వారే మాకు కేటాయించిన సమయాన్ని ఎక్కువ ఉపయోగించుకొని మాట్లాడుతున్నారు. ఉదయం నుంచి ఇదే తంతు, దీని కోసం సభ నడుపుకోవడమెందుకు, వారికే మైకు ఇచ్చి మాట్లాడుకోమనండి.

(అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఇది కరెక్టుకాదు. నా దగ్గర విద్యకు సంబంధించి ఇంకా లెక్కలున్నాయి అవి కూడా మీకు చెబుతాను. మంత్రిగారు

చెప్పినట్లు రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూల్స్ లో దాదాపు అరవై లక్షల మంది ఉన్నారనుకుందాం. రామారావు గారూ, సబ్జక్టు టు కరెక్షన్, దీంట్లో ముప్పై రెండు లక్షల మంది ప్రైవేటు స్కూల్స్ లో చదువుతున్నారని అంటున్నారు, ఇంకా ఇరవై రెండు లక్షల మంది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు, మీరు చెప్పిన రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఏడు లక్షల మంది.....

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మీరు ఆరు లక్షలు అన్నారు, నేను ఏడు లక్షలు అన్నాను still I will agree for it. అరవై లక్షల మందిలో ఏడు లక్షల మందికి వేవను చదివిస్తున్నావను, అద్భుతాలు చేస్తున్నామంటే మరి మిగతా వారి సంగతేంటండీ? అరవై లక్షల్లో ఏడు లక్షల మంది కాగా మిగతా వాళ్లు ఎంతమంది? మిగతా వారి గురించి అసరం లేదా, వారిని పట్టించుకోమా?

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ముందు ప్రభుత్వ పాఠశాలల గురించి మాట్లాడాక తరువాత రెసిడెన్షియల్ స్కూల్స్‌కి సంబంధించి మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్ :- భట్టి గారూ, సమయం కూడా చాలా ముఖ్యమైనది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- మనం చర్చ పెట్టుకుంది దేనికి సార్? మాట్లాడుకోవడానికే కదా?

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, గంటల తరబడి మాట్లాడటం కాదు కదా మాట్లాడాల్సింది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:-అధ్యక్షా, గంటల తరబడి కాదు ఎన్ని రోజులైన మాట్లాడుకుందామని అనుకున్నాము కదా? మీరు సభాపతి స్థానంలో ఉండి కాంగ్రెస్ పార్టీ వారిని మాట్లాడనీయకుండా కంట్రోల్ చేస్తున్నారేంటి సార్, ఈవిధంగా చేస్తే ఎలా సార్?

మిస్టర్ స్పీకర్ :- గంటల తరబడి మాట్లాడటం కాదు కదా ఇక్కడ మాట్లాడటం, అధికార పార్టీ వాళ్లకు పది నిమిషాల సమయం ఇచ్చాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- ఏడు గంటల సభ నడుపుకుంటూ ఇక్కడ నన్ను మాట్లాడొద్దు అంటే ఎలా అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్:- అధికార పార్టీ వాళ్లకు పది నిమిషాల సమయమే ఇచ్చాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, అయితే మాకు కూడా పది నిమిషాల సమయమే ఇస్తారా? ప్రతిపక్షం వారికి కూడా పది నిమిషాలే అంటే ఇదేనా స్పిరిట్ ఆఫ్ ది డెమోక్రసీ. That is not correct. I am not here to yield

మిస్టర్ స్పీకర్ :- డెమోక్రసీ గురించి మీకు కూడా తెలియాలి?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, దాదాపు ఏడు వందల రెసిడెన్షియల్ స్కూల్స్‌ను కన్వెన్షన్ హాల్స్‌లో, ప్రైవేట్ బిల్డింగ్స్‌లో ఏర్పాటు చేస్తే సరిగా పడుకోవడానికి కూడా స్థలం లేకుండా ఒకరి మీద ఒకరు పడుతూ, చదువుకునేది అక్కడే, పడుకునేది అక్కడే, తినేది అక్కడే అన్నీ అక్కడే. ఎస్‌సి,ఎస్‌టిల డబ్బులు పెద్దఎత్తున నిధులున్నాయి కదా కట్టుకోవాలి కదా? ఎందుకు సొంత భవనాలు కట్టడం లేదు? ఏడు వందల స్కూల్స్‌కి బిల్డింగ్స్ లేవు, పక్కా భవనాలను కట్టాలి కదా?

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఏడు వందల స్కూల్స్‌కి ఒక్కొక బిల్డింగ్‌కి ఇరవై కోట్ల రూపాయలు కావాలంటే కూడా దాదాపు పదహేనువేల కోట్ల రూపాయలు వెచ్చించి కడితే తప్ప ఆ బిల్డింగ్‌లు పూర్తయ్యే పరిస్థితి లేదు. ఇంకా ఎప్పుడు కట్టేది? రాబోయే రెండు నెలల్లో అధికారంలోకి వచ్చేది మేమే కదా?

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

రెండు నెలల్లో ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి ఆ తరువాత మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది కదా? ఇక మీరు ఏమి కడతారు? ఇది రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సంబంధించిన విషయం.

ఇక ప్రభుత్వ పాఠశాలల విషయానికి సంబంధించి చూస్తే సొంత భవనాలు లేవు, క్లాస్ రూమ్స్ లేవు, మరుగుదొడ్లు లేవు, సరియైన సమయానికి పిల్లలకు పుస్తకాల పంపిణీ లేదు,యూనిఫార్మ్స్ సప్లయ్ లేదు నేను నా పాదయాత్రలో భాగంగా చాలా స్కూల్స్‌లో చూశాను. రాష్ట్రం మనది, పిల్లలు మన వాళ్లు, బడ్జెట్ బాగుంది, సంపద బాగుంది కాబట్టి మానవ వనరులు అభివృద్ధి చేసుకోవాలి. కాబట్టి మొదటి ప్రాధాన్యత కింద దీనికి నిధులు ఇవ్వాలి కదా? పిల్లలకు కావలసినవి ఏమీ చేయరు, పాఠశాల బిల్డింగ్‌లు కట్టరు, టీచర్ పోస్టుల రిక్రూట్‌మెంట్లు ఇవ్వరు. రాష్ట్రంలో దాదాపు 20వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెబుతున్నారు. డిఎస్‌సి పెట్టక ఎన్ని సంవత్సరాలైతుంది? ఎప్పుడో ఉమ్మడి రాష్ట్రప్రభుత్వం ఉన్నప్పుడు 2013లో డిఎస్‌సి పెట్టారు తప్ప మళ్లీ ఇంతవరకు డిఎస్‌సీ పెట్టలేదు. డిఎస్‌సి పెట్టి టీచర్లను ఎందుకు రిక్రూట్‌మెంటు చేయరు. పిల్లలకు పాఠశాలల్లో పాఠాలు చెప్పనవసరం లేదా? టీచర్లను రిక్రూట్ చేయరు, పాఠశాలలు బాగు చేయించరు.

నేను గ్రామాలలో తిరిగినప్పుడు పేదవాళ్లు స్వీపర్లుగా పనిచేస్తున్న వాళ్లను రెగ్యులరైజ్ చేయాలని నేను చాలా సందర్భాలలో అడిగాను, మీ ప్రభుత్వం కూడా చేస్తామని చెప్పింది కానీ చేయలేదు. కనీసం వారికి మినిమమ్ వేజెస్ కూడా అమలు చేయనందున 8వేల 500లతో వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. చాలా సందర్భాలలో లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో డిస్కషన్‌కు వచ్చినప్పుడు కూడా అడిగాను. ప్రభుత్వంలో పనిచేసే స్వీపర్లకు మినిమమ్ వేజెస్ ఫిక్స్ చేసి రివ్యూ చేసి వారికి జీతాలు వచ్చేలా చేయమని దయచేసి వారికి శ్రమ దోపిడి జరగకుండా చూడమని చెప్పినప్పటికీ ఇంత వరకు చేయకుండా అదే 8వేల 500ల జీతం ఇస్తున్నందున వాళ్లు చాలా బాధ పడుతున్నారు. కాబట్టి స్వీపర్లందరిని రెగ్యులరైజ్ చేయండి, ఎక్కడైతే స్వీపర్లు లేరో అక్కడ నియామకం చేయండి. పాఠశాల బిల్డింగ్‌లు కట్టించడం వంటి వాటి మీద మనం ప్రధానంగా దృష్టి సారించవలసి ఉన్నదని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా మరొక విషయం కార్పొరేట్ స్కూల్స్ గురించి గతంలో తెలంగాణ ఉద్యమం నడిచేటప్పుడు పెద్దఎత్తున ఈ బీఆర్ఎస్ పాలకులు చెప్పిందేమంటే.. ఏంటి ఇలా తెలంగాణ మీద పడి కార్పొరేట్ స్కూల్స్ దోపిడీ చేస్తున్నాయని, భవిష్యత్తులో నారాయణ స్కూల్స్, చైతన్య స్కూల్స్ ఉండకుండా మొత్తం తెలంగాణ స్కూల్స్ పెట్టిస్తామని అన్నారు.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

మీ ప్రభుత్వమే చెప్పింది కదా? తొమ్మిదిన్నరేండ్లు అవుతుంది ఏ నారాయణ స్కూల్స్ బంద్ చేశారు, ఎన్ని చైతన్య స్కూల్స్ బంద్ చేశారు ఏం చేశారు? ఎక్కడ చూసినా మీ స్కూల్స్‌కి సంబంధించిన పారామీటర్స్ ఫాలో అవుతున్నారా అంటే ఏ ఒక్క స్కూల్ సరిగా లేకపోగా ఏ ఒక్క స్కూల్ కూడా పర్మిషన్‌తో నడపడం లేదు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, నేనొక శాసనసభ వ్యవహారాల మంత్రిగా చెబుతున్నాను. భట్టి గారంటే నాకు చాలా గౌరవం. దయచేసి మీరు ప్రతీది ఇలా అబద్దం చెప్పుకుంటూ పోవడం భావ్యం కాదు, వినడానికి ఇంత మంది మా సభ్యులున్నారు, మేము ఎంతమందిని ఆపగలుగుతాము. నేను ఒక్కడిని ఎంత మందిని ఆపుతాను? మేము అనని విషయాన్ని అన్నట్టు చెబుతున్నారు. బిల్డింగ్‌లు లేవు, టాయిలెట్స్ లేవు అని అంటే నిజంగానే లేనట్టా? ఇవన్నీ లేకుండానే నడుస్తుందా వ్యవస్థ? మీరేమైనా కట్టి పెడితే మేము కూల్చేశామా? మీరు అంత పెద్ద వాళ్లు అలా మాట్లాడుతారా? తక్కువ ఉన్నాయని చెప్పండి లేదంటే అక్కడ లేవు అనండి కానీ బిల్డింగులే లేవు, టాయిలెట్లే లేవు, క్లాస్ రూమ్సే లేవు అని మాట్లాడటం మీకు పద్ధతేనా? కాంగ్రెస్ పాలనలో వారు బాగా కడితే మేము వాటిని కూలగొట్టినం అని అంటే ఎలా? దయచేసి నేను శాసనసభ వ్యవహారాల మంత్రిగా మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను మీరు కన్‌స్ట్రక్టివ్‌గా ఏమైనా సలహాలు ఇస్తే ఇవ్వండి, నారాయణ , చైతన్య స్కూల్స్ గురించి మీరు చెప్పిన విధంగా మేము ఎప్పుడూ ఎవరిని కూడా అనలేదు. మేము అనని తప్పుడు మాటలుచెబుతున్నారు. మీరు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయొద్దు, మీరు విషయం మాట్లాడండి,

సబ్జెక్టుకు సంబంధించి ఏమైనా సలహాలు ఉంటే ఇవ్వండి, కన్‌స్ట్రక్టివ్ సలహాలు ఉంటే ఇవ్వండి తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము కానీ మీరు ఊరికే ఇలా అబద్దాలు మాట్లాడుతూ పోతే మరి మాసభ్యులు చాలా మంది ఉన్నారు, వాళ్లందరిని మేం ఆపలేము. మళ్లీ మా సభ్యులు ఎవరైనా లేచి మాట్లాడితే మమ్మల్ని డిస్టర్బ్ చేస్తున్నామని అంటారు, అబద్దాలు చెప్పకండి, దయచేసి నిజాలు మాట్లాడండి.

6.50 సా. | శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగారు ఇట్లా భయపెట్టిస్తే ఎలా అండి? ఇంత మంది ఉన్నాము మేము ఆపగలమా అంటే, వచ్చి కొడతారా? వచ్చి కొట్టండి, దానికి కూడా రెడీగా ఉన్నాము. ప్రజల కోసం అయితే మేము మాట్లాడిలి కదా..

చాలా ప్రభుత్వ పాఠశాలలకు నేను వెళ్లాను, మీకు ఆ ఛాయాచిత్రం కూడా చూపిస్తాను, పాఠశాలలోకి వెళ్లి కూర్చున్నాను. 45 నిమిషాలు పీరియడ్ ఉంటే ఇంగ్లీషు మీడియం పిల్లలు అందులోనే, తెలుగు మీడియం పిల్లలు అందులోనే. వారందరికీ ఒకే టీచర్ పాఠాలు చెబుతున్నారు. 20 నిమిషాలు ఇంగ్లీషులో 20 నిమిషాలు తెలుగులో పాఠాలు చెబుతున్నారు. ఆ పాఠశాల నడుస్తుందా అధ్యక్షా, నేను తరగతి గదిలో కూర్చున్నాను. ఇంగ్లీషు మీడియం వాళ్లకి, ఇంగ్లీషు మీడియం టీచర్ చెప్పాలి, తెలుగు మీడియం పిల్లలకు తెలుగు మీడియం టీచర్ పాఠాలు చెప్పాలి కానీ, 45 నిమిషాలు తరగతిలో 20 నిమిషాలు వీళ్లకు, 20 వాళ్లకు ఒకే తరగతి గదిలో కూర్చోపెట్టి చెబుతున్నారు. ఇదేమి విద్యా బోధన, బయటకుమాత్రం బ్రహ్మాండంగా ఇంగ్లీషు మీడియం స్కూల్స్ పెట్టుకున్నాము. You have to recruit the staff. అన్ని పాఠశాలలో దాదాపు అదే పరిస్థితి.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఏదో ఒక్క పాఠశాలోనే కాదు, అన్ని పాఠశాలల్లో అదే పరిస్థితి. Nearing about Eight thousand Schools ఒకే ఉపాధ్యాయుడితో బాధపడుతున్నారు. We have to understand that. ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు ఒకే ఉపాధ్యాయుడు చెప్పాలంటే ఎన్ని గంటలు చెప్పాలి, రోజుకు నలభై ఐదు, నలభై ఆరు గంటలు చెప్పాలాయన, ఉన్నదే 24 గంటలు. ఎట్లా చెబుతారండి, మీరు అర్థం చేసుకోవాలి కదా... మన సంపద మన వనరుల కోసమే ఖర్చు పెట్టాలి కదా. కార్పొరేట్ పాఠశాలల గురించి మీరు అనలేదు అని అంటున్నారు రేపు, ఎల్లుండి సభ జరగుతుంది అప్పుడు తీసుకొని వచ్చి చూపిస్తాను. దానితోపాటు I am also making a small suggestion to the Government. కార్పొరేట్ పాఠశాలల వలన ఈ రోజు రాష్ట్రంలో చైన్ ఆఫ్ స్కూల్స్ వాళ్లు పెట్టి విద్యను ఒక మాఫియా కిట్‌లాగా చేశారు. ఫీజు నియంత్రణ లేదు, పేద మధ్య తరగతి కుటుంబాలు విపరీతంగా బాధపడుతున్నాయి. కనీసం ఆ ఫీజును అయినా కంట్రోల్ చేయండి. మీరు చైన్ ఆఫ్ స్కూల్స్‌ను కంట్రోల్ చేస్తే నిరుద్యోగ యువత వాళ్ల వాళ్ల ప్రాంతాల్లో ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టుకొని బతుకుతారు, చైతన్య, నారాయణకు అప్పజెప్పే బదులు. మీరు కంట్రోల్ చేయండి, ఒక్క స్కూల్, రెండు స్కూళ్ల కంటే ఎక్కువ పెట్టడానికి వీళ్లేదని నియంత్రణ చేయండి. మీ పారామీటర్స్ ప్రకారం వాళ్ల బిల్డింగ్స్ వున్నాయా చూడండి. ప్లే గ్రౌండ్ ఉండదు, ఏమీ ఉండవు, అపార్టుమెంటులో కుక్కి చెబుతుంటారు, దానిమీద నియంత్రణ లేదు, దయచేసి ఆ పని చేయండి. చాలా మంది విద్యార్థులు ఈ మధ్య ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు, నారాయణ స్కూల్‌లో చేసుకున్నారు, చైతన్య స్కూల్‌లో చేసుకున్నారు. ప్రెషర్ విపరీతంగా పెరుగుతోంది.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

చాలా సంతోషం, వారు కూడా చెప్పారు వీరు కూడా చెబుతున్నారు. మన రాష్ట్రం వచ్చిన తరువాత అప్పటినుంచి వీళ్లే పాలిస్తున్నారు, మేము ఇంకా పాలించలేదు, వచ్చే 2023-24 తరువాత పాలిస్తాము, అప్పుడు కచ్చితంగా ఈ మార్పులు చేర్పులు చేస్తాము.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

దానికంటే ముందు ఉన్న పాలన అది ఉమ్మడి రాష్ట్రానిది అది బాగోలేదనే కదా మన రాష్ట్రం తెచ్చుకుంది. ఇంకా దానితోనే

పోలిస్తే ఎట్లా? నేను అక్కడ కూర్చునే బిల్ పెట్టాను, ఉమ్మడి రాష్ట్రంతో పోల్చుకోకూడదు, ఈ రాష్ట్రంలో రిలెటివిటీ థియరీ పక్కన ఇంకా ఏదైనా రాష్ట్రాలు ఉంటే చేసుకోవాలి.

(గౌరవ మంత్రివర్యులు శ్రీ సిహెచ్.మల్లా రెడ్డిగారు మైక్ లేకుండా మాట్లాడుతూ ..హైదరాబాద్‌లో ఎకరం వంద కోట్లు పలికిందని అన్నారు)

అది కూడా చెబుతాను, మల్లారెడ్డి లాంటి వాళ్లు, మీలాంటి వాళ్లు కొనుక్కోవడమే తప్ప, ఈ రోజుల్లో సామాన్యుడు ఎవరూ ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేదు.

(గౌరవ మంత్రివర్యులు శ్రీ టి.హరిష్ రావుగారు మైక్ లేకుండా మాట్లాడుతూ.. మేము కట్టిస్తామని అన్నారు)

సంతోషం, అందరికీ ఇళ్లు కట్టించండి, పేదలందరికీ రెండు పడక గదుల కట్టిస్తామని చెప్పి తొమ్మదిన్నర ఏండ్లు అవుతుంది, ఇంతవరకు ఇళ్లు లేక ఇబ్బంది పడుతున్నారు, వాళ్లకు ఇళ్లు కట్టించండి. నేను ప్రభుత్వానికి మీ ద్వారా ఇమీడియట్ రిక్వెస్ట్ చేసిది, ఇంగ్లీషు మీడియం, తెలుగు మీడియం పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకాలను వెంటనే చేపట్టండి, DSC కండక్ట్ చేయండి, తొందరగా సిబ్బందిని భర్తీ చేయండి. నేను ఒక స్కూల్ దగ్గరికి వెళ్లాను, చిన్న రేకుల షెడ్డులో పాఠశాల నిర్వహిస్తున్నారు. ఊరి పేరు, స్కూల్ పేరు చెబుతాను, అది మన ఊరు మన బడిలోనేదే.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

(సభ్యులు శ్రీ శ్రీధర్‌బాబు మైక్ లేకుండా మాట్లాడుతూ.. పనిచేయకుంటే మా వారసత్వం, పని చేస్తే మీ వారసత్వం అని అన్నారు)

ఇంకా మీరు వాళ్లతోనే పోల్చుకుంటే బ్రతుకుతామంటే మనం ఏం చేస్తాము. మన సంపద, మన ప్లానింగ్ మనకు ఉండాలి కదా! చిన్న రేకుల షెడ్డులో ఒకే టీచర్ ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు ఐదు తరగతులకు పాఠాలు చెబుతున్నారు, ఇది వాస్తవం. దీన్ని మనం గమనంలోకి తీసుకోవాలని కదా! వర్ధన్నపేట నియోజకర్గం, మడికొండ గ్రామం, ఊరిపేరు కూడా చెబుతున్నాను.

అట్లాగే ఇంకొకటి కూడా చెబుతున్నాను, ఒక చిన్న మాట మనందరం అర్థం చేసుకోవాలి. నేను ఈ మధ్య పాదయాత్ర చేసుకుంటూ వస్తున్నప్పుడు, బాగా మంచి ఎండాకాలం వర్ధన్నపేట, మడికొండ గ్రామంలో నాగన్న గౌడ్ అని గీత కార్మికుడు కలిసి నన్ను ఆపి, మీరు మా అందరికోసం బాగా నడుస్తున్నారు, చాలా సంతోషమని ఎండ వేడి అని ముంజలు ఇచ్చి చివరికి ఆయన నన్ను అడిగింది ఒక్కటే. ఈ రాష్ట్రంలో మేము ఏమీ అడగడంలేదు, మాకు ఉచిత విద్యను, ఉచిత వైద్యాన్ని సంపూర్ణంగా ప్రజలందరికీ వచ్చేటట్లు చూడండి, మిగతావి ఏవీ అవసరం లేదన్నాడు. ఈ రెండు ఇవ్వగలిగితే అద్భుతమైన తెలంగాణ సమాజం నిర్మించబడుతుంది. ఇది మీరు చేయండి, మీరు దీని గురించి శాసన సభలో మాట్లాడాలని కోరాడు, అదే నేను మీకు చెబుతున్నాను. అంటే ప్రతి సామాన్యుడు ఈ రోజు విద్యను, వైద్యాన్ని వాళ్ల బిడ్డలకు అందించాలని కోరుకుంటున్నాడు. కూలి-నాలి చేసుకునే వాళ్లు కూడా కష్టపడి ఇంగ్లీషు మీడియంలో చదివించుకోకపోతే గ్లోబలైజేషన్‌లో ఆ లాంగ్వేజ్ రాక, స్కిల్స్ లేక, ఉద్యోగం రాక ఇబ్బందిపడతామేమో అని మొత్తం అప్పు చేసి ప్రైవేట్ స్కూల్‌లో చేర్పిస్తే వాళ్లేమో ఫీజులు విపరీతంగా పెట్టి నియంత్రణ లేక అడ్డగోలుగా పీల్చేస్తున్నారు. అందుకోసమే మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎట్టి పరిస్థితుల్లో దీనికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకోవాలని వారిని కోరుతున్నాను.

రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల పరిస్థితి మరీ అన్యాయం. విశ్వవిద్యాలయాల అంశానికి వెళ్లే ముందు భారత ప్రభుత్వం తీసుకువచ్చిన రైట్ టు ఎడ్యుకేషన్ చట్టానికి సంబంధించి మీ ద్వారా గతంలో కూడా నేను అభ్యర్థించాను, ఈ చట్టాన్ని మన రాష్ట్రం ఎందుకు అమలు చేయడం లేదు? నాకు తెలిసి చాలా రాష్ట్రాలు దీన్ని అమలు చేస్తున్నాయి. ప్రైవేట్ స్కూల్స్‌లో ఈ చట్టం ద్వారా ప్రభుత్వం పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు అడ్మిషన్ ఇచ్చి విద్య నేర్పించాలి. మీ ప్రభుత్వం ఎందుకు ఈ చట్టాన్ని అమలు చేయడంలేదని నేను అడుగుతున్నాను, పదే పదే సభలో మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది చిన్న పనే, మీరు పిలిచి, రివ్యూ

చేసి.... భారత పార్లమెంటు తీసుకువచ్చిన చట్టం ఈ రాష్ట్రం కూడా భారతదేశంలోనే ఉంది. ఢిల్లీ లాంటి సిటీలో కూడా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ చట్టాన్ని అమలు చేస్తున్నారు. బాగా లాభం చేకూరుతుంది, పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ చట్టాన్ని అమలు చేస్తున్నారు, బాగా లాభం చేకూరుతుంది. మనం రాష్ట్రంలో కూడా ఆ చట్టాన్ని అమలు చేయాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

యూనివర్సిటీలకు సంబంధించిన అంశాలను చూస్తే మరీ బాధాకరంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఒక్క యూనివర్సిటీ అయినా పెట్టారా? ప్రపంచాన్ని శాసించడానికి, మన మానవ వనరులు తయారు చేసుకోడానికి హయ్యర్ ఎడ్యుకేషన్ కావాలి కదా! ఉమ్మడి రాష్ట్రంలో అప్పుడెప్పుడో IIIT పెట్టారు, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కటైనా పెట్టారా? వాళ్లు IIT ఇచ్చిపోయారు, మనం వచ్చిన తరువాత ఒక IIT తెచ్చుకుందాం, టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను ఎంకరేజ్ చేద్దామనే ఆలోచన చేశారా? చేయలేదు కదా? యూనివర్సిటీ విద్యార్థులే కదా బాగా కష్టపడి ఉద్యమంలో మనందరికీ సహకరించింది. యూనివర్సిటీల నుంచి వచ్చి ప్రజాప్రతినిధులుగా ఉన్న సభ్యులు ఈ సభలో కూడా ఉన్నారు, వాళ్లకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. యూనివర్సిటీలలో రిక్రూట్‌మెంట్ లేదు, అధ్యాయపకులు లేరు. మొత్తం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారు. నేను లెక్కలతో సహా చెబుతున్నాను. Total number of posts sanctioned, అన్నింటికి కలిపే చెబుతున్నాను. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లు, అన్ని యూనివర్సిటీలు OU, KU, JNTU, TU, NGU, PU, SU లలో కలిపి మంజూరు చేసిన పోస్టులు 2,825 పోస్టులు ఉంటే అందులో పని చేసేది 873 మంది మాత్రమే.

7.00 రా. 2వేల825 పోస్టులుంటే ఈ రోజు వర్క్ చేసేది 873 మాత్రమే. ఖాళీలు 1,977 ఉన్నాయంటే ఇదెక్కడి అన్యాయం అని అడుగుతున్నాను. ప్రభుత్వాన్ని నడుపుతున్నది ఈ బీఆర్ఎస్ పార్టీ వాళ్లే కాబట్టి సమస్యలన్నింటిని పరిష్కారం చేసుకొని సజావుగా నడపాల్సింది ఈ ప్రభుత్వమే కదా? కానీ వాళ్ల దగ్గరున్నది, వీళ్ల దగ్గరున్నది చెబితే ఎలా? యూనివర్సిటీలను మనం బాగు చేసుకోవాలి. యూనివర్సిటీలలో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసుకోండి. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి ఏ యూనివర్సిటీలకు కూడా రీసెర్చ్ కోసం నిధులు రావడం లేదు. అసలు యూనివర్సిటీలలో రీసెర్చ్ లేకపోతే ఆ యూనివర్సిటీ ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడదు. కాబట్టి రీసెర్చ్ జరగాలంటే ప్రాపర్‌గా ప్రొఫెసర్లు ఉండాల్సిందే. పేద, బడుగు, బలహీన వర్గాలు చదువుకోవడానికి అవకాశమున్నది కేవలం పబ్లిక్ యూనివర్సిటీలు మాత్రమే. కానీ ఈ ప్రభుత్వం ఆ పబ్లిక్ యూనివర్సిటీలను నిర్వీర్యం చేసి ప్రైవేటు యూనివర్సిటీలలో విచ్చలవిడిగా బార్లా తలుపులు తెరిచి వాళ్ల ఇష్టమొచ్చినట్లు చేసుకునే పరిస్థితికి తీసుకొస్తే ఎలా? ఈ ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీలకు పర్మిషన్ ఇచ్చి అందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పెడుతున్నారా అంటే అదీ లేదు. అంటే పేద, బడుగు, బలహీన వర్గాలు చదువుకోవడానికి అవకాశాలు ఈ రాష్ట్రంలో ఉండాలి కదా? ప్రైవేటు యూనివర్సిటీల బిల్లు సభలో ప్రవేశపెట్టేటప్పుడు దాంట్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పెట్టుకునే పరిస్థితి గురించి ఆలోచించాలి కదా? జెఎన్‌టియు లాంటి యూనివర్సిటీ ఏర్పాటై సుమారు యాభై సంవత్సరాలు అవుతున్నట్లుగా ఉన్నది. దానికున్న సీట్ల అలాట్‌మెంటు ప్రైవేటు యూనివర్సిటీలకిచ్చిన అలాట్‌మెంటు చూస్తే చాలా ఆశ్చర్యపోతున్నాము. ఒక్క సంవత్సరం పూర్తి కాకముందే ప్రైవేటు యూనివర్సిటీలకేమో వేల కొద్ది సీట్లు, ప్రభుత్వ యునివర్సిటీలకేమో వందల సీట్లు పరిమితం చేస్తున్నారు, దీని గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

మారుతున్న ఈ పరిస్థితులలో ఉద్యోగాలు రావడానికి కావలసిన కోర్సులు అంటే పబ్లిక్ అండర్‌టేకింగ్ సెక్టార్లకు, కార్పోరేట్ సెక్టార్లకు పనికొచ్చే కొత్త కోర్సులను యూనివర్సిటీలలో ప్రవేశపెట్టాలి కానీ ఆ విధంగా చేయడం లేదు. అటువంటి ఉద్యోగాలకు పనికొచ్చే కోర్సులను ప్రైవేటు

యూనివర్సిటీలలో పెట్టుకుంటే అక్కడ డబ్బులు ఉన్నవాళ్లే చదువుకుంటారు, వాళ్లకే ఉద్యోగాలు వస్తాయి, మరి ఈ పేద విద్యార్థుల సంగతేంటని అడుగుతున్నాను. ఈ పేద విద్యార్థులు ఎక్కడికి వెళ్లి చదువుకోవాలి? ప్రభుత్వ యూనివర్సిటీలలో కూడా ఉద్యోగావకాశాలకు కావలసిన కోర్సులను ప్రవేశపెట్టాలి, ఆ కోర్సులను బోధించడానికి కావలసిన సిబ్బందిని రిక్రూట్ చేయాలి, అప్పుడే ఈ సమాజంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల వారికి మనం ఉన్నత విద్యను అందించగలం, వాళ్లు ఈ సమాజంలో ఎదగగలరు. కానీ అటువంటి పరిస్థితి లేకుండా చేస్తున్న ఈ తరుణంలో అంటే ఈ రాష్ట్రంలో పాఠశాల విద్య అలాగే ఉన్నది, ఉన్నత విద్య కూడా అలాగే ఉన్నది.

MR.SPEAKER :- Bhatti Garu, you are going on repeating the same thing.

శ్రీ వంల్ల భట్టి విక్రవూర్క :- అధ్యక్షా, యూనివర్సిటీలకు సంబంధించి సర్వేల ఆధారంగా చూస్తే తెలంగాణ రాష్ట్రం కింద నుంచి ఆరవ స్థానంలో ఉన్నది. మొత్తం దేశంలో తెలంగాణ రాష్ట్రం కింద నుంచి ఆరవ స్థానంలో ఉన్నది, ఆ ఆరవ స్థానం కూడా మనకంటే మెరుకుడి ఉన్నవి నార్త్, ఈస్ట్‌లో ఉన్న నాలుగు రాష్ట్రాలు. ఇంకొకటి బీహార్ రాష్ట్రం. అంటే అంత కింది స్థాయిలో తెలంగాణ రాష్ట్రం ఉండాల్సిన అవసరమేంటి? ముఖ్యమంత్రిగారే విద్యకు చాలా ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పారు. మరి నిజంగా విద్యకు ప్రాధాన్యతనిస్తే కింద నుంచి మన తెలంగాణ రాష్ట్రం ఆరవ స్థానంలో ఎందుకున్నది? ఈ వివరాలన్నింటిని కేంద్ర ప్రభుత్వమే అధ్యయనం చేసి ఇచ్చిన రిపోర్టు. ఇక బోధన లేదు, వేదన లేదు అనేది ఇంకొక పత్రికలో వచ్చింది. విద్యకు సంబంధించి పరిస్థితులు మన రాష్ట్రంలో ఈ విధంగా ఉంటే ఎలా?

ప్రైవేట్ కళాశాలలకు సంబంధించి తేది.28-07-2023 నాడు మెడికల్ కళాశాలలకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేషన్‌ను పెంచుకోవడానికి ఫీజులు ఇష్టారాజ్యంగా వసూలు చేసుకోవడానికి కావలసిన విధంగా జి.ఓలు ఇష్యూ చేయడంతోబాటు ఎ, బి, సి అనే కేటగిరీలుగా డివైడ్ చేశారు. ఒక మెడికల్ సీటుకు " సి" కేటగిరీ వాళ్లు 75 లక్షల రూపాయలు కట్టాలంటే ఎలా కట్టగలరు? అది సాధ్యమయ్యేనా అని అడుగుతున్నాను. మన రాష్ట్రంలో చదువుకునే విద్యార్థులు మన బిడ్డలు కాబట్టి ఫీజుల మీద ప్రభుత్వ నియంత్రణ ఉండాలి కదా? దయచేసి ఈ జి.ఓ మీద కూడా ప్రభుత్వం దృష్టి సారించి చర్యలు చేపట్టాలని మీద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక ఫీజు రీయింబర్స్‌మెంటుకు సంబంధించి మా కాంగ్రెస్ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంటు కార్యక్రమాన్ని మొదలు పెట్టిన తరువాతనే ఈ రాష్ట్రంలోని చాలా మంది విద్యార్థులు చదువుకొని ఈరోజు అమెరికాకు వెళ్లారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంటు చెయ్యనందున ఆయా కళాశాలలు విద్యార్థుల చదువు పూర్తయ్యాక కూడా వారి సర్టిఫికేట్లను ఇవ్వక, ఆ సర్టిఫికేట్లు లేక పోస్టు గ్రాడ్యుయేషన్‌కు వెళ్లలేక చాలామంది బాధపడుతున్నారనేది వాస్తవం. ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం ఉన్నది కానీ ఈ ప్రభుత్వం ఆ ఫీజులను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నదా లేదా అనేది ముఖ్యం. ఫీజు రీయింబర్స్‌మెంటుకు సంబంధించి నేటివరకు ఎంత పెండింగు ఉన్నది, ఎన్ని రోజుల్లో కడతారనేది చెప్పాలని కోరుతున్నాను. నేను వాస్తవలే చెబుతున్నాను, కావాలంటే గౌరవ మంత్రులు వెరిఫై చేసుకోవాలని కోరుతున్నాను. అలాగే వైద్యానికి సంబంధించి గౌరవ ఆరోగ్యశాఖ మంత్రిగారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులన్నింటిని తెగ తిరిగేస్తున్నారు. కానీ పని అవుతుందా అంటే ఏమీ లేదు. విషయం లేదు, వట్టిగా తిరగడమే. కరోనా సమయం నుంచి రాష్ట్రంలో ఉన్న అన్ని ఆసుపత్రులను నేను విజిట్ చేశాను. మీకు కూడా రెప్రజంటేషన్ ఇచ్చాను. ఆసుపత్రులకు కావలసినంత మంది డాక్టర్లను రిక్రూట్ చేయండి, పారా మెడికల్ స్టాఫ్‌ను రిక్రూట్ చేయండి అంటే చేయలేదు. రోగులు ఆసుపత్రులకు వెళితే అక్కడ డాక్టర్లు ఉండడం లేదు. కార్పోరేట్ ఆసుపత్రులు బిగ్గెస్ట్ మాఫియా తయారయ్యాయి. వరద ప్రాంతంలో ఇళ్లు

మునిగిపోయిన వాడు, అగ్ని ప్రమాదం జరిగితే ఇళ్లు కాలిపోయినవాడి పరిస్థితి ఎలా ఉంటుందో ఇవ్వాళ కార్పొరేట్ ఆసుపత్రికి వైద్యం చేయించుకోవడానికి పోతే వాడి పరిస్థితి కూడా అలా అవుతున్నది. అంత భయంకరంగా లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారు. వాడు పొలం, ఇళ్లు అన్ని అమ్మేసుకొని చివరకు పుస్తెలు కూడా అమ్మేసుకొని ఇళ్లు వదిలి వెళ్లే పరిస్థితి ఉన్నది. గత సమావేశాలలో ఈ కార్పొరేట్ ఆసుపత్రుల గురించి చర్చకు వచ్చినప్పుడు నేను ఈ ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేసిందేమంటే బిల్లులను రెగ్యులేట్ చేయడం కోసం ఒక కమిటీని వేయాలని కోరాను. కమిటీ వేశారు కానీ ఆ కమిటీకి సంబంధించిన వారు ఎక్కడా మీటింగు పెట్టింది లేదు ఎవరినీ రెగ్యులేట్ చేసిందీ లేదు. దయచేసి ఈ వైద్యానికి సంబంధించి ఎట్టి పరిస్థితులలో తగు నిర్ణయం తీసుకోవాల్సిందిగా హరీష్‌రావు గారిని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను.

మనకు ఉస్మానియా ఆసుపత్రి ఉన్నది. అది హెరిటేజ్ బిల్డింగు. దాని పక్కనే ఖాళీ స్థలం ఉన్నది. కొత్త భవనాన్ని కట్టడానికి ఆనాటి ఉమ్మడి ప్రభుత్వంలోనే అక్కడి బిల్డింగును శాంక్షన్ చేయడంతోబాటు డబ్బులు కూడా శాంక్షన్ చేశారు. కానీ ఆ తదనంతరం రాష్ట్ర విభజన జరిగినందున అది ఆగిపోయింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాలు అయిపోతున్నది, కొత్త భవనాన్ని నిర్మించొచ్చు కదా అని అడుగుతున్నాను. టిమ్స్ పేరు మీద హైదరాబాదు నగరం చుట్టూ అంటే అయిదు పక్కలా అయిదు అద్భుతమైన ఆసుపత్రుల నిర్మాణం చేపడతామని చెప్పారు. ఒక్కటైనా ఇప్పటివరకు కట్టారా అని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వానికి కొత్త ఆసుపత్రులను కట్టడానికి ఇక సమయం కూడా లేదు. ఉస్మానియా ఆసుపత్రి పక్కన స్థలం ఖాళీగా ఉన్నది కాబట్టి అందులో కొత్త బిల్డింగు కట్టాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వానికి కావలసిన బిల్డింగులను కట్టుకుంటూనే ఉన్నారు. ఉస్మానియా ఆసుపత్రి ప్రజలకు పనికొచ్చేది. నూతనంగా హైదరాబాదు నగరం చుట్టూ అయిదు టిమ్స్ ఆసుపత్రులను కడతామని చెప్పారు కాబట్టి వెంటనే వాటి నిర్మాణాలు చేయాలని కోరుతున్నాను.

MR.SPEAKER :- Bhatti Garu, please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- నేను నా ప్రసంగాన్ని కంక్లూడ్ చేసేటప్పుడు మీదృష్టికి తీసుకొచ్చేదేమంటే హరీష్‌రావు గారు నేను చెప్పిన అంశాలను సీరియస్‌గా తీసుకొని వీటిని రెవ్యూ చేసి, రెక్టిఫై చేసి వాటిని ఎలా బాగు చేద్దామని ఆలోచించాలి తప్ప ప్రతిపక్షం చెప్పింది కాబట్టి అది తప్పు అని నిరూపించడం కోసం లేనిపోనివి అన్ని మాట్లాడి అదీ, ఇది అని చెప్పి నన్ను కూర్చోబెట్టడం కరెక్టు కాదు.

7.10 రా. అధ్యక్షా, ప్రభుత్వం మన ఊరు – మన బడి అనే కార్యక్రమాన్ని తీసుకుంది. ఈ కార్యక్రమాన్ని మూడు విడుతల్లో తీసుకుంటామని చెప్పారు. వాటిలో మొదటి విడుతగా 9,000 పాఠశాలలను తీసుకోవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- భట్టి గారు మీరు హెల్త్ మాట్లాడుతూ మళ్లీ ఎడ్యుకేషన్‌కి వెళ్తున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఈ 9,000లల్లో 1,000 పాఠశాలలను మాత్రమే బాగు చేసుకోవడం జరిగింది. ఇట్లా చేస్తే మిగతా పాఠశాలలు పూర్తి చేసుకోవడానికి చాలా దశాబ్దాలు కావచ్చు. కాబట్టి, దయచేసి మిగిలిన వాటినైనా సక్రమంగా చేయండని తెలియజేస్తున్నాను. విద్యా, వైద్యం రెండింటిపై కూడా రాష్ట్ర ప్రభుత్వం కావాల్సినంత దృష్టి సారించడం లేదు. దయచేసి ప్రభుత్వం సరైన దృష్టిసారించి పేద, బడుగు, బలహీన వర్గాలు బ్రతకడానికి కావాల్సిన వసతులు ఏర్పాటు చేయాలని మీద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి (మహేశ్వరం):- అధ్యక్షా, ఈరోజు విద్యపై జరిగిన చర్చలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ గారికి, అక్బరుద్దీన్ ఓవైసి గారికి, ఈటల రాజేందర్ గారికి మరియు భట్టి విక్రమార్క మల్లు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మార్చడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న చాలా కార్యక్రమాల్ని ఒకసారి గుర్తు చేసుకుందాం. ఎందుకంటే, విద్యా అనేది సమాజ పురోగతికి, దేశాభివృద్ధికి ఒక శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగపడాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ చెబుతుంటారు. గౌరవ శాసనసభ్యులు కిషోర్ గారు మాట్లాడుతూ, ఉద్యమ కాలం నుండి విద్యలో ఎలాంటి మార్పు తీసుకురావాలో, అప్పటి నుండి ఒక తపస్సులా ఆలోచిస్తూ ఈ వ్యవస్థలో మార్పు తీసుకురావాలనే ప్రయత్నంలో భాగంగా ఈరోజు మనం ఫలితాలు చూస్తున్నాం.

పాఠశాల విద్యకు వినూత్న సదుపాయాలు కల్పించడంలో గానీ, ఆంగ్లంలో బోధించడం వల్ల గానీ స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా కేజి టు పిజి ఉచిత విద్యను మన రాష్ట్రంలో అందించడం జరుగుతోంది. మన రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అంటే, మైనారిటీ, బిసి, ఎస్సీ/ఎస్టీ, అగ్రవర్ణాల్లోని ప్రజలకు చదువును అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి గారు గురుకులాలు ఏర్పాటు చేసిన సంగతి మనందరికీ తెలిసిన విషయమే. గౌరవ సభ్యులు కొందరు విద్యమీద బడ్జెట్ తగ్గిందని ఏదైతే మాట్లాడుతున్నారో అది వాస్తవం కాదు. గౌరవ ఆర్థిక శాఖా మాత్యులు వివరించినట్లుగా, విద్యా అంటే విద్యా శాఖ తరపునే కాకుండా మిగతా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ఖర్చు గానీ, మెడికల్ అండ్ హెల్త్ గానీ, అగ్రికల్చర్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ గానీ. వాటన్నింటి ద్వారా విద్యనందిస్తున్న సందర్భంలో వాటన్నింటినీ ఒకసారి పరిశీలించుకుంటే గతంలో 2014-15 విద్యా సంవత్సరంలో రూ.9,518కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ప్రస్తుత సంవత్సరం అయిన 2023-24 సంవత్సరానికి రూ.29,611కోట్లు విద్యపై ఖర్చు చేయడం జరుగుతోంది.

గురుకులాలు అనేది గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మానస పుత్రిక. కేజి టు పిజిలో ఉచిత విద్యను అందించాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి ఏదైతే ఉందో అది గురుకులాల ద్వారానే సాధ్యమవుతుందని పునాదులు వేయడం జరిగింది. అన్ని వర్గాల పిల్లలకి గురుకులాల్లో విద్యనందించాలనే ప్రయత్నంతో గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం రాకముందు 682 గురుకులాల్లో 1,94,372 మంది విద్యార్థులు ఉండగా, ఈరోజు 15,017 గురుకులాల్లో 7,44,759 మంది విద్యార్థులు విద్యనభ్యశిస్తున్నారు. 2014లో గురుకులాలకు రూ.973కోట్లు బడ్జెట్ ఉంటే ఇప్పుడు 2023-24లో రూ.4,049కోట్లు కేటాయించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

అన్ని గురుకులాలకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు ఒకసారి సభ దృష్టికి తీసుకువస్తాను. తెలంగాణ రాకముందు Residential Schools 35 ఉంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కూడా అవి 35గానే ఉన్నాయి. కానీ, తెలంగాణ రాకముందు ఈ Residential Schoolsలలో 17,520 మంది విద్యార్థులుండగా, తెలంగాణ వచ్చిన తరువాత ఈ ఎనిమిది సంవత్సరాల్లో 24,680 మంది విద్యార్థులకు ఈరోజు విద్యనందించడం జరుగుతోంది. Telangana Social Welfare Residential Schools గతంలో తెలంగాణ రాకముందు 134 ఉంటే, అందులో అప్పుడు 81,000 మంది విద్యార్థులుండగా, తెలంగాణ వచ్చిన తరువాత వాటిని 268కి పెంచుకోవడం జరిగింది, వాటిలో ఇప్పుడు 1,76,880 మంది విద్యార్థులు విద్యనభ్యశిస్తున్నారు.

తెలంగాణ రాకముందు Tribal Welfareలో 91 గురుకులాలు ఉంటే, వాటిని 188కి పెంచుకోవడం జరిగింది. వీటిలో తెలంగాణ రాకముందు 40,000 విద్యార్థులుండగా, ఇప్పుడు 91,370 మంది విద్యార్థులు చదువుతున్నారు. తెలంగాణ రాకముందు B.C. Welfare గురుకులాలు 19 ఉంటే, వాటిని 327కు పెంచుకోవడం జరిగింది. వాటిలో తెలంగాణ రాకముందు 8,000 మంది విద్యార్థులుండగా, ఇప్పుడు 1,87,320 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. తెలంగాణ రాకముందు మైనారిటీ

గురుకులాలు 12 ఉంటే, వాటిని 204కు పెంచుకోవడం జరిగింది. వాటిలో తెలంగాణ రాకముందు 6,000 మంది విద్యార్థులుండగా, ఇప్పుడు 1,30,560 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

తెలంగాణ రాకముందు 391 KGBV పాఠశాలలుంటే, అందులో 40,000 మంది విద్యార్థులుండేవారు, తెలంగాణ వచ్చిన తరువాత వాటిని 495కి పెంచుకోవడం జరిగింది. అందులో ఇప్పుడు 1,33,949 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. గతంలో 194 మోడల్ స్కూల్స్ ఉంటే, వాటిలో 40,000 మంది విద్యార్థులు చదువుతుండే వారు. కానీ, కేంద్రంలో ఉన్న మోదీ గారి ప్రభుత్వం మోడల్స్ స్కూల్స్‌ని మూసివేసుకోవాలని ఆదేశించడం జరిగింది. కానీ, మోడల్ స్కూల్స్‌లో చదివేటువంటి పేదపిల్లల చదువు ఎట్టి పరిస్థితుల్లో ఆగిపోవద్దని గౌరవ ముఖ్యమంత్రి గారు మనసున్న నాయకుడిగా మోడల్ స్కూల్స్‌ని కూడా కంటిన్యూ చేయడం వల్ల వాటిలో ఈరోజు 1,28,075 మంది విద్యార్థులు చదువుతున్నారు. మొత్తంగా ఈ గురుకులాలల్లో, కెజిబివిల్లో, మాడల్ స్కూల్లల్లో కలిపి 8,73,000 మంది విద్యార్థులు విద్యనభ్యశిస్తున్నారు. వీటిమీద దాదాపుగా రూ.4,000కోట్లను ఖర్చు చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

ఇదే కాకుండా, ఈ గురుకులాలన్నీ కూడా అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది. ఈ గురుకులాలల్లో చదువుతున్న పిల్లలు మంచి ఫలితాలు కూడా సాధించడం జరుగుతోంది. 2014 నుండి ఇప్పటివరకు గురుకులాల్లోని దాదాపు 6,652 మంది విద్యార్థులు IIT, NIT, MBBS, B.Tech., NALSAR వంటి కళాశాలల్లో అడ్మిషన్స్ పొందడం జరిగింది. 6,652 మంది విద్యార్థులు ఎంపిక కావడం అనేది చాలా గొప్ప విషయమని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే కాకుండా 1212 మంది విద్యార్థులకు పెద్ద, పెద్ద కంపెనీలైన గూగుల్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్ వంటి సంస్థల్లో ఉద్యోగాలు రావడం జరిగిందని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఈ గురుకులాలల్లో 11,715 మంది ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం జరిగింది, మరొక 12,150 మంది బోధన, బోధనేతర సిబ్బంది నియామక ప్రక్రియ జరుగుతోంది. అధ్యక్షా, ఈ గురుకులాలను ప్రారంభించిన తరువాత ఎస్సీ/ఎస్టీ గురుకులాలకు సంబంధించి, మన రాష్ట్రంలో జరుగుతున్న విద్య గురించి తెలుసుకొని 14 రాష్ట్రాల ప్రతినిధులు మన రాష్ట్రానికి వచ్చి అధ్యయనం చేశారు.

7.20 రా. ఎస్.సి గురుకులాల ద్వారా సాధించిన అభివృద్ధిని హార్వర్డ్ యూనివర్సిటీలో ఒక కేస్ స్టడీగా స్వీకరించడమనేది మన గౌరవ ముఖ్యమంత్రిగారి వినతీరుకి నిదర్శనం.

మన ఊరు – మనబడికి సంబంధించి, నేను అప్పటి నుంచీ వింటున్నాను అధ్యక్షా. గతంలో ఎప్పుడైనా అసెంబ్లీలో విద్యమీద చర్చ జరిగినపుడు అక్కడ ఫుడ్ బాలేదనో, డ్రస్‌లు లేవనో, బుక్స్ లేవనో పిల్లలకు సంబంధించినవే మాట్లాడేవారు. కానీ ఈరోజు ఒక స్పష్టమైన మార్పు అనేది కనిపించింది. ఎందుకంటే గురుకులాలలో ఏడు, ఎనిమిది లక్షల పిల్లలకు విద్యను అందిస్తున్నారంటే ప్రభుత్వ పాఠశాలలతోపాటూ గురుకులాలు ఎలా నడుస్తున్నాయి అనేదానికి ఇది నిదర్శనం అని మనవిచేస్తున్నాను.

గౌరవ శాసనసభ్యుడు భట్టిగారు మాట్లాడుతూ ఒక్క స్కూలు కూడా బాలేదని చెప్పారు. నిజంగానే ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్నప్పుడు ఆ స్కూలు భవనాల రంగు వెలిసిపోయి, కిటికీలు, తలుపులు ఊడిపోయి, వాటర్ కనెక్షను, కరెంటు లేకపోవడమో ఇవన్నీ కనిపిస్తుంటాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు ఒకటే డైరెక్షను ఇచ్చారు. ఇక్కడ రిపేర్లు కావాలి, లైట్లు కావాలి, నల్లాలు కావాలి అని కాకుండా, ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసుకోవాలంటే అసలు ఏమి కావాలి అనే దానిపై ఒక కమిటీ వేసి స్టడీ చేసి చెప్పండని ఒక సబ్‌కమిటీ వేసి మాకందరికీ ఒక డైరెక్షను ఇచ్చారు. ఏమేమి చేయాలి, ఎన్ని నిధులు కావాలి అనేది నిర్ణయించుకుని సంపూర్ణంగా చేసే ప్రయత్నం చేయండని చెప్పారు. పైపైన మరమ్మత్తులు చేసి వదిలిపెట్టే ప్రయత్నం

చేయొద్దు, ప్రైవేటు పాఠశాలలు ఏవిధంగా కలర్‌ఫుల్‌గా ఉంటాయో మనం అదేవిధంగా చేయాలని ఆదేశాలిచ్చారు. ఎన్ని నిధులు ఖర్చైనా వెనక్కి పోవద్దని ముఖ్యమంత్రిగారిచ్చిన డైరెక్షనుతో మన ఊరు-మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులకై 12 విభాగాలకు సంబంధించి రంగులు, ఎలక్ట్రిసిటీ కనెక్టివిటీ, క్లాసురూములలో నాలుగు ఫాన్లు ఉండాలని, లైట్లు ఉండాలని ఇలా ఒక్కొక్కటీ చూస్తూ మంచి ఫర్నిచర్‌తోపాటూ, టాయిలెట్స్, రన్నింగ్ వాటర్, డ్రింకింగ్ వాటర్ ఇవన్నీ ఉండాలని 12 విభాగాలలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ 12 విభాగాలతోపాటూ ఇంకా రెండు అంశాలను కూడా జతచేర్చాము.

న్యూళ్ళను ఏర్పాటుచేసుకున్న తరువాత ఎలక్ట్రిసిటీ బిల్లు కట్టడానికి ఇబ్బంది అవుతుందని సోలార్ ప్యానెల్స్‌ని పెట్టడం జరిగింది. 30 కోట్లు ఖర్చు పెట్టి సోలార్ ప్యానెల్స్‌ని ప్రతి న్యూలు మీద ఏర్పాటు చేయడం జరిగింది. అదే కాకుండా ప్రతి పాఠశాలలో ఒక లైబ్రరీ ఉండాలని నిర్ణయించడం జరిగింది. ప్రతి పాఠశాలలో సైన్సు ల్యాబ్ ఉండాలి, మళ్ళీ మా దగ్గర లేదు అని చెప్పకుండా అడిషనల్‌గా కూడా తీసుకోవడం జరిగింది. ఎక్కడైనా అవకాశం ఉన్నదగ్గర ప్లేగౌండ్స్ కూడా ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది.

డిజిటల్ క్లాస్ రూం - మారుతున్న సమాజానికి అనుగుణంగా మన గవర్నమెంటు న్యూళ్లలో కూడా .. మొన్న కరోనా వచ్చినపుడు పిల్లలు ఏవిధంగా ఇబ్బందివడ్డారో మనం చూశాం అధ్యక్షా. డిజిటల్ క్లాసెస్ కూడా ఉండాలని ప్రతి హైన్యూల్‌లోని 8,9,10వ తరగతుల్లో డిజిటల్ ప్యానెళ్ళను ఏర్పాటుచేసుకోవడం జరిగింది. దాదాపు 26065 పాఠశాలల్లో మూడు సంవత్సరాలల్లో, మూడు దశల్లో రూ.7289 కోట్లరూపాయలతో ఈ పథకాన్ని అమలుచేయాలని మొదలు పెట్టడం జరిగింది.

గౌరవ సభ్యులు భట్టిగారు ఒక 1000 మాత్రమే పూర్తి అయ్యాయి, మరి మిగతావి ఎప్పుడు పూర్తిచేస్తారని అడుగుతున్నారు. గతంలో కూడా నేను రిక్వస్టు చేశాను. మన నియోజకవర్గాలలో మన ఊరు - మన బడి ద్వారా జరుగుతున్న అభివృద్ధిలో మనం కూడా బాధ్యులము కావాలని రిక్వస్టు చేయడం జరిగింది. ఇప్పుడు కూడా మరొక్క సారి ఈ సభ ద్వారా గౌరవ శాసన సభ్యులందరికీ నేను రిక్వెస్టు చేస్తున్నాను. మన ఊరు-మన బడికి సంబంధించిన పనులు పూర్తి చేసుకోవాలంటే మన భాగస్వామ్యం, మన పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కానీ మన ఊరు మనబడికి సంబంధించిన పనులు తొందరగా పూర్తి కావాలంటే దయచేసి గౌరవ శాసనసభ్యులందరూ చొరవ తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో 9,000 పాఠశాలలను 3497 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసుకోవడం జరుగుతుంది. ఈ 9,000 న్యూళ్ళలో 14,71,000 మంది విద్యార్థులు చదువుతున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలను ముందు తీసుకోవడం జరిగింది. దాదాపు 1200 పైచిలుకు ఇప్పటివరకు ఇనాగురేట్ చేసుకున్నాం. మిగతావన్నీ కూడ ప్రారంభానికి దగ్గరలో ఉన్నాయి. వాటన్నిటినీ పూర్తి చేసి పిల్లలకు అందించే ప్రయత్నం మనందరం చేద్దామని మనవి చేస్తున్నాను.

శానిటేషన్‌కు సంబంధించి గ్రామాలలోని గ్రామ పంచాయితీలనే దీనికి బాధ్యత తీసుకోవాలని, మన ఊరు-మనబడి అని ఎలా అంటున్నామో, మన న్యూలు-మన గ్రామపంచాయితీ అని, గ్రామపంచాయితీలు కూడా బాధ్యత తీసుకోవాలని శానిటేషన్‌ని గ్రామ పంచాయితీకి, మునిసిపాలిటీలు వుంటే వాటికి అప్పజెప్పడం జరిగింది. గౌరవ సర్పంచులకు కూడా మరొక్క సారి రిక్వెస్టు చేస్తున్నాను. గ్రామాల్లోని పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఏవిధంగా అయితే మీరు బాధ్యతగా బాగా చేసి అటు గ్రామానికీ ఇటు రాష్ట్రప్రభుత్వానికి పేరొచ్చే విధంగా పనిచేశారో, మన ఊరులో ఉన్న న్యూలు బాధ్యతని కూడా ఖచ్చితంగా గౌరవ సర్పంచులు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

రెండవ విడతలో దాదాపు 9 వేల స్కూళ్ళు, మూడవ విడతలో 7 వేల స్కూళ్ళు ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకుని మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని చేసుకుంటున్న సందర్భంలో కొంతమంది గౌరవ శాసనసభ్యులు ముందుకొచ్చి వాళ్ళ సొంతగా కొన్ని స్కూళ్ళను డెవలప్ చేయడం జరుగుతుంది. గౌరవ మంత్రి కేటిఆర్‌గారు మన ఊరు - మన బడితోపాటూ వారు ప్రత్యేకంగా చొరవ తీసుకుని కేజి టు పిజి ఒకే కంపౌండ్ వాల్‌లో ఉండాలని ఒక ప్రయత్నం చేశారు, వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అలాగే మర్రి జనార్ధన్ రెడ్డిగారు కూడా ఇప్పటికీ మూడు పాఠశాల భవనాలను ఏర్పాటు చేశారు. కేటిఆర్ గారు వారి అమ్మమ్మ గారి ఊరులో ఒక స్కూలు భవనాన్ని నిర్మించారు, మా డిపార్టుమెంటు తరపున వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మధ్యాహ్న భోజనం - దాదాపు 775 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న దీనిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాటా 672 కోట్లు ఉంది. నన్నబియ్యంతో భోజనం పెట్టాలని, ఖర్చుకు వెనుకాడొద్దని ముఖ్యమంత్రిగారి ఆలోచన. వారానికి మూడు సార్లు కోడి గుడ్లు పిల్లలకు అందించాలని ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయంతో ఇంకో 307 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు చేస్తున్నాం.

దేశవ్యాప్తంగా ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు మాత్రమే మధ్యాహ్న భోజనాన్ని పిల్లలకు అందిస్తారు. కాని మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు నిజంగానే మనసున్న నాయకుడు కాబట్టి 10వ తరగతి వరకు కూడా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మధ్యాహ్న భోజనం అమలు చేయడం జరుగుతుంది. దేశంలో ఏ రాష్ట్రం కూడా తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం లేదు అధ్యక్షా. దీనికి దాదాపు 137 కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నా కూడా దాన్ని ఖర్చుగా భావించకుండా ఖచ్చితంగా భోజనం పెట్టాలని ముఖ్యమంత్రిగారి ఆలోచన.

మధ్యాహ్న భోజనం వండుతున్న కుక్ కం హెల్పర్లకి కూడా 3000 రూపాయల గౌరవ వేతనం, గతంలో రూ.1000/- ఉండేది. గౌరవ ముఖ్యమంత్రిగారు దానిని రూ.3000/-లకు పెంచారు. దాదాపు 54,000 మందికి దీనివల్ల ప్రయోజనం జరుగుతుంది.

రాగిజావ - పొద్దున్నే పిల్లలు స్కూళ్ళకు వస్తారు కాబట్టి అల్పాహారంగా రాగిజావను అందించాలని నిర్ణయం తీసుకున్నాము. దాదాపు 32 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 21 లక్షల మంది విద్యార్థులకు వారంలో మూడురోజులు రాగిజావను అందిస్తున్నాము. దేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి రాగిజావని అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రమని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

మోడల్ స్కూల్స్ - 194 మోడల్ స్కూల్స్ అధ్యక్షా. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 60:40 నిష్పత్తిలో ఈ మోడల్ స్కూళ్లను నిర్వహించేవారు. కానీ 2016వ సంవత్సరంలో మోదీగారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ మోడల్ స్కూల్స్‌కి మంగళం పాడడం జరిగింది.

7.30 రా. అధ్యక్షా, మోడల్ స్కూల్స్‌ని మేము నడిపించలేమని కేంద్రప్రభుత్వం పక్కకు తప్పుకున్నప్పటికీ, గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రప్రభుత్వం మీద భారం పడుతుందని తెలిసినా కూడా కచ్చితంగా పేద బిడ్డలు చదువుతున్న స్కూల్స్‌ని రన్ చేయాలని దాదాపుగా రూ.140 కోట్ల బడ్జెట్‌లో ఉన్న మోడల్ స్కూల్స్‌ని ప్రభుత్వం ఈరోజు రూ.370 కోట్లు ఖర్చుపెడుతున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆరోజు 2014లో 47 వేల మంది స్టూడెంట్సు ఉంటే, ఈ రోజు 1,28,752 మంది విద్యార్థులు ఇందులో చదువుతున్నారు. ఈ పాఠశాలల్లో పనిచేస్తున్న స్టాఫ్ అందరికీ కూడా సర్వీసు రూల్స్ ఫ్రేమ్ చేయడం జరిగింది. వారికి ఉద్యోగ భద్రత కల్పించిన ఘనత కూడా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారికి దక్కుతుంది అధ్యక్షా.

అదే విధంగా కస్తూర్బా గురుకుల పాఠశాలలు కూడా. తెలంగాణ రాకముందు 391 కస్తూర్బా గురుకుల పాఠశాలలు

ఉంటే, మరొక 84 అదనంగా తీసుకొని, 475 కస్తూర్బా గురుకుల పాఠశాలలు ఈరోజు మనం ఏర్పాటు చేసుకున్నాం. దీనిలో 283 స్కూల్స్‌ని ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది. దాదాపు రూ.650 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడం విషయంలో మొదట్లో కొంత సమస్యలు రావడం జరిగింది. పేదవాళ్లు తమ పిల్లలను కడుపు కట్టుకొని, తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు ఎందుకు పంపాలి అని ముఖ్యమంత్రిగారు ఆలోచించి, ఇంగ్లీషు మీడియం కొరకే వాళ్లు ప్రైవేట్ పాఠశాలలకు పోతున్నారు కాబట్టి మనం కూడా ప్రయత్నం చేసి, ఇంగ్లీషు మీడియం మొదలు పెట్టండి అని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశంతో, మొదటగా ఫస్ట్ నుండి ఎయిత్ క్లాస్ వరకు ఇంగ్లీషు మీడియం ప్రారంభించాము. ఈ సంవత్సరం నుండి 9వ తరగతికి కూడా ఇంగ్లీషు మీడియం ప్రారంభించామని సభకు తెలియజేస్తూ, దాదాపు 80 వేల మంది టీచర్లకు ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగింది.

ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని టీచర్స్ అందరూ కూడా అభినందిస్తున్నారు. పిల్లలకు చాలా బాగా బోధిస్తున్న ఈ తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే పిల్లలకు ఉచితంగా యూనిఫాంస్ కూడా అందిస్తున్నాము. ఈ మధ్య ఒకసారి మహారాష్ట్రకు వెళ్లినప్పుడు అక్కడ ఒక స్కూల్ విజిట్ చేశాము. నేను, సత్యవతి రాథోడ్‌గారు. అక్కడ మేము పిల్లలను అడిగాము మీకు యూనిఫాంలు ఎలా ఇస్తున్నారు అని. వారికి అక్కడ ఒక జత మాత్రమే ఇస్తున్నట్లు పిల్లలు చెప్పారు. కాని మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి విద్యార్థికి రెండు జతలు ఇవ్వాలని, అందుకు మొత్తం రూ.150 కోట్లు ఖర్చుపెట్టి, స్కూల్ యూనిఫాంలు ఇవ్వడం జరుగుతున్నది. ఇక టెక్స్ట్ బుక్స్ ఉచితంగా ఇస్తున్న సందర్భంలో గతంలో కంటే బడ్జెట్‌ను పెంచి, రూ.195 కోట్లతో నాణ్యమైన పుస్తకాలను, 28 లక్షల మంది విద్యార్థులకు, 2.10 కోట్ల పుస్తకాలను బైలింగ్వల్‌లో అందించడం జరిగింది అధ్యక్షా. ఇదే కాకుండా ముఖ్యమంత్రిగారి ఆదేశంతో నోట్‌బుక్స్ మొదటిసారి మన రాష్ట్రంలో ఇవ్వడం జరిగింది. ఒకటి నుండి ఐదవ తరగతి పిల్లలకు ఇంగ్లీషు, తెలుగు, మాథ్స్‌కి సంబంధించి వర్క్‌బుక్స్ కూడా ఇచ్చాము. దాదాపు రూ.35 కోట్లు దీని పైన ఖర్చుపెట్టాము.

ఆరు నుండి పదవ తరగతి పిల్లలకు నోట్ బుక్స్ ఇవ్వడం జరిగింది. దీనికి రూ.56 కోట్లు ఖర్చు చేశాము. టెక్స్ట్ బుక్స్ గాని నోట్‌బుక్స్‌గాని ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు అందించడానికి రూ.286 కోట్లు రాష్ట్రప్రభుత్వం ఖర్చుపెడుతున్నదని కూడా ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. దానితోపాటు లైబ్రరీలు ఏర్పాటుచేయడం జరిగింది. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత టీచర్స్ రిక్రూట్‌మెంట్ జరగలేదని అన్నారు. అది వాస్తవం కాదు అధ్యక్షా. 2018లో టీచర్స్ రిక్రూట్‌మెంట్ చేసుకోవడం జరిగింది. దాదాపు 8792 మంది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగింది. ఈ నియామకం పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా జరిగిందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యమం సమయంలో కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తామని ఏదైతే మాటిచ్చారో దాని ప్రకారం, కోర్టు సమస్యలను అధిగమించి ఈ మధ్యనే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసుకున్నామని తెలియజేస్తున్నాను. అందులో సింహభాగం విద్యాశాఖకు చెందిన వారే ఉన్నారు. సాంకేతికి విద్యాశాఖలో పనిచేస్తున్న 390 మంది లెక్చరర్లని, 130 మంది అటెండర్లను, కాలేజీల్లో పనిచేస్తున్న 280 మంది డిగ్రీ లెక్చరర్లను, ఇంటర్మీడియట్‌లో పనిచేస్తున్న 2909 మంది జూనియర్ లెక్చరర్లను 184 మంది వొకేషన్ కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లను, ముగ్గురు సీనియర్ ఇన్‌స్ట్రక్టర్లని, ఈ విధంగా విద్యాశాఖలో మొత్తం 3896 మంది కాంట్రాక్టు అధ్యాపకులని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. ఇందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అలాగే డైట్ చార్జీలు అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు మాటిచ్చిన ప్రకారం వాటిని కూడా పెంచుకోవడం జరిగింది. గతంలో పురుగుల అన్నం, నీళ్ల చారు, మక్కిన బియ్యం, చాలీ చాలని తిండి అనేది వింటూ ఉండేవాళ్లం. ఇప్పుడు అలాంటి మాట వుచ్చుకైనా వినాల్సిన అవసరం లేకుండా ముఖ్యమంత్రిగారు డైట్ చార్జీలు పెంచడం అనేది నిజంగా గొప్ప మనసున్న నాయకుడు మన ముఖ్యమంత్రిగారు అని మరొకసారి తెలియజేసుకుంటున్నాను.

ఈ డైట్ చార్జీలను 2016లో ఒకసారి పెంచడం జరిగింది. మళ్లీ మొన్న పెంచుకోవడం జరిగింది. దీనివలన దాదాపు రూ.1230 కోట్లు ప్రభుత్వం ఖర్చుపెడుతున్నా, ఈ డైట్ చార్జీలు పెంచడం గురించి అసెంబ్లీలో ప్రకటించడమే కాదు, త్వరలో దాన్ని ఫిక్స్ చేసి, అమలుచేయాలని ముఖ్యమంత్రిగారు మమ్మల్ని ఆదేశించడం జరిగింది. ఆరు నుండి ఏడవ తరగతి వరకు రూ.750 నుండి రూ.1200కి పెంచడం జరిగింది. ఎనిమిది నుండి పదవ తరగతి వరకు రూ.850 నుండి రూ.1400కి పెంచడం జరిగింది. ఇంటర్మీడియట్ ఆ పైన చదివే విద్యార్థులకు రూ.1000 నుండి రూ.1870కి పెంచడం జరిగింది. ఇంటర్మీడియట్‌లో జూనియర్ కాలేజీల్లో ఉచితంగా విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం అధ్యక్షా. ఉచితంగా విద్యను అందించడమే కాదు, టెక్స్ట్ బుక్స్‌ని కూడా ఉచితంగా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. జూనియర్ కాలేజీ బిల్డింగులు కట్టడానికి దాదాపు రూ.300 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది.

తెలంగాణ రాకముందు జూనియర్ కాలేజీలలో రెగ్యులర్‌వి ఐదువేల పోస్టులు మాత్రమే ఉండేవి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 6656 పోస్టులు పెంచడం జరిగింది. జూనియర్ కాలేజీల్లో వొకేషనల్ కోర్సులు కూడా నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో రెండు రకాల కోర్సులను బోధించడం జరుగుతున్నది. యాభై వేల మంది పిల్లలు ఈ రకమైన విద్యను అభ్యసిస్తున్నారు. ఇదే కాకుండా, డిమాండ్ ఉన్నదానిని బట్టి సిలబస్ మార్చుకోవాలని ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశంతో వేరే యూనివర్శిటీలతో అవగాహన ఒప్పందాన్ని కూడా కుదుర్చుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకి నీట్, ఎంసెట్ కోచింగ్ ఇవ్వడం జరుగుతున్నది. ఈసారి ఇరవై వేల మంది విద్యార్థులకి ఆ విధంగా శిక్షణ ఇస్తే, 2665 మంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించడం జరిగింది. ఈ సంవత్సరం కూడా అదే విధంగా కోచింగ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. పాలిటెక్నిక్ కాలేజీలు గతంలో ఉన్నవాటికి వురొక 14 అదనంగా ఏర్పాటుచేసుకోవడం వల్ల, ఈరోజు మొత్తం 156 పాలిటెక్నిక్ కాలేజీలు తెలంగాణలో పిల్లలకు విద్యను అందిస్తున్నాయని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. అక్కడ కూడా డిమాండ్‌ను బట్టి కోర్సులను మార్చుకోవడం జరుగుతుంది. అలాగే గ్రంథాలయాలను కూడా ఏర్పాటుచేసుకోవడం జరిగింది.

అలాగే మనకు మొత్తం 136 డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. తెలంగాణ వచ్చిన తరువాత 21 డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ శాసన సభ్యులు మాట్లాడిన అంశాలలో ఎక్కువగా సిబ్బంది గురించి ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత విద్య కోసం ఈ 9 సంవత్సరాలలో డిగ్రీ మీద దాదాపు రూ.17 వేల కోట్లు ఖర్చుచేయడం జరిగింది. దేశంలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 27.3 ఉంటే, తెలంగాణలో 36.2గా ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అదే బాలికల విషయానికి వస్తే, దేశంలో 25.5 ఉంటే, మన దగ్గర 45.3గా ఉందని తెలియజేస్తున్నాను. దోస్త్ ద్వారా అడ్మిషన్లు ప్రారంభించడం జరిగింది. డిగ్రీలో అరవైశాతం ప్రవేశాలు పెరగడం జరిగిందని కూడా తెలియజేస్తున్నాను. ఉన్నత విద్యలో దాదాపు 3232 పోస్టులను పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చేసే కార్యక్రమం జరుగుతున్నది. యూనివర్శిటీలో ఖాళీగా ఉన్న 1061 పోస్టులను కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయాలని నిర్ణయం తీసుకుని, గత అసెంబ్లీలో మనం తీర్మానం చేసి, గవర్నర్‌గారికి పంపించడం జరిగింది. నేను పర్సనల్‌గా వెళ్లి, రిక్రూట్‌మెంట్ బోర్డుకి సంబంధించిన డౌట్స్ కూడా క్లియర్

చేసినా కూడా, అక్కడ ఆగిపోయిందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అలాగే ఇంతకుముందు గౌరవ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్‌గారు అడిగారు యూనివర్శిటీల్లో రిక్రూట్‌మెంట్ గురించి. ఎక్కడ ఆగిందనేది గౌరవ సభ్యులకు కూడా తెలుసు అధ్యక్షా. ప్రభుత్వం రిక్రూట్ చేయాలని నిర్ణయించినా కూడా, గవర్నర్‌గారి దగ్గర ఆగిపోవడం చాలా బాధాకరం. స్టూడెంట్స్ మీద ఏ కొంచెం ప్రేమ ఉన్నా కూడా దాన్ని క్లియర్ చేసేవారు. పర్సనల్‌గా కూడా వెళ్లి, రిక్వెస్ట్ చేశాము, అయినా కూడా అక్కడ ఆగిపోయిందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. యూనివర్శిటీలకు సంబంధించి బడ్జెట్‌లో దాదాపు ఐదు వందల కోట్లు మొన్న కేటాయించడం జరిగింది. రాష్ట్రంలోని యూనివర్శిటీలకి 2014-15లో రూ.186 కోట్లు కేటాయిస్తే, 2022-23లో రూ.1002 కోట్లు కేటాయించడం జరిగిందని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

7.40 రా. ఇదేకాకుండా విశ్వవిద్యాలయాలకు సంబంధించిన కోర్సులు కూడా డిమాండ్‌ను బట్టి మార్చుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో ఉన్న విద్యాసంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని మన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలల్లో చదువుకునే అవకాశాన్ని ఉస్మానియా అండ్ జెఎన్‌టియు ద్వారా కల్పించడం జరుగుతున్నది. నిజాం కాలేజీలో బాలికల హాస్టల్‌లో మొదటిసారి డిగ్రీ స్టూడెంట్స్‌కు హాస్టల్ సౌకర్యం కల్పించడం జరిగింది.

ఇదే కాకుండా ఒక విశ్వవిద్యాలయాన్ని అయినా ఏర్పాటు చేశారా అని అడిగారు. మన రాష్ట్రంలో మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు మహిళల పక్షపాతిగా బాలికలకు సంబంధించి గురుకులాలల్లో కూడా 1002 గురుకులాలను ఏర్పాటు చేస్తే అందులో సగం గురుకులాలను అమ్మాయిల పేర్ల మీద ఏర్పాటు చేయడం జరిగింది. 85 డిగ్రీ గురుకులాలు ఏర్పాటు చేస్తే 52 గురుకులాలు అమ్మాయిల కోసమే ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మహిళా విశ్వవిద్యాలయానికి రూ.100కోట్లను ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ఆ విద్యార్థినుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నాము. తెలంగాణ అటవీ విశ్వవిద్యాలయం దేశంలో మొదటిసారి మన రాష్ట్రంలో ఏర్పాటు చేసుకున్నాము. నిజంగా ఇది ఒక మైలురాయి. దేశంలో ఏర్పాటు చేస్తున్న మొట్టమొదటి ఫారెస్ట్ యూనివర్శిటీ ఏదంటే తెలంగాణలో అని గర్వంగా చెప్పుకునే విధంగా చేశారు. అన్నింటికంటే గొప్ప విషయం పేదబిడ్డలు విదేశాలకు వెళ్లి చదువుకోవాలంటే వాళ్లకు నిజంగానే చదువుకోలేని పరిస్థితి ఉన్నది. గతంలో కల కలగానే ఉండేది. విదేశాలకు వెళ్లి చదువుకోవాలనే పేద బిడ్డల కలను నిజం చేసిన నాయకుడు కేసీఆర్‌గారు. విదేశాలకు వెళ్లి చదువుకోవడానికి ఎస్సీ,ఎస్టీ, బిసీ, మైనారిటీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20లక్షల చొప్పున ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించిన ఏకైక ముఖ్యమంత్రి ఎవరంటే అది కేసీఆర్‌గారని చెప్పవచ్చు. నిజంగా పేద విద్యార్థుల కలలను నిజంచేసిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. దాదాపు ఇప్పటివరకు 5,653మంది విద్యార్థులకు తొమ్మిది వందల తొంబై తొమ్మిది కోట్ల ఎనభై లక్షల రూపాయలు మంజూరు చేసి విదేశాలల్లో చదువుకునే అవకాశం కల్పించడం జరిగింది. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు 2014-2015 నుంచి ఇంటర్మీడియట్ మరియు ఆ పై చదువులు చదువుతున్న కోటీ నలభై నాలుగు వేల తొమ్మిది వందల ఎనభై తొమ్మిది మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ క్రింద ఇప్పటివరకు పద్నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై కోట్ల రూపాయలు అందజేయడం జరిగింది. పదవతరగతి లోపు ఉన్న కోటీ ముప్పై లక్షల యాభై ఆరు వేల మంది విద్యార్థులకు నాలుగు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్‌గా అందించడం జరిగింది.

బాసర ట్రిపుల్ ఐ.టి.కి సంబంధించి అక్కడ ఇన్‌చార్జ్ వి.సి.గారిని నియమించడం జరిగింది. అదేవిధంగా అక్కడ డైరెక్టర్‌గారిని కూడా అపాయింట్ చేయడం జరిగింది. దాదాపు రూ.74కోట్లు బాసర ట్రిపుల్ ఐ.టి.కి అలాట్ చేయడం జరిగింది. అక్కడ కావాల్సిన సౌకర్యాలను కల్పిస్తూ, పిల్లలకు స్టడీస్‌లో కావాల్సిన మార్పులను కూడా తీసుకొనిరావడం జరుగుతున్నది. వెంకటరమణ వి.సిగారు అక్కడకు వెళ్లిన తర్వాత చాలా డెప్త్‌లోకి వెళ్లి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి బాసరలో ఉన్న ప్రతి విద్యార్థిని శ్రద్ధగా మానిటరింగ్ చేస్తూ ఈరోజు విద్యను అందించే ప్రయత్నం చేస్తున్నారు. దాదాపు 2,200మందికి ల్యాప్‌టాబ్స్ అందించడం జరిగింది. వాళ్లందరికి ఆరోగ్య బీమాను కల్పించడం జరిగింది. డిపార్ట్‌మెంట్ ద్వారా కావాల్సిన అన్ని మార్పులు తీసుకొచ్చే ప్రయత్నం చేయడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా బాసరలో ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఇన్నోవేషన్ ఆర్జియుకెటిని ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ అంశాల మీద ఓరియంటేషన్ కార్యక్రమాలను చేస్తూ విద్యార్థులను చదివించే ప్రయత్నం బాసరలో చేస్తున్నారు. కానీ అక్కడ ఏదో ఒక రాజకీయం చేయాలని ఏదో రకంగా ఆ సంస్థకు పేరు పోయే ప్రయత్నం శతవిధాలుగా చేస్తున్నారు. ఒక్క విషయాన్ని అందరు గుర్తుపెట్టుకోవాలి. బాసరలో చదువుతున్న పిల్లలందరూ పేదపిల్లలే. వాళ్లను కంటికి రెప్పలా కాపాడుకోవాలనే ఆలోచన ప్రయత్నం ప్రభుత్వం కూడా చేస్తుంటుంది. ఆ పిల్లలకు కావాల్సిన సౌకర్యాల విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎన్ని నిధులైనా ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు కాబట్టి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే ప్రయత్వం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులందరికి తెలియజేస్తున్నాను.

నిజంగా విద్య విలువ తెలిసిన నాయకుడు కేసీఆర్‌గారు. ఒక్కసారి ఈ తొమ్మిది సంవత్సరాలల్లో మన రాష్ట్రంలో ఏర్పాటు చేసిన విద్యాలయాలు డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలన్నింటి విషయంలో ఒకసారి ఆలోచిస్తే గతంలో తెలంగాణ రాష్ట్రం రాకముందు 412 జూనియర్ కాలేజీలు ఉంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై కేసీఆర్‌గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత 1,342 జూనియర్ కాలేజీలు గురుకులాలలో ఏర్పాటు చేయడం జరిగింది. అంటే, సుమారు మూడింతల జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేసుకున్నాము. 85 డిగ్రీ కాలేజీలు గురుకులాలలో ఏర్పాటు చేయడం జరిగింది. 21 డిగ్రీ కాలేజీలను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. 85 డిగ్రీ గురుకులాలలో 52గురుకుల డిగ్రీకాలేజీలు అమ్మాయిల కోసం ఏర్పాటు చేయడమనేది గొప్ప విషయం.

ఈ గురుకులాలల్లో ఎస్సీ, ఎస్టీల కోసం ఐదు పి.జీ కాలేజీలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. రెండు లా కాలేజీలను ఈ గురుకులాలల్లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నాలుగు ఇంజనీరింగ్ కాలేజీలు మన రాష్ట్రంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా ఫారెస్ట్, హార్టీకల్చర్, మహిళావిశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసుకున్నాము. రెండు సైనిక్ స్కూల్స్ ఏర్పాటు చేసుకున్నాము. 14 పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్నాము. ఇవన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్నాము. వీటన్నింటి ద్వారా అద్భుతమైన ఫలితాలు విద్యార్థుల ద్వారా మనం పొందుతున్నామని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం చాలాసార్లు విద్య మీద మాట్లాడుతూ బేటీ బచావో, బేటీ పడావో అని విద్య మీద ఇంట్రస్ట్ ఉన్నట్లు చెబుతారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నో సంవత్సరాలల్లో ఎన్నోసార్లు కేంద్రానికి వెళ్లినప్పుడు మన రాష్ట్రానికి కావాల్సిన గిరిజన విశ్వవిద్యాలయం గురించి అడిగినా పెడచెవిన పెట్టిన సందర్భాలను మనం చూశాము. తొమ్మిదేళ్లల్లో కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మన రాష్ట్రం మీద ఎంత వివక్ష చూపించారంటే.. దేశంలో ఎన్నో విద్యాసంస్థలు ఏర్పాటు చేసినా తెలంగాణకు ప్రతిసారి మెండిచేయి చూపించారు.

దేశంలో ఏడు IIM లు ఏర్పాటు చేస్తే తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదు. IIT లు ఏడు ఏర్పాటు చేస్తే తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదు. IISER లు రెండు మంజూరు చేస్తే తెలంగాణకు మెండి చెయ్యి చూపించారు. త్రిపుల్ ఐ.టి.లు 16 ఇస్తే తెలంగాణకు రిక హస్తం చూపించారు. NIT లు నాలుగు ఇస్తే మన రాష్ట్రానికి ఒక్కటి కూడా ఇవ్వలేదు. 157 మెడికల్ కాలేజీలు ఇస్తే మన తెలంగాణకు మాత్రం సున్నా. దేశంలో 84 నవోదయ విద్యాలయాలు ఇచ్చారు. మన తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రం మీద ఏ విధంగా వివక్ష చూపిస్తున్నారనేది స్పష్టంగా అర్థమవుతుంది.

గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో మన రాష్ట్రంలో విద్యకు అన్ని రకాలుగా మన ఊరు-మనబడి ద్వారా రూపురేఖలను మార్చడం, ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడం, గురుకులాలు ఒకవైపు, రెసిడెన్షియల్ స్కూల్స్ మరో వైపు, మోడల్ స్కూల్స్, కస్తూరిభా స్కూల్స్ , రెసిడెన్షియల్ డిగ్రీకాలేజీలు, పాలిటెక్నిక్ కాలేజీలు,గురుకులాలు, లా కాలేజీలు, ఫీజు రియంబర్స్‌మెంట్ తదితర చర్యల ద్వారా గుణాత్మకమైన మార్పు కనిపిస్తుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. విద్య మీద పెడుతున్న ప్రతిరూపాయి మానవవనరుల నిర్మాణానికి పెట్టుబడిగా కేసీఆర్‌గారి ప్రభుత్వం భావిస్తుంది. 2014 నుండి 2020వరకు సంబంధించి కాగ్ ఒక రిపోర్టు ఇవ్వడం జరిగింది. 2014 నుండి 2020వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యపైన రూ.96వేలకోట్లు ఖర్చు చేసిందని కాగ్ రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం రూ.29కోట్లు విద్య మీద ఖర్చుపెడుతున్న విషయాన్ని గమనించాలని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు కిషోర్‌గారు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ రెండు మూడు విషయాలు చెప్పారు. తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న రెసిడెన్సియల్ స్కూల్స్ ఏవైతే ఉన్నాయో అవి ప్రతి నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటు చేయాలని చెప్పారు. దానిని తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది. DSC-2008 గురించి మాట్లాడారు. అది కోర్టు పరిధిలో ఉంది. గురుకులాలకు సంబంధించిన నియామకాల గురించి అనేది ఇప్పుడే ప్రస్తావించాను. అందులో దాదాపు పదకొండు వేలు నియామకం చేసుకున్నాము. పన్నెండు వేల పైచిలుకు నియామకం చేసుకోబోతున్నామని మనవి చేస్తున్నాను. గౌరవ శాసనసభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీగారు చాలా విషయాలు ప్రస్తావించారు. ముఖ్యంగా వారు ఒక మీటింగ్ పెట్టమన్నారు. తప్పకుండా మీటింగ్ కండక్ట్ చేయడం జరుగుతుంది. వారితోపాటు వారి నియోజకవర్గంలో కొన్ని కాలేజీలను విజిట్ చేయమన్నారు, తప్పకుండా వెళ్లడం జరుగుతుంది. బహదూర్‌పురాలో జూనియర్, డిగ్రీ కాలేజీల గురించి చెప్పారు. తప్పకుండా దానిని ప్రాసెస్ చేయడం జరుగుతుంది. అలాగే గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్తాము. చాలా కాలేజీలల్లో పోస్టులన్నీ ఖాళీలున్నాయని వారు చెప్పారు. ఎక్కడ కూడా ఖాళీ పెట్టము. జూనియర్, డిగ్రీ,పిజీ కాలేజీలు, పాలిటెక్నిక్ కాలేజీలు, విశ్వవిద్యాలయం వంటి వాటి గురించి చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేసిన పోస్టులల్లో నియామకాలు జరగని సందర్భంలో ఆ పోస్టులన్నీ కూడా కాంట్రాక్ట్ లెక్చలర్లతోకానీ, అదేవిధంగా అవర్లీ బేస్డ్ లెక్చలర్స్‌తో భర్తీ చేయడం జరుగుతుంది.

7.50 రా. అదేవిధంగా యూనివర్శిటీలలో ఇప్పటికే 847 మంది ప్రొఫెసర్లు, 1,025 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పని చేస్తున్నారు. self finance క్రింద 397 మంది పని చేస్తున్నారు. అలాగే Dy.DEOలు, DIET Lecturers పోస్టులకు సంబంధించి ప్రస్తావించారు. అవి టిఎస్‌పిఎస్‌సి ద్వారా రిక్రూట్ చేయడానికి 143 పోస్టులు శాంక్షన్ ఇవ్వడం జరిగింది. జూనియర్ కాలేజీలలో పని చేస్తున్న 3,896 మంది కాంట్రాక్టు లెక్చరర్‌లను రెగ్యులరైజ్ చేశాం. ఇంకొక 1,523 జూనియర్ లెక్చరర్ పోస్టులను టిఎస్‌పిఎస్‌సి ద్వారా రిక్రూట్ చేయడానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. డిగ్రీ కాలేజీలలో 3,232 జూనియర్ లెక్చరర్ పోస్టులను రిక్రూట్ చేయడానికి పంపించడం జరిగింది. యూనివర్శిటీలకు సంబంధించిన పోస్టులు గవర్నర్ గారి దగ్గర ఆగిపోవడం జరిగింది. డిఎస్సీకి సంబంధించి బీసీలో బీసీ-బి, డి రిజర్వేషన్‌లకు సంబంధించి ప్రతిసారి గౌరవ శాసన సభ్యులు

అక్బరుద్దీన్ గారు ప్రస్తావిస్తారు. రేపు రిక్రూట్ చేయబోతున్న దాంట్లో తప్పకుండా దీన్ని పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను. మన ఊరు – మన బడి కార్యక్రమం ద్వారా ఇంత వరకు ఎంత ఖర్చు చేశారని అడిగారు. దాదాపు రూ.1221కోట్లు ఇప్పటికే ఖర్చు చేశాం. మరొక రూ.1773కోట్లను ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. దాన్ని కూడా తొందరలో తీసుకోవడం జరుగుతుంది. జూనియర్ కాలేజీల్లో టాయిలెట్స్ బాగా లేవని మెన్షన్ చేశారు. అక్కడ టాయిలెట్స్ గాని, మిగతా రిపేర్లకు సంబంధించి దాదాపు రూ.30కోట్లు ఇప్పటికే శాంక్షన్ తీసుకున్నాం. తొందరలో వాటిని కూడా పూర్తి చేయడం జరుగుతుందని మీద్వారా మరొక్కసారి మనవి చేస్తున్నాను.

ఇవేకాకుండా చాలా సమస్యల గురించి ప్రస్తావించారు. కాంట్రాక్టు లెక్చరర్‌లను రెగ్యులరైజ్ చేసినప్పుడు ఉర్దూ లెక్చరర్‌లను చేయలేదని వారన్నారు. అది వాస్తవం కాదు. ఇంటర్మీడియెట్‌లో 106 మంది ఉర్దూ జూనియర్ లెక్చరర్‌లను రెగ్యులరైజ్ చేయడం జరిగింది. అదేవిధంగా వాళ్ల అర్హతను బట్టి డిగ్రీలో కూడా కొంతమందిని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. మొదట్లో 2,600 ప్రభుత్వ పాఠశాలలుంటే, తప్పుగా 2,700 పాఠశాలలు ఇచ్చారని భావించారు. కాని మొత్తం 26,084 ప్రభుత్వ పాఠశాలలు ఉంటే కెజిబివి మోడల్ స్కూల్స్, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ ఇవన్నీ కలిపి గౌరవ శాసన సభ్యులకు ఇచ్చినట్లున్నారు. మరొక్కసారి క్లారిఫై చేస్తున్నాను.

గౌరవ శాసన సభ్యులు ఈటల రాజేందర్ గారు మాట్లాడుతూ కొన్ని విషయాలు ప్రస్తావిస్తూ, అందులో MEO (Mandal Educational Officer) ల గురించి ప్రస్తావించారు. టీచర్స్ ప్రమోషన్స్ గాని, ట్రాన్స్‌ఫర్స్ గాని చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశాలిచ్చిన అది కోర్టులో స్టక్ అయి ఆగిపోవడం జరిగింది. బాసరకు సంబంధించి VC గా వెంకటరమణ గారిని ఉంచడం జరిగింది. అక్కడ ఎటువంటి సమస్య లేదు. సర్వ శిక్షా అభియాన్‌కి సంబంధించిన సిబ్బందిని పర్మినెంట్ చేయమని అడిగారు. ఇది దేశ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి నడిపిస్తున్న వ్యవస్థ. ఈ ప్రాజెక్టులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలది ఉంటుంది. నిజంగా గౌరవ శాసన సభ్యులు పై లెవల్లో మోదీ గారి దృష్టికి తీసుకువెళితే దేశమంతా సర్వ శిక్షా అభియాన్‌లో ఉన్న సిబ్బంది మొత్తానికి మేలు జరిగే అవకాశముంటుంది. తప్పకుండా ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని గౌరవ శాసన సభ్యులు రాజేందర్ గారిని కూడా కోరుతున్నాను. కాంట్రాక్టు లెక్చరర్‌లను మీరు వెంటనే రిక్రూట్ చేసుకోవాలని చెబుతున్న సందర్భంలో కోర్టు తీర్పు ఉంది కాబట్టి చేయలేక పోయాం. మళ్లీ కోర్టు తీర్పు ఇచ్చింది కాబట్టి సేమ్ కాంట్రాక్టు లెక్చరర్‌లను వాళ్ల ప్లేస్‌లోనే రిక్రూట్ చేసుకోవడం జరిగింది.

అలాగే విద్యాలయాల్లో రిక్రూట్‌మెంట్ జరగడం లేదని చెప్పారు. ఆ ఫైల్ గవర్నర్ గారి దగ్గర ఉందని మరొక్కసారి గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. యూనివర్శిటీలలో మెస్ ఛార్జీలు పెంచలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఎస్సీ, ఎస్టీలకు రూ.850/-లు, బీసీలకు రూ.650/-లు ఉండేది. 2016 సంవత్సరంలో అందరి విద్యార్థులకు రూ.1,500/-ల చొప్పున ముఖ్యమంత్రి గారు మెస్ ఛార్జీలు పెంచడం జరిగింది. మొన్న రూ.1,850/-ల వరకు మెస్ ఛార్జీలు పెంచడం జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పక్క రాష్ట్రంలో కెజిబివిలో పని చేస్తున్న వారికి జీతాలు బాగా ఇస్తున్నారని మెన్షన్ చేశారు. కాని కెజిబివిలో పని చేస్తున్న సిబ్బందికి గౌరవ ముఖ్యమంత్రి గారు 30 శాతం పిఆర్‌సి ఇవ్వడం వల్ల జీతాలు కూడా పెరిగాయి. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో కెజిబివిలో స్పెషల్ ఆఫీసర్‌కి రూ.27,765/-లు ఇస్తే, మనతెలంగాణలో రూ.32,500/-లు ఇస్తున్నాము. ఆంధ్రప్రదేశ్‌లోని కెజిబివిలో పని చేస్తున్న టీచర్ (Contract Resource Teacher)లకు రూ.21,000/-లు ఇస్తే, మన దగ్గర రూ.26,000/-లు ఇస్తున్నాం. అక్కడక్కడ క్రింది స్థాయిలో ఉన్న వారికి ఇంకా కొంత పెంచమని అడుగుతున్నారు. తప్పకుండా ముఖ్యమంత్రి గారి

దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఇదేకాకుండా హాస్టల్ భవనాలకు అసలు అమౌంట్ ఎక్కడా ఖర్చు పెట్టలేదన్నట్లు మాట్లాడారు. అది వాస్తవం కాదు. ఉస్మానియ యూనివర్శిటీలో దాదాపు రూ.282కోట్లు ఖర్చు పెట్టి భవనాలన్ని కన్‌స్ట్రక్షన్స్ చేస్తున్నాం. దాంట్లో రూ.139కోట్లు పెట్టి రెండు బాయ్స్ హాస్టల్స్, రెండు గర్ల్స్ హాస్టల్స్ కూడా కట్టడం జరుగుతోంది. తొందరలో పూర్తి చేస్తాం. అట్లాగే నిజాం కాలేజీలో కూడా రూ.23కోట్లు ఖర్చు పెట్టి, హాస్టల్ బిల్డింగ్స్ బాయ్స్ అండ్ గర్ల్స్‌కి కట్టడం జరిగింది. సైఫాబాద్‌లో కూడా రూ.20కోట్లు ఖర్చు పెట్టి ఒక పి.జి. కాలేజిని కట్టడం జరిగింది. ఇట్లా అన్నీ యూనివర్శిటీలలో వీలైనంత వరకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని పెంచుకునే ప్రయత్నం చేయడం జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే గౌరవ సభ్యులు భట్టి గారు మాట్లాడుతూ, విద్యాశాఖలో బడ్జెట్ తగ్గిందన్నారు. అది వాస్తవం కాదని మీద్వారా మరొక్కసారి తెలియజేస్తున్నాను. ఇక టీచర్ పోస్టులకు సంబంధించి తెలంగాణ వచ్చినప్పటి నుంచి అసలు రిక్రూట్‌మెంటే జరగలేదన్నారు. అది వాస్తవం కాదు అధ్యక్షా. 2018 సంవత్సరంలో టిఎస్‌పిఎస్‌సి ద్వారా 8,000 పోస్టులు రిక్రూట్ చేసుకోవడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలకు సంబంధించి అసలేమి పని జరగడం లేదనట్లు మాట్లాడారు. ఈరోజు మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల రూపురేఖలు ఎట్లా మారిపోతున్నాయనేది ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ గమనించాలని వినవి చేసుకుంటున్నాను. అయితే ఇంగ్లీషు మీడియం బోధన విషయంలో ఒక దగ్గరే చెబుతున్నారన్నారు. తప్పకుండా రాను రాను వాటిని సెట్ చేసుకుంటాం అధ్యక్షా. సింగిల్ టీచర్‌నే ఉంచుతున్నారని అన్నారు. సింగిల్ టీచర్ ఉన్న దగ్గర ఎంత మంది స్టూడెంట్స్ ఉంటారనేది కూడా ఒకసారి చూసుకోవాలి. కొన్ని చోట్ల 10 మంది పిల్లలకు ఒక టీచర్ ఉంటే, మరికొన్ని చోట్ల ఒక స్టూడెంట్ ఉంటే ఒక టీచర్ ఉంటున్నారు. ఇక తప్పనిసరి పరిస్థితుల్లో ఉంచుతున్నాం అధ్యక్షా.

కార్పొరేట్ విద్యా సంస్థలకి సంబంధించి, చైన్ లింక్ లాగ వాళ్లు ఇష్టానుసారంగా నడిపిస్తున్నారని అంటున్నారు. అట్లాంటిది ఏదైన ఉంటే ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకుంటుంది. దాదాపుగా 22, 23 స్కూల్స్ మీద ఆ విధంగా యాక్షన్ తీసుకుంటే, వారు కోర్టుకు కూడా పోయారు. అయినా కూడా గట్టిగా ఉండాలని అధికారులను ఆదేశించడమైనది. ఎట్టి పరిస్థితులలో అనుమతి లేకుండా ఎక్కడైన ప్రైవేటు స్కూల్స్ రన్ చేస్తున్నా తప్పకుండా ప్రభుత్వం తరపున యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇక విద్యాలయాలకు సంబంధించిన పోస్టుల గురించి ఇప్పుడే చెప్పారు. వాటికి సంబంధించి రిక్రూట్‌మెంట్ చేయడానికి ఈరోజు గవర్నర్ గారి దగ్గర ఫైల్ క్లియర్ అయిందని మరొక్కసారి తెలియజేస్తున్నాను. అలాగే ఒక ఫారెస్ట్ యూనివర్శిటీ గాని, మహిళా యూనివర్శిటీ గాని ఏర్పాటు చేయలేదన్నారు. అదేకాకుండా నాలుగు ఇంజనీరింగ్ కాలేజీలు, అలాగే రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలలో రెండు లా కాలేజీలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. RTE ప్రకారం 20 శాతం రిజర్వేషన్ పేద ప్రజలకు ఎందుకు ప్రైవేటు స్కూళ్లలో ఇవ్వరని అడిగారు. ఈ సమస్య కోర్టులో పెండింగులో ఉండటం వల్ల చేయలేక పోయాం. తొందరలో చేసే విధంగా ప్రయత్నం చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మరొక్కసారి తెలియజేస్తున్నాను. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో జరుగుతున్న విద్యా యజ్ఞానికి ప్రతి ఒక్కరు కూడా సహకరించి, పిల్లలకు బంగారు బాటలు వేద్దామని మరొక్కసారి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట) :- అధ్యక్షా, షార్ట్ డిస్కషన్ మీద గౌరవ సభ్యులు శ్రీ గాదరి కిషోర్‌కుమార్ గారు, శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు, శ్రీ భట్టి విక్రమార్క గారు, డా. సంజయ్‌కుమార్ గారు, శ్రీ ఈటల రాజేందర్ గార్లు

చర్చలో పాల్గొని పలు సూచనలు, సలహాలు, కొన్ని విమర్శలు, కొన్ని నిరాధారమైన ఆరోపణలు చేశారు. But ఏదీ ఏమైనా ఒకటి మాత్రం చాలా స్పష్టంగా అర్థమైంది ఏందంటే అధ్యక్షా, ఇదే సభలో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎప్పుడైన వైద్యం మీద చర్చ జరిగితే ఆ రోజుల్లో ఏం చర్చ జరిగేదంటే ప్రభుత్వ దవాఖానాల్లో పాము కాటుకు, కుక్క కాటుకు, తేలు కాటుకు మందులు లేవని, దూది లేదని, సిరంజులు లేవని, గోళీలు లేవనే దానిమీద చర్చ జరిగేది.

8.00 రా. చెప్పకనే చెప్పుకోవచ్చు. గాంధీజీగారు ఒక మాట అన్నారు. It is health that is real wealth and not pieces of gold and silver అంటే ఆరోగ్యమే మహాభాగ్యము, ఈ ఆరోగ్యమనేది అన్నింటికంటే ముఖ్యమైనదని గాంధీ గారు చెప్పిన మాటను ఇవ్వాళ రాష్ట్ర ముఖ్యమ్రంత్రివర్యులు గౌరవనీయులు కేసీఆర్ గారు నిజం చేస్తున్నారు. గాంధీ గారు కన్న కలలను స్వరాష్ట్రంలో ఈరోజు కేసీఆర్ గారు వాటిని నిజం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వాసుపత్రికి ఎవరైనా పేదలు వెళ్లేవారా అంటే డబ్బు లేనివారు, ఎలాంటి ఆధారం లేనివారు మాత్రమే ప్రభుత్వాసుపత్రికి వెళ్లే పరిస్థితి ఉండేది. ఆరోజుల్లో ప్రభుత్వాసుపత్రి లాస్ట్ ఛాయిస్ అయితే ఇవ్వాళ కేసీఆర్ గారి హయాంలో ప్రభుత్వాసుపత్రులకు ఫస్ట్ ఛాయిస్‌గా మారింది. ఇదేదో నేను నిరాధారంగా చెబుతున్న మాట కాదు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నేను రాను బిడ్డా సర్కారు దవాఖానకు అనే పాటలు వస్తే ఈరోజు పోదాం పద బిడ్డ సర్కారు దవాఖానకు అనేంత గొప్పగా ఈ ప్రభుత్వం ఆసుపత్రులను బాగు చేసింది. ఆరోజు ప్రభుత్వాసుపత్రులలో కేవలం ముప్పై శాతం మాత్రమే ప్రసవాలు జరిగితే ఈరోజు డెబ్భై శాతం ప్రసవాలు ప్రభుత్వాసుపత్రులలో జరుగుతున్నాయి. అంటే సీన్ రివర్స్ అయింది. ఈ రకంగా జరుగుతున్నదంటే ఇదేదో ఈ ప్రభుత్వం మ్యాజిక్ చేస్తేనో, మంత్రమేస్తేనో, మేమేదో మాటలు చెబితేనో జరిగింది కాదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ప్రణాళికాబద్ధంగా వారు ఒక కమిట్‌మెంటుతోని, ఒక విజన్‌తోని ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారు.

కొత్త రాష్ట్రం ఏర్పడింది, ఎన్నో ఆశలతో ప్రజలు ఉన్నారు, గత సమైక్య రాష్ట్రంలో ఆనాటి పాలకుల పాలనలో గూడు చెదిరిన పక్షుల మాదిరిగా ఈ రాష్ట్ర ప్రజలున్నారు, ఈ రాష్ట్ర ప్రజలకు ఏం కావాలని బాగా ఆలోచించిన గౌరవ ముఖ్యమంత్రి గారు మొదటి అయిదు సంవత్సరాలలో సంక్షేమ రంగం మీద, వ్యవసాయ రంగం మీద, విద్యుత్తు రంగం మీద అదే విధంగా త్రాగునీటి అవసరాలు తీర్చడానికి సాగునీటి అవసరాలు తీర్చడానికి, పిల్లలకు ఉద్యోగాలు రావాలని ఐ.టి ఇండస్ట్రీస్ లాంటి రంగాల మీద బాగా దృష్టి పెట్టారు. అందుకే ఇవ్వాళ మన రాష్ట్రం అత్యధిక ధాన్యం ఉత్పత్తి చేసే రాష్ట్రంగా మారింది. ఐ.టి ఇండస్ట్రీలో అత్యధిక ఎక్స్‌పోర్ట్స్ చేసే రాష్ట్రంగా మారింది, పవర్ డెఫిషియంట్‌గా ఉన్న రాష్ట్రం పవర్ సర్‌ప్లస్ రాష్ట్రంగా ఇవ్వాళ ముఖ్యమంత్రిగారు మార్చే దిశగా అడుగులు వేస్తున్నాము. సంక్షేమంగా తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికే మోడల్‌గా మారాయి. అంటే మొదటి అయిదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగారు కొత్త రాష్ట్రం, ప్రజల ఆకాంక్షలు ప్రజల అవసరాల వైపు మొదటి దశలో అడుగులు వేశాము.

రెండవ టర్మ్ గెలవగానే గౌరవ ముఖ్యమంత్రిగారు విద్య మీద, వైద్యం మీద ప్రత్యేకమైన ఫోకస్ పెట్టారు. ఈ అయిదేళ్లలో విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టి అడుగులు వేస్తున్నాం, మధ్యలో అనుకోకుండా దురదృష్టవశాత్తూ రెండు సంవత్సరాలు కోనా రావడంతో మనం అనుకున్న ప్రణాళికలు కొంత అతలాకుతలం అయ్యాయి. కోనా మహమ్మారి కేవలం మననే కాదు యావత్ ప్రపంచాన్ని వణికించింది. దేశాన్ని వణికించింది. ప్రణాళికలు కింద మీద అయ్యాయి, దాంతో ఈ అయిదు సంవత్సరాలలో మన ముఖ్యమంత్రిగారు విద్య, వైద్యం మీద ప్రత్యేకమైన దృష్టిపెట్టి ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది. ఇవ్వాళ ఆ ఫలితాలను మనం చూస్తున్నాము. విద్యా రంగంలో మన పిల్లలు రెసిడెన్షియల్ పాఠశాలలో చదివి..వాటి గురించి ఇందాకే సబితక్క చెప్పారు కాబట్టి నేను వాటి గురించి చెప్పను. ఐఐఎం, ఐఐటి, నీట్ వంటి వాటిల్లో సీట్లు సంపాదించే దిశగా వెళ్లడం, గురుకుల విద్యా వ్యవస్థను

బలోపేతం చేయడం, తెలంగాణ వైద్య రంగం దేశానికే ఆదర్శంగా మారింది. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో ఆనాడు మన రాష్ట్రం 11వ స్థానంలో ఉంటే ఈ మధ్యనే నీతి ఆయోగ్ ప్రకటించిన ఫలితాలలో మన రాష్ట్రం 3వ స్థానానికి తెలంగాణ రావడం జరిగింది. అంటే 11వ స్థానం నుంచి 3వ స్థానానికి మన రాష్ట్రం వెళ్లిందంటే ఏ రకమైన పనితీరు మనం చేశామనేది అర్థమవుతున్నది. దీని ఒకపట్టుదల అంటే గత ప్రభుత్వానికి ఒక పాలసీ లేదు, ఒక ప్రణాళిక లేదు, కనీసం వైద్య ఆరోగ్యానికి సరైన నిధులను కూడా గత ప్రభుత్వాలు కేటాయించలేదు. గత కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాల హయాంలో తెలంగాణ ప్రాంతానికి వారు కేటాయించిన నిధులు 14వేల752 కోట్ల రూపాయలు. ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ప్రభుత్వంలో గడచిన పది సంవత్సరాలలో వైద్య ఆరోగ్య రంగానికి కేటాయించిన నిధులు 73వేల 388 కోట్ల రూపాయలు. అంటే గత కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాల పాలనలో 14వేల752 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేసీఆర్ గారి ప్రభుత్వంలో 73వేల388 కోట్ల రూపాయలు వైద్య రంగం మీద ఖర్చు చేశాము. అంటే ఈ ప్రభుత్వం వైద్య రంగం మీద ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తున్నది, పేదల వైద్యం పట్ల గౌరవ ముఖ్యమంత్రి గారి చిత్తశుద్ధి ఏమిటనేది బడ్జెట్‌లో కేటాయించిన నిధులే ఒక తార్కాణంగా మనం చెప్పుకోవచ్చు. 2013-14లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యారోగ్య శాఖకు కేటాయించిన బడ్జెట్ 2వేల705 కోట్ల రూపాయలైతే మొన్న మనం ఇదే సభలో పాస్ చేసుకున్న బడ్జెట్‌లో మన తెలంగాణ వైద్య రంగానికి 12వేల 364 కోట్ల రూపాయలు కేటాయించాం. అంటే ఆరింతల బడ్జెట్ కూడా మనం పెంచుకోవడం ద్వారా ఇవ్వాళ పేదలకు మంచి వైద్యాన్ని అందించగల్గుతున్నాము. ఇవ్వాళ వైద్యం అందించడమే కాదు గౌరవ ముఖ్యమంత్రి గారు అసలు ప్రజలు రోగాల బారిన పడకుండా ఏం చేయాలి అనే దానిమీద కూడా దృష్టి సారించిన నాయకుడు కేసీఆర్ గారు.

ప్రజలకు ప్రధానంగా త్రాగునీరు ముఖ్యమైనది. మిషన్ భగీరథ అనే కార్యక్రమాన్ని ప్రారంభించి మారుమూల పల్లెల్లో, లంబాడీ తండాలో, గూడాల్లో కూడా ఈరోజు స్వచ్ఛమైన శుద్ధి చేసిన ఉపరితల త్రాగునీరు ఇవ్వడం వల్ల ప్రజలు అనారోగ్యంపాలు కాకుండా అయ్యారు. నా దగ్గర ఫోటోలున్నాయి. గతంలో ఏం జరిగింది, పత్రికలు ఏం రాశాయనేది మొత్తం వివరాలు సభకు తెచ్చాను. కానీ ఆ రోజుల్లో వర్షాకాలం వచ్చిందంటే చాలు అంటే మొన్న పడినట్లు భారీ వర్షాలు పడితే మంచమెక్కిన మన్యం అని పల్లెలన్నీ దవాఖానాలుగా మారాయని, హైదరాబాదు నుంచి హుటాహుటిన వైద్య బృందాలు బయలు దేరాయని ఆరోజుల్లో మనం చూసేవాళ్లం. కానీ ఇవ్వాళ మిషన్ భగీరథ వచ్చిన తరువాత ఎక్కడ కూడా సీజనల్ వ్యాధులు లేవు, డయేరియా, మలేరియా లాంటి సీరియస్ జబ్బులతో గ్రామాలకు గ్రామాలు పరేషాన్ అవుతున్న పరిస్థితులు ఎక్కడా ఈరోజు కనబడటం లేదు.

మనం చేపట్టిన హరితహారం ద్వారా దేశంలోనే గత తొమ్మిది సంవత్సరాలలో 7.7 గ్రీన్ కవర్ రేటుతో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది. అంటే ప్రజలకు స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన త్రాగునీరు, స్వచ్ఛమైన ఆహార పదార్థాలు, ఇది అర్థం కాకపోవచ్చు. గతంలో తెలంగాణలో దాదాపు ముప్పై లక్షల బోర్‌వెల్స్ ఉండేవి, అవన్నీ ఎక్కువగా గ్రౌండ్ వాటర్ నుంచి వ్యవసాయం చేయడడం ద్వారా ఆ భూగర్భంలో ఎంత లోతుకు వెళితే అంత ఫ్లోరైడ్ కంటెంట్ ఉంటది. కానీ ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు, మహబూబ్‌నగర్‌లోని పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేసుకొని మిషన్ కాకతీయలో చెరువులు బాగు చేసుకొని రాష్ట్రంలో పెద్దఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడం ద్వారా కృష్ణా, గోదావరి జలాలతో బ్రహ్మాండమైన పంటలు పండిస్తున్నారు, భూమిలో ఉండే ఫ్లోరైడ్ తగ్గింది, భూగర్భంలో నుంచి రావలసిన ఫ్లోరైడ్ రాకుండా పోవడం ద్వారా తినే ఆహార పదార్థాలలో కూడా నాణ్యత పెరిగిందని మనం చెప్పుకోవచ్చు.

పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా కూడా పారిశుధ్యం మెరుగుపడింది. గ్రామాలలో పరిస్థితులు మెరుగుపడ్డాయి.

మునుపటి మాదిరిగా అంటు రోగాలు గాని మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు అంత తీవ్రంగా లేని పరిస్థితికి వచ్చాము. అంటే త్రాగునీరు, సాగునీరు, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, హరితహారం వంటి కార్యక్రమాల ద్వారా ఈరోజు ప్రజల ఆరోగ్యాన్ని అనారోగ్యం పాలు కాకుండా ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో పని చేసిందని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. గతంలో చూస్తే ఇవ్వాళ దేశంలో గాని ఇంకా మిగతా రాష్ట్రాలలో కూడా ఇప్పటికీ ఇంకా మూడంచెల వ్యవస్థనే ఉన్నది. వైద్యారోగ్యం అంటే ప్రాథమిక వైద్యం, ఏరియా హాస్పిటల్స్, టీచింగ్ హాస్పిటల్స్... ఈ మూడంచెల వ్యవస్థనే కొనసాగుతున్నది. కానీ కేసీఆర్ గారు ఒక విజినరీ లీడర్ గనుక దీనిని అయిదంచెల వ్యవస్థకు మార్చడం జరిగింది. అందులో ఇవ్వాళ ప్రాథమిక వైద్యం కింద గ్రామ స్థాయిలో పల్లె దవాఖానాలు, పట్టణాలలోని బస్తీలలో బస్తీ దవాఖానాలను ప్రారంభించి ఇంకా ప్రాథమిక వైద్యాన్ని ప్రజలకు చేరువగా తీసుకెళ్లే ప్రయత్నం చేశాము. రాష్ట్రంలో 3వేల 206 పల్లె దవాఖానాలను ఇప్పటివరకు మనం ప్రారంభించడం జరిగింది. ఈ పల్లె దవాఖానాలలో కూడా గతంలో ఉన్న ఏఎన్ఎమ్ సబ్ సెంటర్లను పల్లె దవాఖానాలుగా అప్‌గ్రేడ్ చేసి అక్కడ ఎంబిబిఎస్ డాక్టర్లను, వాళ్లు దొరకకపోతే ఆయుష్ డాక్టర్లను, వాళ్లు కూడా దొరకనప్పుడు క్వాలిఫైడ్ బి.ఎస్.సి ఫోర్ ఇయర్స్ చదివిన స్టాఫ్ నర్సును పెట్టి ఇంకా వైద్యాన్ని దగ్గరగా తీసుకెళ్లాము. ఒకటి కాదు, రెండు కాదు 3వేల 206 పల్లె దవాఖానాలు ఈరోజు నడుస్తున్నాయి, మేం పెడుతున్నామనో పెడతామనో చెప్పడం లేదు. 2వేలా 206 పల్లె దవాఖానాలు ఈ రాష్ట్రంలో నడుస్తున్నాయి. దీనిని కేంద్ర ప్రభుత్వం కూడా ఈ పల్లె దవాఖానా కాన్సెప్ట్ బాగుందని మన ఏర్పాటు తీరును, మన వేగాన్ని వారు అభినందించిన విషయాన్ని కూడా మీద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను.

8.10 రా. అదే విధంగా బస్తీ దవాఖానాల వలన హైదరాబాద్ ప్రజలకు గొప్ప రిలీఫ్ వచ్చింది. హైదరాబాద్ నగరంలోనే గౌరవ ముఖ్యమంత్రిగారు 350 బస్తీ దవాఖానాలు జిహెచ్ఎంసీ పరిధిలో పెట్టడం, దానికి ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి రాష్ట్ర వ్యాప్తంగా మిగతా నగరాలలో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము. మొత్తంగా రాష్ట్రంలో నేడు 434 బస్తీ దవాఖానాలను మనం ఏర్పాటు చేసుకున్నాము. ఈ బస్తీ దవాఖానాలు పేదలకు బస్తీల్లో నుస్తీ చేస్తే దాన్ని నయంచేసే దోస్తీ దవాఖానాలగా ఈ బస్తీ దవాఖానాలు మారాయి. ఈ బస్తీ దవాఖానాల ప్రభావం చూస్తే గతంలో పెద్దఎత్తున జ్వరం వచ్చినా, దగ్గు వచ్చినా, జలుబు వచ్చినా గాంధీ ఆసుపత్రికి పోవాల్సిన పరిస్థితి ఉండేది. కానీ బస్తీ దవాఖానాలు ఏర్పడ్డ తరువాత తమ తమ బస్తీల్లోనే ప్రజలకు సేవలందడం ద్వారా Tertiary Care Hospitals మీద భారం తగ్గిందని మనవి చేస్తున్నాను. గతంలో పేదలు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలంటే ఎక్కడా ఆరోగ్య పరీక్షలు చేసే అవకాశం లేదు. ఇవ్వాళ ప్రతి జిల్లాకు టి-డయాగ్నోస్టిక్ సెంటర్ పెట్టాము, హైదరాబాద్‌లో కూడా టి-డయాగ్నోస్టిక్ సెంటర్లు, రేడియాలజీ ల్యాబులు పెట్టి 134 రకాల ఆరోగ్య పరీక్షలు పేదలకు ఉచితంగా చేస్తున్నాము. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పిహెచ్‌సిలో, బస్తీ దవాఖానాలో రక్త పరీక్షలు కానీ, ఎలాంటి పరీక్షలైనా సరే... అవే పరీక్షలు ప్రైవేట్‌లో చేస్తే అయిదారు వేలు, పది వేల రూపాయలు ఖర్చవుతాయి. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా టి-డయాగ్నోస్టిక్ సెంటర్ల ద్వారా పేదలకు 134 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నాము. ఇది కాదంటారా ఎవరినైనా చెప్పమనండి. ఈ రకంగా నేడు పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాల ద్వారా పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

అర్బన్ పిహెచ్‌సిలు.. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, టిడిపి పార్టీలు ఈ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను మొత్తం కాంట్రాక్టు ఉద్యోగులతోనే కొనసాగించారు. యుపిహెచ్‌సిలో డాక్టరు, నర్సు, మొత్తం సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిలో నడపడం ద్వారా పట్టణ ప్రాంతాల్లో ప్రైమరీ హెల్త్ కేర్ బాగా దెబ్బతిన్నది. అటు బస్తీ దవాఖానాలు లేవు, ఉన్న యుపిహెచ్‌సిలో కాంట్రాక్టు ఉద్యోగులు ఉండడం వల్ల ప్రైమరీ

హెల్త్ కేర్ చాలా బలహీన పడింది. ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు, నేడు అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లలో పర్మినెంట్ సిబ్బందిని రాబోయే వారం, పది రోజులలో నియమించబోతున్నామని చెబుతున్నాను.

మండలానికి ఒక పిహెచ్‌సి చొప్పున పిహెచ్‌సిల సంఖ్యను 680కి పెంచాము. సభ్యులు గాదరి కిషోర్ మాట్లాడుతూ, కొత్త మండలాలలో కూడా పిహెచ్‌సిలు కావాలని అడిగారు, రాష్ట్రంలో 40 కొత్త మండలాలలో 40 కొత్త పిహెచ్‌సిలను వచ్చే వారం, పది రోజులలో ఏర్పాటు చేస్తాము. ఆ తరువాత కూడా మండలాలు ఏర్పడ్డాయి, నాలుగైదు దరఖాస్తులు కూడా వచ్చాయి. దానిని కూడా పరిశీలిస్తున్నాము, తప్పకుండా ప్రతి మండలానికి ఒకపిహెచ్‌సి అందుబాటులోకి తెస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ యుపిహెచ్‌సిలను కూడా నేడు పెంచాము. డాక్టర్ల నియామకం లేదని, డాక్టర్లు లేరని భట్టిగారు మాట్లాడుతున్నారు. మేము ప్రైమరీ హెల్త్ సెంటర్లలో డాక్టర్లు ఉండాలని ఒకే రోజు వెయ్యి మంది డాక్టర్లకు శిల్పారామంలో నియామక పత్రాలు అందించి, అన్ని పిహెచ్‌సిలలో డాక్టర్లు ఉండే విధంగా చూశాము. ఆరు నెలల క్రితమే వెయ్యి మంది డాక్టర్ల నియామకం పూర్తి చేసి శిల్పారామంలో కార్యక్రమం నిర్వహించి వెయ్యి మంది డాక్టర్లకు నియామక పత్రాలు ఇచ్చాము, వారందరూ ట్రైనింగ్ పూర్తి చేసుకొని ఇవ్వాళ పిహెచ్‌సిలో పని చేస్తున్న విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

యుపిహెచ్‌సిల సంఖ్య కూడా 232 పెంచడమే కాదు రెగ్యులర్ సిబ్బందిని, డాక్టర్లను, స్టాఫ్ నర్సులను, సూపర్ వైజర్లను కూడా యుపిహెచ్‌సిలలో నియమించబోతున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఏరియా ఆసుపత్రులు గతంలో తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద 49 వంద పడకల ఆసుపత్రులు ఉండేవి, 49 నియోజకవర్గాలలో వంద పడకల ఆసుపత్రులు ఉంటే ఈ రోజు 107 నియోజకవర్గాలలో వంద పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేశాము. భట్టిగారూ, మీరు డెప్యూటీ స్పీకర్‌గా కేబినేట్ ర్యాంకులో ఉండి, పదేళ్లు వాళ్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి మీ మధిర నియోజకవర్గంలో కూడా వంద పడకల ఆసుపత్రి చేసుకోలేకపోతివి. మధిర మీ నియోజకవర్గమైనా, పొద్దున లేస్తే మమ్మల్ని తిట్టినా కూడా అక్కడ మధిరలో ఉన్న ప్రజలు పేద ప్రజలు, వారికి కూడా సేవలందాలని ముఖ్యమంత్రిగారు మీ నియోజకవర్గంలో కూడా వంద పడకల ఆసుపత్రి మంజూరు చేశారు, అది నిర్మాణంలో ఉంది. ఈ నెలాఖరుకు దానిని పూర్తి చేస్తాము, మనమిద్దరం వెళ్లి ఆ వంద పడకల ఆసుపత్రిని మీ చేతుల మీదుగానే ప్రారంభిస్తాను.

గౌరవ సభ్యురాలు సీతక్క అంటే మాకు ఎంతో గౌరవం. వారి నియోజకవర్గంలో కూడా ముప్పై పడకల ఆసుపత్రే ఉండేది. కానీ నేడు పేద వాళ్లు, గిరిజనులు ఉండే ములుగు నియోజకవర్గంలో ముప్పై పడకల నుంచి నాలుగు వందల యాభై పడకల ఆసుపత్రి చేస్తున్నాము. ఎక్కడ ముప్పై, ఎక్కడ నాలుగు వందల యాభై. సభ్యులు ఈటల రాజేందర్ గారి నియోజకవర్గంలో ముప్పై పడకల ఆసుపత్రి ఉంటే వారే ఆరోగ్య శాఖ మంత్రిగా దానిని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాతే అన్ని నియోజకవర్గాలలో వంద పడకల ఆసుపత్రులు వచ్చాయి. కానీ భట్టిగారు మాట్లాడుతూ ఏమైతలేదు, వైద్యమంతా ఆగమైపోయింది, అసలు పనే అయితలేదు అంటే ఇది మీకు తగదు, ప్రజలు ఏమనుకుంటారు. ఈ రోజు మధిర ఆసుపత్రి భవనం పూర్తి అయి కలరింగ్ పనులు అవుతున్నాయి. ప్రజలు ఏమనుకుంటారు, అది మా బిఆర్ఎస్ ప్రభుత్వమే కట్టింది, మా ఎమ్మెల్యే భట్టిగారు పదేండ్లు అధికారంలో ఉండి కూడా చేయలేక పోయారనేది ప్రజలకు మాత్రం తెలియదా. దాస్తే దాగుతదా.. ఏమీ కాలేదని అలా మాట్లాడడం మీ స్థాయికి తగదని గౌరవ సభ్యులు భట్టి గారికి మనవి చేస్తున్నాను.

గతంలో 49 నియోజకవర్గాలలో వంద పడకల ఆసుపత్రులు ఉంటే, నేడు 107 నియోజకవర్గాలలో వంద పడకల ఆసుపత్రులు ఉన్నాయి.



ఇకపోతే మెడికల్ కాలేజీల గురించి చెబుతాను భట్టి గారూ, దయచేసి వినాలి, మీరు ఏదో బాగా పని చేశారని, మేము చేయలేదని అంటున్నారు. తెలంగాణ వచ్చిన నాడు ఏముంది. కేసిఆర్ గారి నాయకత్వంలో ఉద్యమం లేవనెత్తిన నాడు తెలంగాణలో మూడే మూడు మెడికల్ కాలేజీలు ఉండేవి, ఆ మూడు కాలేజీలు కూడా ప్రభుత్వాలు పెట్టలేదు. ఒకటి - ఉస్మానియా మెడికల్ కాలేజీ 1856లో ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రారంభమైంది. రెండవది -1954లో గాంధీ ఆసుపత్రి ప్రారంభమైంది. అది బ్రిటీష్ మిలటరీ కంటోన్మెంట్‌లో ఉంటే బ్రిటీష్ మిలటరీకి సేవలందించడానికి గాంధీ ఆసుపత్రి ప్రారంభమైంది, అప్పుడు దానికి గాంధీ గారి పేరు లేదు, బ్రిటీష్ జనరల్ పేరు మీద ఉండేది. వారి ఆర్మీ కోసం ఈ నాటి గాంధీ ఆసుపత్రి ప్రారంభమైంది. ఆ తర్వాత 1954లో ఆ ప్రాంత ప్రజలు చందాలు వేసుకొని, కొంతమంది పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు డబ్బులిచ్చి పీపుల్స్ మెడికల్ కాలేజీగా గాంధీ మెడికల్ కాలేజీ ప్రారంభమైంది. ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. మూడవది - వరంగల్ లోని కాకతీయ మెడికల్ కాలేజీ, ఈ కాకతీయ మెడికల్ కాలేజీని కూడా కాంగ్రెస్, టిడిపి పార్టీలు ఏర్పాటు చేయలేదు. అక్కడ ఉండే రైతులు మార్కెట్‌కు వచ్చే ధాన్యంలో ఒక్కొక్క రూపాయి చందా వేసుకొని మార్కెట్ ధాన్యం మీద వచ్చే డబ్బులు, చందాలతో వరంగల్ రీజినల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అనే ఒక సొసైటీని స్థాపించి అక్కడ ఉండే రైతులు, ఆనాటి మంత్రివర్యులు యతిరాజారావు గారు, వారు అధ్యక్షుడిగా ఉండి ఒక్కొక్క రూపాయి మార్కెట్ ధాన్యం మీద డబ్బులు వసూలు చేసి వరంగల్ రీజినల్ ఎడ్యుకేషనల్ సొసైటీ పేరు మీద ఈనాటి కాకతీయ మెడికల్ కాలేజీ ప్రారంభమైంది. 2001లో కెసిఆర్‌గారు గులాబి జెండా పట్టుకున్న నాడు మొత్తం తెలంగాణ ప్రాంతంలో మూడే మూడు మెడికల్ కాలేజీలు ఉండేవి అవి ఒకటి నిజాం పెట్టిన ఉస్మానియా, బ్రిటీష్ కాలంలో ప్రారంభమై ప్రజలు ప్రారంభించుకున్న పీపుల్స్ మెడికల్ కాలేజీ గాంధీ ఆసుపత్రి, మార్కెట్ యార్డు ద్వారా వచ్చిన చందాలతో ప్రారంభమైన కాకతీయ మెడికల్ కాలేజీ. ఈ మూడు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవి. ఒకనాడు కెసిఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తానని మాట తప్పింది. ఆనాటి పార్టీ అధ్యక్షులు మీరందరూ ఎమ్మెల్యేలుగా రాజీనామా చేయండి అంటే గౌరవ సభాపతి స్థానంలో మీ జిల్లాకు చెందిన సురేష్ రెడ్డిగారు సభాపతిగా మీ స్థానంలో కూర్చొని ఉండేవారు. నేను ఆనాడు సభలో మార్చి 04, 2008 నాడు అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తూ అనేక అంశాల మీద ప్రస్తావించాను, దాంట్లో మెడికల్ కాలేజీల గురించి కూడా మాట్లాడాను.

8.20 రా. అప్పుడు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి హోదాలో సభలో ఉన్నారు. మీరు కడపలో కొత్త ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేశారు, అంతకంటే ముందుగానే కర్నూలులో ఒక మెడికల్ కళాశాల ఉన్నది, మీకు చిత్తూరులో మెడికల్ కళాశాల ఉన్నది, అనంతపూర్‌లో మెడికల్ కళాశాల ఉన్నది, ఒక్క కడపలో మెడికల్ కళాశాల లేదని మీరు కడపలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకున్నారు, చాలా సంతోషం. నాలుగు జిల్లాలున్న రాయలసీమకు నాలుగు ప్రభుత్వ మెడికల్ కళాశాలు ఉన్నాయి కాని మా పది జిల్లాలు ఉన్న తెలంగాణకు మూడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలుంటాయా? ఈ మూడు కూడా గతంలోనే ప్రారంభమయ్యాయి, ఒక్కటంటే ఒక్క మెడికల్ కళాశాలను తెలంగాణకు ఇవ్వరా, ఇవ్వకపోతే మా తెలంగాణ వాళ్లం మీతో ఎందుకు కలిసుండాలి, ఇందుకోసమే మేం తెలంగాణ రాష్ట్రం

కావాలని అంటున్నాం, ఇందుకోసమే నేను రాజీనామా చేస్తున్నానంటూ నా స్థానం నుంచి నేను మాట్లాడటం జరిగింది. అయితే ఆ తదనంతర ఆ ఉద్యమ ఫలితం కేసీఆర్ గారి ఒత్తిడి ఫలితంగా మన తెలంగాణకు రెండు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు వచ్చాయి. ఒకటి 2013లో నిజామాబాద్ మెడికల్ కళాశాల వచ్చింది, రెండవది 2008వ సంవత్సరంలో ఆదిలాబాద్‌కు రిమ్స్ వచ్చింది. ఈ రెండు మెడికల్ కళాశాలలు కూడా గులాబీ జెండా పుట్టి మా తెలంగాణ వాటా ఏదని గట్టిగా ప్రశ్నించి, ఉద్యమిస్తే ఆ ఉద్యమంలో నుంచి వచ్చినవే ఆ రెండు మెడికల్ కళాశాలలు. అంటే ఆనాటి కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు తెలంగాణ ప్రాంతం పట్ల తెలంగాణ ప్రజల పట్ల ఎంత కుట్ర పూరితంగా, ఎంత విపక్షగా ఉన్నారనేది ఇంతకంటే సాక్ష్యం కావాలా? ఆరు దశాబ్దాల కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల పరిపాలనలో తెలంగాణకు రెండు మెడికల్ కళాశాలలు వస్తే తొమ్మిది సంవత్సరాల కేసీఆర్ గారి ప్రభుత్వంలో 29 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశాము.

మెడికల్ అంటే విద్యనే కాదు వైద్యం కూడా ఉంటుంది. ఒక్కొక్క మెడికల్ కళాశాల వెనుక దాదాపు అయిదారు వందల పడకల ఆసుపత్రి వస్తుంది, నిపుణులైన డాక్టర్లు వస్తారు, పేదలకు వైద్యం అందుబాటులోకి వస్తుంది, దాంతోబాటు మన పిల్లలకు విద్య కూడా వస్తుంది. గత పాలకుల హయాంలో మన తెలంగాణ పిల్లలకు ఇక్కడ అవకాశం లేక పక్క రాష్ట్రాలైన కర్నాటకకో, మహారాష్ట్రకో, పక్క దేశాలైన చైనాకో ఫిలిప్పెయిన్స్‌కో, ఉక్రెయిన్‌కో, రష్యాకో వెళ్లి మన పిల్లలు చదుకోవాల్సి వచ్చేది. ఎన్నో వ్యయ, ప్రయాసలకు మన పిల్లలు లోనయ్యేది. కానీ అప్పట్లోని పాలకులు మన పిల్లల గురించి ఆలోచించేవారు కాదు. ఈ మధ్య కాలంలో ఉక్రెయిన్ యుద్ధం వస్తే మన పిల్లలు ఎంత మంది మధ్యలో చదువు ఆపేసి వచ్చారనేది మనందరికీ తెలుసు. ఇక తెలంగాణ బిడ్డలు పక్క రాష్ట్రానికో, పక్క దేశానికో వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎవరి జిల్లాలో వారు చదువుకునే విధంగా 33 జిల్లాలకు 34 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించింది. ఇది తెలంగాణ ప్రభుత్వం సాధించిన ప్రగతి అని సభ్యులకు తెలియజేస్తున్నాను. 2022-23 విద్యా సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మొత్తం భారతదేశంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఎన్ని సీట్లు వచ్చాయంటే 22వందలు. ఈ 22వందల్లో 900 సీట్లు ఒక తెలంగాణ రాష్ట్రమే ఏర్పాటు చేసింది. అంటే 43శాతం, ఈ దేశంలో 28 రాష్ట్రాలుంటే 43శాతం మెడికల్ సీట్లు ఈ విద్యా సంవత్సరంలో ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచి వస్తే మిగతా 57శాతం దేశంలోని 27 రాష్ట్రాలు కలిపి చేశాయి. ఇది మా పనితీరుకు నిదర్శనం. ఇవన్నీ వట్టిగనే వస్తాయా, దానికెంత పని ఉంటుంది, ఇదేదో మనం పెట్టాలనుకుంటే పెట్టేవి కావు దానికి నేషనల్ కౌన్సిల్ ఉంటుంది. దానికి సిబ్బంది ఉండాలి, ఆసుపత్రి ఉండాలి, కళాశాల భవన నిర్మాణం చేయాలి, మొత్తం పేషెంట్లు ఉండాలి, బెడ్ స్ట్రెంగ్త్ ఉండాలి, అవన్నీ ఉన్నాయి గనుకనే మన తెలంగాణకు ఇన్ని మెడికల్ కళాశాలలు వచ్చాయి. దీని గురించి నాకు కూడా చాలా సంతోషంగా ఉన్నది. ఎందుకంటే గత ప్రభుత్వ హయాంలో ఒక తెలంగాణ ఉద్యమకారుడిగా ఈ శాసనసభలో ప్రజల పక్షాన కేసీఆర్ గారి నాయకత్వంలో ప్రశ్నించి పోరాడాం, ఇవ్వాళ అదే కేసీఆర్ గారి నాయకత్వంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా జిల్లాకొక మెడికల్ కళాశాలను ఏర్పాటుచేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావించడంతోబాటు నాకు ఈ అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది తెలంగాణ ప్రజల విజయం, ఇది కేసీఆర్ గారి విజయం, ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం యొక్క విజయంగా మనం చెప్పుకోవచ్చు.

మెడికల్‌కు సంబంధించి ఎన్ని సీట్లు పెరిగాయనేది మనకు తెలియనిది కాదు. ఇదే సభలో చాలా పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి. మా పద్మారావు అన్న నవ్వుతున్నాడు. తను కూడా మాతోబాటు ఆ పోడియం దగ్గర అరిచి, అరిచి మా గొంతులు పోయేవి, అప్పుడు మా రాజేందరన్న కూడా మాతోబాటే ఉండేవాడు. ఆయన పాపం ఇప్పుడేం అనలేడు. కిరణ్ కుమార్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు

చిత్తూరు జిల్లా త్రాగునీటి పథకం కోసం పదివేల కోట్ల రూపాయలు పెట్టుకున్నారు. ఆ సందర్భంగా నేను లేచి మా తెలంగాణ ప్రజల త్రాగునీటి కోసం ఎందుకు నిధుల్విడం లేదు, పది వేల కోట్ల రూపాయలను ఒక్క చిత్తూరు జిల్లాకే కేటాయించుకుంటే మా తెలంగాణకు త్రాగునీరు అవసరం లేదా, మా తెలంగాణ ప్రజల త్రాగునీటి అవసరాల కోసం ఎందుకు నిధులివ్వవని అడిగితే.. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను, ఏం చేసుకుంటావో చేసుకోపో అని అన్నాడు. నాకు ఏం గుర్తుకొస్తుందంటే నాటి కిరణ్‌కు నేటి కేంద్రానికి ఏం తేడా కనబడటం లేదు. అనాడు కిరణ్ కుమార్‌రెడ్డి గారు తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను, ఏం చేసుకుంటావో చేసుకోపో అంటే నేటి కేంద్ర ప్రభుత్వం దేశంలో 157 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పెట్టి 157 నర్సింగ్ కళాశాలలను పెట్టి తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వము, ఏం చేసుకుంటావో చేసుకో అన్న తీరు ఇవ్వాళ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానిది. ఇదేం అన్యాయం, అనాడేమో కిరణ్ కుమార్‌రెడ్డి గారు ఒక్క రూపాయి కూడా ఇవ్వను, ఏం చేసుకుంటావో చేసుకో అంటే మా తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ముసి ముసి నవ్వులు నవ్వుతూ శాపంగా మారారు. ఇప్పుడు కేంద్రం 157 మెడికల్ కళాశాలలను దేశమంతా ఇస్తే ఒక్కటి కూడా తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వకపోయినా పెదవులు మూసుకున్న బిజెపి నాయకులు శాపంగా మారారు. అందుకే మన రాష్ట్ర ప్రజలు ఏమనుకుంటున్నారంటే దీపంలాంటి కేసీఆర్ ఉండగా ఈ శాపంలాంటి కాంగ్రెస్ వద్దు, ఈ పాపంలాంటి బిజెపి మాకు అక్కర్లేదని భావిస్తున్నారు. ఆ పార్టీలు ఎన్ని చెప్పినా నిజాలు అబద్ధాలుగా మారుతాయా? ఈ నిజాలు ప్రజలకు తెలియవా? అసెంబ్లీ రికార్డులలో లేవా? నేను గతంలో ఇదే శాసనసభలో మాట్లాడింది నిజం కాదా? తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వనన్నది నిజం కాదా? 157 మెడికల్ కళాశాలలో ఒక్క మెడికల్ కళాశాలను కూడా ఇవ్వకుండా తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసింది వాస్తవం కాదా, దీనిని ఎవరు కాదనగల్గుతారని నేను అడుగుతున్నాను. ఇవ్వాళ కేసీఆర్ గారి ప్రభుత్వం ఎన్నో గొప్ప విజయాలను సాధించింది. వైట్ రెవల్యూషన్, గ్రీన్ రెవల్యూషన్, పింక్ రెవల్యూషన్, బ్లూ రెవల్యూషన్ వంటి రెవల్యూషన్‌లకు నిలయంగా మారిన తెలంగాణ ఇవ్వాళ జిల్లాకొక మెడికల్ కళాశాను పెట్టి వైట్ కోట్ రెవల్యూషన్‌కు నాంది పలికింది. మిషన్ కాకతీయతో ప్రాజెక్టులు కట్టి చేప పిల్లలను పెంచి బ్లూ రెవల్యూషన్‌ను సాధించాం, మేము మిల్క్ ఇన్‌సెంటివ్స్ ఇచ్చి పెద్దఎత్తున పాడి పశువులను రైతులకు అందించి వైట్ రెవల్యూషన్‌కు నాంది పలికాము, 7.7 గ్రీన్ కవర్‌తో హరితహారంలో దేశానికే ఆదర్శంగా నిలిచి గ్రీన్ రెవల్యూషన్‌ను సాధించాము. గొల్ల, కురుమలకు పెద్ద ఎత్తున గొర్రెల పంపిణీ చేసి పింక్ రెవల్యూషన్‌ను సాధించాము. జిల్లాకొక మెడికల్ కళాశాలను పెట్టివైట్‌కోట్ రెవల్యూషన్‌ను కూడా ఈ తెలంగాణ రాష్ట్రం సాధించిందని మనవిచేస్తున్నాను.

(ఈ దశలో గౌరవ కాంగ్రెస్ సభ్యులు శ్రీ భట్టి విక్రమార్క నుంచి అంతరాయం)

భట్టిగారూ, కొన్ని నిజాలను ఒప్పుకోక తప్పదు. మైకు ముందు ఒప్పుకోకపోయినా పక్కకు వెళ్లిన తరువాతైనా నీకు ఒప్పుకోక తప్పదు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నది. కేవలం ధాన్యం ఉత్పత్తిలోనే కాదు, డాక్టర్ల ఉత్పత్తలో కూడా తెలంగాణ మొదటి స్థానంలో ఉన్నది. ఈ భారతదేశంలో ప్రతి లక్ష జనాభాకు 22మంది డాక్టర్లను అందించిన ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. దీనిని ఎవరైనా కాదనగల్గుతారా? Can anybody challenge with me? తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైననాడు కరువు కాటకాలతో నీళ్లు లేక కరెంటు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకున్న ఈ తెలంగాణ ఇవ్వాళ దేశానికే అన్నం పెట్టే ధాన్యాగారంగా మార్చిండు మన కేసీఆర్. ఇవ్వాళ మన దగ్గర కోటి పది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం గోడౌన్లలో నిల్వ ఉన్నది. పక్కనున్న కర్నాటక రాష్ట్రం వాళ్లు మన దగ్గరి నుంచి బియ్యం ఇస్తారా అని అడుగుతున్నారు. తమిళనాడు రాష్ట్రం వాళ్లు కూడా వాళ్లకు కొంచెం షార్టేజ్ వచ్చిందని మన బియ్యం ఇస్తారా అని దరఖాస్తు పెట్టుకున్నారు. ఇవ్వాళ దక్షిణ

భారతదేశ ధాన్యాగారంగా మార్చి దేశానికే అన్నం పెట్టే ఒక గొప్ప రాష్ట్రంగా కేసీఆర్ గారు తెలంగాణను మార్చింది నిజం కాదా? దేశానికి అన్నం పెట్టే ధాన్యాగారంగా తెలంగాణ ఎట్లా మారిందో రాబోయే రోజుల్లో దేశానికి వైద్యాన్ని అందించే డాక్టర్లను కూడా తెలంగాణ రాష్ట్రం అందిస్తుంది. దేశానికి అన్నం పెట్టే తెలంగాణ మాత్రమే కాదు దేశ ప్రజలకు అవసరమయ్యే వైద్యాన్ని అందించే వైద్యుల కర్మాగారాల్లాంటి మెడికల్ కళాశాలలను కూడా తీసుకొచ్చింది ఈ తెలంగాణ రాష్ట్రం. దీనిని భట్టిగారు కాదనగలరా అని అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటకలో బియ్యం తక్కువై మాకు దరఖాస్తు పెట్టిన విషయం నిజం కాదా? తమిళనాడు నుంచి బియ్యం తక్కువై మాకు దరఖాస్తు పెట్టిన విషయం నిజం కాదా? చత్తీస్‌ఘడ్ నుండి వైద్యం కోసం హైదరాబాదుకు వస్తున్నది నిజం కాదా? ఎలాగైతే బియ్యంలో సర్‌ప్లస్ అయ్యామో, వరి ధాన్యం పండించడంలో సర్‌ప్లస్ అయ్యామో రేపు డాక్టర్లను ఉత్పత్తి చేయడంలో కూడా సర్‌ప్లస్ అవుతాము.

8.30 ప్రా. నా తెలంగాణ అవసరాల కొరకే కాదు దేశానికి, జాతి కోసం తెలంగాణ పని చేస్తుంది. తెలంగాణ పిల్లలు తెలంగాణలో చదువుకొని వారు రేపు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో సేవలందిస్తారు. బి క్యాటగిరీ సీట్లల్లో రిజర్వేషన్ లేకపోతే బి క్యాటగిరి సీట్లు తెలంగాణ పిల్లలకే ఇవ్వాలని చెప్పి చట్టంలో సవరణ చేశాం. కాంగ్రెస్ పార్టీ వారు చేసిన పాపం ఏమిటంటే, మెడికల్ సీట్లల్లో 15 శాతం సీట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పిల్లలు తీసుకునే విధంగా చట్టంలో పెట్టారు. మనమేమో మెడికల్ కళాశాలలు ఎక్కువగా పెట్టుకున్నాం. మన పిల్లలు ఎవరు అటు పోవడం లేదు కానీ, ఆంధ్రప్రదేశ్ పిల్లలు అక్కడినుండి ఆ 15శాతం కోటాలో రావడం వల్ల మన పిల్లలకు అన్యాయం జరుగుతోంది.

మేము బాగా ఆలోచించి ఏమి చేశామంటే, ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ యాక్ట్ వచ్చిన నాడు తెలంగాణలో ఐదే కళాశాలలు ఉన్నాయి. ఆ ఐదు కళాశాల్లో మాత్రం చట్టాన్ని గౌరవించి 15శాతం రిజర్వేషన్ ఇస్తాం, తరువాత ఏర్పడినటువంటి 26 కళాశాలల్లోని మొత్తం సీట్లను తెలంగాణ పిల్లలకు ఇచ్చే విధంగా చట్ట సవరణ చేశాం. This is our concern about our children. మా పిల్లల పట్ల, మా రాష్ట్రం పట్ల, మా ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధికి ఇదొక నిదర్శనమని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇకపోతే, అప్పుడప్పుడు వచ్చి డబుల్ ఇంజన్ గవర్నమెంట్ అని చెబుతుంటారు. డబుల్ ఇంజన్ వస్తే బాగుంటుందని కూడా చెబుతుంటారు. కేంద్ర ప్రభుత్వంలోని నీతి ఆయోగ్ ఏమి చెప్పింది అంటే, తెలంగాణ రాష్ట్రం వైద్య-ఆరోగ్య రంగంలో మూడవ స్థానంలో ఉందని చెబుతున్నప్పటికీ, ఆ డబుల్ ఇంజన్ రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్ 19వ స్థానంలో, మధ్యప్రదేశ్ 17వ స్థానంలో ఉంది. మా భట్టన్న మా గురించి చెబుతలేడు అని అనుకుంటున్నట్లు ఉంది. కాంగ్రెస్ పాలిస్తున్నటువంటి రాజస్థాన్ 16వ స్థానంలో, చత్తీస్‌ఘడ్ 10వ స్థానంలో ఉంటే, పేద ప్రజలకు వైద్యానికి అందించడంలో తెలంగాణ మూడవ స్థానంలో నిలిచింది. తప్పకుండా రాబోయే రోజుల్లో ప్రథమ స్థానంలోకి కూడా వెళుతామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, భట్టన్న మాట్లాడుతూ, ఉస్మానియా కట్టలేదని, హైదరాబాద్‌లో మీరు ఏమి చేశారని మాట్లాడారు. అసలు వారు ఏమి చేశారు అధ్యక్షా?

నిజాం కాలంలో పెట్టిన ఉస్మానియా, గదే నీలోఫర్, గదే నిమ్స్, బ్రిటీష్ కాలంలో పెట్టిన గదే గాంధీ. అసలు వారు ఎన్నడైనా తెలంగాణలోని పేదల గురించి ఆలోచించారా? తెలంగాణ ప్రజల గురించి ఆలోచించారా? ఏనాడైనా పెరుగుతున్న అవసరాల గురించి గానీ, కొత్త కొత్త రోగాల గురించి గానీ ఆలోచించారా అని నేను అడుగుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనతో ఎంఎన్‌జెకు మరో ఎంఎన్‌జే కలపడం జరిగింది. ఈరోజు అది పనిచేస్తోంది. కొత్తగా 350 పడకల ఎంఎన్‌జె ఆసుపత్రి కట్టాం, అది పని చేస్తుంది. నిమ్స్‌కి మరో నిమ్స్ కలిపి కడుతున్నాము. తెలంగాణ వచ్చిన నాడు నిమ్స్‌లో 900 పడకలు ఉంటే, ఈరోజు 1704 పడకలున్నాయి, రాబోయే రోజుల్లో 4000 పడకలకు నిమ్స్‌ని మార్చబోతున్నాం. హైదరాబాద్

నలుదిక్కులా నాలుగు టిమ్స్ తెస్తున్నాం. వరంగల్‌లో 2000 పడకల హెల్త్‌సిటీ నిర్మాణం దగ్గర పడ్డది. మేము దసరా పండుగకే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఒక నెల అటో, ఇటో ఈ సంవత్సరంలోనే వరంగల్ హెల్త్ సిటీని ప్రారంభించి తెలంగాణ ప్రజలకు సేవలందిస్తామని మనవి చేస్తున్నాను. 2000 పడకల వరంగల్ హెల్త్‌సిటీ పనులు దగ్గర పడ్డాయి, ఈ ఆర్థిక సంవత్సరంలోనే దానిని ప్రారంభించి పేదలకు సేవలందిస్తామని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, 10,000 సూపర్ స్పెషాలిటి పడకలతో పేదలకు వైద్య సేవలు అందించే విధంగా మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతున్నాం. వారి హయాంలో 900 పడకలతో ఒకే ఒక నిమ్స్ ఉండేది. కానీ, మేము ఈరోజు ప్రభుత్వ రంగంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో 10,000 పడకలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చేస్తున్నాం. అధ్యక్షా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈరోజు రోబోటిక్ సర్జరీలు చేస్తున్నాం. ఈమధ్యనే దాదాపు రూ.30కోట్లు ఖర్చు చేసి నిమ్స్ ఆసుపత్రి కొరకు రోబోటిక్ ఎక్విప్‌మెంట్ కొన్నాం. ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రికి రోబోటిక్ ఎక్విప్‌మెంట్ కొన్నాం. రోబోటిక్ ఎక్విప్‌మెంట్ అంటే హైదరాబాద్‌లోని రెండో, మూడో ప్రైవేట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో రోబోటిక్ ఎక్విప్‌మెంట్ ఉంటుంది. అటువంటిది ఈరోజు నిమ్స్‌లో, ఉస్మానియాలో రోబోటిక్ ఎక్విప్‌మెంట్ పెట్టాం.

ఈటల రాజేందరన్న మాట్లాడుతూ నిమ్స్‌కి డబ్బులు ఇవ్వండని అన్నారు. పోయిన సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రి గారు నిమ్స్‌ని ఆధునీకీకరించడం కోసం రూ.150కోట్లు నిధులు ఇవ్వడం జరిగింది. అందులోనుండే ఇట్లాంటి రోబోటిక్ ఎక్విప్‌మెంట్ కూడా కొనుగోలు చేయడం జరిగింది, అనేక వార్డులు అప్‌గ్రేడ్ చేయడం జరిగింది, ఐసియులు అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది, డయాలసిస్ సెంటర్స్‌ని అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రం ఏర్పడిన నాడు ప్రభుత్వ సెక్టార్‌లో మొత్తంగా 17,000 పడకలు ఉండేటివి. కానీ, ఈరోజు ప్రభుత్వ సెక్టార్‌లో 34,000 పడకలున్నాయి. అంటే, డబుల్ అయ్యాయి. ఇంకొక ఆరు నెలలు, సంవత్సరం లోపు వాటిని 50,000 పైగా తీసుకోబోతున్నామని మనవి చేస్తున్నాను. వరంగల్ హెల్త్‌సిటీలోని గానీ, కొత్తగా కడుతున్న నిమ్స్‌లోని గానీ, హైదరాబాద్ నలుదిక్కుల్లో వచ్చే టిమ్స్‌లోనివి గానీ, కొత్తగా మెడికల్ కళాశాలలకు అనుబంధంగా వచ్చే ఆసుపత్రుల్లో గానీ, అవన్నీ ఆరు నెలలు సంవత్సరం లోపు పూర్తయితే 50,000 పడకల సౌకర్యాలు ప్రభుత్వ రంగంలో మన ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. అప్పుడు కరోనా కాదు, కరోనా తాతలాంటి వైరస్ వచ్చినా కూడా తట్టుకొనే శక్తి తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖకు ఉంటుందని తెలియజేస్తున్నాను.

ఒక విల్, ఒక విజన్ ఉండి, ఒక విజ్‌డమ్ ఉన్న ముఖ్యమంత్రి కేసిఆర్ గారు ఉన్నారు కాబట్టే, ఇవన్నీ సాధ్యమవుతున్నాయని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, భట్టిగారు హైదరాబాద్ మీద ప్రేమ ఉన్నట్లు మాట్లాడారు. హైదరాబాద్‌ను వీళ్లు ఎప్పుడైనా పట్టించుకున్నారా? గదే ఉస్మానియా, గదే గాంధీ ఎన్నడైనా మీరు ఆలోచించారా? అధ్యక్షా, కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌లో 10లక్షల జనాభా ఉన్నప్పుడు ఒకరే డిఎం అండ్ హెచ్ఒ, కోటిమంది జనాభా ఉన్నప్పుడు కూడా ఒకరే డిఎం అండ్ హెచ్ఒ. అందుకే ఈరోజు హైదరాబాద్‌లో ఆరు జిహెచ్ఎంసి జోన్లకు ఆరు డిఎం అండ్ హెచ్ఒ పోస్టులను సాంక్షన్ చేసి పేదలకు వైద్యాన్ని దగ్గరగా ఇచ్చే ప్రయత్నం చేశాం. హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలు పెట్టి పేదలకు వైద్యం అందించే ప్రయత్నం చేస్తున్నాం. గాంధీలో organ transplant block, infertility centre కడుతున్నాం. అలాగే మూడు MCH Super Speciality Hospitals తెస్తున్నాం. గాంధీలో 200 పడకల సూపర్ స్పెషాలిటి, నిమ్స్‌లో 200 పడకల ఎంసిహెచ్ సూపర్ స్పెషాలిటీ సేవలు, అల్వాల్‌లోని టిమ్స్‌లో మరో 200 పడకల ఎంసిహెచ్ సూపర్ స్పెషాలిటీ సేవలు తెస్తున్నాం. అంటే ఈరకంగా హైదరాబాద్ ప్రజలకు, దూర ప్రాంతాల నుండి హైదరాబాద్‌కు వచ్చే ప్రజలకు కూడా ఎక్కడ కూడా ఇబ్బంది

లేకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని, కరోనా లాంటి వైరస్‌లను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్య శాఖను బలోపేతం చేసుకుంటున్నాం.

ఉస్మానియా ఆసుపత్రి విషయంలో అక్బరుద్దీన్ గారు కూడా అడిగారు. గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నింటికంటే మొదలు 2015లో తానే స్వయంగా ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లి అక్కడి రోగుల ఇబ్బందులను, ప్రజల ఇబ్బందులను గుర్తించి ఆరోజే కొత్త ఆసుపత్రి భవనం కడుతామని ఉస్మానియా ఆసుపత్రిలో ప్రకటించారు. దురదృష్టవశాత్తు కొంతమంది కోర్టుకు వెళ్లి అడ్డంకులు సృష్టించడం వల్ల కొంత ఇబ్బంది అయింది. అయితే ఈమధ్యనే హైకోర్టు హైదరాబాద్ ప్రజాప్రతినిధులతో సమావేశం పెట్టి వారి అభిప్రాయాలతో కూడి అఫిడవిట్ వేయమంటే, హైదరాబాద్ ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలతో కొత్త అధునాతన సౌకర్యాలతో, అత్యాధునిక సౌకర్యాలతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనం కట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందనే విషయాన్ని హైకోర్టుకు అఫిడవిట్ రూపంలో ఇవ్వడం జరిగింది. త్వరలోనే హైకోర్టు దానికి అనుమతిస్తుందని ఆశిస్తున్నాం. ఏ క్షణమైతే హైకోర్టు అనుమతిని ఇస్తుందో వెనువెంటనే ఒక అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఇప్పుడు ఉన్నటువంటి ఉస్మానియా ఆసుపత్రి స్థలంలోనే కట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

అక్బర్ గారు మాట్లాడుతూ, అక్కడ గుడి, మసీదులు ఉన్నాయి. వాటిని disturb చేయకుండా కట్టాలన్నారు. ప్రభుత్వం కూడా అదే ఆలోచనతో ఉన్నది. ఆ దేవాలయం, మసీద్‌ను డిస్టర్బ్ చేయకుండానే ఉన్న స్థలంలోనే 2000 పడకల సూపర్ స్పెషాలిటీ కొత్త ఉస్మానియా ఆసుపత్రిని కట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, హైకోర్టు అనుమతించిన మరుక్షణం మేము దాని పనులను ముందుకు తీసుకుపోతాం.

ఒకసారి మాతా, శిశు సంక్షేమం గురించి ఆలోచిస్తే. ఆనాడు మాతా, శిశు సంక్షేమాన్ని గాలికి వదిలేసింది ఆనాటి కాంగ్రెస్ పార్టీ. ఆనాడు వారు పట్టించుకోలేదు, అందుకే నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకి అనే పాటలు వచ్చాయి. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ తల్లుల ఆరోగ్యం మీద ప్రత్యేకమైన దృష్టిపెట్టి అమ్మ ఒడి, ఆరోగ్య లక్ష్మి, కెసిఆర్ కిట్, కెసిఆర్ న్యూట్రీషన్ కిట్, ఎంసిహెచ్ ఆసుపత్రులను కొత్తగా ప్రారంభించడం, లేబర్ రూమ్స్‌ని ఆధునీకీకరించడం, దాదాపు రూ.400కోట్లు ఖర్చుపెట్టి మాతా, శిశు సంక్షేమం మీద ముఖ్యమంత్రి గారు దృష్టి పెట్టారు. ఆసుపత్రులను ఆధునీకీకరించారు, కొత్త ఆసుపత్రులను నిర్మించారు. కెసిఆర్ కిట్ సూపర్ హిట్ అయింది. కెసిఆర్ కిట్ వచ్చిన తరువాత వందకు వంద శాతం institutional deliveries జరుగుతున్న రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం దేశంలో రికార్డ్ సృష్టించింది. వందశాతం institutional deliveriesలో 70శాతం ప్రభుత్వ institutional deliveries జరుపుకోవడంలో దేశంలో మనం అగ్రగామిగా నిలవడం జరిగింది. గర్భిణీ స్త్రీలు AMC Check up కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి రావడానికి దేశంలో ఎక్కడా లేనివిధంగా 300 అమ్మఒడి వాహనాలను పెడితే, అవి పాతపడ్డవి అనగానే వాటి స్థానంలో కొత్త అమ్మఒడి వాహనాలను, కొత్త 108 వాహనాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఒక్క రోజుకి నాలుగు వేల మంది గర్భిణి స్త్రీలను అమ్మఒడి వాహనాల్లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి వారికి పరీక్షలు చేపించి, వారికి కాన్పులు చేపించి ఆటో కిరాయి లేకుండా తల్లినీ, పిల్లను క్షేమంగా ఇంటిదగ్గర దిగబెడుతున్న ప్రభుత్వం ఈ దేశంలో ఏ ప్రభుత్వమైన ఉందంటే అది ఒకే ఒక్క ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల వల్ల మదర్ మోర్టాలిటీ రేటు తగ్గింది. అంటే ఇంతకుముందు తల్లి మరణాలు మన తెలంగాణ ప్రాంతంలో ప్రతి లక్ష జనాభాకు 92 ఉంటే, ఆ సంఖ్యను ఈరోజు 43కు తగ్గించాము.

8.40 రా. దేశంలో ఉన్న ప్రతి లక్ష జనాభాకు 97 మంది తల్లులు చనిపోతుంటే, మన తెలంగాణ రాష్ట్రంలో 43 మంది చనిపోతూ దేశంలోనే రెండవ స్థానంలో తెలంగాణ

ఉంది. అతి తక్కువ తల్లి మరణాలు జరుగుతున్న రాష్ట్రంగా రెండవ స్థానంలో నిలిచింది. మేము అంతటితో సంతృప్తి పడలేదు. ఆ 43 నెంబరుని కూడా ఇంకా తగ్గించాలి. దానికోసం ఏమి చర్యలు తీసుకోవాలి అని ఆలోచిస్తూ మొదటి స్థానం వైపు వెళ్ళే దిశగా చర్యలు తీసుకుంటున్నాము. ప్రతి తల్లి కూడా మన తోబుట్టువులాంటిది. ప్రతి తల్లి ప్రాణం కూడా మాకు ముఖ్యమనే విధంగా మేము ఇంకా ఎంతో శ్రద్ధతో పనిచేస్తూ ముందుకుపోతున్నాము.

వ్యాక్సినేషన్: ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 68 శాతం వ్యాక్సినేషన్ ఉంటే, ఈరోజు 100 శాతం వ్యాక్సినేషన్ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతావుంది. ఈ రకంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము.

ఆరోగ్య మహిళ - ఇదో కొత్త కార్యక్రమాన్ని తీసుకున్నాము. ముఖ్యంగా మహిళలు తమకు ఉండేటువంటి రకరకాల సమస్యలతో ఇబ్బంది పడుతూ డబ్బులు లేక ఎక్కడకి వెళ్ళాలో తెలియని పరిస్థితిలో ఉంటారు. ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది మగవారు ఉన్నప్పుడు తమ సమస్యను చెప్పుకోలేక ఇబ్బంది పడుతుంటారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని మొన్న మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 272 ఆరోగ్య మహిళా కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వంలో ఏర్పాటు చేశాము. మార్చి 8వ తారీఖు నుంచి ఇప్పటివరకు ఈ 272 ఆరోగ్య మహిళా కేంద్రాలలో దాదాపు రెండున్నర లక్షల మంది మహిళలని పరీక్షించి మంచి సేవలను అందిస్తున్నాయి. ఈ ఆరోగ్య మహిళా కేంద్రాలలో అందరూ మహిళా సిబ్బందే ఉంటారు. డాక్టరు, పరీక్షలు చేసే ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్, ఎ.ఎన్.ఎం, అటెండరుతో సహా మొత్తం మహిళా సిబ్బందే ఉంటారు. మహిళా సిబ్బంది ఉన్నట్లయితే మహిళలు ధైర్యంగా వెళ్ళి తమ సమస్యలు చెప్పుకోగలుగుతారని ఈ ఆరోగ్య మహిళా కేంద్రాలు ప్రారంభించాము. అక్కడ కూడా పరీక్షలు ఉచితంగా చేస్తున్నాము. డాక్టరుకు కన్సెల్టేన్సీ ఇస్తున్నాము. ఇంకేదైనా సీరియస్ ప్రాబ్లం ఉంటే కూడా వారిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి పంపించి వారికి సేవలు అందిస్తున్నాము అధ్యక్షా.

కంటివెలుగు - అధ్యక్షా ఈరోజు మన కంటి వెలుగు కార్యక్రమం సూపర్ హిట్ అయింది. ప్రపంచంలోనే ఇంత పెద్ద లార్జెస్ట్ ఐ స్క్రీనింగ్ ఎక్కడైనా జరిగిందంటే అది తెలంగాణ రాష్ట్రంలోనే. ఆనాడు గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో అప్పటి వైద్య,ఆరోగ్య శాఖామంత్రి డా. లక్ష్మారెడ్డి గారి నేతృత్వంలో మొదటి దశ కంటి వెలుగు కార్యక్రమంలో కోటి యాభై లక్షల మంది పరీక్షలు చేసుకుని దాదాపు నలభై లక్షల మందికి కళ్ళజోడులు ఇవ్వడం జరిగింది. మొన్న రెండవ దశ కంటి వెలుగు మళ్ళీ ప్రారంభిస్తే ఒక కోటి అరవై లక్షల మంది పరీక్షలు చేసుకుని నలభై ఒక్క లక్షల మంది ఉచితంగా కళ్ళజోళ్ళు పొందారు. ఇది ఎంత గొప్ప విషయం అధ్యక్షా. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి మాన్, కేరళ ముఖ్యమంత్రి విజయన్‌గార్లు ఇలా పక్క రాష్ట్ర ముఖ్యమంత్రులు మనల్ని చూసి మెచ్చుకుని శభాష్ అని ఈ పథకాన్ని మా రాష్ట్రాలలో అమలు చేస్తామని చెపుతున్నారు అధ్యక్షా. ప్రక్క రాష్ట్రం వాళ్లకి కనిపిస్తుంది కానీ ఇక్కడున్న కాంగ్రెస్ పార్టీ వాళ్లకు ఎందుకు కనిపించదో నాకు అర్థం కాదు.

నాకొకటి గుర్తు వచ్చింది. ఈ మధ్య ఏమైందంటే అధ్యక్షా, మన పక్క రాష్ట్రానికి చెందిన సూపర్ స్టార్ రజనీకాంత్ గారు హైద్రాబాదుకు వచ్చారు. ఆయన హైద్రాబాదుకు వచ్చినపుడు శంషాబాద్, గచ్చిబౌలి నుంచి హైద్రాబాదుకు వస్తూ, నేను హైద్రాబాదులో ఉన్నానా, సింగపూర్‌లో ఉన్నానా అని అన్నారు. అనలు నేను న్యూయార్క్ నగరంలో ఉన్నానా హైద్రాబాదులో ఉన్నానా అని అన్నారు. పక్క రాష్ట్రంలో ఉండే సినిమా యాక్టరు రజనీకాంత్ గారికి కనపడతది. ప్రక్క రాష్ట్ర ముఖ్యమంత్రులు వచ్చి మనల్ని పొగిడిపోతారు. పక్క రాష్ట్ర సినిమా యాక్టర్లు వచ్చి మనల్ని ప్రశంసిస్తారు. కానీ ఇక్కడున్న కాంగ్రెస్ వాళ్లకి అది కనపడదు. పక్క రాష్ట్ర రజనీలకు అర్థమైంది కానీ ఇక్కడున్న కొంత మంది గజనీలకు మాత్రం అర్థం అయితలేదు. పక్క రాష్ట్ర రజనీలకు అర్థమైంది ఈ రాష్ట్రం ఏమి సాధించిందో పాపం ఇక్కడున్న కొంతమంది గజనీలకు అది అర్థమైతలేదు.

అధ్యక్షా, గౌరవనీయులు భట్టి గారు ఆరోగ్యశ్రీ మీద మాట్లాడే ప్రయత్నం చేశారు. సి.ఎం.ఆర్.ఎఫ్ గురించి కూడా ఎవరో ఒక సభ్యుడు మాట్లాడారు. డా. సంజయ్‌గారు మాట్లాడుతూ ఒక కాంగ్రెస్ పార్టీ సభ్యులు సి.ఎం.ఆర్.ఎఫ్ మీద మాట్లాడిన వ్యాఖ్యలని ఇక్కడ చెప్పారు. మాకు భేషజాలు లేవు. ఏదెనా మంచి పథకం ఉంటే మేము దాన్ని కొనసాగిస్తామని ముఖ్యమంత్రిగారు ఇదే సభలో చెప్పారు. రాజశేఖరరెడ్డి గారు ప్రారంభించిన ఒక మంచి పథకం ఆరోగ్యశ్రీ పథకం. దాన్ని మేము మా రాష్ట్రంలో కొనసాగిస్తాము. ఇంకా బలోపేతం చేస్తామని కేసీఆర్ గారు చెప్పారు. ఈరోజు ఆరోగ్యశ్రీ మీద అధ్యక్షా, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కుటుంబానికి ఒక సంవత్సరంలో రెండు లక్షల రూపాయల పరిమితిని పెడితే దాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచింది కేసీఆర్‌గారి ప్రభుత్వం. ఐదు లక్షలకు పెంచడమే కాదు, తీవ్రమైన జబ్బులు, లివర్, లంగ్స్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, బోన్‌మ్యారో కేన్సరు లాంటి వ్యాధులు వస్తే పది లక్షల రూపాయలవరకు కూడా ఆరోగ్య శ్రీ క్రింద ఉచితంగా చికిత్సను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆనాడు ఆరోగ్యశ్రీ క్రింద అందించేది రెండు లక్షలు అయితే ఈరోజు ఆరోగ్యశ్రీ క్రింద ఒక కుటుంబానికి పది లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్యం అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. మా నిమ్స్‌కి వెళ్ళండి, మీరు వస్తానంటే నేను తీసుకపోయి చూపిస్తాను. ఎంతోమంది కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, బోన్‌మ్యారో కేన్సరు.. బయటకు పోతే 20 లక్షలు, 30 లక్షలు వైద్యానికి ఖర్చు అవుతుంది. కానీ మేము పదిలక్షల రూపాయలు ఆరోగ్యశ్రీ పథకం క్రింద అందిస్తూ వాళ్లకు ట్రాన్స్‌ప్లాంట్ చేస్తున్నాము. ట్రాన్స్‌ప్లాంట్ చేయడమే కాదు జీవిత కాలం ఉచితంగా మందులు ఇస్తున్నాము. నెలకు పదివేల రూపాయల మందులు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేసుకున్న పేషెంట్లకు అవసరముంటాయి. ఉచితంగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేయడమే కాదు నెలనెలా పదివేల రూపాయల మందులను ఆరోగ్యశ్రీ క్రింద అందిస్తున్నాము. ఆయుష్మాన్ భారత్ కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్వంత పథకం క్రింద అత్యధిక మందికి సేవలు అందిస్తున్నటువంటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని కేంద్రప్రభుత్వం కూడా మొన్న మెచ్చుకున్నది. ఈరోజు తెలంగాణ రాష్ట్రం తన సొంత నిధులతో ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా ఉచిత చికిత్సను అందిస్తూ దేశంలో ది బెస్ట్ పెర్ఫార్మింగ్ స్టేట్‌గా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది అధ్యక్షా. 91 లక్ష కుటుంబాలకు ఈరోజు ఆరోగ్యశ్రీ క్రింద సేవలు అందిస్తున్నాము. అయ్యా భట్టిగారు 2014వ సంవత్సరం నుంచి 2023వ సంవత్సరం ఈరోజు వరకు చూస్తే, ఆరోగ్యశ్రీ క్రింద 16 లక్షల 7వేల కుటుంబాలకు సేవలు అందించాము. ఆరోగ్యశ్రీ డైల్యూట్ అయింది, అనలు ఆరోగ్యశ్రీ క్రింద ట్రీట్‌మెంటే అందడం లేదు, ఆరోగ్య శ్రీ క్రింద ఎవరూ పోతలేరు అని మీరు అన్నారు కదా? రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి ఇప్పటివరకు 16 లక్షల 7 వేల మంది ఇప్పటి వరకు సేవలు పొందారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన ఖర్చు 7 వేల కోట్ల రూపాయలు. ఈ రాష్ట్రం వచ్చిన తరువాత ఆరోగ్యశ్రీ మీద రమారమి ఒక సంవత్సరానికి 750-800 కోట్ల రూపాయలు మేము ఖర్చు పెడుతున్నాము.

అంతేకాదు అధ్యక్షా, సి.ఎం రిలీఫ్ ఫండ్- అయ్యా భట్టిగారూ, కొంచెం వినండన్నా దండం పెడతా. జర వినన్నా, కొంచెం కూర్చో. నీకు తెలిస్తే ఇంకోసారన్నా మమ్మల్ని తిట్టవు, విమర్శించవు. ఎటూపోకన్నా, జర కూర్చో. బాబూ భట్టన్నకు మంచినీళ్ళు తెచ్చివ్వు. ఒక రెండు మూడు బాటిళ్ళు పెట్టు. అన్నా ఒకటి ముఖ్యమైన విషయమే, కొద్దిగా పోకే. కూర్చో ప్లీజ్. నువ్వు అడిగిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పేటపుడు నువ్వు విన్నావనుకో, నాకు తృప్తి అయితది. నువ్వు వినకుండా బయటకు పోతే నా కడుపులో అంతా అట్లే ఉంటది. నువ్వు అన్నీ అంటివి, నన్ను తిడితివి., మరి నేను చెప్పుకోవాలి కదనే. భట్టన్నా, శ్రీధరన్నా వినండే జరా! మన ముఖ్యమంత్రిగారు ఎంత గొప్ప పేదల పక్షపాతో ఎంత హృదయమున్నవాడో ఒక్కసారి మీరు వింటే మీకు అర్థమయితది. సి.ఎం రిలీఫ్ ఫండ్‌లో గత కాంగ్రెస్ ప్రభుత్వం 10 ఏళ్ళు 2004 నుంచి 2014వ సంవత్సరం దాకా అధికారంలో ఉన్నది కదా. వదేళ్ళ

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సి.ఎం రిలీఫ్ ఫండ్ మీద మీరు పెట్టిన ఖర్చు రూ.756 కోట్లు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఈ తొమ్మిదేళ్లలో 3000 కోట్ల రూపాయలు సి.ఎం రిలీఫ్ ఫండ్ క్రింద అందించారు. 756 కోట్లు ఎక్కడ 3000 కోట్లు ఎక్కడ. ఆరోజు మీరు 1,85,000 మందికి మీరు సి.ఎం రిలీఫ్ పండ్ అందిస్తే, అధ్యక్షా ఈరోజు ముఖ్యమంత్రిగారు 6 లక్షల మందికి సి.ఎం రిలీఫ్ ఫండ్ క్రింద 3000 కోట్ల రూపాయలు అందించారు. అంటే ఎంత గొప్ప మనసున్న నాయకుడు. కేసీఆర్‌గారు ఎవరు దరఖాస్తు ఇచ్చినా సీతక్క ఇచ్చినా, భట్టన్న ఇచ్చినా, రాజేందరన్న ఇచ్చినా మా పొడెం వీరయ్యగారు ఇచ్చినా, మా శ్రీధరన్న ఇచ్చినా ఏ ఒక్క దరఖాస్తును కూడా రిజక్టు చేయలేదు. అది కాంగ్రెస్ పార్టీ కావచ్చు, బిజెపి పార్టీ కావచ్చు. తెలంగాణ ప్రజలు పేదవాళ్లని ప్రతి దరఖాస్తుకి కూడా సి.ఎం రిలీఫ్ ఫండ్ శాంక్షను చేశాము. 3000 కోట్లు సి.ఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిన ఒక మనసున్న నాయకుడు మా కేసీఆర్‌గారు అధ్యక్షా. అంటే ఆరోగ్యశ్రీ ప్లస్ సి.ఎం రిలీఫ్ ఫండ్ రెండూ కలిపితే పది లక్షల మందికి లాభం అయింది, సారీ 22 లక్షలు. 16 + 6.., 16 లక్షలు ఆరోగ్య శ్రీ, 6 లక్షలు సి.ఎం రిలీఫ్ ఫండ్. అంటే తొమ్మిదేళ్ళ కేసీఆర్ పాలనలో 22 లక్షల మంది పేద ప్రజలకు అటు ఆరోగ్యశ్రీ క్రింద కానీ ఇటు సి.ఎం రిలీఫ్ ఫండ్ క్రింద కానీ ప్రభుత్వం వారికి సేవలు అందించింది అధ్యక్షా.

8.50 రా. అధ్యక్షా, ఈ రకంగా ఎన్నో చేశాము. డయాలసిస్ సెంటర్లు. భట్టన్న ఉంటే బాగుండేది. బయటకు పోయిండు. ఆరోజు డయాలసిస్ సెంటర్లు మొత్తం రాష్ట్రంలో మూడంటే మూడే ఉండేవి. ఉస్మానియా, గాంధీ, వరంగల్ ఎంజిఎం. ఇంకొక డయాలసిస్ సెంటరే లేదు. కాని ఈరోజు మా రాజేందరన్నగారు కూడా అన్నారు, డయాలసిస్ సెంటర్లను ఇంకా కూడా పెంచాలన్నారు. గతంలో ఉన్న మూడు డయాలసిస్ సెంటర్లను నేడు 102 డయాలసిస్ సెంటర్లకు పెంచుకున్నాము. ఇందులో 82 ఇప్పటికే పనిచేస్తూ ఉన్నాయి, మిగతా 20 పనులు జరుగుతూ ఉన్నాయి. రాబోయే నెల, రెండు నెలల్లో అవి కూడా పూర్తవుతాయి. ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గంలో, అక్కడే సేవలు అందేటట్లు, అక్కడి డయాలసిస్ పేషెంట్లకు వ్యయప్రయాసలు లేకుండా తమతమ నియోజకవర్గాల్లోనే సేవలందించాము. ఇవ్వాళ రాష్ట్రంలో 12వేల మంది డయాలసిస్ పేషెంట్లుంటే, అందులో పదివేల మంది గవర్నమెంట్ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు పొందుతున్నారు. ఆ డయాలసిస్ పేషెంట్లకి కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఉచిత బస్‌పాస్ ఇచ్చిరు, ఆసరా పింఛన్లు కూడా ఇచ్చిరు కేసీఆర్‌గారు. ఇలా ఒక్కటి కాదు, మా సీతక్క నియోజకవర్గంలో రెండు డయాలసిస్ సెంటర్లున్నయి. కాంగ్రెస్ పార్టీ అయినా రెండు డయాలసిస్ సెంటర్లిచ్చాము. ములుగులో ఇచ్చినం, ఏటూరునాగారంలో ఇచ్చినం. ఇది కాదంటరా, సీతక్కని చెప్పమనండి? ఆనాడు మొత్తం రాష్ట్రంలో మూడు సెంటర్లుంటే, ఒక్క సీతక్క నియోజకవర్గంలోనే రెండు డయాలసిస్ సెంటర్లిచ్చిన మనసున్న నాయకుడు కేసీఆర్‌గారు. ఇది కాదంటరా చెప్పమనండి అధ్యక్షా.

ఈ రకంగా ఒక్క డయాలసిస్ మీదనే సంవత్సరానికి వంద కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాము అధ్యక్షా. ఈ దేశంలోనే సింగల్ యూజ్ డయాలసిస్ ఫిల్టర్లు పెట్టాము. ఎలాగైతే ప్రైవేటు ఆసుపత్రుల్లో డబ్బున్న వాళ్లకు సింగల్ యూజ్ ఫిల్టర్ వాడతారో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా సింగల్ యూజ్ డయాలసిస్ ఫిల్టర్ల ద్వారా పేదలకు ఉచిత డయాలసిస్ సేవలందించిన ఒకే ఒక్క రాష్ట్రం ఈ భారతదేశంలో మన తెలంగాణ రాష్ట్రం. ఇవ్వాళ నిమ్స్‌లో అధ్యక్షా, ఇండియాలోనే The largest Dialysis Centreని ఏర్పాటుచేశాము అధ్యక్షా. Biggest Dialysis Centre. 150 మిషన్లతో అతి పెద్ద డయాలసిస్ సెంటర్ ఈ భారతదేశంలో ఎక్కడన్నా ఉందంటే అది మన నిమ్స్‌లోనే. ఎనీ టైం మీరు పోతే 150 మందికి డయాలసిస్ సేవలు జరుగుతా ఉంటాయి. ఒక ఆసుపత్రిలో 150 మందికి ఒకేసారి వరసగా డయాలసిస్ సేవలు ఈ దేశంలో ఎక్కడన్నా జరుగుతున్నదా అంటే అది మన తెలంగాణ రాష్ట్రంలో. దీన్ని భట్టిగారు కాదంటారా అని నేను అడగుతా ఉన్నా అధ్యక్షా. ఇంకా ఇట్లా చెప్పాలంటే చాలా ఉన్నాయి.

108 వాహనాలు కూడా ఒక మంచి కార్యక్రమమే. మేము కాదనం. ఆరోజు 321 ఈ 108 వాహనాలు ఉంటే, ఇవ్వాళ ఆ సంఖ్యను 455కి పెంచినాము. ఆరోజు average time, అంబులెన్సు రావడానికి 30 నిమిషాలు పడితే, ఈరోజు average time 15 నిమిషాలకు మేము తగ్గించడం జరిగింది. మంచి కార్యక్రమాన్ని ఇంకా బాగా చేయడానికి మేము చేసిన ప్రయత్నంలో ఇదొక భాగంగా చెప్పుకోవచ్చు అధ్యక్షా. అంబులెన్సుల సంఖ్యను పెంచాము, అంబులెన్సు average reach time కూడా మేము తగ్గించడం జరిగింది. అంతేకాదు అధ్యక్షా. పేదలు ఎవరైనా ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోతే వాళ్లు అప్పటికే కష్టంలో ఉంటారు, దుఃఖంలో ఉంటారు. వారు ఆ పరిస్థితిలో స్వస్థలానికి డెడ్‌బాడీని తీసుకుపోవడానికి ఎంతో ఇబ్బంది ఉండేది. సైకిల్ మీదనో లేక భుజం మీద వేసుకుని తీసుకుపోతున్నారని, మోటర్ సైకిల్ మీద డెడ్‌బాడీని తీసుకుపోతున్న దృశ్యాలు అనేక సందర్భాల్లో చూశాం. అది చూసి హృదయం ద్రవించిన ముఖ్యమంత్రిగారు అలాంటి డెడ్‌బాడీలను ఉచితంగా తీసుకుపోయి, వారి ఇళ్ల దగ్గర వదిలిపెట్టడానికి 50 పరమపద వాహనాలను, దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ప్రవేశపెట్టారు అధ్యక్షా. అంటే పుట్టుక నుంచి చావు దాకా, బిడ్డ కడుపులో పడితే న్యూట్రిషన్ కిట్, బిడ్డ కడుపులో నుంచి బయటకు వస్తే కేసీఆర్ కిట్, చివరికి ప్రాణం పోయిన తరువాత కూడా పరమపద వాహనంలో ఇంటిదగ్గర గౌరవప్రదంగా దించి,వచ్చే విధంగా ఇవ్వాళ చేస్తున్న ప్రభుత్వం ఏదన్నా ఉందంటే అది మన తెలంగాణ ప్రభుత్వం అధ్యక్షా.

అలాగే నియామకాల విషయంలో కూడా చెప్పాలి అధ్యక్షా. రిక్రూట్‌మెంట్ చెయ్యలేదని కొందరు అంటున్నారు. కొత్త మెడికల్ కాలేజీల్లో ఒకరోజు 850 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లకు మేము రిక్రూట్‌మెంట్ సర్టిఫికెట్లు ఇచ్చాము. అంటే కొత్త మెడికల్ కాలేజీల్లో భూపాలపల్లిగాని, కొత్తగూడెంలోగాని, వనపర్తి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, కరీంనగర్, నిర్మల్ ఇలా ప్రతి చోట ప్రొఫెసర్లు వెళ్లి, జాయినవుతున్నారు. ఈ విధంగా 850 అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఇచ్చాం, 1000 మంది పిహెచ్‌సి డాక్టర్లను రిక్రూట్‌చేశాం, పల్లె దవాఖానాల్లో పెద్ద ఎత్తున డాక్టర్లను నియమించాం. ఇట్లా మొత్తంగా చూస్తే అధ్యక్షా వైద్య ఆరోగ్య చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా ఈ రెండేళ్లలో 22,455 మందికి మేము ఉద్యోగాలివ్వడం జరిగింది. డాక్టర్లు కావచ్చు, స్టాఫ్ నర్సులు కావచ్చు, పారా మెడికల్ సిబ్బంది కావచ్చు, ల్యాబ్ టెక్నీషియన్లు కావచ్చు, మొత్తం 22,455 మంది సిబ్బందిని ఒక్క వైద్య,ఆరోగ్య శాఖలోనే రిక్రూట్‌మెంట్ పూర్తి చేశాం. మరో 5,204 స్టాఫ్‌నర్సు ఉద్యోగాలకు మొన్ననే ఎగ్జామ్ పూర్తయింది. త్వరలోనే రిజల్ట్ ఇచ్చి 5,204 మంది స్టాఫ్ నర్సులను రిక్రూట్ చెయ్యబోతా ఉన్నాం. 1520 ఏఎన్ఎం పోస్టులను కూడా రిక్రూట్ చెయ్యబోతా ఉన్నాం. ఆయుష్ డాక్టర్ల నియామకం కూడా చేపట్టబోతున్నాము. ఇవన్నీ కూడా నెల, రెండు నెలల్లో పూర్తిచేస్తే, ఒక్క వైద్య,ఆరోగ్య శాఖలోనే 30 వేల మందికి ఉద్యోగాలిచ్చి, వైద్య,ఆరోగ్య శాఖను బలోపేతం చేసినమని మీ ద్వారా తెలియజేస్తా ఉన్నాను.

ఇంకా చాలా ఉన్నాయి అధ్యక్షా. డైట్ చార్జీలు డబుల్ చేశాం. ఆనాడు 40 రూపాయలుంటే 80 రూపాయలకి పెంచాం. 56 రూపాయలుంటే 112 రూపాయలకి పెంచినం. అదే విధంగా ఆసుపత్రులు శుభ్రంగా ఉండాలనిచెప్పి ప్రతి బెడ్‌కు రూ.7500 ప్రతి నెల ఇస్తున్నాము. శానిటేషన్ మరియు మెయింటెనెన్స్ కోసం ప్రతి పడకకు రూ.7500 ప్రతి నెల ఇస్తూ ఆసుపత్రులలో శానిటేషన్ మెరుగుపరచడానికి మేము ప్రయత్నం చేసినం. రోగినే కాదు అధ్యక్షా, రోగితో పాటు వచ్చే అటెండెంట్ గురించి కూడా ఆలోచించినటువంటి మానవతామూర్తి ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. హైదరాబాద్‌లోని 18 ఆసుపత్రుల్లో పేషెంట్ల వెంట వచ్చే అటెండెంట్లకి కూడా ఉచితంగా భోజనం పెట్టండని ఆదేశాలిచ్చారు. ఈరోజు ఉస్మానియా, గాంధీ, నీలోఫర్, నిమ్స్‌వంటి చోట్ల వారికి భోజనం పెట్టే కార్యక్రమాన్ని కూడా మేము ప్రారంభించినాము. ఇలా ఇంకా ఎన్నో ఇన్నోవేటివ్ ప్రోగ్రామ్స్ ఉన్నాయి. మా భట్టన్న ఇప్పుడే ఈఎన్‌టి డాక్టర్ని పిలిపియ్యమంటున్నడు, ఇబ్బంది పెట్టదలచుకోలేదు నేను.

అన్నగారికి నా రిక్వెస్టు ఏందంటే అవార్డు లిస్టు కూడా ఉంది. పది, పన్నెండు అవార్డులొచ్చాయి. నిన్న కూడా ఒక అవార్డు వచ్చింది మనకు. నిన్న జాతీయ ఆర్గాన్ డోనార్స్ డే. భారతదేశంలో highest organ donations ఎక్కడ జరిగింది అంటే తెలంగాణలో జరిగింది. Highest Organ transplantation ఎక్కడ జరిగింది అంటే భారతదేశం మొత్తం మీద తెలంగాణలో జరిగినందుకు నిన్న కేంద్ర ప్రభుత్వం ఢిల్లీకి పిలిచి, మన అధికారులకి అవార్డు ఇచ్చింది. ఇట్లా ఒక రంగంలో కాదు అధ్యక్షా. అడుగడుగునా, ఇవ్వాళ ఒక మార్గదర్శకంగా, ఒక దిక్సూచిలాగా ఈ తెలంగాణ ప్రభుత్వాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు వైద్య,ఆరోగ్య శాఖను వారు నడిపిస్తా ఉన్నారు అధ్యక్షా. ఆశాలు, ఏఎన్ఎంల విషయంలో కూడా మాట్లాడారు. ఆనాడు పాపం మా ఆశాల పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జీతాలు పెంచండి అంటే గుర్రాలతో తొక్కించినారు. వాటర్ క్యాన్లతో కొట్టించారు. ముళ్ల కంచెలు పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. కాని గౌరవ ముఖ్యమంత్రిగారు వారిని పిలిచి, కడుపునిండా భోజనం పెట్టి, ఆశాలతో మాట్లాడి వాళ్ల వేతనాలు పెంచిన ప్రభుత్వం మా బిఆర్ఎస్ ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి కేసీఆర్గారు.

ఆనాడు ఆశాల జీతం రెండువేల రూపాయలుంటే, ఇవ్వాళ 9900 రూపాయలు ఆశాలకు వేతనం అందిస్తున్నాము. ఇతర రాష్ట్రాలు... మధ్యప్రదేశ్లో మూడువేలు, కాంగ్రెస్ పరిపాలించే రాజస్థాన్లో మూడువేలు, ప్రధానమంత్రిగారి స్వంత రాష్ట్రంలో నాలుగువేలు, ప్రధానమంత్రిగారు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్లో ఐదువేలు, ఈరోజు కాంగ్రెస్ పరిపాలించే కర్నాటకలో ఏడువేలు ఉంటే, మన రాష్ట్రంలో ఆశాలకు రూ.9900 వేతనాన్ని అందిస్తున్నాము అధ్యక్షా. అదే విధంగా సెకండ్ ఏఎన్ఎంలు. వీరి విషయంలో కూడా ఆనాటి కాంగ్రెస్ పాలనలో, రాష్ట్రం వచ్చిన రోజు రూ.8,800 వారి వేతనం ఉంటే, ఈరోజు అది రూ.27,300లకి పెంచి, మనం వేతనం అందిస్తున్నాము. ఇతర రాష్ట్రాల్లో చూస్తే కూడా సెకండ్ ఏఎన్ఎంలకి గుజరాత్లో 17 వేలు, మహారాష్ట్రలో 16 వేలు, కర్నాటకలో 12 వేలు, ఆంధ్రప్రదేశ్లో 18 వేలు. కాని తెలంగాణలో చూస్తే అధ్యక్షా వారికి మనం రూ.27,300 అందిస్తున్నాము. ఇంకా కూడా పెంచడానికి ప్రయత్నం చేస్తాం. వాళ్ల విషయంలో మీకే ప్రేమ ఉన్నట్లు , మాకేందో లేనట్లు మీరు లేచి, మాట్లాడుడు కాదు. మీరు పాలించే రాష్ట్రాల్లో ఎందుకిస్తలేరు? కర్నాటకలో ఇవ్వండి, రాజస్థాన్లో ఇవ్వండి, ఇచ్చి మాట్లాడాలి కాని, మీరేమో గుర్రాలతో తొక్కిస్తారు, వాటర్ క్యాన్లతో కొట్టిస్తారు, ముళ్లకంచెలు పెట్టిస్తారు, అరెస్టులు చేస్తారు, పోలీసు స్టేషన్లలో పెడతారు, అతి తక్కువ వేతనం ఇస్తరు, ఇవ్వాళ ఇచ్చే మామీద నిందలు వేస్తామంటే, మేం వినడానికి సిద్ధంగా లేము, వాస్తవాలు చెప్తం, మీ కళ్లు తెరిపించే ప్రయత్నం చేస్తం. ఇంకా చాలా ఉన్నయి. నర్సింగ్ స్టూడెంట్సుకు స్టైఫెండ్ పెంచినం. హౌస్ సర్జన్లకు పెంచినం. పి.జి. స్టూడెంట్లకు పెంచినం, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లకు కూడా పెంచినం అధ్యక్షా. ఇలా ఎన్నో విజయాలు సాధించినం అధ్యక్షా. ఏ నియోజకవర్గంలో ఏం చేశాం, ముఖ్యంగా తెలంగాణ వచ్చినంక వారి ఐదుగురి నియోజక వర్గాల్లో ఏమేం చేశాం అనేది చెప్పడానికి వివరాలన్నీ కూడా తీసుకువచ్చాను రెడీగా. పల్లె దవాఖానాలు మంథనిలో 19 వచ్చినయ్, సంగారెడ్డిలో అయితే మెడికల్ కాలేజీనే ఇచ్చినం. నర్సింగ్ కాలేజీ ఇచ్చినం, ఐదు వందల కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీ పనులు జరుగుతా ఉన్నయి.

9.00 రా. ములుగులో సీతక్కగారి నియోజకవర్గం గురించి చెప్పాలంటే చాలా ఉన్నది. 279కోట్ల రూపాయల పనులు ఒక్క ములుగులోనే అవుతున్నాయి. కేటీఆర్గారు వివరంగా చెప్పమంటున్నారు. ములుగులో తెలంగాణ వచ్చిన నాడు ముప్పై పడకల ఆసుపత్రి ఉంటే దానిని వెంటనే వంద పడకల ఆసుపత్రిగా చేయడమే కాకుండా ఇప్పుడు 290 పడకలు రూ.52కోట్లతో నిర్మిస్తున్నాము, ఆ పనులు జరుగుతున్నాయి. మరో 50పడకల CCB (Critical Care Block) ఒకటి రూ.23కోట్లతో ఇటీవలే మంజూరు చేశాము. అప్పుడు ములుగులో ఉన్న మొత్తం బెడ్ల సంఖ్య 340కి

చేరుతుంది. 340+100 అంటే 440పడకల ఆసుపత్రి ఒక్క ములుగు నియోజకవర్గ కేంద్రంలో అందుబాటులోకి రాబోతుంది. అదేవిధంగా ఏటూరు నాగారంలో కూడా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తర్వాత 50పడకల మాతా శిశు సంక్షేమ ఆసుపత్రికి ఏడు కోట్ల రూపాయలతో మంజూరు చేసి నిర్మించాము. ములుగులో 440 పడకల ఆసుపత్రిగా చేస్తున్నాము. T-Diagnostic Centre వచ్చింది, డయాలసిస్ సెంటర్, ఐసియూ వచ్చింది, 40 పల్లె దవఖానాలు వచ్చాయి. మొత్తం 279 కోట్ల రూపాయలు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ములుగు నియోజకవర్గానికి అందిస్తున్నాము. అదేవిధంగా మధిర, భద్రాచలం నియోజకవర్గాల వివరాలన్నీ కూడా తెచ్చాను. బిజేపీ పార్టీల ముగ్గురు నియోజకవర్గాలల్లోని సమాచారం తెచ్చాను కానీ సభలో ఆ పార్టీ సభ్యులు ఒక్కరు మాత్రమే ఉన్నారు. ఆ ఒక్క సభ్యుడు గతంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా చేశారు కనుక ఆయన నియోజకవర్గానికి సంబంధించి చెప్పదలచుకోలేదు.

వైద్య, ఆరోగ్యశాఖ సాధించిన వివరాలు క్లుప్తంగా రెండు నిమిషాలల్లో చెబుతాను. రాష్ట్రం ఏర్పడిన నాడు పేద ప్రజల మీద తలసరి ఆరోగ్య బడ్జెట్ ఆరోజు రూ.925, నేడు పేద ప్రజల మీద తలసరి ఖర్చు ఈ ప్రభుత్వం పెడుతున్నది రూ.2,607లు ఇది నాలుగు రెట్లు పెరిగింది. అంటే పేదల వైద్యం మీద రాష్ట్రప్రభుత్వం పెడుతున్న ఖర్చు రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటికి నాలుగు రెట్లు పెరిగింది. ఆసుపత్రుల్లో బెడ్లు గతంలో 17వేలు ఉంటే, నేడు 34వేల బెడ్లు అయ్యాయి. ఒక సంవత్సరంలో ఆ బెడ్ల సంఖ్య 50వేలు దాటబోతున్నది. భట్టిగారూ కొంచెం వినండి.. కాంగ్రెస్ హయాంలో ఈ రాష్ట్రంలో 1400 ఆక్సిజన్ పడకలు ఉండేవి. నేడు మన రాష్ట్రంలో 34వేల ఆక్సిజన్ పడకలు ఉన్నాయి. 1400వర్సెస్ 34వేలు అంటే 30రెట్లు పెరిగాయి. వారి హయాంలో ఆక్సిజన్ బెడ్లు 1400 ఉండే తొమ్మిదేళ్ల పరిపాలనలో మేము 34వేల బెడ్లకు పెంచాము. కాంగ్రెస్ హయాంలో 2,850 ఎమ్‌బిబిఎస్ సీట్లు ఉంటే తెలంగాణ రాష్ట్రపరిపాలనలో 8,515 ఎమ్‌బిబిఎస్ సీట్లు అంటే మేము మూడు రెట్లు పెంచాము. గతంలో 1,183 పి.జి.సీట్లు ఉంటే 2,869కి మేము పెంచాము. గతంలో 20మెడికల్ కాలేజీలు ఉంటే మా పాలనలో 56 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. వారి హయాంలో మూడు డయాలసిస్ సెంటర్లు ఉంటే నేడు 82 డయాలసిస్ సెంటర్లు పని చేస్తున్నాయి. మొత్తం 102 మంజూరు చేశాము. అసలు ఐసియు అంటే గతంలో హైదరాబాదు, వరంగల్ తప్ప ఇంకెక్కడా లేకుండె. గతంలో ఖమ్మం, సంగారెడ్డి జిల్లాలలో కూడా ఐసియు లేకుండేది. నేడు ఎక్కడికెళ్లినా ఐసియు సేవలు ఉన్నాయి. గతంలో ఐదు ఐసియు కేంద్రాలుంటే నేడు 80 ఐసియు కేంద్రాలను మెదలుపెట్టాము. బయట ఎక్కడైనా ప్రైవేటు ఆసుపత్రిలో ఐసియులో జాయిన్ అయ్యారంటే రోజుకు సుమారు నలభై వేల రూపాయల బిల్లు కట్టాల్సి వస్తుంది. మన రాష్ట్రంలో 80 ఐసియు కేంద్రాలను అంటే 10బెడెడ్,20బెడెడ్, 30బెడెడ్ ఐసియు వార్డులను ఈ రాష్ట్రంలో 80చోట్ల ఏర్పాటు చేశాము. ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో ఐదు ఐసియులు, తొమ్మిదేళ్లకేసీఆర్‌గారి పాలనలో 80 ఐసియులను ఏర్పాటు చేశాము.

నవజాత శిశువు ఐసియులు గతంలో 18ఉంటే, నేడు 65ఉన్నాయి. పిల్లల ఐసియూలు dedicated paediatric units గతంలో రెండు మాత్రమే ఉంటే, నేడు 35 ఉన్నాయి. బ్లడ్ బ్యాంకులు గతంలో 28ఉంటే నేడు 56 దాని డబుల్ చేశాము. ఎమ్‌సిహెచ్ ఆసుపత్రులు గతంలో ఆరు ఉంటే నేడు 28 ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు గతంలో 30శాతం ఉంటే, నేడు 70శాతం ఉన్నది. వ్యాక్సినేషన్ గతంలో 70శాతం ఉంటే నేడు 100శాతం వ్యాక్సినేషన్, మోర్టాలిటీ రేటు తల్లి మరణాలు గతంలో 92 ఉంటే నేడు 43, అప్పుడే పుట్టిన పిల్లలు Infant Mortality Rate గతంలో 39 ఉంటే, నేడు అవి 21. గతంలో దేశంలో మన ర్యాంకింగ్ 11వ స్థానం ఉంటే నేడు మూడవ స్థానంలో ఉన్నాము. ఇది తెలంగాణ ప్రభుత్వం చేసిన కృషి, పేదల పట్ల, పేదల వైద్యం

పట్ల మాకున్న చిత్తశుద్ధికి ఇది ఒక నిదర్శనమని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

భట్టిగారు ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి ప్రస్తావించారు. నేను ఆర్థికశాఖ మంత్రిగా ఉన్నాను కాబట్టి ఆ అంశం గురించి చెప్పకపోతే మేమేదో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వనట్లు, భట్టిగారే మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంటు వాళ్ల కాంగ్రెస్ హయాంలో ఇచ్చింది ఇప్పుడేదో ఇవ్వడంలేదన్నట్లుగా వారు మాట్లాడారు. ఒకసారి ఆ వివరాలు కూడా మీ ద్వారా సభ ముందు ఉంచదలచుకున్నాను. కాంగ్రెస్ హయాంలో 2010-11వ సంవత్సరంలో ఈ పథకాన్ని తెచ్చారు. 2010-11 నుంచి 2013-14వసంవత్సరం వరకు నా దగ్గర వివరాలు ఉన్నాయి. ఒక్కో సంవత్సరం వాళ్లు పెట్టిన ఖర్చు, అరియర్స్ 2010-11లో రూ.1144కోట్లు రిలీజ్ చేశారు, రూ.1058 కోట్లు బకాయి పెట్టారు. 2011-12 రూ.1689కోట్లు ఇచ్చారు రూ.1166కోట్లు బకాయిలు ఉన్నాయి. 2012-13లో రూ.1807కోట్లు ఇచ్చారు, 1553కోట్ల బకాయిలు ఉన్నాయి. ఉన్నది. 2013-14లో రూ.2100కోట్లు ఇచ్చారు రూ.1868కోట్లు బకాయిలు ఉన్నాయి. అంటే ప్రతీసారి వారి హయాంలో కూడా ఒక్క సంవత్సరం బకాయి అరియర్స్‌గా కొనసాగుతున్నది. Same is the case with us. అంటే మీరేదో మొత్తం వందకు వంద శాతం ఇచ్చినట్లు ఇప్పుడు ఈ ప్రభుత్వం ఇవ్వనట్లు వారు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.1,868కోట్లు అప్పుగా బకాయి మా ప్రభుత్వానికివారి వారసత్వంగా వచ్చింది. రూ.1,868కోట్లు కూడా కొత్తగ ఏర్పడిన రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఆ అరియర్స్ అన్నీ క్లియర్ చేసింది. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మేము ఫీజు రీయింబర్స్‌మెంట్ క్రింద విద్యార్థుల కోసం పెట్టిన ఖర్చు రూ.19,619కోట్లు. మేము ఏమి ఇవ్వనట్లు వారు చెబుతున్నారు. రూ.19,619కోట్లు బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తొమ్మిదిన్నర సంవత్సరాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ క్రింద విద్యార్థుల కోసం ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టిన డబ్బు వివరాలు సంవత్సరాల వారీగా ఉన్నాయి. నేను మీ ద్వారా భట్టిగారికి పంపిస్తాను. ఏ విధంగానైతే వారు రూ.1,800కోట్లు ఒక సంవత్సరానిది అరియర్స్ వచ్చిందో ఇప్పుడు కూడా సవాలు రూ.2,000కోట్లు, రూ.2,200కోట్లు అరియర్స్‌గా కొనసాగుతుంది. ఏ ఒక్క విద్యార్థికి కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆగదు. తప్పకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విద్యార్థులకు ఈ ప్రభుత్వం అందిస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవనీయులు రాజేందర్‌గారు కూడా కొన్ని సూచనలు ఇచ్చారు. తప్పకుండా వాటన్నింటిని మేము పరిశీలిస్తాము. క్యాన్సర్ విషయంలో, కిడ్నీ పేషంట్లు పెరుగుతున్నారు, దాని మీద కూడా దృష్టిపెట్టమన్నారు. క్యాన్సర్ విషయంలో ఎమ్ఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రి బెడ్ కెపాసిటీని డబుల్ చేసుకున్నాము. కిడ్నీ పేషంట్లకు సంబంధించి మిషన్ భగీరథలాంటి పథకాల వల్ల తప్పకుండా కిడ్నీ ఇబ్బందులను తగ్గించడానికి ఉపయోగపడడమే కాదు, డయాలసిస్ సెంటర్లను 102కి పెంచి ఏ గ్రామానికి, ఆ గ్రామంలో, ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గంలో సేవలందించే దిశగా పోతున్నాము. పెట్ స్కాన్ గురించి కూడా వారు చెప్పారు. ఎమ్ఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో, నిమ్స్‌లో పెట్ స్కాన్ ఉన్నది. రాబోయే రోజుల్లో మెడికల్ కాలేజీలల్లో కూడా దశల వారీగా తేవడానికి కృషి చేస్తాము. ఈ రకంగా చేస్తూ ముందుకు పోతున్నాము.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మైకు లేకుండా):- ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ ఎంత ఉందనే విషయాన్ని చెప్పండి.

శ్రీ టి.హరీష్‌రావు :- గతంలో కాంగ్రెస్ హయాంలో ఏ విధంగా అయితే ఒక సంవత్సరం రూ.1868కోట్లు బకాయిలు పెట్టారో, ఎందుకంటే అప్లికేషన్లు పెట్టి అవన్నీ రావాలంటే ఈ సంవత్సరానికి వచ్చే సంవత్సరం పే అవుతుంది. ఇప్పుడు కూడా more or less రూ.2200, రూ.2300కంటే ఎక్కువేమి ఉండదు. మేము ఒక్క రూపాయి కూడా బకాయి లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తాము.

ప్రతిపక్షనాయకులెవ్వరూ ఆశపెట్టుకోకండీ, మొన్న మీరు రుణమాఫీ కాదేమో మాకు ఏమన్నా ఉపయోగపడుతుందేమో అనుకున్నారు. ముఖ్యమంత్రిగారు రుణమాఫీ డిక్లేర్ చేయగానే ఒకేసారి మీరు పరేషాన్ అయిపోయారు. మీకందరికి వణుకు మొదలైంది. అన్నా, మీరేమీ ఆశలు పెట్టుకోకండీ, మేము ప్రజలకు ఇచ్చిన ప్రతిమాట నెరవేరుస్తాము. ప్రతిమాట మీద మేము ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యాన అమలు చేస్తాము. తప్పకుండా మూడవసారి ముచ్చటగా హ్యాట్రిక్ కొట్టేది కూడా బిఆర్ఎస్ ప్రభుత్వమే, కేసీఆర్ ప్రభుత్వమే. ప్రజలెవ్వరికి అనుమానం లేదు. మాకెవరికీ అనుమానం లేదు. మీలో ఎవరికైనా కొద్దిమందికి అనుమానం ఉంటే దానికి మేము చేయగలిగిందేమి లేదు. ప్రజలకు కూడా క్లారిటీ ఉంది. ఇందాకనే చెప్పాను కదా శాపంలాంటి కాంగ్రెస్, పాపం లాంటి బిజేపీ వద్దు, దీపం లాంటి కేసీఆర్ కావాలని ప్రజలు నిర్ణయించుకున్నారు.

9.10 రా. **మిస్టర్ స్పీకర్** :- భట్టి గారూ, క్లారిఫికేషన్స్.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- సార్, రాత్రి 8.00 గంటల నుంచి 9.00 గంటల వరకు హరీష్ రావు గారు మాట్లాడారు. వారు మాట్లాడిన సబ్జెక్టు గురించి తప్ప వేరే సబ్జెక్టు గురించి నేను మాట్లాడను. ముందుగా మీకు ధన్యవాదాలు. హరీష్ రావు గారు సత్యదూరమైన అనేక అంశాలను చెబుతున్నప్పటికీ ఎంతో ఓపిగ్గా విన్నందుకు మీకు ధన్యవాదాలు, మాకు మళ్లీ మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. సార్, హరీష్‌రావు గారు మేము అడిగిన అన్ని అంశాలను వదిలేసి ఏదేదో చెప్పుకుంటూ వచ్చారు. వారు ఏమన్నారంటే, మేము చాలా హాస్పిటల్స్ కట్టాము, మెడికల్ కాలేజీలు కట్టాం, మీరేమి కట్టలేదన్నారు. కట్టారు సార్. మీరు అక్కడ ఏమి ఉన్నా, లేకపోయినా హెలికాప్టర్‌లో పోయి రిబ్బన్ కట్ చేసి వచ్చారు. అక్కడ డాక్టర్లు లేరు, హాస్పిటల్‌లో ఏమీ లేవు. పోదాం పదండీ నేనొస్తా మీ వెంబడి తీసుకొని పోదురు. సార్, మీరు మంచిర్యాలలో మాతా, శిశు ఆసుపత్రిని వద్దని చెబుతున్నా కూడా కట్టారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎప్పుడు వర్షం పడినా మునుగుతూనే ఉంది, బయటికి పంపిస్తూనే ఉన్నారు. అట్లున్నాయి మీరు కట్టినవన్నీ.

(గౌరవ సభ్యులు శ్రీ ఎన్. దివాకర్‌రావు గారి నుండి అంతరాయం)

మీరే కట్టారు సార్. నేను చూశానండి. మొన్న మునిగిందా, లేదా? అంతకుముందు అర్ధరాత్రి సమయంలో రోగులు, బాలింతలను ఆ ఆసుపత్రి నుంచి ఖాళీ చేయించలేదా? మునిగి పోయిందని ఒప్పుకోండి సార్. గచ్చిబౌలిలో మేము TIMS (Telangana Institute of Medical Sciences and Research) హాస్పిటల్ కట్టాం, బ్రహ్మాండంగా చేశామన్నారు. TIMS ని ఏం చేశారండి? అటువంటి దాంట్లో కట్టి కాపాడటమేంది, డబ్బులేమైన పుణ్యానికి వచ్చినయా? అరె ఊకోండి, ఏదో కాపాడారట. ఆ వాగులో కట్టొద్దు, కట్టొద్దంటే తీసుకొని పోయి అక్కడ కట్టి...

(మైక్ కట్)

శ్రీ ఎన్. దివాకర్‌రావు :- అవునండీ, ఆనాడు 2004, 2009 అసెంబ్లీలలో మల్వంచల హాస్పిటల్‌కు సంబంధించి రిప్రజెంట్ చేశాం. దానిని అక్కడ కట్టారు. దాన్నేదో మార్చారంటారు. ఒకవేళ హాస్పిటల్లోకి నీళ్లొస్తుంటే, హాస్పిటల్‌లో ఉన్న బాలింతలను మార్చమంటరా, లేక గోదావరిలో కొట్టుకొని పొమ్మంటరా? అది మీ పద్ధతి, మీ ప్రవర్తనా. వాళ్లను సేఫ్ సైడ్ పట్టుకొని పోయాం. హాస్పిటల్‌లో చేర్చాం. ఆంబులెన్స్‌లు తెచ్చాం. మీలో నాయకుడు చెబుతాడు, మీరు వద్దన్నారని ప్రూవ్ చేస్తే, ఈ శాసన సభలో నేను దేనికైన సిద్ధంగా ఉన్నాను. అసెంబ్లీ అప్పుడు డిసాల్వ్ అయితే నేను బాధ్యుడినా? అక్కడ ఒక నాయకుడు చెబితే మీరు మాట్లాడుతున్నారు. ఇదీ మీ పద్ధతి. అక్కడ ఒక నాయకుడు ఏమి నాయకుడండీ? సభలో లేరు. ఏం నాయకుడు చెబితే మీరు మాట్లాడుతున్నారు? ఆ నాయకుడు చెబితే మీరు మాట్లాడుతారు.

(అంతరాయం)

ఎండాకాలంలో ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీళ్లున్నాయి. అది మరచిపోయి నీళ్లు లేవన్నారు. నీళ్లివ్వమన్నారు. ఇదెక్కడిదండీ? ఇదెక్కడిదండీ? తప్పు మాట్లాడుతుంటే ఆవేశమొస్తుంది. నేను చూపిస్తాను. మీరు ఎల్లంపల్లి ప్రాజెక్టు మీద నడచి పోయారు. ఏమండి, ఒక ఎకరం పారలేదట.

చుట్టూ పచ్చని పైర్లు ఉంటే, ఒక ఎకరం పారలేదా? ఇదీ మీ పద్ధతి. బాగా మాట్లాడుతా రండి భట్టి గారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- సార్, వారు ఏం మాట్లాడుతున్నారో, ఎందుకు ఆవేశ పడుతున్నారో నాకేమి అర్థం కాలేదు. ఆ నాయకుడు చెప్పిండు, ఈ నాయకుడు చెప్పిండని ఓ.. తెగ ఆవేశపడుతున్నారు. అక్కడ మాతా, శిశు సంక్షేమ హాస్పిటల్ వరదల్లో మునిగిందా, లేదా? ఇది వాస్తవమా, కాదా? మునిగింది కదా. ఎవరో నాయకుడు చెప్పిండని అంటుండేంది, నాయకుడు కాదు, నేనే చూసి చెబుతున్నాను. హాస్పిటల్ మునిగిన సంగతి నేనే వార్తా పత్రికల్లో చదివాను. నేను అక్కడికి వెళ్లాను, చూశాను కూడా. ఏదో మాట్లాడుతడు. అట్లాగే హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో TIMS ఆసుపత్రిని బ్రహ్మాండంగా కట్టామన్నారు. ఏమైంది, ఎందుకు మూసేశారు? ఎందుకు మూసి వేశారో హరీష్ రావు గారు చెప్పాలి కదా.

అట్లాగే సినీ యాక్టర్ రజనీకాంత్ గారు హైదరాబాద్‌ను చూసి చాలా అద్భుతంగా ఉందని చెప్పారు. నిజమే, రజనీకాంత్ గారు దిగింది ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులోనే. అది మీరు కట్టింది కాదు. వారు వచ్చింది ఔటర్ రింగురోడ్డులోనే. అది మీరు కట్టింది కాదు. ఆయన చూసింది కూడా హైటెక్ సిటీ ఫైనాన్షియల్ సిటీ. అది మీరు కట్టింది కాదు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇచ్చిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అలాట్‌మెంట్స్, ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూట్ కూడా అదే. దాంట్లో మీరు కట్టింది ఏముంది? మిమ్మల్ని చూసి ఓ.. గొప్పగా మీ గురించి కాదు ఆయన చెప్పింది. హైదరాబాద్ అభివృద్ధి గురించి చెప్పాడు. అది గత ప్రభుత్వాలు కట్టిన వాటిని చూసి చెప్పాడు. సంతోషించండి. మీరు చేసింది ఏం లేదు. అట్లాగే బడ్జెట్ అలాట్‌మెంట్ గురించి నేను చాలా స్పష్టంగా హరీష్ రావు గారిని అడిగాను. వారేమి చెబుతున్నారంటే, వేలల్లో మేము అంత చేశాం, ఇంత చేశామని చెబుతున్నారు. మీద్వారా నేను వారిని చాలా స్పష్టంగా అడగదలచుకున్నాను. 1952 సంవత్సరంలో రాష్ట్ర బడ్జెట్ రూ.750 కోట్లో, రూ.800 కోట్లో ఉంది.

మిస్టర్ స్పీకర్ : భట్టి గారు, మీరు మళ్లీ బడ్జెట్ గురించే చెబుతున్నారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- వారు చెప్పిన లెక్కలే సార్ ఇవి. నేను ఒక్క నిమిషం కూడా డీవియెట్ కాను సార్.

MR. SPEAKER :- Don't dominate the Chair.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, అప్పుడు రూ.700 కోట్లు ఉన్నప్పుడు, ఆరోగ్య రంగానికి రూ.20 కోట్లు కేటాయించి ఉండవచ్చు. ఇవ్వాళ 3 లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టి ఆరోగ్య రంగానికి ఖర్చు పెడుతున్నప్పుడు రూ.12,000 కోట్లు కేటాయిస్తున్నారంటే, బడ్జెట్ పెరిగింది. పర్సంటెయిజ్‌లో చెప్పండి. నేను చెబుతున్నాను, ఈ తెలంగాణ రాష్ట్రం ఎంత ఇబ్బందుల్లో ఉన్నదో ఈ పర్సంటేజ్ చూస్తే తెలుస్తుంది. రాష్ట్రాలు తమ బడ్జెట్‌లో కనీసం 8 శాతం నిధులు వైద్య రంగానికి వెచ్చించాలని 2020 సంవత్సరంలో నేషనల్ హెల్త్ పాలసీ సిఫారసు చేసింది. చాలా రాష్ట్రాలు ఈ సిఫారసుకు చేరువలో ఉండగా, మన రాష్ట్రం మాత్రం కేవలం 4 శాతానికి మించలేదు.

MR. SPEAKER :- Please conclude.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, తెలంగాణ రాష్ట్రానికి 3 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టుకున్నప్పుడు ఆరోగ్య రంగానికి 8 శాతం కేటాయించమంటే కేవలం 4 శాతమే ఇచ్చారు. ఇది తప్పని చెబుతా ఉన్నాం. చివరికి రాజస్థాన్ కూడా 7 శాతం పైనే ఉందండి. మరి తెలంగాణకు 4 శాతం ఇవ్వడమేంటి? అందుకే వారికి నేను చెబుతున్నాను. మీరు పర్సంటెయిజ్‌లో చెప్పండి. చెబితే మన సంగతేంటో తెలుస్తుంది.

MR. SPEAKER :- Please conclude చేయండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- సార్, అట్లాగే మీ ఐదుగురి నియోజకవర్గాలకు సంబంధించి

తెప్పించామన్నారు. మంథనికిచ్చాం, ములుగుకిచ్చాం, మధిరకిచ్చామని అంటున్నారు చాలా సంతోషం. మంథని, మధిర, ములుగు జిల్లాలు కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి. It is our right. మేము డిమాండ్ చేస్తాం, డెఫినెట్‌గా మా నియోజకవర్గ ప్రజల కోసం పోరాటం చేస్తాం, తీసుకుపోతాం కూడా. It is our right. అట్లాగే నేను ఇంకొకటి కూడా చెబుతున్నాను, మా ఐదుగురితో పాటు...

(మైక్ కట్)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- సార్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ గారి నాయకత్వంలో ఏ ప్రోగ్రాం తీసుకున్నా గాని అన్ని నియోజకవర్గాలకు, పార్టీలకు అతీతంగా ఇస్తున్నందువల్లే అక్కడి భట్టి గారి నియోజకవర్గంలో వచ్చింది, శ్రీధర్ బాబు గారి నియోజకవర్గంలో వచ్చింది, సీతక్క నియోజకవర్గంలో వచ్చింది. అంతేగాని వాళ్లేమి పోరాటాలు చేయలేదు, వాళ్ల పోరాటాలు చూసి మా మంత్రిగారు ఏమి శాంక్షన్ చేయలేదు. అక్కడ ఉన్న వాళ్లు మా తెలంగాణ వాళ్లు అనుకున్నాం కాబట్టే, అక్కడున్న వాళ్లు తెలంగాణ బిడ్డలే కాబట్టి అందరితోపాటుగా వారికి మంజూరు చేయడం జరిగింది. ఒక్క హెల్త్ రంగంలోనే కాదు అన్నిట్లో కూడా చేస్తా ఉన్నాం. మిషన్ కాకతీయ అట్లే జరిగింది, మిషన్ భగీరథ అట్లే జరిగింది, అన్నీ జరుగుతున్నాయి. వాళ్లేమి పోరాటాలు చేయలేదు సార్, ఆ పోరాటాల ఫలితంగా ఏమి కాదు సార్.

9.20 రా. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క**:- అధ్యక్షా, మా ఐదుగురితో పాటు గజ్వేల్, సిరిసిల్ల, సిద్ధిపేట్ జిల్లాలకు సంబంధించిన వివరాలు తెప్పిస్తే అక్కడ ఎంత ఇచ్చారు, మాకు ఎంత ఇచ్చారో తెలుస్తుంది, మీరు ఎంత న్యాయబద్ధంగా రాష్ట్రంలో అన్నీ నియోజకవర్గాలకు ఇస్తున్నారో తెలుసు. ఆ వివరాలను కూడా తెప్పించమనండి. మీ నియోజకవర్గాలకు మా నియోజకవర్గాలకు సంవత్సరానికి ఇస్తున్నారో హరీష్‌రావుగారిని చెప్పమనండి. అదేవిధంగా హరీష్‌రావు గారు ఇంకొక మాట కూడా చెప్పారు. రాష్ట్రంలో చాలా పెద్ద ఎత్తున ఎనభై నాలుగు డయాలసిస్ సెంటర్‌లు, ఐసియూలు చాలా ఏర్పాటు చేశామన్నారు. అది మీ ప్రభుత్వ పుణ్యమే కదా? ఊరు ఊరు పెట్టిన బెల్ట్ షాపుల పుణ్యమా అని రాష్ట్రంలో ప్రజలందరి కిడ్నీలు దెబ్బతిని డయాలసిస్ చేసుకొని ఐసియూ హాస్పటల్‌లో పడుకునే పరిస్థితి వచ్చింది. మీరు అనారోగ్యమైన తెలంగాణగా మార్చి ఇవాళ మేము ఐసియులు పెంచాము, డయాలసిస్ సెంటర్లు పెంచామంటే ఎట్లా?

శ్రీ టి. హరీష్‌రావు :- అధ్యక్షా, పాపం భట్టి గారి దగ్గర సబ్జెక్ట్ లేదు ఏదో ఒక స్వీపింగ్ రిమార్క్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. మొదటగా వారు మాట్లాడింది మంచిర్యాల హాస్పటల్ నీళ్లలో మునిగిపోయిందన్నారు, ఆ పాపం కాంగ్రెస్ పార్టీదే. ఎందుకంటే ఆ సైట్ సెలక్ట్ చేసి శాంక్షన్ చేసింది అప్పటి ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే కాబట్టి ఆ ఘనత మీ కాంగ్రెస్ పార్టీ నాయకులదేనని తెలియజేస్తున్నాను. రెండవది అక్కడ హాస్పటల్స్ కట్టారు, రిబ్బన్‌లు కత్తిరించారు కానీ అక్కడ పేషెంట్‌లు లేరని అంటున్నారు. మీ వెనుక సీట్లో మీ నాయకుడు జగ్గారెడ్డి గారు ఉన్నారు అడగండి. రేపు పొద్దున పోదామంటే మన ముగ్గురం కలిసి సంగారెడ్డి హాస్పటల్‌కి పోదాము. సంగారెడ్డిలో ఎంసిహెచ్ ఆసుపత్రి గౌరవ ముఖ్యమంత్రిగారు కట్టించారు, ప్రతినెలా సంగారెడ్డి ప్రభుత్వ ఎంసిహెచ్ హాస్పటల్‌లో 800 డెలివరీలు జరుగుతున్నాయి? ఈ హాస్పటల్‌లో 16మంది డాక్టర్లు పనిచేస్తున్నారు. ప్రతిపక్షపార్టీ సభ్యుల నియోజకవర్గాలకు సంబంధించిన ఆసుపత్రులకు సంబంధించే ఉదాహరణ చెబుతున్నాను. మా నియోజకవర్గాలకు సంబంధించి చెప్పడం లేదు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి నెల 800 డెలివరీలు జరుగుతున్నాయి. డాక్టర్లు లేకపోతే ఎనిమినిది వందల డెలివరీలు ఎలా జరుగుతున్నాయి. జగ్గారెడ్డిగారి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు అవుతున్నాయో లేదో అడగమని చెప్పండి. మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రిలో 140 మంది డాక్టర్లు ఉన్నారు. మీరు అంత గొప్పగా ఉద్ధరిస్తే మీ ప్రభుత్వ హయాంలో 30శాతం ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు జరిగి, మా ప్రభుత్వ హాయాంలో 70శాతం డెలివరీలు ఎందుకు జరుగుతున్నాయి? మీరు ఏదో బడ్జెట్ లెక్కలు చెబుతున్నారు

కదా మీ ప్రభుత్వ హయాంలో అంత గొప్పగా చేసుటంటే 30శాతమే ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు ఎందుకు జరిగాయి, ఇవాళ ఎందుకు 70 శాతం డెలివరీలు జరుగుతున్నాయో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి.

రజనీకాంత్‌గారు చెప్పిన అంశాన్ని గురించి భట్టిగారు ఒప్పుకున్నారు చాలా సంతోషం. అది ప్రజలకు తెలుసు కదా, రజనీకాంత్‌గారు వారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు మెచ్చుకోలేదు? అప్పుడెందుకో పక్కరాష్ట్ర ముఖ్యమంత్రులను మెచ్చుకోలేకపోయారు? వారు ఒక విషయాన్ని నిజాయతీగా ఒప్పుకున్నారంటే అది రజనీకాంత్ వచ్చి ఇది అద్భుతంగా ఉన్నది నేను నూయార్క్‌లో ఉన్నానా, సింగపూర్‌లో ఉన్నానా అనే మాటలు అన్నందుకు వారు ఆ విషయాన్ని ఒప్పుకున్నందుకు నేను వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. లెక్కల గురించి వారు మాట్లాడుతూ, బడ్జెట్‌లో 1952లో ఎంత ఉంది, ఇప్పుడెంత ఉన్నది పర్ క్యాపిటా ఇన్‌కమ్ గురించి చెప్పే ప్రయత్నం చేశారు. భారతదేశంలో బడ్జెట్ విషయంలో, నేడు రూ.12,364కోట్లు మనం బడ్జెట్‌ను కేటాయించుకున్నాము. మన రాష్ట్ర జనాభా సుమారు మూడు కోట్లు. దీనిని మనం కంపేర్ చేస్తే పర్‌క్యాపిటా బడ్జెట్ ఎక్స్‌పెండీచర్ రూ.3,532లు, ఇది దేశంలో highest, we are No.1 in the Country. అంటే పర్‌క్యాపిటా హెల్త్ బడ్జెట్‌ను పేదల కోసం ప్రభుత్వ రంగంలో ప్రభుత్వ వైద్యం మీద రూ.3,532లు ప్రతి మనిషిమీద ఖర్చు పెడుతున్న ఒకే ఒక్క రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం . ఇది కాదంటారేమో చెప్పమనండి. highest per capita expenditure చేస్తున్న the only State is Telangana State. వారు ములుగులో, మధిరలో మేమేదో కొట్లాడాము, మేము రెప్రజెంట్ చేస్తే వచ్చిందన్నారు. గతంలో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండే, కేబినేట్ ర్యాంకులో డెప్యూటీ స్పీకర్‌గా వారే ఉండేవారు, మరి ఆరోజు మధిరలో ఎందుకు చేసుకోలేకపోయారు? ఆనాడు సంగారెడ్డిలో మెడికల్ కాలేజీ ఎందుకు రాలేదు? గతంలో మీరు చేయలేదు కాబట్టి ఇప్పుడు మేము చేసి చూపించాము. దీనిని నిజాయితీగా ఒప్పుకోండి. వారు అనేకసార్లు మధిరలో గెలిచారు, వారు ఒక కేబినేట్ ర్యాంకులో ఉండి అధికారంలో పది సంవత్సరాలు ఉండి మీ మధిరలో వంద పడకల ఆసుపత్రిని కూడా సాధించలేని నిస్సహాయమైన స్థితి ఆరోజు ఉండేది. గౌరవ కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన తర్వాత మీ మధిరకు వంద పడకల ఆసుపత్రి వచ్చింది. సంగారెడ్డిలో మెడికల్ కాలేజీ వచ్చింది. ములుగులో మెడికల్ కాలేజీ వచ్చింది. భద్రాచలంలో 200పడకల ఆసుపత్రి వచ్చింది. శ్రీధరన్న నియోజకవర్గమైన మంథనిలో 50 పడకల ఎమ్‌సిహెచ్ ఆసుపత్రి వచ్చింది. ఇవన్నీ గతంలో ఎందుకు చేసుకోలేకపోయారు. గతంలో శ్రీధరన్న మంత్రిగా ఉన్నా కూడా ఎమ్‌సిహెచ్ ఆసుపత్రి రాలేదు, నేడు వచ్చింది కదా. రామగుండంకు మెడికల్ కాలేజీ వచ్చింది, శ్రీధరన్న నియోజకవర్గానికి ఎమ్‌సిహెచ్ ఆసుపత్రి వచ్చింది. అంటే వారి ప్రభుత్వం గతంలో వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వలేదు, వైద్యానికి నిధులివ్వలేదు, ఆనాటి వారి నాయకత్వానికి ప్రజలకు పేదలకు వైద్యం అందించాలనే సోయి ఆరోజు లేదు. మా నాయకుడికి పేదల పట్ల కన్‌సర్న్ ఉండి వైద్యం పట్ల చిత్తశుద్ధి ఉంది కనుకనే ఇవన్నీ జరుగుతున్నాయి. సంతోషమేమంటే, కనీసం ప్రతిపక్షసభ్యులు మేము చేసిన ప్రగతిని ఒప్పుకున్నారు. గతంలో వారు మధిరలో పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఏమి సాధించలేకపోయారు. నేడు కేసీఆర్‌గారు మేము ప్రతిపక్షంలో ఉన్నా మాకు వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేశారని ఒప్పుకున్నందుకు మీకు కృతజ్ఞతలు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్ అంటే ఒకటి లేదా రెండు నిమిషాలు ఉంటుందనేది మీకు తెలుసు. క్లారిఫికేషన్ గంటల తరబడి ఉండదు కదా. ఒకటి లేదా రెండు నిమిషాలు మాట్లాడకుండా మళ్లీ స్పీచ్ ఇస్తూ వెళుతుంటే ఎలా?

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, on behalf of A.I.M.I.M. Party, I thank the B.R.S. Government, KCR, Hon'ble Chief Minister of Telangana and also thank Mr. Harish Rao saheb for accepting our demand in

which we have requested for hospitals in Bahadurpura where there is no hospital and also we have requested for the hospital at Chandrayangutta in Barkas area to be developed. For that also he has given assurance, about Nampally Hospital and Karwan Hospital. I also thank for accepting our demand of building the Osmania Hospital, renovation of Charminar Unani Hospital. I thank the Hon'ble Minister for Finance and Health for accepting our demand for examining the enhancement of the rates of Aarogyasri as the rates of Aarogyasri were fixed in the year 2007 and have not been enhanced since then. In the middle, a few more cases were added on in Aarogyasri. One more demand I had made and requested the Hon'ble Finance Minister which was not answered by the Hon'ble Minister is that I had requested for a few cases which are allowed in Government Hospitals, may be allowed in all teaching hospitals so that the teaching material can be increased in the private medical colleges. I hope that Hon'ble Minister saheb will make a note and give a positive reply in that. Lastly, an important issue is that I had made a representation in the last 8 to 9 years and that issue is not being getting attended to which is regarding the seats in private medical colleges. Sir, in private medical colleges, there are three categories viz. A, B and C. So for the A category the percentage of the total intake for minorities is 60% and for non minorities it is 50%. When it is 60% the fees in A category is Rs. 60,000. I am not opposing and requesting that the Minority A category percentage should be reduced. My only question is that why is this differentiation between minority and non minorities. When minority colleges are given 60% in A category why are the non minority colleges not given the same 60%? If that 60% is being given then hundreds of students can come in that Rs.60,000 category fee and become doctors instead of paying Rs. 13 lakhs or 14 lakhs in B category. Why is this not being attended and why is this differentiation between minorities and non minorities? It is such that Minorities should study in minority colleges and a minority student who is a meritorious will go to non minority college. Because of his merit he is forced to take an admission in B category. If it is 60% he can take in A category. Not only minorities, a Hindu also will get benefited, Muslim will also get benefited and Christian will also get benefited. Any meritorious student will get benefit of 10% more in all non minority private colleges. Why is the Government not taking up this issue seriously? Why should a meritorious student end up paying lakhs of rupees rather than paying thousands of fees?

ایسا کیوں ہے کہ اقلیتی کالج میں 60% رہتا ہے؟ ٹھیک ہے اچھا ہے آپ رکھئے۔ بہت اچھا ہے۔ اقلیتیں اور زیادہ پڑھیں گے Non-minority میں 50% کیوں ہے؟ آپ وہاں پر بھی 60% کیجئے۔

9.30 రా. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క**:- నేను ఇందాక అడిగినట్లు రైట్ టు ఎడ్యుకేషన్ గురించి, జూనియర్ కాలేజీలకు, డిగ్రీ కాలేజీలకు భవనాలు, ప్రహారీగోడల నిర్మాణానికి కావాల్సిన బడ్జెట్ ఇస్తామని చెబుతున్నారు, నేను ఇప్పటికే బనిగండ్లపాడు జూనియర్ కాలేజీ, మధిర జూనియర్ కాలేజీల గురించి వినతిపత్రం వారికి పంపించాను. దయచేసి వాటిని కూడా కన్సిడరేషన్‌కు తీసుకోవాలని చెబుతున్నాను. అట్లాగే స్కూల్స్‌లో పని చేసే స్వీపర్స్ గురించి వాళ్ల జీతాలు, వాళ్ల రెగ్యులరైజేషన్ గురించి అడిగాను. స్వీపర్స్ లేని పాఠశాలలో కూడా స్వీపర్స్‌ను పెట్టి పాఠశాలలను నడిపించాలని కోరాను. మరో విషయం కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

"మన ఊరు-మన బడి" పథకాన్ని ఎప్పటివరకు పూర్తి చేస్తారో అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. కానీ కొన్ని పాఠశాలలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు చాలా దయనీయంగా ఉన్నాయి, దీని రిఫరెన్స్ ఛాయా చిత్రంతో సహా మీకు పంపిస్తున్నాను, స్కూల్స్ అడ్రస్, మండలం, జిల్లాతో సహా పంపిస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి పాఠశాలలను గుర్తించి విద్యార్థులకు ఎటువంటి బాధలు లేకుండా చూడాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, నేను ప్రత్యేకంగా మంత్రిగారిని కోరుతున్నాను, 84 ఆసుపత్రులు అప్‌గ్రేడ్ చేయబడ్డాయి, ఆ ఆసుపత్రులలో సిబ్బంది, పరికరాలు, ఆ ఆసుపత్రులకు రావాల్సిన నిధులు రావడంలేదు, దాని

గురించి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. హిమోఫీలియా, తలసేమియా, సికిల్‌సెల్ లాంటి జబ్బులతో ప్రతి వారం రక్తం ఎక్కించుకునే వారు ఉంటారు. వీరు కిడ్నీ వ్యాధిగ్రస్తుల కంటే దయనీయ పరిస్థితులలో ఉంటారు. వాళ్లు కొంతమందే ఉంటారు కాబట్టి, వారికి కిడ్నీ పేషంట్లలాగే వికలాంగుల సర్టిఫికేట్ ఇచ్చి, పెన్షన్ ఇస్తే వాళ్లకు కూడా ఉపయోగపడుతుంది.

ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.3,000 కోట్లు అని చెబుతున్నారు కానీ, ముప్పై శాతం, ఇరవై శాతం కంటే ఎక్కువ ఇవ్వడంలేదు కాబట్టి కనీసం యాభై శాతం సిఎం రిలీఫ్ ఫండ్ పేషంట్లకు ఇవ్వాలని కోరుతున్నాను. ఇంతకు ముందు ఎస్టిమేషన్ కాపీలు ప్రైవేట్ ఆసుపత్రులకు ఇచ్చేది కానీ ఇప్పుడు నిమ్స్ ఆసుపత్రికి మాత్రమే ఇస్తున్నారు, ఆ నిమ్స్ ఆసుపత్రిలో ఇచ్చే ఎస్టిమేషన్‌లో యాభై శాతం మాత్రమే అంగీకరిస్తున్నారు. దయచేసి నిమ్స్ ఆసుపత్రి ప్రభుత్వానిదే కాబట్టి కరక్టే ఇస్తారు, ఎనభై తొంభై ఇస్తే బాగుంటుందని కోరుతున్నాను.

మెడికల్ కాలేజీలలో టీచింగ్ స్టాఫ్‌కు 2020 నుంచి పిఆర్‌సి ఎరియర్స్ పెండింగ్ ఉన్నాయి. ఆ డాక్టర్లకు ఇచ్చే పిఆర్‌సి ఎరియర్స్ చెల్లించాలని తమరిని డిమాండ్ చేస్తున్నాను. మంత్రి హరీష్‌గారు ఒక మాట చెప్పారు, వారు ఆర్థిక శాఖ మంత్రి కాబట్టి వారిని ఒకటి అడుగుతున్నాను, మిల్క్ ఇన్‌సెంటీవ్స్ ఒక్క విజయ డెయిరీకి రూ.80 కోట్లు.... మిల్క్ ఇన్‌సెంటీవ్స్ నాలుగు రూపాయల చొప్పున ఇవ్వాలని కోరుతున్నాను. విశ్వవిద్యాలయాలలో రీసెర్చ్ కోసం గ్రాంట్స్ వస్తలేవు, రీసెర్చ్ లేని వ్యవస్థ ఎట్లా ఉంటుందో తమరికి తెలుసు, Non-UGC ఫెలోషిప్స్ కూడా వస్తలేవు. దయచేసి దానిమీద దృష్టిపెట్టాలని కోరుతున్నాను. లా పీజీ కోర్సులకు రూ.3,000 ఫీజు ఉంటే నేడు రూ.30,000కు పెంచారు, అది చదువుకునేదే పేద వాళ్ల పిల్లలు, Ph.D వాళ్లకు గతంలో రూ.2,000 ఫీజు ఉంటే ఒకేసారి రూ.20,000 చేశారు. ఇది వెూయలేని భారంగా ఉంది, ఆ డబ్బులతోనే విశ్వవిద్యాలయాలు నడిచే ఆస్కారం లేదు కాబట్టి, పెంచిన ఫీజులు అబ్‌నార్మల్‌గా, భరించలేక ఉన్నాయి కాబట్టి వీటి మీద ఆలోచన చేయాలని కోరుతున్నాను.

ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో రిజర్వేషన్ సిస్టమ్ లేదు. పేద పిల్లలు చదువుకోడానికి రిజర్వేషన్ అవసరం లేదా! మన పిల్లల కోసమే కాలేజీ సీట్లు పెంచామని చెబుతున్నామో, ఈ ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో మన ప్రాంతం వాళ్లే చదవాలని రూల్ ఎక్కడా లేదు, అంతా బయటి నుంచి వచ్చి చదువుకునే ఆస్కారం ఉంటుంది, మన వాళ్లకు అన్యాయం జరిగే అవకాశం ఉంది కాబట్టి దయచేసి ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో రిజర్వేషన్ పద్ధతి పెట్టాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు చెప్పిన దానికి, ఈ ఆర్టీఈ ప్రకారం 25 శాతం ప్రైవేట్ బడులలో ఉచిత విద్య అందించాలనే అంశం కోర్టులో ఉంది, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత ఏడాది నుంచి అమలు చేస్తోంది, హై కోర్టులో కేసు ఉంది కాబట్టి చేయలేకపోతున్నాము, తప్పకుండా పరిశీలిస్తాము. స్వీపర్స్ సమస్య గురించి చెప్పారు తప్పకుండా పరిశీలిస్తాము. జూనియర్ కాలేజీల ప్రహారీ గోడల నిర్మాణానికి, మరుగుదొడ్లు, భవనాల మరమత్తులకు రూ.30 కోట్లు కేటాయించడం జరిగింది. మధిర నియోజకవర్గంలో జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ గురించి చెప్పారు, తప్పకుండా పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

గౌరవ శాసన సభ్యులు ఈటల రాజేందర్‌గారు యూనివర్సిటీల గురించి ప్రస్తావించారు, రీసెర్స్ కోసం, మిగతా అవసరాల కోసం అడిగారు ఒకసారి రివ్యూ చేసుకొని తప్పకుండా వాటిని పరిశీలిస్తాము, ప్రైవేట్ యూనివర్సిటీలలో లోకల్ వాళ్లకు రిజర్వేషన్ లేదన్నారు, గత సమావేశాలలో బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు, ప్రతి యూనివర్సిటీలో స్థానికులకు 25 శాతం రిజర్వేషన్ ఉండాలని పొందుపరచడం జరిగింది. 25 శాతం మన తెలంగాణ విద్యార్థులతో భర్తీ కాకపోతే, ఆ విద్యార్థుల తల్లిదండ్రులు రెండు సంవత్సరాలు మన రాష్ట్రంలో పని చేస్తే ఆ పిల్లలను కూడా లోకల్

క్యాండిడేట్లుగా గుర్తించేటట్లు ప్రైవేట్ యూనివర్సిటీలలో పెట్టడం జరిగింది.

9.40 రా. **శ్రీ టి. హరీష్ రావు**:- అధ్యక్షా, గౌరవనీయులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు మైనారిటీ మెడికల్ కళాశాలల అడ్మీషన్లలో ఎనామలీ గురించి మెన్షన్ చేశారు. తప్పకుండా రెప్రజెంటేషన్ తెప్పించుకొని TFRCకి రెఫర్ చేసి ఆ ఎనామలీని కరెక్టు చేయడానికి ప్రయత్నం చేస్తాము, దానిని పరిశీలిస్తాము. అదే విధంగా గౌరవనీయులు రాజేందర్ గారు అప్‌గ్రేడ్ అయిన హాస్పటల్ స్టాఫ్ గురించి అడిగారు. దాని గురించి 5వేలా 200 మంది స్టాఫ్ నర్సుల ఎగ్జామ్ మొన్ననే అయిపోయింది. రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ అవుతున్నది. అదే విధంగా ANMs రిక్రూట్‌మెంటు కూడా జరుగుతున్నది. ఇంకొకటేమంటే వైద్య విధాన ఆసుపత్రులన్నీ టీచింగ్ ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ అయ్యాయి. ఉదాహరణకు మహబూబాబాద్‌లో టీచింగ్ డాక్టర్లు పనిచేస్తున్నారు, ఆల్‌రెడీ ఉన్నవాళ్లను ఒకటేసారి తీసివేస్తే సిస్టం సెట్ కాదని కొద్ది రోజులపాటు వైద్య విధాన పరిషత్ డాక్టర్లను కూడా అక్కడ పనిచేయిస్తున్నాము. అలాగే మన తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో 33 మెడికల్ కళాశాలలు వచ్చినప్పుడు ఆ 33 వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఉన్న సిబ్బందిని రీ ఆర్గనైజ్ చేసే ప్రక్రియ జరుగుతున్నది. అందువల్ల ఆ రీ ఆర్గనైజేషన్ ద్వారా మాకిప్పుడు ఇంకా సర్‌ప్లస్ స్టాఫ్ అవుతుంది. ఎందుకంటే జిల్లా హెడ్ క్వార్టర్ ఆసుపత్రులలో ఒక్కొక్క చోట 300, 400 మంది స్టాఫ్ ఉన్నారు. అవన్నీ టీచింగ్ ఆసుపత్రులైనాయి గనుక ఆ స్టాఫ్‌ను మళ్లీ టి.ఎ.ఎ.పి ఆసుపత్రులలో అడ్జస్ట్ చేసి ఆ అప్‌గ్రేడ్ అయిన అన్ని ఆసుపత్రులకు అవసరమైన సిబ్బందిని అందజేస్తాము.

ఇక CMRF విషయంలో కూడా గతంలో పది సంవత్సరాలకు 750 కోట్ల రూపాయలు ఇస్తే ఇప్పుడు 3వేల కోట్ల రూపాయలను మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇచ్చారంటే ఎంత విరివిగా ఇస్తున్నారు, ఎంత మానవతా దృక్పథంతో ఇస్తున్నారనేది గౌరవ సభ్యులు ఆలోచించాలి. గతంలో సెలక్టివ్‌గా తమ అనుయాయులకు, తమ పార్టీ వాళ్లకు ఇచ్చే పరిస్థితి ఉండేది, ఇప్పుడు రాష్ట్రంలో ఎవరు దరఖాస్తు ఇచ్చినా కూడా మన ముఖ్యమంత్రి గారు 3వేల కోట్ల రూపాయల వరకు వెచ్చించి అందరికీ ఇస్తున్నారు. ఇక LOCల విషయానికొస్తే కార్పొరేట్లను కట్టడి చేసి ప్రభుత్వాసుపత్రులను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో LOCలను ప్రభుత్వాసుపత్రులకు ఇవ్వడం జరుగుతున్నది. మిగతాది మిల్క్ ఇన్‌సెంటివ్స్‌కు సంబంధించిన విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తాము.

ہمارے اکبر صاحب نے جس مسئلہ کے بارے میں بتایا تھا میں اس کے بارے میں information منگواؤں گا اور کل میٹنگ منعقد کرتے ہوئے اس مسئلہ کو جلد سے جلد حل کروں گا۔

SRI AKBARUDDIN OWAISI :- Sir, the Hon'ble Minister has just said that he will refer the matter to Fee Fixation Committee i.e. AFRC. Sir, they are supposed to fix the fees, but percentage is supposed to be fixed by the Government. The Government is coming up with new medical colleges. Now there are total 23 private medical colleges and total seats are 3700, 50% of which comes to 1850. If it is 60%, it is 2,220. That means, 370 students will get benefitted if it is made 60% in non-minorities. That means, you are opening two more medical colleges. This is what I want to make you understand. Please do not take it as an issue of minority. It is an issue of meritorious students who are ending up paying in lakhs. 370 students will pay Rs.60,000/- instead of paying Rs.13 or 14 lakhs. This is what I am saying. The Government has to take a decision by fixing the percentage, not the Fee Fixation Committee.

SRI T. HARISH RAO :- We will definitely take the representation and tomorrow or day after I will conduct a meeting and I will try to resolve the issue at the earliest.

MR.SPEAKER :- Reply by the Ministers on Short Discussion is over. There is an announcement.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- మల్లారెడ్డి గారూ, మీరు కార్మిక శాఖ మంత్రి కాబట్టి తప్పనిసరిగా మా రెస్క్యూకి రావాలి. 8గంటల కంటే ఎక్కువ పని చేయించకూడదు. దీనిని లేబర్ లా కూడా ఒప్పుకోదు. సభ ఉదయం పది గంటల నుంచి మొదలు పెట్టి ఇప్పటి వరకు అంటే ఇప్పుడు రాత్రి 9.40 అయినా చర్చ చేయాలంటే మేం కూడా బిల్ మీద కొంత మైండ్ అప్లై చేయాలి కదా?

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, కూర్చోండి. There is an announcement.

ANNOUNCEMENT

I am to announce to the House that I have received three messages from the Hon'ble Governor under Article 175(2) of Constitution of India on the Government Bills. Messages sent by the Hon'ble Governor are being circulated to the Hon'ble Members for consideration.

L.A.BILL NO.7 OF 2022

Now I request the Minister for Municipal Administration & Urban Development to move the Motion for taking into re-consideration of the Telangana Municipal Laws (Amendment) Bill, 2022.

SRI K. TARAKA RAMA RAO:- Speaker Sir, the Telangana Legislative Assembly has passed the Telangana Municipal Laws (Amendment) Bill, 2022 on 13.09.2022 and sent for assent to the Governor on 14.09.2022. The Governor has returned the Bill. With your permission, I beg to move:

"That the Telangana Municipal Laws (Amendment) Bill, 2022", be taken into re-consideration."

MR. SPEAKER:- Motion moved. Any details?

SRI K.TARAKA RAMA RAO:- Yes Sir. అధ్యక్షా, మనం తెలంగాణ శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశానుసారం పౌరుడు కేంద్రంగా పురపాలక చట్టం ఉండాలి, పురపాలన అనే మాటలోనే పౌరుల భాగస్వామ్యంతో కూడిన పాలన అనే అర్థం ఉన్నందున పౌరుల భాగస్వామ్యాన్ని పెంచాలి, అందులో ముఖ్యంగా మన సమాజంలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే దిశగా అన్ని క్లాసెస్ ఆఫ్ పీపుల్ అంటే రిటైర్డ్ ఎంప్లాయీస్ ఉంటారు, సీనియర్ సిటిజన్స్ ఉంటారు, వివిధ వర్గాలకు సంబంధించిన ప్రజలుంటారు కాబట్టి అందరికీ భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ఎందుకంటే అందరూ కౌన్సిలర్లుగా, కార్పోరేటర్లుగా పోటీచేసి గెలవలేరు కాబట్టి ప్రత్యక్ష ఎన్నికలలో పాల్గొని మాత్రమే గెలిచి వచ్చేవాళ్లు కాదు వివిధ వృత్తులలో నిష్ణాతులెవరైతే ఉంటారో వారందరికీ అవకాశం కల్పించడానికి అదే విధంగా అందులో సహజంగానే సమాజం అన్నప్పుడు సమాజంలోని అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలి కాబట్టి అందులో మరీ ముఖ్యంగా అల్ప సంఖ్యాక వర్గాలకు సంబంధించిన వారికి కూడా అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కో ఆప్షన్ సభ్యుల సంఖ్యను పెంచి ఆనాడు అక్టోబర్‌లో మనం బిల్లు పాస్ చేశాము. కానీ ఈరోజు గవర్నర్ గారు ఆ విషయంలో కొన్ని అభ్యంతరాలను వ్యక్తం చేశారు. అయితే నేను గౌరవ సభ్యుల దృష్టికి, సభ దృష్టికి తీసుకొచ్చేదేమంటే 5 నుంచి 15కి మనం కో ఆప్షన్ సభ్యులను ఏ రకంగా పెంచుతున్నామో అందులో సహజంగానే మైనారిటీలకు కూడా దామాషా ప్రకారం పెరుగుతుంది. అంతే తప్ప మైనారిటీలకేదో ప్రత్యేకంగా చేసిందంటూ ఏమీ లేదు. కాబట్టి ఇందులో అపోహలు తప్ప ఏమీ లేదు. గౌరవ సభ్యులందరు కూడా గతంలో ఈ బిల్లును చర్చించి పూర్తి స్థాయిలో తర్కించిన తరువాతనే మనం ఆమోదించుకున్నాము. కాబట్టి ఈరోజు గవర్నర్ గారు లేవనెత్తిన ఆబ్జెక్షన్‌లో పెద్దగా ఏమీ లేదు. కాబట్టి దయచేసి గౌరవ సభ్యులందరూ నేను ప్రవేశపెట్టిన ఈ రీ కన్‌సిడరేషన్ బిల్లును మరోసారి పాస్ చేసుకోవడానికి సహకరించాలని కోరుతున్నాను. ఈ బిల్లుకు గవర్నర్ గారు ఆబ్జెక్షన్ పెట్టడానికి నాకు తెలిసి రాజకీయ కోణం తప్ప మరొక కోణం లేదు. కాబట్టి తప్పకుండా గౌరవసభ్యులు ఈ విషయంలో సహకరించి తిరిగి ఈ బిల్లును మళ్లీ పాస్ చేయాలని కోరుతున్నాను.

MR. SPEAKER: The question is:

"That the Telangana Municipal Laws (Amendment) Bill, 2022 be taken into re-consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was re-considered.

CLAUSES 2 TO 4, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER:- There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER :- Now, I request the Minister for Municipal Administration & Urban Development to move the motion for passing of the Bill again.

SRI K. TARAKA RAMA RAO: Speaker Sir, I beg to move:

"That the Telangana Municipal Laws (Amendment) Bill, 2022 be passed again.".

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Municipal Laws (Amendment) Bill, 2022 be passed again."

(PAUSE)

9.50 గం. The Motion was adopted and the Bill was passed again.

L.A.BILL NO.8 OF 2022

MR. SPEAKER:- Now I request the Minister for Finance, Health, Medical & Family Welfare to move the Motion for taking into re-consideration of the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022.

SRI T. HARISH RAO :- Speaker Sir, the Telangana Legislative Assembly has passed the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022 on 13.09.2022 and sent for assent to the Governor on 14.09.2022. The Governor has returned the Bill. With your permission, I beg to move:

"That the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022", be taken into re-consideration."

MR. SPEAKER:- Motion moved. Any details?

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, రాష్ట్రంలో పెద్దఎత్తున కొత్త మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకున్న విషయం అందరికీ తెలుసు. కొత్తగా ఏర్పాటు చేసుకున్న మెడికల్ కళాశాలలకు సిబ్బంది కొరత రాకుండా ఉండాలని చెప్పి ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో పనిచేస్తున్నటువంటి ప్రొఫెసర్ల వయోపరిమితిని 65 సంవత్సరాలకు పెంచుతూ గతంలోనే మనం Act No.VI of 2019 ద్వారా ఒక చట్టాన్ని తెచ్చుకోవడం జరిగింది. అయితే ఆ యాక్ట్‌లో ఏమైందంటే, Professor అనే పదాన్ని పెట్టాం గానీ, Principal, Superintendent, Additional DME, DME అనేటువంటి పదాలు అప్పటి యాక్ట్‌లో మనం చేయకపోవడం వల్ల టెక్నికల్‌గా ఒక Anomoly వచ్చింది. ఎందుకంటే, ప్రొఫెసర్‌గా ఐదు సంవత్సరాలు పనిచేసినటువంటి వారు మాత్రమే Principal కావచ్చు, Superintendent కావచ్చు, Additional DME, DME కావచ్చు. అంటే ప్రొఫెసర్‌గా ఐదేండ్లు పనిచేసినటువంటి వాళ్లు తదుపరి ఆ పదవులకు పదోన్నతి పొందడానికి అవకాశం ఉంటుంది. అయితే ఇక్కడ ఏమైందంటే, అప్పటి యాక్ట్‌లో వీళ్లను పెట్టకపోవడం వల్ల Principal, Superintendent, Additional DME, DME లకు 61 సంవత్సరాల వయో పరిమితే ఉండిపోయింది. అప్పుడు ఏమైతుంది అంటే, 65 ఏండ్ల వరకు ప్రొఫెసర్ ఉంటాడు. ఆ ప్రొఫెసర్ మీద అజమాయిషీ చేయాల్సినటువంటి Principal, Superintendent, Additional DME, DME లకు 61 సంవత్సరాలే ఉంటుంది. కాబట్టి, ఆ anomoly ని సవరించాలనే ఉద్దేశంతో మనం ఈ యాక్ట్‌లో అమెండ్‌మెంట్ తీసుకురావడం

జరిగింది. ఇందులో పదవీ విరమణ పొందిన వాళ్లు అంటే, Additional DME, DME లు అప్పటికే పని చేశారు, వారు పదవీ విరమణ పొందారు, తిరిగి వారిని re-engage చేశారు, ఆర్థికంగా భారం పడుతుందనే విధంగా గవర్నర్ గారు భావించినట్లుగా తెలిసింది. అయితే అటువంటిది ఏమీ లేదు. ఎవరినీ రీఎంగేజ్ చేసింది గానీ, అదనంగా వేతనం ఇచ్చింది గానీ, అదనంగా ప్రభుత్వం మీద కొత్తగా భారం వడ్డది గానీ ఇందులో అటువంటిది ఏమి లేదు. అయితే దీనిని వెంటనే గవర్నర్ గారు ఆమోదించినట్లయితే రాష్ట్రంలో అన్ని కళాశాలలకు Principals, Superintendents, Additional DMEs, DMEs వచ్చి వైద్య విద్యను మరింత బలోపేతం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది గనుక గవర్నర్ గారు వెంటనే దీనిని ఆమోదించాలని కూడా కోరుకుంటున్నాను. ఎందుకంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమే ముఖ్యం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం, ప్రజాప్రతినిధులందరూ చట్టసభలో పాస్ చేసినటువంటి దానిని పెండింగ్‌లో పెట్టడం గానీ, queries వేసి రిటర్న్ పంపడం ద్వారా దానిని ప్రజాస్వామ్యాన్ని పరిహసించినట్లుగా భావించవలసి వస్తుంది. గవర్నర్ గారు ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా దీనిని వెంటనే ఆమోదించాలని మీద్వారా విజ్ఞప్తి.

MR. SPEAKER:- Reply by Minister is over. The question is:

"That the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022 be taken into re-consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was re-considered.

CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER:- There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister for Finance, Health, Medical & Family Welfare to move the motion for passing of the Bill again.

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022 be passed again.".

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022 be passed again."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed again.

L.A.BILL NO.12 OF 2022

Now I request the Minister for Education to move the Motion for taking into re-consideration of the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022.

SMT. P. SABITHA INDRA REDDY:- Speaker Sir, the Telangana Legislative Assembly has passed the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022 on 13.09.2022 and sent for assent to the Governor on 14.09.2022. The Governor has returned the Bill. With your permission, I beg to move:

"That the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022", be taken into re-consideration."

MR. SPEAKER:- Motion moved. Any details?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా రంగంలో నాణ్యమైన విద్య, పరిశోధనాత్మకమైన బోధన, పరిశ్రమ సంబంధిత ఉన్నత స్థాయి విద్యనందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రైవేట్ విశ్వ విద్యాలయాల స్థాపన, వాటి నిధుల నియంత్రణ తదితర నియమాలకు లోబడి 2018వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన మరియు నియంత్రణ చట్టం-2018 తీసుకురావడం జరిగింది. ఈ చట్టం ద్వారా నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి సిఫారసులకు అనుగుణంగా చట్టాన్ని సవరణ చేస్తూ ఐదు ప్రైవేట్ యూనివర్సిటీలైన Nicmar University, NMR University, Gurunanak University, Srinidhi University and Cauveri University లను చట్టంలో చేర్చేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ విశ్వవిద్యాలయాల Telangana State Private Universities Establishment and Regulation (Amendment) Act, 2022 తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ బిల్లుకు సంబంధించి 13-09-2022లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆమోదించడం జరిగింది. గౌరవనీయులైన గవర్నర్ గారు కొన్ని అభ్యంతరాలు లేవనెత్తి బిల్లును వెనక్కి పంపించడం జరిగింది. అధ్యక్ష వీటిని సెలెక్ట్ చేస్తున్నప్పుడు నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది. నిపుణుల కమిటీ కూడా నిబంధనలకు లోబడే ఈ సిఫార్స్ చేయడం జరిగింది. ఆ సిఫారసులను బేస్ చేసుకొని ఈ యూనివర్సిటిలకు సంబంధించి సభముందుకు తీసుకురావడం జరిగింది.

అందులో భాగంగా గవర్నర్ గారు రెండు, మూడు అంశాలపై అభ్యంతరం వ్యక్తం చేయడం జరిగింది. అందులో అన్ని విశ్వవిద్యాలయాలకు సంబంధించిన ల్యాండ్‌కు సంబంధించి సరిగ్గా చూడలేదని చెప్పారు. రెండవది - బిల్డింగ్ ప్లాన్ సబ్‌మిట్ చేయలేదని చెప్పారు. బిల్డింగ్ ప్లాన్ అనేది యాక్ట్‌లో కూడా లేదు. ఇదే కాకుండా కమిటీలల్లో వి.సి. గారు ఉండాలని కొన్ని యూనివర్సిటీలకు చెప్పడం జరిగింది. ఆరోజు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వి.సి. గా ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ గారు, జయేష్ రంజన్ గారు ఉన్నారు. వాళ్లు ఆ కమిటీలల్లో ఉన్నారు. వాటిని క్లియర్ చేయడం జరిగిందని మీద్వారా తెలియజేస్తున్నాను.

మనందరికీ తెలుసు, ఈరోజు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలతోపాటు, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు అనేది దాదాపుగా 24 రాష్ట్రాల్లో ఇప్పటికే పెద్దఎత్తున ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మన తెలంగాణ రాష్ట్రం కూడా భౌగోళికంగా ఉత్తర, దక్షిణ రాష్ట్రాలకు వారధిగా ఉంటుంది. ఇక్కడ ఇంజనీరింగ్ సాంకేతికతకు సంబంధించిన విద్యను విస్తరింపజేయడం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి కృషిఫలితంగా అనేక పరిశ్రమలు కూడా రావడం జరిగింది. ఇందుకోసం మానవ వనరుల అభివృద్ధి కూడా చేసుకోవాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల నైపుణ్యం పెంచడం ద్వారా కూడా ఈ రంగాలల్లో వారి పాత్ర కీలకంగా మారుతుంది. అదేవిధంగా జాతీయ విద్యావిధానం 2020లో సైతం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలో ప్రైవేట్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని కస్తూరి రంగరాజన్ కమిటీ సిఫార్స్ చేయడం జరిగింది. గౌరవ సభ ఈ Telangana Private Universities Bill ను ఆమోదించాల్సిందిగా మీద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

10.00 రా. **SRI AKBARUDDIN OWAISI**:- Hon'ble Speaker Sir, on behalf of my Party, I support this Bill. But at the same time, I just wanted one clarification from the Hon'ble Minister. I have read in a newspaper that this Bill was passed last year and Hon'ble Governor has sent it back. So, we are re-passing it or re-sending it back to the Hon'ble Governor. But in the meantime, many Universities had given admissions to students in different Courses. So what is the fate of those students who have been admitted before this Bill was passed and consent received by the Hon'ble Governor? So, are we going to take any action or are we going to correct that or are we going to say that the admissions are not valid and are wrong or are

we going to cancel the admissions? What are we going to do about that? This is very important. I need a clarification and a reply from the Hon'ble Minister in this regard.

صاحب! ایک بل ہی پاس نہیں ہوا اور گورنر صاحب کے پاس سے بل منظور ہی نہیں ہوا، لیکن یونیورسٹیز نے اخبارات میں اشتہارات دے دئے، مختلف کورسس میں apply کرنے کے لئے طلبہ سے کہا اور ان کے داخلے بھی کر دئے۔ مجھے یہ بھی اطلاع ملی کہ انہوں نے ایک سال سے طلبہ کو پڑھایا بھی۔ تو ان بچوں کا جو دو سال کا کورس ہے، کیا آپ اس کو پھر سے دو سال کریں گے یا ایک سال کا جو وقت گزر گیا، ان کے داخلہ کی تاریخ ایک سال پہلے رہی گی یا اس بل کے پاس ہونے کے بعد رہے گی؟

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ప్రైవేటు యూనివర్సిటీల బిల్లులకు సంబంధించి– ఇక్కడ ఉన్న మానవ వనరులను అభివృద్ధి చేసుకోవడం కొరకు ప్రైవేటు యూనివర్సిటీలు కావాలని మంత్రిగారు చెపుతున్నారు. మేము కూడా ఒప్పుకుంటాము. కాకపోతే పబ్లిక్ యూనివర్సిటీలను పెంచుకుని ఆ కోర్సులను తయారుచేసుకుంటే బాగుంటుందనేది సిద్ధాంతపరంగా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరఫున మీ దృష్టికి, మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

గవర్నరుగారి దగ్గర నుంచి పర్మిషను రాకముందే ప్రైవేటు యూనివర్సిటీలలో అడ్మిషన్లు తీసుకుంటున్నారు, మరి విద్యార్థుల పరిస్థితేంటని పోయినసారి కూడా మేము అడగడం జరిగింది. ఇంతవరకు ప్రభుత్వం నుంచి దానిపైన స్పష్టమైన సమాధానం బయటకి రాలేదు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చాలా ఆందోళన పడుతున్నారు. గవర్నరు గారి దగ్గర నుంచి బిల్లు రాకముందే అడ్మిషన్లు తీసుకుని, అడ్వర్టయిజ్‌మెంట్లు ఇస్తుంటే వాటిని నియంత్రించాల్సిన ప్రభుత్వం ఏమి చేస్తుందని మనందరం ఆలోచించాలి.

మీద్వారా రెండు అంశాలను ప్రభుత్వం ముందు ఉంచుతున్నాను. ఈ ప్రైవేటు యూనివర్సిటీలపైన ప్రభుత్వానికి అసలు నియంత్రణ ఉంటుందా? లేదా. తెలంగాణ విద్యార్థులకు ప్రత్యేకంగా ఏమైనా సీట్లను కేటాయిస్తున్నారా? 25 శాతం కోటా ఇక్కడ వాళ్ళకు ఇచ్చి, మిగతా 75 శాతం సీట్లను బయటివాళ్ళకే ఇస్తున్నారని నాకు సమాచారం ఉంది. ఆ 25 శాతం కోటాను కొద్దిగా పెంచండి. పెంచితే తెలంగాణ విద్యార్థులకు ఉపయోగపడుతుంది. తెలంగాణ విద్యార్థులకు 50 శాతం చేయండి.

రూల్ ఆఫ్ రిజర్వేషన్– ప్రైవేటు యూనివర్సిటీలలో కూడా.. ఇక్కడ హ్యూమన్ రిసోర్సులను పెంచడం కోసం ప్రైవేటు యూనివర్సిటీలను ఏర్పాటుచేస్తున్నామని చెపుతున్న సందర్భంలో ఈ ప్రైవేటు యూనివర్సిటీలలో కూడా తప్పనిసరిగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఫాలో అయ్యేట్టుగా మీరు ప్రభుత్వానికి తగు సూచనలు చేస్తారని, ప్రభుత్వం దాన్ని పరిగణనలోనికి తీసుకుని రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ని అమలుచేస్తారని నేను బలంగా నమ్ముతున్నాను. చేయాలని కూడా మీద్వారా కోరుతున్నాను. థాంక్యు.

శ్రీ ఈటల రాజేందర్:- సార్, మానవ సంపద పెంచుకోవడానికని ఈ ప్రైవేటు యూనివర్సిటీలు అని చెపుతున్నారు. మన గవర్నమెంటు విశ్వవిద్యాలయాలలో ఎలాగైతే రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ని అమలుచేస్తున్నారో అలాగే ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో కూడా ఎస్.సి, ఎస్.టి, బి.సిలకు తప్పకుండా రిజర్వేషన్ ఉండాలని నేను కోరుతున్నాను. రెండవది, ఈ విశ్వవిద్యాలయాలపై ప్రభుత్వ పరమైన నియంత్రణ ఏమైనా ఉందా? ఎన్నైనా సీట్లను ఇచ్చుకోవచ్చా? ఎంతంటే అంత ఫీజులు వసూలు చేసుకోవచ్చా? ప్రభుత్వ పరమైన నియంత్రణ తప్పకుండా ఉండాలని నేను కోరుతున్నాను.

శ్రీమతి పి.నబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ అడిగినట్టు రెండు కాలేజీలలో ఆ విధంగా అడ్మిషన్లు తీసుకున్నట్టు మా దృష్టికి రావడం జరిగింది. ఆ కాలేజీలకు షోకాజ్ నోటీసులు ఇచ్చాము. వాటిలో అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థులు ఆ సంవత్సరం నష్టపోకుండా వారిని ఉస్మానియా, జె.ఎన్.టి.యు అనుబంధ కాలేజీలలో అడ్జెస్టు చేయడం జరిగింది. ఈ రెండు కాలేజీలకు పనిష్మెంట్

ఇవ్వాలని, ఆ కాలేజీకి మేనేజ్‌మెంట్ కోటాను రెండు సంవత్సరాల వరకు కాన్సిల్ చేయడం జరిగింది. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా వేరే కాలేజీలలో అడ్జెస్టు చేయడం జరిగింది. వారి తల్లిదండ్రులతో, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ గారితో మీటింగ్ పెట్టి ఏమైనా ఇబ్బందులు ఉంటే ఛైర్మన్‌గారిని సంప్రదించమని వారికి చెప్పాము అధ్యక్షా.

ఈ కాలేజీలకు సంబంధించిన రిజర్వేషన్ గురించి సభ్యులు మాట్లాడారు. గతంలో కూడా మనం ఇదే అసెంబ్లీ నుంచి ఐదు యూనివర్సిటీలను ఆమోదించి పంపించాము. వాటిలో కూడా మనం ఆరోజు ఈ నిబంధనలను పెట్టుకోవడం జరిగింది. తెలంగాణకు సంబంధించిన విద్యార్థుల కోటా 25 శాతం ఉండాలని గతంలో లేదు. తరువాత దాన్ని యాడ్ చేయడం జరిగింది. 25 శాతం తెలంగాణ విద్యార్థులు యూనివర్సిటీలో తప్పకుండా ఉండాలని కూడా చెప్పడం జరిగింది. ఆ యూనివర్సిటీలపై ఖచ్చితంగా నియంత్రణ ఉంటుంది. సంబంధిత సెక్రటరీగారు ఉంటారు. అక్కడ జరిగే మీటింగులలో కూడా వారు నిమగ్నమవుతారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడే అడ్మిషన్లను తీసుకుంటారు. దీనిపై గతంలో కూడా చాలా చర్చలు జరిగాయి. గతంలో ఇచ్చిన ఐదు యూనివర్సిటీలకు ఏ నిబంధనలు ఉన్నాయో ఈ యూనివర్సిటీలకు కూడా అవే నిబంధనలు ఉంటాయని మీద్వారా సభకు తెలియజేస్తూ, బిల్లును ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER:- Reply by Minister is over.

The question is:

"That the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022 be taken into re-consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was re-considered.

CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Education to move the Motion for passing the Bill again.

SMT. PATLOLLA SABITHA INDRA REDDY (Minister for Education):-I beg to move:

"That the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022 be passed again".

MR.SPEAKER:- The question is:

"That Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022 be passed again".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed again.

L.A.BILL NO.2 OF 2023

MR.SPEAKER:- Now, I request the Minister for Panchayat Raj & Rural Development & Rural Water Supply to move the Motion for taking into re-consideration of Telangana Panchayat Raj (Amendment) Bill, 2023.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, తెలంగాణ శాసన సభ 11.02.2023న ఆమోదించిన తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ బిల్లును 13.02.23న గవర్నరు గారి ఆమోదం కొరకు పంపడమైనది. గవర్నరుగారు ఆ బిల్లును (తిప్పి పంపించడం జరిగింది. అధ్యక్షా, 2023, వంవత్సరం

పంచాయితీరాజ్ సవరన బిల్లను పున:పరిశీలన కొరకు తమరి అనుమతి కోరుతున్నాను.

MR.SPEAKER :- Motion moved. Any details?

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, భద్రాచలం, సారపాక మరియు ఆసిఫాబాద్‌లను ఒకటి లేదా అంతకంటే ఎక్కువ గ్రామపంచాయితీలను ఏర్పాటు చేయడానికి గత సభలో ఈ బిల్లును ప్రవేశ పెట్టి గౌరవ గవర్నరు గారికి ఆమోదం కొరకు పంపించడం జరిగింది. కాని ఏదో కారణాల వల్ల ఈ బిల్లు గౌరవ గవర్నరు గారి ఆమోదం పొందలేదు. పరిపాలనా వికేంద్రం మరియు సమర్థవంతమైన పాలన కోసం భద్రాచలాన్ని మూడు గ్రామ పంచాయితీలుగా, భద్రాచలం, సీతారాంనగర్, శాంతినగర్ మరియు సారపాక గ్రామ పంచాయితీలను రెండు గ్రామ పంచాయితీలుగా సారపాక, ఐటిసి గ్రామాలుగా బూర్గంపాడు మండలం, అలాగే ఆసిఫాబాద్ గ్రామ పంచాయితీ నుండి రాజంపేటను ప్రత్యేక గ్రామపంచాయితీగా ఏర్పాటు చేయుటకు ఈ బిల్లును పునఃపరిశీలన కొరకు ప్రతిపాదించడం జరిగింది.

10.10 రా. **శ్రీ పొడెం వీరయ్య**:- అధ్యక్షా, ఈ సందర్భంగా గౌరవ స్పీకర్‌గారికి, మంత్రిగారికి మరియు గౌరవ శాసన సభ్యులందరికీ చెబుతున్నా– భద్రాచలం అనేది ఒక పుణ్యక్షేత్రం. అటువంటి మహత్తరమైన పుణ్యక్షేత్రాన్ని, ఒకటే గ్రామ పంచాయతీగా ఉన్నటువంటి దాన్ని మూడు భాగాలుగా విభజించి, అక్కడి ప్రజల యొక్క ఆలోచనని తీసుకోకుండా, ప్రజల సమక్షంలో వారి అభిప్రాయ సేకరణ లేకుండా ప్రభుత్వం మూడు గ్రామ పంచాయతీలుగా చేయడం అనేది చాలా బాధాకరమైనటువంటి విషయం అని తమరి ద్వారా ఇక్కడున్న అందరికీ తెలియజేస్తున్నాను. ఇది దారుణము. ఆర్టికల్ 225 ప్రకారం గిరిజన ప్రాంతాల్లో ఉన్న పెద్ద గ్రామ పంచాయతీలను as it isగా పెట్టాలని తమరి ద్వారా ఈ రాష్ట్ర మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే ఇక్కడ పీసా చట్టాన్ని కూడా ఇంప్లిమెంట్ చేయాలని, అలాగే గ్రామ సభని నిర్వహించిన తరువాతనే నిర్ణయం తీసుకోవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రజల ఆలోచనలకు అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయం ఉండాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇందులో అన్ని రకాల విషయాలను కూడా పొందుపరచడం జరిగిందని తెలియజేసుకుంటూ, భద్రాచలం అంటేనే మూడు గ్రామ పంచాయతీలు కాదు, ఒకటే గ్రామ పంచాయతీగా ఉండాలనేదే భద్రాచలం ప్రజల యొక్క కొరిక అని మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయకర్ రావు :- అధ్యక్షా, భద్రాచలం పట్టణాన్ని మున్సిపాలిటీగా చెయ్యాలనేది ప్రభుత్వ ఆలోచన. అయితే మున్సిపాలిటీ చేయడానికి అవకాశం లేదు. ఎందుకంటే మేము మున్సిపాలిటీ చెయ్యాలని ప్రయత్నం చేశాము. కేంద్రం యొక్క చట్టం ఇందుకు అడ్డుపడుతున్నది. గౌరవ సభ్యులు శ్రీ వీరయ్యగారు తమ అభిప్రాయం చెప్పారు. భద్రాచలంలో ఓట్లే అరవై వేల వరకు ఉంటాయని వారే చెప్పారు. గ్రామ పంచాయతీ పరిధి ఇంత పెద్దగా ఉంటే, ఇబ్బందికర పరిస్థితి ఉంటుందనే ఆలోచనతో దాన్ని మూడు గ్రామ పంచాయతీలుగా విభజించడం జరిగింది. మూడు ప్రాంతాలను మూడు విధాలుగా చేయడం జరిగింది. గవర్నర్‌గారికి కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీల వాళ్లు ఏ రకంగా తప్పుడు సలహాలు ఇచ్చారో నాకు అర్థం కావడం లేదు గాని,

(అంతరాయం)

శ్రీధర్‌బాబు గారూ, ఒక నిమిషం వినండి. యాక్ట్ ప్రకారం మున్సిపాలిటీ చెయ్యాలి. మున్సిపాలిటీ చెయ్యడానికి ఎవరు అడ్డొస్తున్నారు? కేంద్ర చట్టాలు అడ్డొస్తున్నాయి. అవి గిరిజన ప్రాంతాల్లో ఉన్నాయని అడ్డు చెబుతున్నారు. నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేసేది ఒక్కటే. ఇప్పటివరకు ఆ ప్రాంతం అభివృద్ధి చెందకుండా, గ్రామ పంచాయతీ కాలేదు, మున్సిపాలిటీ కాలేదు. ప్రజలు ఇట్లా ఇబ్బంది పడుతున్నారు. పక్కనే మంగపేట అదే రీతిగా ఇబ్బంది పడుతున్నది. ఇప్పటికే భద్రాచలం నుండి ఆరు మండలాలు ఆంధ్రాలో కలిశాయి. దాని వలన డెవలప్‌మెంటే ఆగిపోతున్నది. ఇవ్వాళ ఒక్కసారి

ఆలోచించండి. ముఖ్యమంత్రిగారు కరకట్ట కట్టాలని డబ్బులు రిలీజ్ చేస్తే కూడా, ఆంధ్రా ప్రాంతం పర్మిషన్ ఇవ్వడం లేదు. భద్రాచలం డెవలప్ చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నది. కాని ఇబ్బందుల వల్ల ఆగిపోతున్నది. మున్సిపాలిటీ చేస్తే ఇబ్బంది. అంత పెద్ద గ్రామ పంచాయతీ చేసే ఆలోచన లేదు. దయచేసి నేను రిక్వెస్ట్ చేస్తున్నా. ఇప్పటికే చాలా ఇబ్బందికర పరిస్థితి ఉంది. డెవలప్‌మెంట్ కావాలి. అందుకొరకు మేము కలెక్టర్‌గారితో ఒక కమిటీ వేశాము. ఒక్కనిమిషం మీరు వినాలి. కలెక్టర్‌గారు మొత్తం ప్రజల అభిప్రాయం తీసుకున్న తరువాతనే ప్రతిపాదన మాకు పంపించాడు. ఒక్కటి చేస్తే బాగుండదు, మూడు గ్రామ పంచాయతీలు చేస్తేనే బాగుంటుందని కలెక్టర్‌గారి ఆధ్వర్యంలో వాళ్లు రిపోర్టు పంపిస్తే, ఆ రిపోర్టు ప్రకారం మేము చేస్తున్నాము. ఏ ఒక్కరి అభిప్రాయం కాదది. ప్రజల అభిప్రాయం తీసుకుని కలెక్టర్‌గారు పంపిస్తే, గవర్నర్‌గారికి మేము ఫైల్ పంపిస్తే, మీరొక పిటిషను, బీజేపి వాళ్లొక పిటిషను పెట్టి, రాంగ్ మెసేజ్ పెట్టి, రెండు సంవత్సరాల నుండి అక్కడ డెవలప్‌మెంటు ఆగిపోయింది. గ్రామ పంచాయతీ అయితే అక్కడ అభివృద్ధి జరుగుతుంది, అధికారి ఉంటాడు, సర్పంచ్ ఉంటాడు, వార్డు మెంబర్లుంటారు, ఫండ్స్ వస్తాయి, అన్ని తీరులుగా డెవలప్‌మెంటు జరుగుతుంది. దయచేసి ఇందుకు ఆమోదం తెలపండని, ఇప్పటికే డెవలప్‌మెంట్ కాకుండా, పక్కన ఆరు మండలాలు పోవడం వలన మనకు మొత్తం డెవలప్ కాకుండా ఆగిపోయింది. అభివృద్ధి కోసమైనా భద్రాచలాన్ని, భద్రాచలం, సీతారామ నగరం, శాంతి నగర్ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుచేయడానికి ఉద్దేశించిన ఈ బిల్లును మీ ముందు ప్రవేశపెట్టి, ఆమోదం తెలుపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పాడెం వీరయ్య:- అధ్యక్షా, భద్రాచలాన్ని మూడు ముక్కలుగా చేయకండి సార్. ఎందుకంటే ఒక్కటే ఊరుని మూడు ముక్కలుగా చేస్తే నవ్వుతారు సార్. ఇంతకుముందు మంత్రిగారు చెప్పినట్లుగా బైఫర్‌కేషన్‌లో మనకు ఉన్నటువంటి ఏడు మండలాలను ఆంధ్రలో కలిపారు. మరి ఐదు మండలాలు కలిస్తేనే భద్రాచలానికి బాగుంటుందని ఎన్నో పర్యాయాలు మన ముఖ్యమంత్రిగారికి శాసన సభ ద్వారా కూడా చెప్పడం జరిగింది. దయచేసి దీనిని గ్రామ పంచాయతీ గానే ఉంచండి. అక్కడి ప్రజల మనోభావాలు దెబ్బతీయకుండా చూడండని మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. అంతేకాదు అక్కడున్న జిల్లా యంత్రాంగం గాని, కలెక్టర్‌గారు గాని ఎవ్వరూ కూడా గ్రామ సభలు పెట్టలేదు. మీకు రిపోర్టు పంపించారంటున్నారు. అది కరెక్ట్ కాదు సార్. పీసా చట్టాన్ని ఎక్కడా కూడా వయోలేట్ చేయవద్దని తమరి ద్వారా మంత్రిగారిని కోరుకుంటూ భద్రాచలాన్ని యధావిధిగా ఒక మంచి పుణ్య క్షేత్రంగా, as it isగా ఉంచాలని తమరి ద్వారా రాష్ట్ర మంత్రివర్యులని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, ఆల్‌రెడీ కలెక్టర్‌గారు ప్రజల అభిప్రాయం తీసుకుని, అందరి అభిప్రాయం తీసుకుని ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఒకటే గ్రామ పంచాయతీ చేస్తే బాగుండదు, మూడు ప్రాంతాలుగా విభజించి చేసుకుంటే బాగుంటుందని చెప్పడం కూడా జరిగింది. దయచేసి ఈ బిల్లుని ఆమోదించవలసిందిగా నేను స్పీకర్‌గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

MR. SPEAKER:- Reply by Minister is over.

The question is:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2023 be taken into re-consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was re-considered.

CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Panchayat Raj to move the Motion for passing the Bill again.

SRI ERRABELLI DAYAKAR RAO (Minister for Panchayat Raj & Rural Development & Rural Water Supply): I beg to move:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2023 be passed again".

MR. SPEAKER:- The question is:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2023 be passed again".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed again.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:-అధ్యక్షా, ఈ బిల్లుల పై సభ తీసుకున్న నిర్ణయం గవర్నర్ గారు ఆర్టికల్ 175(2) క్రింద గౌరవ సభ్యులకు పంపిన మూడు మెస్సేజ్‌లకు వర్తిస్తుందని ప్రభుత్వం భావించి, మొత్తం నాలుగు బిల్స్‌ని రీ-క్సిడేషన్ చేసి, మళ్లీ పాస్ చేసిందని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER :- Now, the House is adjourned to meet again at 10.00 AM on Saturday, the 5th August, 2023.

(The House then adjourned at 10.19 PM to meet again at 10.00 AM on Saturday, the 5th day of August, 2023)

*****

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."